గుంటూరు,ప్రకాశం,నెల్లూరు జిల్లాలు-గిరిజన సాహిత్య సంస్కృతుల సమగ్ర అధ్యయనం

హైదరాబాదు విశ్వవిద్యాలయానికి పిహెచ్.డి., పట్టా కోసం

సమర్పించిన సిద్ధాంత గ్రంథం

పరిశోధన

భాను నాయక్ కొడావత్

పర్యవేక్షణ

ఆచార్య తుమ్మల రామకృష్ణ

తెలుగు శాఖ

మానవీయశాస్త్రాల విభాగం

హైదరాబాదు విశ్వవిద్యాలయం

హైదరాబాదు - 500 046 ఆంధ్రప్రదేశ్

ఆగస్టు - 2012

కృతజ్ఞతలు

నాకు జన్మనిచ్చి, పెంచి పెద్దవాణ్ణి చేసి నన్ను ఈ పరిశోధన స్థాయికి తీసుకొచ్చిన నా తల్లిదండ్రులు కొడావత్ కాసినే నాయక్, కొడావత్ హనిమి బాయిలకు పాదాభివందనాలు.

నా పరిశోధనకు పర్యవేక్షణ బాధ్యత వహించి పరిశోధన పూర్తి కావడానికి ఆర్థికంగా, పలు విధాలుగా సహాయ సహకారాలు అందించిన ఆదర్శప్రాయులు, నిరంతర శ్రమజీవి, స్నేహశీలి, క్రమశిక్షణకు మారుపేరైన గురువులు ఆచార్య తుమ్మల రామకృష్ణ గారికీ..... మరియు వారి కుటుంబ సభ్యులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు.

తెలుగు శాఖలో ఎం.ఫిల్ పరిశోధనకు అవకాశం కల్పించిన పూర్వశాఖాధ్యక్షులు అయిన విశ్రాంతాచార్యులు పరిమి రామనరసింహం గారికీ... అదే విధంగా పిహెచ్.డి లో పరిశోధన అవకాశాన్ని కల్పించిన పూర్వ శాఖాధ్యక్షులు అయిన ఆచార్య బేతవోలు రామబ్రహ్మం గారికీ.....

ప్రస్తుతం తెలుగుశాఖ అధ్యక్షురాలు అయిన ఆచార్య శరత్‌జ్యోత్నా రాణి గారికీ....

నా పరిశోధన గురించి అడుగుతూ సోదర ప్రేమతో ఆప్యాయంగా పలకరించే డా॥ పమ్మి పవన్ కుమార్ గారికీ...., డా॥ దార్ల వెంకటేశ్వర రావు గారికి...., డా॥ విజయ లక్ష్మీ గారికి...

ఎం.ఏ నుండి పాఠాలు చెప్పి సాహిత్యంపై ప్రత్యేక శ్రద్ధ కలుగజేసిన తెలుగుశాఖలోని అధ్యాపకులు ఆచార్య నడుపల్లి శ్రీరామ రాజు గారికి, ఆచార్య జి. అరుణ కుమారి గారికి, ఆచార్య రేమిల్ల వెంకట రామకృష్ణ శాస్త్రి గారికి, డా॥ పిల్లల మర్రి రాములు గారికి, డా॥ భుజంగరెడ్డి గారికి, డా॥ విజయ కుమారి గారికి....

తెలుగు శాఖలో భోదనేతర సిబ్బంది అయిన భవానీశంకర్, కిషన్, రాంబాబు లకు, ఐ.జి.యం లైబ్రరీ సిబ్బందికీ, డి.టి.పి చేసిచ్చిన శ్రీమతి రాధా కుమారి గారికి,

నా పరిశోధనకు సహకరించిన ఉస్మానియా విశ్వవిద్యాలయం, తెలుగుశాఖ అధ్యాపకులైన ఆచార్య మసప చెన్నప్ప గారికి, ఆచార్య ఎస్వీ సత్యానారాయణ గారికి, డా॥ నిత్యానందరావు గారికి, డా॥ గోనా నాయక్ గారికి, డా॥ సూర్య ధనుంజయ్ గారికి...

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం మాజి రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేష్ గారికి, ఆచార్య ఆనందన్ గారికీ, ఆచార్య మృణాళిని గారికి, ఆచార్య శిఖామణి గారికి, ఆచార్య థామస్ గారికి, ఆచార్య చిగిచెర్ల కృష్ణారెడ్డి గారికి, డా॥ రెడ్డి శ్యామల గారికి, తెలుగు సాహిత్యపీఠం (బొమ్మూరు, రాజమండ్రి) డీన్ ఆచార్య ఎండూరి సుధాకర్ గారికి,

ఆంధ్ర విశ్వవిద్యాలయం, తెలుగు శాఖ అధ్యాపకుడైన డా॥ జర్రా అప్పారావు గారికి,

మద్రాస్ విశ్వవిద్యాలయం, తెలుగు శాఖ అధ్యాపకుడైన డా॥ శంకర్ రావు గారికి,

ద్రావిడ్ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యాపకులు ఆచార్య బూదాటి వేంకటేశ్వర్లు, డా॥ భుక్య తిరుపతి గారికి,

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం, తెలుగు శాఖ అధ్యాపకులు ఆచార్య గార్లపాటి దామోదర నాయుడు గారికి,

శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం, తెలుగు శాఖ అధ్యాపకుడైన ఆచార్య రాచపాళం చంద్రశేఖరరెడ్డి గారికి....నాగార్జున విశ్వవిద్యాలయం, తెలుగు శాఖ విశ్రాంతాచార్యులు కృపాచారి గారికి.... మిగతా అధ్యాపకులకు,

డా॥ అంబేద్కర్ విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ హ్యూమానిటి డీన్ అయిన ఆచార్య హాయత్ గారికి, తెలుగు శాఖ ఆచార్యులు కె.ఎస్. రమణ గారికి....

కుటుంబసభ్యులైన అక్క బామిణి బాయి, బావ జబ్బార్ నాయక్, తమ్ముడు మీటే నాయక్, చెల్లెలు లక్ష్మి బాయి, చిన్న బావ భిక్యా నాయక్, చెల్లెల్లు నాగిలి బాయి, మల్లేశ్వరీ బాయి, కళ్యాణీ బాయి లకు

నా సహ విద్యార్థులు కె. గౌరీశ్వరరావు, ఎ. నాగరాజు, కొండారెడ్డి, హరిబాబు, స్వరూప రాణి, విజయ భాను, ఝాన్సీ, రమాదేవి, హరినాథ్(సోషియాలజీ), లక్ష్మణ్ (పాలిటిక్స్), రమేష్ (ఎకనామిక్స్).... ఇంకా ఎంతో మంది మిత్రులకు...

నా సీనియర్స్ మిరియాల సత్యనారాయణ, చవడం సుబ్బారావు, మాణిక్యాల రావు, గుర్రం మాధవరావు, శ్రీనివాసులు, విజయ్ కుమార్....

నా జూనియర్స్ వెంకట రమణ, సిద్ధార్థ, దిరావత్ విజయ్, రవి బాబు, బాలకృష్ణ, యాసిన్, వెంకటేష్ చౌహన్‌లకు....

హైదరాబాదు విశ్వ విద్యాలయంలో పిహెచ్.డి చేస్తున్న బంజారా విద్యా మిత్రులైన వాచ్య నాయక్, భుక్య శ్రీధర్, భుక్య విజయ్, రాంబాబులకు....

నాకు రాజీవ్ గాంధీ నేషనల్ ఫెలోషిప్ (RGNF) తో ఆర్థిక సహాయం అందించిన U.G.C వారికీ.....

నేను క్షేత్ర పర్యటనకు మూడు జిల్లాలకు పాటల సేకరణకు వెళ్ళినపుడు పూర్తి సహకారం అందించిన గిరిజన కుటుంబ సభ్యులకు మరియు బంధువులకు నా హృదయ పూర్వక కృతజ్ఞతలు.

నేను క్షేత్ర పర్యటనకు వెళ్ళినపుడు నాకు ఆశ్రయమిచ్చి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు జిల్లాలలోని యానాదుల సమాచారం అందించిన రాష్ట్ర యానాది కార్య దర్శకుడు, నవలా రచయిత ఏకుల వేంకటేశ్వర్లు గారికీ.....

అంబేద్కర్ స్టూడెంట్స్ అసోషియేషన్ మిత్రులకూ........

ఈ పరిశోధనకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన వారందరికీ పేరు పేరునా హృదయ పూర్వక కృతజ్ఞతలు.

భాను నాయక్ కొడావత్

ముందుమాట

నేను గిరిజన కుటుంబానికి చెందిన వ్యక్తి కావడంచేత గిరిజన సాహిత్య సంస్కృతుల పై పరిశోధన చేయాలనే అభిరుచితో 'గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలు-గిరిజన సాహిత్య సంస్కృతుల సమగ్ర అధ్యయనం' అనే అంశాన్ని పరిశోధనాంశంగా ఎంపిక చేసుకున్నాను.

గిరిజనులకు భాషాసంబంధమైన లిపి లేకపోవడం వల్ల వాళ్ళకి లిఖిత సాహిత్యం పెద్దగా లేదనే చెప్పాలి. మొదటి నుంచి గిరిజనులకు సంబంధించిన చాలా సమాచారం మౌఖిక రూపంలోనే లభిస్తూ ఉంది. ఇప్పటికీ గిరిజనులకు సంబంధించిన రచనలు తెలుగులోనే వెలువడుతూ వుండడం గమనించదగ్గ విషయం. గిరిజన మౌఖిక సాహిత్యం సేకరించడం చాలా కష్టంతో కూడుకున్న పని. ఇది నా క్షేత్ర పర్యటనలో గమనించిన ముఖ్య విషయం. స్వయంగా నేను పడ్డ కష్టాలే ఇందుకు నిదర్శనం.

నేను పుట్టింది పాలుట్ల తాండ, యర్రగొండ పాలెం మండలం. ఇది ప్రకాశం జిల్లాకు చెందిన తాండా. అందుకని నేను ప్రకాశం జిల్లాతో పాటు గుంటూరు, నెల్లూరు జిల్లాలను కలుపుకొని, ఈ మూడు జిల్లాల్లో నివసిస్తున్న గిరిజనుల సాహిత్య సంస్కృతుల మీద అధ్యయనం చేయటానికి పూనుకున్నాను. అయితే నేను నెల్లూరు జిల్లాలో అధికంగా ఉన్న గిరిజన తెగ అయిన యానాది తెగను మాత్రమే పరిగణనలోకి తీసుకున్నాను. నెల్లూరు జిల్లాలో యానాదులు అధికంగా ఉన్న మండలాలైన సూళ్ళూరు పేట, కోట, కావలి, కొవ్వూరు, గూడూరు, అల్లూరు మొదలైన ప్రాంతాలకు వెళ్ళి క్షేత్ర పర్యటన చేశాను.

ప్రకాశం జిల్లాలో అధికంగా ఉన్న గిరిజన తెగ యానాది, బంజారా, ఎరుకల, చెంచులు నివసిస్తూ ఉన్న మండలాలైన యర్రగొండపాలెం, దోర్నాల, పుల్లల చెరువు, గిద్దలూరు, కనిగిరి, కందుకూరు, పామూరు, సి.ఎస్.పురం, కొత్తపట్నం, టంగుటూరు, సింగరాయకొండ మొదలైన ప్రాంతాలకు వెళ్ళి క్షేత్ర పర్యటన ద్వారా విషయ సేకరణ చేశాను.

గుంటూరు జిల్లాలో అధికంగా ఉన్న బంజారా, ఎరుకల, యానాది, చెంచులు నివసిస్తూ ఉన్న మండలాలైన మాచర్ల, వెల్దుర్తి, బొల్లపల్లి, వినుకొండ, తెనాలి, కూచిపూడి, నిజాం పట్నం, బాపట్ల మొదలైన ప్రాంతాలకు వెళ్ళి క్షేత్ర పర్యటన ద్వారా విషయ సేకరణ చేశాను.

క్షేత్ర పర్యటన - అనుభవాలు:

పరిశోధన కోసం గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు వెళ్ళినపుడు చాలా కష్టపడ్డాను. ఎందుకంటే ఈ మూడు జిల్లాల్లో నివసిస్తున్న గిరిజనులు వారి సాహిత్య సంస్కృతులను మరిచిపోయి, ఆధునిక జీవితాన్ని గడుపుతున్నారు. అంతేకాక బతుకుదెరువు కోసం రకరకాల వృత్తులను చేపట్టారు. బంజారా, యానాది, ఎరుకల, చెంచు గిరిజన తెగలు క్రైస్తవ మత ప్రభావానికి లోనై, ఆ మతాన్ని స్వీకరించి వారి సంస్కృతులకు, ఆచార సంప్రదాయాలకు అలవాటు పడినారు. అయితే కొంతమంది మాత్రం గిరిజన ఆచార సంప్రదాయాలను పాటిస్తున్నారు. చాలామంది గిరిజనులు ఆధునిక జీవితానికి అలవాటు పడి, టీ.వి లో రాత్రి 7గంటల నుండి 9 గంటల వరకు వచ్చే సీరియల్స్‌కు అలవాటు పడినారు. గిరిజన స్త్రీలతో పాటు పురుషులు కూడా సీరియల్స్‌ను చూస్తున్నారు. వీళ్ళను పాటలు పాడమని బ్రతిమలాడితే, మాకు టీ.వి లో సీరియల్ వచ్చే సమయం అయింది. ఆ సీరియల్ అయిపోతే మళ్ళీరాదు అని చెప్పేవారు. వీళ్ళ దగ్గర రాత్రి 10గంటల నుండి 12 గంటల వరకు వారి దగ్గరే ఉండి పాటలను రికార్డింగ్ చేయించుకునేవాణ్ణి.

పాటల సేకరణ కోసం గిరిజనులు నివసిస్తూ ఉన్న గ్రామాలకు వెళ్ళినపుడు, పాటలు పాడమని అడిగినపుడు కొంతమంది స్త్రీ, పురుషులు పాడేవారు కాదు. పరిచయం ఉన్న వారయితే 'నీ కెందుకు పాటలు' అని ప్రశ్నించేవారు. చదువుకున్న వారికయితే పరిశోధన కోసమని, చదువురాని వారికైతే రేడియోలో, టీ.వి లో వస్తాయని చెప్పేవాణ్ణి. కొంతమంది అయితే 'ఈ పాటలు తీసుకెళ్ళితే నీకెంత జీతం ఇస్తారు' అని అడిగేవారు. మరికొంతమంది 'నీవు హైదరాబాద్ నుండి మా పాటల కోసం ఇంతదూరం వస్తున్నావు అంటే నీకు మా పాటల వల్ల డబ్బులు వస్తాయి కదా! లేకుంటే నీవు ఎందుకు వస్తావు' అని అనేవాళ్ళు కొందరు. వారికి నేను ఇలా చెప్పేవాణ్ణి. 'మీ సాహిత్య, సంస్కృతులు కనుమరుగై పోకుండా ఉండడానికి, మీ పాటలను సేకరించి పుస్తక రూపంలో భద్ర పరిస్తే రాబోయే తరాల వారికి ఉపయోగ పడుతుంది అని చెప్పేవాణ్ణి. అంతేకాక వారికి నేను ఏదో ఒక సమాదానం చెప్పి వారి నుండి పాటలను సేకరించేవాణ్ణి. కొంతమంది పాటల కోసం డబ్బులు అడిగేవారు. నేను వారికి డబ్బులు ఇచ్చి పాటలు పాడించుకునేవాణ్ణి.

గిరిజనులు ఎక్కువగా కూలీ పనుల మీద ఆధారపడి జీవిస్తుంటారు. అయితే వీళ్ళు కూలీ పనులకు వెళ్ళినపుడు నేను కూడా వారితో పాటు వెళ్ళి, వాళ్ళు పని చేస్తున్నపుడు వాళ్ళను బ్రతిమలాడి పాటలు పాడించుకునేవాణ్ణి. అయితే గుంటూరు, ప్రకాశం జిల్లాలో నివసిస్తున్న బంజారాలు నాకు బాగా సహకరించి పాటలు పాడేవారు. అయితే ఈ మూడు జిల్లాల్లో ఉన్న గిరిజనులు చాలా వరకు తమ సంస్కృతి, సాహిత్య సంప్రదాయాలను మరిచిపోతున్నారు.

మా స్వగ్రామమైన పాలుట్ల తాండ నుండి పాటల సేకరణ మొదలు పెట్టాను. మా గ్రామంలో నివసిస్తున్న బంజారా, చెంచు గిరిజన తెగలు మాత్రమే నివసిస్తున్నారు. వేరే కులస్థులు లేరు. మా గ్రామంలో బంజారా స్త్రీ, పురుషులు పండుగ, పెళ్ళి, వేడుక, దైవ సంబంధమైన కార్యక్రమాలు జరిగేటపుడు నేను వారి దగ్గరకు వెళ్ళి వాళ్ళ పాటలు, ఆచార సంప్రదాయాలు, సంస్కృతులను తెలుసుకొని వారి పాటలను రికార్డింగ్ చేయించుకునేవాణ్ణి. అంతేకాక సాయంకాలం, రాత్రి వేళలలో పాటలు పాడే వాళ్ళ ఇంటికి వెళ్ళి పాటలు రికార్డిండ్ చేయించుకునేవాణ్ణి. అయితే మా గ్రామంలో నివసించే చెంచులు పాటలు, సామెతలు, పొడుపు కథలు చెప్పేవారు. వీళ్ళలో కొంతమంది చెంచులు పాటలు పాడడానికి డబ్బులు అడిగేవారు. అయిన వారికి డబ్బులు ఇస్తే, వాళ్ళు ఆ డబ్బులతో సారా తాగేవారు. వాళ్ళు సారాయి తాగి పాటలు పాడుతాము అని చెప్పి పాడేవారు కాదు. అనేక ఇబ్బందులతో వారి వద్ద నుండి పాటలు రికార్డింగ్ చేయించుకునేవాణ్ణి.

గుంటూరు, ప్రకాశం జిల్లాలో ఉన్న చెంచులు ఎరుకల వాళ్ళు పాటల సేకరణ విషయంలో బాగా సహకరించేవారు. కొందరు మాత్రమే ఇబ్బందులు పెట్టేవారు. కొందరికి డబ్బులు ఇచ్చే పాడించుకునేవాణ్ణి.

పరిశోధన సౌలభ్యం కొరకు నా సిద్ధాంత గ్రంథాన్ని ఆరు అధ్యాయాలుగా విభజించడం జరిగింది.

మొదటి అధ్యాయం : గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల భౌగోళిక పరిస్థితులు

ఈ అధ్యాయంలో ప్రధానంగా మూడు ఉప శీర్షికలు ఉన్నాయి. అంతేగాక ఈ మూడు జిల్లాలకు సంబంధించిన ఎల్లలు, సరిహద్దులు, శీతోష్ణస్థితి, పంటలు, నీటి వనరులు,

పుణ్యక్షేత్రాలు, పర్యాటక స్థలాలు, ఖనిజ సంపద, అడవులు, విద్య, సాహిత్య సృజన, ప్రజల జీవన విధానం మొదలైన అంశాలను స్థూలంగా వివరించాను.

రెండవ అధ్యాయం: గిరిజనుల పుట్టు పూర్వోత్తరాలు - చారిత్రక నేపధ్యం

ఈ అధ్యాయంలో ప్రధానంగా గిరిజనుల పూర్వ చరిత్ర, గిరిజనుల చారిత్రక నేపథ్యం, ఆంధ్రప్రదేశ్‌లో గిరిజన తెగలు, ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాలవారీగా గిరిజన తెగలు, అతి తక్కువ గల గిరిజన తెగలు గల జిల్లాలు, ఏజెన్సీ ప్రాంతాలలో నివసించే గిరిజనులు, మైదాన ప్రాంతాలలో నివసించే గిరిజనులు, ఆంధ్రప్రదేశ్‌లో గిరిజనుల చారిత్రక నేపథ్యం, గిరిజన తెగ నిర్వచనాలు, అభిప్రాయాలు సంస్కృతి, జీవన విధానం, ఆహారం, భాష మొదలైన విషయాలను తెలియజేశాను.

మూడవ అధ్యాయం: గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల గిరిజనుల సాంస్కృతిక అంశాలు

ఈ అధ్యాయాన్ని ప్రధానంగా నాలుగు ఉప శీర్షికలుగా విభజించాను. 1. బంజారా 2. యానాది 3. ఎరుకల 4. చెంచు. ఈ నాలుగు తెగల పుట్టు పూర్వోత్తరాలు గురించి వివరించాను.

3.1. బంజారా పుట్టు పూర్వోత్తరాలు : విభిన్న అంశాలు

ఈ ఉపశీర్షికలో బంజారాల పుట్టుపూర్వోత్తరాలు, చారిత్రక నేపథ్యం, బంజారా, లంబాడీ, సుగాలీల పదాల పుట్టుక, బంజారాలను వివిధ రాష్ట్రాలలో వారి పేర్లు, ఆహారపు అలవాట్లు, మధ్యపానం, కులకట్టుబాట్లు, కుల పంచాయితీ, వివాహ వ్యవస్థ, ఏడుపు సంప్రదాయం, పండుగలు, దేవతారాధన, నమ్మకాలు, ప్రకృతి వైద్యం, కర్మకాండలు, భాష, నివాసాలు, వ్యవసాయం మొదలైన అంశాలను ఈ శీర్షికలో వివరించడం జరిగింది.

3.2. యానాదుల పుట్టు పూర్వోత్తరాలు: విభిన్న అంశాలు

ఈ ఉపశీర్షికలో యానాదుల పుట్టుపూర్వోత్తరాలు, యానాదుల జీవన పరిణామం, వికాసం, యానాదుల రకాలు, ఆహారపు అలవాట్లు, వ్యవసాయం, కులకట్టుబాట్లు, ఆరాధ పద్ధతులు, పండుగలు, అలంకరణ, నివాసం, ఇంటి పేర్లు, గోత్ర నామాలు, వివాహం, సంగీత వాయిద్యాలు, వేట, భాష, కర్మకాండలు, నామకరణ, సోది, చిందు మొదలైన అంశాలను ఈ ఉపశీర్షికలో పేర్కొనడం జరిగింది.

3.3. ఎరుకల పుట్టు పూర్వోత్తరాలు: విభిన్న అంశాలు

ఈ ఉపశీర్షికలో ఎరుకల తెగ పుట్టుక, వికాసం, చారిత్రక నేపథ్యం, జీవన విధానం, నివాసం, వేషధారణ, సోది, పందుల పెంపకం, వివాహం, కర్మకాండలు, నాణాలు డబ్బులు, గోత్రాలు, ఇంటిపేర్లు, పండుగలు, వృత్తులు, భాష, కుల పంచాయితీలు మొదలైన అంశాలను ఈ ఉపశీర్షికలో పేర్కొనడం జరిగింది.

3.4. చెంచుల పుట్టు పూర్వోత్తరాలు: విభిన్న అంశాలు

ఈ ఉపశీర్షికలో చెంచు తెగ పుట్టుక, వికాసం, చారిత్రక నేపథ్యం, చెంచు పదం పుట్టుక, చెంచుల రకాలు, చెంచుల శరీరాకృతి, కుటుంబ వ్యవస్థ, జీవనవిధానం, పిల్లల పేర్లు, ఇంటి పేర్లు, గూడెం పేర్లు, వివాహం, తేనె తియ్యటం, వేట, బంక, ఇప్పపువ్వు, కులపంచాయితీ, కర్మకాండలు, వస్త్రధారణ, పండుగలు, భాష, దైవారాధన, గద్దె వంటి అంశాలకు ఈ ఉపశీర్షికలో పేర్కొనడం జరిగింది.

'గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల గిరిజనుల సాహిత్యము'ను శీర్షికగా చేసుకొని దీంట్లో మౌఖిక పాటలు, మౌఖిక పొడుపు కథలు, మౌఖిక సామెతలు వీటిని ఒక్కొక్క ప్రత్యేక అధ్యాయం క్రింద వివరించాను.

నాలుగవ అధ్యాయం : గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల గిరిజనుల పాటల విశ్లేషణ

ఈ అధ్యాయంలో ప్రధానంగా మూడు జిల్లాలలో క్షేత్ర పర్యటన ద్వారా సేకరించిన మౌఖిక గేయాలను పేర్కొన్నాను. అయితే బంజారా, యానాది, ఎరుకల, చెంచు తెగలకు సంబంధించిన గేయాలను నాలుగు ఉప శీర్షికలుగా విభజించాను.

1. బంజారా పాటలు, 2. యానాది పాటలు, 3. ఎరుకల పాటలు, 4. చెంచు పాటలు.

4.1. బంజారా పాటలు: బంజారా తెగకు సంబంధించిన పని పాటలు, పెళ్ళి పాటలు, నలుగు పాటలు, హాస్యపు పాటలు, భక్తి పాటలు, శృంగార పాటలు, పండుగ పాటలకు సంబంధించిన పాటలను వివరించాను. బంజారా జీవన విధానంలోంచి పుట్టుకొచ్చిన పాటలు వారి సంస్కృతికి అద్దం పడతాయి.

4.2. యానాదుల పాటలు: వీరి పాటల్లో భక్తి పాటలు పని పాటలు, పెళ్ళి పాటలు, నలుగు పాటలు, శృంగార పాటలు, వ్యవసాయ పాటలు మొదలగు పాటలను సేకరించిన ఆ పాటల్లో ప్రతిఫలించిన అంశాలను చర్చించాను.

4.3. ఎరుకల పాటలు: వీరి పాటల్లో భక్తి పాటలు, పని పాటలు, పెళ్ళి పాటలు, హాస్యపు పాటలు, శృంగారపు పాటలు, పండుగ సంబంధించిన పాటలు ఉన్నాయి. వీటిలో ఎరుకల జీవన విధానం స్పష్టమౌతుంది.

4.4. చెంచు పాటలు: వీరి పాటల్లో పని పాటలు, గద్దె పాటలు, పండుగ పాటలు, భక్తి పాటలు, హాస్యపు పాటలు, తేనె పాటలు మొదలైన పాటలను పాడుతారు. వీరు పాడే ప్రతి పాటలోను వారి జీవన విధానం సంస్కృతి సంప్రదాయాలు ప్రతిఫలిస్తాయి.

ఈ నాలుగు తెగలకు సంబంధించిన మౌఖిక పాటలలో లభించిన సాహిత్యాంశాలను వారి జీవితాలకు అన్వయించి ఈ అధ్యాయంలో చర్చించడం జరిగింది.

ఐదవ అధ్యాయం: గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల గిరిజనుల పొడుపు కథలు

ఈ అధ్యాయంలో ప్రధానంగా మూడు జిల్లాలో క్షేత్ర పర్యటన ద్వారా సేకరించిన మౌఖిక పొడుపు కథలను పేర్కొన్నాను. నాకు లభించిన పొడుపు కథల ఆధారంగా కుటుంబ, వ్యవసాయానికి సంబంధించిన పొడుపు కథలు, ఆహార, పశు పక్ష్యాదులకు సంబంధించిన పొడుపు కథలుగా విభజించి ఆయా గిరిజన సమాజాలలో ప్రతిఫలించిన సాహిత్యాంశాలను పేర్కొన్నాను.

ఆరవ అధ్యాయం : గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల గిరిజనుల సామెతలు

ఈ అధ్యాయంలో మూడు జిల్లాలలో క్షేత్ర పర్యటన ద్వారా సేకరించిన సామెతలను వివరించాను. గిరిజన విజ్ఞానంలో సామెతలకు ఒక విశిష్టత ఉంది. గిరిజనుల సాంఘిక, సాంస్కృతిక జీవితాలనుండి పుట్టికొచ్చిన సామెతలు వారి ఆచార సంప్రదాయాలను ప్రతిబింబిస్తాయి. నేను సేకరించిన మౌఖిక సామెతలను మూడు రకాలుగా విభజించాను.

1. కుటుంబ జీవనానికి సంబంధమైన సామెతలు.
2. హాస్యపు సామెతలు
3. లోక సంబంధమైన సామెతలు మొదలైన అంశాలు ఈ అధ్యాయంలో పేర్కొన్నాను.

మొదటి అధ్యాయం

1. గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల భౌగోళిక పరిస్థితులు

1. గుంటూరు జిల్లా - భౌగోళిక పరిస్థితులు

1.1.1. పరిచయం:

ఆంధ్రప్రదేశ్ లో ఉన్న కోస్తా జిల్లాల్లో 'గుంటూరు జిల్లా' ఒకటి. ఈ జిల్లా 1794 సం॥లో 'నరసరావు పేట, వినుకొండ, గుంటూరు, దాచేపల్లి, ప్రత్తిపాడు, తుమరుకోట, బాపట్ల, మంగళగిరి, పొన్నూరు, రేపల్లి, తెనాలి, కూరపాడు, కొండవీడు, మార్టూరు' అనే పద్నాలుగు తాలుకాలతో ఏర్పడింది. 1859 వ సం॥లో ఈ జిల్లాను 'రాజమండ్రి, మచిలీపట్నం జిల్లాలలో విలీనం చేసి, కృష్ణా, గోదావరి జిల్లాలుగా నామకరణం చేసారు. 1904వ సం॥లో గుంటూరు, తెనాలి, సత్తెనపల్లి, పలనాడు, బాపట్ల, నరసరావు పేట, వినుకొండ, తాలుకాలతో గుంటూరు జిల్లా స్థిర రూపం దాల్చింది.

1.1.2. వైశాల్యం:

ఈ జిల్లా వైశాల్యం 11.390 చ.కి.మీ. ఈ ప్రాంతం జనాభా ప్రకారం చూస్తే 48,89,230 (2011 జనాభా లెక్కల ప్రకారం) మంది ప్రజలు నివసిస్తున్నారు. ఈ జిల్లా $15^0 46^1$-$16^0 50^1$ ఉత్తర అక్షాంశ రేఖలకు, $70^0 10^1$-$80^0 55^1$ తూర్పు అక్షాంశ రేఖలకు మధ్య ఉంది.

1.1.3. సరిహద్దులు:

ఈ జిల్లాకు తూర్పున - బంగాళాఖాతం, పడమర - ప్రకాశం, మహబూబ్‌నగర్ జిల్లాలు, దక్షిణాన - ప్రకాశం, ఉత్తరాన - నల్లగొండ, కృష్ణా జిల్లాలు సరిహద్దులుగా ఉన్నాయి.

1.1.4 గుంటూరు జిల్లా చరిత్ర:

గుంటూరు జిల్లాలో అశోకుడు నివసించినట్లుగా ఈ ప్రాంతంలో లభించిన చారిత్రక ఆధారాలను బట్టి చరిత్రకారులు చెబుతున్నారు. భట్టిప్రోలు, అమరావతి, నాగార్జున కొండ ప్రాంతాల్లో స్థాపించబడ్డ బౌద్ధ స్థూపాలు అశోకుని కాలమున స్థాపించినట్లు చరిత్రలు చెబుతున్నాయి. ఈ బౌద్ధ స్థూపాలపై అశోకుని కాలపు లిపితో

ఉన్న స్థూపాలు లభించాయి. ప్రాచీన బౌద్ధ స్థలాలుగా చెప్పబడుతున్న ఈ ప్రాంతాలు గుంటూరు జిల్లాలో ఉన్నాయి.

"క్రీ.శ. 1565 నాటి తళ్లికోట యుద్ధానంతరం గుంటూరు జిల్లా గోల్కొండ నవాబుల వశమై, తరువాత ఔరంగజేబ్ పాలన కిందికి వచ్చి, దక్కన్ సుబేదార్ నిజాం ఉల్‌ముల్క్ స్వతంత్రుడై ఆసఫ్‌జాహి రాజ్యాన్ని స్థాపించినప్పుడు నైజాముకు దక్కింది. అప్పట్లో గుంటూరు 'ముర్తజానగర్' అనే పేరుతో ప్రత్యేక సర్కార్ గా ఉండేది. క్రీ.శ. 1765 లో నైజాం నవాబు సర్కార్ జిల్లాలను ఇంగ్లీష్ వారికి ఇచ్చినప్పుడు ఈ జిల్లాను మినహాయించి బసలత్ జంగ్ అనే వ్యక్తికి జాగీరుగా ఇచ్చాడు. క్రీ.శ. 1778 లో దీన్ని మద్రాసు ప్రభుత్వం రెండేళ్ళు కౌలుకు పుచ్చుకొని వదిలి వేసింది. కాని క్రీ.శ. 1778 నాటికిది ఇంగ్లీషు వారి ఆధిపత్యంలో రేవుగా ఉండేది. అక్కడ వారి కర్మాగారం ఒకటి ఉండేది. క్రీ.శ. 1778-94 మధ్య మచిలీపట్నం నుంచి కంపెనీ సలహా సంఘం వారు ఈ జిల్లాను పరిపాలిస్తూ ఉండేవారు. క్రీ.శ. 1794 లో కృష్ణా జిల్లాను విభజించి 'గుంటూరు' ను ప్రత్యేక జిల్లా చేసి కలెక్టరును నియమించారు. కాని క్రీ.శ. 1859 లో మళ్ళీ కృష్ణా జిల్లాలో కలిపి క్రీ.శ. 1904 లో తిరిగి ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేశారు."[1] అని బూదరాజు రాధాకృష్ణ అంటారు.

1.1.5. శీతోష్ణస్థితి:

ఈ జిల్లాలో వాతావరణం వేడిగా ఉంటుంది. వేసవి కాలంలో మరింత వేడిగా ఉంటుంది. ఫిబ్రవరి నుండి జూన్‌ల మధ్య వేసవి కాలంగా ఉంటుంది. కొన్నిసార్లు ఏప్రిల్-మే నెలల్లో ఉష్ణోగ్రత భరించరానిదిగా ఉంటుంది. ఈశాన్య ఋతుపవనాలు ప్రారంభం కావడంతో వాతావరణం కాస్త చల్లబడుతుంది. నైరుతి ఋతుపవనాలు ఆగస్టు - సెప్టెంబరు వరకు వీస్తాయి. డిసెంబరు నుండి ఫిబ్రవరి నెలల మధ్య మంచు ఎక్కువగా పడుతుంది. చలి కాలంలో కూడా ఇతర ప్రాంతాల కంటే చల్లగా ఉంటుంది.

ఈ జిల్లాలోని 'రెంటచింతల' గ్రామం వేసవి కాలంలో 'రామగుండమంత' వేడిగా ఉంటుంది. ఈ గ్రామంలో మామూలుగా ఉష్ణోగ్రత 43^0 సెల్సియస్‌గా ఉంటుంది.

1.1.6. వర్షపాతం:

"ఈ జిల్లాలో నైరుతి ఋతుపవనాల వల్ల 'వర్షాలు' ఎక్కువగా పడతాయి. ఈ ప్రాంతంతో సామాన్య వర్షపాతం 890 మి.మీ. ఇంతులో నైరుతి ఋతుపవనాల వల్ల 560 మి.మీ వర్షపాతం నమోదవుతుంది. వేసవి కాలంలో 10 మి.మీ. వర్షపాతం, శీతాకాలంలో 8 మి.మీ. వర్షపాతం నమోదవుతుంది."[2] అని బూదరాజు రాధాకృష్ణ పేర్కొన్నారు.

1.1.7. నదులు:

గుంటూరు జిల్లాకు 'కృష్ణనది' ప్రధానమైంది. ఈ జిల్లా వ్యవసాయం మొత్తం ఈ నదిపైనే ఆధారపడి ఉంది. ఈ కృష్ణనది పల్నాడు తాలుకా నైరుతి దిక్కు నుండి ఈ జిల్లాలో ప్రవేశిస్తుంది. జ్రరివాగు, దిండినది ఉత్తర దిశలో ఈ నదిలో కలుస్తాయి. ఈ నది ఈశాన్య దిక్కుకు తిరిగి, నల్గొండ జిల్లాలోని నాగార్జున కొండను స్పర్శిస్తూ ప్రవహిస్తుంది. అంతేకాకుండా చంద్రవంక అను ఉపనది ఇందులో కలుస్తుంది. అంతేకాక ఈ నదిలో గోతివాగు, దిండివాగు, నాగులేరు తూర్పు దిక్కున కలుస్తాయి.

"నల్లమల కొండల తూర్పు భాగంలో వున్న మూతుకూరు వద్ద చంద్రవంక నది జన్మించింది. ఈ నది తూమురు కోట రిజర్వు అడవిలోకి ప్రవేశించే ముందు 70 అడుగుల ఎత్తు నుండి దూకుతుంది. దీనినే 'ఎత్తి పోతల జలపాతం' అంటారు. ఈ ప్రవాహం ఉత్తర దిశగా ప్రయాణం చేసి తూమురు కోటకు వాయువ్యదిక్కుగా కృష్ణనదిలో కలుస్తుంది. ఈ కృష్ణనదికి మరో ఉపనది 'నాగులేరు'. ఇది వినుకొండ తాలుకాలోని నాయకురాలి కనుమ వద్ద పుట్టింది. అంతేకాక గుండ్లకమ్మ నది కర్నూలులో పుట్టి గుంటూరు జిల్లా లోకి ప్రవేశిస్తుంది"[3] ఈ నది వల్ల వ్యవసాయ ఉపయోగాలు అంతగ ఉండదు, ఎందుకంటే ఎక్కువుగా ఎండిపోయి ఉంటుంది.

1.1.8. ఖనిజ సంపద:

"ఈ జిల్లా ప్రాంతంలోని 'సత్తెన పల్లి' తాలుకాలో కొల్లూరు గ్రామ ప్రాంతంలో వజ్రాల అన్వేషణ కోసం 60 వేల మంది ఉపయోగించారని ఫ్రెంచి యాత్రికుడు టావర్నియర్ వ్రాసి వున్నాడు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన "కోహినూరు వజ్రం" కొల్లూరు ప్రాంతంలోనే దొరికింది. అంతేకాకుండా మాడుగల, మల్లవరం, సారంగపల్లిల వద్ద పూర్వం వజ్రాల గనులుండేవి"[4] అని వై.వి. కృష్ణారావు అంటారు.

పల్నాడు ప్రాంతమంతా సిమెంట్ తయారీకి ఉపయోగించే నర్జీ సున్నపురాయి లభిస్తుంది. అంతేకాకుండా నడికుడి, మాచర్ల, కేసనపల్లి ప్రాంతాల్లో 'రామకృష్ణ సిమెంట్స్‌కు సున్నపు రాయి అందిస్తున్నాయి. "నాగార్జున సాగర్ నిర్మించడానికి అవసరమైన సిమెంట్‌ను అ రామకృష్ణ సిమెంట్‌యే సరఫరా చేసింది. సున్నపురాయి గనుల వల్ల నీటిలో సున్నం శాతం ఎక్కువగా ఉంటుంది. పల్నాడు ప్రాంతంలో సంవత్సరానికి కొన్ని వేల టన్నుల ఉత్పాదక శక్తి గల సిమెంట్ పరిశ్రమ కూడా నెలకొని ఉంది. అంతేకాక ధూకొండ, పెద్ద గవ్వల కొండ, బండల మెట్టు మొదలగు ప్రాంతాల్లో రాగి, ఇనుప ఖనిజాలు నిల్వలు వున్నట్లు తెలుస్తుంది.

1.1.9 అడవులు:

ఈ జిల్లాలో అడవుల విస్తీర్ణం ఎక్కువగానే ఉంది. వీటి (ఈ అడవుల) విస్తీర్ణం 8563.77 చ.కి.మీ. వ్యాపించి ఉన్నాయి. పల్నాడు కొండ ప్రాంతాల నుండి నేల తంగేడి, నేల వేము, శతావరి ఎక్కువగా లభిస్తాయి. డెల్టా ప్రాంతంలో 'మడ' అడవులు విరివిగా ఉన్నాయి.

ఈ ప్రాంతంలోని అడవులను మూడు రకాలుగా విభజించవచ్చు. అవి. (1) మైదానాల్లో పెరిగే 'చిట్టడవులు' (2) వాలు ప్రాంతాల్లో, లోయల వెలుపల పెరిగే 'వంట చెరుకు అడవులు (3) ఎక్కువ వాలు ప్రాంతాల్లో, లోయల లోతట్టు ప్రాంతాల్లో పెరిగే 'కలప అడవులు'.

1.1.10 పరిశ్రమలు:

గుంటూరు జిల్లాకు 43 కి.మీ పొడవున్న తీర ప్రాంతం ఉంది. అందువల్ల గుంటూరు జిల్లాలో మత్య పరిశ్రమ బాగా అభివృద్ధి చెందింది. బాపట్ల, నిడుబ్రోలు, నంది వెలుగులలో చేపల్ని వృద్ధి చేసే కేంద్రాలు ఉన్నాయి. నిజాంపట్నం వద్ద చేపల వేటకు వీలుగా ఓడరేవును ఏర్పాటు చేశారు. ఈ జిల్లా తీరప్రాంతం నుండి చేపలు, రొయ్యలను, బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, మొదలైన ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారు.

గుంటూరు జిల్లాలో మెట్ట ప్రాంతం అధికంగా ఉంది. కనుక ఈ ప్రాంతంలో 'పొగాకు' ను ఎక్కువగా పండిస్తారు. గుంటూరు జిల్లా పొగాకు దేశంలో బాగా ప్రసిద్ధి గాంచింది. అంతేకాకుండా ఈ పొగాకును 'రష్యా, జపాన్, అమెరికా' మొదలగు

దేశాలకు ఎగుమతిని చేసేవారు. గుంటూరు జిల్లా ఘాటైన "ఎండుమిర్చి"కి బాగా ప్రసిద్ధి. ఈ మిర్చిని నిల్వ ఉంచేందుకు 'కోల్డ్ స్టోరేజీ'లు అధికంగా ఉన్నాయి. గుంటూరు జిల్లా 'ఎండుమిర్చి'కి బాగా పేరు ప్రఖ్యాతి గాంచింది. అంతేకాకుండా పత్తి, నూనె, బియ్యం మొదలైన వాటికి వ్యాపార కేంద్రాలు ఉన్నాయి. చేసేవారు. గుంటూరు జిల్లా పత్తిని శుద్ధి చేసేందుకు అనేక మిల్లులు ఉన్నాయి.

1.1.11. వ్యవసాయం:

"గుంటూరు జిల్లాలో సాగునీటి సరఫరా ఉన్న ప్రాంతాల్లో వరి, వేరుశెనగ, పత్తి,పెసలు, మినుములు మొదలైన పంటలు పండిస్తారు. మెట్ట ప్రాంతాల్లో పొగాకు, మిరప, నువ్వులు, వేరుశెనగ మొదలైన పంటలు పండిస్తారు. తీర ప్రాంతంలో వున్న ఇసుకతో కూడిన భూములలో జీడి మామిడిని, వేరుశెనగ, కూరగాయలు, పంటలు పండిస్తారు. గుంటూరు జిల్లా సమీపంలో "లాం" అనే ఫారం వ్యవసాయ పరిశోధనా కృషిలో జాతీయ స్థాయిలో ప్రాధాన్యతను పొందింది. ఈ జిల్లాల్లో ఎక్కువగా ఎర్రనేలలు, ఇసుక నేలలు ఎక్కువగా ఉన్నాయి"[5]అని వై.వి. కృష్ణారావు అంటారు.

1.1.12 నీటిపారుదల:

గుంటూరు జిల్లాలో సాగునీటి సరఫరా కోసం కాలువల ద్వారా పంట భూములకు నీరు అందిస్తుంది. అంతేకాకుండా కృష్ణానదిపై నిర్మించబడిన నాగార్జున సాగర్, ప్రకాశం బ్యారెజ్‌ల ద్వారా జిల్లాలోని అనేక ప్రాంతాలకు సాగు నీరు అందిస్తోంది. విజయవాడ వద్ద నిర్మించిన ప్రకాశం బ్యారెజ్ డెల్టా ప్రాంతాలకు నీరందిస్తున్నది. దీనిని 1961లో నిర్మించారు. జిల్లాలోని 9.40 లక్షల భూమికి కృష్ణానది సాగు నీరందిస్తున్నది.

గుంటూరు జిల్లా ప్రాంతంలో పులిచింతల గ్రామం సమీపంలో కృష్ణానదిపై "పులిచింతల రిజర్వాయరును నిర్మించాలని ప్రభుత్వం ప్రతిపాదించడమైనది. ఈ ప్రాజెక్టు ద్వారా ఈ జిల్లాలోని 11.70 లక్షల భూములకు నీరందించవచ్చు అని ప్రభుత్వ అంచనా.

1.1.13 రవాణా:

"గుంటూరు జిల్లాలో 2714 కి.మీ. రోడ్లు ప్రభుత్వానివి. జిల్లా పరిషత్ కింద 2473 కి.మీ., మండల పరిషత్ కింద 1440 కి.మీ. మద్రాసు నుండి కలకత్తా వరకు

ఐదవ జాతీయ రహదారి. ఈ జిల్లాలో 158 కి.మీ. ప్రయాణం చేస్తుంది. గుంటూరు జిల్లాలో కలకత్తా నుండి మద్రాస్ వెళ్ళు ప్రధాన రైలు మార్గం ఉందని వై.వి. కృష్ణారావు పేర్కొన్నారు."[6]

1.1.14 తంతి-తపాలా:

గుంటూరు జిల్లాలో ప్రధాన తంతి తపాలా ఆఫీసులు 8 ఉన్నాయి. అంతేకాక 162 ఉపకార్యాలయాలు, 697 శాఖా కార్యాలయాలు ఉన్నాయి. ఇవికాక ఇక్కడ టెలిఫోన్ ఎక్స్ఛేంజీలు 104, సుదూర ప్రాంతాలకు వినియోగించే ఫోన్లు 250, మరియు టెలిగ్రాఫ్ ఆఫీసులు 237 ఉన్నాయి.

1.1.15 వైద్య సదుపాయాలు:

గుంటూరు జిల్లాలో ఉన్న ఆసుపత్రులలో కెల్లా పెద్ద ఆసుపత్రి, పేరు ప్రఖ్యాతులు గాంచినది ప్రభుత్వ ఆసుపత్రి. దీనిని 1846 వ సం॥లో ప్రారంభించారు. ఆంధ్రరాష్ట్రంలో ఉన్న తొమ్మిది జనరల్ ఆసుపత్రుల్లో గుంటూరు జనరల్ అసుపత్రి ఒకటి. అంతేకాక గుంటూరు జిల్లాలో ఆయుర్వేద డిస్పెన్సరీలు 3, హోమియో డిస్పెన్సరీలు 12, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు 15, అల్లోపతి ఆసుపత్రులు 15 మొదలగునవి ఉన్నాయి.

1.1.16 విద్య:

భారతదేశములోని పెద్ద విశ్వవిద్యాలయములలో ఒకటైన ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం గుంటూరు జిల్లాలో ఉంది. ఈ జిల్లాలో మంచి పేరున్న విద్యా సంస్థల్లో ఆంధ్ర క్రిష్టియన్ కళాశాల, ప్రభుత్వ వైద్య కళాశాల, హోం సైన్స్ కళాశాల మొదలగునవి ఉన్నాయి. అంతేకాక గుంటూరు జిల్లాలో ప్రాథమిక పాఠశాలలు 2,566, ఓరియంటల్ పాఠశాలలు 252, ప్రీ-ప్రైమరీ పాఠశాలలు 9, కేంద్రియ పబ్లిక్ పాఠశాలలు 2, అంధ విద్యార్థుల పాఠశాలలు 305 మొదలైన పాఠశాలలు గుంటూరు జిల్లాలో ఉన్నాయి. అంతేకాక ప్రభుత్వ జూనియర్ కళాశాలలు 213, డిగ్రీ కళాశాలలు 49, పాలిటెక్నిక్ కళాశాలలు 15, పారిశ్రామిక శిక్షణా కేంద్రాలు 20 మొదలగు కళశాలలు ఉన్నాయి.

1.1.17 గుంటూరు జిల్లాలో గిరిజన జనాభా - విస్తరణ:

2011 జనాభా లెక్కల ప్రకారం గుంటూరు జిల్లాలోని గిరిజన తెగలు ఈ క్రింది విధంగా ఉన్నారు. ఈ జిల్లాలో మొత్తం జనాభా 48,89,230 మంది ప్రజలు నివసిస్తున్నారు. అందులో గిరిజనులు జనాభా పరంగా చూస్తే

గిరిజన తెగ	జనాభా సంఖ్య
1. సుగాలి	82,042
2. ఎరుకల	68,007
3. యానాది	48,012
4. చెంచులు	10,096

1.1.18 మండలాలు:

గుంటూరు జిల్లాను భౌగోళికంగా 57 మండలాలుగా విభజించవచ్చు. అవి.

1. మాచర్ల
2. గురజాల
3. రెంటచింతల
4. దాచేపల్లి
5. మాచవరం
6. అచ్చంపేట
7. బెల్లంకొండ
8. క్రోసూరు
9. అమరావతి
10. తుళ్ళూరు
11. తాడేపల్లి
12. మంగళగిరి
13. తాడికొండ
14. పెదకూరవపాడు
15. సత్తెనపల్లి
16. రాజుపాలెం
17. పిడుగురాళ్ల
18. కారంపాడి
19. దుర్గి
20. వెల్దుర్తి
21. బొల్లాపల్లి
22. నరికల్లు
23. ముప్పాళ్ళ
24. ఫిరంగిపురం
25. మేడికొండూరు
26. గుంటూరు
27. పెదకాకాని
28. దుగ్గిరాల
29. కొల్లిపర
30. కొల్లూరు
31. వేమూరు
32. తెనాలి
33. చుండూరు
34. చేబ్రోలు
35. వట్టి చెరుకూరు
36. ప్రత్తిపాడు

37. ఎడ్లపాడు
38. నాదెండ్ల
39. నరసరావుపేట
40. రొంపిచెర్ల
41. ఈపూరు
42. శావల్యాపురం
43. వినుకొండ
44. నూజెండ్ల
45. చిలకలూరిపేట
46. పెదనందిపాడు
47. కాకుమాను
48. పొన్నూరు
49. అమృతలూరు
50. చెరుకుపల్లి
51. భట్టిప్రోలు
52. రేపల్లె
53. నగరం
54. నిజాంపట్నం
55. పిట్టలవాని పాలెం
56. కర్లపాలెం
57. బాపట్ల

1.1.19 చూడదగిన ప్రదేశాలు:

గుంటూరు జిల్లాలో చూడదగిన చారిత్రక ప్రాంతం అమరావతి, కోటప్పకొండ, భట్టిప్రోలు, ఉండవల్లి గుహలు, మాచర్ల, కేసనపల్లి, బాపట్ల సముద్రపు ఒడ్డు, మంగళగిరి, పొన్నూరు మరియు మ్యూజియం. ఈ జిల్లాలోనే ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన బౌద్ధ స్థూపం కూడా ఉంది. అంతేకాక మంగళగిరి చూడదగిన ప్రాంతం. ఆ ప్రాంతంలో వున్న గాలి గోపురం విశేషమైంది. పానకాల స్వామి దేవాలయం ప్రసిద్ధి చెందింది. కృష్ణా బ్యారేజ్‌కు దక్షిణం వైపు 'ఉండవల్లి' గ్రామం ఉంది. ఇక్కడ అతి పురాతన గుహలు ఉన్నాయి. వీటిని క్రీ.శ. 420-620 ల మధ్య కాలంలో విష్ణుకుండి రాజులు త్రవ్వించారు. దీనిని అనంత పద్మనాభ స్వామికి అంకితం ఇవ్వబడింది. అంతేకాక ఈ జిల్లాలో బాపట్ల కూడ చూడదగిన ప్రాంతం. ఇక్కడ ప్రాచీనమైన ఓడరేవు ఉంది. ఈ ఓడరేవును 18వ శతాబ్దిలో ఫ్రెంచివారు ఒక నివేదికను ఏర్పాటు చేశారు. సముద్రంలో చేపలు పట్టటానికి వెళ్ళేవారికి, తుఫాను సూచికలను తెలపడానికి, ప్రమాద సూచికంగా జెండా ఎగురవేయడానికి వేదికపై కొయ్యను ఏర్పాటు చేసాడు. ఈ ప్రాంతంలో కళ్ళు ఉప్పు ఎక్కువగా తయారు చేస్తారు. ఈ ఉప్పును ప్రకాశం, కర్నూలు, నెల్లూరు మొదలగు ప్రాంతాలకు ఎగుమతి చేస్తారు.

1.2 ప్రకాశం జిల్లా - భౌగోళిక పరిస్థితులు

ఆంధ్రప్రదేశ్ అవతరించిన తరువాత కొత్తగా ఏర్పడ్డ జిల్లాల్లో 'ఒంగోలు జిల్లా ఒకటి'. ప్రకాశం జిల్లా ముఖ్య పట్టణము 'ఒంగోలు'. ఈ జిల్లాను 02-02-1970న ఒంగోలు జిల్లా అనే పేరుతో ఏర్పాటు చేశారు. తరువాత డిసెంబరు 5, 1972వ తేదిన ఈ జిల్లాలో పుట్టిన గొప్ప దేశభక్తుడు మరియు ఆంధ్రరాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి అయిన 'ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు గారు ఈ జిల్లాకు చెందినవారు అయినందు వల్ల ఆయన 'జ్ఞాపకార్ధముగా' 'ప్రకాశం జిల్లా' గా నామకరణము చేయబడినది. ఈ జిల్లా ఆంధ్రప్రదేశ్ లో 21వ జిల్లాగా ఏర్పడింది. ఈ జిల్లా గుంటూరు, నెల్లూరు, కర్నూలు అను మూడు జిల్లాల నుండి కొన్ని ప్రాంతాలను విడదీసి ప్రకాశం జిల్లాగా ఏర్పాటు చేశారు. అవి గుంటూరు జిల్లాలోని ఒంగోలు డివిజన్ నుండి ఒంగోలు, అద్దంకి, చీరాల తాలుకాలను, నరసరావుపేట డివిజన్ నుండి సంతమాగులూరు, నెల్లూరు జిల్లా నుండి కందుకూరు డివిజన్‌లోని కందుకూరు, కనిగిరి, పొదిలి తాలుకాలను, కర్నూలు జిల్లా నుండి మార్కాపురం, గిద్దలూరు తాలుకాలను కలిపి మొత్తం తొమ్మిది తాలుకాలతో ఈ జిల్లాను ఏర్పాటు చేశారు.

1.2.1. వైశాల్యం:

ఈ జిల్లా విస్తీర్ణం 17.626 చ.కి.మీ. ఇది రాష్ట్ర విస్తీర్ణంలో 6.41 శాతం. ఈ జిల్లా 15^0 30^1 - 16^0 ఉత్తర అక్షాంశాలు,79^0-80^0 తూర్పు రేఖాంశాల మధ్య విస్తరించి ఉంది.

ఈ జిల్లా లో 2001 జనాభా లెక్కల ప్రకారం మొత్తం జనాభా 3,055,000 మంది ప్రజలు నివసిస్తున్నారు. జన సాంద్రత: 173/కి.మీ. (448/చ.కి.మీ). అంతేకాక పట్టణ ప్రాంతంలో జనాభా 4,66,000 మంది ప్రజలు నివసిస్తున్నారు, అందులో మగవాళ్ళు 1,55,000, ఆడవాళ్ళు 15,05,000 మంది జనాభా నివసిస్తున్నారు. ఈ జిల్లా అక్షరాస్యత శాతం 57.86.

1.2.2 సరిహద్దులు:

ఈ జిల్లాకు ఉత్తరం గుంటూరు, మహబూబ్‌నగర్ జిల్లాలు. పడమర కర్నూలు జిల్లా, దక్షిణాన కడప, నెల్లూరు జిల్లాలు, తూర్పున బంగాళాఖాతం సరిహద్దులుగా ఉన్నాయి.

నాగభైరవ కోటేశ్వర రావు ప్రకాశం జిల్లా గురించి రాసిన గేయం-

వందనం వందనం జన్మభూమీ
ప్రకాశం జిల్లా మా మాతృభూమీ

తూరుపుగా సాగరమే తోరణ పీఠం
పడమరగా నల్లమలే బంగారు మకుటం
కందుకూరు మార్టూరులు వింజామరలై
కనిగిరి నీ సదనమే - పొదిలి నీకు హృదయమే

బుద్ధుని భోధనలందెను త్రిపురాంతకము
ఎర్రన కవి భారతమే మన కంకితము
త్యాగరాజు గాన సుధాలహరులు మనవే
మహానట విలాసుడు - మన బండార్ రాముడు

ఒంగోల్ గిత్తలు ఘనతలు ఆనవాలుగా
మార్కాపూర్ పలకలు మన ఓనమాలు
చీరాలే చేనేతై, చీమకుర్తి గ్రానైటై
కంభం తటాకమే - ఘనకీర్తి పతాకమై

కాటమరాయని కదనపు సాహసగీతి
మోటుపల్లి తిప్పయ వాణిజ్యపు ఖ్యాతి
రామదండు గోపాలుని ఉద్యమ స్ఫూర్తి
ధీరుడాంధ్ర కేసరి - ధైర్యం మన ఊపిరి

అద్దంకి గిద్దలూరు ఆత్మ ఒక్కటే
గుండ్లకమ్మ పాలేరుల గుండె ఒక్కటే
మన జిల్లా మనసుల్లో మమత ఒక్కటే
అపురూప చరిత్రవే - అలరించే ధాత్రివే

(ప్రకాశం జిల్లా రజతోత్సవ సంచిక; చివరి పేజి)

1.2.3 ప్రకాశం జిల్లా చరిత్ర:

"ఈ ప్రాంతాన్ని మౌర్యులు, శాతవాహనులు, ఇక్ష్వాకులు, పల్లవులు, తూర్పు వేంగి చాళుక్యులు, పశ్చిమ బాదామ్ చాళుక్యులు, రాష్ట్ర కూటులు, పశ్చిమ కళ్యాణ చాళుక్యులు, నెల్లూరు చోళులు, కాకతీయులు, పాండ్యులు, అద్దంకి, కొండవీడు రెడ్డి రాజులు, విజయనగర రాజులు, కుతుబ్‌షాహీలు, మొగలులు, అసఫ్‌జాహీలు, కర్ణాటక నవాబులు మొదలైనవారు పరిపాలించారు.

1790లో బ్రిటీషు వారు కర్ణాటకను స్వాధీనం చూసుకోవడంతో ఈ ప్రాంతం కూడా సుమారు ఒక దశాబ్దం తరువాత 1801లో వారి ఆధీనంలోకి వచ్చింది. విజయనగర రాజుల కాలంలో కనిగిరి సీమ పరిపాలనా విభాగానికి ముఖ్యపట్టణంగా ఉండేది.

తాల్లూరు మండలంలోని ధర్మవారిపాలెం గ్రామంలో లభించిన బంగారు నాణేలను బట్టి చూస్తే క్రీ.పూర్వం 1వ శతాబ్దిలో శాతవాహనులు ఈ ప్రాంతాన్ని పరిపాలించినట్లు తెలుస్తోంది. శాతవాహనుల తరువాత ఈ ప్రాంతం ఇక్ష్వాకుల పరిపాలనలోకి వెళ్ళింది. క్రీ.శ. 250-270 కాలంలోని శిలాశాసనాలు పాత ఒంగోలు తాలుకాలో లభించాయి."[7] అని శ్రీ ఎస్. భూపాల్‌రెడ్డి అంటారు.

ఈ జిల్లాలో ప్రోలయ వేమారెడ్డి ఆస్థానాన్ని అలంకరించిన కవులలో కవిత్రయంలో చివరివాడయిన 'ఎఱ్ఱన' ఉండటం గమనించదగినది. ఎఱ్ఱన ఈ ప్రాంతాన్ని గురించి తన 'హరివంశం' లో ఈ క్రిందిగా పేర్కొన్నాడు.

"తనకు నద్దంకి లేగు రాజధానిగాబ
రాక్రమంబున బహుమరాక్రమించి
యనుజ లేనుజ బాంధవ మిత్రజనులకిచ్చే
ఎదుర మెవ్వారొ వేమ భూమేశ్వరునకు"

(హరివంశం, 1-23)

టంగుటూరి ప్రకాశం పంతులు ఈ ప్రాంతంలో జరిగిన స్వాతంత్ర్య సమరానికి నాయకత్వం వహించారు. 1963 జూన్ లో కూడా గాంధీజీ ఈ ప్రాంతానికి వచ్చారు. 1956లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత 1970 వరకు ఈ జిల్లా ప్రాంతం కర్నూలు, గుంటూరు, నెల్లూరు జిల్లాలతో కలిసి ఉండేది. 1970లో ఒంగోలు జిల్లా ఏర్పాటు చేసి, 1972లో ప్రకాశం జిల్లాగా రూపాంతరం చెందింది.

ఈ జిల్లా కేంద్రమైన ఒంగోలును శాతవాహనుల కాలంలో 'పోగిప్రోలు' గా వ్యవహరించే వారు. రానురాను ఈ పోగిప్రోలు - ఓగిప్రోలు గా పిలిచేవారు. అద్దంకి

రాజుల వద్ద 'వంగల' అనే ఇంటి పేరుతో ఒక జ్యోతిష్యుడు ఉండేవాడని అతని ఇంటి పేరు ఆధారంగా వంగల అనేది తరువాతి కాలంలో వంగప్రోలుగా, ఒంగవోలుగా, 'ఒంగోలు'గా రూపు దిద్దుకున్నట్లు తెలుస్తుంది.

ఏ ప్రాంతం వారి జీవన విధానం, ఆచారవ్యవహారాలు, వేడుకలు, వినక్షదాలు, ఆచార సంప్రదాయాలు మొదలైన వాటిని ఆధారం చేసుకొని వచ్చేదే సాహిత్యం. అంతేకాకుండా ఆ ప్రాంతపు ప్రకృతి, సహజమైన నది నదాలు, కొండలు, పర్వతాలు, అడవులు, వాతావరణం మొదలగు వాటిపై ఆధారపడి ఉంటుంది. కాబట్టి ఈ జిల్లాలోని గిరిజన ప్రజల సాహిత్య సంస్కృతులను అధ్యయనం చేయడానికి ఆ జిల్లా భౌగోళిక పరిస్థితుల్ని, వాతావరణ విశేషాల్ని, వ్యాపారాల్ని, పంటలు, ఆ ప్రాంతంలో ఉండే వాగు వంకల్ని, నదినదాల్ని, పర్వతాల్ని, అడవుల్ని గురించి అవగాహన చేసుకోవడం అవసరం. కాబట్టి స్థూలంగా వాటి వివరణ ఇలా ఉంది.

1.2.4 కొండలు:

ఈ జిల్లా నల్లమల, వెలుగొండ కొండలకు ప్రసిద్ధి చెందినవి. అందులో ఈ జిల్లా నుండి నల్లమల కొండలు ఇది వరకటి గిద్దలూరు, మార్కాపురం తాలుకాలలో వ్యాపించి ఉండగా, వెలుగొండ కర్నూలు, కడప జిల్లాల సరిహద్దులలలో ఉన్నాయి. నల్లమలలో నంది కనుమ, మాబాల కనుమ అనే రెండు ముఖ్యమైన కనుమలు ఉన్నాయి. ఈ నంది కనుమ పశ్చిమాన గల కర్నూలు, బళ్ళారి జిల్లాలకు, తూర్పున కోస్తా జిల్లాలకు ప్రధాన మార్గం కాగా, మా బాల కనుమ పశ్చిమాన ఆత్మకూర్, కర్నూలును, తూర్పున దోర్నాల, యర్రగొండ పాలెం, మార్కాపురం లను కలుపుతుంది. ప్రకాశం జిల్లాలోని కొండల్ని చీమకుర్తి కొండలు అని అంటారు. ఇవి చాలా ఎత్తైనవి.

1.2.5 అడవులు:

ఈ జిల్లాలో 46.65 హెక్టార్ల అటవీ విస్తీర్ణం ఉన్నట్లు అటవీ శాఖ వారు గుర్తించారు. ఈ జిల్లాలో నల్లమల అడవులు యర్రగొండ పాలెం, దోర్నాల, అర్ధవీడు, రాచర్ల, గిద్దలూరు, వెలుగొండ, కొమరోలు, బేస్తవారి పేట, కొనకల మెట్ల గ్రామాలను తాకుతూ 113 కి.మీ. పొడవు 32 కి.మీ. వెడల్పు విస్తరించి ఉంది. ఒంగోలు, చీమకుర్తి, కనిగిరి, కందుకూరు ప్రాంతాలలో కొండలు ఎక్కువగా కలిగి ఉన్నాయి.

ఈ అడవులలో వృక్ష సంపద, జంతు సంపద ఎక్కువగా కలిగి ఉన్నాయి. ఈ సంపదల ఆధారంగానే ఈ జిల్లాలోని ఎక్కువ మంది గిరిజనులు జీవనం

కొనసాగిస్తున్నారు. ఈ అడవులలో సుమారు అనేక రకాలైన ఫల, పుష్ప వృక్షాలు ఉన్నట్లు గుర్తించారు. ముఖ్యంగా ఈ అడవులలో పశుగ్రాసం ఎక్కువగా ఉండటం చేత ఈ అడవి దరిదాపు ప్రాంతంలో జీవించేవారు. ఈ పశు సంపద మీద ఎక్కువగా ఆధారపడి జీవిస్తున్నారు.

నల్లమల అడవుల నుంచి టేకు, ఎర్రచందనం, నల్లమద్ది మొదలగునవి విలువైన కలప లభిస్తుంది. జిల్లాలోని గిద్దలూరు, మార్కాపురం అడవుల్లో 'మంచి గడ్డి మైదానాలు కూడా ఎక్కువ శాతం ఉన్నాయి. అటవీ ఉత్పత్తుల్లో వంటచెఱుకు, విలువైన కలప, వెదురు, జీడిపప్పు మొదలగునవి ముఖ్యమైనవి. ఈ అడవులలో వెదురు అధికంగా లభించడం వలన ఈ వెదురుతో అనేక రకాలైన వస్తువులను తయారు చేసి బయట వారికి అమ్మి వచ్చే డబ్బుతో ఈ ప్రాంతం గిరిజనులు ఎక్కువగా ఆధారపడి జీవిస్తున్నారు. ఈ వెదురు, వేప మొదలగు వాటిని ఉపయోగించి తమ గృహ నిర్మాణం తయారు చేసుకుంటారు. ఈ ప్రాంతంలో ఉండే గిరిజనులు ఈ అడవులలో చింతపండు, కుంకుడు, ఉసిరి, కరక్కాయలు, గానుగపప్పు, ముష్టి గింజలు, సారా గింజలు, ఈత బద్దలు మొదలైన వాటిని గిరిజన కార్పోరేషన్‌లో అమ్మి తమ జీవన విధానం కొనసాగిస్తుంటారు గిరిజనులు.

ఈ జిల్లాలో ప్రత్యేకించి ఈ అడవులలో లభించే 'తేనె' గిరిజన వాసులకు ఎన్నో రకాలుగా ఉపయోగపడుతుంది. అంతేకాకుండా ఈ అడవులలో లభించే "తుంగి" గిరిజనులకు ముఖ్యమైన ఆధారం. దీని ద్వారా బీడీలు తయారు చేసుకోవడానికి ఉపయోగిస్తారు.

1.2.6 నదులు:

ఈ జిల్లాలో ప్రవహించే నదులలో 'గుండ్లకమ్మ, మూసీ, పాలేరు, మున్నేరు, సగిలేరు అనేవి పెద్ద నదులు. వీటిలో 220 కి.మీ. లు ప్రవహించే 'గుండ్లకమ్మ నది జిల్లా యొక్క తాగునీటి, సాగునీటి అవసరాలకు తల్లి వంటిది. తమ్మిలేరు, ఈగిలేరు, గుడిశలేరు అనే చిన్న నదులు, వాగేరు వాగు, నల్లవాగు, యేడి వంగల వాగు మొ॥న వాగులు కూడా జిల్లాలో ప్రవహిస్తున్నాయి.

ఒంగోలు సమీపాన 'ఉల్చి' అనే గ్రామం వద్ద బంగాళాఖాతం కలుస్తుంది. జిల్లాలో సముద్ర తీరం 102 కి.మీ. కలదు. సముద్ర తీరంలో గల గ్రామాలు చీరాల, వేటపాలెం, చినగంజాం, ఒంగోలు, కొత్తపట్నం, టంగుటూరు, సింగరాయకొండ, ఉలవపాడు,

గుడ్లూరు మొ॥నవి కలవు. ఈ జిల్లాలో అతి ప్రాచీనమైన చెఱువు "కంభం" ప్రాంతంలో ఉంది. దీనిని "కంభం చెఱువు" అనే పేరుతో పిలుస్తారు. ఈ చెఱువు వలన వేలాది ఎకరాల భూమి సాగు అవుతుంది. ఈ 'కంభం చెఱువు'ను శ్రీ కృష్ణదేవరాయలు కట్టించారు.

1.2.7 వ్యవసాయం:

ఈ జిల్లాలో 70 శాలం ఎర్రనేలలు, 30 శాతం రేగడి నేలలు ఉన్నాయి. మొత్తం వైశాల్యంలో 52 శాతం భూములను సాగు చేస్తున్నారు. ఈ ప్రాంతంలో పండించే పంటలలో వరి, పత్తి, పొగాకు మొదలైన పంటలు ఎక్కువగా పండిస్తారు. అంతేకాక మిర్చి, రాగులు, జొన్నలు, ఆముదం, వేరుశెనగ, ఉలవలు, కందులు, పెసలు, పసుపు కొమ్ములు, పొద్దు తిరుగుడు పువ్వు మొ॥న పంటలు కూడా పండిస్తారు. జిల్లాలోని చినగంజాం, ఒంగోలు, కొత్తపట్నం, ఉలవపాడు, సింగరాయకొండ మొదలైన ప్రాంతాల్లో I.R.D.C సౌజన్యంతో చేపలు, రొయ్యల చెరువులు కూడా బాగా అభివృద్ధి చెందాయి. ఈ చేపలు, రొయ్యలు అనేక ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారు. మోడం పల్లెలో నర్సరీ పరిశోధన కేంద్రం, దర్శిలో వేరుశెనగ పరిశోధన కేంద్రం, వ్యవసాయ పరిశోధన కేంద్రం, కందుకూరులో పొగాకు పరిశోధన కేంద్రం ఉన్నాయి.

గుంటూరు జిల్లా నుండి ప్రకాశం జిల్లాలో కలిపిన ప్రాంతాలలో ప్రకాశం బ్యారేజి, నాగార్జున సాగర్ కుడి కాలువ ద్వారా నీటి సౌకర్యం కలుగుతుంది. మిగిలిన ప్రాంతాలలో కమ్మనూరు కాలువ, దిప్పాయి పాలెం ప్రాజెక్టు, రాళ్ళపాడు, మోపాడు, కనిగిరి రిజర్వాయర్లు ద్వారా భూములను నీటి సౌకర్యం కలుగుతుంది.

ఇటీవల ప్రభుత్వం 'వెలుగొండ ప్రాజెక్టు' పనులను కొనసాగిస్తున్నది. ఈ ప్రాజెక్టు వలన తాగునీటికి, సాగునీటికి బాగా ఉపయోగపడుతుంది. ఈ ప్రాజెక్టు ద్వారా కొన్ని వేల మెట్ట భూములు సాగులోకి వస్తాయి.

1.2.8 పరిశ్రమలు:

ఈ జిల్లాలో పరిశ్రమలకు అనుకూలమైన ప్రకృతి వనరులు పుష్కలంగా ఉన్నాయి. జిల్లాలో పండే పొగాకు, ప్రత్తి పంటకు ఆధారంగా చేనేత, కుటీర పరిశ్రమలు వేలాది మందికి జీవన ఆధారంగా నిలచాయి. 'ప్రపంచంలోనే అతి శ్రేష్టమైన 'గాలాక్సీ గ్రానైట్ రాళ్ళు' ఈ జిల్లాలోనే దొరుకుతాయి. ఎన్నో గ్రానైట్ గనుల సంబంధిత పరిశ్రమలు జిల్లాలో వెలిసాయి. జిల్లాలోని మార్కాపురం ప్రాంతంలో లభించే పలకలు దేశంలో పలు ప్రాంతాలకు ఎగుమతి చేయడం జరుగుతుంది. దేశం మొత్తంలో 91 శాతం

పలకలు ఇక్కడే తయారవుతున్నాయి. అంతేకాక 'ఒంగోలు జాతి ఎద్దులకు విశేషమైన ఆధరణ ఉంది. ఈ ఎద్దులకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాయి. జిల్లాలో కొంతమంది ఈ ఎద్దులను పెంచడమే వృత్తిగా పెట్టుకున్నారు. దేశానికి, రాష్ట్రానికి కీర్తి ఆర్జించిన "ముర్రాజాతి" పశువులకు ఒంగోలు నిలయం. జిల్లాలో కొన్ని ప్రాంతంలో సున్నపు రాయి, కలర్ గ్రానైట్, బ్లాక్ గ్రానైట్, ఇటుక బట్టీలు ఎక్కువగా ఉన్నాయి. సముద్ర తీరం పొడవున 5000 ఎకరాల విస్తీర్ణంలో 'ఉప్పు'ను పండిస్తున్నారు.

"కోట్లాది డాలర్ల విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించే చీమకుర్తి గ్రానైట్ ఖనిజాల ఆధారంగా ఒక్క పరిశ్రమ కూడా ఈ జిల్లా లేక పోవడం శోచనీయం."[8] ఖనిజ సంపదకు మూల భూతమైన "అప్పర్ గొండ్వానా" కందుకూరు పరిసర ప్రాంతాలలో లభిస్తుంది. ఒంగోలు ప్రాంతాలలో క్వార్టర్ మెగ్నటిక్ రాళ్ళు లభిస్తాయి. ఈ రాళ్లకు మంచి ఆధరణ ఉంది. రాళ్ళను పగల కొట్టడానికి, వాటిని వాహనాలలో వెక్కించడానికి అనేక కార్యక్రమాలలో 'గిరిజనులు' ఆ ప్రాంతంలో కూలీలుగా పని చేస్తున్నారు. వేటపాలెంలో అగరుబత్తి, బీడి పరిశ్రమలు ఉన్నాయి.

1.2.9 వాతావరణం:

"ఈ జిల్లాలోని కోస్తా ప్రాంతాల్లో సముద్రపు గాలి వలన అన్ని కాలాల్లోను ఒకే రకంగా ఉంటుంది. ఇతర ప్రాంతాల్లో, ముఖ్యంగా మెట్ట ప్రాంతాల్లో వేసవి కాలం చాలా తీవ్రంగా ఉంటుంది. జూన్-సెప్టెంబరు లో నైరుతి ఋతుపవనాలు, అక్టోబరు-డిసెంబరు లో ఈశాన్య ఋతుపవనాలు వలన వర్షాలు బాగా కురుస్తాయి."[9] అని భూపాల్‌రెడ్డి అంటారు.

1.2.10 సహకార సంఘాలు:

"ఈ జిల్లాలో 1600 వరకు సహకార సంఘాలు ఉన్నాయి. వాటి సభ్యత్వం సుమారు 2,62,000. వాటిలో 617 సాధారణ సహకార సంఘాలు, 69 చేనేత సహకార సంఘాలు, 116 పారిశ్రామిక సహకార సంఘాలు, 77 మత్స్య సహకార సంఘాలు, 356 పాల సహకార సంఘాలు, 98 గృహ నిర్మాణ సహకార సంఘాలు, 96 గొర్రెల కాపరుల సహకార సంఘాలు, 117 బలహీన వర్గాల సహకార సంఘాలు"[10] ఉన్నట్లు భూపాల్‌రెడ్డి పేర్కొనడం జరిగింది.

1.2.11 పరిపాలన విధానం:

ఒంగోలు పట్టణ కేంద్రంగా ఉన్న ప్రకాశం జిల్లాలో మూడు రెవెన్యూ డివిజన్లు ఉన్నాయి. అవి. 1. ఒంగోలు 2. కందుకూరు 3. మార్కాపురం

తాలుకాల ప్రకారం చూస్తే 15 తాలుకాలు ఉన్నాయి. అవి.

1. ఒంగోలు	6. కందుకూరు	11. దర్శి
2. మద్దిపాడు	7. కొండేపి	12. మార్కాపురం
3. అద్దంకి	8. కనిగిరి	13. యర్రగొండపాలెం
4. చీరాల	9. పొదలి	14. గిద్దలూరు
5. పర్చూరు	10. తర్లుపాడు	15. బేస్తవారిపేట

ప్రకాశం జిల్లాలో మూడు మున్సిపాలిటీలు ఉన్నాయి. అవి.

1. ఒంగోలు
2. చీరాల
3. మార్కాపురం

ప్రకాశం జిల్లాలో 1093 గ్రామాలు, ఒక పార్లమెంటు నియోజక వర్గం, 14 శాసనసభ నియోజక వర్గాలు ఉన్నాయి. అవి జిల్లాలో మొత్తం **56 రెవెన్యూ మండలాలు ఉన్నాయి.**

అవి.

1. ఒంగోలు	16. చీరాల
2. టంగుటూరు	17. వేటపాలెం
3. కొత్తపట్నం	18. చినగంజాం
4. నాగులుప్పలపాడు	19. పర్చూరు
5. చీమకుర్తి	20. ఇంకొల్లు
6. మద్దిపాడు	21. కారంచేడు
7. అద్దంకి	22. కందుకూరు
8. సంతనూతలపాడు	23. గుడ్లూరు
9. కొరిసెపాడు	24. వోలేటివారిపాలెం
10. పంగులూరు	25. పొన్నలూరు
11. జంకవరపు పనగలు	26. కొండేపి
12. బల్లికురవ	27. జరుగుమల్లి
13. సంతమాగులూరు	28. సింగరాయకొండ
14. మార్టూరు	29. ఉలవపాడు
15. యద్దనపూడి	30. లింగసముద్రం

31. కనిగిరి
32. హనుమంతునిపాడు
33. పామూరు
34. వెలిగండ్ల
35. చంద్రశేఖరపురం
36. పెద్దచెర్లపల్లి
37. పొదిలి
38. కొనకనమిట్ల
39. మర్రిపూడి
40. దర్శి
41. తాళ్ళూరు
42. ముండ్లమూరు
43. దొనకొండ
44. కురిచేడు
45. తర్లుపాడు
46. మార్కాపురం
47. దోర్నాల
48. పెద్ద అరవీడు
49. యర్రగొండపాలెం
50. త్రిపురాంతకం
51. పుల్లల చెరువు
52. గిద్దలూరు
53. రాచెర్ల
54. కొమరోలు
55. బేస్తవారిపేట
56. కంభం

1.2.12 జనాభా:

"2011 జనాభా లెక్కల ప్రకారం చూస్తే ఈ జిల్లా జనాభా 33,92,764. వారిలో 27,30,648 మంది గ్రామీణ ప్రాంత జనాభా కాగా 6,62,116 మంది పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్నారు. అయితే ఈ జిల్లాలో గిరిజన జనాభాలో యానాది - 61,011, ఎరుకల - 29,042, లంబాడీలు - 16,290, చెంచులు - 49,230 మంది గిరిజనులు నివసిస్తున్నారు."[11]

1.2.13 విద్య:

ఒంగోలులో మొట్టమొదట 'అమెరికన్ బాప్టిస్ట్ మిషన్ వారు 1867 లో బాలికల పాఠశాల ప్రారంభించారు. ఈ జిల్లాలో 1952 లో చివుకుల శ్రీరామ శర్మ కాలేజి, 1956 లో చీరాల ఊటుకూరి రామయ్య శాస్త్రి, యార్లగడ్డ రంగనాయకుల కళాశాలలు వెలిశాయి. జిల్లాలో మొత్తం 7,846 పాఠశాలలు పని చేస్తున్నాయి. దీనిలో 2600 ప్రాథమిక పాఠశాలలు, 223 ప్రాథమికోన్నత పాఠశాలలు, 300 ఉన్నత పాఠశాలలు ప్రభుత్వ ఆధ్వర్యంలో పని చేస్తున్నాయి. ఇవికాక సుమారు 1230 అనియత విద్యా కేంద్రాలు జిల్లా వ్యాప్తంగా ఉన్నాయి. ఇటీవల కాలంలో 'కస్తూరి బాయి' పాఠశాలలు జిల్లాలోని మండలానికి ఒక్కటి, రెండు చొప్పున ఉన్నాయి. జిల్లాలో 15 ఆంగ్ల విద్యా కేంద్రాలు పనిచేస్తున్నాయి. జిల్లాలో అనేక గిరిజన గురుకుల పాఠశాలలు,

గిరిజన కళాశాలలు ఉన్నాయి. జిల్లాలో గిరిజన ఆశ్రమ పాఠశాలలు 205. ఇవి అమ్మాయిలకు, అబ్బాయిలకు వేర్వేరుగా ఉన్నాయి. అంతేకాక సంక్షేమ గురుకుల పాఠశాలలు, కళాశాలలు కూడా ఉన్నాయి. ఇవి కూడా అమ్మాయిలకు, అబ్బాయిలకు వేర్వేరుగా ఉన్నాయి. జిల్లాలో ఐదు వికలాంగుల కోసం గురుకుల పాఠశాలలు ఉన్నాయి. కేంద్రప్రభుత్వ ఆధ్వర్యంలో పనిచేసే ఒక నవోదయ పాఠశాల కూడా ఒంగోలులో ఉంది.

జిల్లాలో మొత్తం 205 జూనియర్ కళాశాలలు, 82 డిగ్రీ కళాశాలలు, ప్రైవేట్ జూనియర్ కళాశాలలు, డిగ్రీ ప్రైవేట్ కళాశాలలు, బి.ఎడ్. కళాశాలలు, పారిశ్రామిక శిక్షణా సంస్థలు, ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలలు, కొన్ని, ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలు, వైద్య కళాశాలలు, మొదలగునవి ఈ జిల్లాలో చాలా వరకు ఉన్నాయి.

1.2.14 రవాణా సౌకర్యం:

"ఈ జిల్లాలో P.W.D. నిర్వహణ క్రింత 2,377 కి.మీ., జిల్లా పరిషత్ నిర్వహణలో 2,555 కి.మీ. మండల పరిషత్ ఆధ్వర్యంలో 3,076 కి.మీ., రోడ్లు ఉన్నాయి. మాజీ ప్రధానమంత్రి శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి గోల్డెన్ క్వాడ్రిలట్రన్ పథకంలో భాగంగా అభివృద్ధి చేస్తున్న 5వ నెంబరు జాతీయ రహదారి, గ్రాండ్ ట్రంక్ రోడ్డు 118 కి.మీ. ఈ జిల్లా గుండా వెళుతుంది. ఇవి గాక చెన్నై, కలకత్తా రైలు మార్గం ఒంగోలు పట్టణం మీదుగా వెళుతుంది. జిల్లాలోని చిన్న చిన్న గ్రామాలను సహితం కలుపుతూ వెళ్ళే గుంటూరు-గుంతకల్ రైలు మార్గం కూడా ఈ జిల్లాలో ఉంది. ఈ మార్గం ద్వారా జిల్లాలోని పలు ప్రాంతాలకు రైలు సౌకర్యం ఏర్పడింది. బెంగుళూరు వెళ్ళే ప్రయాణీకులకు ఈ మార్గం చాలా సౌకర్యవంతంగా ఉంది"[12]

1.2.15 సాహిత్యం:

సాహిత్య చరిత్రలో ప్రసిద్ధులైన ఎర్రన, త్యాగరాజు, నన్నెచోళుడు, చదలవాడ మల్లన, వెన్నెల కంటి సూరన, కందుకూరి రుద్రకవి మొదలగు వారు ఈ జిల్లాకు చెందిన వారు. అంతేకాక ఆధునిక సాహిత్యంలో ప్రసిద్ధులైన వారు కూడా ఈ జిల్లాకు చెందిన వారు కూడా కొందరు ఉన్నారు. కొప్పరపు వెంకట కవులు, వావిలాల రామూర్తి, తల్లవజ్జల శివశంకర శాస్త్రి, నాయని సుబ్బారావు, భద్రిరాజు కృష్ణమూర్తి, జి.వి. సుబ్రహమణ్యం, నాయని కృష్ణకుమారి, నాగభైరవ కోటేశ్వర రావు, బూదరాజు రామకృష్ణ, జి. కళ్యాణ్‌రావు, ముదిగొండ శివప్రసాద్ మొదలగువారు ఆధునిక సాహిత్య రచనలు చేశారు.

తెలుగులో తొలి దశకు చెందిన పద్యశాసనాలలో ప్రకాశం జిల్లాలో లభించాయి. 'గుణగ విజయాదిత్యుని సేనాని పాండురంగడు వేయించిన శాసనం 'అద్దంకి'లో ఉంది. అంతేకాక కందుకూరు, ధర్మవరంలలో ప్రసిద్ధమైన శాసనాలు లభిస్తున్నాయి అని చరిత్రకారులు చెబుతున్నారు.

ప్రకాశం జిల్లాలో 'వేటపాలెం' గ్రామంలో 'సరస్వతి నికేతన్' అనే పేరుతో ఒక ప్రసిద్ధమైన గ్రంధాలయం ఉంది. ఈ లైబ్రరీలో దొరకని పుస్తకం లేదంటే అతిశయోక్తి కాదని చాలా మంది పరిశోధకులు చెబుతున్నారు. ఈ గ్రంధాలయమును 1918 సం॥లో స్థాపించారు జి. కళ్యాణ్‌రావు.

1.2.16 చారిత్రక విశేషాలు:

ఈ జిల్లాలో ముఖ్యంగా చీరాల-పేరాల, అద్దంకి, ఒంగోలు, భైరవ కొండ, కంభం, వేటపాలెం, మార్కాపురం, చీమకుర్తి, టంగుటూరు, కారంచేడు, సింగరాయకొండ, త్రిపురాంతకం, గిద్దలూరు, దొనకొండ, కందుకూరు, కొత్తపట్నం, పర్చూరు మొదలైన ప్రదేశాలు చూడదగినవి. "బ్రిటీష్ వారి కాలంలో 1921 లో చీరాల-పేరాల ప్రాంతంలో పన్నుపై ఒక పెద్ద ఉద్యమం జరిగింది. మహాత్మాగాంధీ కూడా ఈ జంట గ్రామాలను సందర్శించారు. అద్దంకిలో ప్రతాపరుద్రుని కుమారుడు 300 ఏళ్ళనాడు నిర్మించిన కోట ఉంది. అదే కాలంలో నిర్మించబడిన కోదండరామ మందిరం కూడా చూడదగినదే. జిల్లా ముఖ్య పట్టణమైన ఒంగోలులో 18వ శతాబ్దిలో నిర్మించిన 'చెన్న కేశవ స్వామి గుడి, కాశీ విశ్వేశ్వర మందిరంలో నిర్మించిన అద్దాల మండపం విశేష ఆకర్షణలు.' ఒంగోలు జిల్లా 'వర్జీనియా పొగాకు పంటకు బాగా ప్రసిద్ధి.' ఇది ప్రధాన వాణిజ్య కేంద్రంగా కూడా ఉంది. 'భైరవకొండ' పై నుంచి సుమారు 60 మీటర్ల కిందికి ఒక జలపాతం కూడా కనువిందు చేస్తుంది.' కంభం గ్రామంలో ఉన్న కంభం చెరువు గజపతుల రాణి తుక్కాంబ నిర్మించినట్లు తెలుస్తుంది. దేశంలో అందమైన చెరువుల్లో ఇది ఒకటిగా పేరుగాంచింది. ఈస్ట్ ఇండియా కంపెనీ వారు వ్యాపార కార్యకలాపాలు నిర్వహించిన మోటుపల్లె కూడా వేటపాలెం దగ్గర ఉంది. వేటపాలెంలో 1918లో ప్రారంభించిన గ్రంధాలయంలో అత్యంత ప్రాచీనమైన గ్రంధాలు లభించడం వల్ల పరిశోధకులూ విమర్శకులూ దర్శించదగ్గ కేంద్రంగా భాసిల్లుతుంది. వేటపాలెం జీడిపప్పు ఎగుమతిలో దేశంలో ప్రముఖ కేంద్రం."[13] అంటారు భూపాల్‌రెడ్డి.

1.2.17 తిరునాళ్ళు:

ఈ జిల్లాలో జరిగే ముఖ్యమైన తిరునాళ్ళలో మార్కాపురంలోని చెన్న కేశవ స్వామి తిరునాళ్ళ, వేటపాలెంలో నగరపమ్మ తిరునాళ్ళ, అర్ధవీడులో కాటమరాజు తిరునాళ్ళ, పొట్లపాడులో వేదయ్య తిరునాళ్ళ, తర్లుపాడులో పీర్ల పండుగ తిరునాళ్ళ మొదలగునవి జాతరలు, తిరునాళ్ళు ఇక్కడ వైభవంగా జరుగుతాయి. ఈ తిరునాళ్ళలో అత్యధికంగా భక్తులు వచ్చి తమ మొక్కులు తీర్చుకుంటారు. ఈ తిరునాళ్ళలో ఎన్నో రకాలైన జానపద కళారూపాలను ప్రదర్శిస్తూ వుంటే చూసే జనాలు ఆనంద సంతోషాలతో చూస్తుంటారు.

1.3. నెల్లూరు జిల్లా - భౌగోళిక పరిస్థితులు

1.3.1. పరిచయం:

ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న కోస్తా జిల్లాలో 'నెల్లూరు' జిల్లా ఒకటి. నెల్లూరు జిల్లా దక్షిణ-తూర్పు ప్రాంతంలో ఉంది. ప్రాచీన ఆరవ దేశంలోని ఉత్తర, దక్షిణ అర్కాట్ జిల్లాలు, తమిళనాడులోని చెంగల్పట్టు జిల్లాలోని కొన్ని ప్రాంతాలు కలిపి "నెల్లూరు" జిల్లాను ఏర్పాటు చేసారు.

నెల్లూరు జిల్లా 1953 అక్టోబరు 1 దాకా సంయుక్త మద్రాసు రాష్ట్రంలో భాగంగా ఉంది. 1956 నవంబరు 1న భాషా ప్రయుక్త రాష్ట్రాల పునర్విభజన జరిగినప్పుడు ఈ జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కిందికి వచ్చింది.

1.3.2 వైశాల్యం:

ఈ జిల్లా వైశాల్యం 13.070 చ.కి.మీ. ఈ ప్రాంతం 13^0 30, 16^0 ఉత్తర అక్షాంశ రేఖల మధ్య, $70^0$5, $80^0$15 తూర్పు రేఖాంశాల మధ్య విస్తరించి ఉంది. ఈ జిల్లా విస్తీర్ణం 5.049 చ. మైళ్ళు.

1.3.3 సరిహద్దులు:

ఈ జిల్లాకు తూర్పున - బంగాళాఖాతం, ఉత్తరాన - ప్రకాశం జిల్లా, దక్షిణాన - తమిళనాడు, చిత్తూరు జిల్లా, పడమర - కడప జిల్లాలు సరిహద్దులుగా ఉన్నాయి. ఈ జిల్లాను కొండ ప్రాంతం, సమతల భాగం, తీర ప్రాంతాలుగా విభజించవచ్చు. కడప జిల్లాను ఆనుకొని ఉదయగిరి, రాపూరు, వెంకటగిరి ప్రాంతాలు కొండలు, గుట్టలతో కూడుకొని అత్యల్ప వర్షపాతం ఉండే ప్రాంతాలుగా ఉన్నాయి.

1.3.4 నెల్లూరు జిల్లా చరిత్ర:

ఈ జిల్లాకు 13వ శతాబ్ది వరకు 'విక్రమ సింహపురమ'ని పిలిచేవారు. ఆ తరువాత ఇది నెల్లూరు జిల్లాగా మారింది. 'నెల్' అంటే తమిళ భాషలో వరి అని అర్థం. శ్రేష్ఠమైన వరి ధాన్యం పండే ప్రాంతం కావడం చేత ఈ జిల్లా నెల్లూరు అని పేరు వచ్చిందని ఒక కథనం ఉంది. కాలక్రమంలో నెల్లవూరు = నెల్లూరు ప్రాంతంగా రూపాంతరం చెందింది.

విక్రమ సింహమహ రాజు, మనుమసిద్ధి 'సింహపురి' ని రాజధానిగా చేసుకొని ఈ ప్రాంతాన్ని పరిపాలించాడు. మనుమసిద్ధి కాలంలో ఈ ప్రాంతం సస్య శ్యామలమై అత్యధిక వరి ధాన్యపు ఉత్పత్తిలో అగ్రగామి గాంచింది. అందుకే ఈ ప్రాంతానికి నెల్లూరు అని పేరు వచ్చింది. ఆంగ్లేయుల పరిపాలనా కాలంలో నెల్లూరు ప్రాంతం ప్రముఖ కేంద్రంగా ప్రసిద్ధి చెందింది.

"స్వాతంత్ర్యానికి పూర్వం ఈ ప్రాంతాన్ని ముంది రాష్ట్రమని పిలిచే ఈ ప్రాంతమంతా (మూడో) 3వ శతాబ్దిలో శాతవాహనుల నుంచి ఇక్ష్వాకుల వశమైంది. తరువాత పల్లవులు ఈ ప్రాంతాన్ని పరిపాలించారు. భైరవకొండ మీద ఉన్న రాతి దేవాలయాలు ఈ కాలంలో నాటినవే. పల్లవుల తరువాత ఈ ప్రాంతం చోళుల ఆధీనంలోకి వచ్చింది. 12,13 శతాబ్దిలో పరిపాలించిన తెలుగు చోళుల కాలంలో తెలుగు సాహిత్యం బాగా అభివృద్ధి చెందింది. తిక్కన, కేతన, మారన, బయ్యన, అన్నమయ్య, క్షేత్రయ్య, త్యాగయ్య, మొల్ల మొదలైన ప్రాచీన తెలుగు కవులు ఈ పాలకుల ఆస్థానంలోనే ఉండేవారు. తెలుగు చోళుల తరువాత ఈ ప్రాంతం కాకతీయులు, పాండ్యులు, రెడ్డిరాజులు, విజయనగర రాజులు, ఒరిస్సా గజపతుల పాలనలో ఉండేది. రాక్షసతంగడి యద్ధంలో విజయనగర సామ్రాజ్య పతనం తరువాత 1565లో నెల్లూరు పెనుగొండ రాజధానిగా ఆరవీడు రాజ్యంలోకి మారింది. 1604లో ఈ ప్రాంతం ఖుతుబ్‌షాహిల చేతుల్లోకి వెళ్ళింది. తరువాతి కాలంలో అనేక మార్పులకు లోనై 1801లో ఈ ప్రాంతం బ్రిటీష్ వారి ఆధీనంలోకి వచ్చింది. 1892లో ఈ ప్రాంతం ఒక జిల్లా రూపంగా ఏర్పడి 1947లో స్వాతంత్ర్యం వచ్చే వరకు బ్రిటీషు వారి అధికారం క్రిందే ఉంది. 1904లో ఒంగోలు తాలుకాను గుంటూరు జిల్లాలో కలిపారు. కనిగిరి, కందుకూరు, పొదిలి, దర్శి తాలుకాలను వేరు చేసి 1970లో టంగుటూరి ప్రకాశం పంతులుగారి పేరు మీద ప్రకాశం జిల్లాను ఏర్పాటు చేశారు. దాంతో ఈ జిల్లా మిగిలిన 9 తాలుకాలతో ప్రస్తుతం నెల్లూరు పట్టణం జిల్లా కేంద్రంగా కొనసాగుతోంది."[14] అంటాడు భూపాల్‌రెడ్డి.

నెల్లూరు జిల్లాలో మూడు రెవెన్యూ డివిజన్లు ఉన్నాయి. అవి:

1. గూడూరు
2. నెల్లూరు
3. కావలి.

నెల్లూరు జిల్లా తాలుకాల పరంగా చూస్తే 9 ఉన్నాయి. అవి: 1. నెల్లూరు

2. రాపూరు 3. ఆత్మకూరు 4. కావలి 5. సూళ్ళూరు పేట 6. ఉదయగిరి 7. గూడూరు 8. కోవూరు 9. వెంకటగిరి.

1.3.5 మండలాలు:

ఈ జిల్లాలో 46 రెవెన్యూ మండలాలు ఉన్నాయి. అవి.

1. నెల్లూరు
2. వెంకటాచలం
3. ముత్తుకూరు
4. పొదలకూరు
5. చేజెర్ల
6. సీతారామపురం
7. ఉదయగిరి
8. వరిగుంటపాడు
9. దత్తలూరు
10. మర్రిపాడు
11. వింజమూరు
12. కలిగిరి
13. కొండాపురం
14. కావలి
15. జలదంకి
16. బోగోలు
17. కోవూరు
18. కొడవలూరు
19. విడవలూరు
20. దగదర్తి
21. అల్లూరు
22. బుచ్చిరెడ్డిపాలెం
23. సంగం
24. ఆత్మకూరు
25. హనుమ సముద్రం పేట
26. అనంత సాగరం
27. ఇందుకూరు పేట
28. తోటపల్లి గూడూరు
29. గూడూరు
30. కలువాయి
31. రాపూరు
32. సైదాపురం
33. గూడూరు
34. మనుబోలు
35. చిల్లకూరు
36. వాకాడ
37. కోట
38. చిత్తమూరు
39. నాయుడుపేట
40. పెళ్లకూరు
41. ఓజిలి
42. సూళ్ళూరు పేట
43. తడ
44. వెంకటగిరి
45. టెక్కిలి
46. దొరవారి సత్రం
47. బాలాయ పల్లి

నెల్లూరు జిల్లాలో 943 గ్రామ పంచాయితీలు ఉన్న, ఈ జిల్లాలో పురుష ఓటర్లు 6,79,135 ఉండగా, స్త్రీలు 5,88,533 ఉన్నారు. జిల్లాలో 777 పోస్టాఫీసులు, 191 బ్యాంకులు ఉన్నాయి.

1.3.6 జనాభా:

ఈ జిల్లాలో 2011 జనాభా లెక్కల ప్రకారం చూస్తే మొత్తం జనాభా 29,66,082 మంది ప్రజలు నివసిస్తున్నారు. అందులో ఈ జిల్లాలో గిరిజన జనాభా 2011 జనాభా లెక్కల ప్రకారం చూస్తే 24,02,257 మంది గిరిజన తెగలు నివసిస్తున్నారు. ఈ జిల్లా "యానాది" తెగకు ప్రసిద్ధి గాంచింది. ఆంధ్రప్రదేశ్ లో ఉన్న యానాదులలో నెల్లూరు జిల్లాలో ఉన్నంత యానాదులు మరి ఏ జిల్లాలో లేరు. నెల్లూరు జిల్లాలో యానాది, ఎరుకల అనే రెండు గిరిజన తెగలు నివసిస్తున్నారు. అయితే ఈ జిల్లాలో ఎరుకల గిరిజన తెగ చాలా తక్కువగా ఉన్నారు. ఈ జిల్లాలో యానాదులు తెగ ఎక్కువగా ఉండటం వలన వీరి అభివృద్ధి కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వీరి కొరకు 2002 ఫిబ్రవరి 5వ తేదీన యానాది సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థను (I.T.D.A.) ను ఏర్పాటు చేసారు.

1.3.7 యానాదుల జీవితం:

ఈ జిల్లాలో(గల) గిరిజన జనాభాలో యనాదులు అత్యధికంగా ఉన్నారు. వీరి ఆర్థిక పరిస్థితి కూడా దుర్లభమైంది. వీళ్ళు ఎక్కువ భాగం వ్యవసాయ కూలీలుగాను, మట్టిపని చేస్తూ, ఇండ్లలో పని చేస్తూ కాలం గడుపుతున్నారు. మిగిలిన తెగల వారు పందులు పెంచుకుంటూ, తట్టలు, బుట్టలు అల్లుకుంటూ, పొలాలపై కాపలాదారులుగా కాలం వెల్లదీస్తూ జీవిస్తున్నారు. యానాదులు ఎక్కువగా ఊరు బయట, కాలువ కట్టమీద, చెరువుల పక్కన ఇండ్లు కట్టుకొని జీవిస్తారు. నేడు కూడ వీళ్ల కొరకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు వచ్చిన వీరు ఇంక అభివృద్ధి చెందలేదు. I.T.D.A. వారు వీరి కొరకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిన అవి వీరికి సక్రమంగా అందటం లేదు. వీళ్ళు మధ్యవర్తుల మధ్య మోసపోతున్నారు. వీళ్ళలో నిరక్షరాస్యత చాలా తక్కువగా ఉంది.

1.3.8 కొండలు:

"ఈ జిల్లా సముద్రతీరం నుండి పశ్చిమంగా వున్న వెలుగొండ కొండల దిశను జిల్లా మెరకగా వుంటుంది. తూర్పు కనుమలలో భాగంగా వెలుగొండ కొండలు

జిల్లాకు పశ్చిమ సరిహద్దులుగా ఉన్నాయి. ఈ కొండలు వెంకటగిరి తాలుకా నైరుతి దిశ నుండి ఉత్తరం వైపుగా ప్రకాశం జిల్లాలో ప్రవేశిస్తున్నాయి. ఈ ప్రాంతమంతయు రాళ్ళతోను చిన్న చిన్న గుట్టలతోను ఆవరించి వుంది. ఈ గుట్టలలో ఉదయగిరి కొండ మిక్కిలి ఎత్తైనది. దీని ఎత్తు 1,025 మీటర్లు.''[15] అని భూపాల్‌రెడ్డి పేర్కొన్నాడు.

1.3.9 నేలలు:

ఈ జిల్లాలో నాలుగు రకాల నేలలు ఉన్నాయి. అవి 1. నల్లరేగడి నేల 2. ఎర్ర నేల 3. ఇసుక నేల 4. మిశ్రమనేల

నెల్లూరు తాలుకాలోను నల్లరేగడి నేల, ఆత్మకూరు, కావలి తాలుకాలలో ఎర్రనేలలు, ఉదయగిరి, కోవూరు తాలుకాలలో మిశ్రమ నేలలు, సూళ్ళూరు పేట తాలుకాలో ఇసుక నేలలు విస్తారంగా ఉన్నాయి.

1.3.10 శీతోష్ణస్థితి:

ఈ జిల్లాలో వాతావరణం పొడిగా ఉంటుంది. వేసవి ఎండలు తీవ్రంగా ఉంటాయి. సరాసరి ఉష్ణోగ్రత 34.4 సె.గ్రే. సంవత్సరానికి సగటున 41 రోజులు వర్షం పడుతుంది. సగటు వర్షపాతం 981 మి.మీ.

1.3.11 వర్షపాతం:

''జిల్లాలో వర్షపాతం చాలా తక్కువగా ఉంటుంది. నైరుతి రుతుపవనాల వల్ల జూన్ మాసం మధ్య నుండి వర్షాలు ఆరంభమై, వర్షాలు తక్కువగాను, గాలి ఎక్కువగాను వుంటుంది. ఈ రుతుపవనాల వల్ల జిల్లా దక్షిణ ప్రాంతాని కంటే ఉత్తర ప్రాంతాన అధికంగా వర్షం పడుతుంది. ఈశాన్య రుతుపవనాల వల్ల అక్టోబరు నుండి జనవరి వరకు వర్షాలు కురుస్తాయి. జిల్లాలో సంవత్సరానికి సగటు వర్షపాతం 1,042.6 మి.మీ.''[16]

1.3.12 అడవులు:

''ఈ జిల్లాలో అడవుల విస్తీర్ణం 2,48,927 హెక్టార్లు అంటే జిల్లా విస్తీర్ణంలో అడవులు 18.6 శాతం విస్తరించి ఉన్నాయి. వెలుగొండలోని అడవుల్లో విలువైన కలప లభించే వృక్షాలు, మంచి గడ్డిబీళ్ళు ఉన్నాయి. అటవీ ఉత్పత్తులలో జీడిపప్పు, వెదురు,

కుంకుళ్ళు. చింతపండు, ఉసిరి, వేము, సుగంధపాలు మొదలగునవి ముఖ్యమైన ఉత్పత్తులు."[17] ఉన్నాయని భూపాల్‌రెడ్డి పేర్కొన్నాడు.

1.3.13 ఖనిజ సంపద:

"మన రాష్ట్రంలో అభ్రకం (మైకా), అభించే జిల్లా ఇదొక్కటే. నెల్లూరు జిల్లా గూడూరు ప్రాంతంలో ఉత్పత్తి అయ్యే అభ్రకం పరిమాణంలో దేశంలో మూడో స్థానంలో నిలిచింది. రాగి, ఇనుము, టాల్కం, జిప్సం, పింగాణి మట్టి, సున్నపు గ్రానైటు వంటి ఇతర ఖనిజాలు కూడా ఈ జిల్లాలో విరివిగా లభిస్తున్నాయి.

ఈ జిల్లాలో అభ్రకం పరిశ్రమ ముఖ్యమైంది. ఇది ముఖ్యంగా గూడూరు, రాపూరు ప్రాంతాల్లో ఎక్కువ. ఇంత అభ్రకం లభిస్తున్నప్పటికీ దాని ఆధారంగా నడిచే ఇతర ఏ రకమైన పరిశ్రమలు ఈ జిల్లాలో లేవు. నెల్లూరు వద్ద "డ్రై బాట" పరిశ్రమ, పింగాణి పరిశ్రమ, ఎనామిల్ పరిశ్రమలు ఉన్నాయి."[18] అని భూపాల్‌రెడ్డి పేర్కొన్నాడు.

1.3.14 పరిశ్రమలు:

ఈ జిల్లాలో ప్రధానమైన పరిశ్రమ 'అభ్రకం'. ఈ అభ్రకం ప్రపంచ ప్రసిద్ధి గాంచింది. ఇది గూడూరు, కోపూరు తాలుకాలలో కేంద్రీకృతమై వుంది. ప్రతి సంవత్సరం కొన్ని కోట్ల రూపాయల విలువ గల మైకాను బ్రిటన్, జపాన్, అమెరికా దేశాలకు ఎగుమతి చేస్తుంది. ఈ పరిశ్రమలో పని చేయుటకు వందల మంది కార్మికులు పని చేస్తుంటారు. అంతేకాక మంగుళూరు వద్ద పెంకుల పరిశ్రమ, గాజు పలకల పరిశ్రమ, ఎముకల పొడి పరిశ్రమ, అట్టల తయారీ, రైస్ మిల్లుల వంటి ఇతర పరిశ్రమలు కూడా ఉన్నాయి. అంతేకాక గూడూరు వద్ద పింగాణి, గాజు పలక ఫ్యాక్టరీలు కూడా ఉన్నాయి. కావలి వద్ద పెంకు తయారి పరిశ్రమ ఉంది.

పరిశ్రమల శాఖ వార్షిక నివేదికను అనుసరించి ఈ జిల్లా లో వెయ్యికి పైగా చిన్న తరహా పరిశ్రమ, 28 భారీ మధ్య తరహా పరిశ్రమలు ఉన్నాయి. ఐదువేలకు పైగా కార్మికులు వివిధ పరిశ్రమల్లో పని చేస్తున్నారు. జిల్లాలో చక్కెర పరిశ్రమలు, నూనె పరిశ్రమలు, వ్యవసాయ అభివృద్ధి పరిశ్రమలు పనిచేస్తున్నాయి. మూడు సహకార చక్కెర పరిశ్రమలు రాష్ట్ర ప్రభుత్వ నేతృత్వంలో నడుస్తున్నాయి.

చేతి వృత్తులలో చేనేత పరిశ్రమకు నెల్లూరు ప్రసిద్ధమని చెప్పవచ్చు. 'వెంకటగిరి'లో తయారయ్యే వెంకటగిరి చేనేత చీరలకు దేశమంతటా గిరాకీ ఉంది. ఇవే గాక పలు ఫ్రేము, బీడి పరిశ్రమలు కూడా ఈ జిల్లాలో ఉన్నాయి.

ఈ పరిశ్రమల్లో కూలీ పనులు చేసుకుంటూ 'యానాదులు' తమ జీవనం వెల్లదీసుకుంటుంటారు. చాలీచాలని డబ్బులతో కాలం గడుపుతుంటారు. నాగరికత అభివృద్ధి చెందిన (వీరు) యానాదులు మాత్రం ఇంకా అభివృద్ధిలోకి రాలేకపోయారు.

1.3.15 నదులు:

ఈ జిల్లాలో "పెన్నానది" ముఖ్యమైన నది. ఈ జిల్లా మొత్తం ఈ నదిపై ఆధారపడి జీవిస్తున్నారు. అంతేకాక కండలేరు, మున్నేరు, స్వర్ణముఖి, మానేరు, పిల్లమేరు, బొగ్గేరు వంటి చిన్న చిన్న నదులు కూడా ఉన్నాయి. ఇవిగాక పిల్లఏరు, ఉప్పుటేరు మొదలగునవి ఈ జిల్లాలో ఇతర నదులు.

1.3.16 వ్యవసాయం:

ఈ జిల్లాలో ముఖ్యమైన పంట వరి. నాణ్యత విషయంలో నెల్లూరు బియ్యం చాలా ప్రసిద్ధి. మెట్ట పంటల్లో జొన్న, పొగాకు పండిస్తారు. వ్యాపార పంటలలో ఉలవలు, మిర్చి, పత్తి, పొద్దు తిరుగుడు పూలు, చెరుకు ముఖ్యమైనవి. ఈ జిల్లాలో "పంట భూమిలో 64.6 శాతం భూమికి సాగునీటి పారుదల సౌకర్యం ఉన్న భూమి 2,25,000 హెక్టార్లు. ఇందులో కాలువల కింద 82,000 హెక్టార్లు. చెరువుల కింద 89,000 హెక్టార్లు, గొట్టపు బావుల కింద 26,000 హెక్టార్లు, ఇతర వనరుల కింద 4,000 హెక్టార్లు సాగుతుంది. జిల్లాలో 97 శాతానికి పైగా గ్రామాలకు విద్యుత్ సౌకర్యంతో సాగుబడి చేస్తున్నారు."[6] అని భూపాల్‌రెడ్డి పేర్కొన్నారు.

ఇటీవల కాలంలో పొగాకు కూడా బాగా పండిస్తున్నారు. "నెల్లూరు జిల్లాలో మొత్తం పంట భూమి 3,93,000 హెక్టార్లు ఉండగా ఆహార పంటల కింద 3,34,000 హెక్టార్లు, ఇతర పంటల కింద 59,000 హెక్టార్లు ఉంది. శాశ్వత పచ్చిక బీళ్ళు 1,12,000 హెక్టార్లు, వ్యవసాయేతర ప్రయోజనాలకు 1,94,000 హెక్టార్లు, సాగుయోగ్యమైన బంజరు భూమి 73,000 హెక్టార్లు ఉంది."[19] అని భూపాల్‌రెడ్డి పేర్కొన్నారు.

అధిక దిగుబడినిచ్చే వరివంగడాలు, పత్తి, పప్పు ధాన్యాలకు సంబంధించిన వ్యవసాయ పరిశోధన కేంద్రం బుచ్చిరెడ్డి పాలెం మండలంలో ఉంది.

ఈ మధ్యకాలంలో సారవంతమైన, వరి పండే నేలలు సహితం 'చేపల చెరువులుగా' రూపాంతరం చెందుతున్నాయి. వాకాడ, కోట, ముత్తుకూరు, ఇందుకూరి పేట, నెల్లూరు, కోవూరు, విడవలూరు మొదలైన తీర ప్రాంతాల మండలాల్లో "స్కాంపి రొయ్యల పెంపకం చేపడుతున్న రైతులు వాటిని 'అమెరికా, యూరప్ దేశాలకు ఎగుమతి చేస్తూ విదేశీ మారక ద్రవ్యం ఆర్జిస్తున్నారు.' క్వింటాల స్కాంపి రొయ్యల ధర 60-80 వేల రూపాయల పలుకుతోంది. రైతులు ఈ తరహా వాణిజ్య పంటల పట్ల మొగ్గు చూపడంతో సారవంతమైన చేపల చెరువులుగా, రొయ్యల పెంపకం కేంద్రాలుగా మారి అనాదిగా వస్తున్న 'వరి' పంట సాగు దెబ్బతినడమే కాకుండా పర్యావరణ సమతుల్యం కూడా ప్రమాదంలో పడే అవకాశం ఏర్పడింది.

నెల్లూరు జిల్లాలో చింతలదేవి వద్ద 'ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వ విద్యాలయమునకు సంబంధించిన 3,000 ఎకరాలలో మేలు జాతి పశు ఉత్పత్తి కేంద్రాన్ని నెలకొల్పారు.' ఇందులో 800 ఒంగోలు జాతి పశువులు ఉన్నాయి.

1.3.17 నీటి పారుదల సౌకర్యాలు:

"ఈ జిల్లాలో గల నీటి వనరులు అయిన పెన్నానదికి అడ్డంగా సంగం, నెల్లూరు వద్ద ఆనకట్ట నిర్మించబడ్డాయి. ఈ ఆనకట్టల నుండి బయలుదేరిన కాలువల వలన నెల్లూరు, కోవూరు తాలుకాలు నీటి సౌకర్యం పొందుతున్నాయి. నదుల నీటి వలన నింపబడుతున్న చెరువులు, రిజర్వాయర్లు ఆత్మకూరు, నెల్లూరు, గూడూరు తాలుకాలలో ఉన్నాయి. నదుల తీర ప్రాంతాలలో వున్న భూములకు మోటారుల వలన నదుల నీటిని పారించుచున్నారు. ఈ రకమైన సౌకర్యాలు ఉదయగిరి తాలుకాలో ఎక్కువగా ఉన్నాయి. సముద్రతీర ప్రాంతంలో దొరవుల వలన, ఊట కాలువల వలన నీటి సౌకర్యం కల్పించి, వ్యవసాయం చేయుచున్నారు. కొన్ని మెట్ట ప్రాంతాలలో బావులున్నాయి. నాగార్జున సాగర్ మొత్తం ఆయకట్టు పూర్తి అయినచో నెల్లూరు జిల్లా కూడా నీటి సౌకర్యం పొందగలదు. విజయవాడ నుండి మద్రాసు పోవు "బకింగ్ హమ్ కాలువ" ఈ జిల్లా గుండా పోవుచున్నది. ఈ కాలువలో నడుచు పడవల వలన ప్రయాణీకుల రాకపోకలు, సరుకులు ఎగుమతి-దిగుమతులు జరుగుతున్నాయి."[20] అని భూపాల్‌రెడ్డి పేర్కొన్నాడు.

1.3.18 రైలు మార్గాలు:

ఈ జిల్లాలో దక్షిణ మధ్య రైల్వే, దక్షిణ రైల్వేలకు సంబంధించిన రైలు మార్గాలు ఉన్నాయి. దక్షిణ రైల్వేకు సంబంధించిన రైలు మార్గం మద్రాస్ నుండి గూడూరు వరకు, మిగిలిన మార్గం దక్షిణమధ్య రైల్వే క్రింద ఉన్నాయి. మద్రాసు నుండి కలకత్తా పోవు బ్రాడ్ గేజ్ రైలు మార్గం సూళ్ళురు పేట, గూడూరు, నెల్లూరు, కోవూరు, కావలి తాలుకాల గుండా పోవుచున్నది. గూడూరు వద్ద చీలిన బ్రాడ్‌గేజ్ శాఖా మార్గం గూడూరు, వెంకటగిరి తాలుకాల గుండా రేణిగుంటకు పోవుచున్నది.

1.3.19 రోడ్లు:

ఈ జిల్లాలో P.W.D. నిర్వహణ కింద సుమారు 1,530 కి.మీ., జిల్లా పరిషత్ నిర్వహణ కింది 1,218 కి.మీ. పొడవైన రోడ్లు ఉన్నాయి. గోల్డెన్ క్వాడ్రీ ల్యాట్రల్ పథకంలో భాగంగా అభివృద్ధి చేస్తున్న నాలుగు లైన్ల 5వ నెంబరు జాతీయ రహదారి గ్రాండ్ ట్రంక్ రోడ్డు ఈ జిల్లా గుండా వెళ్ళుతుంది.

1.3.20 విద్య:

ఈ జిల్లా విద్యారీత్య రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉంది. 2001 జనాభా లెక్కల ప్రకారం అక్షరాస్యత 65.9 శాతం ఉన్నారు. ఇందులో పురుషుల అక్షరాస్యత 74.45 కాగా, స్త్రీల అక్షరాస్యత 52.24 శాతం.

ఈ జిల్లాలో సెంట్రల్ స్కూల్స్ -6, ప్రభుత్వ స్కూల్స్ -36, మండల పరిషత్ స్కూల్స్ -5,196, మున్సిపల్ స్కూల్స్ -146, ఎయిడెడ్ స్కూల్స్ -200, అన్ ఎయిడెడ్ స్కూల్స్ -923 ఉన్నాయి. అంతేకాక అంధుల స్కూల్స్ -2, ఒరియంటల్ స్కూల్స్ -55 ఉన్నాయి. అంతేకాక ఈ జిల్లాలో గిరిజన ఆశ్రమ పాఠశాలలు -133, గిరిజన గురుకుల కాలేజీలు, గురుకుల పాఠశాల 'కోట' అనే గ్రామంలో ఉన్నాయి. ఈ కోట శ్రీహరి కోట దగ్గర ఉంది. ఈ శ్రీహరి కోట చుట్టు ప్రక్కల ఎక్కువగా యానాదులు ఉన్నారు. వారి అభివృద్ధి కొరకు 'కోట' లో యానాదుల గురుకుల పాఠశాల, కళాశాలను ప్రభుత్వం వీరి కొరకు కేటాయించింది.

ఈ జిల్లాలో జూనియర్ కాలేజీలు 1,608 ఉన్నాయి. డిగ్రీ కాలేజీలు 80

ఉన్నాయి. ఇవికాక సంస్కృత కళాశాలలు, న్యాయ కళాశాలలు, ప్రయివేట్ రంగంలో ఎన్నో ఇంజనీరింగ్ కళాశాలలు, వైద్య కళాశాలలు ఉన్నాయి. ఈ జిల్లాలో "విక్రమ సింహపురి విశ్వ విద్యాలయం" ఉంది.

1.3.21 పండుగలు:

ఈ జిల్లాలో ప్రధానంగా "రొట్టెల పండగ" ప్రముఖమైనది. ఈ రొట్టెల పండుగ మొహరం పర్వదినాల్లో హిందూ, ముస్లింలు కలిసి చెరువు వద్ద వివిధ కోర్కెలు కోరుతూ మరియు కోర్కెలు తీర్చుకుంటూ రొట్టెలు ఇచ్చుకుంటూ పుచ్చుకుంటూ ఈ పండుగను జరుపుకుంటారు. ఈ రొట్టెల పండగ ఒక తిరునాళ్ళుగా ఉంటుంది.

1.3.22 దేవాలయాలు/పుణ్యక్షేత్రాలు:

ఈ జిల్లా అనేక ఆలయాలకు ప్రసిద్ధమైనది. వాటిలో కొన్ని ప్రసిద్ధమైనవి. అవి 1. శ్రీ తల్పగిరి రంగనాథస్వామి ఆలయం, ఈ ఆలయం పెన్నానది ఒడ్డున ఉంది. ఈ ఆలయం ప్రపంచంలోనే ఉన్న మూడు రంగనాథ స్వామి దేవాలయాల్లో ఒకటి. 2. శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయం 3. శ్రీ కామాక్షితాయి ఆలయం 4. శ్రీమూల స్థానేశ్వర స్వామి ఆలయం 5. చంగాళ్లమ్మ దేవాలయం 6. సోమేశ్వర స్వామి దేవాలయం 7. శ్రీజ్వాలాముఖి అమ్మవారి దేవాలయం 8. సాయిబాబా గుడి 9. కన్యకాపరమేశ్వరి దేవాలయం 10. భగవాన్ శ్రీశ్రీశ్రీ వెంకయ్య స్వామి దేవాలయం మొ॥నవి దేవాలయాలు ఈ ప్రాంతంలో ఉన్నాయి.

స్వాతంత్ర్య ఉధ్యమంలో ఈ జిల్లా "1885లో జరిగిన మొట్టమొదటి భారత జాతీయ కాంగ్రెస్ మహాసభల్లోనూ, 1907లో జరిగిన వందేమాతరం ఉద్యమంలోను, 1916 హెూంరూల్ ఉద్యమంలోను, 1920 సహాయనిరాకణోద్యమంలోను 1930 ఉప్పు సత్యాగ్రహంలోను, 1942 లో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమంలోను ఈ జిల్లా వాసులు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు. 1921లో మహాత్మాగాంధీ పల్లిపాడు దగ్గర ఒక ఆశ్రమం నెలకొల్పారు. మైపాడ్ మొదలైన తీర ప్రాంతాలు ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్న ప్రజలతో నిండిపోయాయి."[21]

1.3.23 ఈ జిల్లాలోని ప్రముఖ వ్యక్తులు:

నెల్లూరు జిల్లాకు చెందిన ప్రముఖులు ఆంధ్ర రాష్ట్ర పితామహుడు అమరజీవి పొట్టి శ్రీరాములు, హాస్యనటుడు రమణారెడ్డి, సినీ ప్రముఖుడు సంగీతం శ్రీనివాసరావు,

అలనాటి సినిమా నటుడు, దర్శకుడు వై.వి.రావు, ఆచార్య ఆత్రేయ, ప్రముఖ సిని గాయకుడు శ్రీపతి బాలసుబ్రహ్మణ్యం, మరియు ఆయన సోదరి సినిగాయని శ్రీమతి శైలజ, మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధనరెడ్డి, ఆంధ్రరాష్ట్ర ద్వితీయ ముఖ్యమంత్రి బెజవాడ గోపాలరెడ్డి, కమ్యూనిస్టు దిగ్గజం పుచ్చలపల్లి సుందరయ్యగారు మొదలైనవారు.

1.3.24 చూడదగిన ప్రదేశాలు:

ఈ జిల్లాలో ముఖ్యంగా శ్రీహరికోట అంతరిక్ష ప్రయోగశాల, మైపాడుబీచ్, పులికాట్ సరస్సు, సోమశిల, వెంకటగిరి, ఉదయగిరి కోట, వేదగిరి రంగనాథ స్వామి గుడి, జొన్నవాడ పెంచలకొన మొదలగునవి చూడదగిన ప్రదేశాలు.

పెన్నానది ఒడ్డున ఉన్న నెల్లూరు పట్టణం తిక్కన సోమయాజి జన్మించిన ప్రదేశం. పులికాట్ సరస్సు, దేశంలో అతి పెద్ద ఉప్పునీటి సరస్సుగా పేరుగాంచింది. ఇక్కడికి దేశ విదేశాలకు చెందిన పక్షులు ముఖ్యంగా నైజీరియన్ పక్షులు వలస వస్తాయి.

శ్రీహరికోట అంతరిక్ష పరిశోధనా కేంద్రం సూళ్ళురుపేట మండలంలో ఉంది. షార్ కేంద్రం రాకెట్ ప్రయోగక్షేత్రంగా, దేశంలో అంతరిక్ష పరిశోధనకు సంబంధించిన అతి ముఖ్యమైన కేంద్రంగా పేరు పొందింది. దేశవిదేశాలకు చెందిన శాస్త్రవేత్తలు ఇక్కడికి వస్తుంటారు.

వెంకటగిరి పట్టణం వెంకటగిరి చేనేత వస్త్రాలకు ప్రసిద్ధి. రాజుల కాలం నాటి కోట, రాజమహల్ భవనాలు కూడా చారిత్రక ప్రసిద్ధి పొందినవే. ఉదయగిరిలో కూడా విజయనగర రాజులు 14వ శతాబ్దిలో నిర్మించిన కోట ఇప్పటికీ నిలిచి ఉంది. తల్పగిరి రంగనాథస్వామి ఆలయం. ఇది పెన్నా నది ఒడ్డున ఉంది. ఇది ప్రపంచంలోనే వున్న మూడు రంగనాథస్వామి దేవాలయాల్లో ఒకటి. (మిగిలినవి శ్రీరంగం శ్రీరంగపట్టణం). జొన్నవాడలోని కామాక్షీ దేవి ఆలయాలు, పురాతన ఆలయ వైభవానికి ప్రతీకలు. పెంచలకోనలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయం జిల్లాలో పెద్ద పుణ్యక్షేత్రం.

సోమశిల నీటిపారుదల ప్రాజెక్టు, కృష్ణాపట్నం ఓడరేవు, మైపాడు లోని బీచ్ వంటివి కూడా కొన్ని పర్యాటక ప్రాముఖ్యం ఉన్న ప్రదేశాలు.

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఈ జిల్లా పేరును 'పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా'గా మార్చారు.

పాదసూచికలు

1. తెలుగు మాండలికాలు, గుంటూరు జిల్లా, తెలుగు అకాడమి, పుట 3.
2. తెలుగు మాండలికాలు, గుంటూరు జిల్లా, తెలుగు అకాడమి, పుట 4.
3. ఆంధ్రప్రదేశ్ దర్శిని, గుంటూరు జిల్లా, పుట 889.
4. ఆంధ్రప్రదేశ్ దర్శిని, గుంటూరు జిల్లా, పుట 883.
5. ఆంధ్రప్రదేశ్ దర్శిని, గుంటూరు జిల్లా, పుట 886.
6. ఆంధ్రప్రదేశ్ దర్శిని, గుంటూరు జిల్లా, పుట 888.
7 తెలుగు మాండలికం, ప్రకాశం జిల్లా, తెలుగు అకాడమి పుట. 2.
8. తెలుగు మాండలికం, ప్రకాశం జిల్లా, తెలుగు అకాడమి పుట. 6.
9. ఆంధ్రప్రదేశ్ దర్శిని, జిల్లాల సమాచారం, పుట. 21.
10. తెలుగు మాండలికం, ప్రకాశం జిల్లా, తెలుగు అకాడమి పుట. 6.
11. తెలుగు మాండలికం, ప్రకాశం జిల్లా, తెలుగు అకాడమి పుట. 4.
12. తెలుగు మాండలికం, ప్రకాశం జిల్లా, తెలుగు అకాడమి పుట. 8.
13. తెలుగు మాండలికం, ప్రకాశం జిల్లా, తెలుగు అకాడమి పుట. 9.
14. తెలుగు మాండలికం, నెల్లూరు జిల్లా, తెలుగు అకాడమి, పుట 2.
15. ఆంధ్రప్రదేశ్ దర్శిని, జిల్లాల సమాచారం, పుట 1056.
16. ఆంధ్రప్రదేశ్ దర్శిని, జిల్లాల సమాచారం, పుట 1057.
17. తెలుగు మాండలికం, నెల్లూరు జిల్లా, తెలుగు అకాడమి, పుట 5.
18. తెలుగు మాండలికం, నెల్లూరు జిల్లా, తెలుగు అకాడమి, పుట 5.
19. తెలుగు మాండలికం, నెల్లూరు జిల్లా, తెలుగు అకాడమి, పుట 5.
20. తెలుగు మాండలికం, నెల్లూరు జిల్లా, తెలుగు అకాడమి, పుట 6.
21. తెలుగు మాండలికం, నెల్లూరు జిల్లా, తెలుగు అకాడమి, పుట 5.

మూడవ అధ్యాయం

3. గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల గిరిజనుల సంస్కృతుల అంశాలు

3.0 సంస్కృతి:

ఒక జాతి ప్రజల జీవన విధానం మరియు జీవన చర్యల యొక్క ప్రతిబింబమే 'సంస్కృతి'. ప్రతి జాతికి తమదైన వస్త్రధారణ, ఆహార అలవాట్లు, భాష, ఆచారాలు, పండుగలు, కుటుంబ విధానం ఉంటుంది. వీటన్నింటి సమ్మేళనమే సంస్కృతి'.

"సంస్కృతి స్వభావసిద్ధమైనది కాదు. అది కాలమాన పరిస్థితుల ప్రకారం మారుతూ వుంటుంది. సంస్కృతి విద్య వలన, విద్యావంతుల వలన వస్తుందని కొందరు అంటారు. సంస్కృతి జన్మత: వస్తుందని మరికొందరు అంటారు. కాని అది వాస్తవం కాదు. 'ఒక జాతి కొన్ని మౌళిక విలువలను ఏర్పాటు చేసుకొని జీవించే విధానం సంస్కృతి'. అది వ్యక్తికి సంబంధించినది కాదు. సమాజపు జీవన విధానాన్ని ప్రతిబింబిస్తుంది. అంతేకాక 'ఒక జాతి ప్రజల ఆచార వ్యవహారాలు, జీవన విధానం, వేషభాషలు, ఆహార నియమాలు, మత పద్ధతులు మొదలగునవి సంస్కృతి. ఈ సంస్కృతి ఒక తరం నుండి మరియొక తరానికి వారసత్వంగా సంక్రమిస్తుంది. అది ఒక వ్యక్తి నిర్మాణం కాదు, జాతి నిర్మాణం అని సూర్య ధనుంజయ్ పేర్కొన్నారు."[1]

సమాజంలో ఉన్నత జాతుల సంస్కృతే మొదట్నుంచి క్రింది జాతులకు సంక్రమిస్తూ వస్తుంది. అయితే 1980 తర్వాత ప్రపంచీకరణ మూలంగా విభిన్న జాతులు, కులాలు తమ తమ మూలాల్లోకి తొంగి చూడ్డం వల్ల గిరిజన తెగలు సైతం తమ అస్తిత్వమును, సంస్కృతులను అన్వేషించడం మొదలు పెట్టారు. గిరిజన బంజారా, యనాది, ఎరుకల, చెంచు ఈ గిరిజన తెగల సంస్కృతి ఒక ప్రత్యేకత కలిగివుంది. సమాజంలో ఉన్నత జాతుల సంస్కృతే మొదట్నుంచి క్రింది జాతులకు సంక్రమిస్తూ వస్తోంది. అయితే 1980 తర్వాత ప్రపంచీకరణ మూలంగా విభిన్న జాతులు, కులాలు, తమ తమ కులాల్లోంచి తొంగి చూడ్డం వల్ల గిరిజన తెగలు సైతం తమ అస్తిత్వాలను సంస్కృతులను అన్వేషించడం మొదలుపెట్టారు. గిరిజన తెగలలో

3.1 బంజారాల పుట్టుపూర్వోత్తరాలు: విభిన్న అంశాలు:

"భారతదేశంలో నివసిస్తున్న అనేక ఆదిమ జాతులలో "బంజార" తెగ విశిష్టమైన గిరిజన తెగ. భారతదేశంలో బంజారాలను "గోర్" (Gour) లేదా "గోర్ బంజారా" (Gour banjara) అని అంటారు. 'గోర్' లేదా 'గోర్యా' (Gorya) అనే పదాలు 'గవార్'

(Gawar) అనే హిందీ పదం నుండి పరిణామం చెందినట్లు చరిత్రకారులు, భాషా శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. హిందీలో 'గవార్' అనగా గ్రామ గ్రామాలు తిరిగేవారని' అర్థం. గో సంరక్షణ చేసేవారు కావున బంజారాలను 'గోర్ బంజారా' లని పిలుస్తున్నట్లు కూడా తెలుస్తోంది. బంజారాలకు గోవులతో అనుబంధం చాలా కాలం నుండి ఉంది. గోవుల మూపులపై ఉప్పు, సుగంధ ద్రవ్యాలు ఇతర వస్తువులు రవాణా చేసేవారు కనుక వీరికి ''గోర్ బంజారా'' లని పేరు వచ్చినట్లు చరిత్రకారుల అభిప్రాయం.''[2] అని సూర్యాధనంజయ్ పేర్కొన్నారు.

బంజారా శబ్దం ఆవిర్భావాన్ని గురించి గిరిజన పరిశోధకులు వివిధ రకాలుగా పేర్కొంటున్నారు. ''వాణిజ్యం'' అనే సంస్కృతం పదం నుండి ''బనజ్'' అనే హిందీ శబ్దం 'బనజ్' నుండి 'బంజారా' రూపొందింది. ఒక స్థిర నివాసం లేక వనాలలో సంచరించేవారని సంస్కృతంలో వనచరులని అంటారు. కాలక్రమేణా 'వనచర్' శబ్దం 'వంజర' గానూ, 'వంజర' 'బంజర' గానూ పరిణామం చెంది ఉండవచ్చు అని ఒక అభిప్రాయం ఉంది. 'వంజరి విశ్వ డాట్ కామ్(Vanjarivishva) అనే వెబ్‌సైట్ (Website)లో బంజారాలకు గోర్ (Gour), లంబానీ(Lambani) అనే పేర్లున్నట్లు తెలుస్తోంది.

"The tribal name is Gohar. a man. Banjaras are a cost of carries and drivers of pack bullocks. They are also called charous or Lambani. The common name, and the one, by which they prefer to be knows is Banjaras. They say the term, 'Lambani' applied to them; by others, is a mistake and it denotes an allied division of their tribe"[3] గోర్ అంటే 'మనిషి' అని అర్థం. బంజారాలు ఎడ్లపై సరుకులను రవాణా చేసేవారని, వారిని బంజారాలని పిలవడమంటేనే వారికి ఇష్టమని, 'బంజారాలను' కూడా లంబడీలుగా పిలుస్తారని పై ఆంగ్ల వ్యాసంలో తెలియజేశారు.

''బంజారాల మూలస్థానము రాజస్థాన్ అని థర్‌స్టన్ అభిప్రాయము. వారు రాజపుత్ర వంశాలైన గుర్జారి, మారవాడిలలో ఒకరు. బంజారా, గుర్జారి, మారవాడి రాజపుత్ర వంశాలన్నీ ఒకే మూలము నుండి ఏర్పడ్డాయి. బంజారాలు భరతదేశంలో మొగలుల పాలన ప్రారంభానికి ముందుండేవారని తెలుస్తోంది. వారి రాజు రాణాప్రతాపుడని, రాణా ప్రతాపునకు మొగలు స్రామాట్ అక్బరునకు ఉదయ్‌పూర్ వద్ద యుద్ధము జరిగింది. ఈ యుద్ధములో రాణాప్రతాపుడు ఓడిపోయాడు. బంజారాల గురువుకు జరిగిన పరాజయము అందరి పరాజయముగా భావించారు.

బంజారా, గుర్జారి, మారవాడి రాజపుత్ర వంశాలలో పరస్పర సామాజిక సాంస్కృతిక సంబంధాలు కనిపించడం వలన ఈ వంశాలన్నీ ఒకే మూలం నుండి ఏర్పాడ్డాయనడంలో ఎటువంటి సందేహం లేదు. ఈ మూడు వంశాలలో వివాహ సంప్రదాయాలను గమనిస్తే రాజస్థాన్‌లోని రాజపుత్రులతో బంజారాలకు సంబంధం ఉందని మనం గమనించవచ్చు. ఈ రాజపుత్రులతో కనిపించే రాథోడ్, చౌహన్, పమార్ మొదలైన వంశాలు మారవాడి, గుర్జారి, బంజారాలలో స్పష్టంగా గోచరించడం వల్ల రాజపుత్రులలో ఒక శాఖ ఈ బంజారాలు అనడంలో ఎలాంటి సందేహం లేదు. రాజుపుత్రులలో కనిపించే ధార్మిక సంస్కారాలు సంప్రదాయాలు మొదలైనవి ఇప్పటికీ ఈ మూడు వంశాలలో స్పష్టంగా కనిపిస్తున్నాయి. రాజకీయ కారణంగా ఈ వంశాలు దూర ప్రాంతాలకు వెళ్ళటం జరిగింది. కాని ఈ మూడు వంశాలు తమ మూల సంస్కృతిని మాత్రం సంపూర్ణంగా పోగొట్టుకోకుండా వాటిని ఇప్పటికీ పాటించడం కనిపిస్తుంది. ఈ విధంగా బంజారాలు మొదట్లో రాజస్థాన్‌కి చెందినవారై క్రమంగా దక్షిణానికి వలస వచ్చి అక్కడక్కడ సమూహాలుగా స్థిర పడ్డారని చెప్పవచ్చు. బంజారాలలో రాజపుత్రులకు గల సంబంధాలను గురించి అనేక ఐతిహాసాలు కన్పిస్తున్నాయి.

భారతదేశంలో మొగలుల పాలన ప్రారంభానికి ముందు కొన్ని రాజవంశాలు చిన్న చిన్న సంస్థానాలను పాలిస్తూ ఉండేవారు. అలాంటి వంశాలలో రాజపుత్ర వంశం ఒకటి. వీరిలో సుప్రసిద్ధుడు రాణాప్రతాపుడు. ఇతడు రాజస్థాన్ నుండి ఢిల్లీ వంటి ఇతర ప్రదేశాలను కూడా పరిపాలించాడు. అప్పటికే భారతదేశంలో ముస్లింల పాలన ప్రారంభమైంది. ఈ సమయంలో మొగలు స్రామాట్ అక్బరు క్రీ.శ. 1576లో ఉదయ్‌పూర్ మీద దాడి చేశాడు. ఈ దాడిలో అక్బర్ ప్రతాపానికి తట్టుకోలేక రాణాప్రతాప్ హలదీ ఘాట్ అనే ప్రాంతానికి పారిపోయాడు. ఎంతోమంది రాజభక్తి గల కుటుంబాలు అక్కడికి వెళ్ళాయి. మళ్ళీ అక్కడ కూడా ఆక్రమణ జరిగింది. అక్కడకూడా ప్రతాపుడు హలదీ ఘాట్ యుద్ధంలో ఓటమిని అనుభవించవలసి వచ్చింది. విజయుడైన అక్బరు నీవు శరణాగతుడవై వస్తే తిరిగి నీ రాజ్యాన్ని నీకు అప్పగిస్తాను అని సందేశాన్ని పంపాడు. అప్పుడు వీరక్షత్రియ కులస్తుడైన రాణాప్రతాప్ ఈ సందేశానికి లోనుకాకుండా నేనే నా శక్తి సామర్థ్యాలతో రాజ్యాన్ని తిరిగి పొందుతానే కాని శరణాగతుడను కాను, అని తన రాజ్యాన్ని తిరిగి పొందేవరకు తాను అరణ్యంలోనే నివసిస్తానని ప్రతిజ్ఞ పూని అడవికి వెళ్ళాడు. అతనితో పాటు ఎంతోమంది సైనికులు కూడా వెళ్ళారు. ఇదే సమయంలో రాజపుత్రుల మీద మొగలుల హత్యాచారాలు ఎక్కువ ఆయ్యాయి. దీనితో అనేక రాజపుత్ర కుటుంబాలు కూడా అడవిలో తలదాచుకున్నాయి. తమ రాజుతో పాటు

అనేక కష్టనష్టాలు అనుభవిస్తూ రాజు చేసిన ప్రతిజ్ఞే అని భావిస్తూ వచ్చారు. దురదృష్టవశాత్తు తమ ప్రతిజ్ఞ నెరవేరలేదు. ఆ దిగులుతో రాణాప్రతాపుడు మరణించాడు. కాని మొగలు సైన్యము రాణాప్రతాపుని వెతకడానికై తీవ్ర ప్రయత్నాలు ప్రారంభించాయి.

ఈ సందర్భంలో మొగలుల దాడి. తమను తాము సంరక్షించుకోవడానికి వారు చాలా ఇబ్బందులను ఎదుర్కోవలసి వచ్చింది. ఈ కష్టాలను ఎదుర్కోలేక మార్వాడి, గూర్జరి మొదలైన వంశాలు తిరిగి తమ నివాస స్థానాలకు వచ్చారు. "బంజారాలు మాత్రం అడవిలోనే ఉండి పోయి ప్రతాపుని ప్రతిజ్ఞను అనుసరిస్తూ సంచార జీవనులైనారు."[4] అని కుసుమ కుమారి పేర్కొన్నారు.

ఈ ఐతిహాసము వలన 'బంజారాలు రాజపుత్ర వంశానికి సంబంధించిన వారని స్పష్టమౌతుంది.'

3.1.1. బంజారాల చరిత్ర:

బంజారాల రాజైన పృథ్వీరాజ్ చౌహాన్ అనే రాజు ఢిల్లీ రాజ్యాన్ని పరిపాలన చేస్తుండేవారు. అతనికి పుత్ర సంతానం లేదు. ఇద్దరు కుమార్తెలే పుట్టారు. వారిని పెంచి పెద్దజేసి, వివాహాలు జరిపించి తన రాజ్యంలోనే పెట్టుకున్నాడు. పెద్ద కుమార్తె కుమారుడు కొంచెం మందబుద్ధిగా ఉండేవాడు. చిన్న కుమార్తె పుత్రుడు చురుకైనవాడు, జ్ఞాన సంపన్నుడుగా ఉండుటచే పృథ్వీ రాజ్ అతనికే తన సమస్త రాజ్యపాలననూ అప్పగించినాడు. ఆ రాకుమారుడు ఎంతో భక్తిశ్రద్ధలతో రాజ్యకార్య నిర్వహణల యందు యోగ్యుడయ్యాడు. అప్పుడొక శుభముహూర్తాన ఆ రాకుమారునికి రాజ్యాభిషేకం చేసి పెద్ద కుమార్తె కుమారుని సర్వసైన్యాధిపతిగా నియమించాడు.

పృథ్వీరాజ్ రాజ్యంపై ఎన్నోసార్లు తురుష్క రాజైన మహమ్మద్ ఘోరి దండయాత్ర చేసి విజయం సాధించలేక, అవమానంతో వెనుకకు తిరిగిపోయాడు. కానీ పృథ్వీరాజ్ గారి పెద్ద మనుమడైన సైన్యాధిపతి దురాలోచనాపరుడై పినతల్లి కుమారుడు నాకన్న చిన్నవాడు. అట్టివాడు ఉన్నత సింహాసనుడై ఉండగా నేను అతని క్రింద సైన్యాదికారిగా ఎట్లుండగలను? ఇది నలుగురిలో నాకు అవమానకరమని తలచి, తన తాతగారి రాజ్యాన్ని శత్రురాజైన ఘోరికి వశపరచాలని అనుకొని, ఘోరికి వెంటనే ఒక లేఖ వ్రాసి పంపెను. ఆ లేఖను ఘోరి నమ్మలేదు. తరువాత మరొక లేఖలో నా మాటలు నిజం, నీవు నాపై నమ్మకం ఉంచి మా తాతగారి రాజ్యాన్ని వశపరచుకోవాలని రాశాడు. అప్పుడు ఘోరి ఈనాటికి పృథ్వీరాజును జయించగలననే సంతోషంతో తెల్లవారే సరికి

తన సైన్యాలతో ఢిల్లీ కోటను ముట్టడించాడు. ఈ వార్త తెలిసిన పృథ్వీరాజు తన మనుమడైన సైన్యాధిపతిని శత్రు సైన్యాలను ఎదిరించి రాజ్యరక్షణ చేయాలని ఆజ్ఞాపించాడు. సైన్యాధిపతి తనకేమి తెలియనట్లు నటించి ఘోరిని దూషిస్తూ యుద్ధానికి బయలుదేరాడు. ఇంటి దొంగను ఈశ్వరుడైనా పట్టలేనట్లు సైన్యాధిపతిని గూర్చి పృథ్వీరాజుకు ఏమి తెలియదు.

సైన్యాధిపతి తన సైన్యాన్ని తీసుకుని వెళ్ళి ఘోరితో రెండు, మూడు రోజులు పోరాడాడు. సైన్యాధిపతి పన్నిన కుట్రచే పృథ్వీరాజ్ సైనికులు చాలా మంది చనిపోయారు. ఈ సంగతి పృథ్వీరాజుకు తెలిసిన తన మనుమడు కొత్తగా సైన్యాధిపతి అయ్యాడు కనుక ఏమి తెలియకపోవడం వల్ల తురుష్క సైన్యాలు తమ సైన్యాన్ని ఊచకోత కోస్తున్నారని అనుకొని తానే స్వయంగా యుద్ధానికి బయలుదేరి శత్రు సైన్యాలను భయపెట్టాడు. తురుష్క సైన్యాలు పారిపోవడానికి ప్రయత్నం చేశాయి. ఈ సంగతి తెలిసి సైన్యాధిపతి మాటలను అతిక్రమించ వీలులేని సైనికులు పృథ్వీరాజును బంధించారు. వెంటనే ఘోరి ఆజ్ఞననుసరించి తురుష్క సైనికులు పృథ్వీరాజ్ కళ్ళను చితకపొడిచాడు. తరువాత అతనిని బంధించి తురుస్థాన్‌కు తీసుకుపోయి అక్కడొక కారాగారంలో తొమ్మిది మణుగుల ఇనుప గొలుసులతో బంధించారు.

భోజరాజు ఆస్థానంలో కాళిదాసు పండితుడు ఎలాంటి నేర్పుతో వ్యవహరించేవాడో అదేవిధంగా పృథ్వీరాజు ఆస్థానంలో చాంద్‌భట్ అనే గొప్ప పండితుండేవాడు. అతనికి రాజభక్తి అధికం. రాజుగారిని కారాగృహంలో బంధించిన సంగతి తెలిసి చాంద్‌భట్ తర్కిస్థాన్ బయలుదేరి ఘోరి దగ్గరకు వెళ్ళి అయ్యా! నేను పృథ్వీరాజు ఆస్థానంలోని పండితుడను. రాజుగారికి నాకు మధ్య అన్యోన్య స్నేహం ఉంది. అందుచేత నేను వారిని చూడదలచి వచ్చాను. వేరే విధంగా అలోచించక నాకు వారి దర్శన భాగ్యం కలిగింపచేయండని విన్నవించుకున్నాడు. ఘోరి ఈ వెర్రి పండితుడేమి చేయగలడని అతనికి ప్రవేశము కల్పించమని అజ్ఞాపించాడు. చాంద్‌భట్ పృథ్వీరాజును చూచి దు:ఖస్తూ ప్రభూ! అని కేక వేసెను. పృథ్వీరాజు 'నీవెవరివి' అని ప్రశ్నించగా నేను చాంద్‌భట్ అని జవాబు చెప్పాడు. 'హా చాంద్‌భట్' అని చేతులు జోడించగా అతనికి తొడిగియున్న తొమ్మిది మణుగుల గొలుసులు ముక్కలు ముక్కలై నేలమీద పడిపోయాయి. ఇదంతా చూచిన ద్వారపాలకుడు ఘోరి వద్దకు పరుగెత్తి పోయి జరిగినంతా చెప్పాడు. ఘోరి చాలా కోపంతో ఇట్లా అజ్ఞాపించాడు. తొమ్మిది

మణుగులకు బదులు పదునెనిమిది మణుగులు గొలుసులు తగిలించమన్నాడు. ద్వార పాలకులు అదేపని చేశారు. అది చూచి చాంద్‌భట్ గారి శరీరంలో ఒక విధమైన చలనం బయలుదేరి ఘోరి వద్దకు పరుగెత్తిపోయి అయ్యా! ఈ పృథ్వీరాజు సామాన్యుడు కాదు. ఆయనకు సమస్త అస్త్రశస్త్ర విద్యలూ వస్తాయి. అవి నేర్పింది నేనే! ఇప్పుడంధుడైనప్పటికి అస్త్రశస్త్ర విద్యను ప్రదర్శించగలడు. కావాలన్నచో అతని అస్త్ర ప్రయోగ చాతుర్యమును మీకు ఇప్పుడే చూపెట్టగలను. ఈ ఒక్కసారికి మాప్రభువును బయటికి తీసుకొని వచ్చి సభ ఏర్పాటు చేసి అతనిచే నేను చేయించిన కొన్ని అస్త్ర ప్రదర్శనలను చూచి ఆనందించండి. నేను కూడా కడసారి వినోద ప్రదర్శన చేయించి పోగలనని మనవి చేశాడు. అప్పుడు ఘోరి అంధుడు ఏ విధంగా అస్త్రాన్ని సంధించగలడని అశ్చర్యపడతాడు. అందుకు చాంద్‌భట్, గంట కట్టించి శబ్దం చూసి చూడమన్నాడు. ఘోరి సభ ఏర్పాటు చేసి పృథ్వీరాజును గొలుసుల నుండి బంధవిముక్తుడిని చేసి బయటికి తీసుకొని వచ్చారు. ఘోరి తదితర రాజోద్యోగులు, తురష్క సైనికులూ అస్త్ర ప్రయోగాన్ని తిలకించసాగారు. వెంటనే ఘోరి సభలో గంట కట్టించి శబ్దం చేశాడు.

అప్పుడు చాంధ్‌భట్ తురుష్కులకు అర్థం కాకుండా తమ భాషలో పృథ్వీరాజుతో ఇట్లా చెప్పాడు. "అయ్యా! ఈ అస్త్రాన్ని చేబూని నే చెప్పినట్లు ప్రయోగించు. గంట ఇక్కడికి 50 గజాల దూరంలో, 5 గజాల 2 అంగుళాల ఎత్తులో ఉంది. నీవు ఆ పరిధిలో అస్త్రాన్ని ప్రయోగించి గంటను ఛేధించమనెను. అదేవిధంగా పృథ్వీరాజు అస్త్రాన్ని ప్రయోగించి గంటను ఛేధించాడు. అదిచూచి ఘోరి, భేష్, భేష్' అనసాగాడు. వెంటనే పృథ్వీరాజు ఆ కంఠధ్వనిని బట్టి మరో అస్త్రాన్ని సంధించాడు. వెంటనే ఆ అస్త్రం ఘోరి శిరస్సును ఖండించింది. అప్పుడు అక్కడున్న తురుష్క సమూహమంతా ఘోరి పై పడి ఏర్వసాగారు. అప్పుడు చాంధ్‌భట్ పృథ్వీరాజుతో అయ్యా! మీరు వదిలిన అస్త్రంచే ఘోరి మరణించాడు. ఇక మన గతి ఏమని ప్రశ్నించారు. అందుకు రాజు తురుష్కులు ఎలాగు మనలను హీనాతిహీనంగా చంపుతారు. ఇలాంటి నీచుల చేతులలో మరణించటం కన్నా ఆత్మహత్య చేసుకోవడం మంచిదన్నాడు. అప్పుడు ఛాంద్‌భట్ ఆలసించిన లాభం లేదన్నాడు. పృథ్వీరాజు సరేనని, నీ కరవాలంతో నా శిరస్సు ఖండించు, తరువాత నేను నీ కంఠాన్ని విరిచి వేస్తాను అని చెప్పాడు. ప్రభువాజ్ఞను శిరసావహించిన ఛాంద్‌భట్ అతని శిరస్సు ఖండించాడు. వెంటనే పృథ్వీరాజు మొండెంలో ఒక గొప్ప శక్తి ప్రజ్వరిల్లి ఛాంద్‌భట్ కంఠాన్ని తన చేతులతో

మెలివేసి విరిచివేసింది. తురుష్కుని సైన్యాలు పగతో వారిని హింసించేందుకు అక్కడికి వచ్చేసరికి వారు స్వర్గాలంకృతులైఉన్నారు. అప్పుడు ఘోరి ప్రధానమంత్రి తమ సైన్యాలకు ఇట్లు ఆజ్ఞాపించాడు. ఈ క్షత్రియజాతి అయిన 'బంజారాలను' ఎంత మాత్రం నమ్మరాదు. వీరిని ఊరికే వదిలి పెడితే ఏ నాటికైనా త్రాచుపాముకు పాలు పోసినట్లే కనుక బంజారా జాతివారు ఎక్కడ కనిపించినా, ఎచ్చట నివసిస్తున్నా వారిని వెదికి చంపండి. బంజారాలను నాశనం చేయండి. ఆ పేరే లేకుండా చేయండని చెప్పాడు. అప్పటికప్పుడే తురుష్క సైన్యాలు కోపంతో ముందూ వెనుక ఆలోచించక తొక తొక్కిన త్రాచు పాముల్లా ఢిల్లీ, చిత్తోడ్, ధారుణిఘడ్, జునాఘడ్ తదితర పట్టణాలకు, గ్రామాలకూ బయలుదేరిపోయి 'బంజారాల తలలు నరకసాగారు. ఇదంత తెలిసిన బంజారా జాతివారు అరణ్యాలపాలై పర్వత గుహల్లో, పొదల్లో దాక్కొని ప్రాణాలను రక్షించుకున్నారు. అట్ల తప్పించుకున్న వారిని కూడా వచ్చి నరకటము ప్రారంభించారు. అప్పుడు ఈ బంజారా జాతివారు కొందరు ప్రాణరక్షణకై ఒక ఉపాయం ఆలోచించారు. తమ వేషభాషల్ని మార్చుకొన్నారు. తురుష్కులొచ్చి ఎవరు మీరని ప్రశ్నిస్తే బంజారాల పేరు చెప్పక ఏదో ఒక అడవిజాతి పేరు చెప్పి తమ వస్త్రాల్ని ఎర్రటి మట్టి నీటిలో ముంచి ధరించసాగారు. తమ తల రుమాళ్ళను చీలికలు చీల్చి 30 గజాల పొడవుతో తలకు చుట్టుకోవడం మొదలుపెట్టారు. అట్లా ధరించిన ధోవతిని 'రాతడ్ ధోతి' అంటారు. తలకు చుట్టిన 30 గజాల రుమాలును 'ఆడితేడిపాగ్డి' అంటారు. మీద వేసుకున్న వస్త్రాలను 'ఖ్యాళీ' అంటారు. పురుషులందరరూ అరణ్యాలలో పిచ్చి పిచ్చిగా తిరుగుతుండేవారు. అలాంటి సమయంలో తురుష్క సైన్యాలు వచ్చి ఎవరు మీరు? అని ప్రశ్నించగా అయ్యా! మేము లంబాడీలమనే అడవిజాతి వారమని నచ్చజెప్పారు. అప్పుడు తురుష్కులు వీరెవరో అడవులలో నివసించే అడవిజాతి వారని భావించి వెళ్ళిపోయారు. బంజారాలందరూ ఈ సంగతి తెలుసుకొని దేశమంతటా ఒకే మాదిరిగా పురుషులు వేషాలు మార్చుకొని ప్రాణాలు రక్షించుకొన్నారు. వీరి స్థితి ఇలా ఉండగా స్త్రీల లావణ్యం ఇంతా అంతా అని చెప్పనలవి కాదు. అట్టి స్రీలను చెరపట్టి తురుష్కులు మానభంగాలు చేస్తూ స్తనాలు, ముక్కు, చెవులు కోసి చిత్రహింసలు పెడుతుండేవారు. స్త్రీలకు దిక్కుతోచని స్థితి ఏర్పడింది. అప్పుడు స్త్రీలలో కొందరు తెలివైనవారు ఇట్లా ఆలోచించారు. తమ రత్నాలను చంద్రహారాలను, ఇన్నేళ్ళ తమ సమస్త భూషణాలను తీసివేసి అడవులలో, పర్వత గుహలలో కొందరుంచారు. మరికొందరు భూస్థాపితం చేశారు. కొంతమంది స్త్రీలు ఒకచోట చేరి ఆలోచించగా ఒక ఆలోచన వచ్చి వారందరూ

క్రింది విధంగా చేశారు. ఆ సమయంలో వారందరూ వివిధ రంగుల చీరలను, వస్త్రాలను ధరించేవారు. వారు ఆ వస్త్రాలను ముక్కలు ముక్కలుగా చేసి ఆ ముక్కలతో వేరొక విధంగా రవికలు తయారు చేసుకున్నారు. ఆ రవికెలు ఎలాంటి వంటే, వెనుక భాగం వీపు కనిపించే విధంగా రవికలు ముందు భాగంలో స్తనాలు కనిపించకుండా ఉండేవి. వీటినే 'కాంచళి' అంటారు. వారి అందమైన ముఖాలకు కర్రబొగ్గును అరగదీసి నొసటపైన, బుగ్గలపైన, ముక్కులకు, కణతలకు చుక్కలు పెట్టుకున్నారు. బూరుగు పువ్వులను చెవులకు వ్రేలడుదీసుకున్నారు. కొన్ని పిచ్చి పిచ్చి పూలగీతలను హారాలుగా మెడలో వేసుకున్నారు. కాళ్ళకు, చేతులకు తీగకడియాలు తయారుచేసి తడిలించుకున్నారు. పూర్తిగా రాచస్త్రీల అలంకారాలను మార్చి వికృత వేషాలను ధరించారు. వారు 'బంజారాలనే' పేరు మార్చి లంబాడీలనే పేరును వాడుకలో పెట్టుకున్నారు. ప్రాణం కన్నా మానం ముఖ్యమని భావించి ఆ రాచకన్యలు అలా మారక తప్పలేదు.

అప్పుడు తురుష్క సైన్యాలు ఎంత వెదికినా బంజారాలు కనబడలేదు. అప్పుడు బంజారా జాతి వారందరూ హతులైనారని భావించిని తురుష్కు సైన్యం తమ దారిన తాము వెళ్ళిపోయారు. అప్పుడు లంబాడీలందరూ బ్రతుకు జీవుడా అని తమ ప్రాణాలను కుదుట పరచుకొని భగవంతున్ని బంజారా భాషలో (దేవుని) ఈ విధముగా ప్రార్థించారు....

హే! భగవాన్ హమేనా ఈ పరిస్థితిన లాయోచి కరన్ హమ్ కేలదే. సరేల ఆద్‌మిర్ జీవితమేమా అందారో, వజాలో రచ్‌బాపు. భగవాన్ హమేనా ఆచో మాలమ్ వజా కిదోచి. తోన్ బాండేర్ అతరా కామ్‌చెని ఆమ్ హమ్‌సే రజురేన్ పడరేజకో కష్టాల్ ఆంగేర్ జన్మమేమో నీ పడజూ సాధారణమైన ఆద్మిర్‌జు భంచజూ హమేనా రకాడ్ కరన్ శపథం కరరేచ కరన్ తోన్ మాలమ్ కరలేరచ భగవాన్."

ఓ భగవంతుడా! మమ్ములనందరినీ ఇంతటి దుస్థితికి తీసుకువస్తావనుకోలేదు. అయినా మానవ జీవితంలో చీకటి వెలుగులు ఉంటాయని అనుభవ పూర్వకముగా తెలిపావు. నిన్ను తిట్టవలసిన పనిలేదు. ఇప్పుడు మేము విధివశాత్తు అనుభవించిన కష్టాలు ఇక జన్మలో అనుభవించకుండా ఇక నుంచి సామాన్య మానవులుగా జీవించేందుకు కొన్ని శపధాలు చేస్తున్నామని విన్నవించుకున్నారు. అని గోనా నాయక్ తన సిద్ధాంత గ్రంథములో పేర్కొన్నారు."[5]

బంజారా వంశ చరిత్రను బంజారా వాళ్ళు ఇలా చెప్పుకుంటారు.

1. "ఓ బంజారా ఓ గోరేర్ బంజారా
ఆపణ్ తెయబ్ రాజ్‌రో
ఆపణ్ తెయబ్ రాజ్‌రో

2. ఆపణ్ దేశ్ చిత్తోడ్ గడ్
రాజ్ పాట్ కర తేతేరో
రాజ్ పాట్ కర తేతేరో

3. ఆపణ్ వేతేరాజ్ పుత్
యుద్ధ్ భారి కర తేతేరో
యుద్ధ్ భారి కర తేతేరో

4. ఓ యుద్ధేమా మర్గే ఆపణ్
ముసల్ మాన్ బంజారో
ముసల్ మాన్ బంజారో

5. ఆన్ పడో మహమ్మద్ గోరి
డబేట్ దీనో గోరునరో
డబేట్ దీనో గోరునరో

6. దేక లీదే అడవి జంగల్
బదలా దీనే భాషరో
బదలా దీనే వేషరో

7. అపణ్ వేతే గ్యానిపణ్
అగ్యాని వేగే(చరో
అగ్యాని వేగే(చరో

8. లీపోసే వేతేజకో
మార్వాడి బణ్ గోచరో
మార్వాడి బణ్ గోచరో

9. మార్వాడి బణ్‌న్ ఉతో
మాల్ భారి కమాయోరో
మాల్ భారి కమాయోరో

10. భగవాన్ భాయి సుకన్ కచె
సికో నరనారి లకణిరో
సికో నరనారి లకణిరో

11. లకణి సికన్ హిమ్మత్ కరతో
మళచె అపణేన్ దేశ్‌రో
మళచె అపణేన్ దేశ్‌రో"[6]

అర్థం: ఓ గోరేర్ బంజారా! మన పూర్వీకులు రాజపుత్రులు దేశంలోని ఉత్తరాది రాజ్యాలను పరిపాలించిన రాజవంశం మనది. మనదేశం 'చిత్తోడ్‌ఘడ్ యుద్ధం' చేయడంలో మనవాళ్ళు గొప్ప నేర్పరులు, రణధీరులు నిరంతరం ముస్లింలతో జరిగిన యుద్ధాలు మన వీరుల ప్రాణాలను బలిగొన్నాయి. మనవాళ్ళు ఎన్నో కష్టాలను ఎదుర్కొనవలసి వచ్చింది. మన దేశంపై దండెత్తి వచ్చిన మహమ్మద్ ఘోరీ సైనిక పరివారంతో జరిగిన భయంకరమైన పోరులో మనవాళ్ళు అసువులు బసారు. ఘోరి మనవాళ్ళను అక్కడి నుండి తరిమి వేయడం జరిగింది. బ్రతుకు భారమై వేరేదారి లేక మనవాళ్ళు అడవి మార్గాన్ని ఎంచుకున్నారు. భాషను, వేషాన్ని మార్చుకున్నారు. విజ్ఞానంతో విలసిల్లిన మనవాళ్ళు అరణ్యదారిలో అజ్ఞానులయ్యారు. మనలో ఒకరుగా ఉండేవాళ్ళు 'మార్వాడిలయ్యారు'. వాళ్ళు ధనాన్ని బాగా సంపాదించుకున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో బంజారా గిరిజన తెగల్లోని అతిపెద్ద తెగ వీరు. మన రాష్ట్రంలో ఆయా ప్రాంతాలలో నివసిస్తూ వున్న, వివిధ రకాల పేర్లతో పిలవబడుతున్నారు. వీరిని ఆంధ్రప్రాంతంలో 'బంజారాలని', రాయలసీమలో సుగాలీలని, తెలంగాణాలో లంబాడీలని పిలుస్తున్నారు.

బంజారా, సుగాలీ, లంబడీ పదాల పుట్టుక గురించి తెలుసుకుందాం.

3.1.1.1 బంజారా:

"బంజారా, వంజారా, లభాన, ముకెరి అని కూడా పిలుస్తారని" ఆర్.వి.రసూల్ పేర్కొన్నారు.

"బంజారా లనే పదం భారతదేశం అంతటా కనిపిస్తుంది. ఈ పదం పుట్టుకకు వ్యాపార వాణిజ్యాలే కారణమని ఊహించవచ్చు. బంజారా శబ్దం వ్యాపారపరమైన 'వాణిజ్యం' అనే సంస్కృత శబ్దం నుండే ఉద్భవించిందని" థర్స్టన్ పేర్కొన్నారు.

"సంస్కృతంలో వాణిజ్యం అంటే వ్యాపారం. హిందీలో బనజ్ అంటే వ్యాపారం. బంజార్ అంటే ఎడ్లు. ఎడ్ల బండ్ల మీద దాన్యాదులను ఒక ప్రదేశ్ నుండి మరొక ప్రదేశానికి తీసుకెళ్ళి "అమ్మే వర్తకుడు" అని జనపారాల శంకరయ్య పేర్కొన్నారు.

*"వనచర,వనజర, వంజారి" అనే పదాలు బంజారా, బంజారీ, బృంజవాసీ అనే శబ్దాలుగా మారి ఉండవచ్చని బంజారా పరిశోధకుల అభిప్రాయం.

"బ్రెంజారి, బంజారి, వంజారి అనే పదాలకు సంస్కృత భాషలో ఉన్నా కాని, వాణిజ్య ప్రాకృత భాషలో ఉన్న వాణిజ్య ఆ,రా,ఓ అనే పదాల నుండి రావచ్చని కొందని అభిప్రాయమని 'ఆంధ్రస్వర్వము' పేర్కొన్నది.

"స్థిర నివాసం లేక వనంలో తిరిగేవారని వీరినే సంస్కృతంలో వనచరులంటారు. కావున వనచరయే క్రమంగా 'వంజార' బంజార గా మారి ఉండవచ్చని" డి.ఆర్. ప్రతాప్ పేర్కొన్నారు.

"బంజారాలు ప్రాథమిక స్థాయిలో ధాన్యాల్ని సైనికులకు సరఫరా చేశారు. వ్యాపారాన్ని సంస్కృతంలో 'వాణిజ్య' లేదా 'బాణిజ్యాకార' అంటారు. వ్యాపారం అర్థానిచ్చే వాణిజ్య లేదా బణిజ్యక అనే శబ్దాల నుంచి బంజారా శబ్దం వచ్చిందని బంజారా శబ్దానికి వారి వ్యాపారానికి దగ్గర సంబంధం వుందని క్రూక్ పేర్కొన్నారు.

బంజారా భాషలో ఎద్దును 'బళద్' అంటారు. 'జార్' అంటే 'జొన్నలు' అని అర్థం కాబట్టి బళద్(ఎద్దు)పై జార్ (జొన్నల)ను ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి తీసుకెళ్ళి విక్రయించేవాడు వర్తకుడు. కావున బళద్ ద్వారా వ్యాపారం చేసే వాళ్ళు కాబట్టి కాలక్రమంలో 'బళద్' నుంచి 'బనజ్' జార్ నుంచి జార బళద్ + జార = బంన్జార, బంజారాలుగా పరిణామం పొందే అవకాశముంది.

'బంజారా' అనే పదం చాలా విస్తృతమైన ప్రచారంలో కన్పిస్తుంది. భారతదేశం అంతటా 'బంజార' అనే పదమే వినిపిస్తుంది. ఈ పదం పుట్టుకకు, వ్యాపార వాణిజ్యాలే మూలమని తెలుస్తోంది.

3.1.1.2 సుగాలీ:

ఆంధ్రప్రదేశ్‌లో రాయలసీమ ప్రాంతంలోను, కర్ణాటక, కేరళ, తమిళనాడు రాష్ట్రాలలోని కొన్ని ప్రాంతాల్లో 'బంజారాలను' "సుగాలీ" లుగా పిలుస్తున్నారు.

“సుపారీ” అంటే ‘వక్క’ అని అర్థం. సుపారి పదం నుండి ‘సుగాలి’గా మారి ఉంటుందని మాగంటి బాపినీడు ‘ఆంధ్ర సర్వస్వం’లో పేర్కొన్నారు.

బంజారాలు మొదటి నుండి మేలుజాతి ఆవులను పెంచి పోషించడంలో పేరు పొందినవారు. హిందీలో ఆవును “గాయ్” అంటారు. బంజారా భాషలో “గావుడి” అంటారు. హిందీలో సు+గాయ్=సుగాయ్ అంటే మేలు జాతి ఆవులని అర్థం. ఈ ఆవులను పెంచేవారు “సుగాలి, సుకాలి” లు అనే పేర్లతో పిలువబడి ఉండవచ్చు.

బంజారాలు మంచి ఆవులను అధికంగా పెంచి పోషించడం చేత, “సుగాలీ” లుగా పిలుస్తున్నారని బంజారా వంశావళి రచయిత ఎన్.జీవులా నాయక్ పేర్కొన్నారు.

‘సుగాలి’ శబ్దానికి సుపారి పదాని కంటే “సుగాయ్’ పదమే మాతృకగా కనిపిస్తుంది. బంజారాలకు అత్యంత సన్నిహితమైన సు+గాయ్=సుగాయ్ నుంచి ‘సుగాలి’ గా పరిణామం చెందిందని విశ్వసించవచ్చు.

3.1.1.3 లంబాడీ:

“లంబాడీలను బంజారీ, వంజారీ, బ్రెంజారీ, లభాని, లఖానీ, లబానా, లంబానీ అనే పేర్లు బంజారీ, లంబానీ అనే రెండు పేర్ల నుండి మార్పు చెంది వివిధ రూపాల్లో దర్శనమిస్తున్నాయని థర్‌స్టన్ పేర్కొన్నారు.

“లంబాడీలు ఉప్పు మోయడం వల్ల ‘లవణ’ అనే సంస్కృత శబ్దం నుంచి లభాని, లంబాడీ అనే పదాలు ఏర్పడి ఉంటాయని ఆంధ్రస్వర్వము పేర్కొంది.

సంస్కృతంలో లవణ మంటే ఉప్పు. ఉప్పు పలు ప్రాంతాలకు రవాణా చేయడం వల్ల లమాన్, లంబాడా పదాలు ఏర్పడ్డాయని నున్సావత్ జీవలా నాయక్ పేర్కొన్నారు.

లంబాడీలు అంటే నారదారం వడికే వాళ్లలో ఒక తెగ అని మండలిక పదకోశం పేర్కొంది.

పొడవైన భారికాయములు కలిగిన వీరిని బ్రిటీష్‌వారు ‘లాంగ్ బాడీస్’ అని పిలిచేవారు. ‘లాంగ్ బాడీస్’ లు చివరకు ‘లంబాడీ’లు గా వ్యవహరింపబడినారని “హరిదాస్ రాథోడ్” పేర్కొన్నారు.

ప్రాచీన కాలం నుంచి లంబాడీలు ఉత్తర భారతదేశం నుండి దక్షిణ భారతదేశానికి 'ఎండ్లబండ్లపై' ఉప్పు వేసుకొని సరఫరా చేశారనే విషయంలో ఏకాభిప్రాయముంది.

ఉప్పును సంస్కృతంలో లవణం అంటారు. లంబాడీల భాషలో 'లూణ్' అంటారు. ఈ లూణ్ నుంచి ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి చేరవేయడాన్ని లంబడీల భాషలో భాడ(బాడుగ) అని అంటారు. జన వ్యవహారంలో వృత్తి అనుసరించి లూణ్+బాడ = లంబాడ, లంబాడీ గా పరిణామం పొందిందని నిర్ధారించవచ్చు.

3.1.2.0 భారతదేశంలో బంజారా అనే దానిలో అనేక పర్యాయ పదాలు ఉన్నాయి.

"1.	బంజారా	-	ఉత్తర భారత రాష్ట్రం
2.	బంజారా	-	ఉత్తర భారత రాష్ట్రం
3.	వనజారా	-	ఉత్తర భారత రాష్ట్రం
4.	బంజారి	-	ఉత్తర భారత రాష్ట్రం
5.	బంజరి		-ఉత్తర భారత రాష్ట్రం
6.	బ్రింజారి	-	ఉత్తర భారత రాష్ట్రం
7.	బ్రిజ్‌వాసి	-	ఉత్తర భారత రాష్ట్రం
8.	లమాణా	-	కర్ణాటక
9.	లమాణి/లంబాడిణి	-	కర్ణాటక
10.	లంబాడా	-	ఆంధ్రప్రదేశ్
11.	లంబాడి	-	ఆంధ్రప్రదేశ్
12.	సుగాలి	-	ఆంధ్రప్రదేశ్
13.	సుగాలి	-	తమిళనాడు
14.	గవారియా/ గమాలియా	-	ఢిల్లీ
15.	సిరికిబాండ్	-	హర్యానా
16.	సిరికివాలా	-	పంజాబ్
17.	కంగసీయా/	-	మహారాష్ట్ర

సింగాడి బంజారా

18. గహార్/గౌరియా - కేరళ"[6]

భారతదేశంలోని వివిధ రాష్ట్రాలలో నివసిస్తున్న బంజారాలను వారు వుంటున్న రాష్ట్రాలలో వివిధ పేర్లతో పిలుస్తున్నారు.

3.1.2.1 బంజారాల వంశ నామాలు:

బంజారాలు క్షత్రియ వర్గానికి చెందినవారు. ఈ బంజారాలు క్షత్రియ వర్ణం వారే అని
చెప్పడానికి వారి వంశాలకు చెందిన గోత్రాలే ఆధారం. ఈ బంజారాల వంశ నామాలు నాలుగు రకాలు గా విభజించవచ్చు.

1. రాథోడ్ వంశము
2. చౌహాన్ వంశము
3. పవార్ వంశము
4. జాదవ్ వంశము

3.1.2.2 రాథోడ్ వంశము:

1. కరంతోట్
2. కానావత్
3. పితావత్
4. ఖేతావత్
5. మెగావత్
6. నెణావత్
7. డుంగావత్
8. కోడావత్
9. రామావత్
10. రాజావత్
11. డేగావత్
12. కుమావత్
13. భెలావత్
14. భాణావత్
15. ఖిలావత్
16. మేరావత్
17. ఖాత్రాత్
18. ఆళోత్
19. మేరాజోత్
20. దేపావత్
21. రాత్ళ
22. సోట్కి
23. ఝుండావత్
24. వేవసోత్
25. పాతళోత్
26. రణసోత్
27. సంగావత్

3.1.2.3 చౌహాన్ వంశము:

1. మూడ్ 2. పాత్‌త్యా 3. సభావట్ 4. కొఱ్ఱా 5. డుమావత్ 6. కేలోత్

3.1.2.4 పవార్ వంశము:

1.	విస్లావత్	7.	ఇన్‌లోత్‌పమార్
2.	వాంకోడోత్	8.	బాణ్ణి
3.	ఝురపలా	9.	తరబాణ్ణి
4.	ఆంగోత్	10.	పమాడియా
5.	నూన్‌సావత్	11.	ఐవత్ పమార్
6.	ఇంౖజావత్	12.	చైవత్ పమార్

3.1.2.5 జాదవ్ వంశము:

1.	గోరా	15.	జాజిగిరి వడితియా
2.	ధారావత్	16.	భగవాన్ దాస్
3.	లోకావత్	17.	బాదావత్
4.	గుగ్లోవత్	18.	ఉండావత్
5.	హాలావత్	19.	లోనావత్
6.	కుణ్‌సోత్	20.	సేజావత్
7.	బోడా	21.	తువర్
8.	తేజావత్	22.	డుంగరోత్
9.	బర్మావత్	23.	కురావత్
10.	మాలోత్	24.	లూలావత్
11.	ఆజ్మేరా	25.	టేపావత్
12.	జేట్	26.	పూస్లమత్
13.	భరోత్	27.	మోహన్‌దాస్
14.	బళోత్	28.	తేరావత్."[7]

3.1.3 బంజారా స్త్రీ వేషధారణ:

బంజారా స్త్రీలు ధరించే దుస్తులు పూర్తిగా అద్దాల అలంకరణతో చాలా అందంగా ఆకర్షణీయంగా కనిపిస్తాయి. ఈ బంజార స్త్రీలు వేసుకొనే ఆభరణాలు 'బంగారము, వెండి, కంచు, ఇత్తడి' మొదలైనవి ఉంటాయి. ఈ స్త్రీలు స్వతహాగా తమ వస్త్రాలను తామే ముతక బట్టలతో, రంగు రంగు వస్త్రాలతో, దారాలనుపయోగించి చూడ

ముచ్చటగా తయారు చేసుకుంటారు. వీరి అలంకరణలో ప్రత్యేకత కనిపిస్తుంది. వీరు నుదుటిపై, చేతులపై, కాళ్ళపై, గడ్డంపై పచ్చబొట్లు పొడిపించుకుంటారు. ఈ స్త్రీలు ఏనుగు దంతములతో గాజులు మోచేతి నుండి ముంజేతి వరకు తొడుగుకొని వుండటంలో వీరి ముఖ్య విశేషం. వీరి తలపై ధరించే వస్త్రము అంచులో వెండి నాణములతో చేసిన పావళా బిళ్ళలు, ముందుకు వ్రేలాడుతుంటాయి. అవి చూడటానికి చాలా అందంగా కనిపిస్తాయి. దీనిని "రూఫేర్ ఘుంగటో" అని అంటారు.

"ఈ బంజారా స్త్రీలు ముక్కుకు ముక్కెర(బురియా), చెవులకు కమ్మలు(బాలి), జుట్టుకు అలంకరణ (చోట్లా), మెడలో ఆభరణాలుగా వెండి రూపాయలతో తయారు చేసిన దండ (లాల్డి), చేతులకు దంతపు గాజులు(బలియా). ఈ బలియా రెండు రకాలుగా వుంటాయి.అవి మోచేతికి పైన వుండేవి దండ కడియాలు వాటిని(చూడేర్ బలియా) అని అంటారు. ఇవి పెళ్ళి అయిన స్త్రీలు ధరిస్తారు. వీటికి కొంచెం కింద వెండి, ఇత్తడితో తయారు చేసిన బాజు బంద్(కస్) కూడా దరిస్తారు. మోచేతికి కింద వుండే వాటిని సాధాబలియా అంటారు. ఇవి ఏ స్త్రీ అయినా వేసుకోవచ్చు. చేతి వేళ్ళకు వెండి రూపాయలతో తయారు చేసిన ఉంగరాలు ధరిస్తారు. కాళ్ళకు ఇత్తడితో చేసిన (వాంక్ట్) పట్టీలు ధరిస్తారు. ఈ స్త్రీలు అద్దాలు, గవ్వలతో అలంకరించిన, రంగుల దారాలతో చేసిన రవికెలు(కాంచళి), అద్దాలతో తయారు చేసిన వస్త్రాలను, ముడతలు ముడతలుగా వుండే గ్ాగ్రాను(పెట్టి), తలపై నుండి ముసుగు లాగా నడుం వరకు పై కప్పుగా(గుగటో)లు ధరించి ప్రత్యేకంగా కన్పిస్తారు."[8]

నేడు ఈ బంజారా స్త్రీలు ఆధునిక జీవనానికి అలవాటు పడటం వలన ఇటువంటి వస్త్రధారణ కనుమరుగవుతుంది. దీనికి కారణం సమాజంలో వస్తున్న మార్పులను బట్టి ఇతరులతో కలిసి జీవించడం వలన తమ సంప్రదాయ దుస్తులను, ఆభరణాల వల్ల అనుమానం, అవహేళనలకు గురి కావలసి వస్తుంది. అందువలన 'తాండా'లోను తమ సంప్రదాయ దుస్తుల ఆనవాయితీ తగ్గిపోయింది.

3.1.4 మగవారు ధరించే వస్త్రాలు:

బంజారా పురుషులు ధోవతి, చొక్కా, తలపాగ ధరించి చేతికి, చెవులకు బంగారు ఆభరణాలు పెట్టుకుంటారు. ఒక సామాన్య బంజారా వయోజనుడి ధోవతి, చొక్కా ఎర్ర మట్టిలో పులిమిన రంగులో ఉంటాయి. రుమాలు మాత్రం ముదురు ఎరుపు రంగు లేదా ఆకుపచ్చ రంగులో ఉండి తల భాగాన్ని పూర్తిగా కప్పే విధంగా

చుట్టుకుంటారు. వీరి వేషధారణ భారతదేశంలోని రాజస్థానీ వేషధారణను పోలి ఉంటుంది. బంజారాలు రాజస్థాన్ నుండి వలస వచ్చి దేశంలోని నలుమూలలలో వ్యాపించారనడానికి ఇది ఒక ఆధారంగా పేర్కొనవచ్చు.

3.1.5 వేట:

బంజారాల జీవన విధానంలో వేట చాలా ప్రధానమైంది. వీరు ఎక్కువగా 'మాంసాహారులు'. ఎందుకంటే వీరు అడవులలో ఎక్కువగా నివసిస్తూ వుంటారు. వీరు అడవులలో వేటకు పోయినపుడు కుందేళ్లు, ఉడుములు, దుప్పులు, అడవి పందులు, ముంగిస మొదలైన వాటిని వేటాడి తింటారు. వీరు జంతువులను వేటాడటానికి వివిధ రకాల ఆయుధాలను ఉపయోగిస్తారు. సాధారణంగా వీరు స్వయంగా తయురు చేసుకున్న బాణాలు, బర్చీ లేదా తల్వార్(పొడవాటి కత్తి), భరి(కత్తి), కర్రలు వాడుతారు. వీరు వేట కొరకు కుక్కల సహాయం తీసుకొవడం జరుగుతుంది. కుక్కలు జంతువుల జాడను పసిగడ్తాయని అందుకని వాటిని వెంట తీసుకెళ్తారు. వేటాడగా దొరికిన జంతువుల మాంసాన్ని తండా వాసులు అందరు పంచుకుంటారు.

3.1.6 ఆహారపు అలవాట్లు:

బంజారాలు అధికంగా మాంసాహారులే. వీరు మాంసాహార పంటలతో పాటు శాకాహార భోజనాలను కూడా తింటారు. వీరు ఏ కార్యం తలపెట్టినా, ఏ పండగలు చేసుకున్నా బోటి, బాటి అన్నవి ముఖ్యంగా కనిపిస్తాయి. వీరు ఎక్కువగా రాగి, సజ్జలు, జొన్న రొట్టెలు మాంసం కూరతో కలిపి ఇష్టంగా తింటారు. అంతేకాక వీరి మాంసాహార వంటకాలలో బోటిర్ లోంగావణ్ (మాంసం కూర), సళోయి(రక్తంతో మాంసాన్ని కలిపి వండిన ప్రత్యేకమైన వంటకం), గుడ్లార్ హడ్కార్ లొంగావణ్(కీలు బొమికలతో వండిన ప్రత్యేకమైన వంటకం)ముఖ్యమైనవి.

బంజారాలు శాకాహార వంటకాలలో జొన్న, సజ్జల రొట్టెలను ఇష్టంగా తింటారు. వీరికి అత్యంత ఇష్టమైన మరో వంటకం 'జారేర్ దళ్యా' లేదా 'బాద్రేర్ ఖీడో' (జొన్న అన్నం, సజ్జ అన్నం) జొన్నలను, సజ్జలను కడిగి, దంచి వండిన వంటకం వీరికి చాలా ఇష్టం. అంతేకాక వీరికి వరి అన్నం, బెల్లంతో, పాలతో తయారు చేసిన 'లాప్సి' లేదా

ఖీర్(పాయసం) అంటే మహా ఇష్టం. ఈ 'ఖీర్'(పాయసం) పండుగలలో, పబ్బాలలో చేసుకొనే ప్రత్యేకమైన వంటకం. వీరు పశుపోషకులు కనుక మజ్జిగ, పెరుగు, నెయ్యి మొదలైనవి కూడా వీరి ఆహారంలో భగంగా ఉంటాయి.

3.1.7 మద్యపానం:

"బంజారాలు మద్యాన్ని ఒక సాధారణ పానీయంగా భావిస్తారు. వీరు తాము జరుపుకొనే ప్రతి పండగల సందర్భంలోనూ, ప్రత్యేకమైన సందర్భాలలోనూ, కుల పంచాయితీల సందర్భంగా 'సారా' సేవిస్తారు. వీరు సారాను తమ సంస్కృతిలో ఒక భాగంగా చూస్తారు. వివిధ రకాల మద్యపానాలను తామే స్వయంగా కాచి ప్రత్యేక సందర్భాలలో వాడుకుంటారు. "మౌడార్ దారు" (ఇప్పపూలతో కాచిన సారాయి), 'గోళేర్ దారూ' (బెల్లంతో తయారు చేసిన సారాయి), సీంది(కల్లు-తాటికల్లు, ఈతకల్లు)లను సేవిస్తారు."[9] అని సూర్యధనుంజయ్ పేర్కొన్నారు.

3.1.8 బంజారాల పంచాయితీ (గోరేర్ నసాబ్):

బంజారాల పంచాయితీని "నసాబ్" అంటారు. ఈ నసాబ్ లో తాండా వారు అందరూ వలయాకారంలో కూర్చుంటారు. బంజారాల వంశ చరిత్రను గానం చేసే 'ఢాఢీ' లేదా 'బాట్' వంశీయులు అందరిని పంచాయితీకి పిలువడంటో ప్రధాన పాత్ర పోషిస్తారు. ఈ 'నసాబ్'కు నాయక్, కార్‌బారి ఆధ్వర్యంలో ఎలాంటి పద్ధతులను సక్రమంగా పాటిస్తారు. వీరు తీర్పు చెప్పేటప్పుడు చాలా జాగ్రత్తలు పాటిస్తారు. ఇక్కడ బంజారా తండా ఆడ, మగ, పిల్లలు అంతా ఉంటారు. ఈ పంచాయితీ స్థలం నాయక్ ఇంటి ముందుగాని లేదా ఒక గుడి దగ్గర గాని, ఒక నీడ నిచ్చే చెట్టు క్రింద గాని ఏర్పాటు చేస్తారు. పంచాయితీ ముద్దాయిల ఇరుపక్షాల వాదనలు సావధానంగా వింటారు. నాయక్ తీర్పుకు అందరు బద్దులై ఉంటారు. శిక్షలను కూడా కఠినంగానే వేస్తారు.

3.1.9 శిక్షలు:

"ఈ శిక్షలు ఇలా ఉంటాయి. ఖునీర్ దాండ్ తీన్‌స్సే పచ్చాస్. అంటే హంతకుడికి 350 రూపాయలు దండన. మళ్ళీ పంచాయితీ ఖర్చులు కూడా భరించాల్సి ఉంటుంది. స్త్రీల మీద అత్యాచారాలకు, అన్యాయాలకు తలపెడితే తీవ్రమైన శిక్షకు

గురి అవుతారు. భార్యాభర్తల నడుమ విభేదాలు సంభవిస్తే వేరుకావడానికి లేదా మరో పెళ్ళి చేసుకోవడానికి ఇష్టపడితే పంచాయితీ నిర్ణయించిన శుల్కాన్ని చెల్లించి మరో వివాహం చేసుకోవడానికి అవకాశం కల్పిస్తుంది ఈ గోర్‌నసాబ్ శిక్షలు ఈ విధంగా విధిస్తారు. కన్య అయితే 750 రూపాయలు, వివాహిత అయితే 1000 రూపాయలు, విధవ అయితే 500 రూపాయలు. ఈ శిక్షలు కూడా ఇపుడు బంజారాల పంచాయితీలలో శక్షలు విధిస్తారు.

ఈ పంచాయితీలలో సమస్య జటిలంగా ఉంటే న్యాయ నిర్ణయం కోసం చుట్టు ప్రక్కల తండాల నుండి అనుభవజ్ఞులూన 'నాయక్' లకు కార్‌భారి ద్వారా సమాచార్ పంపి అహ్వానం ఇస్తారు. నాయక్ కుని సూచన మేరకు ఢాలియా పంచాయితీ జరిగే స్థలం, సమయం తెలియజేస్తాడు. ఇలా ఐదారు తండాల నాయకులు ఒక చోట సమావేశమై విషయాన్ని గంభీరంగా చర్చించి యోగ్యమైన నిర్ణయాన్ని తీసుకునే పద్ధతి వీరిలో ఇప్పటికీ ఉంది. పంచాయితీలు అంటే బంజారాలు ఇప్పటికి భయపడతారు. కారణం పంచాయితీలలో అపరాధ స్థానం చాలా హీనంగా ఉంటుంది. ఒకసారి తెలియక తప్పు చేస్తే మళ్లీ వీళ్లు తమ జీవితంలో అటువంటి తప్పును చేయడానికి ముందుకురారు. వారు తమ తప్పును సరిదిద్దుకొని బ్రతకడానికి ప్రయత్నిస్తారు."[10]

3.1.10 బంజారా వివాహాలు:

మనిషి జీవిత కాల గమనంలో వివాహం ఒక మైలురాయి. కుటుంబ వ్యవస్థకు 'వివాహం' మహెూజ్వల ఘట్టం. వివాహం అనేది మానవ జీవన సమరంలో చివరి అంశం కాదు. ఇదే మానవుని జీవన యాత్రకు నాంది. వివాహం వంశాభివృద్ధికి మూలం. అంతేకాక కుటుంబ వ్యవస్థను నిర్మిస్తుంది. సామూహిక వైయక్తిక నైతిక విలువల్ని వివాహ వ్యవస్థ సంరక్షిస్తుంది.

బంజారాలు కూడా వివాహనికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. ఒక తండా వాళ్ళు మరో తండా వాళ్ళతో వివాహ విషయాలు మాట్లాడడానికి మొదటగా ఆ తండా నాయక్‌ను సంప్రదిస్తారు. నాయకుడే భాట్, ఢాడిల ద్వారా వధూవరుల వివరాలు అందిస్తాడు మరియు తల్లిదండ్రులను సంప్రదిస్తాడు. వాళ్ళ గోత్రాలను పరిశీలిస్తాడు. గోత్రాలు కలిస్తేనే వివాహనికి సంబంధించిన కార్యక్రమాలు మొదలుపెడతారు. ఏఏ గోత్రాల వారు ఏఏ గోత్రాలతో వివాహ సంబంధాలు పెట్టుకుంటారు అనేది ఈ క్రింది విధంగా ఉంది.

"చౌహాన్ వంశలో ఉన్న పమార్ గోత్రియుల ఇంట్లో వివాహం చేసుకోరు. ఈ రెండు గోత్రాల వాళ్ళు కూడా అన్నదమ్ముల గోత్రాలుగా భావిస్తారు. వీరు రాథోడ్, వడ్త్యా గోత్రాల వారిని వివాహం చేసుకోవచ్చు.

బాణోత్ వంశంలో 13 గోత్రాలు ఉన్నాయి. వీళ్ళు అందరు సోదరులుగా భావిస్తారు. వీళ్ళు పమార్, వడ్త్య, చౌహాన్ గోత్రాల వాళ్ళ పిల్లల్ని ఇచ్చి పుచ్చుకొనే పద్ధతి ఉంది. రాథోడ్ వంశంలో (27) గోత్రాలు ఉన్నాయి. వీళ్ళు అందరు అన్నదమ్ములు. వీళ్ళు చౌహాన్ వారి పిల్లల్ని ఇచ్చి పుచ్చుకొనే సంప్రదాయం ఉంది.

వడ్త్య వంశంలో 14 గోత్రాలు ఉన్నాయి. వీళ్ళ మధ్య వివాహ సంబంధాలు ఉండవు. వీళ్ళు పమార్, బాణోత్, భూక్య వంశాల పిల్లలతో సంబంధాలు కలుపుకుంటారు."[11]

3.1.11 బంజారాల వివాహాల ప్రత్యేకత:

బంజారాల వివాహలకు కొన్ని ప్రత్యేకతలు ఉన్నాయి. ఈనాడు కనిపించే ఒకరోజు వివాహం కాదు. ఇపుడు జరుగుతున్న వివాహాలు ఒకటి రెండు రోజులలో అయిపోతున్నాయి. అయితే పూర్వం బంజారాల వివాహాలు కొన్ని నెలల కొద్ది జరిగేది. ఇపుడు అయితే ఐదు లేదా ఎనిమిది రోజులలో వివాహాలు జరుగుతున్నాయి. ఈ బంజారాల ఆచార సంప్రదాయ వివాహాలు 'కర్ణాటక' రాష్ట్రంలో ఇప్పటికి వాళ్ళ ఆచారం ప్రకారం జరుగుతున్నాయి. అయితే నెలల కొద్ది చేయకుండా ప్రస్తుత ఆర్థిక పరిస్థితులను బట్టి ఒకటి రెండు రోజులలో ముగిస్తున్నారు.

"పూర్వం కాలంలో బంజారాలలో అమ్మాయి, అబ్బాయినీ, అబ్బాయి అమ్మాయిని పరస్పరం చూడడం, నచ్చినది లేనిదీ అడగటం వీరిలో లేదు. అయితే ఇపుడు బంజారాలు పురాతన పద్ధతులను ప్రక్కన బెట్టి అమ్మాయి, అబ్బాయిలు ఒకరికి ఒకరు నచ్చిన తరువాత వివాహం చేస్తారు. తాండాకు చెందిన నలుగురు పెద్దలు చేరి వారి వివాహం నిర్ణయిస్తారు. ఇలా నిర్ణయించేటప్పుడు వారికి అమ్మాయి ఇంటి మర్యాద అబ్బాయి ఇంటి మర్యాద కన్నా ఆ తండా నాయకుడు ఎవరు? తండా ఆచార వ్యవహారాలను ఎలాంటివి? మొదలైన అంశాలను ముఖ్యంగా గమనిస్తారు. ఎందుకంటే తండా నాయకుడు మంచి నడక, సభ్యతను కలిగి వుంటే ఆ తండా వారందరూ మంచి నడక ఉంటారని వారు భావించి అమ్మాయిని వివాహం చేసుకుంటారు. ఇప్పటికీ ఈ ఆచారం తండాలలో కొనసాగుతుంది.

బంజారాల సంస్కృతిలో సంసారిక జీవితం ప్రధానమైనది. బంజారాలు కొన్ని శతాబ్దాల నుండి తమ వైవాహిక ఆచారాలు అలాగే రక్షించుకురావడం చేత వివాహ వ్యవహారంలో ప్రత్యేకతలు కనిపిస్తాయి. అంతేకాకుండా బంజారాలు ఇతర కులస్తులతో కలిసి సహపంక్తి భోజనాలు చేయరు. బంజారాలు స్వజాతిలో మాత్రమే వివాహం చేసుకుంటారు. అయితే మారుతున్న కాలాన్ని బట్టి వీరు ఇతర కులస్థులను కూడా ఇష్టపడి వివాహం చేసుకుంటున్నారు. పూర్వం బంజారాలు ఇతర కులాల నుండి పెళ్ళి కూతురుని అంగీకరించేవారు కాదు. బంజారా పురుషులు తన జీవిత భాగస్వామి (భార్య) ని ఎన్నుకొనేటప్పుడు పరస్పరం బాగా చర్చించుకున్న తరువాతనే వివాహం చేసుకుంటారు. వీరిలో స్త్రీ, పురుషులకు భేదాభిప్రాయాలు వచ్చినప్పుడు 'విడాకులు' పెద్దల అనుమతితో తీసుకునే పద్ధతి ఉంది''[12]

3.1.12 పునర్వివాహాలు:

బంజారాలు (విధవ) పునర్వివాహాలను ప్రోత్సహిస్తారు. ఒకవేళ భార్య చనిపోతే తన మరదలిని(భార్య చెల్లిని) వివాహం చేసేకొనే ఆచారం (పద్ధతి)ని కూడా బంజారాలు అనుమతిస్తారు. అనుకోని కారణాల వల్ల అన్న చనిపోయినప్పుడు గానీ, మరే ఇతర కారణాల పరిస్థితులో గానీ మరిది వదినను వివాహమాడవచ్చు. అయితే మరిది అవివాహితుడై ఉండాలి.

3.1.13 బంజారాల - ఏడుపు సాంప్రదాయం:

బంజారాల సంస్కృతిలో ఏడవడం ఒక ముఖ్యమైన సాంప్రదాయమై మిగిలింది. ఈ ఏడుపు సాంప్రదాయం బంజారాలలో తప్ప మరి ఏ కులంలోనే కనిపించదు. పెళ్లి సందర్భంలో బంజారా కుల స్త్రీలు అందరు కలిసి పెళ్లి కూతురిని ఏ విధంగా ఏడ్వాలో కూడా శిక్షణ ఇస్తారు. తల్లి, తండ్రి, అన్న, తమ్ముడు, చెల్లెళలను పట్టుకొని బంధువుల ఎదుట పెళ్లి కూతురు విభిన్న రీతులలో ఏడుస్తుంది. పెళ్లి కూతురు ఏడ్చేటప్పుడు ఆమె కష్టసుఖాలను, వేదనను అనేక రీతులలో ఏడుపును పాటల రూపంటో వినిపిస్తుంది.

బంజారాలలో పెళ్లి కూతురు, పెళ్లి అయిన తరువాత అత్తారింటికి పోయేటప్పుడు 'అన్న' ను పట్టుకొని గానీ లేక తమ ఇంట్లో ఉన్న ప్రతి ఒక్కరిని పట్టుకొని (ఢావలో) వాళ్ళ గురించి చెప్పుకుంటూ ఇలా ఏడుస్తుంది.

''యాడి ఎజే, మారి బాపూరి మడిగి
ఛూటగీయాడియో ఆహియా
రేగియై మారి బాపూరి సోనే చాందేరి

మడగి యాడియో ఆహియా
కాళో పాణియైరో వాట్ లంగాదేన బాపు హాటో ఫరగో
యాడియో ఆహియా
ఆంగేసి అవోయై మారి నానియో,
మోటి యాడియో ఆహియా
మారి బాపుయైరో మళావో ఫరన్ కన్నదేకీ యోకో
యాడియో! ఆహియా
యాడి తూజే ఘణిదాడ మారో బాపుమైన
పాళోలఫన్ ఏకజ్ దాడేన మేలదీనో బాపు ఆహియా"[13]

భావం: అమ్మలారా! మా నాన్నగారి ఇల్లు నేటితో దూరమైంది. అమ్మలారా! మా నాన్నగారు బంగారు, వెండి లోగిలి బంధం నేటితో తెగిపోయింది. ముందుదాక రండి. నా అమ్మమ్మ, నానామ్మలారా! మా నాన్నగారి లోగిలి మరలా ఎప్పుడు చూస్తానో అమ్మలారా! అమ్మలారా చాలా రోజులు మా నాన్నగారు నన్ను పెంచారు. కానీ ఒకే రోజున నన్ను పంపించివేస్తున్నాడు అమ్మలారా!.....

ఈ (ఢావళో) ఏడుపు సాంప్రదాయం బంజారా స్త్రీలు తమ పెళ్ళి రోజునే కాకుండా పండుగ, జాతర్లకు పుట్టింటికి పోయినపుడు లేక దూరం నుండి బంధువులు వచ్చినప్పుడు ఒకరినొకరు కౌగలించుకొని ఏడుస్తారు. బంజారా స్త్రీ తన పుట్టింటికి వచ్చినప్పుడు ఆమె పరిపరి విధాలుగా ఏడుస్తుంది. ఆమె ఏడ్చేటప్పుడు "ముసుగు" వేసుకొని రెండు చేతులతో ఒకరి మెడను ఒకరు పట్టుకొని ఏడుస్తారు. ఈ ఏడుపు పాటను పెళ్లైన (అమ్మాయిని) వారు మాత్రమే పాడాలి. పెళ్ళి కాని వారు ఎవరు పాడరు. ఈ ఏడుపు పాటను వింటూ 'మగవారు' కూడా కంటతడి పెడతారు. ఈ స్త్రీలు ఏడ్చేటప్పుడు తాము అత్తారింట్లో పడే బాధలు, తల్లి దండ్రుల యోగక్షేమాలను చెప్పుకుంటూ, జీవితానికి సంబంధించిన సన్నివేశాలు, బాధలు, వారి బ్రతుకులోని దాగి వున్న సమస్యలను చెప్పుకుంటూ ఏడ్చేస్తారు.

3.1.14 బంజారా స్త్రీలు పురుడు పోసే పద్ధతి:

"బంజారా తాండాలో గర్భిణీ స్త్రీలు సాధారణంగా బయట వైద్యులను, డాక్టర్లను సంప్రదించరు. ఎందుకంటే తాండాలోనే వుండే మంత్రసానిని సంప్రదించి, ఆమె చెప్పే నాటు ముందుల్ని వాడుతారు. బిడ్డ పుట్టగానే మంత్రసానిగా వ్యవహరించేవారు,

బొడ్డు కోసి మాయను తీసుకొని ఇంటి దేవర (ఈశాన్య) మూలలో పావలా రూకను (25పై) కొద్దిగా జొన్నపిండి తీసి గుంత తీసి పూడ్చివేస్తారు. అలా చేస్తే బిడ్డకు, తల్లికి ఎటువంటి హాని కలుగదని వారి నమ్మకం. తరువాత చల్లని నీటి చుక్కలు బిడ్డ ముఖంపై చిలకరిస్తారు. అలా చేస్తే బిడ్డకు భీతి పోతుంది. ఆ తరువాత తల్లికి బిడ్డకు వేడినీళ్ళతో స్నానం చేయిస్తారు. స్నానానికి ముందు బిడ్డకు శరీరమంతా ఆవుపేడ పూస్తారు. ఆ పేడ పూస్తే తల్లి గర్భంలో పెరిగిన బిడ్డ శరీరంపై రోమాలు (వెంట్రుకలు) ఏమైనా ఉంటే పోతాయి. అంతేకాక పేడ పూస్తే శరీరమంతా వేడి తగ్గుతుంది. తరువాత బిడ్డ శరీరానికి కొబ్బరినూనె పూసి తలస్నానం చేయిస్తారు. బిడ్డ నిద్రించే సమయంలో మాయ కోసిన కొడవలిని బిడ్డ తలమాటున పెడతారు. అలా కొడవలి పెడితే దుష్టశక్తులు ఏవీ బిడ్డ దగ్గర రావని వారి నమ్మకం.

బాలింత స్త్రీకి ప్రతిరోజు రెండు పూటలా స్నానం చేయిస్తారు. బాలింతకు బియ్యం పిండి, బెల్లం, నెయ్యి వేసి, నీళ్ళు పోయకుండా నేతిలో మగ్గబెట్టి తినిపిస్తారు. తరువాత 'కాడో' చేసి తినిపిస్తారు. ఈ 'కాడో'ను వాము(ఆజ్మో), లవంగాలు(లూంగ్), మిరియాలు(కాలిమిర్చి), కామవు దినునులు(హాంట్), సోంటి(సూంట్), మేడిపుల్లలు(తులసి చెట్టు వేర్లు), గుగుతారార్, వేర్ మొదలైనవి రుబ్బి బెల్లం, ఆవు నెయ్యితో 'కాడో' తయారు చేసి తినిపిస్తారు.''[14]

పురుడు పోసిన స్త్రీ మూడు రోజుల తరువాత 'ధళయా ధోగావేర్' కార్యక్రమం చేస్తారు. దీనిని 'పురుడు పోసే పద్ధతి' అంటారు. ఇంటి ముందు ఒక గుంత తొవ్వి ఉంటారు. బాలింత స్త్రీ నెత్తిమీద ఒక ఇత్తడి పళ్ళెంలో నీళ్ళు పోసుకొని, ఆ పళ్ళెంలో దీపారాధన వెలిగించుకొని నెత్తిమీద పెట్టుకొని తమ బంధు వర్గాలతో కలిసి తవ్విన గుంత వద్దకు మాయను కోసిన కొడవలితో పోయేటప్పుడు ఏడు గీతలు గీసుకుంటూ, ఆ గీతలపై బియ్యపు గింజలు చల్లుకుంటూ తవ్విన గుంతలో ఇత్తడి పళ్ళెంలో నీళ్ళు పోసి దీపారాధన కూడా గుంత నీళ్ళలో పెట్టి, ఆ గుంత నీళ్ళలో బాలింతరాలి కుడికాలి బొటనవ్రేలును ఏడుసార్లు నీటిలోనికి అందిస్తారు. ఆ గుంతలోని నీళ్ళలో తనకు ప్రసవ సమయంలో సహాయం చేసిన ఆడవాళ్ళు, మంత్రసాని అందరు కూడా తమ బొటన వేళ్ళు అద్దుతారు. తరువాత గుంతను పూడుస్తారు. అక్కడి నుంచి ఇంటికి వచ్చేటపుడు కూడా కొడవలితో ఏడుసార్లు గీతలు గీసుకుంటూ, ఆమె ఆ గీతలను దాటుకుంటూ ఇంటికి రావాలి. అక్కడ వచ్చిన వారందరికి బియ్యపు పిండిని ప్రసాదంగా ఇస్తారు.

3.1.15 బంజారాల పండుగలు:

బంజారాలు పండుగలను సామూహికంగా జరుపుకోవడం ఆచారం. వారు జరుపుకొనే పండుగల్లో వారి పూజా విధానం ఒక విలక్షణమైన రీతిలో ఉంటుంది. వారి పూజలు తమ క్షేమాన్ని, తండా క్షేమాన్ని, పాడి పంటల క్షేమాన్ని కోరి చేస్తారు. వీరు సంప్రదాయాన్ని కలిగి ఉంటాయి. ప్రకాశం, గుంటూరు జిల్లా బంజారాలు పురుష దేవతలతో పాటు స్త్రీ దేవతల పండుగలను జరుపుకుంటారు. ఈ జిల్లాల బంజారాలు జరుపుకొనే పండగలు దసరా, ఉగాది, దీపావళి, శ్రీరామనవమి, సంక్రాంతి, వినాయక చవితి, మహా శివరాత్రి, హోళీ మొదలైన పండుగలను భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు.

గుంటూరు, ప్రకాశం జిల్లా బంజారాలు 'దీపావళి' పండగను రెండు రోజులు జరుపుకుంటారు. ఈ పండగ అంటే వారికి చాలా ఇష్టం. వీరు పండుగను 'దివాళి' అంటారు. ఈ దీపావళి పండుగను పెద్దలు, పిల్లలు సమానంగా జరుపుకున్నా ఇందులో పెళ్ళికాని అమ్మాయిలకు ఎక్కువ ప్రాధాన్యత కన్పిస్తుంది. వీరు పండుగ రోజు ఇంటిల్లిపాది తెల్లవారుజామున నిద్రలేచి ఇల్లంతా అలికి, ముగ్గులు చేసి తలస్నానం చేస్తారు. నూతన బట్టలు, ఆభరణాలు అలంకరించుకుంటారు. కూతురు అల్లుళ్ళకు ఇంటికి పిలిచి వారికి కొత్త బట్టలు పెడతారు. వీరు ఆ పండగరోజు తీపి వంటలతో దేవతలకు, తమ మాతృ పితృ దేవతలను పేరు పేరు పిలిచి నైవేద్యం పెడతారు. ఆ తరువాత అందరు కలిసి సంతోషంగా పంక్తి భోజనం చేస్తారు.

దీపావళి రోజు బంజారా పెళ్లికాని అమ్మాయిలు అందరూ రాత్రిపూట మేర పాటలు పాడుతూ తాండాలో ప్రతి ఇంటికి దీపారాధనకు వెళతారు. హారతి పళ్ళెంలో రూపాయ బిళ్ల పెట్టి దీపాలను వెలిగించి తమ ఇంటిలో ఉన్న దేవతలందరిని పేరు పేరున హారతి ఇస్తూ మేర పాట పాడుతారు. ఈ అమ్మాయిలు రెండు గ్రూపులుగా విడిపోయి ప్రతి ఇంటికి వెళ్ళి దీపారాధన చేస్తూ మేర పాటను పాడుతారు. ఆఅమ్మాయి వారి ఇంటికి వెళ్ళి వారి దేవతలను హారతి పాట పాడినందుకు వారికి ఆ ఇంటి వాళ్ళు 'డబ్బులు' ఇస్తారు. ఈ డబ్బును ఉదయం అమ్మాయిలు అందరు కలిసి పంచుకుంటారు. ఈ దీపావళి మేర పాట ఈ క్రింది విధంగా ఉంటుంది....

"వరెసె దాడేరి 'కోట దవాళి' తోన మేరా
వరెసె దాడేరి హనుమాన్ తోన మేరా
వరెసె దాడేరి భాలాజి తోన మేరా

వరెసె దాడేరి మల్లిఖార్జున్ స్వామి తోన మేరా

వరెసె దాడేరి తుల్జా భవాని తోన మేరా

వరెసె దాడేరి దాద తోన మేరా

వరెసె దాడేరి దాది తోన మేరా

వరెసె దాడేరి నాయక్ తోన మేరా''[15]

భావం: సంవత్సరానికి ఒకసారి వచ్చే దీపావళికి నా వందనం. అలాగే ఆంజనేయ స్వామికి, వేంకటేశ్వర స్వామికి, మల్లిఖార్జున స్వామికి, తుల్జా భవానికి, తాత, నాయనమ్మ లకు, నాయక్ కు, అమ్మమ్మకు అందరికి పేరు పేరున మీకు నా దండాలు.

3.1.16 బంజారాల దేవతారాధన:

బంజారాలు దేవతా ఆరాధనకు అధిక ప్రాధాన్యతను ఇస్తారు. వీరి దేవతలు ఎక్కువగా వీరి వృత్తికి సంబంధించిన వారే. అంతేకాక స్త్రీ దేవతారాధనే ఎక్కువగా ఉంటుంది. వీరు స్త్రీ దేవతలను ఉత్పత్తికి మూలంగా భావిస్తారు. ఈ జిల్లా బంజారాలు పూజించే ప్రధాన దేవతలు 'శ్రీ వేంకటేశ్వర స్వామి, భద్రాచలం శ్రీరాముడు, వినాయకుడు మొదలగు దేవతలను భక్తి శ్రద్ధలతో పూజిస్తారు. వీరు స్త్రీ దేవతలు అయిన పోలేరమ్మ, తుల్జా భవాని, కంకాళి మొదలగు దేవతలను పూజిస్తారు.

గుంటూరు, ప్రకాశం జిల్లాల బంజారాలకు, తమ పిల్లలకు, పశువులకు ఏమైనా రోగాలు వస్తే తమ దేవుళ్ళను మొక్కు కుంటారు. దేవతల అసంతృప్తే ఈ రోగానికి, పీడకు కారణమని విశ్వసిస్తారు. దీని కోసం తాండా భగత్ (పూజారి)తో కలిసి, వారి సూచనల మేరకు దేవుణ్ణి సంతృప్తి పరచడానికి ప్రయత్నిస్తారు. వీరు స్త్రీ దేవతలకు 'బలి' ఇస్తారు. పురుష దేవతలకు 'భోగ్' అనే పద్ధతిలో పూజ చేస్తారు.

తాండా ఆచార, సంప్రదాయ, సంస్కృతి ప్రకారం దేవతలకు నైవేద్యం పెట్టి పూజిస్తారు. వీరు దేవుని పూజించేటప్పుడు చేసే ప్రార్థన రీతి చాలా విశిష్టతను కలిగి ఉంటుంది. వీరు దేవుడి ఎదుట అందరు నిలబడి (తాండా జన వాసులు) భక్తి శ్రద్ధలతో చేతులు జోడించి నాయకుడు మధ్య నిలబెట్టి అందరికి పరంగా దేవుని ప్రార్థిస్తాడు. వారి ప్రార్థన ఇలా ఉంటుంది.

''యా హనుమాన్ బాపు! సోట ఝులన్ సమ్మర్ రేస్ బాపు

డాక్కి జోగర్ మాత్తేమ సోటాతి మారేస్ బాపు

పాప్పిన్ పర్‌కరేస్ బాపు, దర్మిన్ వర్ కరేస్ బాపు
కపట కరేజేన్ చపట కరేస్ బాపు కూడ్ కరెజేన్ ధూడ్ కరేస్ బాపు
ఈ వరెసెరో పూజతోన పూచోవ బాపు"[16]

భావం: ఓ హనుమాన్ దేవా! రోకలి బండను పట్టుకొని మాకు ఎదురుగా నిలబడి రక్షణ కల్పించు తండ్రి! మంత్ర తంత్రాలు చేసే వారి నెత్తిపై నీ రోకలి బండతో కొడుతుండు దేవా! పాపిష్టిని పక్కకు పెట్టి ధర్మాత్ముణ్ణి మా వైపు పంపు తండ్రి! కుట్రలు కుతంత్రాలు చేసే వారి ఆటలు సాగనీయకు తండ్రి. ఈ సంవత్సర పూజను అందుకో తండ్రి.

బంజారాలకు ఆంజనేయ స్వామి అంటే ఎనలేని భక్తి. దుష్టుల, మంత్ర, తంత్రాల నుండి భూత, ప్రేత పిశాచాల నుండి హనుమంతుడు తమను ఎల్లపుడు కాపాడుతుంటాడని వారి నమ్మకం. ఆంజనేయ స్వామికి పూజ చేయాలంటే 'చూర్మో'ను తయారు చేస్తారు. ఈ చూర్మోను పెనంపై పెట్టి బియ్యపు పిండితో రొట్టెలు చేసి, ఆ రొట్టెలను ముక్కలు ముక్కలుగా తుంచి, అందులో బెల్లం, నెయ్యి వేసి బాగా కలుపుతారు. దీనినే చూర్మో అంటారు. ఈ చూర్మో ఆంజనేయ స్వామికి బాగా ఇష్టం అని బంజారాల నమ్మకం. ఆంజనేయ స్వామి బ్రహ్మచారి దేవుడు కాబట్టి కేవలం పురుషులు మాత్రమే నైవేద్యం (చూర్మో) తయారు చేసి భక్తి శ్రద్ధలతో సమర్పించి, పై పాటను పాడుతారు.

3.1.17 బంజారాల నమ్మకాలు:

బంజారాలు మూఢ నమ్మకాలను ఎక్కువగా నమ్ముతారు. వీరు మంత్రాలు, దయ్యాలు, భూతాలు ఉన్నాయని నమ్ముతారు. మంత్రగాళ్ళు మంత్రాలతో చేతబడి చేస్తారని నమ్ముతారు. వీరు ఆత్మ శాశ్వతమని, శరీరం అశాశ్వతమని కూడా నమ్ముతారు. ఒక వ్యక్తి చనిపోయిన తరువాత దహనం చేసిన మూడవ రోజు శ్మశానంలో అతని బూడిద మీద ఏ జంతువు పాదముద్ర ఉంటే చనిపోయిన వ్యక్తి జంతువులో కలిసి పోతాడని వీరు నమ్ముతారు. ఒకవేళ చనిపోయిన వ్యక్తి బూడిదపై మనిషి కాలు ముద్ర ఉంటే చనిపోయిన వ్యక్తి దయ్యం అవుతాడని కూడా వీరు నమ్ముతారు. అంతేకాకుండా పాము, తేలు వంటి విష జంతువులు కరిచిన మంత్రాలు చేయిస్తూ వుంటారు. నేడు కూడా ఈ ఆచారం బంజారాలలో ఉంది.

గుంటూరు, ప్రకాశం జిల్లా బంజారాలు శకునాలను కూడా నమ్ముతారు. వీరు ఏదైన ముఖ్యమైన పనులకు బయలుదేరుతుంటే, ఎవరైన తుమ్మితే ఆ పని కాదు అని నమ్ముతారు. అంతేకాక వీరు ఎక్కడికైనా బయలుదేరుతున్నప్పుడు కట్టెల మోపు ఎదురైన, కట్టెల బండి ఎదురైన, ఎవరైన కొత్త కుండలు ఎత్తుకొని ఎదురు వచ్చిన, గడ్డ పార ఎత్తుకొని ఎవరైన ఎదురైతే, కుక్క చెవులు విదిలించినా, స్త్రీ జుట్టు విరబోసుకొని ఉన్న ఆ రోజు పనికి అపశకునంగా భావించి వెనుదిరుగుతారు.

3.1.18 అతిథి మర్యాదలు:

"బంజారాలు అతిథుల పట్ల ఎనలేని గౌరవ మర్యాదలు పాటిస్తారు. వీరికి తాండాలలో ఎవరైన ఎదురుగా కలిసినప్పుడు 'రాం! రాం!! భీయా!!!' లేదా 'రాం! రాం!! నాయక్!!!' అని సంభోదిస్తూ చేతులు జోడించి పలకరిస్తారు. పలకరించిన వ్యక్తిని లేదా వ్యక్తులను అభివాదం చేస్తూ 'రాం! రాం!! బాపూ!!!' అని లేదా 'రాం! రాం!! భీయా!!!' లేదా 'రాం! రాం!! నాయక్!!!' అని చెప్తూ, శ్యాజ్య చేకే భియా! అని పలకరిస్తారు."[17]

బంజారాలు తమ అతిథులకు తిరుగు ప్రయాణం కొరకు కావలసిన తిను బండారాలను ధాన్యం, జొన్నలు మొదలగునవి ఇచ్చి సాదరంగా సాగనంపుతారు. వీరు అతిథులకు తిరుగు ప్రయాణం కొరకు చార్జీలు అందజేసే ఆచారం ఇంకా ఇప్పుడు కూడా పాటిస్తున్నారు. ఇకవేళ వచ్చిన అతిథి చాలా రోజులకు వచ్చినట్లయితే వారిని పటుకొని బంజారా స్త్రీలు ఏడుస్తారు. వారు ఏడుస్తూనే తమ వారిని గుర్తు చేసుకుంటూ వారి క్షేమాన్ని కోరుకుంటారు. ఈ విధమైన సంస్కృతి బంజారాలలోనే కన్పిస్తుంది.

3.1.19 ప్రకృతి వైద్యం:

బంజారాలకు మూలికా వైద్యం గురించి బాగా తెలుసు. వీరు ఎక్కువగా మూలికా వైద్యం మీద ఆధారపడి జీవిస్తుంటారు. వీరికి వచ్చే వ్యాధులకు, గాయాలకు అడవులలోని చెట్ల ఆకుల్ని, బెరడును, వ్రేళ్లను, ఆకుల పసరును వ్యాధి నిర్మూలనకు ఉపయోగిస్తారు. వీరికి మూలికా వైద్యం తాతలనాటి నుండి ఒకరి ద్వారా మరొకరు తెలుసుకుంటారు. కాళో అల్లం (గడ్డి జాతి) పసరును గాయాలకు వాడుతారు. జిల్లేడు ఆకులను, పాలను, ఉమ్మెత్త ఆకులను శరీరంపై గడ్డలు వస్తే మానడానికి వాడతారు. సుమేశీర్ పాన్(వావిలాకు)ను తలనొప్పికి, వొళ్ళు నొప్పులకు ఉపయోగిస్తారు.

వావిలాకు, వేపాకులను ఉడుకు నీళ్లలో వేసి బాలింతలకు స్నానానికి ఉపయోగిస్తారు. ఇలా ఇంకా ఎన్నో చెట్ల మందుల గురించి వీరికి బాగా తెలుసు."[18]

3.1.20 బంజారాల కర్మకాండలు:

బంజారాలలో ఎవరైనా చనిపోతే స్నానం చేయించి జుట్టుకు నెయ్యి అంటించి, నోట్లో నెయ్యి, బెల్లం వేస్తారు. అదే స్త్రీ అయితే నొసట బొట్టు పెట్టి, తలలో పూలు పెట్టి అలంకరిస్తారు. బంధువులు అందరు వచ్చి చనిపోయిన వ్యక్తి పాదాలకు నమస్కారం చేస్తారు. చనిపోయిన వ్యక్తిని మోసుకొని పోవుటకు రెండు పొడువుగా ఉండే కట్టెలతో పాడి కడతారు. చనిపోయిన వ్యక్తి భార్యను ముత్తైదువను చేసి ఆమె గాజులను, బొట్టును తుడిపివేస్తారు. ఆ రోజు నుండి ఆమె పూలు, కొత్త బట్టలు వేసుకోవడానికి అర్హత ఉండదు.

"ఆ పాడెతో కట్టిన శవాన్ని దహన సంస్కారము కొరకు ఊరికి(తాండా)కు 5 లేదా 10 కిలోమీటర్ల దూరంలో తీసుకొని వెళతారు. ఆ పాడి కట్టిన శవాన్ని బంధువులు ఎత్తుకుంటూ వెళతారు. ఒక్కొక్కరు నాలుగు సార్లు ఆ శవ పాడెను మార్చుకోవాలి. అలా బంధువులు అందరు ఎత్తుకుంటూ తాండా చివర వెళ్ళి ఒక చోట పెట్టి, వచ్చిన వాళ్ళు అందరు ఆ శవాన్ని సరిపడే కట్టెల్లో పడుకోబెడతారు. బంజారాలలో పెళ్లికాని వారికి దహన కార్యక్రమం చేయరు. సగం కట్టెలు బాగా పేర్చి ఆ శవ పాడెను బోర్ల పండపెట్టి, ఆ చనిపోయిన వ్యక్తి ఏమైనా ఇష్టమైన బీడి, చుట్టలు మొదలగు ఆ శవపాడెలో పెట్టి, ఉత్తర వైపు తల ఉండేటట్లు చేసి, ఆ శవ పాడె మీద మిగతా సగం కట్టెలు పెట్టి, ఆ చనిపోయిన వ్యక్తి పెద్ద కొడుకు నిప్పు పెడతాడు."[19]

శవ దహన కార్యం అయిన తరువాత దారిలో నీళ్ళున్న బావి లేదా వాగు దగ్గరకు అందరు వెళ్ళి స్నానం చేస్తారు. స్నానం చేసిన తరువాత అక్కడ కొంతమంది సారాయి త్రాగి, ఇంటికి వస్తున్న దారిలో రణి చెట్టు దగ్గరకు అందరు వెళ్ళి ఆ చెట్టు చివరికి ఆకును పీకి ఎడమ చేతి బొటన వ్రేలితో తుంచుతూ ఆ చెట్టు చుట్టూ మూడు సార్లు తిరగాలి. అలా తిరిగినట్లయితే దయ్యం రాదని వారు భావిస్తారు. అక్కడి నుంచి అందరు ఆ చనిపోయిన వ్యక్తి ఇంటికి వచ్చి అందరు అర్ధచంద్ర ఆకారం లాగా కూర్చుంటారు. అపుడు ఒక కుండలో నీళ్ళు ముంచుకొని అందరూ ఎడమచేతిని కడుగుకుంటారు.

మూడవరోజు బంజారాలు చనిపోయిన వ్యక్తికి దినం చేస్తారు. ఆ రోజు మేకపోతు లేదా పొట్టేలును బలి ఇస్తారు. దీనిని "హాడ్" అంటారు. ఆ దినం రోజు బెల్లపు

అన్నం, రొట్టెలు చేస్తారు. బలి ఇచ్చిన జంతువు మాంసాన్ని వండుతారు. ఆ రోజు దహన కార్యక్రమానికి వెళ్ళిన(పోయిన) వాళ్ళు అందరు వచ్చి సారాయి తాగి, మాంసంతో రొట్టెలు, బెల్లపు అన్నం తిని, చనిపోయిన వ్యక్తి భార్యను, పిల్లలను ఓదార్చి వెళతారు.

నాల్గవరోజు ఉదయం బెల్లపు అన్న వండి ఆ ఇంట్లోనే వంట ఇంటిలో పూజా కార్యక్రమం చేసి, భగవంతుని రూపంలో వెళ్ళిపొమ్మని, దయ్యాలు కాకుడదని పూజిస్తారు. తాండాలో జనులకు ఎవరిని భయపెట్టమాకు అని కూడా ప్రార్ధిస్తారు.

బంజారాల కర్మకాండలు చాలా వరకు హిందూ సంప్రదాయం ప్రకారం ఉంటాయి.

నేడు బంజారాల కర్మకాండల విధానం పూర్తిగా మారిపోయింది.

3.1.21 బంజారా స్త్రీల నృత్యం:

బంజారాల సామూహిక నృత్యానికి గిరిజన నృత్యాల్లో ఒక ప్రత్యేక స్థానం ఉంది. బంజారాల స్త్రీలు వలయాకారంగా తిరుగుతూ, చేతులను లయానుగుణంగా పైకి ఎత్తుతూ కిందికి దించుతూ డప్పుకు అనుగుణంగా నృత్యం చేస్తారు. బంజారాల నృత్య ప్రదర్శన, గేయాలపన ఎక్కువగా సామూహికంగా ఉంటుంది. హోళీ పండుగలలో ముఖ్యంగా పురుషులు కూడా నృత్యం చేస్తారు.

ఈ బంజారాల స్త్రీలు ఎక్కువగా పండుగలలో నృత్యాలు వేస్తుంటారు. వీరి నృత్యానికి సంఖ్యతో సంబంధం లేకుంగా ఒకరి చేతిని ఒకరు పట్టుకొని ముందుకు వెనుక్కి అడుగులేస్తూ నృత్యం చేస్తూ, పాట కూడా పాడుతారు. ఈ నృత్యాలు ఎక్కువగా పెళ్ళి కాని అమ్మాయిలు వేస్తారు. వారు అలా నృత్యం వేస్తే పెళ్ళి త్వరగా అవుతుందని వారి నమ్మకం. అంతేకాక పెళ్ళికాని అమ్మాయిలు ఒకరి చేతులు ఒకరు పట్టుకొని డప్పు చప్పుడుకు అనుగుణంగా అడుగులు వేస్తూ నృత్యం చేస్తారు. ఈ సందర్భంగా డప్పు వాయించే వాడని డప్పు సరిగ్గా కొట్టమని చెబుతూ ఈ క్రింది పాట పాడుతారు.

"డబడా మారెవాళో - క్వార చీగ? గ్వార ఛీ?

డబడా మారచ్వార ఆకలేతి, తారినకల భంజావు బగలేతి"

భావం: డప్పు కొడుతున్న ఓ అబ్బాయి! నీవు బంజారోడివా? లేదా వేరే వాడివా? డప్పు సరిగా కొట్టు, లేకపోతే నీ పని అవుతుందని భావం.

3.1.22 బంజారాల భాష:

"మన రాష్ట్రంలో నివసిస్తున్న బంజారాలు తమ భాషను 'గోర్ బోలి' అని తమను తాము 'గోర్‌జాతి' అని పిలుచుకుంటారు. బంజారాల భాషకు 'లిపి' లేదు. వీరి

భాషకు లిపి లేని కారణంగా వీరి 'మౌఖిక సాహిత్యాంశాలు' కనుమరుగయిపోతుంది. ''సర్ జార్జ్ గ్రియర్సన్'' లింగ్విస్టిక్ సర్వే ఆఫ్ ఇండియా (నెం.9)లో కూడా గోర్ బోలి అనే ఈ మాటను గుర్తించలేదు. ''ఆలిండియా బంజారా స్టడీ టీమ్'' (1969) తొలిసారి వీరి భాషకు ''గోర్‌బోలి'' అని వ్యవహారంలో ఉన్నదని గుర్తించారు. తమ జాతి కాని వారిని 'కోర్' అని పిలుస్తారని కూడా బంజారా స్టడీ టీమ్ గుర్తించింది.

సంచార జీవులైన లంబాడీల భాష ''ఇండో ఆర్యన్ భాషా కుటుంబానికి'' చెందినది. లంబాడీల పుట్టు పూర్వోత్తరాల ఆధారంగా వీరి భాష కొన్ని వేల సంవత్సరాల క్రిందట బంజారా భాషగా విడిపోయి ఉంటుంది.

'గోర్‌బోలి' స్పష్టంగా హిందీ, రాజస్థానీ లకు సంబంధించిన ఒక చారిత్రక మాండలికం. అందులో గుజరాతీ, పంజాబి భాషల లక్షణాలు కూడా కొన్ని ఉన్నాయి. క్రీ.శ 10-11 శతాబ్దాలలో ఈ భాషలు ఎలా ఉండేవో వాటి సగటు రూపం గోర్‌బోలిలో మిగిలి ఉంది అని గోనాయక్ పేర్కొన్నాడు.

పైన పేర్కొన్న అభిప్రాయాలను పరిశీలించినట్లయితే ఉత్తర భారతదేశపు భాషలైన హిందీ, రాజస్థానీ, పంజాబి, గుజరాతి, మరాఠి భాషలకు బంజారా భాష అయిన గోర్‌బోలికి దగ్గర సంబంధాలు ఉన్నాయని స్పష్టం అవుతుంది. ఈ భాషలు 'ఇండో ఆర్యన్ భాషా కుటుంబానికి' చెంది ఉన్నాయి.

ఉదా:	**తెలుగు భాష**	-	**బంజారా భాష**	
	చదువు		సదవ్	
	రాత్రి		రాత్	
	ఇసుక		ఇసక	
	రూపాయలు		రపీయా	
	దీపం		దీయో	
	గోరంటాకు		గోర్లఫెంటు	
	గెలిచాను		గెల్చగో	
	ఇటుక		ఇటిక	
	పువ్వులు		పూళ్	మొదలగునవి

3.1.23 తాండ:

తండా అనగా తెలుగులో 'గుంపు' అని అర్థం. లంబాడీ తండా అనగా 'లంబాడీల గుంపు' అని అర్థం. వీరికి ప్రత్యేకత, తమదైన జీవనశైలి, ఆచార వ్యవహారాలు

ఉన్నాయి. మంచి, చెడుకు ఆదుకునే తండా పెద్ద మనుషులు నాయక్, కార్బారీలు ఉంటాయి. వీరి తండా పాలన మొత్తం నాయక్, కార్బారి మీద ఆధారపడి నడుస్తుంది. ఎవరికైనా ఇద్దరి మధ్య తగాదా వస్తే తండా పెద్దలంతా రచ్చబండ వద్ద కూర్చుని, వాద, ప్రతివాదుల వాదనలు విన్న తరువాత, ఆ తగాదాను విచారించి, సాక్ష్యాలు చెప్పించుకుని తప్పు చేసినవారిని శిక్షించి, తప్పు చేయని వాడికి జరిగిన నష్టాన్ని భరిస్తారు. ఇక్కడ తండా నాయకులదే మాట చెల్లుతుంది. పండుగలు, పబ్బాలు, పెళ్ళి, పేరంటాలు అన్నీ నాయకుని కనుసన్నలలో జరగాల్సిందే. విడాకులు కూడా ఇతనే ఇప్పిస్తాడు. వేరే పోలీస్ స్టేషన్‌లు గానీ, కోర్టులు గానీ వుండవు. నాయకత్వం వంశపారంపర్యంగా వస్తుంది. ఎన్నికలుండవు. నేడు తండా స్వపరిపాలన, లంబాడీ పెళ్ళిళ్ళు,ఆచారాలు, జనన, మరణ ఆచారాలు మరుగున పడిపోయాయి. హిందువులు ఆచరిస్తున్న ఆచారమే లంబాడీల ప్రజలందరు అనుకరిస్తున్నారు. అయినా తండాల్లో ఇంకా కొన్ని ఆచారాలు అలాగే వున్నాయి.

3.1.24 బంజారాల నివాసాలు:

బంజారా తెగ సంచార జాతికి చెందినవారు కాబట్టి వీరు నిరంతరం ప్రయాణాన్ని సాగిస్తూ సంచార జీవనాన్ని కొనసాగుతూ వుంటారు. కనుక వీరు అడవులలో, నదీ తీర ప్రాంతాలలో, మైదాన ప్రాంతాలను ఎన్నుకొని తమ నివాసాలను ఏర్పాటు చేసుకుంటారు. వీరికి ప్రకృతి అంటే చాలా ఇష్టం. వీరి జీవనం వారు నివసిస్తున్న గ్రామాలతో ముడిపడి ఉంటుంది. వీరు నివసించే గ్రామాలను “తాండా” అని అంటారు. ఈ తాండాలలో 50 లేదా 100 కుటుంబాలు ఒకే చోట నివసిస్తుంటారు. వీరి నివాసాలను చతురస్రాకారం లేదా దీర్ఘ చతురస్రాకారం గా నిర్మించుకుంటారు. వీరు వీరి నివాసాలను వెదురు బొగ్గులతోటి, వెదురు తడికల తోటి నిర్మిస్తారు. వీరు వీరి ఇళ్ళ పైకి కప్పుకోవడానికి కొండ గడ్డిని వాడుతారు. వారు దీనిని “పూరి గుడిసే” అని అంటారు.

3.1.25 వ్యవసాయం:

బంజారాలు పశు పోషణతో పాటు ‘వ్యవసాయం’ ప్రధాన వృత్తిగా స్థిరపడిపోయింది. బంజారాలలో చాలా మంది పోడు వ్యవసాయం మీద, వ్యవసాయ కోతల మీద ఆధారపడి జీవిస్తున్నారు. వీరు నివసించే గ్రామాలకు/తాండాకు దగ్గరగా పోడు

వ్యవసాయం చేస్తూ బ్రతుకు తుంటారు. బంజారా స్త్రీలు ఇంటి పనులతో పాటు వ్యవసాయ పనులలో పురుషులతో పాటు పని చేస్తుంది. బంజారాలు ఈ పోడు భూములలో వర్షాదార పంటలు అయిన జొన్నలు, సజ్జలు, రాగులు, కందులు, నువ్వులు మొదలైన పంటలను పండిస్తారు. బంజారాలలో చాలామంది జొన్న అన్నం, జొన్న రొట్టెలు తినడానికి బాగా ఇష్టపడతారు. నేడు ఆధునిక వ్యవసాయ పద్ధతులు వలన వారు పండించిన పంటలలో మార్పులు చోటు చేసుకునాన్యఇ. ఈ మార్పుల వలన వరి, మిర్చి,పత్తి, వేరుశెనగ, పొద్దు తిరుగుడు, నువ్వులు మొదలైన పంటలు పండిస్తున్నారు. అంతేకాక (వీళ్ళు) బంజారాలు 'వరి' అన్నం తింటున్నారు.

3.2 యానాదుల పుట్టుపూర్వోత్తరాలు-విభిన్న అంశాలు

3.2.1. యానాదుల జీవన పరిణామ వికాసం:

"యానాదులు ప్రధానంగా 'పలుచగా మొలిచిన మీసాలు, గడ్డాలుతో చిన్న గోచి, చిన్న కర్రతో, చమురు కూడా లేక చిర్ర బారి ఎర్రబారిన గిరిజాల జుట్టుతో, చామన ఛాయతో ఉంటారు. వీరు కోస్తాంధ్ర ప్రాంతంలో ఎక్కువగా కనిపిస్తారు. నదుల గట్లంట, చెరువులలో వున్నారు కాబట్టి చేపలు, రొయ్యలు పట్టుకొని బ్రతుకుతున్నారు. కనుక కొంతమంది ఇదే వృత్తి అంటారు. చేల గట్లంట కూలీ పని చేసుకుంటూ బ్రతుకుతున్నందున ఎలుకలు, ఎండ్రకాయలు తింటారు. అందుకని వీళ్ళ ఎలికా ఎంట్రకాయ పట్టుకొనే వాళ్ళు అని మరికొంత మంది అంటున్నారు. ఊరిలో దొంగలు పడకుండా కాపలా కాసేవారు వీరే. అందువల్ల వీళ్ళని కాపలా కాసే వాళ్ళని కొంతమంది ఇలా ఎవరికి తోచిన విధంగా వారు రకరకాలుగా నామకరణం చేశారు. కాని 'యానాదులకు ప్రధానమైన వృత్తి' ఏమి లేదు. వీరికి స్థిరమైన నివాసం అంటూ ఏమీలేదు. ఎక్కడ కడుపు నిండే అవకాశము వుంటే అక్కడకు కాళ్ళీడ్చుకుంటూ కడుపు చేతపట్టుకొని బయలుదేరుతారు"[20] అని ఏకుల వేంకటేశ్వర్లు పేర్కొన్నారు.

యానాదులకు సిరాస్థి అంటూ ఏమీ ఉండదు. వీరికి స్థిరమైన ఇల్లు కూడా లేదు. ఉన్నదంతా 'నాలుగు కర్రలతో ఏసుకున్న నేలబారు చుట్టు గుడిసె ఉంటుంది. దానిపై కప్పుగా వేసుకున్న చెత్త. ఈత ఆకులతో అల్లుకున్న చాప, తాటాకులతో అల్లుకున్న చాపల బొట్ట, గెసిక కర్ర, పూత బుట్ట. ఇదే వీళ్లకున్న అపారమైన ఆస్తి. యానాదులకు ప్రత్యేకించి గ్రామాలు లేవు. అక్కడక్కడ నాలుగు గుడిసెలు వున్నా దానిని "సంఘం" అని వీరు పిలుచుకుంటారు. దాదాపు అన్ని గ్రామాలకు ఏదో ఒక పేరు వుంటుంది. లేక ఒక 'బజారు'లో ఒకే కులస్తులు వుంటే వారి కులం పేరుతోటి పిలుస్తారు. ఉదాహరణకు రెడ్డి బజారు, కమ్మ బజారు, బ్రహ్మణ బజారు అని అంటారు. అంతేకాని రెడ్డి సంఘం, బ్రాహ్మణ సంఘం, కమ్మ సంఘం అని అనరు. అంటే ఈ 'సంఘం' అనే పదానికి యానాదులే సొంత దారులనుకోవల్సి వుంది.

యానాదులు గొప్ప హాస్య ప్రియులు. కష్టాలను నవ్వుతూ భరిస్తారు. ఆకలి బాధలను కూడా ఎగతాళి చేస్తారు. తిండిలేక పేగులు మాడిపోతు శరీరాన్ని చుట్టచుట్టి మడత పెట్టి పడుకున్నప్పుడు 'మా యింట్లో మడత కుడుములు ఉడుకు తుంటయ్యిలే

అని తేలిగ్గా నవ్వుతారు.' ఇంట్లో ఆకలితో ఎండుకుంటున్నామని తెలిపేందుకు ఎండు ఈరాసామి చుట్టమొలే వచ్చాడులే అని ఆకలిని ఎగతాళి చేసి నవ్వుకుంటారు. కాని ప్రకృతి అంటే యానాదులకు చెప్పలేనంత ఇష్టమో. వీళ్లు పొయ్యి వెలుతురులోనే భోజనాలు చేస్తారు. ఎందుకంటే దీపం బుడ్లో కిరసనాయిలు ఉండదు. లేకుంటే తెల్లని వెన్నెల్లో తింటారు. తెల్లని వెన్నెల్లోనె ఆడుకుంటారు. పాడుకుంటారు. వారి ఆకలి బాధలను కూడా మరిచిపోయి ఆదమరిచి నిద్రపోతారు.

3.2.2 యానాదులు రకాలు:

యానాదులు చేసే వృత్తులను ఆధారం చేసుకొని ప్రధానంగా యానాదులను 'నాలుగు' రకాలుగా విభజించవచ్చు:

1. మంచి యానాది లేదా రెడ్డి యానాది (వ్యవసాయం, సేవకులు)
2. అడవి యానాది (అడవులలో నివసించేవారు)
3. పాకీ యానాది (పారిశుద్ధ కార్మికులు)
4. చల్ల యానాది లేదా కప్పల యానాది (చెత్తకుండలలోను, ఇతరాత్ర ఆహారపదార్థాలను సేకరించేవారు)

3.2.3 మంచి యానాది లేదా రెడ్డి యానాది (Cultivator and Servents):

యానాదులలో కల్లా 'మంచి యానాది లేదా రెడ్డి యానాది' ని 'స్వచ్ఛమైన జాతిగా' భావిస్తారు. వీళ్ళు ఎక్కువ భాగం వ్యవసాయ కూలీలు గాను, భూస్వాముల దగ్గర పాలేర్లుగాను పని చేస్తూ జీవనం కొనసాగిస్తుంటారు. అంతేకాకుండా చేపల చెరువుల దగ్గర మరియు రొయ్యల గుంటల దగ్గర కాపలాదారులుగా వుంటారు. వీళ్ళు పూర్తిగా వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తారు. వీరిలో కొందరు 'వేట'కు వెళ్ళి ప్రక్కనున్న పొలాల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎలుకలను వేటాడుతారు. కొంతమంది గొర్రెలను, కుందేళ్ళను, ఉడుములను, ముంగిసలను ఇతర పక్షులను వేటాడడానికి కూడా వెళ్ళుతుంటారు. వీళ్ళు చేపలు పట్టడం, తేనె తీయటం, వంటకలప అమ్మి వచ్చిన డబ్బుతో జీవనం కొనసాగిస్తుంటారు.

3.2.4. అడవి యానాది (Those living in forest):

అడవి యానాదులు ఎక్కువగా కొండలపై జీవనం కొనసాగిస్తుంటారు. వీళ్ళు ఎక్కువగా అటవి ఉత్పత్తులైన బంక, తేనె, కుంకుడుకాయలు, చింతపండు, సుగంధపాలు గడ్డలు మొదలగు వాటిని సేకరించి, వాటిని గిరిజన కార్పోరేషన్‌లో అమ్మి వచ్చిన డబ్బుతో జీవిస్తుంటారు. వీళ్ళలో కొంతమంది మేకలు, గొర్రెలు,

పశువుల పెంపకంపై కూడా ఆధారపడి జీవిస్తుంటారు. వీళ్ళు చేపలు పట్టడం, రిక్షా కార్మికులుగా పని చేస్తుంటారు. వీళ్ళ అక్షరాస్యత అంతంత మాత్రమే. వీళ్ళ ఇల్లు ఈతాకులతో నిర్మించుకుంటారు.

3.2.5. పాకీ యానాది (Scavengers):

పాకీ యానాదులు ప్రధానంగా పట్టణాలల్లోను, నగరాలల్లోను పారిశుద్ధ్య పనివారుగా జీవిస్తువుంటారు. పాకీ పని చేస్తున్నందున వీరికి "పాకీ యానాది"అని పేరు వచ్చింది. వీళ్ళు గ్రామ శివారు ప్రాంతాలలో వుంటూ ప్లాస్టిక్, గాజు, కాగితాలు, ఇనుప ముక్కలు వంటి వస్తువులను సేకరిస్తుంటారు. వీళ్ళు మురికి కాలువలోని మట్టిని జల్లెడ పట్టి అందులో లోహపు వస్తువుల కోసం, బంగారు వస్తువుల కోసం ప్రయత్నిస్తుంటారు. చెత్త కుండీలో వేసిన అన్నంను వేరుచేసి ఎండలో బాగా ఎండబెట్టి నిల్వ వుంచుతారు. ప్రతికూల పరిస్థితులలో ఆహారం దొరకని కాలంలో ఎండిన మెతుకులను నానబెట్టి వుడికించి, గంజి చేసి అందరు కలిసి త్రాగుతారు. నేడు పాకీ యానాదుల జీవన విధానం, ఆహారపు సేకరణలో ఆధునిక మార్పులు చోటు చేసుకున్నాయి.

3.2.6.చల్ల యానాది (Those who collect left out food from leaf plates in the dust bins):

చల్ల యానాదులు ప్రధానంగా కాలువ గట్టు మీద, చెట్ల క్రింద, చెరువు గట్ల మీద, గ్రామ శివారున జీవనం కొనసాగిస్తుంటారు. వీళ్ళు అరుదుగా గ్రామ సమీపాన వుంటారు. వున్నదానితో సంతృప్తి చెంది లేని వాటి కోసం ఆర్భాటపడక రేపు అనే దాని గురించి ఆలోచింపక సంతోషంగా జీవిస్తుంటారు. కావున వీళ్ళను మొదట "చల్లని యానాది" అన్నారు. కాలక్రమేణ అది 'చల్లా యానాది'గా మారింది. వీళ్ళ ప్రధాన వృత్తి వ్యవసాయం. చేపల వేట, చిన్న చిన్న పక్షులను కొట్టుకొని తింటారు. వీళ్ళలో ఆడ, మగ, పిల్లలు అనే తేడా లేకుండా అందరు కల్లు తాగుతారు. నేడు వీళ్ళ జీవన విధానం పూర్తిగా మారి, జనజీవన స్రవంతిలో కలిసిపోయారు.

3.2.7 యానాదుల - ఆహార పద్ధతులు:

యానాదులు ఇంకా ప్రాచీన పద్ధతులలోనే ఆహారాన్ని సమకూర్చుకుంటున్నారు. ఆధునిక ప్రభావం వల్ల వాళ్ళ పద్ధతులలో కొన్ని మార్పులు వచ్చినప్పటికీ కూడా ఇంకా

వాళ్ళ జీవన విధానంలో పెద్దగా మార్పు రాలేదు. మాంసాహారులైన యానాదులు ఎలుకలు, ఉడతలు, కుందేళ్ళు, కోడి, మేక, గొర్రె, చేప నెమళ్ళు, నేల తాబేళ్ళు, ఉడుములు, కొంగలు, నీటి కాకులను, కొండ గొర్రెలను మొదలగు వాటిని తింటారు. అయితే వీళ్ళు 'గోమాంసాన్ని ముట్టరు.' చేపలు పట్టడంలో యానాదికున్న పాండిత్యం మరే విద్యలోను లేదు.' హనుమంతుని (ఆంజనేయ స్వామి) భక్తిపై కోతి మాంసాన్ని తినరు. ఆయా ప్రాంతాలలో దొరికే తాటి పండ్లు, కలే పండు, నాగజెముడు పండ్లు, కామంచి పండ్లు, అడవి పండ్లు, పాల పండ్లు, భీర పండ్లు, పండ్ల టెంకలతో పిల్లలకు, పెద్దలకు ఆకలి తీరుస్తారు. అంతేకాకుండా బొద్ది ఆకు, కోడిజుట్టు ఆకు, పొన్నగంటి ఆకు, దేవదారు ఆకు, తోట ఆకు, పాల ఆకు, తుమ్మి ఆకు, చెంచుల కూర, ఇసక దాసరాకు, గురుగాకు, వాటాకు, పెరుగాకు, తాంబేటి ఆకు మొదలగు ఆకులలో ఉప్పేసి కూర వండుకొని తింటారు.

యానాదులకు పండిన తాటిపండు అంటే చాలా ఇష్టం. తాటి చెట్టు వాళ్ళకు కల్ప తరువు. తాటాకులే ఇంటికప్పు. తాటి జీబులు మట్టలు వంట చెరుకు. చీకేసిన తాటి ఇత్తనాలు, తాటి లేతాకు రేకలే కంచాలు. తాటాకులే చేపల బుట్ట. మనుషులు యానాదుల ఆకలి తీర్చలేకపోయినా 'ప్రకృతే వాళ్ళను తల్లి లాగా ఆదిరించింది, ఆకలి తీర్చింది.

నేడు ఆధునిక ప్రభావం వల్ల చాలా వరకు యానాదుల ఆహారవిధానంలో మార్పులు చోటు చేసుకొని వున్నాయి.

3.2.8 వ్యవసాయం:

యానాదులకు వ్యవసాయం ప్రధానవృత్తి కాగా, కూలీ పని వీరి జీవనోపాదిగా వుంది. కొంతమంది యానాది వాళ్ళు చెరువులలో, గుంటలలో చేపలు వేటాడుతారు. రైతుల తోటల దగ్గర, పొలాల దగ్గర కాపలాదారులుగా వుంటారు. స్త్రీలు ఇళ్ళల్లో పని మనుషులుగా చేస్తూ జీవనం కొనసాగిస్తుంటారు. వీరి ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే. నేడు ఆధునిక కాలంలో యానాదుల పరిస్థితి ఇప్పుడిప్పుడే కొంత మెరుగుపడుతుంది.

3.2.9 కులకట్లుబాట్లు:

యానాదులు కులకట్లుబాట్లకు ప్రాధాన్యత ఇస్తారు. నేడు సమాజంలో వీళ్ళు కూడా భాగస్వాములు కనుక ఇతర కులాలలోని కట్టుబాట్లను, పంచాయితీలను వీరు

అనుసరిస్తున్నారు. సంచార జీవితం నుంచి స్థిర నివాసం వరకు చేరుకున్నారు. ఏది ఏమైనప్పటికి కూడా యానాదులు ఎవరైనా దొంగతనం, వ్యభిచారం చేస్తే కులకట్టుబాట్ల ప్రకారం జరిమాన విధిస్తారు. నేరం రుజువైతే చిన్నపాటి మొత్తంలో జరిమానా విధిస్తారు. నేరస్థులు విందు ఇవ్వడం ఈ యానాది తెగల్లోని ప్రత్యేకత. యానాదులు సంఘానికి బద్ధులై జీవిస్తూ వుంటారు.

3.2.10 ఆరాధ్య దైవాలు:

యానాదులకు ఇష్టమైన దేవుడు తిరుపతి వేంకటేశ్వర స్వామి, అహోబిళం లక్ష్మీ నరసింహ స్వామి. ఈ దేవుళ్ళు పశుబలులను, నరబలులను కోరరు అని యానాదుల నమ్మకం. టెంకాయతో తృప్తి పడతారని యానాదుల విశ్వాసం. కొండ దేవుళ్ళనే కాక గ్రామ దేవతలను కూడా పూజిస్తారు. యానాదుల కుల దేవత 'చెంచులక్ష్మి'. వేపచెట్టు కింద వున్న పోలేరమ్మను, మహాలక్ష్మిల దేవతలను కూడా పూజిస్తారు. అంతేకాకుండా భద్రాచలం శ్రీరాముని కూడా పూజిస్తారు. వీళ్ళకు 'విభూదులు పూయడం, జపాలు చేయడం తెలియదు. వీళ్ళ గుడిసెలలో మరో చిన్న గుడిసెను మరో చిన్న గుడిసెను ఏర్పాటు చేసి వేంకటేశ్వర స్వామి, లక్ష్మీ నరసింహ స్వామి, చెంచులక్ష్మి వారి పటాలను కూడా పూజిస్తారు. అందుకే యానాదులు తమ పిల్లలకు వెంకయ్య, నరసింహ, మల్లయ్య, లక్ష్మీ, రామయ్య అనే పేర్లు ఎక్కువగా పెట్టుకుంటారు. యానాదుల దేవుళ్ళను, దేవతలను చూస్తే వారి పూజా సంస్కృతి హిందు సంస్కృతిని పాటించినట్లుగా కనిపిస్తుంది.

3.2.11 పండుగలు:

యానాదులు దసరా, సంక్రాంతి, హోలి, దీపావళి వంటి పండుగల్లో వీళ్ళ ఆనందానికి హద్దు వుండదు. వీళ్ళు పండుగలలో, తిరునాళ్ళలలో, జాతరలలో మగవాళ్ళు స్త్రీల వేషాలతో కృష్ణుడు గోపికల వలే, శ్రీరాముడు సీతమ్మ వలె, పౌరాణిక పాత్రలను ధరించి బజారు అంగిళ్ల వద్ద, యజమానుల వద్ద చిందులు వేస్తారు.

3.2.12 అలంకరణలు:

యానాదుల ఆకారం మంగోలియ జాతిని పోలి వుంటుంది. ముఖము వెడల్పుగా వుంటుంది. గడ్డము గూచిగా వుంటుంది. మీసాలు ఉండి లేనట్లు కనబడుతాయి.

పురుషులు నలుపుగా వుంటారు. కాని స్త్రీలు చామన ఛాయగాను వుంటారు. స్త్రీలు కట్టుకునే చీరలు, రవికెలు పాచిపని చేయించుకొని యజమానులు ఇచ్చే పాత గుడ్డలు గానే వుంటాయి. మెడల్లో నల్లపూసలు వుంటాయి. కాటుక, కుంకుమ పెట్టుకుంటారు.

"చల్లా యానాదుల్లో స్త్రీలు పురుషులు చెవులు పట్టించుకొని కమ్మలు, అంటు జోళ్ళు తెచ్చుకోలేక పోయినా, రంగువేసిన చెండు ముక్కలను వానితో దూర్చుకుంటారు. వారి మెడల్లో మురియా, బిల్లు, గోండు, నాగా, ఖాసీ, కచారి, ఖోండు, సవర జాతుల వారు ధరించుకొన్నన్ని పూసలపేర్లు, రంగుదారాలు లేక పోయినా, తెల్ల, నల్లపూసల సేర్లు మెడ నిండ వ్రేలాడుతుంటాయి. మామూలు జనమంతా ఎర్రని కుంకుమ బొట్లు నొసట పెట్టుకుంటే, చల్లా యానాది స్త్రీ ఊదా, నల్ల, ఆకుపచ్చ బొట్ల వంకనే మోజు కనపరుస్తారు. కొనియిచ్చే వారు వుంటే వారికి ఆ రంగు చీరలే యిష్టము. 'ప్రకృతి ఆరాధనకులైనందు వల్ల కాబోలు వారికి గాఢమైన ముదురు రంగులంటే అంతప్రీతి. ఏ వ్యయము లేకనే లభ్యమయ్యే గోరింట ఆకుల రసాన్ని గోళ్ళకు అలంకరించడం యానాది స్త్రీలకు తెలుసు."[21] నేడు యానాది స్త్రీల అలంకరణ విధానంలో కొంత మార్పులు చోటుచేసుకున్నాయి.

3.2.13 నివాసం:

యానాదుల నివాసాలు నదీపరివాహక ప్రాంతాలలోను, చెరువుల దగ్గర, ఎత్తైన పీఠభూముల దగ్గర మట్టి దిబ్బలపైనే, వెదురు బొగ్గులతో ఏర్పాటు చేసుకుంటారు. యానాదులు ఎక్కువగా డెల్టా ప్రాంతాలలో నివాసాలు వుంటాయి.

3.2.14 ఇళ్ళ - నిర్మాణాలు:

యానాదులు ఇళ్ళు నిర్మాణానికి కావలసిన కలపంతా చెట్టు కొమ్మలు లేక వెదురు బొగ్గులతో ఇళ్ళును నిర్మించుకుంటారు.

యానాదుల గుడిసెలన్నీ ఒకే తీరుగా ఉంటాయి. వీటికి కావలసిన కలపంతా చెట్ల కొమ్మలు, లేకుంటే చిట్టి వెదుళ్లు, ఎత్తు పది అడుగుల కంటే ఎక్కువ వెడల్పు లేక అడ్డము కొలత ఐదు లేక ఆరు అడుగులు. వెదురు బొంగులను వలయాకారంగా త్రవ్విన కలుగుల్లోకి మొదట చొప్పిస్తారు. వీటి తలకొనలను చేర్చి ముడి వేస్తారు.

వర్షపు నీరు గుడిశెలోనికి జారకుండుటకై ఒక కుండను తలక్రిందులుగా ఈ కొనలపైన బోర్లిస్తారు. ముందుభాగంలో రెండు లేక మూడు అడుగుల వాకిలిని వదలి అడ్డ పెండెలతో గుడిశె చుట్టు మెట్లు మెట్లుగా పై వరకు నారతో కుట్టి వేస్తారు. దిగువ నీరు లోనికి రాకుండుటకు, వెదుళ్ళ దిగువ కొనలు కదలకుండుటకు ఒకటి రెండు అడుగుల మట్టి అంచు గోడలను పెట్టి దిట్ట పరుస్తారు.

3.2.15 యానాదులు ఇంటి పేర్లు:

యానాదులు తమ పూర్వీకులు నివసించిన గ్రామాల పేర్లనే ఇంటి పేరుగా వాడుకుంటున్నారు. ఒకే ఇంటిపేర్లు గల కుటుంబాలతో వివాహ సంబంధాలను పెట్టుకోరు. వీళ్ళ ఇంటి పేర్లు ఈ విధంగా వున్నాయి.

ఉదా: అల్లూరి, అద్దంకి, అబ్బూరి, ఆవుల, ఇండ్ల, ఎద్దనపూడి, ఏకశిరి, ఏలూరి, కందుకూరు, కత్తి, కల్లూరి, కారుమంచి, కాళహస్తి, గంధం, గువ్వల, గాజుల, చెంచు, చలంచర్ల, చెరుకూరి, జంపాని, తాడికొండ, తిరువీధుల, తిరుమలశెట్టి, తుపాకుల, తెనాలి, దర్శి, దాసరి, యుద్దనపూడి, మేకల, ప్రతిపాటి, పాముల, పావులూరి, పులి, పొన్నూరు, బాపట్ల, యాకశిరి, ఇండ్ల, రాచగిరి, రాచూరి, రామరాజు, వేటగిరి, వాకా, సింహాద్రి...మొదలగునవి యానాదుల ఇంటి పేర్లు.

3.2.16 యానాదుల గ్రామాల పేర్లు:

నెల్లూరు, పొన్నూరు, కందుకూరు, కల్లూరు, కోవూరు, అల్లూరు, ఏలూరు, చింతలపూడి, చిల్లకూరు, పెనుగొండ, మన్నూరు, చెలంచర్ల, శింగపేట, యాలకట్ల, నంబూరు, వెల్లంపల్లి, రాపూరు, యాకసిరి, కోవూరు, కోట్లపాడు, కానూరు, చౌటూరు, బిట్రగుంట, శింగరాయకొండ,చేవూరు మొదలగునవి.

యానాదుల ఇంటి పేర్లు, గోత్ర నామాలు:

ఇంటి పేరు	గోత్రం	ఇంటి పేరు	గోత్రం
" అక్కల	ముద్దుల	చిత్తూరు	కశ్యప
ఇంకొల్లు	పేపాళ్ళ/		పమిడిపాళ్ళ
	పెపాళ్ళ	జయంపు	భరద్వాజ

అద్దంకి	శ్రీ వత్సవ/		పాలుట్ల
	తాటిపాళ్ళ	జంపాని/	భరద్వాజ
అద్దూరు/	కౌండిన్య	జంపల	పాలుట్ల
అద్దూరి			పాలకులు
అమావాస్య	తాటిపాళ్ళ	తేనె	శ్రీవత్సవ
	పులిగోళ్ళ		పమిడిపాళ్ళ
అల్లూరు/	హరిత	దర్శి	ఆత్రేయ
అల్లూరి	పసుపుపాళ్ళ		తాళ్ళ
	పోగునూళ్ళ	బాపట్ల	భరద్వాజ
	పమిడిచుక్కల		పేపాళ్ళ
ఏకుల	కౌండిన్య	కారుమంచి	కాశ్యప
	వల్లుట్ల		పమిడిపాళ్ళ
ఏచూరి	కన్యప	కొమరగిరి	గౌతమ
కందుకూరి	గంధశిరి		పైడిచుక్కల
కందుకూరు	సండ్యూళ్ళ		పగిడిచుక్కల
కల్లూరు	కౌండిన్య	గాజుల	మార్కండేయ
కల్లూరి	చంద్రూళ్ళ	గాలి	భరద్వాజ
	పగిడిపాళ్ళ		తాటిపాళ్ళ
	చందనూళ్ళ		తాటినూళ్ళ
చల్లా	కౌండిన్య	గంధం	భరద్వాజ
	మారుట్ల		పోగునూళ్ళ
చెంచు	హరిత	పొన్నూరు	భరద్వాజ
	శ్రీవత్సవ		పేపాళ్ళ
	వల్లుట		
బాతుల	భరద్వాజ	వాశి	వధూల
	చెరుకునూళ్ళ		రేపాల

బెల్లంకొండ	భరద్వాజ		మల్లేమాల
	వల్లుట్ల	వేటగిరి	హరిత
మల్లవరం	గౌతమ		పైడిపాళ్ళ
మల్లవరపు	పులియాళ్ళ		చెరుకుపాళ్ళ
మల్లారపు	పులిగోళ్ళ		వల్లుట్ల
మేకల	శ్రీవత్సవ	సింహాద్రి	గౌతమ
	నూగునూళ్ళ		మాదాళ్ళ
	మంజర్ల		ముదునోళ్ళ
యద్దనపూడి	కౌండిన్య	సిరిగిరి	భరధ్వాజ
	విప్పర్ల		బొమ్మిడాల
	వల్లుట్ల	సోది	కశ్యప
యాకశిరి	హరిత	సోడే	పైడిపాల
	ప్రేపాళ్ళ	సోమిశెట్టి	కౌండిన్య
	పెడిపాళ్ళ		సెట్నూళ్ళ
యిండ్ల	వశిష్ట		చెట్టునూళ్ళ
	వల్లుట్ల	చేబ్రోలు	ఏర్వాకుల
	పసుపునూళ్ళ		పమిడిపాళ్ళ
రాచగిరి	గౌతమ		తాటిపాళ్ళ
	పగిడిపాళ్ళ	త్రోవగుంట	హరిత
రాచూరి	కశ్యప		కంచర్ల
రాచూరు	చండీశ్వర	తోటకూర	కౌశిక
రామరాజు	ఆత్రేయ		పోగునూళ్ళ
	గోగుపూలు	పామూరు	కౌశిక
రెడ్డి	కశ్యప		విప్పర్ల
	రెంపాళ్ళ	గుర్రం	కౌండిన్య
వాకా	వల్లుట్ల		చెరుకునాళ్ళ
			తాటిపాళ్ళ"[22]

3.2.17 వివాహం:

యానాదులకు ఒక ప్రత్యేకమైన వివాహ సంప్రదాయాలు, కట్టుబాట్లు ఉన్నట్లు కనబడవు. పండగ, పబ్బాల సమయంలో ఏ అమ్మాయి, ఏ అబ్బాయితో ఎక్కువ ఉత్సాహంతో ఆటలాడి పాటలు పాడుతారో వారిని ఎంపిక చేసి వివాహం చేస్తారు. అంతేకాకుండా వీళ్ళు మేనరిక వివాహాలు జరుపుకుంటారు. వీటితో పాటు సంప్రదింపుల ద్వారా కూడా వివాహాలు చేస్తారు. వీళ్ళలో ఆర్థికంగా వున్న కుటుంబాలలో బహుభార్యత్వం ఆచరణలో వుంది. అంతేకాక బాల్య వివాహాలు, కన్యాశుల్కం పాటించే పద్ధతి కూడా వీళ్ళలో వుంది. భార్యను పోగొట్టుకున్నవారు, విడాకులు పొందినవారు, వితంతు పునర్వివాహం చేసుకోవచ్చు. వీళ్ళు హిందు వివాహ సంప్రదాయాలను అనుసరించరు. తాళిబొట్టు, పురోహిత్యం, ఏడడుగుల ప్రదక్షిణ చేయడం, ముహుర్తాలు, బంధు మిత్రుల ఆహ్వానాలు యివేమి వుండవు. వీళ్ళ వివాహాలకు వీళ్ళ పెద్ద మనిషి (నాయకుడు) పురోహితుడు అవుతాడు. వేద పండితుల సమక్షంలో వివాహాలు జరుపుకోరు. మొదటినుండి కట్టుబాట్లు లేకపోవడం, ఇది అవసరమని కూడా అనిపించక పోవడం అనేది కనిపిస్తుంది. వీళ్ళ వివాహాలు జరుగుతున్నపుడు యానాది స్త్రీలు పెళ్ళికొడుకుకు 'నలుగు' పెట్టేటపుడు పాడే ఈ పాట ఈ విధంగా ఉంటుంది.

ఉదా: "ఓ రామా... జై రామా
సీతా... మా...నో(హొూ)కారా...
సీతా... మా...నో కారా...
కారుణ్య... గుణ... కా(హ)రా...
కారణ్య... గుణ... కారా...
ఈ కమలా... నో(హొూ)కారా...
కన తల్లీ... వాకీటా...
మరిపీటా... లేపిచ్చీ...
కనతల్లీ... పెట్టేనా...
ఈ క(రు)రణా...తో...నలుగు...
కరణా...తో...నలుగు... ॥జరామా॥
పినతల్లీ... వకీటా...
మరి పీటా... లేపిచ్చీ...
మరి పీటా... లేపిచ్చీ...
పినతల్లీ... పెట్టినా...
ఈ కరణా...తో...నలుగు...
కరుణా...తో...నలుగు... ॥జరామా॥"[23]

ఈ నలుగు పాటను యానాదుల స్త్రీలు ఒకరి తర్వాత ఒకరు వచ్చి గొంతులు కలిపి పై పాట పాడుతారు. ఈ నలుగు లనే సంప్రదాయం ఆధునిక ప్రభావం వచ్చిన గిరిజన తెగలలో ఈ నలుగు సంప్రదాయం ఇంకా కొనసాగుతూనే వుంది.

3.2.18 సంగీత వాయిద్యాలు:

యానాదులు సంగీత వాయిద్యాలు వాయించడంలో మంచి నైపుణ్యం కలిగి ఉంటారు. వీళ్ళు సంగీతానికి అనుగుణంగా తలలను తిప్పుతూ, కాళ్ళను అతివేగంగా తిప్పుతూ సమయానుకనుగుణంగా సంగీత శబ్దాలనుగుణంగా ఆడి పాడుతారు. యానాదుల సంగీతంలో అతి సాధారణంగా కనిపించే శబ్ద సముదాయం "డుబాంకు". వీళ్ళ వాయిద్యాలు పాము బూరె, డోలు. ఈ వాయిద్యాలు పండగ, జాతర, పెళ్లి ఉత్సవాలలో కన్పిస్తాయి.

యానాదుల సంగీతం అతి సాధారణంగా కన్పించే శబ్ద సముదాయము అయిన 'డుభాంగ్'. ఈ డుభాంగ్ పెళ్ళిళ్లలో, జాతరలలో, ఉత్సవాలలో ఈ మేళం సాగతుంది...ఇలా...

ఉదా: డుబ్భాంగ్ ... భాంగ్ ... డుబ్భాంగ్
భాంగ్ ... డుబ్భాంగ్ ...భాంగ్
డుబ్భాంగ్ ... డుబ్భాంగ్
డుబ్భాంగ్ ... డుబ్భాంగ్
డుబ్భాంగ్ ... డుబ్భాంగ్
భాంగ్ ... డుబ్భాంగ్

3.2.19 వేట:

అడవి యానాదులు జంతువులను వేటాడటంలో నేర్పరులు. వీళ్ళు జంతువుల కాళ్ళ ముద్రికలను చూచి పసిగట్టగలరు. వీళ్ళు కుందేళ్ళను పట్టడంలో చూపించే శ్రద్ధ ఎక్కువ. 'తలకు చెట్ల కొమ్మలను కట్టుకొని కదలకుండా, మెదలకుండా పొదలమాటున కూర్చొని వలలు పన్ని పక్షుల కూతలను అనుకరిస్తూ వాటిని రప్పించి డబ్బాలలో, ఉచ్చులలో ఇరికించడంలో యానాదుల తెలివికి నిలువెత్తు నిదర్శనం.'

యానాదులు చేపలు పట్టడంలో కూడా ఆసక్తి అపారమైంది. గాలపు చువ్వలకు ఎర్రను తొడిగి నీటిలో పడవేసి గట్టు మీద కొంగజపం చేస్తూ చేపలను పడతారు. వేటకు వెళ్ళే ముందు అడవి దేవుళ్ళను, తమ కుల దేవుళ్ళను మొక్కుతారు. వీళ్ళ వేటను 'షికారు' అని అంటారు. నేడు ఆధునిక జీవన విధానానికి అలవాటుపడి

వేటకు వెళ్ళడమే మానుకున్నారు. చిన్న చితక పనులు చేసుకుంటూ, బజారు వెళ్ళి తమకు కావలసిన ఆహార పదార్ధాలను సమకూర్చుకుంటున్నారు.

3.2.20 యానాదుల భాష:

యానాదులు 'ద్రావిడ భాష శాఖకు చెందినవారు. వీళ్ళ మాతృ భాష 'తెలుగు'గా స్థిర పడింది. నాగరికతకు చిహ్నంగా లేని పదాలకు ఒత్తులు తగిలించడం, ఉన్న వాటికి తీసివేడయం, వచ్చిరానీ చదువుతో పై వారితో సరితూగవలనని కాబోలు యానాదులు మొత్తం 'బావ మరిదిని - బామ్మర్ది 'అని 'సామానులను - సామానాలు' అని, 'ప్రోత్సహించారును - ప్రోత్సాహించారు' అని, 'యానాదులు అనే పదాన్ని వ్యానాదులు' అని బావిని - భావి' అని అంటున్నారు.

యానాదులకు 'తమరు, మీరు, స్వామి, దొరవారు అనే మర్యాద సంభోధనా పదాలు తెలియవు. వీళ్ళు ఎవరిని అయిన సరే ''అయ్యా!, నీవు, మీరు, అనే పలకరిస్తారు. వీళ్ళు మాట్లాడే (భాష) తెలుగును కూడా ఆయా ప్రాంతాలలో 'యాస'ను కలిగి వుంటారు.

యానాదులు ఎక్కువగా 'చ' బదులు 'స' అని పలుకుతుంటారు.

ఉదా:	చాప - సాన	సగం రాత్రిని - సగ్గరేత్రి
	చదువు - సదువు	చెంబు - సెంబు
	చాకలి - సాకలి	చిందు - సిందు
	స్నానం - తానం	

యానాదులు లేని ఒత్తులను తగిలిస్తుంటారు.

ఉదా:	ఇబ్బంది - ఇబ్భంది	ఈశ్వరుడు - ఈశ్పరుడు
	కుటుంబం - కుటుంభరం,	బందువులు - బందుగులు
	దయ - ధయ	భగవంతుడు - భగమంతుడు
	బాణం - భాణం	పాదము- ప్రాదము... మొదలగునవి.
	ప్రశ్న - పశ్న	

నేడు యానాదుల భాషా వ్యవహారంలో స్పష్టత కన్పిస్తుంది. దీనికి కారణం వీళ్ళు 'విద్యావంతులు' కావడమే.

3.2.21 కర్మకాండలు:

యానాదులు కర్మకాండ సిద్ధాంతానికి బహు దూరంగా ఉంటారు. వీళ్ళు మరణించిన వారికి కర్మకాండలు చేసే పద్ధతి లేదు. పుట్టినప్పుడు ఏ విధంగా ఈ లోకానికి వచ్చామో అదే విధంగా తమ నుండి విడిపోతుంటారు అన్నది వారి నమ్మకం. భర్త చనిపోతే ఇల్లాలి తాళిబొట్టు తెంపే పని యానాది స్త్రీ లకు ఉండదు. చనిపోయిన శవాన్ని పాడెపైన పడుకోబెట్టి ఊరి చివరన పూడ్చేస్తారు. చనిపోయిన వ్యక్తుల చిత్రపటాలు వుంచుకోరు. మరణించిన రోజును తలచుకోరు. వారి పేర్లను పిల్లలకు పెట్టుకోరు. ప్రాణాలు విడిచిన గదిని మూతవేయరు. మంత్రాలు చెప్పించి చనిపోయిన ఇంటిలో చీడలు, పీడలు లేకుంగా చేసుకోరు. చనిపోయిన వ్యక్తుల విగ్రహాలను తయారుచేయించి (సముద్రంలో) నదులలో స్నానాలు చేయించడం కన్పిస్తుంది. చిన్న, పెద్ద కర్మలు వుంటాయి. నేడు యానాదుల స్త్రీలు హిందు సంప్రదాయం ప్రకారం తాళిబొట్టు తీసేస్తున్నారు.

3.2.22 నామకరణం:

యానాదులు ఎక్కువగా శ్రీ వేంకటేశ్వర స్వామిని, అహెూబిలం నరసింహ స్వామిని, మల్లిఖార్జున స్వామిని, భద్రాచలం శ్రీరాముల వారిని కొలుస్తారు. నామకరణకు సంబంధించిన విషయంలో నామకరణ మహెూత్సవం అనే తంతు లేదు. వీళ్ళు కొలిచే దేవుళ్ళ పేర్లను తమ పిల్లలకు పెట్టుకుంటారు.

ఉదా: వెంకయ్య, నరసింహ, మల్లయ్య, రామయ్య, చెంచయ్య, ఎలమంద, చిన్నయ్య, సంజీవయ్య, ఓబయ్య.

యానాదులు తమ ఆడపడుచులకు "చెంచులక్ష్మి గ్రామ దేవతల పేర్లను పెట్టుకుంటారు.

ఉదా: చెంచులక్ష్మి, చెంచమ్మ, చెంచి, చిన్నమ్మ, లచ్చమ్మ, చుక్కమ్మ, లచ్చి, సుబ్బమ్మ మొదలగునవి.

3.2.23 సోది:

'సోది' ముఖ్యంగా ఎరుకలు, యానాదులు చేస్తారు. ఎరుకల సోదికి ఎక్కువ ప్రాధాన్యం ఉంది. ఎరుకల సోదితో పోల్చుకుంటే ప్రాధాన్యత దృష్ట్యా, ఆదరణ దృష్ట్యా యానాది సోదికి ఆదరణ అంత ఎక్కువ లేదని చెప్పాలి.

యానాదుల సోది ప్రధానంగా దీర్ఘకాల రోగాలకు, జ్వరానికి, అనుమానం కలిగినపుడు ఈ సోదికి ప్రాధాన్యత ఉంటుంది. నాగరికులు, గ్రామీణులు కూడా ఈ సోది వైద్యాన్ని అనుసరిస్తున్నారు.

సోదె పట్టే రోజున ఉపవాసం ఉండవలె, స్నానాలు చేసి దేవుడి పూజ చేసుకోవలె, అంటరానివారిని ముట్టుకోకూడదు, ఇచ్చినంత పుచ్చుకోవలే గాని బేరసారాలు చేయకూడదు. యానాది సోదెకు తప్పెట అవసరం. అంచు చుట్టు ఊనిని(చుట్టిన) మేక తోలును లాగి, బిగించి లేత మంటపై వెచ్చ చేసినపుడు కలిగే గంభీరమైన శబ్దం ప్రార్థనకు, ఏకాగ్రతకు, తన్మయత్వ సాధనకు ఉపయోగకరం. సోదె నేర్చుకొనేటప్పుడు మగవాడు, ఆడ మనిషి ముఖం చూడకూడదు. ఒక్కపూట మాత్రమే భోజనం చేయాలి. మాంసాహారం ముట్టకూడదు. నీళ్ళల్లో ఒంటి కాలు మీద నిలుచొని రోజుకు పదిసార్లు అయినా జపం చేయాలి. సోదె నేర్పించే గురువుకి గురుదక్షిణ చెల్లించాలి.

సోదె చెప్పే యానాది (మగవారు) గుక్క తిప్పుకోకుండా మల్లిఖార్జున స్వామినో, వేంకటేశ్వర స్వామినో, శ్రీరాముల వారినో స్తోత్రం చేస్తూ అలవాటు వల్ల విరామం లేకుండా సాగే తప్పెట, గింగురుమనే గణ గణ శబ్దాల వల్ల, కీచు గొంతుకతో ఆకాశం చిల్లులు పడేటట్లు బల్లకొట్టుతుంటే, ఇల్లాలి రణగొణ ధ్వని వల్ల పూజ ప్రారంభించిని ఒకటి, రెండు గంటల్లో యానాది ఆవేశాన్ని పొందుతాడు.''[24]

'ఇంతలో యానాది రౌద్ర రూపం దాల్చి నానా హడావుడి చేస్తాడు. తిరుపతి వెంకన్న తో మాట్లాడినట్లు, మల్లిఖార్జున స్వామితో మాట్లాడినట్లు, రోగి యొక్క చనిపోయిన ఆత్మ బంధువులు పూనినట్లు ప్రవర్తిస్తాడు. లోగడ చేసిన వాగ్దానాలు, మొక్కుబడులు చెల్లించక పోయినందుననే ఈ పరిస్థితి వచ్చినదని చీవాట్లు పెడతాడు. ఇదంతా విని, నిజమని మూలపడి ఉన్న రోగి మాత్రం భయభక్తులతో వణుకతూ లేచి చెంపలు వేసుకుంటారు. టెంకాయలు కొట్టి మమ్ములను క్షమించమని వేడుకుంటారు. ''మమ్ములను ఏమి చేయుకుంటే అట్లా నడుచుకుంటాం దేవరా'' అని నమ్మబలుకుతారు. కర్పూరాలను విరివిగా వెలిగించి యానాది వాని ముఖానికి చూపించి హారతులిస్తారు.

అప్పుడు సోదె చెప్పే యానాది నెమ్మదిగా ఉచ్ఛ్వాస నిశ్వాసలు మామూలు స్థితికి తగ్గి వస్తాయి. దేవతలు మెచ్చినారని, ఇక ఫరవాలేదని యానాది హామి ఇస్తాడు. తనకు సమర్పించిన స్వీకరిస్తాడు. రోగి బంధువులు యానాది స్వామిని కొంచెం దూరం వరకు సాగనంపి తిరిగి వస్తారు.

యానాది సోదెలో జంతుబలులు, హింసలు అసలు ఉండనే ఉండవు. టెంకాయలు మాత్రమే ఉపయోగిస్తారు. సోదెలో యానాది మాటలకు అసందర్భమైన వాచాలత ఉంటుంది. యానాది సోదెలో వెంకనక, రాములు స్వామి, నరసింహ స్వామి, మల్లిఖార్జున స్వామి ఉండి తీరుతారు.

యానాది సోదె చెప్పే మాటలు ఇలా వుంటాయి

" ఓ రామ... రామా రామా... నీకు మొక్కుతాను....
నీవు కూర్చుండే బంగారు కుర్చీకి మొక్కుతాను....
నీ గుర్రానికి మొక్కుతాను....
నా కుర్చీకి నేనే మొక్కుకుంటాను...
నీకు, నీ సంసారానికి దణ్ణం పెట్టుకుంటాను....
నాకు దణ్ణం పెట్టుకుంటాను...
నీకు గొదావరి నీళ్ళతో కాళ్ళు కడుగుతాను...
నీ పాడి పశువులకు దణ్ణం స్వామీ...
రామా రామా... రామా ఆవు ఇచ్చే పాలతో దణ్ణం
మహాప్రభో! నీ మామిడి చెట్లకు దణ్ణం
నీ నెమళ్ళ కు దణ్ణం... స్వామీ!....."[25]

యానాది సోదె లో 'బలుసు కొట్టడం' అంటే యానాది పలుకుతుంటే గొలుసు భజనలో మాటలు తడబడకుండా ఉండేందుకు యానాది భార్య భర్త పలికిన వాక్యాలలో కడపటి (చివర) మాటలను మరలా అందించడం. బల్ల కొట్టేది ఎప్పుడు ఆడ మనిషే. ఆమె లేకుండా సోదె సాగదు.

యానాది సోదె అర్థం లేని గొలుసు భజన. సామాన్యంగా పట్టువిడుపు లేకుండా కొండవీటి చెంతాడు వలె మాట్లాడుతుంటే 'ఎందుకీ సోదే' అని మందలింపు నెల్లూరు జిల్లాలో యానాది వాడుక.

తుపాకుల లచ్చుమయ్య యానాది సోదె చెప్పడంలో నెల్లూరు జిల్లాలో పేరెన్నికగన్న వ్యక్తి. అలాగే సోదెను నేర్పించే గురువుగా సుబ్బయ్యకు వున్న పేరు ప్రతిష్టలు అసమాన్యం

3.2.24 కళారూపాలు:

యానాదులు సంస్కృతిలో కళా రూపాలకు ఒక ప్రత్యేకమైన ప్రాధాన్యత ఉంది. యానాదులు మేళ, కీలుగుర్రాలు, యానాది చిందు, యానాది నెమలి ఆట, యానాది పగటి వేషాలు, యానాది భాగవతం, తప్పెట్ల నృత్యం, హాస్యంగానే వుంటాయి. ఇటీవల కాలంలో వీరి నృత్యాలు సినిమాలలో ప్రదర్శనమిస్తున్నారు. ఆధునిక ప్రభావం వీరిపై పడడం వల్ల ఈ కళారూపాలు కనుమరుగయిపోతున్నాయి. గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలో యానాదులు పండగ, జాతర, తిరునాళ్ళల్లో అక్కడక్కడ ప్రదర్శిస్తుంటారు.

3.2.25 యానాది చిందు:

యానాదులు కాలక్షేపంలో కూర్చున్న సమయంలో వారి వాద్యమైన కుండ తప్పెట, డప్పుమోతలు మోగిస్తారు. యువకులు అయిన యానాదులు విచిత్రమైన శరీర కదలికలతో నృత్యం చేస్తారు. వాద్యానికి తగ్గట్టుగా వీళ్ళ నృత్యం లేకపోయినా, రకరకాల భంగిమలు వుంటాయి. నాగరికులకు అవి అర్థం పర్థం లేనివిగా కనిపిస్తాయి. వాద్యాల మోత ఉక్కువైన కొలతీ నృత్యం, లేదా చిందులలో వేగం హెచ్చుతుంది. ఉధృతంగా ఎగురుతారు. శబ్ద తక్కువైన కొలది నృత్యంలో అడుగులు కూడా చిన్నగా కదులుతాయి. చివరి దశలో వాద్యాల మోతను మించి అలసి పోయేదాక నృత్యం చేస్తారు. ఒకరి తరువాత ఒకరుగా ప్రారంభమై ఇద్దరు, నలుగురుగా పెరుగుతూ కుర్ర జంటలు సైతం ఈ చిందులలో పాలుపంచుకుంటారు. వీరు ఎక్కువగా సినిమా పాటలకు చిందులు వేస్తారు. ఇప్పటికీ కూడా నెల్లూరు ప్రాంతంలోని పిల్లలు ఏవైనా కావాలని మారాం చేస్తే తల్లిందండ్రులు, 'యానాది చిందులు ఆపరా' అని అనడం పరిపాటి.

పండుగలు, జాతర, పర్వదినాలు మొదలైన సమయంలో యానాదులు డప్పు మోతల సహాయంతో చిందులు వేయటం జరుగుతుంది. ''యానాది చిందులు'' లేని ఉత్సవాలు జరుగడమనేది కనిపించవు.

ఈ 'యానాది చిందు' ప్రధానంగా నెల్లూరు, గుంటూరు,ప్రకాశం జిల్లాలోని యానాదులు పండగ, పర్వదినాలలో చిందు ప్రదర్శిస్తారు.

3.2.26 యానాది నెమలి ఆట:

యానాదులు ప్రదర్శించే మరో కళారూపం 'నెమలి ఆట' ఈ నెమలి ఆటను నెల్లూరు, ప్రకాశం, గుంటూరు జిల్లాలోని యానాదులు పండుగ పర్వదినాల్లో ప్రత్యేకంగా ప్రదర్శిస్తారు. దేవుళ్ళ, దేవతల ఉత్సవాలలో విగ్రహాలను ఊరేగింపుగా గ్రామమంతా తిప్పడం ఆనవాయితీ. విగ్రహం బయలుదేరే ముందు కొంచెం దూరంగా ఈ నెమలి నృత్య ప్రదర్శన ఉంటుంది.

నెమలి తలను గుడ్డతో తయారు చేసి దానిని ధరిస్తారు. చివరన నెమలి ఈకలు దాదాపు వందకు పైగా అమరుస్తారు. వెదురు దబ్బలకు దానిని అందంగా కడతారు. నెమలి తలపై ఉండే కుచ్చుని సైతం అందంగా వీరు అలంకరిస్తారు. యానాది నెమలి ఆకృతి గల గుడ్డతో తయారు చేయబడిన దానిని తన ఒంటిపై తొడుక్కుంటాడు. నెమలి కన్నుల దగ్గర మాత్రం సన్నని రంధ్రాలు వుంటాయి. యానాది కళాకారుడు దానిని ఒంటిపై ధరించి నిజమైన నెమలి మాదిరిగా ఉంటాడు.

ఈ నెమలి ఆటల్లో డప్పుల మోతలు, గజ్జెల శబ్దాలు వుంటాయి. పురి విప్పిన నెమలి వలె నాట్యం చేస్తాడు. డప్పుల శబ్దాలకు అనుగుణంగా నెమలిని కప్పుకున్న యానాది అడుగులు కదులుతాయి. ఒక స్థితిలో డప్పుల మోత పెరిగే కొలది నెమలి నృత్యం అడుగులు పతాక స్థాయికి చేరుకుంటుంది. ఈ నృత్యం చూపరులను విశేషంగా ఆకర్షిస్తుంది.

3.2.27 యానాదుల-పగటి వేషాలు:

యానాదులు బతుకు దెరువు కోసం అనేక కళారూపాలను ప్రదర్శిస్తారు. ఈ కళారూపాలలో 'పగటి వేషాలకు' యానాదులు దసరా, సంక్రాంతి, దీపావళి, ఉగాది పండుగ రోజులలో ఈ ప్రదర్శన చేస్తారు. యానాదులు సంక్రాంతి, దసరా, దీపావళి పండగ పర్వ దినాలలో వాళ్ళ ఆనందానికి అడ్డు ఆపు ఉండదు. మగవారు స్త్రీ వేషాలతో పండగ సందడి చేస్తారు. రాధాకృష్ణుల వేషాలు, హనుమంతుని వేషం, శ్రీరాముడు, సీతమ్మ, లక్ష్మణుడు వేషాల పాత్రలను, అలాగే పౌరాణిక పాత్రలను, సాంఘిక పాత్రలను, అలాగే అల్లూరి సీతారామరాజు, గాంధీ తాత వంటి పాత్రలను,

దుర్యోధనుడు, కర్ణుడు, అర్జునుడు, భీముడు వంటి పాత్రలను ధరించి బజారు అంగళ్ళ వద్ద, తెలిసిన అంగళ్ళ వద్ద లేదా పంచాయితీల దగ్గర, దేవాలయాల దగ్గర చిందులు తొక్కుతూ డబ్బులు వసూలు చేస్తారు.

పల్లెటూళ్ళలో అయితే పాత వస్త్రాలను, తిండి గింజలను బహుమతులుగా పొందటం జరుగుతుంది. ఈ పగటి వేషాలు ప్రకాశం, నెల్లూరు జిల్లాలలో ప్రదర్శన జరుగుతుంది.

3.2.28 యానాదుల - కీలుగుర్రాలాట:

యానాదులు ప్రదర్శించే కళారూపాలలో అత్యంత ప్రజాధరణ పొందిన ప్రదర్శన 'కీలు గుర్రాలాట'. ఈ 'కీలు గుర్రాలాట'ను నెల్లూరు, ప్రకాశం, గుంటూరు జిల్లాలలోని యానాదులు అన్ని పండుగలు, పర్వదినాలలో ప్రదర్శనలు లేకుండా ఉండవు. ఈ కీలు గుర్రాలాట యానాదులలో చల్లా యానాదులు, కప్పల యానాదులు ఈ వృత్తిని నమ్ముకొని తమ జీవనాన్ని కొనసాగిస్తున్నారు.

బెండుతో లేదా కొయ్యతో చేసినా గుర్రాలలో దూరి దానిని సవారీ చేస్తున్నట్లుగా యానాదులు అభినయిస్తారు. గుర్రం నడుమ భాగాన లేదా వీపు దగ్గర మనిషి దూరెంత కన్నం ఉంటుంది. వెనుక వైపున గుర్రం తోక ఉంటుంది.

యానాది రాకుమారుడి మాదిరి వేషం ధరించి, గుర్రం వీపు దగ్గర ఖాళీగా ఉన్న స్థలంలో దూరి నడుము వరకు గుర్రం జారిపోకుండా గట్టిగా తాళ్ళతో కట్టుకుంటాడు. చూచేదానికి గుర్రంపై మనిషి కూర్చున్నాడేమో అనిపిస్తుంది. తప్పెట శబ్దానికి అనుగుణంగా 'గుర్రం స్వారీ', చేస్తున్నట్లుగా అభినయిస్తాడు. 'డప్పులు, తాళాలు, పిల్లనగ్రోవి మద్దెల వుంటాయి. గుర్రం వీరి ముగ్గురి ఏకాగ్రతకు భంగం కలిగిస్తూ ఉండటం ఈ ఆట ప్రత్యేకత.'

3.2.29. యానాది - భాగవతం:

యానాదులు ప్రదర్శించే కళారూపాలలో బహుళ ప్రాచుర్యం పొందిన కళారూపం ''యానాదుల-భాగవతం''. యానాదులతో ప్రదర్శించబడే భాగవతమైనందువల్ల ''యానాది-భాగవతం'' గా స్థిరపడిపోయింది. అలా ప్రాంతీయంగా ప్రాచుర్యం పొందినదే ''ఈ యానాది భాగవతం''. ఈ యానాది భాగవతాన్ని నెల్లూరు, ప్రకాశం జిల్లాలలో యానాదులు జాతర, పండగ, పర్వదినాలలొ ప్రదర్శిస్తారు.

యానాదులు ఎక్కువగా నివసిస్తున్న నెల్లూరు, చిత్తూరు, గుంటూరు ప్రాంతాలలో

పడినట్లే ఒక నాటక సమాజాన్ని చూచి అనేక సమాజాలు ఏర్పడినట్లే 'యానాదులు' మీద కూడా ప్రభావం పడింది'' అని మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి గారు పేర్కొన్నారు.

నెల్లూరు, ప్రకాశం, గుంటూరు జిల్లాలలో యానాదులు తమ ఆడపడుచుగా చెంచులక్ష్మిని భావిస్తారు. అహోబిళ నరసింహ స్వామిని తమ బావ గారిగా భావిస్తారు. యానాదులకు అత్యంత ప్రియమైన భాగవతం ''చెంచునాటకం''. అంతేకాకుండా 'ఉషా పరిణయం, శ్రీకృష్ణలీలలు, శశిరేఖా పరిణయం, సావిత్రి, బాలనాగమ్మ, కృష్ణార్జున యుద్ధం, వేంకటేశ్వర కళ్యాణం, సత్య హరిశ్చంద్ర, రామ నాటకం మొదలగు యానాది భాగవత నాటకాలు ప్రదర్శిస్తారు.

'నెల్లూరు జిల్లాలోని యానాదులు ఒకప్పుడు విస్తృతంగా భాగవత ప్రదర్శనలు ఇచ్చేవారని తెలుస్తుంది. ఒకప్పుడు జిల్లాలో యానాది భాగవతం ప్రదర్శించే కళాబృందాలు దాదాపుగా నలభైకి పైగా ఉండేవని, ఇప్పుడు కేవలం ఆ సంఖ్య పదికి మించిలేదని నా పరిశోధన ద్వారా క్షేత్ర పర్యటనలో తెలిసింది.

3.2.30 యానాదులు నమ్మకాలు - శకునాలు:

''అడవికి వేటకు పోయే అడవి యానాదులు ముఖ్యంగా అడవి దేవుడైన 'కాట్రాయుడు'కు (కాటికి అనగా అడవికి రాజు) మొక్కుకుంటారు. కాట్రాయుడు మగదేవుడు. కొండ బర్రెలను, చారల పందులను, ముళ్ళ పందులను, దుప్పలను కూడా ఉచ్చులతో పట్టుకునే శక్తి అడవి యానాదులకు కలదు. వేట పూర్తి అయిన పిమ్మట వేటాడిన జంతువుల గుండెకాయలు, కళ్ళు, నాలుకలు, మెదడు, రక్తం ఆకులో నైవేద్యంగా పెడ్తారు. కాట్రాయుడు అడవి దేవుడు. అడవంతా ఆయనే ఉంటాడు. కనుక ఎక్కడ 'పెద్ద బండ' కనబడితే ఆ రాయినే దేవుడని భావించి నైవేద్యం పెడతారు.

అడవి యానాదులు వేటకు పోయేటప్పుడు వారం, వర్జ్యం మాత్రమే కాకుండా శకునాలను కూడా పాటిస్తారు. ఆడవాళ్ళను, పిల్లలను గుడిసెల్లో వదిలేసి మగవారు గుంపుగా లేదా జట్టుగా వేటకు వెళ్తారు.

కొత్త కుండలు, ఎద్దుల బండ్లు, వితంతువులు, తుమ్ములు అపశకునంగా భావిస్తారు. వీరెవరైనా ఎదురుపడితే ఒక పిట్టైన కనబడదు వేట మానుకుని ఇంటికి రావలసిందే అలాగే పమిడి గంటలు అరిచినా, రాతికి బొటనవేళు కొట్టుకున్నా, చంటి బిడ్డ దారికి అడ్డం వచ్చినా వీరు శకునం బాగాలేదని భావిస్తారు.

మంచి యానాదులు సైతం శకునాలను పాటిస్తారు. దయ్యాలన్నా వీరికి భయం ఎక్కువ. పైకి ధైర్యంగా ఉన్నట్లు కనిపించినా పిరికితనం పాళ్ళే ఎక్కువ.''[26] అని వెన్నెలకంటి రాఘవయ్య పేర్కొన్నారు.

3.2.31 యానాదుల-మూలికా వైద్యం:

యానాదులకు ఆయుర్వేద వైద్యం పట్ల, మూలికల పట్ల అవగాహన కలిగి ఉంటారు. చీటికి మాటికి మందులు మాకులు తినకుండా ఆరోగ్యవంతులుగా వుండాలని నమ్మేవారిలో యానాదులు మొదటి వాళ్ళు. అడవి యానాదులు అడవులలో నడిచేటప్పుడు మూలికల కొరకు దారంటా చూస్తూ నడుస్తుంటారు.

యానాది భార్య నెలలు నిండగానే అడవికి గానీ, పొలాల్లోకి గానీ, బీళ్ళలోకి పోయి గానీ పది పన్నెండు రకాల వనమూలికలను తీసుకువచ్చి సిద్ధంగా వుంచుకుంటారు. నొప్పులు రాగానే కుండలో నీళ్ళు నింపి, తెచ్చిన వనమూలికలతో కషాయం చేస్తాడు. బిడ్డను కన్న తరువాత పదిరోజుల వరకు వనమూలికల కషాయాన్ని బాలింత త్రాగవలసిందే. దీన్ని వలన బాలింతకు ఏ జబ్బు రాదనీ, పైగా కషాయం సత్తువ గలదని యానాదుల నమ్మకం. యానాదులు నేటికి కూడా వైద్యం కోసం ప్రకృతి మీద ఆధారపడుతున్నారు.

జ్వరం వస్తే: ''నల్ల ఉప్పుల చెక్క, కోల ముక్కు చెక్క, ఈసరవేళ్ళు, నేల వేము చెక్క, వాగుడు చెక్క, పొనగాని చెక్క, వెర్రిబెల్లు చెక్క, మంచిబిల్లు చెక్క, వెర్రి చిల్ల చెక్క, మంచి చిల్ల చెక్క, తెల్లగుమ్మడి చెక్క, బాలింత సుదము చెక్క, ఏనుగ నరగుంజి చెక్క, మంచి నరగుంజి చెక్క, కరక్కాయ చెక్క, తిప్పతీగె, దంతి వ్రేళ్ళు, పెద్దమాను చెక్క, ఆకుజెముడు చెక్క..మొదలగు చెట్ల వేళ్ళు వడకట్టి కషాయాన్ని త్రాపిస్తారు.

విరోచనాలు వస్తే: వేప బంక, ఉల్లిందర బంక, ఎద్దు సోగ చెక్క, సుంకేశాల ఆకు, రేలాకు, కరక్కాయ కషాయం, జీలకర్ర, తెల్లపాయలు నూరి మాత్రలుగా మింగిస్తారు.

కడుపునొప్పికి: కొలముక్క చెక్క కషాయం, తంగేడు చెక్క కషాయం, జిల్లేడు చెక్క కషాయం.

గాయాలకు: ఊటి ఆకు, పిచ్చుక బీరాకు, గబ్బు ఆకు, రాగి చెక్క, పూడి మద్ది చెక్క, ఎద్దు సొగ చెక్క.

బెణుకుకు: ముష్టి పండ్లు, కణితి మూలగు, గంజేరు ఆకులు, తుత్తురేణి ఆకులు.

పాముకాటుకు: వెట్టి బిల్లు చెక్క, వెట్టి బిల్లు, మంచిబిల్లు,నల్ల ముష్ఠి చెక్క లేక వేళ్ళు, పొనగాని వేళ్లు, వేము, నాగముష్ఠి, పిచ్చిక బీర, పాము దొండ, తిప్ప తీగె, తంతి వేళ్ళు... మొదలగునవి.

చర్మవ్యాధికి: దేవదాయరసం, సన్నమల్లి ఆకుల రసం...''[27]

నేడు యానాదులలో వస్తున్న మార్పును బట్టి చూస్తే ఇంగ్లీష్ మందులను వాడడం, డాక్టర్లను సంప్రదించటం చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికి వీళ్ళు ''వన మూలికా వైద్యానికి'' ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు.

3.3. ఎరుకల పుట్టు పూర్వోత్తరాలు: విభిన్న అంశాలు

మన పురాణ ఇతిహాసాలను బట్టి చూస్తే ఎరుకల జాతి కొన్ని వేల సంవత్సరాల పూర్వమే గుర్తించబడినదని జానపద పరిశోధకులు అభిప్రాయ పడ్డారు. పురాణాలను బట్టి చూస్తే మనకు కొన్ని ఉదాహరణలు కనిపిస్తాయి. "నృసింహవతారం" లో నరసింహవతారమెత్తిన విష్ణు దేవుడు చెంచులక్ష్మిని వివాహం చేసుకోవడానికి, ఆదిలక్ష్మి "ఎరుకలసాని" వేషం ధరించి చెంచులక్ష్మీ దగ్గరకు వెళ్ళి "ఎరుక" చెబుతుంది. ఆ"ఎరుకల సాని" చెప్పిన 'ఎరుక' ద్వారా చెంచులక్ష్మీ, నరసింహ స్వామిని వివాహమాడడానికి దోహద పడుతుంది.

గోగులసాటి కూర్మనాథకవి రాసిన "మృత్యంజయ విలాసము" అనే యక్షగానంలో పార్వతీ దేవి విరహాన్ని భరించలేక శివుడు పార్వతిని చూడాలని కోరికతో 'ఎరుకల సాని' వేషం ధరించి పార్వతిదేవి దగ్గరకు వెళ్లి "ఎరుక" చెబుతాడు.

ఉదా: 'ముక్కు బలుకెంప ముక్కెర చెలగ
పెక్కు రత్నము పూస పేర్లు చెన్నొంద
శిరమున రత్న భాసిత పాత్ర బూని ఎరుకతయై
ఎరుకల సాని వచ్చె ఎరుకమచు "అను"
ఎరుకల సాని వచ్చె ఎరుకో అంటూ యేరుకోయనుచు "ఎరు"

ఈ విధంగా శివుడు ఎరుకల సాని వేషంలో వచ్చి పార్వతీ దేవికి సోదె చెప్పుట జరుగుతుంది. అని మిక్కిలినేని రాధాకృష్ణ మూర్తి పేర్కొన్నారు.

11వ శతాబ్దానికి చెందిన నన్నయ తన మహాభారత రచనలో కోసినది పరివాహక ప్రాంతాన్ని పులింద దేశాన్ని హిరణ్యధన్యుడనే రాజు పరిపాలించినట్లు తెలుస్తోంది. అతనికి ఏకలవ్యుడు కుమారుడు జన్మించినట్లు చెప్పబడింది. ఏకలవ్యుడ్ని ఎరుకల జాతి మూల పురుషుడు గా ఇప్పటికి ఎరుకల వారందరు పేర్కొనటం జరిగింది. ఏకలవ్యుడు ధనుర్విద్యలో అర్జుని కంటే గొప్పవాడని మహాభారత రచన ద్వారా పాఠకులకు తెలిసిందే... కర్ణుడు ఏకలవ్యుని సోదరి అయిన ప్రభావితిని వివాహం చేసుకోవటం వల్ల హిరణ్యధన్యుని సైన్యము మహాభారత యుద్ధంలో కౌరవుల పక్షాన నిలచినట్లు తెలుస్తోంది. దీనిని బట్టి చూస్తే ఎరుకల తెగ తెలుగు ప్రాంతంలో అప్పటికే ప్రాముఖ్యతను సంతరించుకున్నదని తెలుస్తోంది.

చారిత్రక నేపధ్యాన్ని పరిశీలించినట్లయితే 1935 సంవత్సరంలో వెలువడిన "కేకలేయిస్" సంచిక ద్వారా ఎరుకల దేవరాజు 'అనుమకొండ'ను పరిపాలించినట్లు తెలుస్తోంది. ఈ దేవరాజు క్రీ.శ. 950 నుండి క్రీ.శ. 1000 సంవత్సరాల మధ్య కాలం పరిపాలించినట్లు తెలుస్తోంది. ఇతను వెండి ముద్రలు గల నాణెలను ముద్రించి చెలామణి చేయించినట్లు తెలుస్తోంది. కనుక ఎరుకల దేవరాజు చారిత్రక మూలపురుషుడుగా చెప్పటం జరుగుతుంది.

ఈ ఎరుకల తెగ దక్షిణాది రాష్ట్రాలైన కర్నాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ ప్రాంతాలలో ఎక్కువగా వున్నారు. అంతేకాకుంగా వీరు మహారాష్ట్ర, కేరళ రాష్ట్రాలలో అక్కడక్కడ నివసిస్తూ వున్నారు. వీరిని ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కొక్క పేరుతో పిలుస్తున్నారు.

ఉదా:	ఆంధ్రప్రదేశ్	-	ఎరుకల
	తమిళనాడు	-	కొరవన్ లేదా కొరచ
	కర్ణాటక	-	కోరమ లేదా కొరచ
	మహారాష్ట్ర	-	కైవాడి
	కేరళ	-	సిద్దనార్ లేదా కొర్చాలు,
	పాండిచ్చేరి	-	కట్టునాయకర్

3.3.1. ఎరుకల జీవన విధానం:

ఎరుకల జీవన విధానాన్ని పరిశీలించినట్లయితే వీరు సంచార జాతివారు. వీరికి స్థిర నివాసం అంటూ ఉండదు. ఎందుకంటే వీళ్ళు ఎక్కువగా 'నీటి పరివాహక ప్రాంతాలలోను, చెరువు గట్టు మీద, గ్రామాల చివర, వాగుల దగ్గర, జీవనం కొనసాగిస్తూ వుంటారు. వీళ్ళు పుట్టుకతోనే మాంసాహారులు. జంతువులను, పక్షులను వేటాడి పచ్చి మాంసాన్ని మంటల్లో కాల్చి తింటారు.

ఎరుకల వాళ్ళు తెల్లవారుజామున లేచి జంతువులను, పక్షులను, కుందేళ్ళను, ముంగిసలను, ఉడతలను మాటు వేసి వేటాడి అందరు సమిష్టిగా పంచుకొని తింటారు. ఎప్పటికపుడు ఆహారాన్ని సంపాదించుకుంటారు. భవిష్యత్తు కాలానికి ఆహారాన్ని దాచుకొనేవారు కాదు. వీళ్ళకి ఏమాత్రం స్వార్థ బుద్ధి ఉండేది కాదు. కాని నేడు ఎరుకల వాళ్ళ జీవన విధానం, సంస్కృతి, ఆచార వ్యవహారాలు, పూర్తిగా మారిపోయి, నాగరిక జీవనానికి అలవాటుపడి, అనేక మార్పులు చెందుతూ జీవిస్తున్నారు.

3.3.2 నివాసము:

పూర్వకాలంలో ఈ తెగవారు ఏ ఒక్కచోట స్థిర నివాసము ఉండేవారు కారు. వీరికి స్వంత ఇళ్ళు అనేవి ఉండవు. రవాణాకు సౌకర్యముగా ఉంగే గుడారాల మాదిరిగా ఉండే గుడిసెలు ఉంటుండేవి. సన్నని వెదురు సువ్వలు కమాను మాదిరిగా వంచి రెండు పక్కల భూమిలో ఆరు అంగుళాల లోతుకు దిగేటట్లు పాతేవారు. ఇటువంటి కమానులు ఒకదాని తరువాత ఒకటి ఒక గజము మధ్య దూరము వదిలి నాలుగు సువ్వకమానులు వాడేవారు. దానిపై తాళ్ళతో కట్టిన కర్రలు అడ్డలుగా వేసేవారు. దీనిపై తాటి ఆకులతో తయారు చేసిన తడిక వంటి దానితో కప్పు వేసేవారు. ఈ కప్పును 'కొత్తలి' అంటారు. దీనిని 'కుట్టే సూదిని కొత్తలూసి' అని కుర్రు బాషలో చెప్తారు. కొత్తలితో అన్ని పక్కల మూసి వాకిలికి మాత్రం కొంత ఖాళీ వదులుతారు. వాకిలికి ఒక తడిక అడ్డం పెడతారు. ఈ గుడిసెలో ద్వారానికి ఎదురుగా ఉన్న చివరలో ఒక మంచం ఉండి దానిపై ధాన్యము మొదలైన వస్తువులు పెడతారు. కొన్ని సామానులు మంచం కింద ఉంచుతారు. ఈ గుడిసె ఎంత వర్షానికైనా తట్టుకోగలదు. కాని పెద్ద గాలి వాన వస్తే కొట్టుకొని పోతుంది. సన్న జంతువులు అయిన పిల్లలు, ఎలుకలు, పందికొక్కులు, మనుషులు లేనప్పుడు ఇంట్లో చొరబడి బియ్యం, పప్పుదినుసులు, బెల్లం, చక్కెర మొదలైన వస్తువులను తినేస్తాయి.

ప్రస్తుతం వీరు గిరిజనేతరులతో కలిసి జీవిస్తున్నారు. అయినప్పటికి వీరు అందరు గ్రామం చివరలో ఎక్కడో విసిరివేయబడినట్లు గుడిసెలు నిర్మించుకుని జీవిస్తున్నారు. వీరి గుడిసెలు అన్ని ఒకేచోట సమూహంగా వుంటాయి. అన్నిటికి ఒకే వాకిలి ఉంటుంది. వీరు గుడిసె నిర్మాణానికి కావలసిన కలపను కొండల నుంచి తెస్తారు. వెదురు బొంగులు, వాటితో తడికలు తయారు చేసుకుంటారు.తడికెలతో చుట్టు కంచె ఏర్పాటు చేసుకుంటారు. గుడిసెలు అన్ని సమూహాలుగా దగ్గర దగ్గరగా ఉంటాయి. నివాసానికి అనువైన స్థలాన్ని సేకరించి నివాసాలు ఏర్పరచుకుంటారు. గుడిసె పై కప్పుకు ఈత మట్టలు వాడతారు. గుడిసె గోడలకు ఇటుకలు, మట్టిని వాడతారు. గుడిసెలో ఒకే గది ఉంటుంది. గదిలో ఒక వైపు ధాన్యం నిల్వ ఉంచటానికి ఒక గుమ్మి ఉంటుంది. చాట, గంపలు, గొడ్డలి మొదలగునవి ఉంటాయి. కుల దేవతకు కోడి కోసి విందు చేసుకుంటారు.

పెద్ద కుటుంబాల వారికి గుడిసెలు చాలక పందులతో సహజీవనం చేసేవారు. పగలు, వేసవి రోజులలో ఆరు బయటనే ఉండేవారు. వర్షము, చలి రోజులలో చిన్న

గుడిసెలలో నివసించేవారు. గ్రామాలలో వున్న దేవాలయ ప్రాంగణాలు, చావిళ్ళు, రచ్చబండలు కూడా వీరికి ఆశ్రయం ఇచ్చేవి.

3.3.3 ఎరుకల వేషదారణ:

ఎరుకల పురుషులు, స్త్రీలు చాలా దృడంగా వుంటారు. వీరు చామన ఛాయ కన్నా కొంచెం ఎక్కువ రంగు కలిగి వుంటారు. పురుషులు గోచి పెట్టుకుంటారు. స్త్రీలు నడుమ చుట్టూ కొంత గుడ్డను చుట్టి స్థనమునకు కొంత గుడ్డను చుట్టుతారు. వీరివి గుండ్రని తలలు 5.6, 5.7 అడుగులు ఎత్తు కలిగి వుంటారు. విశాలమైన నేత్రాలు, విశాలమైన ఎదురు రొమ్ములు కలిగి వుంటారు. వీరి శరీరమంతా ఒత్తుగా వెంట్రుకలు కలిగి వుంటాయి. తలకు వెంట్రుకలు రింగులు తిరిగిన జుట్టు కలిగి వుంటుంది. పురుషులు కూడా తలజుట్టుకు వేలిముడి వేస్తారు. బుర్రమీసాలు కలిగి వుంటాయి. పురుషులు, స్త్రీలు నుదుటిపై విశాలమైన కుంకుమ బొట్టు లేక పచ్చబొట్టులు కలిగి వుంటాయి. వీరి కండలు మెలి తిరిగి మంచి పిక్క బలం కలిగి వుంటారు.

నిత్యం జంతువులను, పక్షులను వేటాడి మాంసాన్ని తినేవారు కనుక మంచి బలాఢ్యులుగా కలిగి వుంటారు. వీరు అడవి జంతువుల చర్మాలు, నెమలి ఈకలు, అడవి పందిముళ్ళు, కోరలు, పులిగోళ్ళు మొదలైన వాటిలో శరీర అలంకరణ కోసం ధరిస్తారు. నాగరిక సమాజాన్ని దర్శించిన తరువాత ముంజేతులకు వెండి ముంగురులు, మోచేతి పైభాగాన దండకడెం, మెడలో వెండి కంటే ధరించేవారు. మగవారు కూడ వెండి కడియాన్ని కాలి గిలక భాగంలో ధరించేవారు. స్త్రీలు చెవులకు కమ్మలు, ముక్కు బులాకి, రెండు కాళ్ళకు వెండి కడియాలు, అందెలు ధరించేవారు. చెవులకు జంపు నడుముకు వెండి బిళ్ళల మొలత్రాడును ధరించేవారు. నేడు నాగరిక స్త్రీలు హిందు సంప్రదాయం ప్రకారం తాళిబొట్టు, నల్లపూసల తాడు ధరిస్తున్నారు.

3.3.4 ఎరుకల వివాహం:

ప్రస్తుత సమాజములో తంబూలాలు పుచ్చుకోవడం అనే పద్దతిని 'ఎరుకల వారు' వారి ఆచారం ప్రకారం ఏర్పాటు చేసుకుంటారు. వారి కుల గోత్రాలు రెండు ప్రాధాన్యం వహిస్తాయి. ఈ వ్యవస్థ ప్రారంభంలో విచ్చలవిడితనాన్ని నిరోధించి క్రమ పద్ధతిలో వ్యవస్థను స్థిరీకరించే ఉద్దేశ్యముతో ఎరుకల కులం వారికి రెండు గోత్రాలను నిర్దేశించారు. వరుని తాలూకు వారికి వారి గోత్రం సాతపడి అని, వధువు తాలూకా

గోత్రం కావాడి అని నామకరణం చేస్తారు. అప్పటి నుంచి వరుడు కావాడి గోత్రం వాడైతే వధువు సాతుపడి గోత్రం కలదిగా నిర్ధారణ జరుగుతుంది.

''ఒప్పు(నిశ్చయం) తరువాత ''ప్రధానం'' (ముంతకల్లు) పెట్టుకుంటారు. అనుకూలమైన రోజు బంధువులు నిర్ణయించుకున్న రోజు వధువు ఇంటికి వరుని తాలూకా తల్లిదండ్రులు, వారి బంధువులు వస్తారు. స్థానికుల సమక్షంలో వధువు తాలూకు గుడిసెల ముందు ఈతాకుల చాపలు వేస్తారు. వాటిపైన బంధువర్గాలు ఎదురు ఎదురుగా కూర్చుంటారు. పెద్దలు ఆ అమ్మాయికి కట్టవలసిన ఓలి, మొదలైన విషయాలను చర్చించి నిశ్చయం చేసుకుంటారు. ఓలిని ఎరుకల వారి భాషలో ''సుల్ల'' అంటారు. ఇది పుట్టింటి వారికి చెల్లివచవలసిన రొఖ్ఖము, ఎన్ని నెరుగులో నిర్ణయిస్తారు. వారి భాషలో 4 వరహాలను ''నెరుగు'' అంటారు. మాడ అంటే రెండు రూపాయలు. వివాహం అయిన తరువాత సంబంధం తెగిపోకుండా ఉండేందుకు ఆ అమ్మాయికి కలుగబోవు ఇద్దరు ఆడపిల్లలకు రాబోవు 'ఓలి' విధిగా మేనమామకు చెల్లించాలి. సంచారులుగా వీరు ఎక్కడ వున్న ఇద్దరు ఆడపిల్లలు పుట్టిన 3 మాసాలలోపు ఆ పిల్లలను తీసుకొని భార్య భర్తలు ఆమ్మాయి పుట్టింటికి వచ్చి ఇదిగో మీ పిల్లలు అని చూపుతారు. అందుకు మిగతా కులస్థులు సాక్షులుగా ఉంటారు. అల్లుడు, మామ, బావమరుదులు, స్థానిక కులస్థులు కల్లు అంగడికి వెళ్లి పుట్టింటి వారి ఖర్చుతో కల్లు త్రాగుతారు. పందిపిల్ల కూరతో భోజనం చేస్తారు. రెండవ పిల్లకు కూడ ఇదే విధంగా భార్య భర్త వచ్చి కార్యక్రమం నిర్వహించి వెళ్ళాలి. ఇకవేళ ఆడ సంతానం కలుగకపోతే ఇక కలిగే అవకాశము లేదని నిర్ధారణకు వచ్చిన తరువాత అత్తారింటికి చెల్లించవలసిన సుల్లను, బోడి సుల్లగా చెల్లించి బకాయిని రద్దు చేసుకోవాలి. ఈ తతంగం కూడ కల్లు అంగడి వద్ద స్థానికుల సమక్షంలో కల్లుతో రద్దు పర్చుకుంటారు లేదా వారికి ఆడ సంతానం కలిగి పెళ్ళి వయస్సు వచ్చాక ఆ పిల్లలను మేనమామల కుమారులకే ఇవ్వాలి. అది అనుకూలించినపుడు ఆ పిల్ల వీరి సుల్ల పిల్లే కనుక వరుడు ఓలి చెల్లించనవసరం లేదు. పుట్టింటి సుల్ల(ఓలి)పుట్టింటివారికి సుల్ల కట్టితే మిగతా తతంగం అనంతరం వివాహం జరుగుతుంది. ఈ విధంగా చర్చ జరిపి భవిష్యత్తులో జరుగబోవు కట్టుబాట్లు నిర్ధారించుకున్నాక బంధువులు, స్థానికులను తీసుకొని వెళ్ళి కల్లు అంగడి దగ్గర చేరి వరుని తాలూకు వారు వధువు తండ్రికి ఒక ముంత కల్లు ఇస్తారు. అదే విధంగా వధువు తండ్రి వరుని తండ్రికి ఒక ముంత కల్లు

ఇస్తాడు. దీనిని ''ముంతకల్లు'' అంటారు. నాగరిక సమాజం దీనిని ''ప్రధానం'' అంటారు. అందరు ఇంటికి వెళ్ళి మాంసంతో భోజనం చేస్తారు. తరువాత పెళ్ళి ఎపుడు అని నిర్ణయించుకుంటారు. నిర్ణయించుకున్న రోజుకు వరుడు తల్లిదండ్రులు వారి బంధువులు అందరు కలిసి వధువు ఇంటికి వెళ్తారు. వధువు ఇంటిముందు చాపపైన ఎదురెదురుగా కూర్చొని ముంతకల్లు రోజున నిర్ణయించుకున్న ఓలిని మట్టి పళ్ళెం లేక సత్తు పళ్ళెంలో తెచ్చి వారి మధ్యలో ఉంచుతారు. అనుకున్న ఓలి మొత్తంలో కలుగబోవు ఆడపిల్లల రెండు సుల్లలకు రెండు తొమ్మిదుల పద్దెనమిది రూపాయలు దిగబెట్టి మిగతావి వేస్తారు. 'కెల్లు' అంటే ఒక రూపాయి. ఓలితో పాటు పతానం కింద ఒక కెల్లు వేస్తారు. ఓలితో పాటు రూక వెయ్యాలి. రూక అంటే ఐదు అణాల కాణి. కాబట్టి పతానంలో వున్న 3 రూకలలో 1 రూక వధువుకు, భవిష్యత్తులో వధువు అప్పగించవలసిన ఇద్దరు ఆడపిల్లలకు రెండు రూకలు కట్టడికై వేస్తారు. ఓలి కట్టినట్లు ఇంకొక కాణి, కులం చూచినట్లు మరొక కాణి వేస్తారు. రూక అనేది ఓలి కంటే కట్టుబాటుకు బలవత్తరమైనది. రూక తిరిగి ఇస్తే విడాకులు ఇచ్చినట్టే.''[28] అని పాలపర్తి వీరయ్య పేర్కొన్నారు.

3.3.5 మరణం:

ఎరుకల వాళ్ళు మరణించిన వారిని పూడ్చి పెడతారు. తల ఉత్తరం వైపు, కాళ్ళు దక్షిణం వైపుకు పెట్టి పూడుస్తారు. శవాన్ని స్నానం చేయించి కొత్త బట్టల్ని కట్టిస్తారు. ఒక మూల డబ్బు పెడతారు. కాకులను పిలుస్తారు. ఎందుకంటే చనిపోయిన వారి ఆత్మ ఆ చుట్టు పక్కనే తిరుగుతుంటుందనే నమ్మకంతో. సంవత్సరం తర్వాత చేసే పండుగలో మరణానికి సంబంధించిన పనులన్నీ అయినట్లే భావిస్తారు.

3.3.6 ఎరుకలు కర్మకాండలు:

ఎరుకల వాళ్ళలో (వున్న) రెండు ప్రధాన గోత్రాలు వున్నాయి. 1. కావాడి 2. సాతుపడి. ఈ రెండు గోత్రాల వారు కర్మకాండలను రెండు విధాలుగా నిర్వహిస్తారు. కావాడి గోత్రం వారు 'శవాన్ని దహనం చేస్తారు.' సాతుపడి గోత్రం వారు శవాన్ని పాతిపెడతారు. తండ్రికి పెద్దకొడుకు, తల్లికి చిన్న కొడుకు తలకొరివి పెడతారు. సాతుపడి గోత్రం వాళ్ళు శవాన్ని మోసుకొని వెళ్ళుతున్నపుడు 'రామభజన' చేసుకుంటూ వెళ్తారు. దేవాలయంలో భజనలు చేసినట్లుగా తాళాలు వాయిస్తూ, చిడతలు వాయిస్తూ

అందరు శృతి కలిపి పాటలు పాడుకుంటూ శవాన్ని తీసుకెళ్ళతారు. వీళ్ళు శవాన్ని వేసుకొని మోసుకొని వెళ్ళుతున్నపుడు పాడే పాట ఈ విధంగా ఉంటుంది.

పాట: 1. "దీన్ని నమ్మబోకు మమ్మ!
దేహమంటే ఒక మట్టి బొమ్మా
దీన్ని నమ్మబోకు మమ్మా
రాను రాను ఆయువు సున్నా

2. ఆకులేని అడవిలోన
మేకలైదూ మేసెరా!
ఏరులేని చెట్లుకొన్ని
సృష్టిలోన పెనవేసుకొనెరా
కంటికి కానరాని ఆత్మ ఎచ్చటి కేగరా!

ప్రాణం లేని శరీరం తిరిగి పంచభూతాలలో కలిసిపొయిందని దీని అర్థం. ఒక ప్రాణి పంచభూతాల మిళితమని వీరి భావన. మేకలైదు అంటే పంచభూతాలు అని అర్థం. ఒక శరీరం మట్టి బొమ్మ లాంటిదని, దీనిపై ఆశలు, మోజులు పెంచుకోవడం వృధా అని, రోజులు గడిచేకొద్దీ ఆయుష్షు తగ్గిపోతూ చివరికి శూన్యంగా మారుతుందని అశాశ్వతమైన దానిపై ప్రేమ వదలదని దీని అర్థం. ఆస్తిపాస్తులు పట్ల వ్యామోహం పెంచుకొని మానవత్వాని మరచుట మంచిది కాదని వీరి బోధన.'[29] అని వకుళ భరణం లలిత పేర్కొన్నారు.

కావాడి గోత్రం వాళ్ళు పిండాన్ని కాకులకు పెడతారు. పెద్ద కర్మను జంగాలతో జరిపిస్తారు. ఆ రాత్రికి కథను చెప్పిస్తారు. సాతుపడి గోత్రం వాళ్ళు సమాధి దగ్గర పానకం తాగి కొబ్బరి, పప్పులు, బెల్లం, బొరుగులు కలిగిన వాటిని ప్రసాదంగా తింటారు. నాటుకోడి మాంసంతో వండిన పిండాన్ని చిన్న, పెద్దలు అందరూ కలిసి సమాధి దగ్గర తింటారు. ఈ సాతుపడి గోత్రం వాళ్ళు స్మశానాన్ని ఒక పవిత్రమైన స్థలంగా భావిస్తారు. వీరు స్మశానంలోకి కనీసం చెప్పులు కూడా వేసుకొని వెళ్ళరు. వీరిది రామాంజనేయ మతమని వీరు చెప్పుకుంటారు.

నేడు ఇలాంటి సంస్కృతి సంప్రదాయాలు కావాడి, సాతుపడి గోత్రం వాళ్ళు అక్కడక్కడ పాటిస్తున్న కొందరు తమ సంస్కృతులను మరచిపోయి నాగరికత జీవనంలో అలవాటుపడి జీవిస్తున్నారు.

3.3.7 ఎరుకల నాణాలు

ఎరుకల వారి జీవన విధానం, ఆచార సంప్రదాయాలు, సంస్కృతిని అర్థం చేసుకోవాలంటే వారి భాషలో వున్న నగదు లెక్కలు, ప్రమాణాలు తెలుసుకోవాలి. వివాహ సమయంలో, విడాకుల సమయంలో, పంచాయితీల సమయాలలో అనేక విషయాలలో నగదు ప్రమాణాలతో ముడిపడి వుంటాయి.

కెలు = రూపాయి

ఒండెకల్లు = ఒక రూపాయి

మాడ = రెండు రూపాయలు

నాలు = నాలుగు రూపాయలు

అంజు = ఐదు రూపాయలు

యారు = ఆరు రూపాయలు

ఒట్టు = ఏడు రూపాయలు

ఓగు = ఎనిమిది రూపాయలు

వొమ్మిది = తొమ్మిది రూపాయలు

పోత్ = పది రూపాయలు

ఒమ్మిది మాడలు = పద్దెనిమిది రూపాయలు

నెరుగు = నాలుగు వరహాలు (నాణేలు కాణి, అర్ధణ, అణా, బేడ, పావలా, అర్థ రూపాయ)

ఒక రూపాయ = 16 అణాలు

రూక = ఐదు అణాల కాణి

నాలుగు మాడలు = ఎనిమిది రూపాయలు

వరహాలు = 4 రూపాయలు

3.3.8 పరిమాణాలు:

అరసోలడు = రెండు గిద్దలు

సోలెడు = నాలుగు గిద్దలు

మూడరసోళ్ళు = ఆరు గిద్దలు

అడ్డెడు = రెండు మానికలు

మానెడు = నాలుగు సోలలు

సవాశేరు	=	350 గ్రాములు
అర్థ సవాశేరు	=	175 గ్రాములు
జానెడు	=	రెండు బెత్తలు
మూర	=	రెండు జానలు"[30] అని పాలపర్తి వీరయ్య పేర్కొన్నారు.

3.3.9 గోత్రాలు:

ఎరుకల వాళ్ళలో ఇంటిపేర్లు అనేకం వున్నా, గోత్రాలు ప్రధానం. ఇంటిపేర్లు తెలియకపోయినా, వారి గోత్రాన్ని బట్టి వారు అన్నదమ్ములు అవుతారా, బావ బామ్మర్దులు అవుతారా అని తెలుసుకుంటారు. ఈ మూల గోత్రాలు రెండు. అవి 1. సాతుపడి 2. కావడి. ఈ రెండు గోత్రాల వారు ఇచ్చిపుచ్చుకుంటారు. వీరిలో అసాంఘిక చర్యల వల్ల పుట్టిన గోత్రాలు రెండు. అవి అ. మానుపడి, 2. కూతాడి. ఈ రెండు గోత్రాలు కుల కట్టుబాట్లను అధిగమించి, మానవ సంబంధాలను మంటగలిపి, కామోద్రేకంలో కళ్ళు మూసుకుపోయి చేసిన తప్పుకు ప్రతిఫలంగా భావిస్తారు.

3.3.10 ఎరుకల ఇంటిపేర్లు:

ఎరుకల వాళ్ళ ఇంటి పేర్లను బట్టి ఎవ్వరెవ్వరు అన్నదమ్ములు అవుతారో, ఎవ్వరెవ్వరు బావమరుదులు అవుతారో చెప్పవచ్చు. పూర్తిగా అవగాహన లేని వారు చెప్పలేరు. వీళ్ళ ఇంటి పేర్లు ఇలా ఉంటాయి.

పాలపర్తి, దేవకొండ, చౌట, ఓని, కావటి, తోకల, బొడ్డు, కంపా, గరికపాటి, వగిలి, బుడ్డ, యాదగిరి, పడగ, కోనేరు, దాసరి, జగన్నాదం, మానుపాటి, నల్లగొండ్ల, దేవర, భజంత్రీ, కూతాటి, కంపా, కందుల, దేవరాయ, పులిశౌరి, తిరుపతి, రాయపురం, మొగలి, బెల్లంకొండ, దేవసాని, దేవకొండ, కుర్ర, రాగి, గుత్తి, నల్లబోత్తుల...మొదలగునవి.

3.3.11 . దైవరాధన:

ఎరుకలు ప్రధానంగా ఉప్పలమ్మ, ఎల్లమ్మలను కులదేవతలుగా కొలుస్తారు. అంతేకాక పోచమ్మ, బాలమ్మ, కట్టమైసమ్మ, కనకదుర్గమ్మ, మైసమ్మ, గంగాలమ్మ, పోలేరమ్మ, మారెమ్మలను కూడా పూజిస్తారు. నేడు వీరు శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ భ్రమరాంభ, మల్లిఖార్జున స్వామి, శ్రీ అంజనేయులు స్వామి, శ్రీ భద్రాచలం శ్రీరామదాసు

మొదలగు దేవుళ్ళను పూజిస్తారు. నేడు వీళ్ళు వారి పిల్లలకు దేవుల పేర్లు కూడా పెట్టుకుంటున్నారు.

3.3.12 పండగలు:

ఎరుకల వాళ్ళు పూర్వ కాలంలో దేవుళ్ళ పండుగలు, కుల పెద్దల పండుగలు జరుపుకొనే వారు. కాని నేడు హిందూ సంప్రదాయ పండుగలను జరుపుకుంటున్నారు. వీరు ప్రధానంగా సంక్రాంతి, శివరాత్రి, దీపావళి, దసరా, ఉగాది, శ్రీరామ నవమి, వినాయక చవితి మొదలైన పండుగలను భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు.

3.3.13 ఎరుకల వృత్తులు:

ఎరుకల వృత్తులు అనేక రకాలుగా వున్నాయి. వీరు బతుకుదెరువు కోసం అనేక వృత్తులను ఆశ్రయించారు. వీరి చేతి, నుండి, ఆలోచన శక్తి నుండి కొన్ని వృత్తులు, చేతి పనులు పురుడు పోసుకున్నాయి. ఎరుకల వృత్తుల నుండి వెలువడిన వస్తువులు ప్రజలకు నిత్యావసరాలుగా మారినవి.

3.3.14 పందులు పెంపకం:

పందులు పెంపకం ఎరుకల వాళ్ళ వృత్తిగా స్థిర పడింది. తొలుత జంతువులను వేటాడి జీవించే ఎరుకల జాతి అడవుల్లో జీవించే పందులను సైతం మచ్చిక చేసుకొని పెంపుడు జంతువుగా మలుచుకున్నాడు. ఆటవిక జీవన విధానం నుండి స్థిర నివాసం ఏర్పాటు చేసుకొని, సంఘ జీవనానికి అలవాటు పడి, నాగరిక సమాజానికి చేరువైన క్రమంలో పెంపుడు జంతువుగా మలచుకొన్న పందుల్ని పోషించటం ద్వారా జీవనాధారంగా మార్చుకొన్నాడు.

'ఎరుకల జాతిలో మొండి, దేవర, పాముల, దొమ్మర, పిచ్చుకుంట్ల, మందుల, కాశ, శికారి కులాల ప్రజలు పందుల పెంపకం పైనే ఆధారపడి జీవిస్తున్నారు. పంది మానవ సమాజానికి ఎంత ఉపయోగపడిందో ఎరుకల ప్రజలకు అంతే విధంగా ఉపయోగపడింది. పల్లెలలో, మండల కేంద్రాలలో, పట్టణ శివారు ప్రాంతాలలో ప్రధానముగా ఎరుకల ప్రజలు పందులపైనే ఆధారపడి జీవిస్తున్నారు. అడవికి దూరమయిన ఎరుకల ప్రజలు మైదాన ప్రాంతానికి చేరుకున్నప్పుడు అడవిలోని జంతువులను కూడా వెంటపెట్టుకొని రావడం జరిగింది. గ్రామీణ సమాజంలో మనుషులకు ఎంతో ఉపయోగపడుతు మనుషుల మధ్యనే పుట్టి పెరుగుతున్న

జంతువులలో పంది, కుక్క, పిల్లి, కోడి, బఱ్ఱెలు, గొర్రెలు, మేకలు, ఆవులు, ఎద్దులు తదితర జంతువులు నిత్యం మన మధ్యనే వుంటాయి. మనం పెట్టే ఆహారాన్ని తిని మనకు ఎనలేని సేవలు అందిస్తున్నాయి. ఈ క్రమంలోనే పందుల పెంపకం ఎరుకల తెగ ప్రజల వృత్తి అయింది. వేలాది సంవత్సరాలుగా కొనసాగుతున్న కుల వ్యవస్థలో భాగంగా ఆస్తులకు అధికారానికి దూరం చేయబడ్డ కులాల లాగానే పందుల పెంపకం వృత్తిపై ఎరుకల ప్రజలు ఆధారపడి జీవిస్తున్నారు.''[31] అని వగలి ప్రభాకర్ పేర్కొన్నాడు.

3.3.15 ఈత దబ్బలతో బుట్టలు అల్లే విధానం:

నేడు రాష్ట్రంలో ఎవరు ఏ వృత్తిని నమ్ముకొని జీవిస్తున్నా ఆ వృత్తిపై సంపూర్ణ అధికారాలు లేవు. ఎరుకల వాళ్ళు ఈత మొలక పుట్టినప్పటి నుండి పెరిగి గిట్టే వరకు ఎరుకల సంరక్షణతోనే. ఈత బరుగు కోయడానికి ఎండాకాలం, చలికాలం చాలా అనువుగా ఉంటుంది. వర్షాకాలంలో వానలు పడడం వలన కోసిన ఈత బరుగు ఎర్రగా మారి బుట్టలు అల్లేటపుడు విరిగిపోతాయి. ఎరుకల వాళ్ళు ఈతచెట్టు మండల్ని రువ్వి, ఎండబెట్టి వాటిని నిలువుగా చీల్చి, వడబద్దలుతో అడుగు మట్టలు అల్లుతారు. వీటిని ఎక్కువుగా స్త్రీలు అల్లుతారు. ఈత వెన్న బద్దల్ని సన్నగా చీల్చి వాటిని రువ్వి అడుగు మట్టలను కావలసిన ఆకృతిలో వంచుతూ వస్తువులను అల్లుతారు. వీరు ఏ వస్తువును అల్లినా దాన్ని కొన్ని లెక్కల ప్రకారమే అడుగుమట్టకి నిలువులు పెట్టాలి. అడుగు మట్టకు వెన్న బద్దలు చేర్చినపుడు మొదట సువ్వను పొట్ట బయటకు అల్లాలి. వంపులు తిరిగిన తరువాత సువ్వను పొట్ట లోపలికి పెట్టాలి. చివరకు అంచులు మూడు చువ్వలు ఒక్కసారిగా మెలియపెడుతూ అల్లాలి. తాటిచెట్టు ఆకుల ఈనెలతో కుంకుమ బరిణెలు, కాటుక్కాయలు, బొట్టు దువ్వెనలు వేసుకొనే మూత బుట్టలు మొదలైన వస్తువులు అల్లుతారు.

'ఎరుకల వాళ్ళు సంవత్సరంలో 2 లేక 3 సార్లు గ్రామాలను వదిలిపెట్టి పిల్లా పాపలతో బియ్యం తదితర వంట సామాగ్రిని తలపై పెట్టుకొని పదులకొద్దీ కిలోమీటర్లు నడిచి ఈత చెట్టు వున్న ప్రాంతానికి తరలి వెళ్ళి, అక్కడనే గుడిసెలు వేసుకొని నెల నుండి రెండు నెలల పాటు ఈత బరుగు కోస్తారు. క్రిమి కీటకాల ద్వారా ప్రాణాపాయము వున్నను, చిమ్మ చీకటిని ఛేదిస్తూ కోడి కూతతో నిదురలేచి కొడవలికి సానెపెట్టుకొని మగవారు ఈత చెట్ల దగ్గరకు పోయి బరుగును కోస్తారు. తక్కువ సమయంలో ఎక్కువ బరుగును కోయాలని నెత్తిమీదికి ఎండరాకముందే నీడకు వెళ్ళాలని ఈత మండల యొక్క అంచుముల్లును తీసి 2 నుండి 3 మోపుల వరకు కుప్పలు వేస్తారు.

తెల్లవారి వెలుగు రేఖలు ఈత చెట్ల మీద పడుతుండగానే గుడిసె దగ్గర వున్న ఆడవాళ్ళు నెత్తిన సద్దిమూట నెత్తిన పెట్టుకొని పసిపిల్లలను వీపున కట్టుకొని ముందుగా బరుగు కోయడానికి వచ్చిన వారికి అన్నం అందించి కొడవలి చేతపట్టి గుచ్చుకొనే ముండ్లతో ఈత ముక్కలతో పోరాటం చేస్తుంది. ప్రతి ఒక్కరు బరుగు వెనుక ఎరుకల తల్లి కన్నీటి బొట్టు ఉంటుంది. మగవారు అంచు తీసిన ఈత కొమ్మలను చేతబట్టి ఒక్కొక్క కొమ్మ పట్టుకొని శెలుగుతూ ఈత బరుగును అద్దంలా తయారు చేస్తూ కుప్పలు కుప్పలుగా పడవేస్తుంది. ఈత కొమ్మలు కోసేటప్పుడు గాని, కోసిన కొమ్మలు శెలిగేటప్పుడు గాని పదునైన కొడవలితో నైపుణ్యాన్ని ప్రదర్శించాలి. లేకపోతే ఎడమచేయి తెగి క్రింద పడిపోతుంది. అలాగే కందిరీగలు, ఆకుతేళ్ళు, పాములు మొదలగు వాటి ప్రమాదాల నుండి అడుగు అడుగునా జాగ్రత్తగా చూస్తూ పని చేస్తారు. ఒక్కొక్కసారి ఆడవాళ్ళ చేతుల వ్రేళ్ళు తెగిపోయిన, కొడవలి ద్వారా బొబ్బలు వచ్చిన కాలే కడుపుతో, భవిష్యత్తుపై గంపెడు ఆశతో పనిచేస్తారు. భార్యాభర్తలు ఇద్దరు కష్టపడి ఈత బరుగును కోస్తుంటే, వాళ్ళ పిల్లలు 4 సంవత్సరాల వయస్సు నుండి 12 సంవత్సరాల వయస్సు గలవారు కోసిన ఈతబరుగును కుప్పలు వేయడానికి తల్లిదండ్రులకు సహాయపడుతారు."[32] అని వగలి ప్రభాకర్ పేర్కొన్నారు.

ఎరుకల వాళ్ళు ఈత పచ్చి బరుగును మూడు రకాలుగా (కోసి) చీల్చి, గంపలకు, తట్టలకు, బండి జల్లకు, గుమ్మాలకు ఉపయోగపడే విధంగా తయారు చేస్తారు. చీల్చిన వాటిని వడదెబ్బ, బెండు, గుండుగోలు అని పిలుస్తారు. వీరు అల్లిన గంపలు, బుట్టలు, తట్టలు మొదలైన వస్తువులు గ్రామాలలో సరైన ధర లభించక, వీరు పట్టణ ప్రాంతాలకు వలస వచ్చి, తాము తెచ్చిన గంపలు, బుట్టలు ఫుట్‌పాత్‌లపై అమ్మిన వాటికి సరైన ధర లభించక పోతుంది. ఎందుకంటే ఆధునిక పారిశ్రామిక ఉత్పత్తులైన ప్లాస్టిక్ తట్టలు, బుట్టలు, గంపలు వచ్చిన తరువాత ఈ వస్తువులకు ధర తగ్గి పోయింది.

3.3.16 వెదురు దబ్బలతో బుట్టలు అల్లే విధానం:

ఎరుకల వాళ్ళు ఈత చెట్టు దబ్బలతో పాటు వెదురు దబ్బలతో బుట్టలు, గంపలు, తట్టలు మొదలైన వస్తువులు తయారు చేసి అమ్మేవారు. 'ఈ వెదురు దబ్బలలో రెండు రకాలు వున్నవి. ఒకటి జల్ల దబ్బలు, రెండు పెద్ద దబ్బలు. ఎరుకల భాషలో వీటిని చెర్దబ్బలు అంటారు. జల్ల దబ్బలు లేత వెదురుతో తయారు చేస్తారు. జల్ల దబ్బలతో బండి జల్లలు, గాదెలు మొదలైన పెద్ద పరికరాలు తయారు చేయుటకు

ఉపయోగిస్తారు. జల్ల దబ్బలు పలచగా ఉంటాయి. పెద్ద దబ్బలు లావుగా దృఢంగా వుంటాయి. ఈ వెదురు దబ్బలను కోయటానికి వాడే పనిముట్లు పెద్ద కత్తి, చూర కత్తి. వీరు పెద్ద కత్తిని ఎరుకల భాషలో "కొల్లి" అంటారు.

వెదురు దబ్బల మీద ఆధారపడి జీవిస్తున్న ఎరుకల ప్రజలు ప్రకాశం జిల్లాలోని గిద్దలూరు, యర్రగొండపాలెం, దోర్నాల, దిగువమెట్ట, కనిగిరి, మార్కాపురం మొదలైన ప్రాంతాల ఎరుకల ప్రజలు వెదురు దబ్బల వృత్తిపై ఆధారపడి జీవిస్తారు. అంతేకాకుండా గుంటూరు జిల్లాలోని మాచర్ల, దుపాడు, దుర్గి, వెలుదుర్తి, రేపల్లె, నిజాంపట్నం, కారంపూడి, మొదలైన ప్రాంతాలలో నివసిస్తున్న ఎరుకల వాళ్ళు ఈ వెదురు దబ్బల మీద ఆధారపడి జీవిస్తున్నారు.

3.3.17 ఎరుకల "సోదె" ప్రాముఖ్యత:

ఎరుకల వారికి 'సోదె' ఎనలేని కీర్తిని తెచ్చి పెట్టింది. 'ఎరుక' చెప్పడం అనేదు ఎరుకల తెగ ప్రత్యేకతను ఇచ్చింది. 'సోదె'కి మరియొక పేరు "గద్దె". 'సోదె' అనే తెలుగు పదాన్ని ఎరుకల భాషలో "కోరో" లేక "కోరతి" అంటారు. సోదెను ఎరుకల స్త్రీలు మాత్రమే చెబుతారు. పురుషులు చెప్పరు. సోదె చెప్పే స్త్రీలను మన ఆంధ్రప్రదేశ్‌లో "ఎరుకలసాని" అని కర్ణాటక లో "కురవంజి" అని అంటారు. ఎరుకల వాళ్ళు కుటుంబ పోషణ కోసం సోదెను అనాదిగా వృత్తి ధర్మంగా స్వీకరించారు.

సోదె చెప్పడానికి బయలుదేరేటప్పుడు ముస్తాబు అయిన తీరు, తన వెంబడి తీసుకొను వెళ్ళు పరికరాలను బట్టి చూస్తే ఆమె 'ఎరుకల సాని' అని చెప్పకనే తెలియజేస్తుంది. చూచేవారు ఆమెను సులభముగా గుర్తించగలరు. పైగా ఆమె తల మీద 'సోదె' బుట్టను పెట్టుకొని ఊరూరా...ఇల్లుల్లూ.. తిరుగుతూ...

'సోది సబుతానమ్మా సోది సెబుతాను...
మనస్సుతోని మాట సెబుతాను తల్లీ...
ఉన్నవి ఉన్నట్లు సెబుతాను...
లేనివి లేనట్లు సెబుతాను తల్లీ...
నీ ఎదలో ఏవుందో తెలుసుకొని మూడు సేరులు బియ్యం,
మూడు పావలాలు అక్కడ పెట్టు తల్లీ..
అంబ పలుకు జగదంబ పలుకు
బెజవాడ కనకదుర్గమ్మ పలుకు

కంచి కామాచ్ఛమ్మా పలుకు
నానోట నిలిచి నా వాక్కునే నిలిచి
సత్తెమే పలికించవే తల్లీ....

అని పిలుస్తూ తమ శక్తి దేవతలను పేరు పేరున పిలిచి ప్రార్థిస్తుంది. ఈ సోదే చెప్పేటప్పుడు స్త్రీ దేవతలే కాక పురుష దేవతలను కూడా ప్రార్థిస్తారు. ఈ సోదె ప్రార్థన వలన సోదె చెప్పే స్త్రీ వాక్ చాతుర్యాన్ని, మనోధైర్యాన్ని పొందుతారు. సోదె చెప్పించుకొని వారికి జరగబోయేవి, జరిగినవి చెప్పడం వలన వారు సంతోషపడతారు.

సోదె చెప్పినందుకు పారితోషికము ధాన్యరూపములోనే తీసుకుంటారు గాని డబ్బు రూపంలో తీసుకోరు. వారు ఇచ్చే ధాన్యాన్ని బట్టి మూడు సోలల గిద్ద అని, అయిదు సోలల గిద్ద అని రెండు విధాలుగా అంటారు. సాధారణంగా మనుషులకు గాని, పశువులకు గాని వ్యాధి సోకినపుడు, ఏదైనా వస్తువు పోయినపుడు, అంతుబట్టని ఇబ్బందిలో కూరుకుపోయినపుడు సోదె అడగడము జరుగుతుంది.

ఆ సోదె విద్యలో ప్రవేశ పెటుటకు ఎరుకల ఆడపిల్ల ప్రథమ రజస్వల అయిన తరువాత సాధకురాలి కనులకు గంతలు కట్టి వరి అన్నములో పెసరపప్పు, నల్లకోడి, నల్లపంది, నల్లమేక పచ్చి రక్తము కలిపి ముద్దలు తిని ఆమె వాంతి చేసికొనినచో ఆమె మంచి సోదె కత్తె కాగలదని సూచనగా గ్రహించేవారు. ఈ విషయం E. Thurston, గారి Cast and Tribes లో విరించబడి ఉన్నది. ఈ పద్ధతి ఎక్కడా కనుపించుట లేదు.

3.3.18 వెంట్రుకల వ్యాపారం:

ఎరుకల వాళ్ళు వెంట్రుకల వ్యాపారం కూడా చేస్తుంటారు. ‘‘పూర్వకాలంలో పందులను బలంగా తయారయ్యే వరకు పెంచేవారు. వాటిని కాల్చేటపుడు వెన్ను పై వున్న పొడవాటి వెంట్రుకలను పీకి భద్రపరిచేవారు. వీళ్ళు ఉడతలను, ముంగిసలను, ఎంటవలను వేటాడి తింటారు. ఒత్తుగా, పొడవాటి వెంట్రుకలు వుంటాయి. పంది వెంట్రుకలతో గోడలకు పెయింట్ వేసే బ్రష్ లను, బూట్లు పాలిష్ బ్రష్ లను తయారు చేస్తారు. ఉడత, ముంగిస, ఎంటవ వెంట్రుకలతో కూడా పెయింటింగ్ వేసే బ్రష్‌లు తయారు చేస్తారు. నేటికి కూడా అనేక బ్రష్‌లు వీటి వెంట్రుకలతోనే తయారు అవుతున్నాయి. ఈ కారణాల వలన ఈ వెంట్రుకలకు మంచి గిరాకీ వుంది.’’[33] అని పాలపర్తి వీరయ్య పేర్కొన్నారు.

స్త్రీలు తలలు దువ్వుకొన్నపుడు ఊడిపోయిన వెంట్రుకలతో సవరాలు కడతారు. నేటికి ఆధునిక కాలంలో కూడా ప్రసిద్ధ దేవాలయాలలో మొక్కుబడిగా వచ్చిన తలనీలాలను కాంట్రాక్టు పద్ధతిలో కొనుగోలు చేసి ఎంతోమంది ఎరుకల వాళ్ళు వ్యాపారాలు చేస్తున్నారు.

3.3.19 ఉప్పు అమ్మకం:

మైదాన తీర ప్రాంతాలలో నివసించే కొంతమంది ఎరుకల వాళ్ళు ఉప్పు అమ్ముకొని జీవిస్తున్నారు. కొంతమంది ఎరుకల వాళ్ళకి గాడిదలు ఉండేవి. సంఘజీవనానికి అలవాటుపడిన తరువాత ఉప్పు గోతాలను గాడిదలపై వ్రేలాడదీసి గ్రామాల వెంట తిరిగి కళ్ళు ఉప్పు అమ్మేవారు. ఈ వ్యాపారం చేసేవాళ్ళను కూడా ఒక ప్రత్యేక తెగగా భావించటం జరిగింది. ఉప్పు అమ్మటం ఆయా ప్రాంతాల ఎరుకల వారి వ్యాపారమే గాని కుల వృత్తి మాత్రం కాదు. దీనిని కూడా అనేక మంది పరిశోధకులు ఉప్పు అమ్మకం ఎరుకల వృత్తిగా పేర్కొనటం జరిగింది. ఉప్పు వ్యాపారం చేయటం వలన వీరిని ఎరుకల వారిలో ఒక తెగగా భావిస్తున్నారు.

3.3.20 ఎరుకల వ్యాపారాలు:

ఎరుకల వాళ్ళు అడవుల్లో జీవిస్తున్న కాలంలో అడవిలో దొరికె కరివేపాకును, దాని సుగుణాలను తెలుసుకొని దానిని దైనందిన ఆహారంగా వాడటం మొదలు పెట్టారు. వీళ్ళు సంఘజీవనానికి అలవాటు పడిన తరువాత ఆ కరివేపాకును గ్రామాల వెంట తిరిగి అమ్మకాలు జరుపుచున్నారు. కరివేపాకు అమ్మటం అనేది వారి వృత్తి కాదు. సంఘజీవనానికి ఆర్థిక స్థోమత కలిగించే ఒక వ్యాపారం మాత్రమే. కాని కాలక్రమంలో ఈ వ్యాపారం చేసేవారు ఎరుకల వారిలో ఒక ప్రత్యేక తెగగా గుర్తింపు పొందారు. నేటికి కరివేపాకు అమ్మేవారు ఒక వర్గంగా భావింపబడుతున్నారు.

3.3.21 ఉప కులాలు (వృత్తి పరంగా):

ఎరుకల వాళ్ళు ఆటవిక జీవితం కొనసాగినంతకాలం ఒకే జాతిగా ఉండి, సమిష్టి జీవన విధానం కొనసాగించారు. వీరు అడవి జంతువులను, పక్షులను, ఉడతలు, చేపలు, పిల్లలు మొదలగు వాటిని వేటాడి అందరు కలిసి పంచుకొని తినేవారు. సంఘజీవనానికి అలవాటుపడి నాగరికతను పొందిన తరువాత అవసరాలను అంచనా

వేసి జీవించవలసిన అవసరం ఏర్పడింది. ఈ నేపథ్యంలో అనేక రకాల వ్యాపారాలను చేయటం ప్రారంభించారు. వీరు చేసే వృత్తులను, ఆహార అలవాట్లను బట్టి ఈ క్రింది విధంగా విభజించవచ్చు.

3.3.22 కరివేపాకు ఎరుకలు:

అడవులలో జీవించే కాలం నుండి నేటి నాగరికత సమాజంలో కూడా చాలామంది ఎరుకల వాళ్ళు ''కరివేపాకు''ను అమ్మిన వచ్చిన డబ్బుతో తమ కుటుంబాలను పోషించుకుంటున్నారు. కనుక ఈ వ్యాపారం చేసేవారిని ''కరివేపాకు'' ఎరుకల వారని అంటారు. వీరిని ఒక ప్రత్యేక ఉప తెగగా భావించడం జరుగుతుంది.

3.3.23 ఉప్పు ఎరుకలు:

మైదాన, సముద్రతీర ప్రాంతాలలో నివసించే ఎరుకల వాళ్ళు సముద్ర తీరంలో పండిన ఉప్పును గోనె సంచులలో నింపి గాడిదలపై ఇంటికి తీసుకువచ్చి, గ్రామ గ్రామాలకు తిరిగి ఉప్పును అమ్మేవారు. అందువల్ల వీరిని ''ఉప్పు ఎరుకల'' అని అంటారు. వీరిని కూడా ఎరుకల తెగలో ఒక ఉపకులంగా భావిస్తారు.

3.3.24 చువ్వ ఎరుకలు:

అడవులలో దొరికే ఈత చెట్టు చువ్వలను ఉపయోగించి బుట్టలు, గంపలు, జల్లలు, శిబ్బెలు, ఇంటికి కావలసిన వస్తువులు, చాపలు మొదలైన వాటిని తయారు చేసి గ్రామాలలో, మార్కెట్‌లలో అమ్మేవారు. అందువల్ల వీరిని 'చువ్వ ఎరుకల' అని అంటారు.

3.3.25 దబ్బ ఎరుకలు:

అడవులలో దొరికె వెదురు దబ్బలను చీల్చి వాటిని వాటిని వాగులో నానబెట్టి గంపలు, తట్టలు, బుట్టలు, వ్యవసాయానికి ఉపయోగించే పెద్ద గంపలను మొదలగు వాటిని తయారు చేసి వాటిని అమ్మి జీవనం కొనసాగించేవారు. కనుక వీరిని ''దబ్బ ఎరుకల'' అని అంటారు.

3.3.26 కుంచపురి ఎరుకలు:

వీరు ముఖ్యంగా బతుకు దెరువు కోసం నేతపని మరియు దువ్వెనలు, బూజుకర్రలు, చీపుర్లు, వెంట్రుకలతో తయారు చేసే సవరాలు, మార్కెట్ బంతిపూలు, కూలి పని మొదలగు వాటిని తయారు చేసి అమ్మి వచ్చిన వాటితో జీవనం కొనసాగించేవారు. అందువల్ల వీరిని "కుంచపురి ఎరుకలు" అని అంటారు.

3.3.27 పరిగ ముగ్గుల ఎరుకలు:

వీరు ముఖ్యంగా జోతిష్యం చెప్పి తద్వారా వచ్చే డబ్బుతో జీవనం కొనసాగించేవారు. కనుక వీరిని "పరిగ ముగ్గుల ఎరుకలు" అని అంటారు.

3.3.28 ఊరు ఎరుకలు:

వీరు ముఖ్యంగా గ్రామల బయట స్థిర నివాసం ఏర్పాటు చేసుకొని పందులను, బాతులను, వ్యవసాయం మొదలగు వాటిని పోషించుకుంటూ జీవనం కొనసాగించేవారు. కనుక వీరిని "ఊరు ఎరుకలు" అని అంటారు.

3.3.29 కావలి ఎరుకలు:

వీరు ముఖ్యంగా భూస్వాముల పొలాలలో కాపలాగా ఉంటూ, భూస్వాముల ఇంట్లో కూలీగా ఉంటూ జీవనం కొనసాగించేవారు. అందువల్ల వీరిని "కావలి ఎరుకలు" అని అంటారు.

3.3.30 కూటు ఎరుకలు:

వీరు ప్రధానంగా గ్రామ గ్రామాలను తిరుగుతూ పచ్చబొట్లు వేస్తూ జీవనం కొనసాగించేవారు. కనుక వీరిని "కూటు ఎరుకలు" అని అంటారు

3.3.31 నార ఎరుకలు:

వీరు ముఖ్యంగా నారతో వ్యవసాయానికి సంబంధించిన తాళ్ళు, పగ్గం, పశు వులను కట్టడానికి తాళ్ళు, నారతో మోకులు మొదలైన వ్యవసాయ సంబంధమైన పనులు తయారు చేస్తూ జీవనం కొనసాగించేవారు. కనుక వీరిని "నార ఎరుకలు" అని అంటారు.

3.3.32 పెద్దెటి ఎరుకలు:

వీరు ముఖ్యంగా సరుకులు మోసే పశువులతో ఒక చోట నుండి మరొక చోటుకు తీసుకుని పోయేవారు. అలా వచ్చిన డబ్బుతో జీవనం కొనసాగించేవారు. అందువల్ల వీరిని ''పెద్దెటి ఎరుకలు'' అని అంటారు.

3.5.33 ఆహారం:

ఎరుకల వాళ్ళ ఆహారపు అలవాట్లు కొంత భిన్నంగా ఉంటాయి. ఎందుకంటే వీరు పుట్టుక నుండి జంతువులను, పక్షులను, పీతలను, చేపలను, ఉడతలను, కుందేళ్ళను, ముంగిసలను, అడవి పందులను, పిల్లులను వేటాడి మాంసాన్ని బాగా కాల్చి ఆహారంగా తీసుకుంటారు. వీళ్ళు వేట ఆడడంలో నేర్పులు. వేటాడి సంపాదించిన మాంసాన్ని సమిష్టిగా పంచుకొని తింటారు.

3.3.34 భాష:

ఎరుకల వాళ్ళకి ఒక ప్రత్యేకమైన (సొంత) భాష ఉంది. వీళ్ళు తమ భాషను ''కుర్రువాత'' లేక ''కులవాత'' అని అంటారు. 'వాత' అంటే మాట లేక 'భాష' అని అర్థం. కుర్రువాత అంటే కుర్రుభాష అని అర్థం. ఇది 'తమిళ గ్రామ్యం'. ఈ బాష తమిళము, కన్నడము, తెలుగు కలగలిపిన ఒక తరహా భాష. 'ప్రాంతాన్ని బట్టి భాషలో కొద్ది మార్పులు ఉండడం సహజం. ఒకే భాషా రాష్ట్రములోనే ప్రాంత బేధాన్ని దాటి వేరే భాషా రాష్ట్రములో ప్రవేశంచినపుడు మార్పులు ఎక్కువగా ఉండుటకు ఆస్కారమున్నది. తెలుగు ప్రాంత భాషలో తెలుగు పదాలు, కర్నాటక ప్రాంతంలో కన్నడ భాష పదాలు ఈ భాషలో ఎక్కువగా చోటు చేసుకొనుట సహజము.

ఎరుకల భాష ప్రధానంగా ''ద్రవిడియన్ భాషా కుటుంబము'' నకు చెందినది అని భాషా పరిశోధకుల అభిప్రాయము.

3.3.35 ఎరుకుల పంచాయితీలు, తీర్పులు:

ఎరుకల వాళ్ళ పంచాయితీలు చాలా కఠినంగా ఉంటాయి. స్త్రీల విషయంలో కఠినమైన కుల కట్టుబాట్లు ఉంటాయి. కుటుంబ పోషణలో స్త్రీల బాధ్యత ఎక్కువగా ఉంటుంది. కుటుంబ పోషణలో స్త్రీల పాత్ర ఎక్కువ కనుక పురుషుడు ఎన్ని వివాహాలైనా చేసుకొనేవాడు. వీరిలో బహు భార్యత్వం ఉంది. భర్త మాత్రం తన భార్య పవిత్రంగా ఉండాలని ఆశిస్తూ కులం కట్టుబాట్లను అమలు పరుస్తుంటాడు.

భార్య ఇష్టపూర్వకంగా కాని బలవంతంగా కాని మానభంగం పొందితే లేదా పురుషుడు తన భార్యను తీసుకుపోయినా అందుకు బాధ్యుడైన వాడిని పట్టుకొచ్చి పెద్దల సమక్షంలో నిలబెడతారు. ఆ వ్యకి దొరకకపోతే అతని తల్లిదండ్రులను లేదా అన్నదమ్ములను నిర్బధించి నిందితుడ్ని పిలిపిస్తారు. స్త్రీ, పురుషులను ఇద్దర్నీ ఒకచోట కూర్చోబెట్టి కులకట్టుబాట్లు, సంప్రదాయాల ప్రకారం గోత్రికులను పిలిచి విచారణ మొదలుపెట్టి రంకును ధ్రువీకరిస్తారు.

"పంచాయితీ తీర్మానానికి పెద్దలు అంగీకారం తెలిపినందున కుల పెద్ద తన పైపంచను చాపపై పరుస్తాడు. ముందుగా నేరం మోపినది ఫిర్యాది కనుక పంచాయితీ తీర్పునకు ఆమోదం తెలిపినట్లు "ఒక మాడ" కులం ఖర్చు కింద కొంత నగదు, కులం చూచినట్లు ఒక 'కాణి' వేయిస్తారు. ఈ విధంగా నేరస్తునితో కూడా వేయిస్తారు. ఈ నగదు మొత్తాన్ని మూటకట్టి భజాన వేసుకొని పెద్దలందరు కలిసి కల్లు దుకాణానికి వెళ్ళి కల్లు గాని, సారాయి గాని త్రాగుతారు. పెద్దలందరు విడివిడిగా కూర్చొని కుల కట్టుబాట్ల ప్రకారం నేరస్తునికి ఎంత తప్పు వేయాలి లేదా తప్పు చేసిన స్త్రీని తన భర్త వదిలి వేస్తే, నేరస్తుడు ఆ స్త్రీని కొనుక్కోదటచుకొంటే అపుడు ఎలాంటి తీర్పు చెప్పాలి అనే విషయాలను ముందుగానే చర్చించు కొని తిరిగి పంచాయితీకి వస్తారు. పంచాయితీ పెద్దలు ముందుగా ఫిర్యాదిని పిలుస్తారు. నీ భార్యతో ముద్దాయి అక్రమ సంబంధం పెట్టుకున్నాడు కనుక నీ భార్య మానభంగం పొందింది, ఆ కారణం చేత నీ భార్య రంకు(తప్పు) మరియు దీనికంతటికి అయిన ఖర్చు ఇప్పిస్తాం వాటిని తీసుకొని నీ భార్య తప్పును క్షమించి ఆమెను ఏలుకుంటావా లేదా ఆవిడను వదులుకుంటావా! అని ప్రశ్నిస్తారు. ఏలుకోవటానికి ఫిర్యాది కుటుంబీకులు ఒప్పుకోరు. కాని ఫిర్యాది మాటకు విలువిస్తారు. ఫిర్యాది ఆమెను వదిలివేస్తే మరలా ఇంకొక స్త్రీని వెదికి పెళ్ళి చేసుకొవాలి. అంతే కాక మరలా కాలం మారిన (రెండవ వివాహం) స్త్రీని పెళ్ళి చేసుకొవాలి. అప్పుడు పెద్దలు ఇచ్చే తీర్పును తీసుకొని తన భార్యను ఏలుకుంటానని గాని లేక భార్యను వదులుకుంటానని గాని చెప్పవచ్చును.

ముద్దాయిని కూడా పిలిచి, పరాయి స్త్రీతో అక్రమ సంబంధం పెట్టుకున్నావు కాబట్టి అక్రమ సంబంధాన్ని సక్రమ సంబంధం చేసుకుంటావా అని అడుగుతారు. ఫిర్యాది వదులుకుంటానని చెప్పినప్పుడు ఆ స్త్రీని ముద్దాయి ఏలుకుంటానని చెప్పటానికి అవకాశాలు ఉంటాయి. ఆమెను ఏలుకోకపోతే మానభంగం చేసినందుకు తప్పు (రంకు) మరిము ఖర్చులు ఇచ్చి అతని భార్యను అతనికి అప్పగించి మరొకసారి తప్పు చేయనని పెద్దలకు మాటనిచ్చి వెళతావా? అని ప్రశ్నిస్తారు.

మూడవ వ్యక్తిగా తప్పు చేసిన స్త్రీని పెద్దలు పిలిచి నీవు పరాయి పురుషునితో తప్పు చేసావు కనుక నీవు క్షమాపణ చెప్పి నీ భర్త దగ్గరకు పోతావా? లేక చేసిన తప్పు ఎటూ చేసావు కనుక తప్పుకే కట్టుబడి ఇతని వద్దకే పోతావా? అని ప్రశ్నిస్తారు. ఆ స్త్రీ తన భర్త కావాలని గాని, ప్రేమించిన వాడితోనే ఉంటానని గాని చెప్పవచ్చు. ఈ విధంగా ముగ్గురి అభిప్రాయాలను విడివిడిగా అడిగి తెలుసుకొని వారి ఇష్టాలను బట్టి పెద్దలు తీర్పు ప్రకటిస్తారు.''[34] అని పాలపర్తి వీరయ్య పేర్కొన్నారు.

3.3.36 నూనె కుండలో చేయి పెట్టి చేసే ప్రమాణం:

''ఈ ప్రమాణానికి కావలసిన ఏర్పాట్లన్ని ఫిర్యాదే చేసుకోవాలి. ఫిర్యాది కొత్త కుండను కొని తెస్తాడు. 'కుండలో నూనె పోయడానికి ఐదు సోలలు నూనెను తెస్తాడు. నిర్ణయించిన ప్రకారం ఆయా దేవాలయం (శివాలయం) ముందు తొమ్మిది మంది కుల పెద్దలు, ఫిర్యాది, ముద్దాయి, వారి వారి బంధువులు దీనిని చూడాలనుకొనే ఇతర కులస్తులు అందరూ ఉదయం కెల్లా చేరుకుంటారు. శివాలయం ప్రాంగణంలో రాళ్ళతో పొయ్యి పెట్టి నూనె బాగా తెర్లే వరకు బాగా కాగబెడతారు. ముద్దాయి దేవాలయ కోనేరులో తలార మునిగి దేవాలయం చూట్టూ మూడుసార్లు ప్రదక్షిణ చేసి గుడిలోపల ముడుచుకొని కూర్చొంటాడు. కుండలో నూనె తెర్లుచున్నప్పుడు ముద్దాయిని పిలుస్తారు. ముద్దాయి పరుగుతో వచ్చి కుడిచేతి చూపుడువేలు, మధ్యవేలు, ఉంగరపు వేలు కలిపి మధ్య కనుపు వరకు క్షణకాలం పాటు నూనెలో ముంచి ఆ చెతిని ప్రజలపై విదిలిస్తాడు. వెంటనే ముద్దాయి తరపువారు అతని చేతివేళ్ళను కాటను గుడ్డతో చుట్టివేస్తారు. కొద్ది సమయం తరువాత ముద్దాయిని పిలిచి గుడ్డను తొలగించి అతని వేళ్ళను కాలినది లేనిది నిర్ధారిస్తారు. బొబ్బలు ఎక్కిన కూడా చేయి కాలినట్లుగానే భావిస్తారు. ముద్దాయి చేతివేళ్ళు నూనెలో పెట్టకముందు ఎరుకల వారి నమ్మకానికి సంబంధించి న్యాయ నిర్ణయం ఒకటి వుంది. అది... కుండలో నూనె తెర్లుతూ ఉండగా ఆ నూనెలో ఐదు తమలపాకుల్ని వేస్తారు. తమలపాకు నూనె లో మాడి పోకుండా వుండి అరిశెలు కాలిన వాసన గాని, నేతి వాసన గాని వస్తే నేరస్తుడు గెలిచినట్లు, తమలపాకు వేసిన వెంటనే పై వాసనలు రాకుండి నల్లగా బొగ్గులా కలి మాడిపోతే నేరస్తుడు ఓడిపోయినట్లుగా నిర్ధారిస్తారు. అప్పుడయినా ఫిర్యాది, ముద్దాయిలు తీర్పును అంగీకరిస్తే ఆ ప్రమాణాన్ని రద్దు చేస్తారు. లేదంటే అగ్ని ప్రమాణం జరుగుతుంది.''[35] అని పాలపర్తి వీరయ్య పేర్కొన్నారు.

నూనెలో చేయి పెట్టిన తరువాత పెద్దల పరిశీలనలో చేయి కాలినట్లు నిర్ధారిస్తే ముద్దాయి తప్పు జరిగినట్లు నిర్ణయిస్తారు. చేయి కాలకుంగా మామూలుగానే వుంటే ముద్దాయిని నిరపరాధిగా నిర్ణయించి, ఫిర్యాదినే అనవసరంగా అతని మీద నేరారోపణ చేసి అతనిని ఇబ్బందులు పెట్టి రచ్చకీడ్చినట్లు నిర్ణయిస్తారు. ఈ వాజ్యంలో ముద్దాయి చేయి కాలితే అతను ఓడినట్లు కాబట్టి కులపెద్ద వద్ద మూటకట్టి ఉంచిన నగదు మొత్తం ఫిర్యాదికి ఇస్తారు. ముద్దాయి నుండి పంచాయితీ ఖర్చులు ఫిర్యాది పెట్టిన ఖర్చులు, ఇవ్వవలసిన మొత్తం లెక్క కట్టి ఫిర్యాదికి ఇప్పిస్తారు. ముద్దాయికి చేయికాలకుండా ఉంటే ఈ నగదు మొత్తాన్ని ఫిర్యాది నుండి ముద్దాయికి ఇప్పిస్తారు.

3.3.37 గడ్డ పలుగు ప్రమాణం:

''ఎరుకల వాళ్ళు తమ కుల కట్టుబాట్లు, ఆచారాల ప్రకారం నేరాన్ని నిరూపించుకోవడానికి అమలుపరిచే ప్రమాణం 'గడ్డపార ప్రమాణం'. 'ఫిర్యాది, ముద్దాయిలు గడ్డ పలుగు ప్రమాణానికి అంగీకరిస్తే దానిని అమలుపరుస్తారు. ఈ ప్రమాణానికి కూడా ఫిర్యాదినే అన్ని ఏర్పాట్లు చేయాలి. ఈ ప్రమాణానికి 9 జానల గడ్డ పలుగును, 900 పిడకలతో లేదా 5 జానల గడ్డ పలుగును 500 పిడకలతో కాలుస్తారు. ఫిర్యాది దేవాలయ ప్రాంగణంలో వున్న కోనేరులో మునిగి గుడిచుట్టూ ప్రదక్షిణలు చేసి 9 జానల గడ్డపలుగు అయితే 10 జానలు పొడవు లేదా 5 జానల పలుగు అయితే 6 జానల పొడవు పిడకల్ని పేర్చి దానిపై గడ్డపలుగును పెట్టి దానిపై రెండు వరసలు పిడకలు పేర్చుతారు. పిడకలు అన్నీ కాలిపోయి గడ్డపలుగు ఎర్రగా నిప్పు కొరివిలాగా మండుతుంటుంది. ముద్దాయి తలస్నానం చేసి తడి బట్టలతో గుడిలో కూర్చుని ఉంటాడు. అప్పుడు ముద్దాయిని పిలుస్తారు. ముద్దాయి దేవుడికి నమస్కరించి రెండు చేతులతో పలుగు ఎత్తి అవతల పారేస్తాడు. ముద్దాయి బంధువులు వెంటనే గుడ్డను చుట్టి కూర్చోబెడతారు. కొంత సమయం తరువాత పెద్దలంతా కలిసి గుడ్డను తొలగించి చేతులను పరిక్షిస్తారు. చేతులు కాలితే ముద్దాయిపై అభియోగం వాస్తవం. కాలకపోతే ఫిర్యాది తప్పుగా నేరం మోపినట్లు వాజ్యంలో గెలిచిన వారికి నూనె కుండ ప్రమాణంలో మాదిరిగానే నగదును గెలిచిన వారికి ఇస్తారు. ఈ కార్యక్రమం ముగిసిన తర్వాత వ్యక్తి పెద్దలందరికి కల్లు పోస్తాడు. పందిపిల్లను కోసుకుని అందరూ వాటాలు వేసుకుంటారు. ఈ విధమైన అగ్ని ప్రమాణాలు ఈ క్రింది విషయాలలో అమలు పరుస్తారు. 1. స్త్రీ విషయంలో అక్రమ సంబంధం గురించి, 2. అరువు ఇచ్చినప్పుడు

వచ్చే వాజ్యం, 3. దొంగతనం మోపినపుడు వచ్చే వాజ్యం. ఇలాంటి కఠినమైన సత్య నిరూపణలు వున్నాయి. కనుకనే ఎరుకల వారు చాలా నిజాయితీగా ఉంటారు. తప్పు చేసిన వారు ముందుగానే అంగీకరించి ఆ తప్పును అంగీకరిస్తారు.''[36] అని పాలపర్తి వీరయ్య పేర్కొన్నారు.

ఎరుకల వారి కుల పంచాయితీ చాలా కఠినంగా ఉంటాయి. ఈ పంచాయితీ పరిష్కారానికి ఐదుగురు సభ్యులు గల ఒక ''బెరో మనుసమ'' అనే కుల పంచాయితీ వ్యవస్థ పని చేస్తుంది. దీనికి ముఖ్య అధికారాలు వుంటాయి. దొంగతనాలు, రుణాలు, వ్యభిచార ఆరోపణలు, భూమి తగాదాలు, ఆస్తి వివాదాలు మొదలగు విషయాలను ''బెరో మనుసమ'' అనే వ్యవస్థ పరిష్కరిస్తుంది.

3.3.38 ఎరుకల నమ్మకాలు:

ఎరుకల వాళ్ళకు మూఢ పమ్మకాలపై విశ్వాసం ఎక్కువగా ఉంటుంది. వీళ్ళకు దేవతల పట్ల, దెయ్యాల పట్ల, చెట్లు, చేమలు పట్ల అమితమైన మూఢ నమ్మకాలు ఉంటాయి. చనిపోయిన వారు దెయ్యాలయి తిరుగుతారని నమ్ముతారు. పంచ భూతాల పట్ల విశ్వాసం కలిగి ఉంటారు. ఎరుకల స్త్రీలు చెప్పే ''సోదె''లో భూత, భవిష్యత్, వర్తమానాల గురించి చెబుతారు. ఎరుకల వాళ్ళు పంది, పిల్లి మాంసాలను ఆహారంగా తీసుకుంటారు. ఈ రెండింటి దగ్గర దయ్యాలు ఉంటాయని నమ్ముతారు. నేడు ఆధునికత వలన మూఢ నమ్మకాలకు దూరమవుతున్నారు.

3.4. చెంచుల పుట్టుపూర్వోత్తరాలు: విభిన్న అంశాలు

"ఆదివాసీ పుట్టుపూర్వోత్తరాలు గురించి, చరిత్ర రచనల కంటే ఎక్కు వృత్తి పురాణాలే వివరిస్తున్నాయి. ఎడ్గాల్ థర్‌స్టన్ 1909లో రాసిన 'దక్షిణ భారతదేశ చరిత్ర కులాలు, జాతులు' గ్రంథంలోను, మెకంజీ రాసిన కైఫియతుల్లోనూ, 'చెంచులు' మైదానప్రాంతాలకు వలస వచ్చిన తీరునే వివరించాయి. గిరికి ఆశ్రిత కులమైన తోటి కళాకారులు చెప్పే 'పద్మనాయకి పురాణం'లో చెంచుల కులోత్పత్తి గాథొకటి కనిపిస్తుంది. లక్ష్మీదేవి నాయక పోడు కులానికి మూలకర్తగా అవతరించింది. అయిదుగురు పద్మనాయకుల జన్మకు కారణమవుతుంది. పెరిగి, పెద్దవారైన తర్వాత పెద్దవాడు పద్మనాయకుడు, తన తమ్ముడు భీమా నాయకుడు సంస్కృతి మరిచి, పందిమాంసం, తిన్నాడనే నెపంతో ఆయన్ని 'రాచకోయకమ్మ' ని శపిస్తాడు. కుందేలు మాంసం తిన్నందుకు రెండో తమ్ముడు సూర్యనాయకుణ్ని 'చెంచువాడివి' కమ్మని శపించాడు.

ఈ సూర్యనాయకుని సంతతి వారైన ఈ చెంచులలో ఆరు తెగలు ఉన్నాయి. 1. అడవి చెంచులు 2. దేవ చెంచులు 3. ఊర చెంచులు 4. కృష్ణ చెంచులు 5. బొంత చెంచులు

చెంచుజాతి ఆదిభిక్షువై శ్రీశైలం మల్లన్న చెంచుల పూర్వీకుడైన బంగారు కుక్కే నేటి మల్లన్నలనే జాతివారు. చెంచులకి మూలపురుషుడు మల్లన్నని గూర్చి చెప్పే ఓ పురాణగాథ ప్రచారంలో ఉంది. ఆదిభిక్షువే శ్రీశైల మల్లన్న. ఆయన ముఖ్య వృత్తి వేట. కుక్కల సహాయంతో వేటాడం వల్ల ఆయనది క్కు వేటయింది. చెంచులు ఒక బంగారు కుక్కని తమ పూర్వీకునిగా చెప్పుకుంటారు. కాలభైరవుని తోనే ఆదిభిక్షువు మల్లన్న ఆహారాన్ని సేకరించుకునేవాడు. ఆయన ఫినాకధ్వని సారంగపాణి అగ్నిని ఆయుధంగా చేసుకున్న ఆదిమానవుడు. ఆది మానవులు జీవన విధానానికి ప్రతీకగా శ్రీశైలం నిలిచాడు. అందుకే చెంచులకు ఆయన ఆరాధ్యదైవమైనాడు. నరసింహుడు చెంచుజాతికి అల్లుడై చెంచులక్ష్మిని వివాహమాడాడు."[37] అని ననుమాసస్వామి వృత్తి పురాణంలో పేర్కొన్నారు.

మన రాష్ట్రంలో చెంచులు ప్రధానంగా ప్రకాశం, కర్నూలు, గుంటూరు, మహబూబ్‌నగర్ జిల్లాలలో విస్తరించి వున్నారు. వీళ్ళు దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలో వేల సంవత్సరాలుగా నివసిస్తున్నారు. వీళ్ళు పూర్తిగా ఆదివాసీలు. చెంచు

తెగ ప్రాచీన సంచార తెగలలో ఒకటి. నల్లమల అటవీ ప్రాంతంలోనే కొండలు, గుట్టలు వీళ్ళ నివాస స్థలాలు. నల్లమలలో నివసించే చెంచు వారిని నాలుగు రకాలుగా విభజించవచ్చు.

3.4.1 చెంచుల రకాలు:

1. అడవి చెంచు
2. దేవ చెంచు
3. బొంత చెంచు
4. కృష్ణ చెంచు

వీరిలో అడవి చెంచులు, దేవ చెంచులు నల్లమల అడవులలో నివసిస్తారు. బొంత చెంచులు, కృష్ణ చెంచులు మైదాన ప్రాంతాలలో నివసిస్తున్నారు. బొంత చెంచులు మాట్లాడే భాషను 'బొంతకోర్' అని, దీనిని 'బొంతక్' అని అంటారు. ఈ 'బొంతక్' కాలక్రమేణా ఇది 'బొంత' అయింది. వీళ్ళు పాత దుస్తులను కలిపి కట్టుకునేవారు. ఆడవాళ్ళు చెంచు గేయాలను పాడుకుంటూ గృహోపకరణ వస్తువులను, వెదురు నిచ్చెనలను తయారుచేసి గ్రామీణ,పట్టణ ప్రాంతాలలోని ప్రజలకు అమ్మి వచ్చిన డబ్బుతో జీవించేవాళ్ళు.

అడవి చెంచులు, దేవ చెంచులు సాంఘిక జీవనం, గోత్రం, కులకట్టుబాట్లు, ఆచార సంప్రదాయాలు మొదలగు పద్ధతులు ఒకే విధంగా వుంటాయి. ఈ రెండు వర్గాల మధ్య వివాహ సంబంధాలు ఉంటాయి. వీళ్ళు అడవులలో అభించే వివిధ రకాల దుంపలు, పండ్లు తినేందుకు ఉపయోగపడే ఆకులను సేకరించి, వీటిలో ఉ ప్పును కలిపి ఉడకబెట్టి తింటారు. వీళ్ళు పాడుకునే పాటలలో నరసింహ స్వామి మరియు చెంచులక్ష్మి కి సంబంధించిన కథలు కూడా ఉంటాయి.

ఒక్కొక్క గోత్రంకు చెందిన చెంచులు తేనె తీసుకునేందుకు ఒక్కొక్క ప్రాంతాన్ని కేటాయించుకొని రాత్రి పూటల్లో తేనే సేకరిస్తారు. తేనె సేకరణకు వెళ్ళేటప్పుడు బావమరుదుల్ని వెంట తీసుకు వెళతారు. చెంచులు అన్నదమ్ములను మాత్రం వెంట తీసుకువెళ్లరు. ఎందుకంటే వీరిలో అన్న చనిపోయినపుడు అతని భార్యను తమ్ముడు వివాహం చేసుకొనే ఆచారం వుంది. ప్రతి గూడెంకు హద్దు ఉంటుంది. ఒక గూడెంకు ఉన్న హద్దులోకి వేరొక గూడెం వారు రారు.

చెంచులు అడవులలో లభించే బంకతేనె, చింతపండు, వెలగకాయ, కుంకుడు కాయ, చిల్లగింజలు, ముష్టిగింజలు, ఉసిరికాయ, సుగంధపాల గడ్డలు మొదలగు వాటిని సేకరించి, వాళ్ళు అవసరాలకు ఉపయోగించుకోగా మిగిలిన వాటిని 'గిరిజన సహకార స్టోర్స్'లో విక్రయించి, వారి వద్ద నుండి తమకు కావలసిన నిత్యావసర వస్తువులను తీసుకుంటారు. చెంచులు వారి సొంత దేవుళ్ళతో పాటు, నరసింహ స్వామి, మల్లిఖార్జున స్వామి మరియు భ్రమరాంబలను ఆరాధ్య దైవాలుగా కొలుస్తారు. నరసింహ స్వామి సతీమణి అయిన 'చెంచులక్ష్మీ' వీరి తెగకు చెందినదిగా చెప్పుకుంటారు. దీనికి ఆధారం అహోబిలం దేవాలయ కుడ్యాల మీద చెక్కబడిన ప్రతిమలు మరియు శ్రీశైల దేవాలయంలో జరిగే పూజా కార్యక్రమాలలో చెంచుల పాత్ర ప్రధానమైనదిగా చెప్పవచ్చు. వీరు దర్శించే ముఖ్యమైన యాత్రాస్థలాలు శ్రీశైలం, మహానంది, అహోబిలం. ఇప్పటికీ కొన్ని దేవాలయాలలో చెంచులకు కొంతభాగం చెల్లిస్తున్నట్లుగా తెలియుచున్నది.

3.4.2 'చెంచు' పదం పుట్టుక:

1. "పర్యావరణ పరంగా 'చెంచు' అనగా చెట్టు కింద నివసించేవారు.

2. ఆర్థిక పరంగా 'చంచ్' అనగా ఆహార వనరుల సేకరణ నిమిత్తం సంచార జీవనం గడిపేవారు.

3. జాతిపరంగా 'చెంచు' అనగా 'చెండు' (బంతి) ఆకారంలో ఉన్న ఉంగరాల జుట్టు.

4. సాంస్కృతిక అర్థం 'చెంచు' ఎలుకలను తినేవారు.

అయ్యప్పన్ (1948, పుట. 148) ప్రకారం, పర్యావరణ పరంగా పేర్కొన్న అర్థం చెంచులకు వర్తిస్తుంది. చెట్టు క్రింద నివసించి నందుకు 'చెంచు' అను పేరు వచ్చినది. మరొక కథనం ప్రకారం స్థానికంగా దొరికే 'చుంచు' ఎలుకలను ఈ ప్రజలు తినడం వలన 'చెంచులు' అని పిలువబడ్డారు. అయ్యప్పన్ 'చెంచు' అనే పదానికి ఈ క్రింది వివరణ ఇచ్చారు.

* "The name 'Chenchu' may be derived from Chenchu meaning forelocks... The name may also be a corruption of 'Chenchu' which is a suffix meaning 're-

nowned' or 'cekebrated' or skilled in as in 'Akshara Chenchu' or 'Charachenchu'... From the strategic place their have lands occupy, the chenchus may well have been charas of the south whose own pre-occupation was the protection of Krishna and Tungabhadra frontier.(1948, p. 148)"[38] అని కె. శ్యామల పేర్కొన్నారు.

(*అయ్యప్పన్, ఎ.1948 ఎ. రిపోర్ట్ ఆన్ ది సోషియో ఎకనమిక్ కండిషన్స్ ఆఫ్ ది అబారిజికల్ ట్రైబ్స్ ఆఫ్ ది ప్రావిన్స్ ఆఫ్ మద్రాస్. మద్రాసు. పుట. 148.)

3.4.3 చెంచుల శరీరాకృతి:

"మానవ పరిణామ శాస్త్రకారులు చెంచుల రూపురేఖలకు, "వెడ్డోయిడ్" జాతి సారూప్యం వుందని చెబుతున్నారు. "వెడ్డోయిడ్" అనే పదం శ్రీలంకలోని అతి ప్రాచీన తెగ అయిన "వెడ్డా" నుండి గ్రహించబడినది. ఈ 'వెడ్డా' ల మాదిరిగానే చెంచులు కూడా 'రింగు రింగుల జుట్టు, వెడల్పు మొహం, చప్పిడి ముక్కు, పొడవాటి దవడలు, పొట్టిగా, నల్లగా' వుంటారు. చెంచులు చాలా పరిమితమైన దుస్తులే తొడుక్కుంటారు. మొలతాడు తోనే కట్టుకున్న "గోచీ" తో కనిపిస్తారు. ఈ 'గోచీ' సంప్రదాయం చెంచులలో ఇంకావుంది. అదే స్త్రీలు అయితే చినిగిన రవిక, చీర కట్టుకుంటారు. గుంటూరు జిల్లాలోని మాచర్ల ప్రాంతంలో చెంచులు ఆరు అడుగుల పైగా పొడవున్న చెంచులు వున్నారు."[39] అని డా. కె. శ్యామల పేర్కొన్నారు.

3.4.4 చెంచుల కుటుంబ వ్యవస్థ:

చెంచుల కుటుంబాలు ఎక్కువగా ఉమ్మడి కుటుంబాలు ఉండవు. అవి అన్ని చిన్న కుటుంబాలే, ఎందుకంటే వివాహం జరిగిన వెంటనే విడిగా కాపురం పెట్టుకుంటారు. చాలా కుటుంబాలలో వివాహానికి ముందే మగవాడు ఒక గుడిసెను ఏర్పాటు చేసుకొనే ఆచారం ఇప్పటికీ ఉంది. చెంచులు స్వేచ్ఛను కోరుకునే మనస్తత్వం కలిగినవారు. చెంచు స్త్రీలు నెలసరి వచ్చినపుడు వారు నివాసం ఉంటున్న గుడిసెకు దూరంగా ఉంటారు. అంతేకాక భార్యభర్తలు సంసార సుఖానికి దూరంగా ఉండే సాంప్రదాయాన్ని (వీళ్ళు) చెంచులు ఇప్పటికీ కూడా పాటిస్తున్నారు.

చెంచు కుటుంబాలలో వృద్ధులయిన భార్యభర్తలు జీవించి వుంటే వారు వేరుగా ఒక గుడిసెలో వుంటారు. భర్తగాని, భార్యగాని చనిపోతే బ్రతికున్నంతవరకూ వాళ్ళ సంతానంలో చిన్నవారి వద్ద ఉంటారు. మగ పిల్లలు లేనివారు చివరి ఆడపిల్ల ఇంటిలో

ఉంటారు. వృద్ధ తల్లిదండ్రుల వద్ద వున్న ఏ రకమైన వ్యక్తిగత ఆస్తులు, డబ్బులు, నగలు, ఇంటి సామానులు ఉన్నట్లయితే అవి చిన్నవారికి సంక్రమిస్తాయి.

హేమండార్ఫ్ (1943:108) 'చెంచుల కుటుంబాని' గురించి ఈ క్రింది విధంగా పేర్కొనెను:

"The great majority of families consist of husband and wife and their unmarried children, for although in the last generation a few men took two or even more wives, there were at the time of may stay only two polygavous marriages among all the four hundred and twenty six chenchus on the upper platean and in both cases the two wives were sisters. in variably the embers of the normal Chenchu family share are house or shelter, even grown children sleeping in the same house as their parents until marriage, when they leave the family unit to form households of their own. Only if the season is un favourable for house-building will they and their mate spend the first months of marriage under the parents roof-thus the Chenchu family constiting a household generally covers two generation; in rare case an old widowed parent may stay with a married son or daughter, nut ir is more usual for widows to live in a seperate small hut close to the house of one of their children."[40]

*[Haimendrof, C.V.F.(1943), Chenchu - The Jungle Folk of the Deccan]

3.4.5 పిల్లలు పుట్టుక - పేర్లు పెట్టడం:

చెంచులలో కాపురానికి వచ్చిన స్త్రీ గర్భవతి కాకపోతే పెద్ద లోపంగా చూవబడుతుంది. బిడ్డల కోసం భార్య భర్తలు ఇద్దరు కనబడిన దేవుళ్ళకందరికీ మొక్కుతారు. అంతేకాక మంత్రగాళ్ళను పిలిపించి తంతు జరిపిస్తారు. దీని మూలంగా బిడ్డ పుడితే దేవత/దేవుడు పేర్లు పెడతారు.

స్త్రీ ప్రసవ వేదన ఎక్కువ సమయం పట్టినట్లయితే ఆమె భర్త చేతిలో జొన్నలు తీసుకొని కుల దైవాలకు మ్రొక్కి ఈ క్రింది విధంగా ప్రార్థిస్తాడు.

"పిల్లవాడు ఊడిపడ్తె ఒక శేరు జొన్నలు
తెచ్చి మీకు మొక్కుతా, మీకు దండం'

శిశువు జన్మించినట్లయితే జొన్నలు తెచ్చి వుండి కుల దైవాలకు నైవేద్యం పెట్టి, మిగిలినది అందరూ కలిసి తింటారు. శిశువు పుట్టిన తరువాత మాయ మొదలగునవి అన్ని ఇంటి దగ్గర లోని 'కంత' లో వేస్తారు. గర్భిణీ స్త్రీ దుంపలు, పండ్లు, కాయలు సేకరించడానికి అడవికి పోయినపుడు హఠాత్తుగా ప్రసవించినట్లయితే మాయను రాళ్ళతో కొట్టి పారవేస్తారు. ప్రసవ సమయంలో భార్యకు భర్త ఏ విధమైన సహాయం చేయకూడదు. ప్రసవించిన తరువాత సదరు స్త్రీకి అన్నం పెడతారు. అడవిలో దొరికే కొన్ని గింజలు, ఆకులు, మెరడు నూరి ఆమె చేత తినిపిస్తారు. గూడెంలో పురుడు పోయడానికి ముగ్గురు మంత్రసానులు ఉంటారు. చెంచు గూడెంలో ఏ ఇంటిలో అయిన పురుడు సమయం వచ్చినపుడు ఈ మంత్రసానులకు చెపితే వారే దగ్గరుండి పురుడు పోయిస్తారు. అవసరమనుకుంటే పెద్దవారు 10 మంది వరకూ పురిటి సమయంలో దగ్గర ఉంటారు. పురుడు పోసే మంత్రసానికి 5 రోజుల నాడు తల్లికి, పిల్లకు స్నానం చేసిన తరువాత ఒక కోక, రవిక, ఇస్తారు. ఉన్నవాళ్ళయితే ఒక మేక పిల్లనే కూడా ఇస్తారు. ప్రస్తుతం ఎక్కువ మంది డబ్బులు ఇస్తున్నారు. గతంలో రూ. 5/- నుండి 10/- వరకూ ఇచ్చేవారు. ఇపుడు రూ. 500/- నుండి 1500/- వరకు ఇస్తున్నారు. వీటితో పాటు వున్నవాళ్ళు మేకపిల్లను, లేనివారు కనీసం ఒక కోడిపిల్లనైనా ఇవ్వాలి.''[41]

''పుట్టిన పిల్లకు 20 రోజుల నుండి నెల రోజుల లోపు పేరు పెడతారు. ఒకవేళ మధ్యలోనే ఏదో ఒక పేరు (పోతమ్మ, మల్లయ్య, ఈదయ్య, అంజయ్య) పెట్టి పిలిస్తే, చంటి పిల్లపాలు తాగకుండా విపరీతంగా ఏడుస్తాడు. అప్పుడు శకునం చూసి తప్పెట (డప్పు) కొట్టేవారు. 2 గంటల పాటు తప్పెట కొట్టిచ దేవుడు పలానా పేరు పెట్టమన్నాడని చెపుతాడు. అతను చెప్పిన పేరు పెట్టినప్పటి నుండి పిల్లవాడు లేదా ఆడపిల్ల చక్కగా పాలు తాగుతుంది. శకునం చెప్పిన వానికి రూ. 50/- నుండి 100/- వరకు ఇస్తారు. పేరు పెట్టిప 21వ రోజు లేదా 27వ రోజుల మధ్య బంధువులను ఇంటికి పిలిపించి పప్పు, బెల్లం పంచి పెట్టి, సారాయి తాగించి, సంబరం చేసుకుంటారు. చాలా చెంచు కుటుంబాలలో ఒక్కొక్కరికి 5 నుండి 10 మంది సంతానం ఉంటారు. కాని వీరికి సరైన వైద్యసదుపాయాలు లేనందున ఎక్కువమంది చెంచులు చనిపోతున్నారు.''[42]

3.4.6 చెంచుల ఇంటి పేర్లు:

1. కుడుముల 2. దంసాని 3. ముండ్లి 4. జల్ల 5. చెవుల 6. తోకల 7. ఉడతల 8. నిమ్మల 9. పిట్ట 10. చిగుర్ల 11. మేఖల 12. భూమిని 13. దాసరి 14. పులిచెర్ల 15. ఆర్తి 16. పిట్టల 17. గడ్డ మోల 18. జల్లి 19. మర్రెపల్లి 20. కొట్రాజు 21. బర్మూరి 22. కన్నిమున్నె 23. గారబోయిన 24. టోపి/తోపి 25. గొజ్జ 26. మామిడి 27. గడ్డమోల 28. చావడి 29. నల్లపోతుల........మొదలగు ఇంటి పేర్లు ఉంటాయి.

వివాహానికి వరస అయిన ఇంటి పేర్లు (చెంచు తెగలలో)

	ఇంటి పేరు		వివాహానికి వరస అయిన ఇంటిపేరు
1.	జల్ల	-	కుడుముల
			మండ్లి
			దంసాని
2.	చెవుల	-	మండ్లి
			దంసాని
			ఉడతల
			జల్ల
3.	మండ్లి	-	తోకల
			నిమ్మల
			ఉడతల
			పిట్ట
4.	తోకల	-	దంసాని
			చెవుల
			నిమ్మల
5.	ధంసాని	-	చెవుల
			మండ్లి
			తోకల
			నిమ్మల
			ఉడతల
			పిట్ట

6.	పిట్ట	-	దంసాని
			తోకల
			నిమ్మల
7.	ఉడతల	-	మండ్లి
			తోకల
			నిమ్మల
			దంసాని
8.	నిమ్మల	-	ఉడతల
			పిట్ట
			జల్ల
			చెవుల
			దంసాని.

3.4.7 చెంచుల గూడేల పేర్లు :

చెంచుకుంట, చిన్నార్లు, చింతల,పాలుట్ల చెంచు గూడెం, నెక్కంటి, కొర్రపోలు, మర్రిపాలెం, నల్ల గొంట్ల, తుమ్మల బైలు, చిలక చెర్ల, దోర్నాల చెంచు కాలని, భ్రమరాంబ చెంచు కాలనీ, చెరువు చెంచు గూడెం, పత్త చేమ, వెల్లుర్లి, రోళ్ళ పెంట, మురికి మళ్ళ, గుండెం చెర్ల, గాంధీ గూడెం, గాంధీ నగరం, దద్దినాల, గుట్టల చేను, పన్నాల బైలు, రాళ్ళ వాగు, మంతనాల, బాయి పెంట, అలాటం, మటుకుల... మొదలైనవి.

3.4.8 ఆడపిల్ల పెద్ద మనిషి అయినప్పుడు వేదిక:

చెంచులలో అడ పిల్లలు పెద్ద మనిషి అయినప్పుడు 5 లేదా 7 లేదా 9 వ రోజు వరకు ఆమెను వేరొక గుడిసెలో ఉంచుతారు. పెద్ద మనిషి అయినప్పుడు ఆమెను ఉంచటానికి తాత్కాలికంగా ఒక గుడిసెను నిర్మిస్తారు. ఆమెను ఆ గుడిసెలో ఉన్నప్పుడు పప్పులు, బెల్లం, అరటిపండ్లు, కొబ్బరి కాయలు పెడతారు. 9 రోజుల నాడు ఆమెను తలమీద పప్పులు, బెల్లం, అరటిపండ్లు, కొబ్బరికాయలు పెడతారు. 9 రోజుల నాడు ఆమె తల మీద పప్పులు, బెల్లం, పసుపు పెట్టి తలస్నానం చేయించి, కొత్త బట్టలు కట్టించి నివాసం ఉంటున్న గుడిసెలోనికి తీసుకువస్తారు. బంధువులను

పిలిపించి బెల్లం, పప్పులు, కొబ్బరి చిప్పలు, అరటిపండ్లు పెడతారు. ముసలివాళ్ళకు ఇప్పసారా పోస్తారు.

3.4.9 వివాహ కార్యక్రమం:

చెంచుల వివాహ నిశ్చయ కార్యక్రమం పెండ్లి కుమార్తె ఇంటిలో జరుగుతుంది. ఈ కార్యక్రమానికి పెండ్లి కుమారునితో పాటు అతని తల్లిదండ్రులు, 9 మంది పెద్దలు పెండ్లి కుమార్తె ఇంటికి వస్తారు. ఇరు వర్గాలకు, పెద్దలకు సమ్మతి అయిన పిదప పెండ్లి (వివాహం) నిశ్చయమైనట్లు ప్రకటించి అందరూ కలిసి సారాయి త్రాగుతారు. దీనితో వివాహం నిశ్చయ తంతు ముగుస్తుంది.

"చెంచుల పెండ్లి తంతు రెండు రోజులు జరుగుతుంది. ముందురోజు పెండ్లి కుమారుని ఇంటి ముందు అడవి నుండి తెచ్చిన కట్టెలు, పూలె, ఆకులతో అకర్షణీయమైన పందిరులు వేస్తారు. వధూవరులిరువురికి స్నానాలు చేయించి, కొత్త బట్టలు ధరింప చేస్తారు. ఇద్దరిని మధ్యాహ్నం పెండ్లికుమారుని ఇంటి వద్ద వధూవరులిద్దరిని ఒకే పందిరిలో ఒకే చోట కూర్చుండబెడతారు. చెంచులలో నేటికి కూడా 'కట్నాలు లేవు'. పెండ్లి మొదటి రోజు, రెండవ రోజు కూడా ఏటలను కోసి మాంసం, అన్నం పెట్టడంతో పాటు ఒక్కొక్కరికి ఒక్కొక్క సీసా సారాయి ఉన్నందున ఏ కుటుంబంలో పెండ్లి జరిగిన ఆ గూడెంలో ఉన్న మొత్తం కుటుంబాలను పెండ్లికి పిలుస్తారు. మొదటి రోజు రాత్రి పెండ్లి కుమార్తె ఇంటికి పెండ్లి కుమారుడిని తీసుకువెళ్ళి అక్కడే ఉంచుతారు. రెండవరోజు ఉదయం 8.30 ని॥లకు వధూవరులిద్దరికీ స్నానాలు చేయించి, కొత్త బట్టలు కుట్టించి చెంచు పెద్దలు, పెళ్ళి పెద్దలతో సహా సారాయి త్రాగి పెండ్లి తంతు ప్రారంభిస్తారు. పెండ్లి కొడుకు మేనమామ వరుస అయిన వారు, పెండ్లి కుమార్తె మేనమామ వరుస అయిన వారు వచ్చి పెండ్లి కుమార్తె చీర చెంగును పెండ్లి కుమారుడి పంచె చెంగుతో ముడివేసి మంగళసూత్రం కట్టిస్తారు. దీనినే 'బ్రహ్మముడి' అని కూడా అంటారు. ఈ తంతు జరిపించినందుకు ఒకప్పుడు చెంచు పెద్దలకు రూ. 5/- లు ఇచ్చేవారు. ఇప్పుడు రూ. 100/- నుండి రూ. 1500/- వరకు ఇస్తున్నారు. ఈ

సందర్భంగా ఎటువంటి మంత్రాలు చదవడం లాంటి ఆచారం చెంచుల్లో లేదు. పెండ్లి అయిన రెండవ రోజున పెండ్లి కూమార్తెను అత్తవారింటికి పంపిస్తారు. పెండ్లి సందర్భంగా వీరు డప్పులు వాయిస్తూ, వివిధ వయస్సులలో ఆడ, మగ మరియు పిల్లలు సారాయి త్రాగి నాట్యం చేస్తూ చెంచు పాటలు పాడుతారు. చెంచు పెద్దలకు పెండ్లి అయిన ఖర్చు వివరాలు అడుగగా బట్టలకు, ఇతర ఖర్చులకు రూ. 3000/- అయితే సారాయికి రూ. 3000/- ఖర్చు అవుతుందని చెప్తారు.''[43]

గతంలో 5-6 సంవత్సరముల వయసులో వివాహము జరిపించేవారు. కాని ప్రస్తుతం ఆడపిల్లకు 10-12 సంవత్సరములు, మగ పిల్లలకు 15-18,19 సంవత్సరాల వయసులో వివాహం జరిపిస్తున్నారు. చెంచులలో చాలా వరకు పెద్దలు నిర్ణయించిన వివాహాలే జరుగుతున్నాయి. ఇటీవల కాలంలో అక్కడక్కడ ప్రేమ వివాహాలు కూడా జరుగుతున్నాయి. పెద్దల అనుమతి లేకుండా పెళ్ళి చేసుకుంటే తప్పు వేస్తున్నారు. వేరే కులం వారితో పెళ్ళి జరిగిసట్లయితే గూడెంలో ఉండనివ్వరు. ప్రేమించి పెళ్ళి చేసుకుంటే వారికి గూడెం వద్ద తప్పు వేస్తారు. ఆ మొత్తం వారు కట్టడానికి పైకం లేకపోతే వాళ్ళ తరుపున పెద్దలు కట్టినట్లయితే ఆ జంట గూడెంలో ఉండవచ్చును. తప్పు క్రింద రూ. 300/- నుండి రూ. 500/- వరకు వుంటుంది.

*** ఏడ్గార్ థర్‌స్టన్ తన పరిశోధనాత్మక గ్రంథంలో ఫోనోగ్రాఫ్ ద్వారా రికార్డు చేసిన ఈ క్రింద ఇవ్వడమైనది:**

పాట:

''ఆరవం చెట్టు ఆకులతో తాళ్ళి చేశరు చెంచుదేవా
చెట్టు ఆకులతో బాసికం కట్టారు చెంచుదేవా
చింతకాయతో కంకణం చేశారు చెంచుదేవా
పారు చెట్టు ఆకులతో కట్టుగుడ్డ కట్టారు చెంచుదేవా
పన్ను చెట్టు ఆకులతో గుడ్డ చేశారు చెంచుదేవా
కొండపై తిరుగుతూ చెంచుదేవా
దట్టమైన అడవులలో సంచరిస్తూ చెంచుదేవా

చేయరాని పనులు చేస్తూ చెంచుదేవా
మల్లయ్య పెళ్ళి జరిగింది చెంచుదేవా
నాలుగు మూలల వేదిక కట్టారు చెంచుదేవా
బాణాలు గుచ్చారు చెంచుదేవా
వెదురు బియ్యం అక్షింతలు వేశారు చెంచుదేవా
కొబ్బరి చిప్పలు బాణాలపై పెట్టారు చెంచుదేవా
పెళ్ళి ఈ విధంగా జరిగింది చెంచుదేవా ..."[44]

* (క్యాస్టు అండ్ ట్రైబ్స్ ఆఫ్ సదరన్ ఇండియా వాల్యూమ్ -2, పి.8)

3.4.10 తేనె తీయడం:

నల్లమల అటవీ ప్రాంతాలలో నివసించే ప్రతి చెంచు గూడెంకు "తేనె" ముఖ్యమైన జీవన ఆధారం. చెంచులు తేనె సేకరణకు వెళ్ళేటపుడు 1. మోకు (నారతో తయారు చేసిన తాడు) 2. కత్తి 3. గొడ్డలి 4. ఆకులు 5. నార 6. గడ్డి మొదలగు వాటిని తీసుకెళ్తారు. వీళ్ళు తేనె సేకరించి నేర్పులు. కొండ శఖరాల్లో, కొండ చరియల్లో ఉండే తేనెను తీస్తారు. వీళ్ళు సేకరించిన తేనెను గిరిజన సహకార స్టోర్స్ లో అమ్మి, అమ్మితే వచ్చే డబ్బులతో వస్తువులు కొనుక్కొని జీవిస్తుంటారు.

చెంచులు తేనె సేకరణకు వెళ్ళేటప్పుడు అన్నదమ్ములను వెంట తీసుకొని వెళ్ళరు. బావ మరుదులను వెంట తీసుకొని వెళతారు. ఎందుకంటే చెంచులలో అన్నదమ్ములలో పెద్దవాడు ఏ కారణం చేతఽనా చనిపోతే వాడి భార్యను చిన్నవాడు వివాహం చేసుకొనే పద్ధతి ఉంది. అందుకని చెంచులు బావమరుదులను తమ వెంట తీసుకొని వెళతారు. బావమరిది అయితే చెల్లెలు మీద ప్రేమతో బావ ప్రాణాలు తన ప్రాణంతో సమానంగా చూస్తాడు. అదే తమ్ముడు అయితే అన్న తేనె సేకరించేటప్పుడు కొండలపై నుంచి జారిపడిన తమ్ముడే కాపాడే మనస్తత్వం ఉండదని చెంచుల నమ్మకం.

3.4.11 వేట:

నల్లమల అడవులలో నివసించే చెంచులు'వేట'మీద ఆధారపడి జీవిస్తున్నారు. వీళ్ళు వేటకు వెళ్ళినపుడు కుందేళ్ళు, ఉడుములు, ఉడత, పక్షులను వేటాడి గూడెంకు తీసుకొని వస్తారు. చెంచులు పుట్టుకతో "మాంసాహారులు" వీళ్ళు అడవిలో ఎక్కడ వేటకు వెళ్ళిన తప్పని సరిగా వారి వద్ద 'కత్తి' ఉంటుంది. దానితో పాటు భూన గొడ్డలి

ఉంటుంది. వీటితో పాటు దబ్బ, అంబులు మరియు పట్టుడు కర్ర ఉంటాయి. వీటి అన్నింటితో పాటు "కుక్క" ఉంటుంది. చెంచులకు తోడు ఎప్పుడు 'భార్య' ఉంటుంది. భర్త మాంసం కోసం అవసరమైన కర్రలు సేకరిస్తుంది. ఎంత నట్టడవిలోనైనా భర్త వెంట భార్య ఉండాల్సిందే. 'సాధారణంగా చెంచులకు రేపు మీద ఆశ ఉండదు'. అందుకే ఏ పని లో కూడా అంతగా శ్రద్ధ పెట్టరు. అందుకే మిగతా జాతులకు వీరికి ఇదే ప్రధాన తేడా.

చెంచులు రాత్రి పూట వేటకు వెళ్ళితే వాళ్ళతో పాటు టార్చిలైటును కూడా తీసుకువెళతారు. వీళ్ళు రాత్రి వేటలో కుందేళ్ళు, అడవి పందులు, అడవి కోళ్ళు, జింకలు, దుప్పలు మొదలగు వాటిని వేటాడుతారు. వీళ్ళు రాత్రి వేటకు రెండు గ్రూపులుగా విడిపోయి, గ్రూపుకి 5 లేదా 10 మంది వెళ్ళతారు. రాత్రి వేట సికారు 5 లేదా 2 రోజులు ఉంటుంది. గూడెం నుంచి అడవులలో ఉండే పెంటలలో తిండికి కావలసిన వస్తువులను తీసుకొని వెళ్ళి అక్కడే ఉండి, వేట అయిన తరువాత గూడెంకు తిరిగి వస్తారు.

"దాసిన కోడి పీకను పిసికి పిసికి చంపింది
గుడిసెనక తీసుకెళ్ళి ఈక తోక తీసింది
పటకారు తీసుకొచ్చి పట్టి పట్టి కాల్చింది
పెద్ద కత్తి తీసుకొచ్చి పెద్దలాగ కోసింది
చిన కత్తి తీపుకొచ్చి చిన్నలాగా కోసింది
మాచర్ల ఉల్లిగడ్డ వెయ్యనే వేసింది
గుంటూరు ఎల్లుపాయ వెయ్యనే వేసింది
దొర్నాల దనియాలు వెయ్యనే వేసింది
మార్కాపురం మంచినూనె పొయ్యనే పోసింది
యర్రగొండపాలెం ముదురు కొబ్బరి వెయ్యనే వేసింది
దొర్నాల దాతు కొబ్బరి వెయ్యనే వేసింది
కలుపుతుండగానే కమ్మగా తిన్నది
ఉడకతుండగానే ఊరికింత తిన్నాది
కోడిపోయనే కోడి కోడి పోయెనే

కోడిపోయనే కోడి సచ్చిపోయెనే
బావను కానకుండా కొంతైన తిన్నాది
మొగుణ్ణి కానకుండా మొత్తాన్ని తిన్నాది
కోడిపోయనే, కోడి కోడి పోయెనే
వండించినోడిల్లు ఓడిపోయెనే
దాసిచ్చినొడిల్లు సద్రమై పోయెనే
కోడిపోయనే కోడి కోడి పోయెనే...''[45]

నేడు చెంచుల వేట విధానంలో మార్పులు చోటు చేసుకున్నాయి. పూర్వం కాలంలో చెంచులు వేటాడిన జంతువులను, పక్షులను, కుందేళ్ళను, ఉడుములను, తాబేళ్ళు, చేపలను కాల్చుకొని తినేవారు. అయితే నేడు కొడిని కోసి దానిలో ఉల్లిగడ్డలు, వెల్లుల్లిపాయ, దనియాలు, మంచినూనె, కొబ్బరి వేసుకొని వంటచేసుకుని తింటున్నారు. ఈ పాట ద్వారా చెంచులలో వంట చేసుకొని తినడంలో ముర్పును గమనించదగినది.

3.4.12 బంక:

నల్లమల అడవులలో నివసించే చెంచులు చాలా వరకు 'బంక' వృత్తి పైన ఆధారపడి జీవిస్తుంటారు. ఈ బంక చెట్లు దట్టమైన అడవులలో వుంటాయి. ఈ బంక కూడా అనేక రకాలుగా వుంటుంది. చెంచులు తీసే బంకకు ప్రపంచ మార్కెట్‌లో మంచి డిమాండ్ వుంది. వీళ్ళు బంక చెట్టును తమ కుటుంబ ఆస్తిగా భావిస్తారు. ఒకరి చెట్టును మరొకరు ముట్టుకోకూడదు. ఎవరైనా చనిపోయినా, వలస పోయినా, ఓపిక తగ్గినా ఆ బంక చెట్టు ఆస్తిని వేరేవారు అనుభవించేందుకు గూడెం పెద్దల అనుమతి కావాలి. ఇటీవల కాలంలో బంకకు మంచి డిమాండ్ పెరిగినందున, మంచి ఆదాయం రావడంతో అది ఆస్తి హక్కుగా మారింది.

చెంచులు బంకను తీయడానికి ఉదయాన్నే లేచి చిన్న కత్తి, కొంత ఆహారం, త్రాగునీరుతో అడవికి (చెంచు) భార్య భర్తలు బయలుదేరి వెళుతారు. వీళ్ళతో పాటు 'కుక్క' వుంటుంది. ఈ చెంచు దంపతులు బంకను తీసుకొని ఇంటికి వచ్చి బంకను బాగా ఆరబెట్టి గిరిజన సహకార స్టోర్స్‌లో అమ్మి, వచ్చే డబ్బుతో సరుకులు తీసుకొని ఇంటికి వెళ్ళిపోతారు.

3.4.13 ఇప్పపువ్వు:

చెంచులకు తేనె, బంక తరువాత ముఖ్యమైనది ఇప్పపువ్వు. ఎండాకాలంలో ఇప్పచెట్లు దులిపి పువ్వులను సేకరిస్తారు. ఇప్పపువ్వును బాగా ఉడికించి తినడానికి కొద్దిరోజులు ఎండబెట్టిన తరువాత ఇప్పసారా కాచడానికి ఉపయోగిస్తారు. చెంచులు ఇప్పపువ్వును ఎండబెట్టి తింటారు. ఈ పువ్వు వైద్యానికి బాగా ఉపయోగపడుతుంది. ఇప్పపువ్వుతో చెంచులు నూనె తయారు చేస్తారు. దోర్నాల, యర్రగొండపాలెం, చింతల, తుమ్మబైలు మొదలగు ప్రాంతాలలో నివసించే చెంచులు ఇప్పపువ్వును శ్రీశైలం రోడ్లలో అమ్ముతుంటారు. ఈ ఇప్పపువ్వుతో పాటు తేనె కూడా రోడ్లపై అమ్ముతుంటారు.

చెంచులు చెంచు గూడెం నుంచి ఉదయాన్నే ఇప్పపువ్వు కోసం వెళ్ళితే ఇప్ప చెట్టు క్రింద ఇప్పపువ్వులను ఏరుకొంటున్న చెంచులపై ఎలుగుబంటి దాడి చేస్తుంది. చెంచులు చాలామంది ఎలుగుబంటి దాడి వలన ప్రాణాలు పోగొట్టుకున్న సందర్భాలు చాలా వరకు ఉన్నాయి.

3.4.14 నివాసం:

చెంచుల నివాసం చాలా చూడముచ్చటగా చిన్నవిగా వుంటాయి. ఈ నివాసాలలో కూడా చాలా తేడాలుంటాయి. వీళ్ళు పెంటల్లో ఉండే నివాసాలు చిన్నవిగా వుంటాయి. గూడెంలో ఉంటే నివాసం పెద్దవిగా వుంటాయి. అడవిలో అక్కడక్కడ చెదురు మదురుగా నాలుగైదు నివాసాలు వుంటే వాటిని 'పెంటలు' అని పిలుస్తారు. వీళ్ళ నివాసాలు విసిరి పారేసినట్లుగా వుంటాయి. ప్రతి చెంచు వారికి పెద్ద నివాసం ప్రక్కన చిన్న గుడిసె మాత్రం వుంటుంది. కొంచెం వ్యవసాయం అలవాటు ఉండి, స్థిర నివాసం కలిగిన పెద్ద గ్రామాలను 'గూడెం' అంటారు.

భూమిపై నుండి నాలుగైదు అడుగుల వరకు తడికలతో గుండ్రంగా ఉండి, ఆ పైన కోనికల్ ఆకారంలో ఉండే గుడిసె పై కప్పు ఉంటుంది. తడికలకు పేడకాని మట్టికాని అద్ది బలంగా గోడలాగ చేస్తారు. పై కప్పుకు అడవి గడ్డిని వాడుతారు. 8-15 అడుగుల వ్యాసంతో చెంచుల నివాసాలు ఏర్పాటు చేస్తారు. ఈ నివాసాలకు ఒకే గది మాత్రమే వుంటుంది. చెంచుల నివాసాల నిర్మాణానికి అడవులో వుండే వెదురు బొంగులతో నిర్మిస్తారు.

3.4.15 కుల పంచాయితీ:

ప్రతి చెంచు గూడెంకు ఒక కుల పెద్ద ఉంటాడు. వారిని 'పెద్దమనిషి' అని పిలుస్తారు. చెంచువారి యాసలో అయితే "పెద్ద మంచ్చి" అని అంటారు. ప్రతి చెంచు గూడెంకు ఉత్పన్నమయ్యే సమస్యలను పరిష్కరించడానికి కుల పంచాయితీ ఉంటుంది. దీనికి పెద్ద మనిషి అధ్యక్షులుగాను, ఐదుగురు సభ్యులు ఉంటారు. ద్ద దీనికి పెద్దమనిషి అధ్యక్షులుగాను, ఐదుగురు సభ్యులు ఉంటారు. వ్యక్తిగత సమస్యలు మొదలుకొని గూడెం సరిహద్దు సమస్య వరకు ఈ కుల పంచాయితీ ద్వారానే చెంచులు సమస్యలను పరిష్కరించుకుంటారు. ఏ సమస్య ఉత్పన్నమైన ఆడ,మగ అనే తేడా లేకుండా అందరినీ పంచాయితీకి పిలుస్తారు.

ఈ కుల పంచాయితీ ఈ క్రింది విధులను నిర్వహిస్తుంది.

1. వ్యక్తిగత విషయంలో ఉత్పన్నమయ్యే గొడవలకు తప్పువేయడం, దానికి ఖర్చుల రూపంలో డబ్బులు కట్టించడం జరుగుతుంది.
2. దొంగతనం అయితే నీళ్ళ ముంత, ఉంగరం తీయడం మరియు గడ్డపార తీయడం అనే శిక్ష పద్దతులను అనుసరించి తగాదాలను రూపుమాపి, శిక్ష విధిస్తుంది.
3. అక్రమ సంబంధాలను అరికట్టుటకై కఠినమైన శిక్షలు విధిస్తుంది.
4. స్త్రీలు అక్రమ సంబంధాలు పెట్టుకుంటే, ఆమెను గూడెంలో అందరి ముందు ఒక స్తంభానికి కట్టేసి కొడతారు. మరొక సారి తప్పుచేయకుండా జాగ్రత్తలు చెబుతారు.
5. ఇల్లు భూతగాదాలను, కొట్లాటలను మొదలగు వాటిని పంచాయితీ పరిష్కరిస్తుంది.
6. భార్య భర్తల మధ్య వచ్చే తగాదాలను పరిష్కరిస్తుంది.

ఈ కుల పంచాయితీ ముందు సామాన్య మానవునికైనా, గూడెం పెద్ద మనిషికైనా తప్పుచేసినా అందరికి ఒకేరకమైన తీర్పు చెబుతారు. 'ఏదైనా తీర్పులో పక్షపాతం చూపితే గూడెంలోని వారంతా ఒక్కటై కుల పెద్దమనిషని ఆ స్థానం నుండి బహిష్కరిస్తారు.'

గూడెం పెద్ద మనిషి గురించి హైమాన్‌డార్ఫ్ ఈ విధంగా పేర్కొన్నాడు.

"Although Several quarrels occured during the time which i spent among the Chenchus on concrete case of a Peddamanchi taking action came to my

notice. I was repeatedly assured, however, that in disputes involving members of two communities the respective Peddamanchis as well as Peddamanchi of neighbouring village come together to decide the issue."[46]

[Haimendorf, C.V.F(1943), Chenchu - The Jungle Folk of the Deccan]

3.4.16 కర్మకాండలు:

చెంచు గూడెంలో ఏ వ్యక్తి అయినా చనిపోయినా గూడెంలో ఉన్న మొత్తం జనాభా ఆ రోజున చనిపోయిన వారి ఇంటికి వచ్చి దహన సంస్కారం జరిగేవరకూ ఉంటారు. చెంచు గూడాలలో మరణించినవారిని దహనకాండ లేదా పూడ్చడానికి ప్రత్యేకమైన స్మశాన స్థలం లేదు. చనిపోయిన వారిని పూడ్చడం లేదా కాల్చడం వంటివి అడవిలో ఎక్కడబడితే అక్కడ చేస్తుంటారు. చెంచులలో కొన్ని ఇంటిపేర్లు గల వారిని అనగా దంసాని, చెవుల, చిగుళ్ళ, నిమ్మల, దాసరి మొదలగు పేర్ల కుల వాళ్ళని కాలుస్తారు. నేడు వీరి కర్మకాండల విధానం పూర్తిగా మారిపోయింది. అంతేకాక మండ్లి, జల్ల, కుడుముల, ఉడతల, నిమ్మల, తోకల, పిట్ట మొదలగు ఇంటిపేర్లు వారిని పూడుస్తారు. నేడు ఈ ఇంటి పేర్ల కర్మకాండలు విధానం మారిపోయింది. చెంచుల వ్యక్తులను 'దహనం' చేసిన ఒక్కొక్క చెంచు గూడెం ఒక్కోలా 9 రోజులు లేదా 11 రోజులు కర్మకాండలు నిర్వహిస్తారు. అన్నం, కూరలు, మాంసం, చుట్టలు, సారాయి, రొట్టెలు మొదలగునవి పిండం (శవం)తో పాటు పెడతారు. కర్మకాండను చనిపోయిన వ్యక్తి యొక్క పెద్దకుమారుడు నిర్వహస్తాడు.

"చెంచులలో ఏదైన పెద్దపులి గాని చిరుతపులి గాని చనిపోతే వాటిని దహనం చేస్తారు. ఎలుగు గొడ్డు వలన చంపబడినా, ప్రసవమయినప్పుడు చనిపోయినా లేదా వ్యాధి వలన చనిపోతే పాతిపెడతారు. మూడవ రోజు చిన్నదినం చేస్తారు. 10వ రోజు లేదా 11వ రోజున పెద్ద దినం చేస్తారు. చనిపోయిన మూడు రోజుల వరకూ ఉదయం, సాయంత్రం ఆకులలో అన్నం తెచ్చి దహనం/పాతి పెట్టిన చోట పెడతారు. 10వ లేదా 11వ రోజున బియ్యం, పప్పు, సుగంధ ద్రవ్యాలు తెచ్చి పురుషులే వంట చేస్తారు. స్త్రీలు చేయరాదు. వండిన పదార్థాలను మూడు విస్తర్లలో పెట్టి, స్మశనానికి వెళ్ళేదారిలో ఒక విస్తరిని విడిచి పెడతారు. శవం పాతి పెట్టిన చోటికి వెళ్ళి అక్కడ కొన్ని రాళ్ళు పాతి, వాటిపైన చనిపోయిన వాని ఎముకలు అమర్చి, రెండో విస్తరిలోని అన్నంపై ఇప్పసారా

చల్లి విడిచి పెడతారు. తరువాత నీటిగుంట వద్దకు వెళ్ళి మృతి చెందిన వాడి పెద్ద కొడుకుకి 'గుండు' కొట్టిస్తారు. మిగిలినవారు గడ్డాలు గీసుకుంటారు. పిదప గూడెం పెద్ద, పెద్ద కొడుకు నీటిలో దిగి 3వ విస్తరిలోని అన్నంలో కొన్ని ఎముకలను కలిపి విడిచిపెట్టి, స్నానం చేసి ఇంటికి వచ్చి ఇప్పసారా తాగి విందు ఆరగిస్తారు. దీనితో కర్మకాండ సమాప్తి అవుతుంది.''[47]

నేడు ఇటీవల కాలంలో చెంచుల కర్మకాండ దహన విధానం హిందూ సంప్రదాయ ప్రకారం చేస్తున్నారు.

3.4.17 వస్త్రధారణ:

ఆధునికత వాసన తగలని రోజుల్లో మగవారు నడుముకు తోలు బెల్టును ధరించి, 'గోచి బట్టను కట్టుకునేవారు. ప్రస్తుత కాలంలో వీరు లాగు, చొక్కా, పంచె ధరిస్తున్నారు. పూర్వం మగవారు జుట్టును వెనుకవైపుకు తీసుకుని ముడి వేసుకునేవారు. స్త్రీలు రవికె, నడుము క్రింది భాగానికి వస్త్రం ధరించేవారు. ప్రస్తుత కాలంలో చీర, రవికె ధరిస్తున్నారు. ముక్కు పుడక, చెవికమ్మలు, తాయెత్తులు, మట్టిగాజులు మొదలగునవి వీరి ఆభరణాలు. మగవారు రాగి రింగులను, వెండి పోగులను చెవులకు ధరిస్తారు. వేటలో దయ్యాల నుండి తమను తాము రక్షించుకునేందుకు 'తాయెత్తులను' మెడలో వేసుకుంటారు. స్త్రీలు రంగు రంగుల పూసల దండలను మెడకు ధిస్తారు. ముక్కుకు 'ముక్కెర', చెవి తమ్మికి 'కొంకిపుల్ల'ను అలంకరించుకుంటారు. ముసలి స్త్రీలు కాళ్ళకు కడియాలు వేసుకుంటారు. ఒకప్పుడు జుట్టు దువ్వడం తెలియని చెంచులు ఇప్పుడు 'దువ్వెన' మరియు 'ఈరుమాని'తో జుట్టు దువ్వుకుంటున్నారు.

స్త్రీలు పచ్చబొట్టును ముఖం, చేతులపై వేసుకుంటారు. అయితే మగవారు చేతులపై, మోకాలిపై మాత్రమే పచ్చబొట్లను వేసుకుంటారు. తలకు నూనె రాసుకోవడం తెలియని స్త్రీలు నేడు కొప్పువేసుకుంటున్నారు. ప్రస్తుత కాలంలో స్త్రీ పురుషులు నూనె రాసుకుంటున్నారు.

థర్‌స్టన్ మహాశయుడు చెంచుల వస్త్రధారణ గూర్చి ఈ క్రింది విధంగా వివరించారు.

Some Chenchus bear on the head a cup of Max-cloth; dear or horse ear of busty tail and of the large Indian Sorrel is attached by way of ornament to the string with which the hair of the head is tied into a bunch behind. Leafy garments

have been replaced by white loin-cloth and some of the women have adopted the Ravike in imitation of female costumes in plain region." పుట.14. (చెంచు)

* (థర్‌స్టన్ ఇ. రంగాచారి కె. 1909, కాస్ట్య అండ్ ట్రైబ్స్ ఆఫ్ సదరన్ ఇండియా, గ్రంథం - II (1909) న్యూ ఢిల్లీ, కాస్మో పబ్లికేషన్, పున:ముద్రణ 1975)

3.4.18 ఆహార పద్ధతులు:

చెంచులు ముఖ్యంగా ఆహార సేకరణకు చెందినవారు. వీరు అడవులలో లభించే కుందేళ్ళను, ఉడుమును, ఉడతలను, ముంగిసలను, జింకలను వేటాడి ఆహారంగా సేకరించుకొని జీవితాన్ని గడుపుతున్నారు. అంతేకాక అడవులలో లభించే దుంపలు, గడ్డలు. పండ్లు, కాయలు, ఆకులను సేకరించి, కూర లాగా రాయి మీద నూరి తింటారు.

చెంచులు ఉదయం పూట చేసే భోజనాన్ని 'ఉదయ భోజనం', సాయంకాలం చేసే భోజనాన్ని 'మాపిటి భోజనం' అంటారు. ఆహారధాన్యాలు (లేని) లభించని సమయంలో నల్లమల అడవులలో అపారంగా అభించే వెదురు చెట్టునుండి వెదురు గింజలు సేకరించి రోట్లో దంచి బియ్యాన్ని చెరిగా, ఉడికించి తింటారు. అంతేకాక అన్నం దొరకని సమయంలో 'బంకను' కూడా తింటారు. బియ్యం దొరకని సమయంలో అడవులకు వెళ్ళి వివిధ రకాల దుంపలను సేకరించి ఉడకబెట్టి రసాన్ని త్రాగుతారు, తింటారు. అడవులలో అభించే వివిధ రకాల ఆకు కూరలు, పండ్లను తెచ్చుకొని తింటారు.

చెంచులకు రాగి సంకటి, కుందేటి కూర, జొన్న బువ్వ, మజ్జిగ, కొర్ర బువ్వ, కోడి తునక, రాగి రొట్టె, సన్న చేపలు, జొన్న అన్నం-చింత తొక్కు అన్న బాగా ఇష్టం. అంతే కాకుండా 'మాంసాహారులైన చెంచులకు' ఉడుము, కుందేలు మాంసం అన్న బాగా ఇష్టం. వీళ్ళు తేనెను బాగా ఇష్టంగా రొట్టెలలో కలుపుకొని తింటారు.

నేడు వీరి ఆహార విధానం పూర్తిగా మారిపోయింది. వీళ్ళు నాగరిక సమాజానికి అలవాటు పడినారు.

3.4.19 పండుగలు:

చెంచులకు పూర్వం కాలంలో పండగలంటే ఏమిటో కూడా తెలియదు. నేటికి కూడా అడవులలో నివసించే చెంచులకు పండుగల గురించి తెలియని వారు

ఉన్నారంటే అతిశయోక్తి కాదు. చెంచులకు కేవలం 'వర్తమానం మాత్రమే కావాలి. భవిష్యత్తును పట్టించుకోరు. అప్పటి ఆకలి, అప్పటి జీవితం, అప్పటి బతుకు గురించి మాత్రమే వీరు ఆలోచిస్తారు. ఏ పూటకాపూట గడిస్తే చాలు మరుసటి రోజు అసలే అవసరం లేని వారు. వీరు అడవికి రారాజులు.'

ప్రస్తుతం మైదాన ప్రాంతాలలో నివసిస్తున్న చెంచులు నాగరికులను చూసి పండుగల విశిష్టతలను తెలుసుకొని, పండగలను జరుపుకుంటున్నారు. ప్రస్తుతం వీళ్ళు ఉగాది, మహాశివరాత్రి, దీపావళి, దసరా, సంక్రాంతి, వినాయక చవితి, తొలి ఏకాదశి మొదలైన పండుగలను భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు.

చెంచులకు ఇష్టమైన పండుగ 'మహాశివరాత్రి'. ఈ పండుగను వీళ్ళు 'మల్లయ్య పండుగ' అని అంటారు. ఈ పండగ వచ్చిందంటే ఆడ, మగ అనందంతో పరవశించి పోతారు. వీళ్ళ ఇష్టదైవం శ్రీశైలం మల్లయ్య/లింగమయ్య. ఈ శివరాత్రి నాడు చెంచులు ఈ క్రింది విధంగా పాట పాడుతారు.

ఉదా:

మన్మందరం కూడా పర్తాం పోదాం రండే
పాతల్గంగక్ తానాలక్ పేయ్ తానాల్చేసి
మాల్కార్జున గిడ్కెద్దాం రండే
ఆ గిల్లేంక్ పేయ్ ఆ దేవున్కి పర్మాత్ముకి
శిర్స్ మీద ఒక్కొక్క పువ్వు హరహర అన్కుంటా
శివ శివా యన్కుంటా దేవర్లకు చేద్దాం రంగే
మన్మందరం కూడా పర్తాం పోదాం రండే
మన్మందరం కూడా పర్తాం పోదాం రండే."[48]

పూర్వం కాలినడకన శ్రీశైలం వచ్చే భక్తులకు త్రాగునీరు, ఊతకర్రలు, పండ్లు, దుంపలు, మొదలగునవి ఇచ్చినట్లు పాల్కూరికి సోమనాథుని "పండితారాధ్య చరిత్ర" లోని అరణ్య ప్రకరణలో సమగ్రంగా వివరించబడేను. శ్రీశైల క్షేత్రానికి రవాణా సౌకర్యం లేనప్పుడు చెంచులే శివరాత్రి, ఉగాది, దసరా మొదలగు పర్వదినాలలో దూప, దీప, నైవేద్యాలు పెట్టి పూజలు జరిపించేవారు. దీనికి నిదర్శనం నేడు శ్రీశైల క్షేత్రంలో చెంచులకు ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించబడినవి.

3.4.20 చెంచుల దైవారాధన:

చెంచులు పూర్తిగా ప్రకృతి మీద ఆధారపడి అడవులలో నివసిస్తున్నారు. కావున వీరికి నమ్మకం కలిగిన దేవుళ్ళను భక్తి శ్రద్ధలతో పూజిస్తారు. వీరు వేటనూ, అడవి పండ్లనూ ప్రసాదిస్తుందని విశ్వసించే ఒక దేవతను పూజిస్తారు. 'హిందువులు పరమాత్మగా పూజించే భగవంతుడిలో కొన్ని లక్షణాలలో సారూప్యం ఉన్న ఒక ఆకాశవాణి'ని కూడా చెంచులు పూజిస్తారు. జీవితం దేవుడి వరప్రసాదం అనీ, మరణించిన జీవుడు దేవుడిలో కలిసి పోతాడని చెంచులు బలంగా నమ్ముతారు. వీరికి నమ్మకాలపై ఎక్కువ విశ్వాసం కలిగి వుంటారు. వీళ్ళు దేవుళ్ళతో పాటు కంటికి కనిపించే ఆభూత శక్తులు అన్నా, అపార విశ్వాసం. వీటికై పూజలు జరిపిస్తారు.

చెంచులు అంకాలమ్మ, పోతరాజు, భయన్న, గురవయ్య, ఈదమ్మ, పోలేరమ్మ, మంతనాలమ్మ, మల్లమ్మ, ఎల్లమ్మ, గొలుసమ్మ, లింగయ్య... మొదలగునవి గుంటూరు, ప్రకాశం జిల్లాల చెంచుల ఆరాధ్య దైవాలు. ఈ దేవుళ్ళతో పాటు చెంచుల ఇలవేల్పులైన 'శ్రీశైలం మల్లిఖార్జున స్వామి, భ్రమరాంబ, అహోబిలం నరసింహ స్వామి ముఖ్యమైన దేవుళ్ళుగా పూజిస్తారు. నరసింహ స్వామి సతీమణి అయిన 'చెంచులక్ష్మి'ని చెంచుతెగకు సంబంధించినదని చెంచుల విశ్వాసం.

ఇటీవల కాలంలో ఎక్కువ మంది చెంచులు శ్రీరాముడు, ఆంజనేయ స్వామి మరియు శ్రీ వెంకటేశ్వర స్వామి మొదలగు స్వాముల ఫోటోలను వారు నివాసం ఉంటున్న గుడిసెలలో ఒక మూలన పెట్టుకొని పూజిస్తున్నారు. దీనిని బట్టి చూస్తే చెంచులలో అధిక శాతం హిందూమతాన్ని ఆచరిస్తున్నట్లుగా తెలుస్తుంది. అంతేకాకుండా కొంత మంది చెంచులు క్రైస్తవ మిషనరీల ప్రసారం కారణంగా క్రైస్తవ మతాన్ని పాటిస్తున్నట్లుగా తెలుస్తుంది.

పూర్వ కాలం చెంచులకు పుట్టిన పిల్లలకు ఎక్కువ శాతం వారి సొంత దేవుళ్ళ/ దేవత పేర్లు పెట్టుకొనేవారు.

ఉదా: **దేవుళ్ళ పేర్లు:** మల్లయ్య, పోతయ్య, వీరయ్య, నరసయ్య, వెంకటయ్య, హనుమయ్య, భీమన్న, పోతరాజు, మొదలగునవి.

దేవతల పేర్లు: భ్రమరాంబ, చెంచులక్ష్మి, మంతమ్మ, ఆదిలక్ష్మి, లింగమ్మ, హనుమమ్మ, ఈరమ్మ, మొదలగునవి.

చెంచులు దైవ ప్రార్థన తర్వాత ఆహారాన్ని తినడం వీరి అలవాటు. తేనె కోసం చెట్లు ఎక్కేముందు కానీ, కొండలపై ఎగబాకేటప్పుడు 'దేవతలను' ప్రార్థిస్తారు. తమకు ఆహారం, వేట విజయవంతంగా ముగిస్తే తాము సేకరించిన పదార్థాలలో కింత భాగం 'దేవుడికి 'నైవేద్యం'గా ప్రసాదం పెడతారు. చెంచులు తేనెటీగలను 'దైవ' సమానంగా భావిస్తారు.

1. చెంచులు వారి నమ్మకాలను, విశ్వాసాలను ఆరాధ్య దైవాలపై ప్రగాఢ విశ్వాసం ఉంచుతారు. వీళ్ళు సాంఘిక జీవనంలో ఒక భాగం దైవారాధన చేస్తారు.

2. స్త్రీలు గర్భవతులు కాని యెడల కుటుంబ దైవాలు ఆగ్రహించాయని వాటికై పూజలు చేస్తారు.

3. వీళ్ళు ఏదైనా పనిని ప్రారంభించినప్పుడు దేవతలను పూజించి, ఆ పని చేస్తారు.

3.4.21. భాష:

చెంచుల మాతృభాష తెలుగు. వీరు తెలుగునే మాట్లాడుతారు. వీళ్ళు మాట్లాడే తెలుగు భాష ఇతరులకు అర్థం కాదు. ఎందుకంటే వీళ్ళు మాట్లాడటం (ఉచ్ఛరణ) లో తొందరపాటు ఎక్కువ ఉండడం వలన పదాలు ఇతరులకు సరిగా అర్థం కావు. వీళ్ళ తొందరపాటు వలన పదాలలో ద్విత్వాలు, హ్రస్వాలు, దీర్ఘాలు లోపిస్తాయి. వీళ్ళు ఎక్కువగా అటవీ ప్రాంతాలలో నివసించడం వలన, ఆయా ప్రాంతాల వాతావరణం వీరికి అలవాటు పడుతుందని గిరిజన శాస్త్రకారుల అభిప్రాయం. వీళ్ళు అటవీ వాతావరణాన్ని వదిలి నాగరికత సమాజంలో వచ్చిన సంఘ మర్యాదలు, సంఘంలోని వ్యక్తులు తెలుగు భాషలోని పదాలను, వాక్యాలను ఏ విధంగా మాట్లాడాలో నేర్చుకుంటారు. వీళ్ళ మాతృభాష తెలుగును ఈ క్రింది విధంగా ఉచ్ఛరిస్తారు.

ఉదా:

అన్నం	-	బువ్వ లేదా కూడు
రసాన్ని	-	చారు
నాన్న	-	అబ్బా లేదా అయ్యా
ఓరె	-	ఓర
పోరా	-	పోసి

అక్కడికి పోదాం రా - అక్‌డికి బోదెం రసి

సినిమాకు పోదాం రార - సెనెమెక్ బొదెంర రార్‌సి

ఇంటి పోదాం రార - యింటికె బొందంరసి

అక్కడికి పోదాం రార- అడ్‌కి పోదెంర్ సి

ఎక్కడికి రా - యిడికి రేర్‌సి... మొదలగునవి

3.4.22. చెంచు 'గద్దె':

ఈ 'గద్దె' ప్రధానంగా వ్యాధులు ద్వారా నయం కానప్పుడు, కుటుంబ సమస్యలకు ఏదైనా వస్తువులు లేదా ఆవులు, మేకలు, ఎద్దులు అడవులలో మేయడానికి పోయినపుడు దారి తప్పి ఇంటికి రానప్పుడు... మొదలగు విషయాలలో ఈ 'గద్దె'ను చెంచులు ఆశ్రయిస్తారు. ఈ గద్దెను చెంచులలో బాగా పెద్ద వాళ్ళే చేస్తారు. ఈ గద్దెగాడు చాలా క్రమశక్షణతో వుంటాడు. ఈ గద్దె ప్రధానంగా రాత్రి 10 గంటలనుండి తెల్లవారుజామున 4 గంటల వరకు కొనసాగుతూనే ఉంటుంది. ఈ గద్దె చేసేటప్పుడు ఒక 'తప్పెట' లేకుండా గద్దె సాగదు. అంతేకాక కుంకుమ, టెంకాయ ఈ గద్దెలో ఉండాలి. ఈ గద్దె చేసేటప్పుడు ముఖ్యంగా కట్టెల ముందు కూర్చొని గద్దెను చెప్పాలి. ఈ గద్దె గాడు గద్దెను చెప్పేటప్పుడు తమ కుల దేవతలతో పాటు మిగిలిన దేవతలను కూడా ప్రార్ధిస్తాడు. ఈ గద్దె చెప్పేటప్పుడు గద్దె గాడికి ఒంటిమీద 'గోచీ' తప్ప ఇంకా ఏమి బట్టలు ఉండకూడదు. ఈ గద్దెగాడు గద్దె చెప్పేటప్పుడు ముందుగా ఈ విధంగా ప్రారంభిస్తాడు.

ఉదా:

"సన్న సన్న పూలన్ని చందమామ
ఒక బ్యండ్లవేసి చందమామ ॥2॥
ఆ బండి పేయింది చందమామ
దద్నాల్దాకా చందమామ
దద్నాలన్‌మయ్య చందమామ
పూలెయ్యో పూలో చందమామ
పూలయ్యో పూలో చందమామ...
ఇంచక్కని పూలో చందమామ
ఒవ్వరు ప్యంపినారే చందమామ ॥2॥

దాద్నాలన్మయ్య చందమామ
నీక్ ప్యంపినాడే చందమామ ॥2॥
పాల్ట్ల దాకా చందమామ ॥2॥
పాల్ట్ల ఆంజనయ్య చందమామ
పూలయ్యో పూలో చందమామ ॥2॥
ఇంచక్కన్ పూలో చందమామ
అవర్ ప్యంపినారే చందమామ ॥2॥
పాల్ట్ల అన్మయ్య చందమామ
నీక్ ప్యంపినాడే చందమామ ॥2॥
సన్న సన్న పూలన్ని చందమామ
ఒక బ్యండ్లవేసి చందమామ ॥2॥
ఆ బండి పేయింది చందమామ
మ్యారడ్గు దాకా చందమామ ॥2॥
మ్యారడ్గు ఆంజయ్య చందమామ"
పూలయ్యో పూలో చందమామ
పూలయ్యో పూలో చందమామ...."[49]

పాద సూచికలు

1. సూర్యధనంజయ్, నల్లగొండ జిల్లా బంజారా సాహిత్యం - జీవన చిత్రణ, పుట.6.
2. సూర్యధనంజయ్, నల్లగొండ జిల్లా బంజారా సాహిత్యం - జీవన చిత్రణ, పుట.7.
3. కుసుమ కుమారి, రమావత్, బంజారాల చరిత్ర(ఆంధ్రలో వికాస ప్రస్థానం), పుట.3,5.
4. గోనా నాయక్, సుగాలి సంస్కృతి-భాషా సాహిత్యాలు, పుట. 12,13,14,15,16,17.
5. గోగులోత్ చంద్రూ నాయక్, 80సం॥, తారాసింగ్ బాయి తాండా, వరంగల్ జిల్లా.
6. భూక్య, తిరుపతి, లంబాడీ భాషా సాహిత్యాలపై తెలుగు భాష ప్రభావం, పుట. (ఎమ్.ఫిల్ అముద్రిత గ్రంథం) పుట. 10-11.
7. బీ.చినియా నాయక్, బంజారా చరిత్ర (సంస్కృతి - ప్రగతి) పుట. 26-27.
8. బీ.చినియా నాయక్, బంజారా చరిత్ర (సంస్కృతి - ప్రగతి) పుట. 171-172.
9. సూర్యధనంజయ్, నల్లగొండ జిల్లా బంజారా సాహిత్యం జీవన చిత్రణ, పుట.33.
10. గోనా నాయక్, సుగాలి సంస్కృతి-భాషా సాహిత్యాలు, పుట. 31.
11. గోనా నాయక్, సుగాలి సంస్కృతి-భాషా సాహిత్యాలు, పుట. 34.
12. రాంబాబు, నూనావత్, బంజారా-తెలుగు జాతీయాలు తులనాత్మక పరిశీలన, పుట. 27-28.
13. సభావట్ గోగిలి బాయి, 70 సం॥ ప్రకాశం జిల్లా, యర్రగొండపాలెం (మం), పాలుట్ల.
14. సూర్యధనంజయ్, నల్లగొండ జిల్లా బంజారా సాహిత్యం - జీవన చిత్రణ, పుట. 45,46
15. కొడావత్ లక్ష్మీబాయి, 40 సం॥ గుంటూరు జిల్లా, మాచెర్ల (మం), కొత్తపుల్ల రెడ్డి, సుగాలి తండా.
16. సూర్యధనంజయ్, నల్లగొండ జిల్లా బంజారా సాహిత్యం - జీవన చిత్రణ, పుట.93.
17. సూర్యధనంజయ్, నల్లగొండ జిల్లా బంజారా సాహిత్యం జీవన చిత్రణ, పుట.92.
18. సూర్యధనంజయ్, నల్లగొండ జిల్లా బంజారా సాహిత్యం జీవన చిత్రణ, పుట.94.
19. బీ.చినియా నాయక్, బంజారా చరిత్ర (సంస్కృతి - ప్రగతి) పుట. 199-200.
20. వెంకటేశ్వర్లు, ఏకుల, యానాది జీవిత చిత్రం, పుట.11
21. రాఘవయ్య, వెన్నెలకంటి, యానాది, పుట. 52,53.
22. తిరుపతయ్య, తిరువీధుల, యానాది గిరిజనుల గోత్రమాలిక, పుట. 25,26,27.
23. వెంకటేశ్వర్లు, ఏకుల, వెన్నెల నవ్వు (యానాది నవల), పుట.41.
24. రాఘవయ్య, వెన్నెలకంటి, యానాది, పుట. 52,53
25. రాఘవయ్య, వెన్నెలకంటి, యానాది, పుట. 38,39.
26. రాఘవయ్య, వెన్నెలకంటి, యానాది, పుట. 173,174.
27. రాఘవయ్య, వెన్నెలకంటి, యానాది, పుట. 85.

28. వీరయ్య, పాలపర్తి, ఎఱుక, పుట. 46 - 47.
29. లలిత, వకుళ భరణం, ఆంధ్రప్రదేశ్‌లో విముక్తి జాతులు. పుట. 99.
30. వీరయ్య, పాలపర్తి, ఎఱుక, పుట. 42
31. ప్రభాకర్, వగిలి, కుర్రు ఏకలవ్యుని చరిత్ర, పుట. 141.
32. ప్రభాకర్, వగిలి, కుర్రు ఏకలవ్యుని చరిత్ర, పుట. 135.
33. వీరయ్య, పాలపర్తి, ఎఱుక, పుట. 48.
34. ప్రభాకర్, వగిలి, కుర్రు ఏకలవ్యుని చరిత్ర, పుట. 150.
35. వీరయ్య, పాలపర్తి, ఎఱుక, పుట. 63.
36. వీరయ్య, పాలపర్తి, ఎఱుక, పుట. 69.
37. ఆదివారం, వార్త, ప్రొ॥ ననుమాస స్వామి, వృత్తి పురాణాలు, పుట.6.
38. శ్యామల. కె, చెంచు, పుట. 12,13
39. శ్యామల. కె, చెంచు, పుట. 12,13
40. శేషగిరి రావు, గురుగు బెల్లి, అభివృద్ధి పథంలోకి అడుగిడుతున్న నల్లమలై అడవులలోని చెంచుల సామాజిక,ఆర్థిక జీవనం మరియు విద్య,(అముద్రిత పి.హెచ్.డి. గ్రంథం)పుట. 54.
41. నిమ్మల పోతమ్మ 40సం॥, పాలుట్ల, యర్రగొండపాలెం(మం॥), ప్రకాశం జిల్లా.
42. నిమ్మల పోతమ్మ 40సం॥, పాలుట్ల, యర్రగొండపాలెం(మం॥), ప్రకాశం జిల్లా.
43.శేషగిరి రావు, గురుగు బెల్లి, అభివృద్ధి పథంలోకి అడుగిడుతున్న నల్లమలై అడవులలోని చెంచుల సామాజిక,ఆర్థిక జీవనం మరియు విద్య,(అముద్రిత పి.హెచ్.డి. గ్రంథం)పుట. 31,32.
44. దంసాని ఈదమ్మ 40సం॥, పాలుట్ల, యర్రగొండపాలెం(మం॥), ప్రకాశం జిల్లా.
45. శేషగిరి రావు, గురుగు బెల్లి, అభివృద్ధి పథంలోకి అడుగిడుతున్న నల్లమలై అడవులలోని చెంచుల సామాజిక,ఆర్థిక జీవనం మరియు విద్య,(అముద్రిత పి.హెచ్.డి. గ్రంథం)పుట. 39,40.
46. శేషగిరి రావు, గురుగు బెల్లి, అభివృద్ధి పథంలోకి అడుగిడుతున్న నల్లమలై అడవులలోని చెంచుల సామాజిక,ఆర్థిక జీవనం మరియు విద్య,(అముద్రిత పి.హెచ్.డి. గ్రంథం)పుట. 84.
47. నెక్కంటి చెంచు గూడెంకు చెందిన జల్ల అంజమ్మ చెప్పింది.
48. శ్యామల. కె, చెంచు, పుట. 14.
49. గిరిగింజ-గిరి మల్లెలు (నల్లమల అడవి బిడ్డలైన చెంచుల గీతాలు) పుట. 3,4.

నాలుగవ అధ్యాయం

4. గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల గిరిజన పాటలు - విశ్లేషణ

ఏ జాతికైనా, ఏ తెగకైనా మౌఖిక సాహిత్యం లేకుండా ఉండదు. వారికంటూ కొన్ని కథలు, గేయాలు, శ్రమ, శృంగార సంబంధ గాథలు ఉంటాయి. అలాగే అందమైన అడవి ఒడిలో జీవించే గిరిజనుల మౌఖిక సాహిత్యం లో పాటలు, సామెతలు, పొడుపు కథలు కట్టు కథలు ఉంటాయి. గిరిజనులు ఆ పాటల వల్ల ఆనందాన్ని, ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని పొందుతారు.

గిరిజనుల భాషకి లిపి లేకపోవడం వల్ల వాళ్ళ భావోద్వేగాలు, ఆలోచనలు, లిఖిత రూపం పొందలేక పోయాయి. గిరిజనులు మాట్లాడుకొనే భాష కలిగి ఉండడం వల్ల ఆ భాషలోనే వాళ్ళు వాళ్ళ సుఖ దు:ఖాలను పాటలుగా మల్చి పాడుకొంటుంటారు. అయితే గిరిజనులు ప్రధానంగా అడవి జీవితాన్ని కలిగి ఉండడం వల్ల వాళ్ళు మౌఖిక సంబంధమైన పాటలకి ప్రత్యేక ప్రేరణ.

ప్రకృతిలోని కొండలు, కోనలు, పక్షులు, సెలయేళ్ళు రకరకాల ధ్వనుల ప్రేరణతో వాళ్ళు తీసిన కూనిరాగాలు పాటలై ఉంటాయి. ఈ పాటలు ప్రధానంగా శబ్ద ప్రధానంగా ఉంటాయి. గిరిజనులు గుంపులుగా చేరి వివిధ సందర్భాలలో గొంతుకలిపి పాడుతుంటారు. ఈ పాటలకి లిపి లేకపోవడం వల్ల వాటి రాగ, తాళాలు వివరించి చెప్పడం కష్టం. ఆ పాటల్లోని ప్రధాన భావాలను వివరించడానికి మాత్రమే పూనుకొన్నాను.

"గిరిజన జీవితంలో కవిత్వం, నాటకం, కథలు, సంగీతం వంటి ప్రక్రియలు కలిసే వుంటాయి. వీరి కవిత్వ రూపాల్లో సరదా పాటలు, జోల పాటలు, భక్తి పాటలు, శృంగార పాటలు, మృత్యు సందర్భాల్లో పాడే పాటలు, పెళ్ళి పాటలు, వేటాడేటప్పుడు పాడే పాటలు, నృత్య పాటలు, మంత్రగాల్లు పాడే పాటలు, వ్యంగ్య కవిత్వం, పురాణ గాథల కవిత్వం, సూక్తులు, పొడుపు కథలు, సామెతలు, నీతి కథలు, వైరాగ్య కథలు, వీర గాథలు, హాస్య కథలు... ఇలా అనేక కథలు, పాటలు కవిత్వం కన్పిస్తాయి."[1] అని నదీం హస్నైన్ పేర్కొన్నారు.

"మానవ సాంస్కృతిక వికాస పరిణామంలో భాష మొదటి దశ. లిపి రెండవ దశ. భాషా పరిణామ దశకూ లిపి పరిణామ దశకూ మధ్య శతాబ్దాల చరిత్ర దాగి ఉంది. ప్రపంచంలోని అనేక భాషలకు లిపి ఉంది. కానీ చాలా ఆదిమ జాతులు మాట్లాడే భాషలకు లిపి లేదు. అలాగే లిపి లేని భాష ఉంటుంది కానీ భాష లేని జాతి లేదని చెప్పవచ్చు. లిపి లేని భాషలన్నీ కూడా సాహిత్య పరిణామ క్రమంలోని రెండవ దశను చేరని జాతులుగా పేర్కొనడం సముచితంగా ఉంటుంది. గిరిజన జాతులు ముఖ్యంగా భాషా పరిణామ క్రమంలోని మొదటి దశలోనే ఉన్నాయని చెప్పాలి. అందువల్లనే గిరిజన తెగలవారు సాంస్కృతికంగా. సామాజికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్నారు. లిపిలేని జాతుల్లో సాహిత్యం మౌఖికంగానే చలామణి అవుతుంది. మౌఖిక వాఙ్మయం ఒక తరం నుండి మరొక తరానికి పరంపరానుగతంగా చేరవేయబడుతుంది. అనేక పదాలు లయబద్ధతతో పాటగా మారుతాయి. 'పాట' మొదట జానపదుల నోళ్ళలో నాని, ఆ తరువాత ఒక తరం నుండి మరో తరానికి వ్యాప్తి చెందుతుంది.

సాంస్కృతిక పరిణామ క్రమంలో గిరిజనుడే మొదటి గాయకుడు. ఆ గిరిజనుడు మొదట జానపదుడు గానూ, ఆ తర్వాత నాగరికుడు గానూ పరిణామం చెందాడు. కొండల్లో, కోనల్లో అనేక రాగాలతో పాటలు పాడుతూ, ఆడుతూ తిరిగాడు గిరిజనుడు. గిరిజనుడే దిన దినాభివృద్ధి చెందుతూ జానపదునిగా, నాగరికుడిగా విలసిల్లాడు. అందువల్లనే శాస్త్రీయ సంగీతానికి, గేయ ఆవిర్భావానికి గిరిజనుడే మూలమని చెప్పవచ్చు. గేయంలోని తాళం, లయలు శాస్త్రీయ సంగీతానికి, ఛందస్సుకు మూలమయ్యాయి. ఆదివాసులైన యానాదులు, సవరలు, కోయలు, చెంచులు మొదలైన వారందరూ గేయకర్తలే"[2] అని సూర్యధనుంజయ్ పేర్కొన్నారు.

గిరిజనులకు 'పాట' అంటే ప్రాణం. ముఖ్యంగా బాల్యం మొదలుకొని వృద్యాప్యం వచ్చే వరకు అన్ని వయస్సుల్లోనూ అన్ని ఉత్సవాల్లోనూ అనేక రకాల పాటలు పాడుతారు. అంతేకాక 'పాటలు' లేకుండా గిరిజనుల వివాహ వేడుకలు,

పండుగలు జరుపుకోరు. పురుషులు డప్పు దరువు కొడుతుంటే గిరిజన స్త్రీలు పాటలు పాడుతూ గుంపుగా నృత్యం చేస్తూ వుంటారు, ఈ సంప్రదాయం నేటికీ కూడా ఉంది.

ప్రకాశం, గుంటూరు, నెల్లూరు జిల్లాల గిరిజనులు జరుపుకొనే పండుగలలో, తిరునాళ్ళలో, ఉత్సవాల్లో, వివాహాల్లో, దైవ కార్యక్రమాల్లో, వ్యవసాయ పనుల్లో, కుటుంబ... మొదలైన కార్యక్రమాలు చేస్తున్నపుడు ఎక్కువగా పాటలు పాడుతుంటారు. గిరిజనులలో పాటరాని స్త్రీ గాని, పురుషులు గాని ఉండరు.

గిరిజన పాటలు:-

గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల గిరిజన పాటలను ఈ క్రింది విధంగా వర్గీకరించడమైంది.

1. బంజారా పాటలు 2. యానాదుల పాటలు 3. ఎరుకల పాటలు

4. చెంచు పాట**లు**

4. 1. బంజారా పాటలు

4.1.1. బంజారా భక్తి పాటలు:

బంజారాలు వెంకటేశ్వర స్వామిని స్తుతించే సందర్భంలో పాడే పాట-

"బాలాజీర్ దేవళేమా జాగ కుణ బారగే
జాగ హామ్ బారగేరే బాలాజీరో పంతియో
బాలాజీర్ దేవళేమా పాణి కుణ
పాణి హామ్ ఛణకగరే బాలాజీర్ పంతియో
బాలాజీర్ దేవళేమా ముగ్గు కూణ నాకగే
ముగ్గు హామ్ నాకగేరే బాలాజీరో పంతియో
బాలాజీర్ దేవళేమ ఛరీ కుణ కోదగే
ఛరియే హామ్ కోదగేరే బాలాజీర్ పంతియో
బాలాజీర్ దేవళేమా టోకణ్ కుణ చోడగే

టోకణ్ హామ్ చోడగేరే బాలాజీర్ పంతియో

బాలాజీర్ దేవళేమా భోగ్ కుణ లగాడగే

భోగ హామ్ లగాడగేరే బాలాజీరే బాలాజీర్ పంతియో.''[3]

బంజారాలు వేంకటేశ్వర స్వామిని దర్శించడానికి వెళ్తున్నప్పుడు బంజారా స్త్రీలు పైన పేర్కొన్న పాటను పాడుతారు. అయితే ఈ పాటలో ప్రధానంగా వీరు 'వెంకటేశ్వర స్వామి దేవాలయం ముందు ఎవరు వాకిలి ఎవరు తీశారు? ఎవరు ఊడ్చారు? ఎవరు కాల్లాపు చల్లారు? ఎవరు ముగ్గులు వేశారు? ఎవరు పూజ చేశారని అడిగితే మేమే చేశామని బంజారా భక్తులు సమాధానం ఇస్తారు అని అర్థం.

''యా బాలాజీ సాయి వేస్ బాపు

వాటు గాటు మా సాయి వేస్ బాపు

కచ్చా బచ్యామా సాయి వేస్ బాపు

గాము ఘోటు మా సాయి వేస్ బాపు

బలద్ గావుడిన ఆంచో రకాడేస్ బాపు

గోర్లి చేళిన కాపాడేస్ బాపు

వాల్ వంగోలిమా సాయి వేస్ బాపు

పాని పావుసేమా సాయి వేస్ బాపు

మలకేన హారిభరన్ రకాడేస్ బాపు

తోన దినేజకో నాళలేర్ పుర్ కరేరస్ బాపు''[4]

ఈపాటలో ''ఓ వేంకటేశ్వర స్వామి మమ్ములను కాపాడు తండ్రి. మేము వేరే గ్రామాలకు వెళ్ళినప్పుడు మార్గ మధ్యలో ఎటువంటి ప్రమాదం కలగకుండా, మమ్ములను కాపాడు తండ్రీ. అలాగే మా పిల్లలను, పెద్దలను ఎటువంటి అనారోగ్యాలకూ గురికాకుండా కాపాడు తండ్రీ. మా పశువులను, కౄర జంతువుల నుండీ, సుడిగాలి నుండీ రక్షించు తండ్రీ'' అని అని బంజారాలు వెంకటేశ్వరుని వేడుకోవటం కనిపిస్తుంది.

బంజారాలు శ్రీరామ లక్ష్మణుల్ని పూజించేటప్పుడు ఈ క్రింది గేయాన్ని పాడతారు.

"అసి-ధరతి పరె రామన్ లచమణ్ చలెగె

ఓరి బీరే చాలిరే సీతా మాత ధరతి టోపరె భోయిరె

ధరతి టోపరె డ్వాలేతి ధరతి టోపరె గమతేతి

అసి-ధరతి పరె రూపాన్ రాము చలెగె

ఓరి బీరే సీతామాత ధరతి టోపరె భోయిరె

ధరతి టోపరె డ్వాలేతి టోపరె గమతేతి

అసి ధరతి పరె నాయక్ లోక్ చలెగె

ఓరె భీరే చాలిరె సీతామాత ధరతి టోపరె భోయిరె

ధరతి టోపరె డ్వాలేతి టోపరె గమతేతి

కూర వీరి దేవళేమా ఘూలేరె హింజెళో

ఉత రామన్ లచమణ్ హించరె హింజెళో"[5]

బంజారాలు హోళి పండగ సమయంలో స్త్రీ, పురుషులు అంతా కలిసి శ్రీరాముని, లక్ష్మణుని తలచుకుంటూ గుంపుగా ఏర్పడి పాట పాడుతారు. వీరు హోళి పండుగను బాగా చేసుకుంటారు. వీరికి ఈ పండగ వచ్చిందంటే చాలా సంతోషపడుతారు. ఈ పండుగలలో వీరు వివిధ రంగులతో బంజారా యువకులు వరసైన అమ్మాయిల మీద రంగులు కూడా చల్లుతారు. అంతేకాకుండా బూతు గేయాలు కూడా పాడుకుంటూ హాస్యంగా ఉంటారు. వీరు హోళి సమయంలో భక్తి గేయాలకు అధిక ప్రాధాన్యత ఇస్తారు.

హనుమంతుని పూజించేటప్పుడు బంజారాలు ఈ క్రింది పాటను పాడుతారు.

"యా హనుమాన్ బాపు

సోట ఝులన్ సమణక్ రేస్ బాపు

డాక్కి జోగిర్ మాత్తేమ సోటాతి మారేస్ బాపు

పాప్పిన పర్కరేస్ బాపు

ధర్మిన వర కరేస్ బాపు

కపట్ కరెజేన్ చపట్ కరేస్ బాపు

కూడ్ కరెజేన ధూడ్ కరేస్ బాపు.''[6]

బంజారాలు ఆంజనేయ స్వామిని పూజ చేసేటపుడు భక్తి శ్రద్ధలతో చేస్తారు. వీరు ఈ స్వామికి వారు పూజ చేయటానికి 'చూర్మో'ను తయారు చేస్తారు. ఒక 'చరి' అంటే, మూడు రాళ్ళ పొయ్యి ఏర్పాటు చేసి, దాని పైన రొట్టెలు తయారు చేసి, ఆ రొట్టెలను ముక్కలు ముక్కలుగా తుంచి, బెల్లం, నెయ్యి వేసి బాగా బెల్లం కలిపి తయారు చేసిన ఒక వంటకం. దీనిని ''చూర్మో'' అంటారు. అపుడు పూజ చేస్తున్న వ్యక్తి స్వామి వారిని పొయ్యి రాళ్ళలో నైవేధ్యం పెట్టి, నెయ్యి వేసి, చెంబులో నీళ్ళు తీసుకొని, మూడు పక్కల చల్లి, స్వామి వారి పైన చల్లి, అందరూ కలిసి పైన పేర్కొన్న పాటలాగా అందరూ గ్రూపుగా తయారై దండం పెడతారు. ఈ గ్రూపులో ఉండే ఒక పెద్ద మనిషి స్వామి వారిని తాండ వాసులను, పశువులను, పంటలను, మమ్ములను కాపాడు తండ్రీ' అని ప్రార్థిస్తాడు.

వేంకటేశ్వరస్వామిని స్తుతించుట:

''యా బాలాజీ బాపు హమార్ నంగరీర్ సాయివేస్ బాపు

హమార్ బాల్ బచ్చా, గావడి, గోదార్ సాయివేస్ బాపు

హమార్ దోక్కాటన్ సుఖం దేస్ బాపు

పంట పైరన్ బర్కత్ దేస్ బాపు

కళెంకిన్ పరెకరెస్ ధర్మిన్ పరెకరెస్ బాపు

సావుకారైన సమణక్ రకాడేస్ బాపు

కచేరీర్ పాచెన చలాయేరస్ బాపు

ఈ వరసరో పూజ తోన పూంచో కారల బాపు.''[7]

బంజారాలు శ్రీ వేంకటేశ్వర స్వామి పూజ చేసేటప్పుడు స్వామి వారికి నైవేద్యం పెట్టి దండం పెడతారు. బంజారాలకు శ్రీ వేంకటేశ్వర స్వామి పండుగ, పూజ అంటే

మహా ఇష్టం. వీరికి ఈ స్వామి అంటే యనలేని భక్తి ఎక్కువ. ఈ స్వామి కోసం బంజారాలు ఎండాకాలం వచ్చిందంటే తిరుపతి వెంకటేశ్వరస్వామి దర్శనానికి వెళ్ళుతుంటారు.

'ఓ శ్రీ వేంకటేశ్వర స్వామీ! మా తాండ వారిని, పిల్లలను, పెద్దలను, పశువులను చల్లగా కాపాడు తండ్రీ. మాకు ఏ రోగం రానివ్వకుండా సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించు తండ్రి. అలాగే మా పంట పైరులను మంచిగా పండేటట్లు కాపాడు తండ్రి. మమ్ములను దుష్టుల నుండి కాపాడు తండ్రీ. మాకు అప్పు బాధ నుండి కాపాడు తండ్రీ.' అని బంజారాలు స్వామిని ప్రార్థన చేస్తారు.

ఇలవేల్పు పోలేరమ్మను పూజించుట:

"యాడి తోన బారకాడేరి వేళ యేగి
యాడి నీద్ కసన ఆవరీచ
యాడి గుడిమ బేసేరి వేళ యేగి
యాడి నీద్ కసన ఆవరీచ
యాడి హథక ఘాలేరి వేళ యేగి
యాడి నీద్ కసన ఆవరీచ
యాడి థాళి మారేరి వేళ యేగి
యాడి నీద్ కసన ఆవరీచ
యాడి తార జాతర సాగేరి వేళ యేగి
యాడి నీద్ కసన ఆవరీచ
యాడి నారళ్ ఫోడేరి వేళయేగి
యాడి నీద్ కసన ఆవరీచ."[8]

బంజారాలు తమ ఇంటి దేవత అయిన పోలేరరమ్మను పూజ చేసేటప్పుడు పైన పేర్కొన్న పాట దేవిని వర్ణిస్తూ పాటను పాడుతారు. "అమ్మా! తల్లీ! నిన్ను బయటికి తీసేవేళ అయింది ఇన్ని రోజులు నిద్రలోనే వున్నావు కదా! ఇప్పుడు మేము నీకు పూజలు

చేస్తున్నాం. ఇప్పుడైన నిద్ర లేచి మమ్మల్ని పిల్లలను, పెద్దలను, కాపాడు తల్లీ! అంతేకాకుండా మా జంతువులను క్రూరమృగాల నుండి కాపాడు తల్లీ!" అనేది ఈ పాటలో ఉన్న అర్థం.

ఇలాంటి పాటలు మన రాష్ట్రంలో నివసిస్తున్న బంజారాలు పోలేరమ్మ పూజ చేసేటప్పుడు పాడుతారు.

ఆంజనేయస్వామిని పూజించేటప్పుడు బంజారాలు ఈ కింది పాటను పాడుతారు.

"యా బాపు గాదవాళో
హనుమాన్ సాయివేస్
ఆజ్ తోన ఈ ఆదమ్
భోగ్ దేరోచ దేఖ్ బాపు
ఓర్ బాల్‌బచ్చాన
సాయిరాకాడేస్ బాపు
బళద్, గావడిన, ఖాడున
ఛేళి, భ్యాసి, గోర్లిన
సాయి రా కాడేస్ బాపు
గరీబ హటయేస్
షావుకారేన సమ్‌నక్
రాకాడేస్ బాపు
దోక్ డాళ్ హటాయేస్
ఖేతారి హరి భరి
రాకాడేస్ బాపు
సాయి వేజో మారాజ్."[9]

బంజారాలు భక్తి గేయాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. వీరు ఆంజనేయ

స్వామిని పూజ చేసేటప్పుడు పైన పేర్కొన్న పాటను పాడుతారు. మన రాష్ట్రంలో నివసిస్తున్న బంజారాలు అందరూ ఇలాంటి భక్తి పాటలను స్వామి పూజ ముందు నిలబడి పాడి వినిపిస్తారు.

వీరు ఆంజనేయస్వామిని 'ఓ నా తండ్రీ! మహిమ దేవ హనుమంతుడా అని ఆరాధిస్తారు. వీరు ఏ దేవునికి పూజ చేస్తారో ఆ దేవుని పేరుతో పూజ చేసి ప్రార్థిస్తారు. వీరు స్వామిని 'తండ్రీ! ఈ రోజు నీకు ఫలాన మనిషి పూజ చేసాడు వారి కుటుంబాన్ని చల్లగా చూడు. వారిని చల్లగా ఉండేటట్లు కాపాడు తండ్రీ! వారి పిల్లలను పెద్దలను కాపాడు తండ్రీ! వారి ఆవులను, గొర్రెలను, బర్రెలను దుష్టశక్తుల నుండి రోగాల నుండి కాపాడు తండ్రీ! నీకు పూజ చేసే వారిని అప్పులపాలు కాకుండా చూడు స్వామీ! అతనికి ఎప్పుడైన అప్పు అవసరం అయితే అప్పు ఇచ్చే వ్యక్తిని వెంటనే చూపేట్టు స్వామీ! అతని పంట పొలాలు పచ్చగా ఉండేటట్టు కాపాడు తండ్రీ అని ప్రార్థిస్తారు.

బంజారాలు తమ కుల దేవత మంత్రాల్ దేవతను పూజ చేసేటప్పుడు పాడే గేయం.

"దేకేస్ మాత్రాత్ యాడి
వరేసేర్ మా ఏక్ దాడ తోన పండగ కర్రేచ యాడి
సీతారాం పురం తాండే వాళ్ యాడి
సేవేన్ యాడి, తార్ పగల పడరేచ యాడి
తార్ పూజా కరరేచ యాడి
ఆచేన సమణక్ రకాడేస్ యాడి
బల్లాన దూర్ రకాడేస్ యాడి
హమార్ కచ్చా బచ్చానా సాయి వేస్ యాడి
గావడి, గొర్లె, చేళి ఆచ్ రకాడేస్ యాడి
సాయి వేన్ సవాయి రకాడేస్ యాడి."[10]

బంజారాలు తమ కుల దేవత అయిన మత్రాల్ దేవతకు పూజ చేసేటప్పుడు పై పాటను పాడుతారు. పూజించేటప్పుడు సాష్టాంగ ప్రమాణం చేస్తూ, 'ఓ మత్రాల్

దేవతా! మా గ్రామాన్నీ, మా పిల్లలనూ, పశువులనూ, పంట పైరులనూ కాపాడు తలీ!. అంతేకాక మాకు ఎటువంటి రోగాలు రానివ్వకుండా కాపాడు తల్లీ'' అని ప్రార్థన చేస్తారు. తమ కుల దేవత అయినా తుల్జాభవానిని పూజించేటప్పుడు ఈ క్రింది గేయాన్ని పాడుతారు.

''యాడి దేకేస్ తోళ్జా యాడి
పాలుట్ల తాండేర్ ఆదామి యాడి
దసరాయేర్ తోన పూజ కరారేచ యాడి
ఉందేర్ కచ్ఛా బచ్చాన సాయి వేస్ యాడి
దొఖాలేన దూర్ రకాడేస్ యాడి
ఘరే మ హాండి భరీ రకాడేస్ యాడి
సావుకారేన సమణక్ రకాడేస్ యాడి
పంట పైరేమా తూ కాపాడును యాడి
సాయి వేన్ సవాయి రకాడేస్ యాడి.''[11]

బంజారాలు దసరా పండుగ రోజు తమ కుల దేవత అయిన తుళ్జా భవానిని పూజించేటప్పుడు, ''తమను తమ పిల్లలను, పశువులను, మా గ్రామాన్ని, పంటలను కాపాడు తల్లీ'' అని ప్రార్థించటం పై పాటలో చూస్తారు. అంతేకాక ''తల్లీ! మాకు ఎటువంటి రోగాలు రానివ్వకుండా చూడు, మమ్మల్ని అన్ని విధాల కాపాడు తల్లీ! అని చెప్పుకుంటారు.

బంజారాలు తుళ్జా భవాని పూజ విధానం చాలా కఠినంగా ఉంటుంది. ఈ పూజ చేసే వాళ్ళు ఏమీ తినకుండా, చివరికి మంచి నీళ్ళు కూడా తాగకుండా, ఎవరితోనూ మాట్లాడకుండా ఉండి భక్తి శ్రద్ధలతో పూజచేస్తారు.

''మారే నగేరిపర లీమేరీ డ్వాలి ఛడ మామ
మారే నగేరీపరా లీమేరీ డ్వాలి ఛడ మామ
టోడలరే మామ లీమేరీ డ్వాలి ఛడ మామ

టోడలరే మామ లీమేరీ డ్వాలి ఛడ మామ
మారే నగేరిపర లీమేరీ జండా ఛడ మామ
మారే నగేరిపర లీమేరీ జండా ఛడ మామ
టోడలరే మామ లీమేరీ డ్వాలి ఛడ మామ
టోడలరే మామ లీమేరీ డ్వాలి ఛడ మామ
మారే జురాలేపర లీమేరీ డ్వాలి ఛడ మామ
మారే జురాలేపర లీమేరీ డ్వాలి ఛడ మామ
టోడలరే మామ లీమేరీ డ్వాలి ఛడ మామ
టోడలరే మామ లీమేరీ డ్వాలి ఛడ మామ
మారే జురాలేపర లీమేరీ జండ ఛడ మామ
మారే జురాలేపర లీమేరీ జండ ఛడ మామ
టోడలరే మామ లీమేరీ డ్వాలి ఛడ మామ
టోడలరే మామ లీమేరీ డ్వాలి ఛడ మామ
మారే నగేరిపర లీమేరీ డ్వాలి ఛడ మామ
మారే నగేరిపర లీమేరీ డ్వాలి ఛడ మామ
టోడలరే మామ లీమేరీ డ్వాలి ఛడ మామ
టోడలరే మామ లీమేరీ డ్వాలి ఛడ మామ[12]

ఈ పాటను బంజారాల కుల దేవత అయిన పోలేరమ్మ, తుల్జా భవాని, మైసమ్మ మొదలగు దేవతల పండుగలనాడు పాడతారు. 'ఓ మామ! నా పూజ పందిరి మీద వేప చెట్టు ఆకులు లేవు, నీవు వెళ్ళి ఆ వేప చెట్టు ఆకు తీసుకొని రాగలవు ఆ చెట్టు ఆకులు లేకపోతే పందిరికి అందం రాదు. నీవు వెళ్ళి వేప చెట్టు ఆకు తీసుకొని రాగలవు' అని అర్థం.

బంజారాలు తమ దేవుళ్ళను పూజ చేసేటప్పుడు, ఆ పూజ పందిరి మీద వేప చెట్టు ఆకు తప్పని సరిగ్గా ఉంటుంది. వీరు తమ దేవుళ్ళను పూజించేటపుడు బలి దానం ఒక ఆచారంగా ఉంది. వీరు తమ కుల దేవతలను పూజించేటపుడు ప్రతిఒక్కరు

ఒక కోడిపుంజు గానీ, మేక పోతు గానీ, దేవతలకు బలి ఇస్తారు. వీరు ఇలా చేయడం వల్ల వీరి దేవత తమ పంటల్ని, పశువుల్ని, పిల్లల్ని కష్టాల బారి నుండి రక్షిస్తుందని భావిస్తారు.

''దేకేస్ మారి యాడి సావిఎస్ యాడి
యాడి వర్సే వర్సేర్ తోన బకర కాట్ రే,
పూజ కర్రే యాడి
యాడివర్ తుల్జా ద్వాల్ గడియార్ యాడిచితూ
వడుబుడిర్ హత్తేర్ యాడిచీతూ
కాశీ కావడ్ కుడ్గే, వడ్ బుడ్ హంమజ్
ద్వోల్ బుతి హంమ్జ్
యాడి వర్, సావిఏస్, సావవి రాకడేస్
సరేఫత్ థార్ రకడేస్
త్వాల్జాన్ ద్వాల్ అంగడియార్ యాడి
ఆప్ సత్తేరి యాడి చీహి
పునియా దాదార్ హత్తేతి చీ
వడు బుడ్రీ హత్తెతీ చీ
యాడి ఎక్ కళతో ఎక్ కలేని యాడి
కళాన్ కేజవును యాడి
థాపర్ ముకిడిమా మారన్ డంగ్ గా ల్ జావును
బుధి గా ల్ జావును,
నంగ్గిరి థార్ చా
బాల్ బాచ థార్ చా
జీవ్ జనగీ థార్ చా
పంట ఫెర్ థార్ చా
సవుకారేన సమనక్ రాకడేస్ యాడి బాల్ బాల్ కోస్ల్ కరడేస్ యాడి

యాడి కున్ కాయి దోక్‌మెలీ ఛకో వుదేన దేస్ యాడి

యాడి వర, హత్ జోడ్‌రేచ,

యాడి హథ్ జోడరేచ

యాడి వర వర్సే దాడేర్ తోన వర్స వరస్ పండగ కరేచ యాడి

యాడి వృద్ధి ఎరిచా, యాడి ఆసమినా గోలకర్‌లేస్

యాడి పరాజవజకేన వరాబలాలేను

యాడి వర, యాడి తూ సవ్‌కార్ యాడి తూ చీ

యాడి జేరి జేన, థేస్ యాడి

యాడి జేరి జేన, థేస్ యాడి

యాడి కానేనా అంకి దేవును

యాడి తుంటేను టాంగ్ దేవును

త్వేల్జాన్ ద్వాల్ అంగడియార్ యాడి సావెస్ యాడి

యాడి బోలి బోలేస్ యాడి

యాడి తర్ పగలపడజవుచు యాడి

యాడి జేరి బాకి జేన్ దేస్

యాడి తోన దోకజకేన హథ్‌బళన్ దేస్ యాడి

యాడి సావిఎస్ సావవిరాకడేస్ యాడి

యాడి తార్ పగలపడజవుచూ...

యాడి వర,

యాడి తూ సుత్తేర్ సఫేనేమా బోలేస్ యాడి

యాడి బావ సాధ్ చేయి న్ తీ

యాడి డాకీ జోగి ఛా, లాత్ మారేస్

యాడి వర, జేరి బోలి జేన కేజో యాడి

యాడి పాపీర్ అంకిమా థార్‌సుళ్ గాలేస్

యాడి సావిఎస్ సావడి రాకడేస్ యాడి.''[13]

'ఓ తుల్జా భవాని తల్లీ! మేము నీకు సంవత్సరానికి ఒకసారి ఈ పూజ చేస్తాం. మా గ్రామాన్ని మా పిల్లలను, పెద్దలను, పశువులను, పంటలను కాపాడు తల్లీ! అలాగే మాకు ఏవైనా తెలియకుంటే మాకు తెలిసే విధంగా చెప్పు తల్లీ. మేము వేరే గ్రామాలకు వెళ్ళుతున్నప్పుడు మాకు ప్రమాదం లేకుండా కాపాడు తల్లీ. మా గ్రామాన్ని ఎటువంటి రోగాలు రాకుండా కాపాడు తల్లీ. నీవు మా తాత ముత్తాతలకు సంబంధించిన దేవతవి. మా పిల్లలకు కళ్ళు లేని వారికి కళ్ళు ఇవ్వు తల్లీ. మేము నిద్రపోతున్నప్పుడు మాకు తెలియకుంటే చెప్పు తల్లీ అనేది ఈ భక్తి పాటలోని భావం.

4.1.2 పండగ పాటలు:

"కీడి ముత్త రేల చాల ఛమ్మక్ లోలెణా
మొకడారి హారె పడ ఛమ్మక్ లోలెణా
ఘుగ్ర బోల ఆచో లాగ ఛమ్మణ్ లోలెణా
వాంక్డి బోల బల్ల లాగ ఛమ్మణ్ లోలెణా
బండ్డి బోల ఆచో లాగ ఛమ్మణ్ లోలెణా
బలియ బోల బల్ల లాగ ఛమ్మణ్ లోలెణా."[14]

ఈ పాటను బంజారా స్త్రీలు ఏదైనా పండగ లేదా ఏదైనా కార్యక్రమం జరిగేటప్పుడు పాడుతారు. బంజారా పురుషుడు 'డప్పు' కొడుతూ వుంటే బంజారా స్త్రీలు ఒక గుంపుగా తయారై అతని చుట్టూ తిరుగుతూ ఈ పాట పాడుతూ నృత్యం చేస్తారు. అంతేకాక బంజారా స్త్రీలు డప్పుకు శబ్దానికి అనుగుణంగా నృత్యం చేస్తూ, పాట పాడుతుంటారు. పెళ్ళి కాని అమ్మాయి కాళ్ళకు గజ్జెలు, చేతులకు బలియ, వాంక్డి, ఘుంగ్ర మొదలైనవి వేసుకొని 'డప్పు' ముందు నృత్యం చేస్తూ పాట పాడుతుంటుంది.

"చరమాటేడి చటి ఆంగలిరే లేకో
చరమాటేడి చటి ఆంగలిరే లేకో
కుణ కరే ఈ నంగేరిరో లేకో
కుణ కరే ఈ నంగేరిరో లేకో

సర్పాంచ్ కరే ఈ నంగేరిరో లేకో
సర్పాంచ్ కరే ఈ నంగేరిరో లేకో
చరమాటేడి చటి ఆంగలిరే లేకో
చరమాటేడి చటి ఆంగలిరే లేకో
కుణ కరే ఈ నంగేరిరో లేకో
కుణ కరే ఈ నంగేరిరో లేకో
నాయక్ కరే ఈ నంగేరిరో లేకో
నాయక్ కరే ఈ నంగేరిరో లేకో
చరమాటేడి చటి ఆంగలిరే లేకో
చరమాటేడి చటి ఆంగలిరే లేకో
కుణ కరే ఈ జూరలేరో లేకో
కుణ కరే ఈ జూరలేరో లేకో
చరమాటేడి చటి ఆంగలిరే లేకో
చరమాటేడి చటి ఆంగలిరే లేకో
కుణ కరే ఈ నంగేరిరో లేకో
కుణ కరే ఈ నంగేరిరో లేకో
హనుమాన్ కరేరో ఈ నంగేరిరో లేకో
హనుమాన్ కరేరో ఈ నంగేరిరో లేకో
చరమాటేడి చటి ఆంగలిరే లేకో
చరమాటేడి చటి ఆంగలిరే లేకో."[15]

బంజారాలు దసరా పండగ సమయంలో తుల్జాభవాని దేవతను పూజ చేసేటప్పుడు ఈ పాటను పాడుతారు. ఈ పండగ సమయంలో ఆ దేవతకు వచ్చిన కానుకలను తండా నాయకుడు లెక్కించి దానిలోనుండి కొంత డబ్బును స్త్రీలకు ఇస్తారు. ఆ డబ్బుతో ఆ స్త్రీలు కొత్త బట్టలు కుట్టించుకొంటారు.

"వరిసే దాడేరి 'కోట దవాళి' తోన మేరా
వరెసే దాడేరి లచమి తోన మేరా
వరెసే దాడేరి హనుమాన్ తోన మేరా
వరెసే దాడేరి బాలాజీ తోనా మేరా
వరెసే దాడేరి బాలాజీ తోనా మేరా
వరెసే దాడేరి మల్లికార్జున స్వామి తోనా మేరా
వరెసే దాడేరి తుల్జా భవాని తోనా మేరా
వరెసే దాడేరి దాద తోనా మేరా
వరెసే దాడేరి దాది తోనా మేరా
వరెసే దాడేరి బాపు తోనా మేరా
వరెసే దాడేరి యాడి తోనా మేరా
వరెసే దాడేరి కాక తోనా మేరా
వరెసే దాడేరి కాకి తోనా మేరా
వరెసే దాడేరి నాయక్ తోనా మేరా."[16]

'ప్రకాశం, గుంటూరు జిల్లాలో బంజారాలు దీపావళి పండుగను చాలా బాగా జరుపుకుంటారు. తెలంగాణా, రాయలసీమ ప్రాంతంలోని బంజారాలు దీపావళి పండుగను అంతంత మాత్రంగా జరుపుకుంటారు.

ఈ దీపావళి పండుగను బంజారాలు రెండు రోజుల పండుగగా జరుపుకుంటారు. ఈ దీపావళి పండుగల్లో పెళ్ళి కాని అమ్మాయిల ప్రాధాన్యత ఎక్కువగా ఉంటుంది. అయితే 'పైన పేర్కొన్న పాటలో బంజారా పెళ్ళి కాని అమ్మాయిలు రాత్రి పూట దీపారాధనతో తాండలోని ప్రతి ఇంటికి వెళ్ళి ఆ ఇంటి వారి దేవతలను గుర్తు చేసుకుంటూ దీపావళి పాట పాడుతారు. అప్పుడు ఆ ఇంటిలో పెద్ద వాళ్ళైన అమ్మ, నాన్న, చిన్నయ్య, చిన్నమ్మ, నాయనమ్మ, తాత మొదలగు వారి పేర్లుతో పాట పాడుతారు.' ఆ పాట పాడినందుకు ఆ ఇంటి వాళ్ళు ఆ గ్రూపు అమ్మాయిలకు ఆ ఇంటి స్థోమతను బట్టి

డబ్బులు ఇస్తారు. ఈ మేర పాటను పాడే అమ్మాయిలు రెండు గ్రూపులుగా విడిపోయి తాండాలోని ప్రతి ఇంటికి వెళ్ళుతారు.

హెళి పండుగ సంవత్సరానికొక్కసారి ఒకసారి వస్తుంది. మేం అందరం ఈ రోజు హెళి పండుగను చేసుకొనేటట్లు ఆడనివ్వండి. చిన్నమ్మ, నాయనమ్మ మీరు ఎవరు కోప్పడవద్దు. ఈ హెళి మాకు ఆనందాన్ని, సంతోషాన్ని ఇచ్చే పండుగ అని బంజారా యువతీయువకులు పెద్దవాళ్ళ అనుమతి తీసుకొనేటప్పుడు పాటను పాడుతారు.

"బార మీనా మాన ఆయీ బాయీ రమ్మోరీ హళీ
ఆజె మారే భీయా వూన హళీ ఖేలేదో బాయి భాయిరే
ఏక ఘరే మా సాసున్ బ్యాడి ఏకన్ ఏక్ మాతా ఫోడి
ఘర్ ఘర్ జాతాణి నాతో జోడి ఈజ్ దారూ
జగేమ నానేన మోటేన పడగే హేవ... ॥బార మీనా॥
దారు పీలేన్ ఆయో మాటి
పావో భరి లాయో బోటి బాయి
చూలే పాచ బ్యాటి ఓరి బ్యాడి బాయి
పిదోజే మా కళీకోని పక్కడలితో బాయి
బ్యాడి బాండితి బాండితి బార దాంటి
బార మీనా మా ఆయీ బాయీ రంమ్మారీ హళీ."[17]

బంజారాలు ఒక గ్రూపుగా ఏర్పడి, సారాయి తాగి పైపాటను పాడుతారు. అత్తా కోడళ్ళ మధ్య చిచ్చు పెట్టి వావి వరుసలు మరిచిపోతారు. చిన్నా, పెద్దా లేకుండా సారాయి తాగి వారి కుటుంబాలను నాశనం చేసుకుంటున్నారు. అందుకే మీరు కూడా సారాయి తాగడం మంచిది కాదు, దాన్ని మరిచిపోండి అని పై పాటలో అర్థం. బంజారాలు హెళి పండుగ వచ్చిందంటే వారి ఆనందానికి హద్దు ఉండదు. ఈ పండుగను స్త్రీ, పురుషులు కలిసి చేసుకుంటారు.

4.1.3 పెళ్ళి పాటలు:

పెళ్ళికూతురు ఇంటికి పెళ్ళి కొడుకుగానీ లేదా పెళ్ళి కొడుకు ఇంటికి పెళ్ళికూతురు గానీ వచ్చేటప్పుడు ఈ పాటను పాడుతారు.

"ఓడమాకి యతుడుపర్ బేటి
యతుడురో సోభత్ లియాని మాకి
ఓడ జోని మాకి...
ఓడమాకి నవలేరిపర్ బేటి
నవలేరి సోభత్ లియాని మాకి
ఓడజోని మాకి...
ఓడమాకి నాయకేపర్ బేటి
నాయకేరో మతరో లియాని మాకి
ఓడజోని మాకి..."[18]

ఈ పాటను పెళ్ళిళ్ళు జరిగేటప్పుడు పాడుతారు. 'ఓ తేనెటీగా! నీవు వెళ్ళి పెళ్ళివారు వస్తున్నారట. వారి క్షేమాలు కనుక్కొని, పెళ్ళి కూతురికి చెప్పు. అలాగే ఆ పెళ్ళి కూతురు క్షేమాలు తెలుసుకొని పెళ్ళి కొడుకుకు చెప్పు. అలాగే ఈ పెళ్ళికి ఎంత మంది వస్తున్నారు చిన్న,పెద్ద వారి నాయకులు ఎవరెవరు వస్తున్నారు అన్ని విషయాలు తెలుసుకొని వచ్చి నాతో చెప్పు అని మరో తేనెటీగకు చెబుతుంది.

పెళ్ళికూతుర్ని అత్తగారింటికి సాగనంపేటప్పుడు పాడేపాట:

"ధీర చలోర లచమాణ హరగీఛు
చాలతు చాలతు మరో తళవ దుకరోఛ హారగీఛు
ధీర చలోర లచమాణ హారిగీఛు
చాలతు చాలతు మర గోడ దుకరోచ రజా హరగీచు
చాలతు చాలతు మర జీవ దుకరోచ."[19]

పెళ్ళిఅయిన తర్వాత సమయంలో పెళ్ళి కూతురును తన అత్తమామల ఇంటికి పంపేటప్పుడు ఈ పాటను పాడుతారు. పెళ్ళి కూతురును తన అత్త మామలు వారి

ఇంటికి తీసుకొని పోతుంటే, పెళ్ళి కూతురు వెళ్ళే దారిలో రాళ్ళు రప్పల్లో ఆమె నడవలేక అలసిపోయి ఈ పాట పాడుకుటుంది.

పెళ్ళి కొడుక్కి 'వాదాయి' అనే ఆచారాన్ని నిర్వహించేటప్పుడు ఈ కింది పాటను పాడుతారు.

"క్వాళీ ఆవ, క్వాళీ జావ
క్వాళీ మాయీ జోగ్ సమావ
ధ్వాళో ఘోడో హంసలో
పాతళియా సవార్
మాయీాజ్ పూజా మాయీాజ్ పాతి
మాయీాజ్ బ్యాటి పూజణ్ హార్
నే వర్ రి ఝణ్ కార్
తల్లీ అత్రా డాయేరో
సాంస్ కర్ సోద్ కర్
గో సాయి బాబా! సదా సదార్."[20]

బంజారాలు పెళ్ళిళ్ళ సమయంలో మగపిల్లలకు 'వదాయి' కార్యక్రమం చేస్తారు. వదాయి అంటే 'వడుగు' అని అర్థం. ఈ వదాయిని బంజారా మగ పిల్లలు పుట్టిన తర్వాత గాని, పెళ్ళికి ముందు ఎప్పుడైన చేయవచ్చు. ఇద్దరు అన్నదమ్ములు అయితే ఇద్దరికి ఒకేసారి వదాయి చేస్తారు. ఈ వదాయి కార్యక్రమం రాత్రి సమయంలో చేస్తారు. ఒక సూదిని తీసుకొని మోదుగు కాడకు గుచ్చి, దీపం మీద కాల్చి సూదితో అన్నదమ్ముల ఎడమ రెట్టలపై చురక అంటిస్తారు. ఒకవేళ ఒకే మగ సంతానం అయితే పక్కన ఒక ధాన్యపు బస్తాను ఉంచి దానిపై చురకను అంటిస్తారు. ఈ చురకను 'గోసాయీార్ దాగ్' లేదా 'వదాయీార్ దాగ్' అని అంటారు. ఈ గొసాయీార్ దాగ్ ఇచ్చేటప్పుడు పైన పేర్కొన పాటను పాడుతూ అన్నదమ్ములకు చురక వేస్తారు.

"యాడి ఎజే
మారి బాపూరి మడిగి
చూటగీ యాడియే ॥ఆహియా॥
రేగి మారి బాపురి సోనే చాందేరి
మడిగి యాడియో ॥ఆహియా॥
కాళో పాణియైరో వాట్ లంగా దేనే
బాపు హాటో ఫరగో యాడియో ॥ఆహియా॥
ఆంగేసి ఆవో మారి నానియో, మోట్ యాడియో ॥ఆహియా॥
మారి బాపు యేరో మాళావో ఫరన్ కన్నదేకీయు
యాడియో ॥ఆహియా॥
యాడి తూజే ఘణిదాడ మారో బాపు మన్న
పాళోలఫన్ ఏకజ్ దాడేన మేలదోనో బాపు ॥ఆహియా॥."[21]

బంజారాల సంస్కృతిలో ఏడుపు (ఏడవటం) ఒక ముఖ్యమైన సాంప్రదాయంగా ఇప్పటకీ మిగిలేవుంది. ఈ ఏడుపు సంప్రదాయం ఇతర జాతుల వారికి వింతగా అనిపించవచ్చు. ఎందుకంటే ఈ ఏడుపు సాంప్రదాయం ఒక బంజారాలలో తప్ప ఏ కులంలోను కనిపించదు. ఈ ఏడుపు సాంప్రదాయం ప్రధానంగా పెళ్లిళ్ళలో ఎక్కువగా కనిపిస్తుంది. బంజారాలలో పెళ్ళిళ్ళు అయిన స్త్రీలు లేదా కుల పెద్దలైన స్త్రీలు అందరూ కలిసి పెళ్ళి సమయంలో పెళ్ళి కుమార్తెకు 'ఏడుపు' సాంప్రదాయాన్ని నేర్పిస్తారు. దీనిని 'ఢావళో' అని అంటారు. ఈ బంజారా కుల పెద్ద స్త్రీలు 'ఏడుపు' లో తల్లి, నాన్న, అన్న, తమ్ముడు, చెల్లెళ్ళు, బంధుమిత్రులును మొదలగు వారు ఎలా ఏడవాలో నేర్పిస్తారు. ఈ ఢావళో పెళ్ళి కూతురు విభిన్న రీతులలో ఏడుస్తుంటుంది.

ఈ ఏడుపు ఒక పెళ్ళిళ్ళలో మాత్రమే కాక పండగలలో, ఏదైన సందర్భాలలో కూడా పెళ్ళిళ్ళు అయిన స్త్రీలు ఏడుస్తారు. అంతేకాక ఏదైన సందర్భంలో అక్క/చెల్లి ఇంటికి అమ్మగాని, అన్నగాని, తమ్ముడు గాని వస్తే ఆమె ఏడుస్తుంది. ఆమె తన

సమస్యలను, బాధలను, కష్టాలను, సుఖాలను, 'ఏడుపు' లో చెప్పుతూ ఏడుస్తుంది. పైన పేర్కొన్న ఏడుపు పాట తన తండ్రికి కూతురు తన వేదనను తెలియజేసే సందర్భంలోనిది. ఆమె ఏడుస్తున్నప్పుడు ఆమె చేతులు తమ వారి భుజాలపై తలను ఆనించి రెండు చేతులతో కౌగలించుకొని ఏడుస్తూ ఆలపిస్తారు.

4.1.4 తాంబూలం పాట:

'సాంళోరే భాయిన్ సగా
పంచ్ పంచాయత్, రాజా భోజేరో సభా
పచారే లాఖ్, అన్ పచారే సవా లఖ్
భాయీన్ సగా, సే పచారే జోగత్
మన్ చంగాతో, కాకోటి మాజ్ గంగా
గడ్కోటామా గడ్ కాంగ్రా, హాతీజ్ పర్ ఆయేరో డాల్
అస్సో మారో సగాతో, హీరాజ్ మాయీరో లాల్
కాద్దేరిఛ పూరి, మాయీజ్ ఛ కస్తూరి
సే జాతేన వేజా పూరీజ్ హేరి
ఘోడేర్ కాన్ దోయీ బరాబర్, సెగాసణ్ దోయి బరాబర్
హ్రరీ టోపి థ్వాళో ఝుగ్లా, దూర్ దేశేతి ఆయో మార్ సగా
అస్సో సగా ఆయెతో హీరాజ్ మాయికో, లాల్ హాత్యా సెగసెణ్
జాగ్ జమ్మీర్ తస్సో నాయకూర్ యేజ్
పస్సా నాయక్ థాళీ దీనో, కోచ్చే దీనో, వార్డీనో
బేటి చ సేన,
సగ్ మల్లా కత్తీజ్ న కరీయా రవోటి
ఆంగ ఘాలూ గోళ్, లారె ఘాలూ ఖీర్
సే మీటోజ్ మీటోర నాయక్
ఆంగేర్ జలం, కూణ్ దీటోర నాయక్

హంస్ మరియాతో ఘూంస్ మరియే

పూరో మరియాతో సాంస్ మరియే

మరద్ మరియాతో నేకిన్ బుద్ధీ దీజ్ నాయక్

వర్లీ ఆంతర్ పర్ గుంతాయి

వర్లీ ఆంతర్ వర్ల్ గుంతాయి

భేళ్ తార్ ఖ్యాళ్ ఘూలోచు

ఏరో హారం తార్ ఛ నాయక్.''[22]

ఈ పాటలో 'బంజారాలు సగాయి(తాంబూలం) జరిగేటప్పుడు 'హచారా, పచారా,' జరపడం అనాదిగా వస్తున్న ఆచారం. అక్కడ సమావేశమైన బంధువులందరికి ఒక నాయక్ లేదా 'దాడి' హచారా, పచారా ను, చేసేటప్పుడు ఈ పాటను పాడి వినిపిస్తాడు. ఈ హచారా అంటే ఒక ప్రత్యేకమైన మాటల వ్యక్తీకరణగా' చెప్పవచ్చు.

ఈ హచారా పచారాను 'ఒక ప్రత్యేకమైన మాటల సమూహం' అని అంటారు. ఈ బంజారాల నిశ్చితార్థంలో 'డాడి' అంటే తాండా అంతరంగీకుడు. ఈ విధంగా అంటాడు. 'ఓ నాయకులారా! ఈ సమావేశం భోజరాజు సభతో సమానమైనది. లక్షమందిని పలకరించిన, లక్షా ఇరవై ఐదు వేలమందిని పలకరించక పోయినా, అందరిని పలకరించినట్లే భావించండి. కోటలు, గుడి రాళ్ళతోనే కట్టబడుతాయి. వజ్రం లాంటి వియ్యాలవారు మాకు దొరికారు. వియ్యాలవారు పళ్లెం, కొచ్ఛో (పంచలోహంతో చెయబడిన పాత్ర)లు ఇచ్చారు. ఆడపిల్లలు అందరికి ఉన్నారు, ఎవరైనా గొప్పలకు పోయేదేమిలేదు.' అని డాడి వియ్యపు వారిని ఉద్దేశించి మాట్లాడుతాడు. పెళ్ళి కూతురు అన్నదమ్ములను ఉద్దేశించి పాడే పాట:

''భీయారే తారి బ్యానేడేతి అవడాయి వ్యారె మతె పాడరె

చాందా గడేరో భీయావో ఆహియా!

భీయారె తు పాంచెమా చాలసెతో పచ్చిసేమా పరకె లూరే

మానే కోటారో మారె వాడి భీయావో ఆహియా!

భీయారె తు చాలసెతో తారిచాలె వళకె టూరె

హన్మపురం మేరో నరసింహులు భీయా ఆహియా!

భీయారే తు సాటె మళయేమా బ్యాసనె వాతే కరసెతో

తారి పతారి పరికెలూరే హన్మపురమేరో భీయా ఆహియా

వ్యారిడాతి వ్యారెపాడో పణెన తారి నాణకీసి భ్యానెడేతి

వ్యారెమతె పాడోరె పాలుట్ల శంకర్ భీయా ఆహియా.''[23]

బంజారా పెళ్ళి కూతురు తన అన్నదమ్ములను ఉద్దేశించి ఏడుస్తూ పాడుతుంది. 'ఓ శంకర్, నరసింహ అన్నయ్యలు మీ చెల్లెలను మరిచిపోకుండా నన్ను గుర్తుంచుకోండి. నన్ను మీరు మెట్టింటికి ఇచ్చినంత మాత్రాన నేను వాళ్ళ అమ్మాయిని కాను. నేను ఇప్పుడు మీ చెల్లెలను మీరు పంచాయితీలో మాట్లాడిన మాటలు నాకు గుర్తుకు వస్తాయి. మీరు వేరే వాళ్ళతో పగ పెంచుకొని నన్ను మరిచిపోకుండా ఉండకండి అని బంజారా పెళ్ళి కూతురైన అమ్మాయి తన అన్నయ్యల ముందు దు:ఖిస్తూ వుంటుంది. పెళ్ళికూతురు అమ్మా నాన్నల్ని ఉద్దేశించి పాడే పాట:

''యాడియే జే తారి పిలయేన తారి పేటేమా ఘాలలేన

గోక లిసతో ఆజేరో పాపి దాడో టళజాయే యాడి ఆహియా!

యాడియే జే తారి అవడికి పిలియేతి అవడాయి

కాటె మతె వేజాయేసే చులెప్యాచె బ్యాటి చ్యక్క్షణెరి యాడి ఆహియా!

యాడియే జే తరి పిలియేన సాంసదేన బ్యాసెమతె

జాయేసే ఘంగటే ఘగరారి యాడి ఆహియా!

బాబెలె తారి పిలిపాకడిరి పేచేమా కాగదేరి పూళి కరలెన

గోకలిసెతో గోకాజయుం బావలె ఆహియా!

సికదె సికదరె బా తారి సికనె అచ్వడ్ భాందు

పచ్వడ్ భాందు ఛెవడియమా గాంట్ బాంధన్

గోకలూండే పాలుట్లరో ఇలాకాదారె బావలె ఆహియా.''[24]

వివరణ: ఈ ఏడుపు పాటలో బంజారా పెళ్ళి కూతురు తన తల్లిదండ్రులను ఉద్దేశించి పాడుతుంది. 'ఓ అమ్మ, నాన్న నన్ను మీ నుండి దూరం చేస్తున్నారు. నన్ను మీరు మీ

కడుపులో దాచి పెట్టుకుంటే నన్ను మెట్టినింటికి సాగనంపే పని ఉండదు కదా. నేను మీకు చిన్న కూతురు అని చూడకుండా, నన్ను మీ దగ్గర ఉండనీయకుండా అప్పుడే నన్ను మెట్టింటికి పంపిస్తున్నారు కదూ! ఇది న్యాయమా? అని ఆమె వెక్కి వెక్కి దు:ఖిస్తుంది.

''వ్యాతడు ఖావ కాంద కాంద
ఓరి భ్యానే గాందవ కాద కాద
వ్యాతడు ఖావ ఖ్వాడి ఖ్వాడి
ఓరి కాకి మరావే వాడి వాడి
వ్యాతడు ఖావ కాంద కాంద
ఓరి పూసి మరావ సాంద సాంద
వ్యాతడు ఖావ నసణ్ నసణ్
ఓరి యాడి గాందవ నసణ్ నసణ్
వ్యాతడు ఖావ మక్క మక్క
ఓరి దాది మరావ ధక్కన్ ధక్కన్.''[25]

పెళ్ళి జరిగేటప్పుడు పెళ్ళి కొడుకును ఉద్దేశంచి, పెళ్ళి కూతురు వారి మనుషులు హాస్యంగా పాడుతారు. ఇలాంటి పాటలు బంజారాలు పాడుకుంటారు.

'పెళ్ళి కొడుకు చెళ్ళెళ్లు, తల్లి, వదిన, అత్త, నాయనమ్మ పెళ్ళి బోజనాలలో పైన చెప్పిన ఉల్లిగడ్డ, తెల్లపాయలు, మాంసం, కారం మొదలగునవి తింటున్నారు అని హాస్యంగా పాడుతారు. ఇలాంటి పాటలు మన రాష్ట్రంలో నివసిస్తున్న బంజారాలు పెళ్ళిళ్ళలో ఇలాంటి పాటలు కచ్చితంగా హాస్యంగా పాడుతారు.

''డోళియారే తాతి ఆజే ఝ్రూమి ఝూలేర్ సాణియా ఖడ్
దుదియా తళాయర్ పాణి చుటగో గోళియా ఆహియా!
సోనె, రూపేరి రాసడినె తోడలేన ఝూమరి ఝూలేర్ ఖడ్ ఖాలేన్

దుదియా తళాయేరే పాణి పీలె డోళియా ఆహియా!

తారి సింగనె సింగడి ఖౌనెలె డోళియా ఆహియా!

చాందియా ఖౌలె డోళియా ఆహియా!

ఆజే తాతి జకో తారో మళావో ఘుటోనె

మాతి జకో మారే జావణురో ఝురేలో

ఘుటో డోళియా ఆహియా.''[26]

బంజారాల పెళ్ళిల్లో పెళ్ళి కూతురిని పెళ్ళి కొడుకు ఇంటికి తీపుకోని పోయేటప్పుడు, పెళ్ళి కూతురు వాళ్ళ (ఇంటి) ఎద్దుపై కుర్చోని విడుపు పాట పాడుతుంది. పెళ్ళికూతురు ఎద్దుపై కుర్చోని రెండు చెతులు పైకి తిప్పుతూ పేరు పేరున 'డావలో' (విడుపు) చేస్తూ ఏడుస్తుంది. ఆ సన్నివేశం చూసిన ఎంతటి వారైన ఏడవాలసిందే.

'ఢోళియా (ఎద్దు) నేను నీకు రోజూ పచ్చగడ్డి, చెరువు నీళ్ళు తాపిస్తుంటాను. కానీ నీవు ఈ రోజు నన్ను నీ నుండి దూరం చేస్తున్నావు. ఇక నుండి నీకు ఎవరు గడ్డి పెడ్తారు. నన్ను నాకు పెళ్ళికొడుకు ఇంటికి తీసుకొని వెళ్ళకుండా ఇక్కడే వుండు' అని అమ్మాయి ఎడుస్తూ ఎద్దును బతిమాలుకుంటుంది.

4.1.5 నలుగు పాటలు

'పచ్చని పందిట్లో

పసిని పీటలు పరచి

ఎచ్చన రాములు వారు

వచ్చి కూర్చున్నారంట

రామ రాఘవ జయ

మంగళం సీత

సీతాకమో సిక్కుల చీర

రాముల వారికి ముళ్ళ పంచే

సీతా శ్రీరాముల వారు

సిరి బంతులాడిరట

రామ రాఘువ జయ మంగళం సీత

అడవికి వెళ్ళేరంట

మల్లెలు తెచ్చిరట

సీత మెడలో వేశారట

సీతా శ్రీరాముల వారు

సిరి బంతునాడారట

రామ రాఘువ జయ

మంగళం సీత ....'' [27]

ఈ పాటను బంజారా స్త్రీలు పెళ్ళికి ముందు నలుగు పెట్టే సందర్భంలో పాటను పాడుతారు. ఈ బంజారా స్త్రీలు వధూవరులను రాముడు, సీత లతో పోల్చడం కనిపిస్తుంది. వధూవరులను పెట్టెల మీద కూర్చోబెట్టి అక్క, చెల్లెలు, వదిన, బంధువుల స్త్రీలు నలుగు పాటను పాడుతారు. ఈ నలుగు సాంప్రదాయం బంజారాల పెళ్ళిళ్ళలో నేటికీ ఇంకా ఉంది.

నలుగు పాట

``మల్లేపూల తోటలో చెలియ నిచరే

చెలియ నిచరే....ఆ

చంమ నిచరే... చెలియ నిచరే...నా

చంమ నిచరే... చెలియ నిచరే

కోమలంగి నిన్ను చూడ కోరి వచ్చిని

కోమలంగి నిన్ను చూడ కోరి వచ్చిని

కోరి వచ్చిని నిన్ను చూడ నోచిని

కోర వచ్చిని నిన్ను చూడ నోచిని

బంతిపూల తోటలో చేలియ నిచరే

బంతిపూల తోటలో చేలియ నిచరే

చేలియ నిచరే నా చంమ నిచరే

చేలియ నిచరే నా చంమ నిచరే

కోమలంగి నిన్ను చూడ కోరి వచ్చిని

కోమలంగి నిన్ను చూడ కోరి వచ్చిని

కోరి వచ్చిని నిన్ను చూడ వచ్చిని

కోరి వచ్చిని నిన్ను చూడ వచ్చిని.''[28]

బంజారాలు పెళ్ళిళ్ళ సమయంలో నలుగు పెట్టేటప్పుడు ఈ పాటను పాడుతారు. వీరు పెళ్ళిలో బంజారా గేయాలనే కాక తెలుగు పాటలు కూడా పాడుతారు. 'ఓ పెళ్ళి కొడకా నీ కోసం పెళ్ళి కూతురు మల్లెపూల తోటలో నిలిచి వుంది, ఆ కోమలాంగి నీ కోసం ఎదురు చూస్తూ వుంది. అలాగే ఆమె నీ కోసం బంతి పూల తోట కూడా నీకోసం ఎదురు చూస్తూ వుంది. ఆ కోమలాంగి నిన్ను చూడాలని ఉత్సాహం పడుతుంది. నీవు 'ఈ నలుగు' అయిన తరువాత వెళ్ళు అని అర్థం.

4.1.6 పని పాటలు:

''చాదలమా దేకతో బాటి చేని బాయి యే

పాటియామా దేకతో బోటి ఛేని బాయియే

కుం కుం ఘూలు బాయి రండువానే

కుం కన్ చోడు మారి జీవడానే ॥చాదలమా॥

డిబ్బామా దేకతో దారు ఛేని బాయియే

టోకెణిమా దేకతో దళియా ఛేని బాయియే

తట్టిమా దేకతో దాల్ ఛేని బాయియే...''[29] ॥చాదలమా॥

ఈ పాటలో ఒక బంజారా స్త్రీ తన భర్త చేసే పనులు గూర్చి ఆవేదన చెందటం కన్పిస్తుంది. 'ఓ అక్కయ్య! తట్టలో చూస్తే రొట్టెలు లేవు. మట్టి పాత్రలో చూస్తే

మాంసం లేదు. డబ్బాలో చూస్తే సారా లేదు. పాత్రలో చూస్తే సంగటి లేదు. కుండలో చూస్తే పప్పు లేదు. ఈ మూర్ఖునికి నేను ఎట్లా అన్నం పెట్టాలి..' అని ఒక బంజారా స్త్రీ తన తాగుబోతు భర్తను గురించి చింతించటం ఇక్కడ చూస్తాం.

"బాయియే రోడ రోడ సీతాదేవి పూల నాకి యావ
బాయియే పూలేరి హంసేతి ఆయో రామదేవ
బాయియే భూత మత కేలిజో దానమత కేలిజో సీతాదేవి వీయ
బాయియే రోడ రోడ సీతాదేవి ముగ్గ నాకి యావ
బాయియే ముగ్గరి వాంసేతి ఆయో హనుమాన
బాయియే భుతమత కేలిజో
దానమత కేలిజో హనుమాన్ వీయ
బాయియే రోడ రోడ సీతాదేవి పూల నాకి యావ."[30]

వివరణ: ఈ పాటను బంజారా స్త్రీలు పని చేస్తున్నప్పుడు పాడుతూ వుంటారు. వీళ్ళు పనులలో శ్రమ భారం కలగకుండా ఉండేందుకు రకరకాల పాటలు పాడుతూ వుంటారు. ఈ పాటలో దేవతలకు సంబంధించిన పాటలు కూడా పాడుతారు.

'సీతాదేవి దారి పొడవున పూలు వేసుకుంటూ పోతుంటే, ఆ వాసనకు శ్రీరాముడు వచ్చాడట. అంతేకాక సీతాదేవి దారి పొడవున ముగ్గులు వేసుకుంటూ పోతుంటే, ఆ వాసనకు హనుమంతుడు కూడా వచ్చాడట. నా రాముణ్ణి, నన్ను, నాభర్తను కాపాడే హనుమంతుణ్ణి దయ్యం, భూతం అనుకోవద్దు అని పై పాటలోని అర్థం.

పనిపాట:

"కాయి చ్వారియే జామ ఆచిక
మరచార్ కేతేమ కలుపు కాడెన
కాయి చ్వారియే జామ ఆచిక
మరచార్ కేతేమ మందు మారెన
కాయి చ్వారియే జామ ఆచిక
మందుర్ ట్యాంటిమ పాణి ఘలేన

కాయి చ్వారియే జామ ఆచిక

పత్తిర్ కేతేమా కలుపు కాడెన

కాయి చ్వారియే జామ ఆచిక

పత్తిర్ కేతేమా పత్తి కాడేన

కాయి చ్వారియే జామ ఆచిక

పత్తిర్ కేతేన పాణి పాదేన

కాయి చ్వారియే జామ ఆచిక

చనగర్ కేతేమ కలుపు కాడేన

కాయి చ్వారియే జామ ఆచిక

చనగర్ కేతేమ పాణి పాదేన

కాయి చ్వారియే జామ ఆచిక

చనగ తోడేన ఆచిక కాయి..."[31]

వివరణ: ఈ పాటలో ఓ అబ్బాయి నేను మిరప / పత్తి / వేరుసెనగ పొలాల్లో కలుపు తీయ్యటానికీ, మందుకొట్టడానికి వెళుతున్నా. నువ్వు నీళ్ళు మోయటానికని చెప్పి పొలం పనికి రా. ఈ పనుల వంకతో నైనా మనం పొలంలో మాట్లాడుకోవచ్చు" అని తన ప్రేయసితో ప్రియుడు అంటాడు.

4.1.7 జోల పాట:

ఒక అవ్వ తన మనవన్ని నిద్రపుచ్చటానికి పాడేపాట

"హాలో బాలా హాలో! సోజో బాలా సోజో

తారే బాపు ఆరెక దున్నేన గోచ

తారే యాడి దాణా నాకేన గీచ

మారే బాలాన న్యాణి నీంద్ అవచ

హాలో బాలా హాలో! సోజో బాలా సోజో

హాలో బాలా హాలో! గుడీనె రంగ్ దేరో

థ్వాళీ దేవలే మ మైపు బోలేని

మంత్రు సాదేరి భోజనే సీజేనీ

హాలో బాలా హాలో! సోజో బాలా సోజో

బాలాజీ దేవేరి మ మైపు బోలేచ

మారే బాలాన మ్యానీ నింద్ ఆవచ

హాలో బాలా హాలో! సోజో బాలా సోజో''[32]

ఈ పాటలో 'నాయనమ్మ తన మనవణ్ణి నిద్దుర పుచ్చుతూ మీనాన్న పొలానికి అరక దున్నడానికి వెళ్ళాడు, మీ అమ్మ విత్తనాలు వేయడానికి వెళ్ళింది. నీవు ఏడవకుండా నిద్రపో' అని తన మనవణ్ణి నిద్రపుచ్చడం కనబడుతుంది. అంతేకాక నాయనమ్మ తన మనవణ్ణి నిద్రపోవడానికి లాలి, జోలా పాడగా చివరికి ఆ బాబు నిద్దుర పోతాడు.

బంజారాలు ఎక్కువగా వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తుంటారు. అప్పుడు వీళ్ళు పొలంలో పనులు చేయడానికి వెళ్ళుతున్నప్పుడు చిన్న పిల్లలు ఏడుస్తుంటారు. అప్పుడు ఆ పిల్లలు ఏడవకుండా, నాయనమ్మ జోల పాట పాడుతుంది.

4.1.8 అన్నా చెల్లెల పాట:

ఒక చెల్లెలు తన అన్న ఆచూకీ తెలుపమని బాటసారుల్ని అడిగే సందర్భంలో ఈ పాట పాడుతారు.

''రోడ్డ రోడ్డ చాటె వాళో

కుణ చీర భీయా

మారో భీయా కత్తి

దీకాయె కాయి

కత్త ఖాదోకో

కత్త పీదోకో

గుంటూరు జిల్లా మా

జాబ కీ దోకో

దళియా లాయిచు,

దాల్ లాయిచు

పేటేరి అంతరే

రామిర భీయా

మారో భీయా కత్తి

దీకాయో కాయి

రోడ్డ రోడ్డ చాలెవాళో

కుణ చీర భీయా

మారో భీయా కత్తి

ది కాయో కాయి.''[33]

ఈ పాటలో ఒక బంజారా స్త్రీ తన అన్నయ్య గురించి దారిన(రోడ్డున) పోయేవాళ్ళను అడుగుతుంది. చాలాకాలం తరువాత చెల్లెల ఇంటికి వచ్చిన అన్నయ్యతో కలిసి భోజనం చేయాలని కోరుకుంటుంది. కాని అన్న బజారు వెళ్ళి వస్తా అని చెప్పి ఇంకా రావటం లేదని రోడ్డున పోయేవాళ్ళను మా అన్నయ్య బజారున ఎక్కడైనా కనిపించాడా అని అందరిని అడుగుతుంది. ఆమె తన అన్న కోసం రకరకాల వంటలు చేసిపెట్టి, అన్నతో కలిసి భోజనం చేయాలనుకుంటుంది. కాని అన్న ఇంటికి ఇంకా రాలేకపోయాడని, అన్న ఇంకా అన్నం తినలేదని చెల్లి అన్న మీద ప్రేమ చూపిస్తుంది. ఈ పాటను బట్టి బంజారాలలోని అన్నా చెల్లెల మధ్య వున్న ప్రేమ అర్థమవుతుంది.

4.1.9 వ్యవసాయ పాటలు:

''అరక దున్నెన జామారే మొటో భీయా

దుక్కి దున్నెన ఆజోరే మారో భీయా

కేత్ సారి బీడ పడగే రే మరో భీయా

తోన కూకన్ నీంద్ ఆరిచరే మారో భీయా

ఆపణేర్ బళదులేన బందలేన్ అరకన

ఆపణేర్ బళదులేన బందలేన్ అరకన

ఆజోరే మారో మొటో భీయా

ఆపణెర్ గామెర్ వాళ్ళేర్ కేతారిసే అరక

దున్నదేరే మారో మొటో భీయా

ఆపణెర్ కేతారి బీడ పడగేరే మారో మొటో భీయా

అరక దున్నెన జామారే మొటో భీయా

దుక్కి దున్నెన ఆజోరే మారో మొటో భీయా

కేత్ సారి బీడ పడగే మారో మొటో భీయా

తోన కూకన్ నీంద్ ఆరీచరే మారో భీయా."[34]

బంజారాలు వ్యవసాయ చేసేటప్పుడు ఈ పాట పాడుతారు. 'ఈ పాటలో ఒక తమ్ముడు తన అన్న తో కలిసి పొలానికి దుక్కి దున్నడానికి పోదాం రా, మన పొలం బీడుగా మారిపోయింది. మన తాండ వాళ్ళు వారి పొలాలను దుక్కి దున్నుకుంటున్నారు. మనం ఇంకా అరక గానీ, దుక్కి దున్నడం గానీ చేయలేదు. నీకు నిద్రెట్లా వస్తుంది అని తమ్ముడు అన్నను ప్రేరేపించి పొలం దున్నటానికి తీసుకెళ్తాడు . ఇలాంటి పాటలు బంజారాలు వ్యవసాయ పనులు చేస్తున్నప్పుడు ఏదైనా పని చేస్తున్నప్పుడు పాడుతారు.

"తాండ పాచ జ్యరేర్ కేత్

ఊ కేత్ క్వాతాన ఆయోచ చ్వారా

జ్యరేన కాటేన జారిచు చ్వారా

దాంత్‌ల ఝుల్లేన్ ఆజోరా చ్వారా

కేత్ కాటేన జారిచు చ్వారా

కాల్వ హేట జ్వరేర్ కేత్

భారా పాడేన జారిచు చ్వారా

ఆచి కాయిరే మామరో చ్వారా

కుంట హేట జ్వరేర్ కేత్

కుప్ప నాకేన జారీచు చ్వారా

ఆచి కాయిరే మామరో చ్వారా

తాండే పాంచ జ్యరేర్ కేత్

కేత్ క్వాతాన ఆయోచ చ్వారా...''[35]

ఒక బంజారా యువతి తన మేనమామ కొడుకును ఉద్దేశించి పాడిన పాట. ''ఓ మామ కొడకా! మన తాండ వెనుకల ఉన్న మా జ్యరేర్(జొన్న) చేను కోతకు వచ్చింది. నేను కోత కోయటానికి వెళ్ళుతున్నాను, నీవు కూడా రా.... నీవు వస్తే కొడవలి తీసుకొని రాగలవు... వాగు కింద వున్న జొన్న చేను కోతకు వచ్చింది, ఆ జొన్న కంకెలు కోశాను. వాటిని ఎత్తడానికి వెళ్ళుతున్నాను, నీవు కూడా రాగలవా...'' అని ఆమె తన వలపుని ప్రకటిస్తూ ఈ పాటను పాడుతుంది.

4.1.10 ప్రేమ పాటలు:

''ఆంగ ఆంగ చలేమత్ లార లార చాల చ్వారీ

కాయి ఛమ ఛమ వాజే తార టాంగేరి గుగ్రా

హతేమా హరి బంగడి వాజయే చ్వారీ

కాయి మచ్ కాతి చాలేతి గులాబి హటేరి చ్వారీ

గలేమా పీల్ లాల్డ్ ఝుకాయ చల చల చ్వారీ

కాయి మీట మీట హాసేతి తుతో లాలే లాలే హెూటేరి

నాకేమా సోనేర్ పూల్లి ఝుకారిచయే చల చల చ్వారీ

కాయి గళ గళ హలయె తార్ సాడిరో పదర్

హాతేమా హరి బంగడి వాజేయే చల చల చ్వారీ...''[36]

ఒక బంజారా యువకుడు తన ప్రేయసీ గురించి పాడిన ప్రేమ పాట ఇది 'ఓ పిల్లా! నేను ముందుకు నడుస్తుంటే, నీవు నా వెంట వస్తుంటే నీ కాళ్ళ గజ్జెలు చణ చణ మని, నీ చేతి గాజులు గల గల మని మ్రోగుతున్నాయి. నీ మెడలోని పసుపు రంగు బంగారం కంటే, నీ ముక్కున వున్న ముక్కెర తళ తళ మెరుస్తున్నాయి. నీ ఎర్ర గులాబి

వంటి పెదవులతో తియ్య తియ్యగా మాట్లాడుతూ, నీ మధురంగా, నవ్వుతూ వయ్యారంగా నా వెంట నడుస్తున్నావు...' అని పై పాటలో అర్థం.

బంజారాలు కష్ట జీవులు. తాము చేస్తున్న పనిలోని అలుపును మరిచిపోవడానికి శృంగార, ప్రేమ పాటలను ఆలపిస్తుంటారు. అంతేకాక వారు చేస్తున్న పనిలో పాటలు అనేక రకాలుగా పాడుకుంటారు.

"మాతే ఉంపర కండవారో గాలా
గాలా ఉంపర పాణిరో బింద్యా
బింద్యా పాళ్ళేన ఆచిక ఛ్వారి
ఆచికాయి మామాం ఛ్వారి
ఏడి ఏడి ఘఘురాయే ఛ్వారి
ఘఘురతోన ఖోలయే ఛ్వారి
త్రాపా మరో దలయే ఛ్వారి
పాణి పాడేన ఆచిక ఛ్వారి
హరి హరి బసయే ఛ్వారి
బసే మాయి మారుంచు ఛ్వారి
ఆచికాయి మామారి ఛ్వారి
మాళేమాయి రుయేరో ఖేత్
ఖేతేమాయి రూయేరో పాన్
పానే పార కీడాయే ఛ్వారి
మందు మారేన జారోచు ఛ్వారి
ఆచికాయి మామారి ఛ్వారి
ఆచికాయి మామారి ఛ్వారి."[37]

ఈ పాటలో ఒక బంజారా ప్రేమికుడు తన మేనమామ కూతురుని గురించి పాడుతాడు. అంతేకాదు మేనమామ, మేనత్తల పిల్లలు ఒకరి కొకరు వరసవుతారు. బంజారాలలో మేనమామ కూతుర్ని లేక కొడుకునైనా పెళ్ళి చేసుకోవచ్చు.

అయితే బంజారా యువకుడు తను ప్రేమిస్తున్న మేనమామ కూతుర్ని నేను పొలానికి వెళ్ళుతున్నాను నీవు నీళ్ళు మోసుకొని రా అని చెబుతాడు. నీ కాళ్ళ మడిమ గజ్జెలు నీకు చాలా బాగున్నాయి. అంతేకాక పచ్చ పచ్చని బస్సులో ఎక్కి సినిమా చూడడానికి పోతున్నా నీవు వస్తావా? అని అడుగుతాడు. అంతేకాక ప్రత్తి చేను పురుగు పట్టింది మందు వేయటానికి పోతున్నాను నీవు నీళ్ళు ఎత్తుకొని రాగలవా అని మరి మరి చెబుతాడు.

“మొటో బకరారి బోటి మ రాందమేలి
ద్వాళ జారేరి బాటి మ కరమేలి
యే అనిరే ఖాలేన జోనిరే
ఖాదోకోని, పిదోకొని
ఏకి వాతే కిదో కొని మామర్ బేటా
మార జీవడా ఝూరరోచ తారవాసు
ఏక బోలితో బోలిరే మార వాసు
గేరలా కటాన మేల మేలి
సీందిరో మాటలా భరిమేలి
యే అనిరే పిలేన జోనిరే మామర్ బేటా
ఖాదొకోని పిదొకోని
ఏకి వాత్ కిదోకోని మామర్ బేటా
మార్ జీవఢా ఝురచ తారవాసు
ఎకబోలితో బోలరే మారవాసు
బాదరీరో దళియా మ రాందమేలి
కాంద అమలిరి ఖ్వాడి మ వాంటమేలి
యే అనిరే ఖాలేన జోనిరే

ఖాదొకోని, పిదొకోని

ఏకివాత్ కీదో కోని మామర్ బేటా

మార్ జీవడా ఝురచ తారవాసు

ఏకి బోలితో బోలరే మారవాసు.”[38]

ఈ పాట భార్యభర్తల మధ్య సంభాషణకు సంబంధించినది. భర్త భార్యపై అలిగినప్పుడు భార్య భర్తను బ్రతిమాలుతూ పై పాటను పాడుతుంది. అయితే భార్య భర్త కోసం 'మేకపోతు మాంసం వండుతుంది. “జొన్న రొట్టెలు చేశాను వచ్చి తినిపో. నీవు రాకపోతే నేను చాలా బాధపడుతాను అని భార్య అంటుంది. అంతేకాక భార్య తన భర్త కోసం కల్లు, సారాయి తెస్తుంది. వచ్చి ఆ కల్లు, సారాయి అయినా తాగిపో. నీవు రాకపోతే నేను బాధపడతాను. అంతేకాక నేను నీ కోసం సజ్జ అన్నం వండాను, ఉల్లిపాయ,చింతపండుకారం చేశాను వచ్చి తినిపో అని తన భర్తను బతిమాలుకొంటుంది.

4.1.11 'హాస్యపు' పాట:

“అత్తి దూడి వత్తి దూడి

మన్న కొని లబకోని మారో దేవరియా

అత్తి దూడి వత్తి దూడి

మన్న కొని లబకోని మారో దేవరియా

సరోదాడో కలుపుకాడి సాజ్ ఆన్ దాళియ రాంది

దాళియ గీలో వేగో కేన్ తారి యాడి మన్న భాడరిరే మారో దేవరియా

సరో దాడో కలుపు కాడి, సాజ్ ఆన్ దాళియ రాంది

దాళియ గీలో వేగో కేన్ తారి యాడి మన్న భాడరిరే మారో దేవరియా

అత్తి దూడి వత్తి దూడి

మన్న కొని లబకోని మారో దేవరియా

వినుకొండ అంగడిమా బులడీ పడగీ మారో దేవరియా

వినుకొండ అంగడిమా బులడీ పడగీ మారో దేవరియా

అత్తి దూడి వత్తి దూడి

మన్న కొని లబకోని మారో దేవరియా

తీనే మూతరి క్యారేజీమా తారవాసు

దహిన దాళియ లహిరే మరో బాల దేవరియా

తీనే మూతరి క్యారేజీమా తారవాసు

దహిన దాళియ లహిరే మరో బాల దేవరియా

అత్తి దూడి వత్తి దూడి

మన్న కొని లబకోని మారో దేవరియా

అత్తి దూడి వత్తి దూడి

మన్న కొని లబకోని మారో దేవరియా.''[39]

ఒక బంజారా స్త్రీ తన మనసులో వున్న ప్రేమను తన మరిదితో ఈ పాట ద్వారా వ్యక్తం చేస్తుంది. ''ఓ మరిది! నీవు అక్కడ, ఇక్కడ వున్నావని నేను అక్కడ ఇక్కడ తిరిగాను కాని నీవు లేవు. నేను ఉదయం నుండి సాయంత్రం వరకు పొలం పనులు చేసి, ఇంటికి వెళ్ళి అన్నం వండితే, అన్నం ఉడకలేదని మీ అమ్మగారు నన్ను తిట్టింది. అంతేకాక నేను వినుకొండ మార్కెట్‌కి వెళ్ళి, అక్కడ నేను దారి తప్పి ఇంటికి వచ్చాను. అంతేకాక నేను నీ కోసం మూడు మూతల క్యారేజీ లో పెరుగు అన్నం తెచ్చాను... నీవు ఎక్కడ వున్నావో కాని వచ్చి తిని వెళ్ళు నా బాల మరిది'' అని వదిన పాటలో తన ప్రేమ భావాలను తన మరిదితో తెలుపుతుంది.

బంజారాల తెగలలో అన్న చనిపోతే అన్న భార్యను తమ్ముడు చేసుకోవచ్చు. తమ్ముడు పెళ్ళి అప్పటికి కాకపోతే తమ్ముడు వదినెను పెళ్ళి చేసుకోవచ్చు. అలాగే తమ్ముడు భార్యను అన్న చేసుకోవచ్చు. తమ్ముడు పెళ్ళి అన్న కంటే ముందు జరిగితే చేసుకోవచ్చు. అయితే అన్న గాని, తమ్ముడు గాని చనిపోతే తప్ప వేరే సందర్భంలో పెళ్ళి చేసుకోవడానికి వీలు ఉండదు.

4.2 యానాదుల పాటలు

4.2.1 యానాదుల భక్తి పాటలు:

“శంభో...శంకర...శంభో...శంకర...

శంభో...శంకర...సాంబ సదా హరహర

మహాదేవ శంకర ఓ మహాదేవ శంకర

మహాదేవ శంకర ఓ మహాదేవ శంకర

శంభో...శంకర...శంభో...శంకర...

శంభో...శంకర...సాంబ సదా హరహర

మహాదేవ శంకర ఓ మహాదేవ శంకర

గంగను శిగపై దాల్చిన రూపనివో ॥2॥

భక్తి తోడ భజన చేయ నా ఆలపన వినురా ॥2॥

మహాదేవ శంకర ఓ మహాదేవ శంకర

శంభో...శంకర...శంభో...శంకర...

శంభో...శంకర...సాంబ సుదా హరహర

మహాదేవ శంకర ఓ మహాదేవ శంకర

శంభో...శంకర...శంభో...శంకర...శంభో శంకర.”[40]

యానాదులకు భక్తి శ్రద్ధలు ఎక్కువగా వుంటాయి. వీరు శ్రీశైలం మల్లిఖార్జున స్వామిని భక్తితో పూజిస్తారు. వీరు పూజ కార్యక్రమంలో ఉపవాస నియమాలను హిందువుల ఆచార వ్యవహారాలను ఎక్కువగా పాటిస్తారు.

పై పాటలో మొదటి చరణాలు శిష్ట సాంప్రదాయానికి దగ్గరగా వుండి, ఒక భక్తి భావం పరిపూర్ణంగా ధ్వనిస్తుంది. మొదట శంభుని నామ కీర్తన, తరువాత చరణాలలో ‘గంగను శిగపై దాల్చిన రూపానివో’ అనడంలో శివుని భార్యలలో పార్వతిని ప్రాస్తావించడం అటవికులైన ‘యానాదులు శివుని స్తుతించడంలో ‘గంగ’(జలము) యొక్క ప్రాముఖ్యతను గుర్తించినట్లు తెలుస్తుంది.

గౌరమ్మతల్లిని పూజించేటప్పుడు పాడే పాట

"అమ్మ గౌరమ్మ తల్లి ఆరతి గైకొనరే
ఆరతి... ఆరతి... ఆరతి...మంగళ... ఆరతి...
ఆరతి... గైకొనరే గౌరమ్మ తల్లి
తట్టతో కొమ్ముకము, గిన్నెతో గందము
ఆరతి గైకొనరే గౌరమ్మ తల్లి
తట్టతో పువ్వులు, గిన్నెతో గందము
ఆరతి గైకొనుము గౌరమ్మ తల్లి
పిల్లలు పాపలు కాపాడు తల్లి
ఆరతి గైకొనుము గౌరమ్మ తల్లి."[41]

ఈ పాటలో యానాదులు గౌరమ్మ తల్లిని భక్తి శ్రద్ధలతో పూజించటం గమనించవచ్చు. పై పాటలో 'అమ్మ గౌరమ్మా! తల్లీ! మేము నీకు ఆరతి ఇస్తున్నాం తీసుకో తల్లి, అలాగే తట్టతో బుట్టతో పూలు నీ పూజకు తెచ్చాం నీవు స్వీకరించి, మా పిల్లలను, పెద్దలను, పశువులను కాపాడు తల్లీ" అని యానాదులు గౌరమ్మని పూజిస్తారని తెలుసుకోవచ్చు.

ఆంజనేయుడు సీతాదేవిని వెదికే సందర్భంలోని పాట:

"ఆ శోక వనములోన శోబించే తల్లి ఎవరే
వివరము చెప్పవే తల్లి వివరము చెప్పవే తల్లి
మిధుల పురి పుట్టిన ఊరు అయోధ్య నగరము మెట్టిన పేరు
కౌశల్య కోడలనే నేను కోశల రాశినే నేను
ఆ శోక వనములోన శోభించే తల్లి ఎవరే
వివరము చెప్పవే తల్లి వివరము చెప్పవే తల్లి
శివుని విల్లు విరిచిన స్వామి చేపట్టిన కాంతను నేను
కౌశల్య కోడలనే నేను అవని పుత్రికను
ఆ శోక వనములోన శోభించే తల్లి ఎవరే

రామ దూత నమ్మా నేను నిన్ను వెతక వచ్చినాను

రామ దూత నమ్మా నేను నిన్ను వెతక వచ్చినాను

అవని పుత్రికను నేను రాముని బందిని నేనే

అవని పుత్రికను నేను రాముని బందిని నేనే

ఆ శోక వనములోన శోభించే తల్లి ఎవరే

వివరము చెప్పవే తల్లి వివరము చెప్పవే తల్లి.[42]

ఈ పాటను యానాది స్త్రీలు శ్రీరామ నవమి రోజున పాడుతారు. వీరు ఈ పండుగ రోజు శ్రీరాముడు, సీతాదేవిలకు సంబంధించిన పాటలు పాడుతారు. వీరికి శ్రీరాముడు అంటే ఎంతో ఇష్టం. అలాగే సీతాదేవి అంటే కూడా ఇష్టం. ఈ పాట ప్రధానంగా 'సీతాదేవిని రావణాసురుడు లంకకు తీసుకొని వెళ్ళితే, ఆ సీతాదేవి జాడ కోసం ఆంజనేయ స్వామి సీతాదేవి దగ్గరకు వెళ్ళి, 'ఆమ్మా నీవు ఎవరు, నేను సీతాదేవి జాడ కోసం ఇక్కడికి వచ్చాను' అని అంటాడు. అప్పటికి సీతాదేవి ఆంజనేయ స్వామికి తెలియదు. సీతాదేవి ఆంజనేయ స్వామిని గుర్తించి 'అయ్యా నేను శ్రీరాముడి అర్ధాంగి అయిన సీతాదేవి' అని చెబుతుంది. అపుడు ఆంజనేయ స్వామి సీతాదేవికి నమస్కరించి 'అమ్మా నేను శ్రీరాముని బంటుని' అని చెబుతాడు.

"నల్లనయ్య రా రా చిలిపి దొంగ రా రా ॥2॥

గొల్ల భామల చీరలు దాచి పొన్న కొమ్మన మాటున దాగి ॥2॥

క్రిష్ణ... ఆ...

తులసి దళములు తూగి తూగి

సత్యభామను గొరడ చేసి

తులసి దళములు తూగి తూగి

సత్యభామను గొరడ చేసి

క్రిష్ణ... ఆ...

ఆలు మగలు ఉన్నది ఇలవేసి గోలచేసి

ఆలు మగలు ఉన్నది ఇలవేసి గోలచేసి

క్రిష్ణ... ఆ...."[43]

ఈ పాటను యానాదులు ఎక్కువగా భజన గేయంగా పాడుకుంటారు. యానాదులకు శ్రీకృష్ణుడు అంటే చాలా ఇష్టం. హిందువుల సాంప్రదాయం ప్రకారం వీరు పండుగలు, పూజా కార్యక్రమాలు చేస్తారు. శ్రీకృష్ణుకి సంబంధించిన భజన గేయాలు స్త్రీ, పురుషులు అందరూ కలిసి పాడుకుంటారు. యానాదులలో చాలా వరకు స్త్రీలు భజన పాటలు పాడుతారు. ఈ భజన కార్యక్రమం సాయంత్రం 7 గంటల నుండి 10 గంటల వరకు కొనసాగుతు వుంటుంది.

పై పాటలో శ్రీకృష్ణుని చిలిపి చేష్టల గురించి, సత్య భామ గురించి ప్రస్తావించడం జరిగింది.

''హరే రామ హరే కృష్ణ అని పాడన
శ్రీ వేంకటపతిని కొనియాడన
హరే రామ హరే కృష్ణ అని పాడన
శ్రీ వేంకటపతిని కొనియాడన
జననీ జానకి రమణ మాపై చూపుమ కరుణ
జననీ జానకి రమణ మాపై చూపుమ కరుణ
ఇక ముందు పరమాత్మ సరణములు
హరే రామ హరే కృష్ణ అని పాడన
శ్రీ వేంకటపతిని కొనియాడన
హరే రామ హరే కృష్ణ అని పాడన.''[44]

ఈ భజన పాటలో 'ఓ వెంకటపతి, దేవా, నిన్ను 'హరే రామ హరే కృష్ణ అని పాడన' అని అనడంలో, ఓ వెంకటపతి నీవే రామావతారుడవు, నీవే కృష్ణావతారుడవని అనడంలో వేంకటపతి యొక్క వైశిష్ట్యాన్ని తెలిపినట్లయింది.

యానాదులు పాడే పాటలో అత్యంత ప్రాధాన్యం కలిగిన పై పాటను పరిశీలిస్తే జానపదుల యొక్క ఆధ్యాత్మిక శక్తి ఎంత ప్రగాఢ మైందో అవగతం అవుతుంది.

''ఆత్మ నిచ్చెల మాయరా పరమాత్మ నిచ్చెల మాయరా ॥2॥
ఆత్మ నిచ్చెలమైతే, పరమాత్మ నిర్మల మాయరా

ఆత్మ నిచ్చెల మాయరా పరమాత్మ నిచ్చెల మాయరా ॥2॥
ఆత్మ నిచ్చెలమైతే, పరమాత్మ నిర్మల మాయరా
పూలకు రంగులు ఉన్నాయి కాని పూజకు రంగులు ఉన్నాయా
పూలకు రంగులు ఉన్నాయి కాని పూజకు రంగులు ఉన్నాయా
పూల లాంటిదే మన ఆత్మ పూజ లాంటిదే పరమాత్మ
ఆత్మ నిచ్చెల మాయరా పరమాత్మ నిచ్చెల మాయరా
ఆత్మ నిచ్చెలమైతే, పరమాత్మ నిర్మల మాయరా
గోవుకు రంగులు ఉన్నాయి కాని పాలుకు రంగులు ఉన్నాయా
గోవుకు రంగులు ఉన్నాయి కాని పాలుకు రంగులు ఉన్నాయా
గోవు లాంటిదే మన ఆత్మ పాల లాంటిదే పరమాత్మ
ఆత్మ నిచ్చెల మాయరా పరమాత్మ నిచ్చెల మాయరా
ఆత్మ నిచ్చెలమైతే, పరమాత్మ నిర్మల మాయరా
భజనకు రాగాలు ఉన్నాయి కాని భక్తికి రాగాలు ఉన్నాయా
భజనకు రాగాలు ఉన్నాయి కాని భక్తికి రాగాలు ఉన్నాయా
భజన లాంటిదే మన ఆత్మ భక్తి లాంటిదే పరమాత్మ
ఆత్మ నిచ్చెల మాయరా పరమాత్మ నిచ్చెల మాయరా
ఆత్మ నిచ్చెలమైతే, పరమాత్మ నిర్మల మాయరా.''[45]

ఈ పాట యానాదుల యొక్క భక్తి పారవశ్యాన్ని చాటుతుంది. అంతేకాక 'ఆత్మ-పరమాత్మ తత్వాన్ని పొందుపరచి పాట అల్లడంలో ఎంతో శిల్ప నైపుణ్యం కనబడుతుంది. ''గోవుకి రంగులున్నాయట గాని పాలకు లేవట అనేక జీవులు వున్నా అందులో ప్రవహించే అత్మ ఒక్కటే అనే అధ్యాత్మిక తత్వ విషయాలు ఈ పాటలో మనం చూడవచ్చు.

యానాదులు పాడే భజన గేయాలు, భక్తి గేయాలు చాలా వరకు ఒకరి నుండి మరొకరికి మౌఖికంగానే సంక్రమిస్తూ వస్తాయి. ఈ భక్తి పాటలను అంతగా అక్షర జ్ఞానం లేనివారే ఎక్కువగా పాడుతుంటారు.

“అపుడేపుడో కాదు ఇపుడే శ్రీరామ కృష్ణ అనరా
అపుడేపుడో కాదు ఇపుడే శ్రీరామ కృష్ణ అనరా
కన్నులు కాంతులు కరగక ముందే
కన్నులు కాంతులు కరగక ముందే
ఇంద్రియ దేహము వనకక ముందే
చేతికి కర్ర రాక ముందే
కుర్చి మంచం కులక ముందే
అపుడేపుడో కాదు ఇపుడే శ్రీరామ కృష్ణ అనరా
ఇపుడే శ్రీరామ కృష్ణ అనరా
నోట్లో మాట ఆగకముందే
నీలో జీవం విడవక ముందే
నోట్లో మాట ఆగకముందే
నీలో జీవం విడవక ముందే
కాటికి నిన్ను చేర్చక ముందే
కట్టెల మీద నిన్ను కాల్చక ముందే
ఇపుడే శ్రీరామ కృష్ణ అనరా
అపుడేపుడో కాదు ఇపుడే శ్రీరామ కృష్ణ అనరా
తల్లిదండ్రులను అన్నదమ్ములని
తల్లిదండ్రులను అన్నదమ్ములని
సతు సతులని తపన చెందకు
భక్తి తోడ భజన చేయరా
ఇపుడే శ్రీరామ కృష్ణ అనరా
అపుడేపుడో కాదు ఇపుడే శ్రీరామ కృష్ణ అనరా
మట్టి బొమ్మరా ఇది మాయ జన్మరా

మట్టి బొమ్మరా ఇది మాయ జన్మరా
మట్టిలో కలిసి మాయమవును రా
తనవి చాలని తనయులు రాడు
తనవి చాలని తనయులు రాడు
ఇపుడే శ్రీరామ కృష్ణ అనరా
అపుడేపుడో కాదు ఇపుడే శ్రీరామ కృష్ణ అనరా...''[46]

ఈ పాటలో ఉన్న వైరాగ్యం, భావ గాంభీర్యం ఒకసారి చదివిన పాఠకునికి విన్న శ్రోతకు అవగతమౌతుంది.

మనిషిలో వైరాగ్యం ముసలితనంలో గాక యువ్వనంలోనే ఏర్పడాలనే భావన ఈ పాటలో ప్రతిబింబిస్తుంది.

''శ్రీ ఆంజనేయ ప్రసన్నాంజనేయ
నీ శరణములే మాకివ్వవయ్య
శ్రీ ఆంజనేయ ప్రసన్నాంజనేయ
నీ శరణములే మాకివ్వవయ్య
చుట్టు అడవి మెట్టిల దారి
నిగ నిగలాడే నీ రూపమయ్యా
శ్రీ ఆంజనేయ ప్రసన్నాంజనేయ
నీ శరణములే మాకివ్వవయ్య
చుట్టు నీళ్ళు మధ్యన పూలు
పువ్వులోన నిలిచేవయ్యా
శ్రీ ఆంజనేయ ప్రసన్నాంజనేయ
నీ శరణములే మాకివ్వవయ్య
మెట్టెల దారి నిగ నిగ లాడే నీ రూపమయ్య
చుట్టు అడవి మెట్టెల దారి నిగ నిగ లాడే నీ రూపమయ్య.''[47]

యానాదులు ఈ పాటను హనుమాన్ జయంతి ఉత్సవాలలో పాడుతారు. అంతేకాక వీళ్ళు హిందువుల పద్ధతులలో పూజ చేస్తారు. వీళ్ళు హిందువుల సాంప్రదాయాన్ని పాటిస్తారు. ఈ పాటను స్త్రీలతో పాటు పురుషులు కూడా పాడుతారు. యానాది స్త్రీలు ఆంజనేయ స్వామి భక్తి పాటలను పండుగల సమయంలో కూడా పాడతారు. అయితే ఆంజనేయ స్వామికి పూజ జేసి 'ఓ ఆంజనేయ స్వామీ నీ శరణాలే మాకు కావాలి. మేం అడవులలో పనులకు వెళ్ళినపుడు మాకు నీ శరణాలే కావాలి. మా పిల్లలను, పెద్దలను కాపాడు తండ్రీ' అని యానాదులు స్వామిని ప్రార్థిస్తారు.

4.2.2 శ్రామిక పాటలు:

"కో అనుకుంటే గోంగూరకు
నేను యాడకో అనుకుంటే గోంగూరకు
నేను ఎందుకో అనుకుంటే గోంగూరకు
నేను యాడకో అనుకుంటే గోంగూరకు
నేను ఎందుకో అనుకుంటే గోంగూరకు
సాంభయ్య ఇంటికి అనుకుంటే గోంగూరకు
సాంభయ్య దొడ్డిలోకి అనుకుంటే గోంగూరకు
నేను పోలిరెడ్డి ఇంటికి అనుకుంటే గోంగూరకు
నేను పోలిరెడ్డి దొడ్డిలోకి అనుకుంటే గోంగూరకు
నేను యాడకో అనుకుంటే గోంగూరకు
నేను ఎందుకో అనుకుంటే గోంగూరకు
ఎక్కెక్కు సాహెబు దూదేకుల సాహెబు
ఎక్కెక్కు సాహెబు దూదేకుల సాహెబు
నేను కో అనుకుంటే గోంగూరకు
నేను యాడకో అనుకుంటే గోంగూరకు
సుబ్బారాయుడు దొడ్డిలోకి అనుకుంటే గోంగూరకు

గోంగూర కోయటానికి వెళ్ళితే గోంగూరకు

దొడ్డి చుట్టు తిరిగే గోంగూరకు

నేను యాడకో అనుకుంటే గోంగూరకు.''[48]

యానాది స్త్రీలు పనికి వెళ్ళినపుడు పాడే పాట ఇది. వీళ్ళు ఏదైనా పత్తి, మిరప, పొద్దు తిరుగుడు, మినుము మొదలగు కూలీ పనులకు వెళ్ళినపుడు స్త్రీలు అంతా కలిసి పాడుతారు. ఒక స్త్రీ నేను యాడకో అనుకుంటే... అని చెప్పగానే మిగతా స్త్రీలు 'గోంగూరకు' అని తమ వంత పాడతారు. ఇలా వీరు ఇలాంటి పాటలను పాడుకుంటూ ఉంటే తాము చేస్తున్న పని శ్రమ అనే అలసట రాకుండా మరచిపోవటానికి పాడుతారు. అంతేకాక ఒక స్త్రీ నేను సాంభయ్య ఇంటికి అంటే మిగతా స్త్రీలు గోంగూరకి, పోలిరెడ్డి దొడ్డిలోకి, సుబ్బారాయుడు ఇంటికి, అనుకొంటే అని చెబితే మిగతా స్త్రీ లు గోంగూరకి అని తమ వంత పాడుతారు. అలా ఎందుకంటే ఒక స్త్రీ కాకుండా అందరూ పాడితే వాళ్ళు కూడా పాటలో నిమగ్నమై పోయి, పని చేస్తున్నామన్న భావన లేకుండా పోతుంది అని స్త్రీ ల అభిప్రాయం.

''ఓ నాధ నా ముని నాధ

ఓ నాధ నా ముని నాధ

నాకు ఏనాడు సుఖము లేదు నాధ

నేను నీకు ఎట్లా బ్రతుకు లిద్దును ఓ నాధ

నేను ఏమని చెయ్యను అయ్యో

నేను హరి గోసలు పడుతున్నాను ఓ నాధ

ఓ నాధ నా ముని నాధ

ఓ నాధ నా ముని నాధ

ఓ నాధ నా ముని నాధ

ఓ ముని రాజా నేను ఏమని చేద్దును నాధ

ఓ నాధ నా ముని నాధ

మరి నీవు గోసలు పెడుతుంటే
ముని రాజా నిన్ను విడిచి వుండలేనయ్యా
నన్ను నీవు విడిచి వెళ్ళకు
ముని రాజా నా ముని రాజా
ఓ నాథ నా ముని నాథ...''[49]

ఈ పాటను యానాదుల స్త్రీలు పనులకు వెళ్ళినపుడు పాడుతారు. అయితే ఈ పాట యొక్క భావం ఇలా ఉంటుంది. 'ఓ యువతి తను ప్రేమిస్తున్న ఒక యువకుని ఉద్దేశించి పాడుతుంది. ''ఓ నా ప్రియమైన నాథ నీవు నాకు కనబడలేకపోతే నేను ఒక క్షణం ఉండలేక పోతున్నాను. నీ కోసం నేను ఎదురు చూస్తూవున్నాను. మా ఇంటిలో నా తల్లిదండ్రులు నన్ను బయటికి రానివ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారు. అయిన నీవు ఎక్కడ వున్నా నా కోసం రాగలవు'' అని ఆమె తన ప్రియుడు మీద ఉన్న ప్రేమను ఈ పాటలో ఒలకబోసుకుంది.

''నా తల్లి రాములమ్మ
కోడి అయిన కూయలేదే
కావిడి అయిన వేయలేదే
నా తల్లి రాములమ్మ
ఏం పని నుండి వచ్చావు
నా తల్లి రాములమ్మ
ముక్కోటి ఏకాదశి
జనవరి పండుగ నాడు
పట్నంలో సంబరాలు
నా తండ్రి వెంకటయ్య
అమ్మమ్మా రాములమ్మా
జగన్నాదం రాములమ్మా

ఎంతపని వచ్చినావో

నా తల్లి రాములమ్మా

పొగాకు అమ్మిన డబ్బు

అమ్మమ్మా రాములమ్మా

నా తల్లి రాములమ్మా...''[50]

యానాది స్త్రీలు పనికి వెళ్ళినప్పుడు తమ కూతురు పైన పాడే పాట. 'నా తల్లి రాములమ్మ మనం కూలీ పనులకు వెళ్లాలి ఇంకా నిద్రపోతే ఎలా..., సంక్రాంతి పండుగ దగ్గరకు వస్తుంది మనం కూలికి వెళ్ళి డబ్బులు సమకూర్చుకోవాలి అందుకని నువ్వు త్వరగా నిద్ర లేవాలి. అంతేకాక ముక్కోటి ఏకాదశి,జనవరి పండుగలు అయిపోయినాయి. మీ నాన్న పొగాకు అమ్మిన డబ్బులు ఇంకా రాలేదు. మనం పండుగ సరుకుల కోసం పట్నం వెళ్ళాలి. అందుకని నువ్వు త్వరగా నిద్రలేస్తే మంచిది రాములమ్మా' అని తల్లి తన బిడ్డను నిద్రలేపుతుంది.

''ఏ దారి లేనోళ్ళం యానాది కులపోళ్ళం

పుట్టల్లో పురుగుల్లా పుట్టి గిట్టుచున్నోళ్ళం ॥ ఏ దారి॥

ఊరి చివర మలుపు కాడ ఉన్న డొంక దిబ్బ మీద

చిన్న చిన్న గుడిశలలో ఉన్న జనం మేము కద ॥ ఏ దారి॥

గోచిపాత తప్ప మాకు ఈసడంత బట్ట లేదు

ఆడడానికైన గాని అసలు మంచికోక లేదు ॥ ఏ దారి॥

చాప జెల్ల దొరికినపుడు రేపు మాకు కరువుండదు

నీరు నిండకున్నపుడు నోరు తెరవ కూడుండదు ॥ ఏ దారి॥

మాకు ఏది దక్కనపుడు కుక్కలతో కలిసుంటాం

ఎంగిలి ఆకులతో మెతుకు లేరి తింటుంటాం... ॥ ఏ దారి॥

పగబట్టు పాములే పలకరించు చుట్టాలే

ఏమి చెప్పుకోములే మేము పడు కష్టాలు.... ॥ ఏ దారి॥

ఏలిక లెందరో... వచ్చి ఎల్లబారి పోయినా

కాకుల్ల బతికే మా కాపురాలు మారలేదు.... ॥ ఏ దారి॥

ముందు ముందైన గాని మంచి బతుకు బతకాలని

వుంది మాకు బాబయ్య చేయూతనియ్యండయ్యా ॥ ఏ దారి॥."[51]

ఈ పాటలో యానాదుల జీవన విధానం, వారు పడే బాధలు కనబడతాయి. అయితే వీరు ప్రధానంగా 'మేము యానాది వాళ్ళం. మేము పుట్టల్లో పురుగు లాగ పుట్టినాం. మాకు ఊరి చివర డొంకలలో మేము చిన్న చిన్న గుడిసెలు వేసుకొని బ్రతుకుతున్నాం. మాకు గోచి గుడ్డలే తప్ప మాకు కట్టుకోవడానికి బట్టలేవు. మా స్త్రీలకు వేసుకోవడానికి రవికెలు కూడా లేవు. మాకు చాప దొరికినపుడు మాకు ఇబ్బంది ఉండదు. నీరు ఉంటే మాకు ఆకలి బాధ తెలియదు. మేము కుక్కలతో, పాములతో స్నేహం చేస్తాం, మాకు ఎవరు ఆశ్రయమిస్తారు. మేము ఎంగిలి విస్తరి ఆకులలో ఉన్న అన్నం ఏరుకొని తింటాం. వేము ఇప్పటికైనా మంచి బతుకులు బతకాలనుకుంటున్నాం. మాకు మీరు చేయూతనీయండి...' అని యానాదులు తమ వాస్తవ జీవన స్థితిగతుల్ని చెప్పడం, తమ గోడును వెల్ల బోసుకోవడం చూస్తాం.

"గూడూరు పేట గుడరి లోన

వేసరే గుర్రపు పందెం

ఆ పందెంలో ఎవరు గెలిచిరి

చల్! మోహన రంగ...

ఆ పందెంలో ఎవరు గెలిచిరి

చల్! మోహన రంగ...

సూళ్ళూరు పేట గుడరి లోన

వేసరే గుర్రపు పందెం

ఆ పందెంలో ఎవరు గెలిచిరి

చల్! మోహన రంగ...

కొవ్వూరు పేటలో కోలాటంలో

వేసరే కోలాటం పందెం

ఆ పందెంలో ఎవరు గెలిచిరి

చల్! మోహన రంగ...''[52]

ఈ పాటను యానాదులు పనికి వెళ్ళినప్పుడు పాడుతారు. అయితే వీరు ఎక్కువగా ఉన్న ప్రాంతాలు కాబట్టి ''గూడూరు ప్రాంతంలో గుర్రెపు పందెంలో ఎవరు గెలిచారు, అలాగే సూళ్ళూరు పేటలోను కూడా గుర్రపు పందెం చేశారు అక్కడ ఎవరు గెలిచారు, అలాగే కొవ్వూరు గ్రామంలో వేసిన కోలాటంలో ఎవ్వరు గెలిచారు చల్ మోహన రంగ'' అని అక్కడ జరిగే స్థానిక పందేలను చూస్తాం.

మన రాష్ట్రంలో యానాదులు నెల్లూరు జిల్లాలో ఎక్కువ మంది నివసిస్తున్నారు. అయితే వీళ్ళు గూడూరు, సూళ్ళురు పేట, శ్రీహరి కోట, కొవ్వూరు మొదలగు ప్రాంతాలలో కూడ ఎక్కువగా ఉన్నారు.

''నాకు చిన్న అడవిలోన లే...లే...

నాకు చిన్న దండ దొరికే లే...లే...

దండ పేరు తామర మొగ్గ లే...లే...

దాని అక్క పేరు గొలుగొండు లే...లే...

నాకు చిన్న అడవి లోన లే...లే...

నాకు చిన్న గుడిసే కట్టె లే...లే...''[53]

ఈ పాటలో యానాది స్త్రీలు పనులకు వెళ్ళినపుడు ఇలాంటి పాటలు పాడుతారు. యానాది స్త్రీకి సంతృప్తికరమైన జీవనానికి కావలసిన ఒక చిన్న అడవిలో జీవించడమూ, ఒక చిన్న దండ (తామర మొగ్గ) దొరకడం, ఒక చిన్న గుడిసే వుండటం ఆమె పెన్నిది దొరికినట్లేనని భావించడం జరుగుతుంది.

యానాదులు ఎక్కువగా అడవి ఫలాల మీద ఆధారపడి జీవిస్తుంటారు. నేటికి కూడా వీరి ఈ జీవనం అడవి మీద ఆధారపడి ఉంది. వీరు అడవులకు వెళ్ళినప్పుడుగాని, బయట పనులకు వెళ్ళినపుడు గానీ, శ్రమను మరిచిపోవడానికి ఇలాంటి పాటలు యానాది స్త్రీలు పాడుతారు.

"చేను చేను తిరిగిన గాని
ఏ చేనులోను లేవయ్య
నా మరిది ఓ వెంకటేశా
నాయుడు గారి చేలోన
నాటు వేయ వెళ్లానే
నా వదిన ఓ నీలవేణి
నాటు మీదా మన్ను పొయ్య
నీ మీద నా కోరిక రో
నా మరిది ఓ వెంకటేశా
మునసబు గారి చేలోనా
మందు చల్ల వెల్లినే
నా వదిన ఓ నీలవేణి
మందు మీద మన్ను పొయ్యా
నీ మీదా నా కోరిక
నా మరిది ఓ వెంకటేశా.."[54]

ఈ పాట యానాదులు పొలం పనికి పోయినప్పుడు పాడుకుంటారు. ఈ పాటలో వదిన, మరిదిల మధ్య సంభాషణ కనిపిస్తుంది. వదిన తన మరిది మీద మనసు పడుతుంది. ఆమె తన మరిది తమ పొలంలో ఎక్కడైనా ఉన్నాడాని పొలంలో ఎంత వెతికినా ఎక్కడా కనిపించడు. అయితే ఆమె తన మరిది కోసం పొలంలో చూసి చూసి ఇంటికి వచ్చేస్తుంది. సాయంత్రం తన మరిది ఇంటికి వస్తే, ఎక్కడికి వెళ్ళావు అని వదిన అడిగి నాయుడు గారి పొలంలో పనికి వెళ్ళాలని చెబుతాడు. ఆమె తన మరిది మీద మనసు ఉన్నట్లు చెబుతుంది.

"యానాదోళ్ళమండి మా బాధ చెప్పలేమండి
పుట్టి నేల పడింది, మేమెట్టి సుఖం ఎరుగమండి ॥యానాదోళ్ళ॥

రాముల్లోల గుడికి మొన్న రాళ్ళు మేము మోసినాము
ఎన్నెన్నో దేవతలను ఏకంగా కొలిచినాము
ఒక్క దేవుడైనా మమ్ము బాగు చేసింది లేదు
ఒక్క దేవుడైనా మమ్ము ఒరగబెట్టింది లేదు ॥యానాదోళ్ళు॥
దారులన్ని బాగే చేసి దారిలేక చస్తున్నాం
మాకు దారి చూపే మహారాజువై రావాలి
మా కండలు బండలుగా రోడ్ల కట్టి మీద పరిచాము
మా నెత్తురు కరగబెట్టి, తారు వేసి పోసినాము ॥యానాదోళ్ళు॥
కొండలు కోనలు ఎక్కి కట్లు కట్టె తెచ్చాం
ఆకులు, అలములు కోసి, అమ్ముకొని బ్రతుకుతున్నాం
ఎంత చేసినా కాని పొట్ట నిండకున్న దాయే ॥యానాదోళ్ళు॥
ఏ ప్రాణి లేకుండా వెట్టి చాకిరి చేశాము
మితము లేని అప్పు చేసి మా కాపురాలు కూల్చినారు
యానాదోళ్ళమండి మేము చదువు లేని వాళ్ళము
పుట్టి నేల పడింది మేము అక్షరము రాయలేదు...” ॥యానాదోళ్ళు॥[55]

ఈ పాటలో యానాదుల జీవన విధానం కనబడుతుంది. వీరు దేవుళ్ళ గుడులకు రాళ్ళు మోసినారు, కాని ఏ దేవుడు వీరిని కరుణించలేదు. అలాగే వీరు దారులు అన్ని బాగుచేసిన వారికి బాగుపడే విధంగా దారి చూపే నాధుడు లేడు. అలాగే కొండలు, కోనలు ఎక్కి ఆకులు, కాయలు ఎన్నో రకరకాల వస్తువులు తీసుకువచ్చి అమ్మి వాటితో జీవించినా వారి కడుపు నిండలేదు. తాము బతకడానికి రకరకాలుగా వెట్టి చాకిరి చేసిన, తమ కడుపు నిండలేదు. అందుకని అప్పులు చేసి అప్పుల పాలు అయినారు. మాకు జ్ఞానం కలిగించే వారు ఎవరు లేరే అని యానాది వాళ్ళ బాధ ఈ పాటలో కన్పిస్తుంది. అనాది కాలం నుంచి వస్తున్న వీరి జీవన విధానంలో ఏమాత్రం మార్పు ఇప్పటికీ రాలేదు.

4.2.3 హాస్యపు పాటలు:

"కల్లు తాగుదాము లేరా బావ

కల్లు తాగుదాము లేరా బావ

ఆ చెట్లలో వున్న చక్కని బావ

కల్లు తాగుదాము లే

ఆ చెట్లలో పడుకున్న చక్కని బావ

కల్లు తాగుదాము లే

చేలు అమ్మినాడే బావ

చేలు కాలువ అమ్మి నాడే

ఆ చేలు అమ్మిన డబ్బుతో కల్లు తాగినాడే

ఆ చేలు అమ్మిన డబ్బుతో కల్లు తాగినాడే

కల్లు తాగుదాము లేరా బావ

కల్లు తాగుదాము లేరా

ఆ చెట్లలో వున్న చక్కని బావ

కల్లు తాగుదు లే... బావ

బర్రెను అమ్మినాడే బావ

బర్రె తాడును అమ్మినాడే

ఆ బర్రెను అమ్మిన డబ్బులు పెట్టి కల్లు తాగినాడే

ఆ బర్రెను అమ్మిన డబ్బులు పెట్టి కల్లు తాగినాడే

కల్లు తాగుదాము లేరా బావ

కల్లు తాగుదాము లేరా...

ఆ చెట్లలో పడుకున్న చక్కని బావ

కల్లు తాగుదాము లేరా బావ

ఇల్లు అమ్మినాడే బావ వాకిలి అమ్మినాడే

ఇల్లు అమ్మినాడే బావ వాకిలి అమ్మినాడే

ఆ ఇల్లు అమ్మిన డబ్బుతో

కల్లు తాగినాడే బావ...

కల్లు తాగుదాము లేరా బావ

కల్లు తాగుదాము లేరా...

ఆ చెట్లలో పడుకున్న చక్కని బావ కల్లు తాగుదాం లే...

ఆ చెట్లలో పడుకున్న చక్కని బావ కల్లు తాగుదాం లే...

భార్యను అమ్మినాడే బావ, భార్య పిల్లలను అమ్మినాడే

భార్యను అమ్మినాడే బావ, భార్య పిల్లలను అమ్మినాడే

ఆ భార్యను అమ్మిన డబ్బులు పెట్టి

కల్లు తాగినాడే...

కల్లు తాగుదాము లేరా బావ

కల్లు తాగుదాము లేరా బావ...

ఆ చెట్లలో పడుకున్న చక్కని బావ కల్లు తాగుదాం లే...

ఆ చెట్లలో పడుకున్న చక్కని బావ కల్లు తాగుదాం లే...''[56]

యానాది స్త్రీలు కూలీ పనులు చేస్తున్నప్పుడు ఈ హాస్య పాటను పాడుతారు. ఒక స్త్రీ తన బావను ఉద్దేశించి పాడుతుంది ''ఓ బావ! నీవు పొలం, ఇల్లు, నీ భార్యను, నీ పిల్లలను అమ్మినావు. ఆ డబ్బులతో కల్లు తాగుదులే అని ఒక స్త్రీ హాస్యంగా పాడుతుంది. అంతేకాక నీవు చక్కని బావ. నీవు చెట్లలో పడుకున్న చక్కని నా ముద్దుల మావ. నీవు నేను కలిసి కల్లు తాగుదువులే బావ'' అని ఓ మరదలు తన బావతో సరసములాడుతూ పాడుతుంది.

యానాదులు కూలీ పనులకు వెళ్ళి ఇంటికి వచ్చినపుడు సాయంత్రం పూట కల్లు, సారా తాగుతారు. ఆ కల్లు, సారా తాగి వచ్చిన భర్తను స్త్రీ నానా మాటలు

చెప్పి...‘ఓ బావ నీవు కల్లు, సారా తాగుడుకు అలవాటు పడితే నీ ఇల్లు, నీ భార్య, నీ బిడ్డలను అమ్మి తాగే పరిస్థితి వస్తుంది జాగ్రత్త అని యానాది స్త్రీలు గుర్తు చేస్తుంటారు.

“వెళ్ళద్దు మామ కోడి పందెము నీవు
వెళ్ళద్దు మామ పాడు పందెము నీవు
వెళ్ళద్దు మామ కోడి పందెము నీవు
వెళ్ళద్దు మామ పాడు పందెము నీవు
కోడి పందెము పాడి పాయ
కాడి పందెము వాడి పాయ
వెళ్ళద్దు మామ కోడి పందెము నీవు
వెళ్ళద్దు మామ పాడు పందెము నీవు.”[57]

ఈ పాటను యానాది స్త్రీలు వ్యవసాయ పనులకు వెళ్ళినపుడు తన మేనమామ మీద హాస్యంగా పాడుతారు. ఇలాంటి పాటలను జానపదులు కూడా పాడుతారు. ఒక స్త్రీ తన మేనమామను ఉద్దేశించి “ఓ మామ నీవు పాడు కోడి పందేలుకు వెళ్ళి సంసారం ఎందుకు నాశనం చేసుకుంటావు. ఆ పాడు కోడి పందెం వలన నీవు నా సంసారం నాశనం అవుతుంది వెళ్ళకు మామ!” అని తన మామను పందేనికి వెళ్ళకుండా ఈ పాట ద్వారా తన అభ్యంతరాన్ని చెబుతుంది.

యానాది స్త్రీలు కూలీ పనులకు వెళ్ళినపుడు హాస్యంగా తన మేనమామ మీద పాటలు రకరకాలుగా శృంగార, ప్రేమ, సరదా పాటలు పాడుతారు. వారు ఇలాంటి పాటలు పాడుతుంటే అందరు సంతోషంగా పనులు చేసుకుంటూ వుంటారు. వారు చేస్తున్న పనిలో శ్రమ తెలియకుండా పోతుంది. అందుకని జానపదులు పాడిన పాటలు కూడా యానాది స్త్రీలు కూడా పాడుతారు. ఈ పాటలు ఒకరు నేర్పింది కాదు ఒకరి నుండి మరొకరికి వాక్ రూపంలో వచ్చినవే...

“ముక్కు ముక్కర బోయే
ముక్కంత సిన బోయె

కరుణించవే కల్లు కడవా

నీకు సలాము చేసేము సారాయి డబ్బా

సెవుల కమ్మలు బోయె

సెవులంత సినబోయె

కరుణించవే కల్లు కడవా

నీకు సలాము చేసేము సారాయి డబ్బా

కాళ్ళ కడియాలు పోయె

కాళ్ళంత సినబోయె

కరుణించవే కల్లు కడవా

నీకు సలాము చేసేము సారాయి డబ్బా.''[58]

ఈ పాటలో భార్యా భర్తలు కల్లు, సారాయి తాగటం గురించి సంభాషణ రూపంలో చెప్పబడింది. ఒక స్త్రీ తన భర్త కల్లు తాగుడికి అలవాటు పడి, తన ముక్కు రాయి, సెవుల కమ్మలు చెవి రింగులు, కాళ్ళ కడియాలు మొదలైనవన్నీ అమ్మి కల్లు, సారాయికి బానిస అవుతాడు. అప్పుడు ఆ స్త్రీ కల్లు, సారాయికి తన భర్త పాడైపోయిన తీరును గురించి పై పాటలో వివరించింది.

''దిమిత దిమిత - ఏమి దిమిత

పసుపు దిమిత - ఏమి పసుపు

పచ్చ పసుపు - ఏమి పచ్చ

ఆకు పచ్చ - ఏమి ఆకు

తమల పాకు - ఏమి తమల

పుట్ట తమల - ఏమి పుట్ట

పాము పుట్ట - ఏమి పాము

తాసు పాము - ఏమి తాసు

నల్ల తాసు - ఏమి నల్ల

కాకి నల్ల - ఏమి కాకి

గుండు కాకి - ఏమి గుండు

తిరుపతి గుండు.''[59]

ఈ పాటలో సున్నితమైన హాస్య ం కన్పిస్తుంది. యానాదులకు ఇష్టమైన దేవుడు వేంకటేశ్వర స్వామి. వీళ్ళు తల వెంట్రుకలు స్వామి వారికి సమర్పించుకుంటారు. ఆ తల గుండు గా మారుతుంది. ఆ తల గుండు మీద తన మిత్రులు సరదాగా 'దిమిత దిమిత ఏమి దిమిత' అని పైన చెప్పిన పాట పాడుతారు. ఇలాంటి పాటలు యానాదులు సరదాగా పాడుకుంటారు.

ఆమె: ''గాజులు గాజులు అని మోజుగా అమ్మేవు

గాజుల బేరం చెప్పవా కుర్రోడ

మంచి గాజులు ఉంటే ఇయ్యి పిల్లోడ

అతడు: మంచి గాజులకేమి సంచిలో వున్నాయి

గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, మద్రాసు

పట్నంలో గాజులే ఓ పిల్లా

నా పొట్లంలో వున్నాయి షోకిల్లా

ఆమె: పట్నంలో గాజులు పనికి రావబ్బాయి

పల్లెటూరి పిల్ల గాజులే కావాలి

కొల్లగా నీ వద్ద కొంటాను చూపించు

వట్టి బేరం కాదు కుర్రోడు

మంచి గట్టి బేరం చప్పు పిల్లోడ

అతడు: గట్టి బేరం నీవు గమనించి అడిగేవు

పట్టి పట్టిందంటే చిట్లి పోదమ్మాయి

సంతలో గాజులు చాలా బాగుంటాయి

గుంటూరు గాజులు ఓ పిల్లా

చాలా అందంగా వుంటాయి షోకిల్లా

ఆమె: అబ్బబ్బ నా చేయి బొబెక్కి పోతుంది
పట్టక పోతేను పట్టి నెట్టు తానంటావు
సొంతంగా నీవు చూసి నెట్టబ్బాయి
మెల్లగా ఎక్కించు కుర్రోడ
నీకు ఎంతైనా ఇస్తాను పిల్లోడ

అతడు: లేత చేయ్యంటావు లేచి బోబోతావు
బెదిరి పోకమ్మాయి బోణి భేరం నీది
కుదురు చెయ్యి కాదు ఓ పిల్లా
నీది కుడుము లాగున్నది షోకిల్లా

ఆమె: మద్య కెక్కిందని మాను కుంటావేమో
సొంతంగా ఎక్కించు సరిపోతుందబ్బాయి
పంతమాడకోయి పిల్లోడ
నీకు ఎంతైనా ఇస్తాను కుర్రోడ...''[60]

ఈ పాటలో గాజుల వ్యాపారికి ఒక పల్లెటూరి అమ్మాయికి మధ్య జరిగిన సంభాషణ చాలా ఆసక్తిగా వివరించబడింది. గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, మద్రాసు పట్నం గాజులు ఉన్నాయని గాజుల వ్యాపారి అంటే, అందుకు ఆ అమ్మాయి నాకు పల్లెటూరిలో అమ్మే గాజులు కావాలి. పట్నం గాజులు అయితే సన్నగా ఉంటాయి. అవి పని చేస్తున్నప్పుడు పగిలిపోతాయి అదే పల్లెటూరి గాజులు అయితే గట్టిగా వుంటాయి. ఆ గాజులు అయితే నా చెయ్యికి ఎక్కించు నీకు ఎంతైనా డబ్బులు ఇస్తాను అని అంటుంది.

యానాది స్త్రీలకు సినిమా హీరోయిన్ వేసుకొనే గాజులు అంటే మహా ఇష్టం. వీళ్ళకు రంగు రంగుల గాజులు అంటే మహా ఇష్టం. వీళ్ళు ఏదైనా పండుగ, కార్యక్రమాలలో గాజులకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు.

4.2.4 కుటుంబ జీవన సంబంధమైన పాటలు:

"ఏడ్చి సచ్చే బతుకు లోవి యానాది అన్న
దిక్కు మొక్కు లేదు నీ కోవి యానాది అన్న ॥2॥
కుక్కలతో పోరు చేసి, ఎంగిలి విస్తరిలపై బడి
ఆకలి సోద తీరనికి ఆవురు అని తిందు ఏమి
కలిగినోల్ల ఇండ్లలో కుండ సట్టి తోము తావు
పస్తులతో పండెనీకు 'పాచీ'అన్నమే పారమాన్నం...
ఏడ్చి సచ్చే బతుకు లోవి యానాది అన్న
దిక్కు మొక్కు లేదు నీ కోవి యానాది అన్న
నడవలేని కలిగి నోళ్ళను రిక్షాలో కుర్చొండ బెట్టి
నడుములు విరగంగా నీకు, నరములు బిగ బెట్టి నీకు...
ఆడ నుండి ఈడ దాక ఈడ నుండి ఆడదాక
ఎందరినో చేర్చిన గాని ఎదుగు బొదుగు లేని బతుకు నీది..
రక్తము చిందించిన గాని రవ్వంత బతుకు పారదేమి
ఏడ్చి సచ్చే బతుకు లోవి యానాది అన్న
దిక్కు మొక్కు లేదు నీ కోవి యానాది అన్న
పట్టణములో మురికినంతా చిమ్ముతావు అద్దము లే
కాలువలలో మురికినంతా చేతులతో ఎత్తి ఏస్తావు
కలిగినోల్ల పెంట దొడ్డిని కడిగి కడిగి బాగు చేస్తావు
ఏమి చేసిన ఎంత చేసిన ఎంగిలి బతుకు రావే రాన్న
మాయా మర్మం తెలియనోడ మనిషి లాగ చూడ రేల
ఏడ్చి సచ్చే బతుకు లోవి యానాది అన్న
దిక్కు మొక్కు లేదు నీ కోవి యానాది అన్న

రాతిరి పగలనక నీవు చెట్టు పుట్టలు తిరుగుతావు
కలిగినోల్ల పంట చేనులలో కంటి పాపల కాపు కాస్తావు
పాము, తేలు కరిచి చచ్చిన కనికరించే నాదుడేడి
పరులకోసం ప్రాణం ఇచ్చిన పాపం అన్న నాధుడేడి
ఏడ్చి సచ్చే బతుకు లోవి యానాది అన్న
దిక్కు మొక్కు లేదు నీ కోవి యానాది అన్న
చీర గజ్జి పేలతో చంటి బిడ్డలు చెట్ల పాలు
సదువు సంధ్యలు లేక బిడ్డల బతుకులు బండ రావేరన్న
చిత్రబారిన చింపిరి తల, చిగురు పాతల బతుకు రావేరన్న
చితికి పోయిన బతుకులతో సచ్చి బతికి వేలరాన్న
ఏడ్చి సచ్చే బతుకు లోవి యానాది అన్న
దిక్కు మొక్కు లేదు నీ కోవి యానాది అన్న
కొండలలో తిరిగి తిరిగి బండ లాగ బతుకు రావేరన్న
కాలు జారి కొండలలో చచ్చిన నీకు దిక్కు లేదు
దిగులు దిగులు గుండెలల్లో, గుబులు గుబులు బతుకులు ఆయే
ఎందుకు ఈ బతుకు అని, కంటి నీరు పెడతా వేల
ఏడ్చి సచ్చే బతుకు లోవి యానాది అన్న
దిక్కు మొక్కు లేదు నీ కోవి యానాది అన్న
ఎన్ని నాళ్ళు ఎన్ని ఏళ్ళు ఎందిరా ఈ బతుకు లాయి అని
నాయకులు ఓట్లు వేస్తావు తిరుపతి వేంకన్నకు మొక్కుతావు
ఎవరు నిన్ను ఆదుకోరు నీ ఆకలి తీర్చబోరు
కళ్ళు తెరిచి కదలరా, కష్టాలు బోయే దారి లోన
ఏడ్చి సచ్చే బతుకు లోవి యానాది అన్న
దిక్కు మొక్కు లేదు నీ కోవి యానాది అన్న ."[61]

ఈ పాటలో యానాదులు పడే కష్ట నష్టాలు, కన్నీళ్ళు కన్పిస్తున్నాయి. ఈ పాటను గమనిస్తే యానాదుల జీవితం మొత్తం సమగ్రంగా వర్ణించడం కన్పిస్తుంది. 'ఓ యానాది అన్న ఎందిరా మన బతుకులు కుక్కలతో మన్న పోరు చేసి, ఎంగిలి విస్తరలపై బడి అన్నం తింటున్నాం. ఇంక ఏందిరా మన బతుకులు? అంతేకాక భూస్వాముల ఇళ్ళలో కుండలు సట్టి కడిగి, వారు ఇచ్చే పాచి అన్నం పరమాన్నమా? భూస్వాముల పొలాలకు కాపలా ఉండి రాత్రి, పగలు మనం కాపాడుతూ వుంటాం. కాని పాము కుట్టిన, తేలు కుట్టిన దిక్కులేదు. పట్టణంలో మురికినంతా బాగు చేస్తాం. మన పిల్లల భవిష్యత్తు చూస్తే చాలా ధారుణంగా ఉంది. మనం ఇలాగే వుంటే మన బతుకులు మారవు అని యానాదులు ఒకర్నొకరు చైతన్య పరచుకోవడం ఈ పాటలో కనిపిస్తుంది.

4.2.5 వ్యవసాయ పాట:

"కోసి కొయంగానే కోడి కూత మానేసి...ఆ
కోసి కొయంగానే కోడి కూత మానేసి
కైలాసము వెళ్ళనంటాది కోడి పిల్ల నేను
కైలాసము వెళ్ళనంటాది కోడి పిల్ల...
కోసి కొయంగానే కోడి కూత మానేసి...ఆ
కోసి కొయంగానే కోడి కూత మానేసి
ఇంటి వెనుక తీసుకుపోయి ఈక తోక పీకుతుంటే...ఆ
ఇంటి వెనుక తీసుకుపోయి ఈక తోక పీకుతుంటే
బంగారు బాలయ్య నాకు బొచ్చు పెరకనంటాదై
ఆ మాట నంటాదై... ఈ మాటనంటాదై...
ఆ పలుకులు పలుకు దై... ఈ పలుకులు పదుకుదై...
కోడిపిల్ల...

కోసి కొయంగానే కోడి కూత మానేసి...ఆ
కోసి కొయంగానే కోడి కూత మానేసి
కైలాసము వెళ్ళనంటాది కోడి పిల్ల నేను
కైలాసము వెళ్ళనంటాది కోడి పిల్ల
తిండు మీద కత్తి పెట్టి తునక తునక నరుకుతుంటే
సట్టిలోను కూర వేసి ఉప్పుకారం కలుపుతుంటే
పునుగు బక్కయ నేను పూనుకోనంటాదే కోడిపిల్ల
ఆ మాట నంటాదై... ఈ మాటనంటాదై...
ఆ పలుకులు పలుకు దై... ఈ పలుకులు పదుకుదై...
కోడిపిల్ల...
కోసి కొయంగానే కోడి కూత మానేసి...ఆ
కోసి కొయంగానే కోడి కూత మానేసి
కైలాసము వెళ్ళనంటాది కోడి పిల్ల నేను
కైలాసము వెళ్ళనంటాది కోడి పిల్ల
సన్న బియ్యం అన్నం వండి కూటి మీద కూర వేసి
పట్టు పునుపు మీద పాలించనంటాదై కోడి పిల్ల...నేను
ఆ మాట నంటాదై... ఈ మాటనంటాదై...
ఆ పలుకులు పలుకు దై... ఈ పలుకులు పదుకుదై...
కోడిపిల్ల...
కోసి కొయంగానే కోడి కూత మానేసి...ఆ
కోసి కొయంగానే కోడి కూత మానేసి
కైలాసము వెళ్ళనంటాది కోడి పిల్ల నేను
కైలాసము వెళ్ళనంటాది కోడి పిల్ల...''[62]

భావం: ఇది వ్యవసాయ పనులు చేస్తున్నప్పుడు యానాది స్త్రీలు సరదాగ పాడే పాట. వ్యవసాయ పనులకు సంబంధించి మాత్రమే ఈ పాట పాడాలనే నియమం ఏమీ

లేదు. పనులు బాగా సాగాలనుకుంటే మంచి ఊపైన పాటలు పాడుతారు. ఇలాంటి పాటలను జానపదులు కూడా పాడుతారు. ఈ పాట ఒకరి నుండి మరొకరికి సంక్రమించి నది.

4.2.6 ప్రేమ పాటలు:

"కొండ మీద చందమామ ఓ! మామయ్య
ఈ వలపుల జాన నీదేనయ్యా
రివ్వు రివ్వు గాలికి నా 'పయిట' జారి పోయే
కొండ మీద చందమామ ఓ! మామయ్య
ఈ వలపుల జాన నీదేనయ్యా."[63]

'ఓ యానాది స్త్రీ తన మేనమామను చందమామతో పోల్చుతూ తన విరహ బాధను ఈ పాటలో తెలుపుతుంది. ఓ మామయ్య నీ వలపుల జాన నేనేనయ్యా నాకు నీ మీద ప్రేమ అయింది. నా పయిట కూడా రివ్వు రివ్వు మని జారి పోతుంది. నన్ను నీవు ఎక్కడ వున్నా సొంతం చేసుకో అని యానాది స్త్రీ తన మామపై ఉండే ప్రేమను తెలుపుతుంది.

"చింత చెట్టు చిగురు చూడు
చిన్నదాని నవురు చూడు
తాటి మోము నవురు చూడు
కుర్ర దాని లగురు చూడు
వేప పండు రంగు చూడు
విప్ప సారా పొంగు చూడు."[64]

ఈ పాటలో యానాదుల యువతీ యువకుల మధ్య వున్న ప్రేమాభిమానాలు కన్పిస్తున్నాయి. ఈ పాటలో ఒక యానాది యువకుడు తన ప్రేయసిని చింత చెట్టు చిగురు తో, తాటి చెట్టు నవురుతో, వేప పండు రంగుతో పోల్చి చివరికి ఇప్ప సారా తాగితే ఎంత మధురంగా వుంటుందో తన ప్రేయసి కూడా అంత మధురంగా ఉంటుందని అనుకుంటాడు.

"మల్లె చెట్టు మేకలు మేసె ఓ కోడలా!
నువ్వు ఎవరింటికి పోయినావు ఓ కోడలా!
పోతే పోయావు కాని ఓ కోడలా!
నువ్వు పోయిన ఇంటి పేరు చెప్పు ఓ కోడలా!
చేమంతి చెట్టు మేకలు మేసె ఓ కోడలా!
నువ్వు ఎవరింటికి పోయినావు ఓ కోడలా!
పోతే పోయావు కాని ఓ కోడలా!
నువ్వు పోయిన ఇంటి పేరు చెప్పు ఓ కోడలా!
బంతి చెట్టు మేకలు మేసె ఓ కోడలా!
నువ్వు ఎవరింటికి పోయినావు ఓ కోడలా!
పోతే పోయావు కాని ఓ కోడలా!
నువ్వు పోయిన ఇంటి పేరు చెప్పు ఓ కోడలా!."[65]

ఈ పాటలో అత్తా, కోడల్ల మధ్య జరిగిన సంభాషణ గురించి చెప్పబడింది. అయితే కోడలు తన ఇంటిలో వుండకుండా పరాయి వాళ్ళ ఇంటికి వెళ్ళితే మల్లెపూల చెట్లను, చేమంతి చెట్లను, బంతి చెట్లను మేకలు వచ్చి తినిపోయినాయి. చెట్లను చూసి అత్తగారు తన కోడల్ని కోపగించుకొని ఇలా అంటుంది. 'నీవు అటు ఇటు తిరగకుండా నీ సంసారాన్ని సరిగ్గా దిద్దుకోమని అత్త కోడలికి చెబుతుంది.

"హాలు హాలు కాడ సినిమా హాలు కాడ
సైగ చేయకు మరిది జనం నవ్వుతారు
ట్యాంకు ట్యాంకు కాడ నీల ట్యాంకు కాడ
చేయి లాగకు నా మరిది జనం నవ్వుతారు
కాలువ కాలువ కాడ పిల్ల కాలువ కాడ
జడ లాగకు నా మరిది జనం నవ్వుతారు
బావి బావి కాడ నీళ్ళ బావి కాడ

నన్ను చూడకు మరిది జనం నవ్వుతారు

చేను చేను కాడ మిరప చేను కాడ

నన్ను పిలవకు మరిది జనం నవ్వుతారు....

చేను చేను కాడ చెనగ చేను కాడ

నన్ను కలుపుకు పిలవకు మరిది జనం నవ్వుతారు...''[66]

ఈ పాటలో ఒక పెళ్ళి కాని అమ్మాయిని తన ప్రియుడు సినిమాకు రా..., నీళ్ళ ట్యాంకు కు రా, కాలువ గట్టు దగ్గరకు రా, బావి కాడికి రా, మిరప పొలానికి రా, శనగ పొలానికి రా...అని ప్రేమతో పిలుస్తాడు. కాని ఆ ఆమ్మాయికి రావాలని ఉంది కాని ఇంట్లో రానివ్వకుండా ఉన్నారు. అందుకని ఆమె పరి పరి విధాలుగా ఆలోచిస్తూ వుంటుంది.

యానాదులకు సినిమా అంటే మహా ఇష్టం. వీళ్ళు సినిమాలు చూడడానికి వేరే గ్రామాలకు వెళ్ళి చూసి వస్తారు. వీళ్ళు సినిమాలకు వెళ్ళేటప్పుడు అప్పుడప్పుడు తమ ప్రియురాలిని కూడా తీసుకొని వెళతారు.

''వాడు సేలోకి రమ్మన్నాడే గోంగూరకి

గోంగూరకని నేను సేలోకి పోతే

వాడు చెట్టు చాటుకు రమ్మన్నాడే గోంగూరకి

గోంగూరకని నేను చెట్టు చాటుకు పోతే

వాడు గుడ్డ పరవ మన్నాడే గోంగూరకి

గోంగూరకని నేను గుడ్డ పరిస్తే

వాడు చెయ్యి పట్టినాడే గోంగూరకి

వాడు కోక లాగాడే గోంగూరకి

వాడు ముద్దు ముచ్చటలాడాడే గోంగూరకి

వాడు సిగ్గులేని పనులెన్నో చేసేడే గోంగూరకి.''[67]

ఈ పాటలో ఒక స్త్రీ,పురుషుల మధ్య శృంగార సంబంధమైన సంభాషణ చెప్పబడింది. ఒక పురుషుడు ఒక ఆమెను గోంగూరకని తమ చేలోకి(పొలంలోకి)

రమ్మంటాడు. అప్పుడు ఆమె గోంగూరకని ఆయన చేలోకి వెళ్ళితే, ఆయన గుడ్డ పరవమంటాడు. చెయ్యి పట్టుకుంటాడు. చివరికి ఆమెతో ముద్దు ముచ్చట్లు తీర్చుకుంటాడు.

"వస్తావా పిల్లా వస్తావా పిల్లా
సింగరాయకొండ తిరునాళ్ళకి వస్తావా పిల్లా
వస్తాను మామ వస్తాను మామ
నన్ను కొట్టకుండ తిట్టకుండ వుంటావు కదా ॥2॥
నిన్ను కొట్టకుండ తిట్టకుండ వుంటాను గాని
నువ్వు ఎవరి వైపు చూడకుండ వుంటావు కదా
నేను ఎవరివైపు చూడకుండ వుంటాను గాని
నా నోట్లో రామ చిలుక నవ్విస్తుంది
నీ నోట్లో రామ చిలుక నవ్విస్తేనో
నా చేతిలో దుడ్డు కఱ్ఱ చెతురాడుతుంది
నీ చేతిలో కఱ్ఱ చెతురాడితేనో
నేను మా అమ్మాలింటికి దెంకెల్తాను
నువ్వు మీ అమ్మాలింటికి దెంకెల్తేనో
నిన్ను కొట్టుకుంటు తిట్టుకుంటు తీసుకొస్తాను
నువ్వు కొట్టుకుంటు తిట్టుకుంటు తీసుకొస్తేనో
నేను సింగరాయ కొండెక్కి సిందేస్తాను
నువ్వు సింగరాయ కొండెక్కి సిందేస్తేను
నేను శ్రీశైలం కొండెక్కి దరువేస్తాను."[68]

ఈ పాటలో భార్య భర్తల మధ్య జరిగిన సంభాషణను కొంత శృంగార భరితంగా వివరించబడింది. సింగరాయకొండ తిరునాళ్ళకు తీసుకుపొమ్మని (స్త్రీ) భార్య తన

భర్తను కోరుతుంది. అప్పుడు భర్త తన భార్యతో ఇలా అంటాడు...''అక్కడ నీ ప్రవర్తన చక్కగా వుండదేమో అని అంటాడు. అంతేకాక నీవు ఎవరి వైపు చూడకూడదు అయితే నేను తిరునాళ్ళకి తీసుకొని వెళతాను'' అని అంటాడు. ఇలా ఆమెను రకరకాల మాటలతో ఇబ్బంది పెడతాడు. ఈ భార్యభర్తలు తిరునాళ్ళ సంభాషణ కొంత శృంగార భరితంగా కన్పిస్తుంది.

యానాదులకు తిరునాళ్ళు అంటే మహా ఇష్టం వాళ్ళ తిరునాళ్ళ సమయంలో భార్యాభర్తలు ఇద్దరు కలిసి తిరునాళ్ళకు వెళతారు. వీళ్ళు తిరునాళ్ళలో రకరకాల వీది వేషాలు వేస్తారు. వీళ్ళు ఆ సమయంలో పాటలు, నృత్యాలు చేస్తారు.

4.2.7 పెళ్ళి పాటలు:

''యానాదోళ్ళ పెళ్ళిళ్ళు - ఎంత మంచి పెళ్ళిళ్ళు
తాళి బొట్టుతో పని లేదు - విందు భోజనాలు అక్కర లేదు
కొత్త చీరలు వద్దు - అత్త పోరు వద్దు
చుట్టాలు రావద్దు - చూడనైన వద్దు
కలుసు కుంటే చాలు ॥యానాదోళ్ళ పెళ్ళిళ్ళు॥
అల్లుళ్ళ పోరొద్దు - మేళతాళాలు వద్దు
మంత్ర తంత్రాలు వద్దు - వేంకటేశ్వర స్వామికి
మొక్కుకుంటే చాలు ॥యానాదోళ్ళ పెళ్ళిళ్ళు॥
గోత్రాలు మాకేల - గీత్రాలు మాకేల
నేత్రాలు ఒకటైతే - సూత్రాలు ఎందుకు
తినడానికి తిండి లేదు - కట్టడానికి బట్ట లేదు
వండుకోవడానికి కుండ లేదు - పండుకోవడానికి పంచ లేదు
యానాదోళ్ళ పెళ్ళిళ్ళు - ఎంత మంచి పెళ్ళిళ్ళు.''[69]

ఈ పాటలో యానాదోళ్ళ పెళ్ళిళ్ళ ఆర్థిక పరమైన ఖర్చు ఏమీ వుండవు అని వివరించబడింది. పూర్వం కాలం యానాదోళ్ళ పెళ్ళిళ్ళ ఎటువంటి ఖర్చు లేకుండా

జరిగిపోయేవి. నేడు యానాదోళ్ళ పెళ్ళిళ్ళు కొంతవరకు ఆర్థికంగా ఖర్చుతో కూడుకొని వుంటుంది.

4.2.8 'నలుగు' పాటలు:

"పేరంటానికి పిలిచే వేళ మా ఇంటి దాకా
ఓ చిలకా లాల రారా చిలక లాల రావే...పోవే
పేరంటానికి పిలిచే వేళ మా ఇంటి దాకా
ఓ చిలకా లాల రారా చిలక లాల రావే...పోవే
బొట్టు కాటుక తెస్తాం సిగలో మల్లెలు చుట్టుతాం
బొట్టు కాటుక తెస్తాం సిగలో మల్లెలు చుట్టుతాం
అందం చందం నాకే ఇవ్వవా
అందం చందం నాకే ఇవ్వవా....
పేరంటానికి పిలిచేవేళ మా ఇంటిదాకా
ఓ చిలకా లాల రారా చిలక లాల రావే...పోవే
పట్టు చీర తెస్తాం మెడలో తాళి కడతాం
పట్టు చీర తెస్తాం మెడలో తాళి కడతాం
సందె వేళ దాకా ఆగరా...
సందె వేళ దాకా ఆగరా...
పేరంటానికి పిలిచే వేళ మా ఇంటి దాకా
ఓ చిలక లాల రారా చిలక లాల రాపో...పోవే..."[70]

ఈ పాటను యానాది స్త్రీలు పెళ్ళి కూతురురు నలుగు పెట్టేటప్పుడు పాడుతారు. ఈ పాటను వారి సంప్రదాయ ఆచార వ్యవహారాలు దృష్టిలో వుంచుకొని ఇలాంటి పాడుతారు. అయితే యానాదులు హిందూ సంప్రదాయ పద్ధతిలో నలుగు పాటను పాడుతారు. పూర్వకాలంలో వీరి పెళ్ళిళ్ళు వారి సంప్రదాయంలో ఉండేవి. కాని నేడు చాలా వరకు మారిపోయింది. అయితే యానాది స్త్రీలు పెళ్ళికూతురును నలుగు

పెట్టేటపుడు అమ్మాయిని ఉద్దేశించి ఇలాంటి నలుగు పాట పాడుతారు... ‘ఓ పెళ్ళి కూతురా నీకు పేరంటానికి వెళ్ళే వేళ అయింది. నీకు బొట్టు, కాటుక తెస్తాం, నీ జుట్టులో మల్లెపూలు వేస్తాం ఓ రామ చిలక అపుడు నీవు అందంగా వుంటావు. మేమే నీ కోసం పట్టుచీరలు తెస్తాం అపుడు నీవు కట్టుకొని పేరంటానికి వెళ్ళాలి.’ అని పెళ్ళి కూతురును అలంకరించి నలుగుపెడతారు.

“సందులోన నిన్ను చూచి చీరలంపితి ఓ బిడ్డ
చీరలేమో బాగున్నాయి మెరుపులేమో కొంచెం వుండే
సందులోన నిన్ను చూచి చీరలంపితి ఓ బిడ్డ
జాకెట్‌మో బాగున్నాయి మెరుపులేమో కొంచెం వుండే
సందులోన నిన్ను చూచి చీర లంపితి ఓ బిడ్డ
గొలుసులేమో బాగున్నాయి మెరుపులేమో కొంచెం వుండే
సందులోన నిన్ను చూసి చీరలంపితి ఓ బిడ్డ
కమ్మలేమో బాగున్నాయి, మెరుపులేమో కొంచెం వుండే
సందులోన నిన్ను చూసి చీరలంపితి ఓ బిడ్డ
వడ్డాణమేమో బాగున్నాయి, మెరుపులేమో కొంచెం వుండే
సందులోన నిన్ను చూసి చీరలంపితి ఓ బిడ్డ
మెట్టెలేమో బాగున్నాయి, మెరుపులేమో కొంచెం వుండే.”[71]

యానాది స్త్రీలు పెళ్ళిళ్ళు జరుగుతున్నప్పుడు పెళ్ళికి మూడు/నాలుగు రోజులు ఉండగానే పెళ్ళి కూతురుకి నలుగు పెడతారు. అపుడు ఇలాంటి పాటలు పాడుతారు. ఈ నలుగు పాటను స్త్రీలు పది లేదా పదిహేను మంది కలిసి పెళ్ళి కూతురును కూర్చోబెట్టి చేతులకు పసుపురాసి, కుంకుమ బొట్టు నుదుటన పెట్టిఈ పాట పాడుతారు. “ఓ పెళ్ళి కూతురా! మేము నీ కోసం చీరలు, జాకెట్టు, గొలుసులు, కమ్మలు, వడ్డాణం, మెట్టెలు పంపిస్తున్నాము వాటిని తీసుకొని మీ అత్తమామల ఇంటికి వెళ్ళి కాపురం చేసుకో” అని నలుగు పాట పాడుతారు. ఈ నలుగు పాట హిందువుల సంప్రదాయం ప్రకారం చేస్తారు.

"ఓ రామా...జైరామా

సీతా...మా నో(హెూ)కారా...

సీతా...మా...నోకారా....

కార(రు)ణ్యా....గుణ...కా(హా)రా...

కారణ్య...గుణ...కారా...

ఈ కోమలా....నో(హెూ)కారా...

కనతల్లీ....వాకీటా

మరిపీటా....లేపిచ్చి...

కన తల్లీ...పెట్టేనా

ఈ క(రు)రణా....తో...నలుగు

కరణా...తో....నలుగు ॥ఐరామా॥

పినతల్లీ...వాకిటా

మరి పీటా...లేపిచ్చీ....

మరి పీటా...లేపిచ్చీ....

పీనతల్లీ....పెట్టెనా....

ఈ కరణా...తో....నలుగు

కరణా...తో....నలుగు ॥ఐరామా॥."[72]

యానాదుల స్త్రీలు పెళ్ళిళ్ళ సమయం లో పెండ్లి కుమారుడికి నలుగు పెట్టేటప్పుడు ఈ పాటను పాడుతారు. యానాది ముత్తైదువలు స్త్రీలు పెళ్ళి కుమారుడికి నలుగు పెట్టేటప్పుడు "శ్రీరాముడిని, సీతాదేవిని గుర్తు చేసుకుంటూ, సీత ను శ్రీరాముడు ఎలా చూసుకున్నాడో నీవు కూడా నీ భార్యను అలాగే చూసుకో" అని భర్తకు భార్యనెలా చూసుకోవాలో తెలియచేస్తారు.

4. 3 ఎరుకల పాటలు

4.3.1 ఎరుకల భక్తి పాటలు:

"ప్రభో ...... వెంకటరమణ
జయ జయ వెంకటరమణ
జయ జయ తిరుమల తిరుపతి నిలయ
జగమున వెలిగిన జ్యోతివి నివే
కలియుగ మందున దైవము నివే
కరుణతో మమ్ములను కాపాడు స్వామి
జయ జయ వెంకటరమణ
జయ జయ తిరుమల తిరుపతి నిలయ
గోవిందా అని గతిగా పాడుగా
గోవర్ధన గిరి వెత్తితి 'అయ్యా'
ఘనుడవు నీవే వినుడవు వివే
మమ్ములను కాపాడుటకు రావ... దేవ
జయ జయ వెంకటరమణ
జయ జయ తిరుమల తిరుపతి నిలయ..." [73]

ఎరుకల స్త్రీలు పండుగల సందర్భంలో వేంకటేశ్వర స్వామి పాటలు పాడుతారు. వీరు స్వామి వారిని భక్తితో పూజిస్తారు. స్వామి వారి దర్శనం కోసం తిరుమల అప్పుడప్పుడు వెళ్ళుతుంటారు. " ఓ ప్రభో వెంకటరమణ నీవు తిరుమలలో వెలసి జగమున వెలిగిన జ్యోతి. అంతేకాక కలియుగ దేవుడు నీవే తండ్రి మమ్ములను కాపాడు తండ్రి మాపిల్లలను, పెద్దలను, పశువులను మొ. వాటి కాపాడు తండ్రి" అని వేకటేశ్వరస్వామిని వేడుకుంటారు.

ఎరుకల వాళ్ళు వెంకటేశ్వర స్వామిని హిందువుల సంప్రదాయ పద్ధతిలో పూజ చేస్తారు. స్వామి వారి పూజ చేసేటప్పుడు నియమబద్ధంగా ఉంటారు. ఆ సమయంలో కల్లు, సారా వంటి మత్తు పదార్థాలు సేవించరు.

"గాజులమ్మ గాజులు ఎవ్వరికమ్మ గాజులు
గాజులమ్మ గాజులు ఎవ్వరికమ్మ గాజులు
అంకమ్మ తల్లికి గాజులు పోలేరమ్మ తల్లికి గాజులు
అంకమ్మ తల్లికి గాజులు పోలేరమ్మ తల్లికి గాజులు
చీరలమ్మ చీరలు ఎవ్వరికమ్మ చీరలు
చీరలమ్మ చీరలు ఎవ్వరికమ్మ చీరలు
దుర్గమ్మ తల్లికి చీరలు లక్ష్మమ్మ తల్లికి చీరలు
దుర్గమ్మ తల్లికి చీరలు లక్ష్మమ్మ తల్లికి చీరలు
మాలాలంమ్మ మాలాలు ఎవ్వరికమ్మ మాలాలు
మాలాలంమ్మ మాలాలు ఎవ్వరికమ్మ మాలాలు
దుర్గమ్మ తల్లికి మాలాలు పోలేరమ్మ తల్లికి మాలాలు
దుర్మమ్మ తల్లికి మాలాలు పోలేరమ్మ తల్లికి మాలాలు
కుంకుమంమ్మ కుంకుమ ఎవ్వరికమ్మ కుంకుమ
కుంకుమంమ్మ కుంకుమ ఎవ్వరికమ్మ కుంకుమ
అంకమ్మ తల్లికి కుంకుమ గాజులమ్మ తల్లికి కుంకుమ
అంకమ్మ తల్లికి కుంకుమ గాజులమ్మ తల్లికి కుంకుమ
గాజులమ్మ గాజులు ఎవ్వరికమ్మ గాజులు
గాజులమ్మ గాజులు ఎవ్వరికమ్మ గాజులు"[74]

ఈ పాటను ఎరుకల వాళ్ళు తమ దేవతలైన దుర్గమ్మ, పోలేరమ్మల్ని కొలిచేటప్పుడు పాడుతారు. వీరు తమ దేవతల పండుగలను ఒక సంవత్సరానికి ఒకసారి లేదా ఆరు నెలలకు ఒకసారి వారి దేవతల పండుగలు చేస్తారు. ఈ పండుగల్ని కూడా వారి హెూదానుబట్టి చేసుకుంటారు. అయితే ఈ ఎరుకల ముత్తైదువలు స్త్రీలు తలస్నానం చేసి వచ్చి ఏడు లేదా పది మంది స్త్రీలు కలిసి దేవతల పందిరి ముందు కూర్చొని "గాజులమ్మ గాజులు ఎవ్వరికమ్మ గాజులు" అని పాట పాడుతారు. అయితే ఈ పూజా సమయంలో ఆ దేవతకు గాజులు, కమ్మలు, చీరలు మొదలగునవి తీసుకొని

వచ్చి ఆ దేవత ముందు పెడతారు. ఇవి పెట్టిన తరువాతే పూజ చేస్తారు. అపుడు ఆ దేవతలు సంతోషపడతారని వారి నమ్మకం. అపుడు ఆ స్త్రీలు 'ఆ గాజులు, చీరటు, ఆ మాలలు, ఆ కుంకుమ అన్ని దుర్గమ్మకు, పోలేరమ్మకు, లక్ష్మమ్మకు, గాజులమ్మకు తెచ్చారు అని భక్తి భావాన్ని వ్యక్తపరుస్తారు.

"దిగు దిగు దిగు నాగ దిగరాసుందర నాగో నాగన్న
దిగు దిగు దిగు నాగ దిగరాసుందర నాగో నాగన్న
దివి నుంచి నీవు భువి పై కొచ్చిన। దిక్కు మొక్కువై వెలసిన నాగ
దివి నుంచి నీవు భువి పై కొచ్చిన।
దిక్కు మొక్కువై వెలసిన నాగ
దిగు దిగు దిగు నాగ దిగరాసుందర నాగో నాగన్న
నాగరాజా తండ్రి నాగరాజ తండ్రి
శివుని మెడలో నిగ నిగ మెరిసే
బిల బిల నాగవే నీవట
చిన్ని కృష్ణయ్య నీ సిరస్సు పై
చిట పట చిందులు వేసునట
పాటకడలిలో నారాయణుడికి
పవళించే పానుపు నీవట
పాలుపోసి నిన్ను కొలిచే వారికి
పుసుపు కుంకుమలు సాక్షివట
దిగు దిగు దిగు నాగ
దిగరాసుందర నాగో నాగన్న."[75]

ఈ పాటను ఎరుకల స్త్రీలు మహా శివరాత్రి పండుగ సమయంలో పాడుతారు. ఎరుకల వాళ్ళు మాల్లిఖార్జున స్వామిని కూడా పూజిస్తారు. తమ ఇండ్లలో స్వామి పటాన్ని పెట్టి పూజ చేస్తారు. వీరు హిందువుల పండుగలను చేస్తారు. అయితే

ఎరుకల స్త్రీలు మహాశివరాత్రి పండుగ నాడు ఉదయాన్నే తలస్నానం చేసి, ఒక పాము పుట్ట దగ్గరకి వెళ్ళి, పాము పుట్టలో పాలు పోసి, కుంకుమ, పసుపు పుట్ట చుట్టూ చల్లి, అగరబత్తులను వెలిగించి స్వామిని తలచి, టెంకాయను కొట్టి, 'పైన పేర్కొన్న పాటను పాడుతారు. "ఓ నాగేంద్ర నువ్వు దివి నుండి దిగి వచ్చి మేము పుట్టలో పోసిన పాలును త్రాగు స్వామి. మేము అడవులలో తిరుగుతున్నపుడు విష పురుగుల నుండి మమ్ములను కాపాడు తండ్రీ! మా పిల్లలను, పెద్దలను ఎటువంటి అనారోగ్యం లేకుండా కాపాడు తండ్రీ!" అని ప్రార్థించి పాటను భక్తితో పాడతారు.

"ఎన్ని నోముల ఫలము కౌశల్య నీ సుతుడమ్మా
రాముడు కొడుకును కన్నా నీవు ఎన్నో నోచితివమ్మా
ఎన్ని నోముల ఫలము కౌశల్య నీ సుతుడమ్మా
రాముడు కొడుకును కన్నా నీవు ఎన్నో నోచితివమ్మా
మూడు జగాలు చూడు ఏ యుగమున అయిన లేడు
పురుషోత్తముడు ఇతడే నీ కడుపున పుట్టెను ఇతడే
ఎన్ని నోముల ఫలము కౌశల్య నీ సుతుడమ్మా
రాముడు కొడుకును కన్నా నీవు ఎన్నో నోచితివమ్మా
పుణ్యమి చంద్రుణి చూడు మన రామ చంద్రుని ముందు
వెల వెల బోయె కడలె శ్రీరాముని కంటే మినలే
ఎన్ని నోముల ఫలము కౌశల్య నీ సుతుడమ్మా
రాముడు కొడుకును కన్నా నీవు ఎన్నో నోచితివమ్మా
బుడి బుడి అడుగులలోన అతడెంతో మురిసెనమ్మా
మువ్వల రవళి వినగా మా హృదయం ఊయాల ఊగే
ఎన్ని నోముల ఫలము కౌశల్య నీ సుతుడమ్మా
రాముడు కొడుకును కన్నా నీవు ఎన్నో నోచితివమ్మా
రాజ్యములు ఎందుకు తల్లి నాగ పుణ్యములు ఎందుకు తల్లి
రాముడంతటి సూతుడు ఇక కలిగెను చాలు ఒకరు

ఎన్ని నోముల ఫలము కౌశల్య నీ సుతుడమ్మా
రాముడు కొడుకును కన్నా నీవు ఎన్నో నోచితివమ్మా."[76]

ఈ పాటను ఎరుకల వాళ్ళు శ్రీరామ నవమి రోజు పాడుతారు. ఎరుకల వాళ్ళు హిందువుల పండుగలను, ఆచారాలను, సంప్రదాయాలను పాటిస్తారు. అంతేకాక హిందువులు పూజించే దేవుళ్ళను పూజిస్తారు. అయితే వీరు శ్రీరాముని పండుగ అయిన శ్రీరామ నవమి రోజు ఆ స్వామి వారిని భక్తి శ్రద్ధలతో పూజించి, పాటలు పాడుతారు. అయితే ఆ పండుగ రోజు స్త్రీలు అంత కలిసి "ఓ కౌశల్య తల్లీ! నీవు ఎన్నో జన్మల పుణ్య ఫలం చేసుకున్నావు. శ్రీరాముడంతటి కొడుకుకు జన్మనిచ్చావు. ఆ స్వామి వారు మా కష్టాలను, కన్నీళ్ళను, బాధలను తుడిచి వేయడానికి వచ్చాడు. సూర్య,చంద్రుల లాగా ప్రకాశిస్తున్నాడు తల్లీ! అని శ్రీరాముని కన్నందుకు కౌసల్యను కొలుస్తారు.

"రవికుల తిలక రారా నిన్ను ఎత్తి ముద్దులాడెదరా
కోశల తిలక రారా కౌశల్య రామ రారా
రవికుల తిలక రా రా నిన్ను ఎత్తి ముద్దులాడెదరా
కోశల తిలక రారా కౌశల్య రామ రారా
కాలికి అందెలు కట్టి ఆ నడుముకు వడ్డాణం కట్టి
బుడి బుడి నడకలు నడిచి నిన్ను పట్టుకు ముద్దులాడెదరా
రవికుల తిలక రా రా నిన్ను ఎత్తి ముద్దులాడెదరా
కోశల తిలక రారా కౌశల్య రామ రారా
నొసటన కస్తూరి తిలకం చిరు నవ్వులు కురిసే అందం
మల్లె మాలలు కట్టి నీ మెడలో వేసేదరా రారా
రవికుల తిలక రా రా నిన్ను ఎత్తి ముద్దులాడెదరా
కోశల తిలక రారా కౌశల్య రామ రారా
వెండి గిన్నెలో పాలు నీ కోసం వేసెను రారా
అల్లరి చేయుట మాని నీవు ఆరగించు రారా

బుగ్గన చుక్క పెట్టి నీ కళ్ళకు కాటుక పెట్టి
కస్తూరి బొట్టును పెట్టి నీకు చక్క ముద్దును పెట్టి
రవికుల తిలక రా రా నిన్ను ఎత్తి ముద్దులాడెదరా
కోశల తిలక రారా కౌశల్య రామ రారా...''[77]

ఈ పాటను ఎరుకల స్త్రీలు శ్రీరామ నవమి పండుగ రోజు పాడుతారు. వీరు శ్రీరామున్ని భక్తి శ్రద్దలతో పూజ చేసి భజనలు, కోలాటాలు, భక్తి పాటలు పాడుతారు. 'ఓ శ్రీరామ నీవు ఇప్పుడే ఇలా ఉంటే, నీవు చిన్నప్పుడు బుడి బుడి నడకలు నడిచినావు. నీ నోసటన తిలకం దిద్దితే, ఆ కస్తూరి తిలకం వల్ల నీ అందం చాలా బాగుంది. నీ మెడలో మాలలు వేయడానికి వచ్చినాం. స్వీకరించు తండ్రీ. నీవు అల్లరి చేయకుండా పాలు తాగు స్వామీ..' అని స్వామి వారిని పూజిస్తారు.

''సిలకాది గట్టు ఆ సిన్ని మేడారమే
ఆ సిలగాది తల్లులకు కైలాసమయేను...
సిలకాది గట్టు ఆ సిన్ని మేడారమే
ఆ సిలగాది తల్లులకు కైలాసమయేను...
ఆ హంసలాది గట్టు అది మేడారమయేను
ఆ ఆదిశక్తి లింకా చక్కని నిలకమయేను...
పచ్చ పచ్చని కొండ కోనలోన
చిలక అదిగట్టు నెమలి నరచెట్టు ఆ
చెట్టు కింద రెండు బంగారు గద్దెల మీద
పులి వాహన మందు తల్లి సమ్మక్కను
జింక వాహన మందు దేవి సారక్కను
ఇద్దరు తల్లులు ముందు గెలిచినారే
ఆ తల్లులు సూర్య చంద్రుల మీద వెలుతున్నారమ్మా
సర్వ లోకాలను ఏలుతున్నారమ్మా

సిలకాది గట్టు ఆ సిన్ని మేడారమే

ఆ సిలగాది తల్లులకు కైలాసమయేను..."[78]

ఈ పాట ఎరుకల వాళ్ళు మేడారం సమ్మక్క - సారక్క తిరునాళ్ళ సమయంలో పాడుతారు. ప్రకాశం జిల్లాలో ఎరుకల వాళ్ళు సమ్మక్క - సారక్క జాతరకు వరంగల్‌కు వెళ్ళి పూజలు చేసి పైన తెలిపిన భక్తి పాట ఆ సమ్మక్క - సారక్కల మీద పాడుతారు. ఈ సమ్మక్క - సారక్కలు గిరిజనుల దేవతలు. 'ఓ సమ్మక్క - సారక్క దేవీ మేము మాగ్రామం విడిచి నిన్ను (కొలవడానికి)పూజ కోసం నీ దగ్గరకు వచ్చాం. మాకు ఎటువంటి బాధలు, ఇబ్బందులు లేకుండా కాపాడు తల్లీ. నీవు పచ్చ, పచ్చని కొండలలో నివసించి ఉన్నావు. పులి, నెమలి, జింక మీకు వాహనాలుగా వున్నాయి. మా పిల్లలను, పశువులను కాపాడు తల్లీ! మేం మా గ్రామం వెళ్ళేంత వరకు మమ్ములను కాపాడుఅని ప్రార్థిస్తారు.

"మా తల్లి దుర్గమ్మకు మంగళ హారతిదిగో..

కొబ్బరి ఫలములు నీకు హారతులిచ్చెదయమ్మా

హారతులిచ్చెదయమ్మా హారతిలిచ్చెదయమ్మా

మా తల్లి దుర్గమ్మకు మంగళ హారతిదిగో..

జామ ఫలములు నీకు హారతులిచ్చెదయమ్మా

హారతులిచ్చెదయమ్మా హారతిగైకొనుమమ్మా

మా తల్లి దుర్గమ్మకు మంగళ హారతిదిగో...

చక్కెర ఫలములు నీకు హారతులిచ్చెదయమ్మా

హారతులిచ్చెదయమ్మా హారతిగైకొనుమమ్మా

మా తల్లి దుర్గమ్మకు మంగళ హారతిదిగో...

పసుపు కుంకుమలు నీకు పూజలు చేసేదయమ్మా

పూజలు చేసేదయమ్మా పూజలు చేసేదయమ్మా

మా తల్లి దుర్గమ్మకు మంగళ హారతిదిగో...

భక్తులందరు కూడి భజనలు చేసెదయమ్మా

భజనలు చేసెదయమ్మా భజనలు చేసెదయమ్మా."[79]

ఎరుకల వాళ్ళు దుర్గమ్మ దేవిని పండుగల నాడు లేదా పెళ్ళిల రోజున భక్తి శ్రద్ధలతో పూజిస్తారు. ఈ దేవికి పూజలు చేసేటప్పుడు కొందరు స్త్రీలు పాటలు పాడుతారు. ఈ ఎరుకల వాళ్ళు దుర్గమ్మ దేవిని పూజించేటప్పుడు కొబ్బరి, కుంకుమ, పసుపు, చక్కెర కేళి మొదలగు వాటితో దేవిని పూజ చేస్తారు. ఎరుకల వాళ్ళు దేవి సంబంధించిన భజన గానం కూడా చేస్తారు.

"శ్రీ లక్ష్మి తిరుపతమ్మ మా బంగారు తిరుపతమ్మ....
వీళ్ళ కోవెలంతా కొలువుతీరు ముచ్చరమ్మలాయమ్మ...
మా బాధలన్ని చెప్పుకొను కన్నతల్లి మాయమ్మ
పెనుగాంచి దేవతమ్మ... మా బంగారు తిరుపతమ్మ....
వీళ్ళ కోవెలంతా కొలువుతీరు ముచ్చరమ్మలాయమ్మ...
మా బాధలన్ని చెప్పుకొను కన్నతల్లి మాయమ్మ
శ్రీ లక్ష్మి తిరుపతమ్మ మా బంగారు తిరుపతమ్మ....
మా ఇంటి ఇలవేల్పు నీ వేలే తిరుపతమ్మ
మా కంట కన్నీళ్ళు అంతా తుడిచివేయాలని మొక్కేయమ్మ
మా కష్ట కడ తీర్చవా... మా కన్నీళ్ళు తుడిచి వేయవా
మా తోడువై నీడవై ముందు నీవు నడపగలవా అమ్మ
పెనుగాంచి దేవతమ్మ... మా బంగారు తిరుపతమ్మ....
వీళ్ళ కోవెలంతా కొలువుతీరు ముచ్చరమ్మలాయమ్మ...
మా బాధలన్ని చెప్పుకొను కన్నతల్లి మాయమ్మ
ఒక చోట నిన్ను తలచి మరొక చోట బ్రతుకుతిమీ...
మా కష్టములను తీర్చేవా అమ్మ...
నీవు పడ్డ బాధలు మాకు తెలుసులే అమ్మా
మా ఇంటి ఇలవేల్పుగా నీవు నిల్సేవుగా తల్లి...

నిన్ను బంగారు పల్లకిలో మేము ఊరేగించేము తల్లి...
మా తిరుపతమ్మ వే సల్లగా చూడు తల్లి....
శ్రీ లక్ష్మి తిరుపతమ్మ మా బంగారు తిరుపతమ్మ....
వీళ్ళ కోవెలంతా కొలువుతీరు మువ్వురమ్మలాయమ్మ..."[80]

ఈ పాటను ఎరుకల వాళ్ళు పెనుగాంచి తిరుపతమ్మ పండుగ రోజు పాడుతారు. ప్రకాశం జిల్లాలో నివసించే ఎరుకల వాళ్ళు పెనుగాంచి తిరుపతమ్మ తిరునాళ్ళకు వెళ్ళి, అక్కడే దేవి తిరునాళ్ళు అయ్యేంత వరకు ఉండి, ఆ అమ్మ వారిని పూజ చేస్తారు. అంతేకాక అమ్మవారికి కోడిని, మేకపోతును కూడా కోసి పూజ చేస్తారు.

ఆ విధంగా 'ఓ బంగారు తిరుపతమ్మ తల్లీ! మా ఇళ్ళలో కొలువైన దేవతవి...మా పిల్లలకు, పెద్దలకు ఎటువంటి రోగాలు రానివ్వకుండా కాపాడు తల్లీ! మాకు ఏదైనా బాధలు వస్తే తొలగించు తల్లీ, మాకు కష్టాలు వచ్చిన తొలగించి మాకు తోడై ఆ మాట నంటాదై... ఈ మాటనంటాదై. వుండు తల్లీ. మేం వేరే వేరే గ్రామాలకు వెలుతున్నప్పుడు మాకు ఏ ఇబ్బందులు రానివ్వకుండా కాపాడు తల్లీ అని అర్థం.

"రావ శివనాగేంద్ర రావేమయ్య
నా రంగలి పూవులన్ని నీకేనయ్యా
రావ శివనాగేంద్ర రావేమయ్య
నా రంగలి పూవులన్ని నీకేనయ్యా
మల్లెపూలు తెచ్చాము నీ కోసమే
నీ పుట్ట పైన చల్లేము నీ కోసమే
మల్లెపూలు తెచ్చాము నీ కోసమే
నీ పుట్ట పైన చల్లేము నీ కోసమే
కాపాడవా మమ్ము కరుణించవా
కాపాడవా మమ్ము కరుణించవా
ఓ నాగేంద్ర నీవే వెంట రావయ్యా...

రావ శివనాగేంద్ర రావేమయ్య
నా రంగలి పూవులన్ని నీకేనయ్య
బంతి మాలలు తెచ్చేము నీ కోసమే
నీ పుట్టపైన వేసేము నీ కోసమే
బంతి మాలలు తెచ్చేము నీ కోసమే
నీ పుట్టపైన వేసేము నీ కోసమే
దయ చూడవా మమ్ము చవి చూడవా
దయ చూడవా మమ్ము కరుణించవా
ఓ నాగేంద్ర నీవే మమ్ము వెంటాడవా
రావ శివనాగేంద్ర రావేమయ్య
నా రంగలి పూవులన్ని నీకేనయ్య
ఆవు పాలు తెచ్చాము నీ కోసమే
నీ కోన లో పోసేము నీ కోసమే
ఆరగించవ ఓ నాగేంద్ర
ఆరగించవ ఓ నాగేంద్రుడా
ఓ నాగేంద్ర దయ చూడ నీవు రావయ్య
రావ శివనాగేంద్ర రావేమయ్య
ఈ రంగల్లి పూవులన్ని నీకేనయ్య
సలివి పిండి తెచ్చాము నీ కోసమే
నీ కోనలో వేసేము నీ కోసమే
దయ చూడవా మమ్ము కాపాడవా
దయ చూడవా మమ్ము కాపాడవా
ఓ నాగేంద్ర మమ్ము నీవు కాపాడవా
రావ శివనాగేంద్ర రావేమయ్య
ఈ రంగెల్లి పూవులన్ని నీకేనయ్య.”[81]

ఈ పాటను ఎరుకల వాళ్ళు మహాశివరాత్రి పండుగ రోజు పాడుతారు. వీరు హిందువుల సంప్రదాయం ప్రకారం పండుగచేస్తారు. హిందువులు పూజించే మల్లిఖార్జున స్వామి, ఆంజనేయ స్వామి, వేంకటేశ్వర స్వామి, గణపతి మొదలగు దేవుళ్ళను పూజిస్తారు.

'ఓ శివ నాగేంద్ర మేం నీ కోసం పాలు, మల్లెపూలు, బంతి పూలు, కుంకుమ మొదలగునవి తెచ్చినాం. అవి నీ పుట్ట పైన పెట్టినాం. ఆ పాలను తాగి మమ్ములను, పిల్లలను, పెద్దలను కాపాడు తండ్రీ!. ఓ స్వామి మేం నీ కోసం సలిపిండి తెచ్చాం. ఆ పిండిని తిని వెళ్ళవయ్యా. మేం అడవులలో రాత్రి, పగలు తిరుగుతుంటాం, మేం రాత్రుళ్ళలో విషపురుగులు కాటేయకుండా కాపాడు తండ్రీ! అని నాగేంద్రుని ఎరుకలు ప్రార్థిస్తారు.

"శ్రీ రామాంజనేయ రామాంజనేయ
శ్రీ రామాంజనేయ రామాంజనేయ
రాముని బంటు శ్రీ రామాంజనేయ
రాముని బంటు శ్రీ రామాంజనేయ
ఏడు సముద్రములు ఎగసిన స్వామి
ఏడు సముద్రములు ఎగసిన స్వామి
లంకిణి ని కూల్చిన రామాంజనేయ
లంకిణి ని కూల్చిన రామాంజనేయ
సీతా జాడలు తెచ్చిన స్వామి
సీతా జాడలు తెచ్చిన స్వామి
రామాంజనేయ శ్రీరామాంజనేయ
రామాంజనేయ శ్రీరామాంజనేయ
రాం రాం రాం రామాంజనేయ
రాం రాం రాం రామాంజనేయ
సీతా జాడలు తెచ్చిన స్వామి
సీతా జాడలు తెచ్చిన స్వామి

శ్రీరామాంజనేయ ప్రసన్నాంజనేయ
శ్రీరామాంజనేయ ప్రసన్నాంజనేయ
రామాంజనేయ రాం రాం రాం
రామాంజనేయ రాం రాం రాం
రామాంజనేయ ప్రసన్నాంజనేయ
లంక ని కూల్చిన రామాంజనేయ
లంక ని కూల్చిన రామాంజనేయ
రావణు లంక దగ్దం చేసిన
రావణు లంక దగ్దం చేసిన
రామాంజనేయ ప్రసన్నాంజనేయ
రామాంజనేయ ప్రసన్నాంజనేయ
రాం రాం రాం రామాంజనేయ
రాం రాం రాం రామాంజనేయ...[82]

ఈ పాటను ఎరుకల వాళ్ళు పండుగల సమయంలో పాడుతారు. ఎరుకల స్త్రీలు తలస్నానం చేసి సాయంత్రం పూట స్త్రీలు అందరూ కలిసి గుడి ముందు నిలబడి ఆంజనేయ స్వామికి సంబంధించిన పాటలు పాడుతారు. 'ఓ ఆంజనేయ స్వామి నీవు రాముని బంటువి. నీవు ఏడు సముద్రాలు దాటి వెళ్ళి, రావణాసురుణిని, లంకను కూల్చి, సీత జాడలు తెచ్చిన స్వామివి. అలాగే మేము అడవులకు వెళ్ళినపుడు మమ్ము కాపాడు తండ్రీ. నీ నామం తలచగానే మాకు ధైర్యం వచ్చేటట్లు చూడు స్వామి. మా గ్రామాన్ని, పిల్లలను, పెద్దలను, పంటపొలాలను కాపాడు తండ్రి...' అని స్త్రీలు పాటను పాడుతారు.

4.3.2 పనిపాటలు:

"కిన్నేరెత్తుకు పోయే రామ్మ
కిన్నేరెత్తుకు పోయే రామ్మ

నాకు కిన్నేరు ఇప్పించు నా తల్లి
కిన్నేరు ఇప్పించు నా తల్లి
ముందు తల్లి వెనుక కాముడు
బిటు కాడికి వచ్చినారు
అమ్మ అమ్మ ఓ అమ్మా
బిటులోకి ఎట్ల తోలే
కిన్నేరు వచ్చి పాట పాడితే
పుట్టలో ఉండే నాగ కన్య
కిన్నేరు ఎత్తుకు పోయే నామ్మ
కిన్నేరు ఎత్తుకు పోయే నామ్మ
నాకు కిన్నేరు ఇప్పించు అమ్మా
కిన్నేరు ఇప్పించు నా తల్లి
ముందు తల్లి వెనుక కాముడు
పుట్ట కాడికి వచ్చినారు
పుట్ట మీద నీలువు పాడి
కిన్నేర ఇవ్వయే నాగకన్య
కిన్నేర ఇవ్వయే నాగకన్య
కిన్నేర లాగే బాలుగొచ్చే
కిన్నేర ఇస్తాను అమ్మా
కిన్నేర ఇస్తాను అమ్మా
కిన్నేరెత్తుకు పోయే రామ్మ
కిన్నేరెత్తుకు పోయే రామ్మ...[83]

తల్లి, కూతుర్ల మధ్య సంభాషణే ఈ పాట. అయితే ఈ పాటలో 'తల్లికి ఇష్టమైనది కిన్నెర. ఈ కిన్నేరను ఎవ్వరో ఎత్తుకొని పోతారు. ఈ తల్లి కిన్నెర కోసం చాలా చోట్ల వెతికినా ఎక్కడా దొరకదు. అపుడు ఆ తల్లి "నాకు కిన్నెరను ఇప్పించండి. నేను కిన్నెర

లేకుంటే ఉండను'' అని అంటుంది. అపుడు తల్లి, కూతురు ఇద్దరూ వెతుకుతూ వుంటే ఒక చోట పాము పుట్టలో ఉంటుంది. అపుడు ఆమె నాకు కిన్నెర కావాలి అని అడుగుతుంది. అపుడు పుట్టలో నుంచి బాలుడు వస్తాడు... కాదు అమ్మ నాకు కిన్నెరే కావాలి అని ఇబ్బంది పడుతుంది...చివరికి తల్లి తన కూతురు కోసం పట్నం వెళ్ళి తెస్తాను తల్లి అంటే అపుడే ఏడవటం మానుతుంది అని ఈ పాట యొక్క భావం.

''దూడమ్మ దూడ దూడ
ఎద్దుల బారగాడె / దూడమ్మ దూడ దూడ
ఎంత చక్కనోడే అమ్మా
దూడమ్మ దూడ దూడ
నీ ఇంటి కొస్తాడమ్మా
దూడమ్మ దూడ దూడ
ఉడుకు ఉడుకు చారు పెట్టి
ఉడుకు ఉడుకు అన్నం పెట్టి
దూడమ్మ దూడ దూడ
ఏ దారి కొస్తాడమ్మా
దూడమ్మ దూడ దూడ
ఏ బాటకు వస్తాడమ్మ
దూడమ్మ దూడ దూడ....'[84]

ఎరుకల స్త్రీలు పనికి వెళ్ళినప్పుడు 'ఎద్దు దూడ' మీద పాట పాడుతారు. అయితే ఈ కోడె దూడ తెచ్చిన వ్యక్తి చాలా చక్కగా ఉంటాడు. ఆ దూడను అమ్మిన వాడు ఏ దారి కొస్తాడో ఎవరికి తెలుసు. అంత చక్కని దూడను మా ఇంటికి తీసుకొచ్చినపుడు ఉడుకు ఉడుకు అన్నం, ఉడుకు ఉడుకు చారు తినివెళ్తాడు. మళ్ళీ ఎక్కడికి వెళ్ళాడో తెలీదు అని ఆమె ఆ వ్యక్తి గురించి ఎదురు చూస్తూ పాట పాడుతూ వుంటుంది.

''ఓల ఓల ఓలరే ఎరుకల వారు మేమేలే
ఓల ఓల ఓలరే ఎరుకల వారు మేమేలే

తట్ట బుట్ట అల్లుకొని బతుకు జీవితం మాదేలే
కఱ్ర చేత పట్టి పందులను కాసేములే
ఓల ఓల ఓలరే ఎరుకల వారు మేమేలే
తట్ట బుట్ట అల్లుకొని బతుకు జీవితం మాదేలే
కఱ్ర చేత పట్టి పందులను కాసేములే
ఊరు ఊరు సోది మాదేలే
బతుకు బండి సాగేలే...
ఊరు ఊరు సోది మాదేలే
బతుకు బండి సాగేలే...
బాతుళోలం మేమేలే
బతుకు బండి ఊరు ఊరులే
లాలి పాట మాదేలే
దేవుణ్ణి కొలిచే బతుకు మాదేలే
ఏకలవ్య వారసులం మేమేలే
సూర్యుడు మాకు తాతలే
కర్ణుడు మాకు మామేలే
ఆశా జ్యోతి మాదేలే...
ఓల ఓల ఓలరే ఎరుకల వారు మేమేలే
తట్ట బుట్ట అల్లుకొని బతుకు జీవితం మాదేలే
కఱ్ర చేత పట్టి పందులను కాసేములే
ఎండ గాలి బతుకు మాదేలే
కష్ట జీవులం మేమేలే
పురుగు పుట్ర దారులు మాదేలే
అడుగు అడుగున గండలే మాకేలే

ఆదుకొనే వరేవ్వరు లేరేరే

దారి చూపే నాథుడు ఎవ్వరయ్యా

ఓల ఓల ఓలరే ఎరుకల వారు మేమేలే

తట్ట బుట్ట అల్లుకొని బతుకు బతుకు జీవితం మాదేలే

కఱ్ర చేత పట్టి పందులను కాసేములే

ఓల ఓల ఓలరే ఎరుకల వారు మేమేలే...''[85]

ఎరుకల వాళ్ళు ఏదైనా పనికి వెళ్ళినపుడు లేదా పండగల సమయంలో ఈ పాటను పాడుతారు. అంతేకాక 'అయ్యా! మేం ఎరుకల వాళ్ళం, తట్ట,బుట్ట అల్లి వచ్చే డబ్బుతో మేం బతుకుతాం. అలాగే మేము పందులను కాస్తాం. మేం ఊరూరు తిరిగి సోది చెప్పి బతుకుతాం. ఏకలవ్యుడు మా మూల పురుషుడు. అంతేకాక సూర్యుడు మాకు తాత అవుతాడు. అలాగే కర్ణుడు మాకు మామ అవుతాడు. అయినా మేం ఎండ, గాలి, వాన అని ఏమీ చూడకుండా అడవిలో దొరికే ఫలాల కోసం తిరుగుతుంటే మాకు పాములు, క్రూర జంతువుల దాడి జరుగుతుంటాయి. అయిన మాకు దారి చూపేవారు లేక పోయారు' అని పాట భావం.

''మా బావ ఎచ్చులకు ఎద్దులు కొన్నాడే

దున్నలేక మా బావ దుక్కిలో పడ్డాడే

మా బావ ఎచ్చులకు ఎద్దులు కొన్నాడే

పాలు పిండ చేతకాక రోచ్చులో పడ్డాడే

మా బావ ఎచ్చులకు స్కూటరు కొన్నాడే

నడపలేక మా బావ రోడ్డున పడ్డాడే

మా బావ ఎచ్చులకు వాచీ కొన్నాడే

టైము చూడ చేతకాక కంగారు పడ్డాడే

మా బావ ఎచ్చులకు కళ్ళ అద్దాలు కొన్నాడే

ఆ కళ్ళ అద్దాలు పెట్టుకొని సిగ్గు పడ్డాడే

మా బావ ఎచ్చులకు పట్టణం వెళ్ళాడే

పట్టణంలో బతకలేక వెనుకకు తిరిగి వచ్చాడే....''[86]

ఈ పాటను ఒక మరదలు పిల్ల తన బావను ఆట పట్టించడం కోసం పాడింది. తన బావ ఎచ్చులకని ఎద్దులు కొని పొలంలో నాగలి దున్నడం చేతగాక దుక్కిలో పడుతాడు, అలాగే గేదెను కొని పాలు పిండలేక రొచ్చులో పడుతాడు, అలాగే మా బావ స్కూటరు కొని నడపలేక రోడ్డు మీద పడుతాడు, అలాగే వాచీ కొని తన చేతికి పెట్టుకొని టైం చూడడానికి సిగ్గు పడతాడు, ఎచ్చులకు కళ్ళ అద్దాలు కొని కళ్ళకు పెట్టుకొని చూసి సిగ్గు పడుతాడు. బతకడానికి పట్టణం వెళ్ళి, అక్కడ బతకలేక తిరిగి వచ్చేశాడు. మరదలు తన బావను గురించి ఈ పాట పాడుతుంది. ఇలాంటి పాటలు ఎరుకల వాళ్ళు పనికి పోయినప్పుడు పని శ్రమ తెలియకుండా వుండడానికి బావ మరదల్లు పాటలు పాడుతూ పని చేసుకుంటారు.

''అల్లుడా మేనల్లుడా

నా వల్ల నేరమేమాయరా

పందిని కోసింది ఎందుకు

పంది పోగు లేసింది ఎందుకు

ఇంటింటా కంపించేందుకు

నా ఇంటి కంపని దెందుకు.''[87]

అలిగిన అల్లుడిని అత్త ప్రశ్నిస్తున్న సందర్భంలోనిదీ పాట. ఎరుకల జీవన విధానంలో, భాగమైన వారికిష్టమైన ఆహారాన్ని గురించి ప్రస్తావిస్తూ, అత్తగారు మేనల్లుడిని, అల్లుడుగా చేసుకుంటే 'ఉత్త పుణ్యానికి' అకారణ ద్వేషంతో అల్లుడు దూరం అయ్యాడనే మనోవేదన, అత్తపాట ద్వారా వ్యక్తం చేయడం, కుటుంబపరమైన చిక్కులు పరిష్కరించుకోవాలనే ఆలోచన ఈ పాట ద్వారా మనకు తెలుస్తుంది.

''అయ్యయ్యా నా తాతయ్యా

నా తండ్రివో తాతయ్య

నా ప్రాణ నాదుడ ....
కాలేత్తి నడవనురా ....
ఎడ్లబండి ఎక్కనురా
నాకు 'జీపుకారు' కొనుబెట్టు
నా తండ్రివో తాతయ్య
అమ్మమ్మా రాజమ్మ
ఎల్లూరోల్ల రాజమ్మ
నా తల్లి రాజమ్మ
నీకు అట్లగే కొనిపెట్టుతా
నా తల్లి రాజమ్మ
అయ్యయ్యా నా తాతయ్యా
నా తండ్రివో తాతయ్య
నా ప్రాణ నాదుడ ....
రోకలెత్తి దంచనురా ...
చరబెట్టి చరగనురా ...
నాకు వడ్లమిషను తెప్పించు
నా తండ్రి తాతయ్య"[88]

ఈ పాటను ఎరుకల స్త్రీలు కూలీ పనులకు వెళ్ళినప్పుడు పాడుతారు. అయితే 'ఒక యువతి తన తల్లిదండ్రులు ఉద్దేశించి పాడిన పాట ఇది. ఓ అమ్మ, నాన్న నేను మా భర్తతో నడవలేకపోతున్నాను, నాకు ఒక కారు కొనివ్వండి. నాకు వడ్లు రోకటిలో పెట్టి దంచలేక పోతున్నాను. నాకు ఒక వరిని దంచే మిషన్ కొనిపెట్టండి, నేను మీ కూతురుని కదా, నేను రేపు మా అత్త మామ ఇంటికి వెళ్ళినప్పుడు ఇలాంటి బాధలు పడకుండా చూడండి అని తల్లిదండ్రులకు చెబుతుంది.

4.3.3 హాస్యపు పాటలు:

"సాహెబు గుండు సలాం గుండు
ఏం వేసి పెంచావు ఈ బుడి గుండు
ఉలవగింజతోనే ఊరింది గుండు
కందిగింజతోనే కందింది గుండు
సాహెబు గుండు సలాం గుండు
ఏం వేసి పెంచావు ఈ బుడి గుండు
ఉలవగింజతోనే ఊరింది గుండు
కందిగింజతోనే కందింది గుండు
సాహెబు గుండు సలాం గుండు
ఏం వేసి పెంచావు ఈ బుడి గుండు
ఏం వేసి పెంచావు ఈ బుడి గుండు
సాహెబు గుండు సలాం గుండు... "[89]

ఈ పాటను ఎరుకల స్త్రీలు వరి పొలంలో నాట్లు వేసేటప్పుడు హస్యంగా పాడే పాట. ఈ ఎరుకల స్త్రీలు కూలీ పనుల కోసం వరి నాట్లు వేయడానికి వెళ్ళినప్పుడు తాము చేస్తున్న పనిలో శ్రమను మరిచి పోవడానికి, అక్కడే ఒక సాహెబు బుడి గుండుతో ఉంటాడు. అప్పుడు అక్కడ వున్న స్త్రీలు ఆయన మీద హాస్యంగా 'ఓ సాహెబు గారు! నీ బోడి గుండు బాగా నున్నగా ఉంది, ఏం చేసి పెంచావు నీ బోడి గుండు, అంతేకాక నీ గుండు ఉలవ చారు తిని కందింది, కంది పప్పు తిని కందింది నీ బోడి గుండు అని హాస్యంగా పాడుతారు. అప్పుడు అక్కడ వున్న సాహెబు అక్కడ నుంచి వెళ్ళిపోతాడు.

" నేనేమి చేతురా భగవతి గురుడా
నా మొగుడు ముసలివాడు
నా పెళ్ళి చేసిన పెద్ద వాళ్ళకు
తప్పదు నా ఉసురు
తప్పదు నా ఉసురు ॥నేనేమి॥

అందరు మొగుళ్ళు చీరాల వెళ్ళి

చీరలు తెస్తుంటే

నా మొగుడు చీరాల 'చాప' తెచ్చాడే ॥నేనేమి॥

అందరు మొగుళ్ళు బందరు వెళ్ళి

బిందెలు తెస్తుంటే

నా మొగుడు బందరు వెళ్ళి

'కుండలు' తెచ్చాడే ॥నేనేమి॥

అందరు మొగుళ్ళు స్కూటర్ ఎక్కి

సినిమా పోతుంటే

నా మొగుడు సైకిలెక్కి

సినిమాకు పోదాం అంటాడే.... ॥నేనేమి॥

అందరు బొగుళ్ళు బజారు కెళ్ళి

సరుకులు తెస్తుంటే

నా మొగుడు చెరువుకు పోయి

చేపలు తెచ్చాడే...

రెండు చేపలు తెచ్చాడే.... ॥నేనేమి॥."[90]

ఈ పాటలో ఒక స్త్రీ తన భర్తను ఇతరులతో పోల్చుకొని హాస్యాస్పదంగా పాడుతుంది. ఒక స్త్రీని పెద్దవాళ్ళు ఒక ముసలి వాడికిచ్చి పెళ్ళి చేస్తారు. ఆ ముసలి వాడు ఏమి చేయలేక పోతాడు. ఒక పని మీద వెళ్ళి ఇంకొక పని చేస్తాడు. ఇలా అతను ఆమెను చాలా రకాలుగా పెడుతుంటాడు.

సహజంగా పల్లెటూరిలో పదిమందితో సమానంగా బతుకుతూ గౌరవంగా ఉండాలని ఏ స్త్రీకైనా ఉంటుంది. అది కానప్పుడు ఆ స్త్రీ ఆవేదన చెందడం సహజం. ఈ పాటలో ఒక స్త్రీ తాము నివసిస్తున్న గ్రామంలో అందరి మొగుళ్ళు సంపాదించిన డబ్బుతో తమకు కావలసిన వస్తువులు తీసుకొస్తుంటే, ఆమె భర్త తను సంపాదించిన

డబ్బుతో ఇంటికి కావలసిన వస్తువులు తీసుకొని రాక వేరే వస్తువులు తీసుకొని వస్తాడు. అప్పుడు ఆ స్త్రీ ఆవేదనకు గురిఅవుతుది.

ఈ పాట అనేక ప్రాంతాలలో అన్ని జాతుల వారు హాస్యం కొరకు పాడుకుంటారు. ఇలాంటి పాటలు గిరిజనులు కూడా హాస్యం కొరకు పాడుకుంటారు.

''గోపాలుడా నా స్వామి
నీ కలుపు బలుపులకి
గోపాలుడా నా స్వామి
నాకు కట్టెలేరా బుద్ధి పుట్టదు
గోపాలుడా నా స్వామి
నీవు పిసాక వేటకు పోయిరా
గోపాలుడా నా స్వామి
నేను పిడకలు వేరన రా రా...
గోపాలుడా నా స్వామి
అయ్యో మీ ఇంటి మా ఇంటి సందున
గోపాలుడా నా స్వామి
అయ్యో నిమ్మవరము మల్లయ్య
గోపాలుడా నా స్వామి
అయ్యో నిమ్మ నిడకలకు నీయే రారా...
గోపాలుడా నా స్వామి
అయ్యో మాట్లాడుకుందాం రారా
గోపాలుడా నా స్వామి
అయ్యో నీ కంటి నా కంటి నీరకు
గోపాలుడా నా స్వామి
అమ్యో గిన్నెర మడుగు నిండుగా వున్నది
గోపాలుడా నా స్వామి...''[91]

ఒక యువతి, గోపాలుడు మీద హాస్య మాడటయే ఈ పాట ' ఓ గోపాలుడా నీ వలపు, బలుపులకు నేను నీకు పడను, నీ కట్టెలు వెయ్యలేను... నీవు నన్ను మా ఇంటి, మీ ఇంటి సందున తిప్పినా నేను నిన్ను ఇష్టపడను, నీవు నాతో మాట్లాడాలంటే మనం నిమ్మ చెట్ల తోట వనంలోకి రావాలి అని ఆ యువతి ఆ యువకుడి తో అంటుంది.

"కలకత్తా కళ్ళ చీర
కలకత్తా కళ్ళ చీర
నా గాసు బొట్ల రవిక
అది రైలు గట్టు కట్టెరో
మద్రాసు బొట్ల రవిక
కలకత్తా కళ్ళ చీర
అది పకిడిలు తెచ్చి
దాని పక్కలోన పోసి
నాకు ఏమి బాష రాదురా
బర్ర బోతు గోష
కలకత్తా కళ్ళ చీర..."[92]

ఈ పాటను ఎరుకల స్త్రీలు వ్యవసాయం పనులకే వెళ్ళినపుడు పాడుతారు. ఈ స్త్రీలు పనులకు వెళ్ళినపుడు 'కలకత్తా చీర, గాజులతో మెరిసే రవిక తొడుక్కొని మద్రాసు రైలులో వెళ్ళుతంటే అది చూసి నా మేనమామ కన్ను నా మీద పడినాది. మా మామయ్య మాటలు నాకు అర్థం కావటం లేదు. నేను కట్టుకున్న చీరను చూసి నా మీద మనసు పడేసుకున్నాడు.

ఎరుకల స్త్రీలు పనులకు వెళ్ళినప్పుడు తమకు వచ్చిన పాటలు పాడుతూ, సరదాగా కులుకుతూ పాట పాడుతూ వుంటారు.

ఏమే పిల్లా ఎర్రా పిల్లా
నీ ఆరం భారం నాదే పిల్లా ॥ఏమే పిల్లా॥
ఆదివారం నాడు వస్తా పిల్లా

నీకు ఆదిరైకలు తెస్తా పిల్లా

సోమవారం నాడు వస్తా పిల్లా

నీకు సొమ్ములు అన్ని తెస్తా పిల్లా ॥ఏమే పిల్లా॥

మంగళవారం నాడు వస్తా పిల్లా

నీకు మంగళ సూత్రం తెస్తా పిల్లా

బుదవారం నాడు వస్తా పిల్లా

నీకు బురుగులు తెస్తా పిల్లా

బేస్తవారం నాడు వస్తా పిల్లా

నీకు బెల్లం సెనగలు తెస్తా పిల్లా ॥ఏమే పిల్లా॥

శుక్రవారం నాడు వస్తా పిల్లా

నీకు చుక్కల రైక తెస్తా పిల్లా

శనివారం నాడు వస్తా పిల్లా

నీకు శెనగలు బెల్లం తెస్తా..'' ॥ఏమే పిల్లా॥[93]

ఒక కుర్రాడు తన మేనమామ కూతురును గురించి పాడే పాట ఇది. తనకు వరసైన అమ్మాయి మీద వారం పేర్లతో పాట పాడుతాడు. నేను ఆదివారం నాడు నీకు ఆది రైకలు, సోమవారం నాడు సొమ్ములు, మంగళవారం నాడు మంగళ సూత్రాలు, బుధ వారం నాడు బురుగులు, బేస్తవారం నాడు బెల్లం, శుక్రవారం నాడు చుక్కల రైక, శనివారం నాడు శెనగలు, బెల్లం ఇప్పిస్తా అని అంటాడు.

''ఒక్కసారి ఇటురావ ఆకుచాటు చందమామ

ఒక్కసారి ఇటురావ ఆకుచాటు చందమామ

వెన్నెల ఎట్లా ఇస్తావో మాతో చెప్పి పో మామ

మాతో చెప్పి పో మామ

ఒక్కసారి..... ఒక్కసారి

ఒక్కసారి ఇటురావ ఆకుచాటు చందమామ

వెన్నెల ఎట్లా ఇస్తావో మాతో చెప్పి పో మామ
మాతో చెప్పి పో మామ....
చిన్నగా పెద్దగా కన్పిస్తావు చిత్రంగా మారిపోతావు
వెన్నెల ఎట్లా ఇస్తావో మాతో చెప్పి పో మామ
మాతో చెప్పి పో మామ
ఒక్కసారి..... ఒక్కసారి
ఒక్కసారి ఇటురావ ఆకుచాటు చందమామ
ఒక్కసారి ఇటురావ ఆకుచాటు చందమామ
వెన్నెల ఎట్లా ఇస్తావో మాతో చెప్పి పో మామ
మాతో చెప్పి పో మామ...
అమావాస్య చీకట్లో అసలే నీవు కనపడవు
అమావాస్య చీకట్లో అసలే నీవు కనపడవు
పున్నమి రోజు వచ్చిందంటే వెన్నెల రాజు అన్నంటావు
వెన్నెల రాజు అన్నంటావు
ఒక్కసారి ఇటురావ ఆకుచాటు చందమామ
ఒక్కసారి..... ఒక్కసారి
ఒక్కసారి ఇటురావ ఆకుచాటు చందమామ
ఒక్కసారి ఇటురావ ఆకుచాటు చందమామ...''[94]

ఈ పాటను ఎరుకల స్త్రీలు చందమామ మీద హాస్యంగా చెప్పుకుంటూ పాడుతారు. అయితే ' ఈ పాటలో ప్రధానంగా ' ఓ చందమామ ఒకసారి ఇటు రావయ్య. నీవు ఒకసారి చిన్నగా ఉంటావు. మరొకసారి పెద్దగా వుంటావు. అయినా నీవు వెన్నెల ఎలా ఇస్తావు? ఒకసారి చిత్రంగా మొబ్బులలో కలిసిపోతుంటావు. నిన్ను చూస్తే మాకు నవ్వు వస్తుంది. అంతేకాక అమావాస్య రోజులలో నీవు అసలే కనపడవు. అయితే పౌర్ణమి రోజులలో అయితే నిండుగా కనబడుతావు. అయిన నీవు ఒకసారి అయిన మా దగ్గరకి వచ్చి పోరాదు అని అర్థం.

4.3.4 ప్రేమ పాటలు:

“పంది పిల్లను అమ్మినాడే
పట్టా మంచం చేపించినాడే
పంది పిల్లను అమ్మినాడే
పట్టా మంచం చేపించినాడే
వాడు కులక, వీడు కులక నా రాజా
పట్టె మంచం విరిగిపోయే నా రాజా
కోడిపిల్ల అమ్మినాడే
కొత్తచీర తెచ్చినాడే
కోడిపిల్ల అమ్మినాడే
కొత్తచీర తెచ్చినాడే
ఒక్కరోజు కట్టగానే నా రాజా
మాసిపోయి మూలనపడేను నా రాజా
ఎర్ర పోర వన్నెగాడే
కోర కోర మీసమోడే
నీ కోర మీసం చూసి నా రాజా
ఉండదేరా నా మనసు నా రాజా
కుర్రపోర వన్నెగాడే
వేళ్ళు నిండ ఉంగరాలే
ఉంగరాల చెయ్యిచూసి నా రాజా
ఉండదేరా నా మనసు నా రాజా
ఎర్ర పోర వన్నెగాడే ॥2॥
మోకాలు వరకు మొగ్గల పంచె కట్టినాడే
మొగ్గల పంచె చెంగు చూసి నా రాజా
ఉండదేరా నా మనసు నా రాజా.”[95]

భార్యా భర్తల సంసార జీవితాన్ని తెలియజేస్తుందీ పాట. ఈ పాటలో భర్త తన భార్యకు పంది పిల్లనమ్మి పట్టె మంచం చేపిస్తే, ఆ మంచం అప్పుడే విరిగి పోతుంది. అంతేకాక తన భార్య చే మెప్పు పొందాలని కోడిని అమ్మి కొత్త చీర కొంటే, ఆ చీర అప్పుడే మాసి పోతుంది. ఇలా ఆ భర్త తన భార్య చేత మొప్పు పొందాలని అనేక రకాలుగా ప్రయత్నిస్తుంటాడు.

"రావి చెట్టు ఎక్కాడే రాగాలు తీశాడే
రోగమైన వచ్చి చావడేమే వీడు...
వీడి రాగాల మీద మన్ను పొయ్య
రావి చెట్టు ఎక్కాడే రాగాలు తీశాడే
రోగమైన వచ్చి చావడేమే వీడు...
మాచెర్ల సంతలో మల్లెలు కొంటుంటే
ముద్దుచ్చి అయిన చావడేమే వీడు
వాడి ముచ్చ మొకం మీద మన్ను పొయ్య
రావి చెట్టు ఎక్కాడే రాగాలు తీశాడే
రోగమైన వచ్చి చావడేమే వీడు...
పట్నము సంతల్లో పల్లీలు కొంటుంటే
పలకరించి అయిన చావడేమే వీడు...
పాడు మొకం మీద మన్ను పొయ్య
రావి చెట్టు ఎక్కాడే రాగాలు తీశాడే
రోగమైన వచ్చి చావడేమే వీడు..."[96]

ఇది ఒక ఎరుకల అమ్మాయి తన ప్రియుడిపై పాడిన పాట. ఆ యువతి ప్రియుడు రావి చెట్లు ఎక్కి ఏదో కూనిరాగాలు తీస్తూ వుంటాడు. అక్కడకు తన ప్రేయసి వెళ్ళితే ఆమెను చూసి చూడనట్లుగా నటిస్తాడు, అంతేకాక ఆమెను పలకరించకపోవడం వల్ల ఆమెకు కోపం వస్తుంది. అప్పుడు ఆమె అతన్ని రోగం వచ్చి

చచ్చిపో అని తిడుతుంది. అంతేకాక ఆమె మాచెర్ల సంతలో మల్లెపూలు కొంటూ వుంటే కూడా పలకరించ లేదు, తనకు ముద్దు ఇవ్వలేదు...అని ఆమె తన ప్రియుణ్ణి ఆమె ఇష్టం వచ్చినట్లు తిడుతూ వుంటుంది.

తెల్ల చీర కట్టనీయడు
తెల్ల పూలు పెట్టనీయడు
ఎన్నాళ్ళు కాపలా వుంటాడో
ఈడి ఆకు చినగ...... ॥2॥
మల్లెపూలు పెట్టనీయడు
పట్టుచీర కట్టనీయడు
ఎన్నాళ్ళు కాపలా వుంటాడో
ఈడి ఆకు చినగ......
పట్టుచీర కట్టనీయడు
పక్కింటికి ఎల్లనీయడు
ఎన్నాళ్ళు కాపలా వుంటాడో
ఈడి ఆకు చినగ.....[97] ॥2॥

ఎరుకల స్త్రీలను వాళ్ళ భర్తలు వాళ్ళ మీద అనుమానంతో పక్కింటికి కూడా పంపటం లేదు అనే సందర్భంలో పాడే పాట. ఒక స్త్రీ తన మనసులోని బాధను తెలియజేస్తుంది. 'మా భర్తలు మమ్మల్ని తెల్లచీర కట్టనీయరు, మల్లెపూలు పెట్టనీయరు. ఎన్నాళ్లవరకూ కాపలాగా వుంటాడు నేను తలచుకుంటే ఈడు ఉండడు' అని అర్థం.

"తల్లికి చెప్పులు లేవు
భార్యకి చెప్పులు లేవు
లం... చెప్పులు అయ్యో
నా రాజు అనంతయ్య
చుక్కలో పోతివయ్యో
నా రాజు అనంతయ్య

సుఖమైన దక్కలేదు
నా రాజు అనంతయ్యా
తల్లికి ఇల్లు లేదు
భార్యకి ఇల్లు లేదు
లం... గాజు మిద్దె
నా రాజు అనంతయ్యా
చుక్కలో పోతివయ్యో
నా రాజు అనంతయ్యా
సుఖమైన దక్కలేదు
నా రాజు అనంతయ్యా
తల్లికి మంచం లేదు
భార్యకి మంచం లేదు
లం.... మిద్దె మేడ
నా రాజు అనంతయ్యా
చుక్కలో పోతివయ్యో
నా రాజు అనంతయ్యా
సుఖమైన దక్కలేదు
నా రాజు అనంతయ్యా...''[98]

ఒక ఎరుకల స్త్రీ తన భర్త పరాయి స్త్రీ ప్రేమలో పడి తమని మరిచిపోవడాన్ని తెలిపే పాట ఇది. 'ఓ నా భర్త అనంతయ్యా! నీ తల్లికి చెప్పులు లేవు, నాకు(భార్య) కూడా చెప్పులు లేవు. కాని రంకు లం... చెప్పులు తయారు చేయించి ఇచ్చావు. అంతేకాకా నీ తల్లికి, నాకు ఇల్లు లేదు కాని నీ లం... గాజుల మేడ కట్టించావు మేం ఏం నేరం చేసినాం అని మాకు ఇల్లు లేదు అంతే కాక నీ తల్లికి, నాకు మంచం లేదు. కాని నీ లం... బంగారు మంచం చేయించి ఇచ్చావు మేం ఏం చేశాం నా రాజా అనంతయ్యా?

నీవు నీ లం... ఇంత చేసినా నీకు సుఖం లేదో నా రాజా అనంతయ్య' అని భార్య భర్తను తిట్టి బాధపడుతుంది.

రాములమ్మా....రాములమ్మా....

చుక్క బొట్టు పెట్టింది రాములమ్మా....రాములమ్మా....

చుక్క బొట్టు సందున రాములమ్మా

రాములమ్మా....

పాపట్ల తీసింది రాములమ్మా....రాములమ్మా....

బాపట్ల సందున రాములమ్మా....రాములమ్మా....

కుచ్చులు దోసింది రాములమ్మా....రాములమ్మా....

కుచ్చుల సందున్న రాములమ్మా....రాములమ్మా....

పగడలు బెట్టింది రాములమ్మా....రాములమ్మా....

పగడల సందున రాములమ్మా....రాములమ్మా....

తల చిక్కులు తీసింది రాములమ్మా....రాములమ్మా....

సూర్యుడికి మొక్కింది రాములుమ్మా....రాములమ్మా....

రాములమ్మా....రాములమ్మా.... "[99]

ఇది ఎరుకల యువకులు రాములమ్మ అనే పేరు గల మేనమామ కూతురును ఆట పట్టించడానకి పాడిన పాట. 'ఓ 'రాములమ్మ! నీవు చక్కగా తల దువ్వి బొట్టు పెట్టుకొని బాపట్ల సందులో వస్తుంటే, నీ కుచ్చులు చూసిన నేను నిన్ను చూడకుండా వుండలేను. అంతేకాకా నీవు సూర్యుడు ఎంత ఎర్రగా ఉంటాడో నీవు కూడా అంత ఎర్రగా ఉంటావు రాములమ్మ అని అర్థం.

"నా ప్రాణమంటు నీవే నా స్వర్గమంటు

నిన్ను గాను నమ్ముకుంటిని ఓ పరమేశ....

నిన్ను గాను వేడుకుంటిని ఓ పరమేశ....

నీవు నా ప్రాణమంటు నీవే నా స్వర్గమంటు

నీవు నా ప్రాణమంటు నీవే నా స్వర్గమంటు
నిన్ను గాను వేడుకుంటిని ఓ జగదీశ....
నిన్ను గాను నమ్ముకుంటిని
కడుపు పంటగావే కంట శోక అగమయే
కడుపు పంటగావే కంట శోక అగమయే
నిన్ను గాను వేడుకుంటిని ఓ జగదీశ....
నిన్ను గాను నమ్ముకుంటిని ...''[100]

ఒక ఎరుకల యువతి తన ప్రియుడు కోసం ప్రేమతో పాడే పాట ఇది. 'ఓ పరమేశ నీవే నా ప్రాణం ఆస్తి, పాస్తులు అన్ని నీవే, నీకు నా సర్వస్వం ఇచ్చాను నిన్ను నేను పెళ్ళి చేసుకుంటాను. నీవు ఎక్కడ వున్నావో చెప్పవా ఓ నాథ. అని ఆ యువతి తన ప్రియుడు కోసం ఎదురు చూస్తూ వుంటుంది.

4.3.5 సంసారపు పాటలు:

''ఎన్నాళ్ళీ కాపురము...ఎన్నాళ్ళీ కాపురము
మే సరోసిరో మని చేద్దాం మన్న
ఎన్నాళ్ళీ కాపురము
కాపురమంత కరువు సంత
జీవితమంత చిరుగుల బొంత
ఆ అమ్మ కడుపు బంగారు కాను
ఎన్నాళ్ళీ కాపురము
మే సరోసిరో మని చేద్దాం మన్న
ఎన్నాళ్ళీ కాపురము
జర్ర అంచుల పంచెలు కడతాడు
వీధి లంమాటి తిరిగి వస్తాడు
ఇంట్లో ఏమో విత్తులు లేవు...

ఆలుమగలకు మాటలు లేవు

ఎన్నాళ్ళీ కాపురము

మే సరోసిరో మని చేద్దాం మన్న

ఎన్నాళ్ళీ కాపురము

కూలీ పనికి నాటుకి పోతే

కూలీ పనికి నాటుకి పోతే

కూలీమంటే తాలిస్తాడు

కూలీమంటే తాలిస్తాడు

అడ్డెడు దంచితే బుడ్డెడు కాదు

ఆలుమగలకు తెడ్డుడు కాదు

ఎన్నాళ్ళీ కాపురము

మే సరోసిరో మని చేద్దాం మన్న

ఎన్నాళ్ళీ కాపురము

కాపురమంత కరువు సంత

జీవితమంత చిరుగుల బొంత

ఆ అమ్మ కడుపు బంగారు కాను

ఎన్నాళ్ళీ కాపురము

దొరగారింటికి కూలికి పోతే

దొరగారింటికి కూలికి పోతే

అడ్డెడు అడిగితే బుడ్డెడు ఇచ్చే

బుడ్డెడు వండితే తెడ్డెడు కాలే

బుడ్డెడు వండితే తెడ్డెడు కాలే

ఎన్నాళ్ళీ కాపురము

మే సరోసిరో మని చేద్దాం మన్న

ఎన్నాళ్ళీ కాపురము

కాపురమంత కరువు సంత

జీవితమంత చిరుగుల బొంత

ఆ అమ్మ కడుపు బంగారు కాను

ఎన్నాళ్ళీ కాపురము...[101]

ఈ పాటలో ఎరుకల ఆర్థిక స్థితిగతుల్ని గమనించవచ్చు. ఎరుకల వాళ్ళు కూలీ పనులకు వెళ్ళినా అక్కడ వాళ్ళకు సరైన విధంగా కూలీ డబ్బులు రావు. కూలీ పనులతో (వచ్చీ రాని) డబ్బులతో వాళ్ళు ఆకలిని చంపుకుంటారు.

అదేవిధంగా ఎరుకల వాళ్ళు సారా తాగి వున్న డబ్బులు మొత్తం సారాకే ఖర్చు పెట్టితే ఇక తినడానికి డబ్బులు ఉండవు. అపుడు ఇంట్లో పిల్లలు ఆకలితో ఏడుస్తూ వుంటారు. అపుడు అమ్మ పక్క ఇంటికి వెళ్ళి కూలీ పనికి వస్తా నని చెప్పి గింజలు తెస్తుంది. ఆ గింజలు తెచ్చి తమ పిల్లలకు వండి పెడుతుంది.

4.3.6 పెళ్ళి పాట:

"నందురి బలే నందురి

నందురి చాలా నందురి

నందురి నారి ముద్దుల గుమ్మ చిన్నారి

ఓరి చిన్నోడు పెద్దోడు పెళ్ళి పెత్తనానికి పోయి

వీళ్ళ మల్లి కాడా విందులే తిన్నారు

పిల్ల మల్లి కాడా పోయి పడుసునే మాట్లాడి

నందురి బలే నందురి

నందురి చాలా నందురి

నందురి బలే నందురి

నందురి చాలా నందురి

నందురి నారి ముద్దుల గుమ్మ చిన్నారి

నందురి చాలా నందురి..."[102]

ఎరుకల స్త్రీలు పెళ్ళిళ్ళు జరిగేటపుడు పాడే పాట ఇది. అంతేకాక ఈ పాట లో 'ఓ నందురి నా ముద్దుల చెల్లెల! మన పెద్ద చిన్న వాళ్ళు పెళ్ళి పెత్తనానికి వెళ్ళి, ఒక మల్లి అనే అమ్మాయితో సంబంధం కుదుర్చి, సారాయి బాగా తాగి, చిందులు వేశారు. అది చెల్లెల మన పెద్దవాళ్ళు చేసిన పని' అని అర్థం.'

ఎరుకల వాళ్ళు పెళ్ళి పెత్తనానికి వెళ్ళినపుడు చిన్న,పెద్ద అందరు కలిసి అమ్మాయిని చూసి, అమ్మాయి వారి బంధువులతో అమ్మాయి తల్లిదండ్రులతో అమ్మాయితో పెళ్ళి సంబంధం కుదిరేటట్లు మాట్లాడి పెళ్ళి ఫలాన తారీఖు అని నిశ్చయం చేసుకొని సారాయి, బాగా తాగి చిందులు వేస్తారు.

4.3.7 నలుగు పాట:

"మచ్చా అవతారుడు
మదన గోపాలుడు
మదన గోపాలుడు
మందిళ్ళ కూర్చొని
మాట్లాడుతున్నాడు
రమ్మనరే 'నలుగు'కి
నాది ముద్దుల
గుమ్మను చూడా
రమ్మనరే నలుగుకి
యశోద బాలుడు
వేణు గోపాలుడు
మందిళ్ళ కూర్చొని
మాట్లాడుతున్నాడు
రమ్మనరే 'నలుగు'కి
నాది ముద్దుల దేవిని చూడ..."[103]

ఎరుకల స్త్రీలు పెళ్ళి ముందు నలుగు పెట్టే సమయంలో పాడుకునే పాట. ఈ పాటను పెళ్ళి కుమారున్ని ఉద్దేశించి పాడుతారు. నలుగు పెట్టించుకోవడానికి పెళ్ళికుమారుడు రాడు, అందుకని పెళ్ళి కుమారున్ని శ్రీకృష్ణునితో పోల్చడం కన్పిస్తుంది."

4.4 చెంచు పాటలు

4.4.1 చెంచుల భక్తి పాటలు:

'మద్ది మడుగు అంజనయ్య పూలనే కొనరయ్యా - ॥జీవందరేకుల పూలు॥

పూలాన ధరలు చెప్పరమ్మ - పూవుకు పుట్టెడు ఎద్దుకు ఏదము

అబ్బబ్బ ఆ ధరలు మాచేత కాదునమ్మ - ఆడ్నించి ఆ బండి చౌరస్తా వచ్చిందో

చౌరస్తా లింగడా పూలనే కోనరయ్యా - పూలాన దారాలు చెప్పరమ్మ

పువ్వుకు పుట్టెడు ఎద్దుకు ఏదము - అబ్బబ్బ ఆ ధరలు మాచేత కాదునమ్మా

ఆడ్నించి ఆ బండి పాలుట్ల వచ్చింది - పాలుట్ల ఈదమ్మ పూలనే కొనవమ్మా

పాలుట్ల ఈదమ్మ పూలనే కొనవమ్మా - పూలాన దారాలు చెప్పరమ్మ ధరలు

పువ్వుకు పుట్టెడు ఎద్దుకు ఏదము - అబ్బబ్బ ఆ ధరలు మాచేత కాదునమ్మా

ఆడ్నించి ఆ బండి పాలుట్ల వచ్చింది - చింతల అంగడా పూలనే కొనవయ్యా

చింతల అంగముడా పూలనే కొనవయ్యా - పూలాన దారాలు చెప్పరమ్మ ధరలు

పువ్వుకు పుట్టెడు ఎద్దుకు ఏదము - అబ్బబ్బ ఆ ధరలు మాచేత కాదునమ్మా

ఆడ్నించి ఆ బండి పాలుట్ల వచ్చింది - తుమ్మలబైలు అంజమ్మ పూలనే కొనరమ్మా

పూలాన దారాలు చెప్పరమ్మ వచ్చేడి - పువ్వుకు పుట్టెడు ఎద్దుకు ఏదము

అబ్బబ్బ ఆ ధరలు మాచేత కాదునమ్మా - పువ్వుకు పుట్టెడు ఎద్దుకు ఏదము

అబ్బబ్బ ఆ ధరలు మాచేత కాదునమ్మా - ఆడ్నించి ఆ బండి పాలుట్ల వచ్చింది

గుట్టలచేను పోతమ్మ పూలనే కొనరమ్మ - గుట్టలచేను పోతమ్మ పూలనే కొనరమ్మ

పూలాన ధరలు చెప్పరమ్మ - పువ్వుకు పుట్టెడు ఎద్దుకు ఏదము

అబ్బబ్బ ఆ ధరలు మాచేత కాదునమ్మా - ఆడ్నించి ఆ బండి పాలుట్ల వచ్చింది

నెక్కంటి భయమ్మ పూలనే కొనరమ్మ - పూలాన ఆ ధరలు చెప్పరమ్మ

పువ్వుకు పుట్టెడు ఎద్దుకు ఏదము - అబ్బబ్బ ఆ ధరలు మాచేత కాదమ్మా

ఆడ్నించి ఆ బండి పాలుట్ల వచ్చింది - పన్నాలబైలు నాగమ్మ పూలానే కొనరమ్మ

పన్నాలబైలు నాగమ్మ పూలానే కొనరమ్మ - పువ్వుకు పుట్టెడు ఎద్దుకు ఏదము

అబ్బబ్బ ఆ ధరలు మాచేత కాదమ్మా - ఆడ్నించి ఆ బండి పాలుట్ల వచ్చింది
మద్రిపాలెం లక్ష్మయ్య పూలానే కొనవయ్య జీవంద రేకుల పూలు
పూలాన ఆ ధరలు చెప్పరమ్మ - పువ్వుకు పుట్టెడు ఎద్దుకు ఏదము
అబ్బబ్బ ఆ ధరలు మాచేత కాదమ్మా - ఆడ్నించి ఆ బండి పాలుట్ల వచ్చింది
మారేడుగు బయన్న పూలానే కొనవయ్య - పువ్వుకు పుట్టెడు ఎద్దుకు ఏదము
అబ్బబ్బ ఆ ధరలు మాచేత కాదమ్మా - ఆడ్నించి ఆ బండి పాలుట్ల వచ్చింది
పూలాన ఆ ధరలు చెప్పరమ్మ - పువ్వుకు పుట్టెడు ఎద్దుకు ఏదము
అబ్బబ్బ ఆ ధరలు మాచేత కాదమ్మా - ఆడ్నించి ఆ బండి పాలుట్ల వచ్చింది
శ్రీశైలం మల్లిఖార్జున పూలానే కొనవయ్య - పూలాన ఆ ధరలు చెప్పరమ్మ
పువ్వుకు పుట్టెడు ఎద్దుకు ఏదము - ఆ బండి కొన్నానే నీవెంత మొనగత్తె
అబ్బోసి ఆ ధరలు గోగిపువ్వు - మేం కొనలేమండి గోగిపువ్వు' [104]

నల్లమల అడవులలో నివసించే చెంచులకు ఏ ఆపద వచ్చిన ముందుగా దేవుని ప్రార్థిస్తారు. చెంచులకు, దేవునికి మధ్యన సంబాషణ జరిపేవాడిని "గద్దెగాడు" అని అంటారు. ఈ గద్దెగాడు గద్దె చెప్పేటప్పుడు దేవతలందరిని వరుసగా పిలిచేటప్పుడు పిలిచే పదం 'జీవంద రేకుల పూలు' అనగా మనిషి యొక్క జీవాత్మకు వంద రేకులు అంటే వందల జన్మల అనంతరం పువ్వులాంటి మానవ జన్మగా పుడతాడని అర్థం.

మనిషి జీవితం పూల తోటలోని పువ్వులాంటిది. ఈ విధమైన పూల తోటలోని పూలన్నీ కాలచక్రం అనే ఎద్దుల బండిపై కట్టుకొని దాని నిండా ఈ పూలను పోసుకొని భూదేవి బయలుదేరుతుంది. ఒక్క పువ్వు ధర వెలకట్టలేనిది అనగా ఒక పువ్వుకు పుట్టెడు ధర అంటే ఎద్దు కొమ్ముల వరకు మునిగి పోయేంత బంగారం. డబ్బులు ఇచ్చినా ఇంకా బాకీ ఉంటుందని అర్థం. అంత ధర కాబట్టే మనిషి యొక్క ఆత్మను కొనడం చిన్న చిన్న దేవతల వల్ల కాదు. అయితే వీటిని ముందుగా మద్దిమడుగులో ఉన్న ఆంజనేయ స్వామి కాడికి పోయి స్వామి జీవంద రేకుల పువ్వు కొంటావా అని అంటుంది భూదేవి. ఆయన కొనలేను అంటాడు ఈ విధంగా అక్కడ నుండి

పాలుట్ల ఈదమ్మను, అక్కడ నుండి చింతల లింగమయ్యను, అక్కడ నుండి తుమ్మబైలు అంజమ్మను ఇలా వరుసగా గుట్టలచేను పోతమ్మను, నెక్కంటి భయమ్మను, పన్నాలబైలు నాగమ్మను, మర్రిపాలెం లక్ష్మయ్యను, మారేడుగు భయన్న వరకు అందరిని అడుగుతుంది. అక్కడ నుండి బండిలోని జీవంద రేకుల పూలు అనే ఆత్మను తీసుకొని భూదేవి శ్రీశైల మల్లయ్య స్వామి దగ్గర కొలువున్న కైలాసం చేరుతుంది.

సాంబ్రాని పొగలే ఇయ్యాలో
ఏ రాజుల్ పంపిరీయ్యాలో
పట్నం దాత లియ్యాలో
మల్లయ్యక్ పంపిరియ్యాలో
పస్పు-కుంక్మ లియ్యాలో
ఏ రాజుల్ పంపిరీయ్యాలో
పట్నం దాత లియ్యాలో
మల్లయ్యక్ పంపిరియ్యాలో
కెబ్బరికాయలియ్యాలో
ఏ రాజుల్ పంపిరీయ్యాలో
పట్నం దాత లియ్యాలో
మల్లయ్యక్ పంపిరియ్యాలో
బియ్యం బస్తాలియ్యాలో
ఏ రాజుల్ పంపిరీయ్యాలో
పట్నం దాత లియ్యాలో
మల్లయ్యక్ పంపిరియ్యాలో
కర్పూరాలు ఇయ్యాలో
ఏ రాజుల్ పంపిరీయ్యాలో
పట్నం దాత లియ్యాలో
మల్లయ్యక్ పంపిరియ్యాలో''[105]

పూర్వ కాలంలో చెంచులు శ్రీశైలం మల్లిఖార్జున స్వామిని పూజలు చేయుటకు వారి వద్ద పూజకు సంబంధించి వస్తువులు ఏమి ఉండవు. అందువల్ల చెంచులు గతంలో మల్లయ్య పూజకు తాము తెచ్చుకున్న అడవి గడ్డలు, పండ్లను నైవేద్యంగా పెట్టేవారు. అయితే అడవిలో ఉండే 'ఆందుగ' చెట్టు నుండి వచ్చే జిగురు సాంబ్రాణిలాగా ఉంటుంది. అందువల్ల ఆ చెట్టు జిగురును దేవతలకు సాంబ్రాణి మేయుటకు సాంబ్రాణి పొగగా వాడేవారు. చెంచులు ఎప్పుడు అడవి పండ్లు, గడ్డలు నైవేద్యం పెడితే గతంలో నల్లమలకు వచ్చిన రాజులు మాత్రం సాంబ్రాణి, పసుపు, కుంకుమ, కొబ్బరికాయ, బియ్యం, కర్పూరం మొదలగునవి మల్లయ్య పూజ చేయుటకు ఉపయోగించేవారని ఈ పూజ సామాగ్రిని చెంచు పూజారికి అందించేవారని దీని వల్ల తెలుస్తోంది.

''దేవ్డ్!...స్వామ్ తల్లీ...
ఓ దేవ్డ్! స్వామ్ తండ్రీ!
నీవు పిలిస్తే పల్కు ద్యావర్యంట
చూడాల నీ సత్తము
బంగార్వోడా!
పిట్టిచ్చేడ్ని నివ్వె! గిట్టిచ్చుట్టేన్వి నివ్వే!
ఇంతకాలమ్ కాపాడ్నవ్!
ముందు కాలం నీదే
అందర్ని చల్లంగ కాపాడ్!
దైవమా!...తండ్రీ!...భగవంతుడా!...
బత్కునేర్పినోడా!...
ఒల్లంతా కండ్లిండ్టోడా!...
ఈ లోకాన్నంతా కాపాడ్టోడా!...
ముందు నీవ్! అంకమేమ్...

ఈ అద్వంతా చల్లగా కాపాడ్ తంఁడీ...
ముందు ఈ అడ్విలేని అన్ని పానలని కాపాడ్ తంఁడీ!...
దిక్కూ! మొక్కూ లేనోల్లకి తల్లీ! తంఁడీ! నీవే స్వామీ...!
దిక్! ముక్లేని మండ్లని
మా అడ్విని ఈ అడ్విలేని పతొక్క జీవ్ని
చల్లంగ కాపాడ్ తల్లీ! తంఁడీ!...
మీమ్ బత్కడేంకి అడ్విలేని గెడ్డి, గాదం
పతొక్కటి మా ఈప్న మోప్న ఉండ్యాల తల్లీ!
మా ముందెన్కా జర్గే అన్నాంట్లనా కన్పిట్టి కాపాడ్
స్వామ్! తంఁడీ! నిన్నే నమ్నామ్ రా!
నమ్నోని చెర్పకురా! తంఁడీ!
ఓ తల్లీ దైవమా! మేమొకట్తిలిస్తే
నీవొకట్తల్చకురా! అన్కినది
అన్కినట్ జర్గాల తంఁడీ!
చేప్పింది చెప్నట్ చెయ్ తంఁడీ!
మీమ్ ఈ లోకంలా దార్ తప్ నడుస్తుండమ్ తంఁడీ!
మాక్ దార్చూప్ మా దైవమా!
బాధలను తెల్గిపెయ్ మాక్ బత్కు నేర్పు మా తంఁడీ!
మా కేద్మంచో ఏద్చెడ్డో! తెలియటం లేదు
తెల్సీ తెల్వక చేసే తప్పొప్పులన్నీ నెక్తెల్సు
తల్లీ! దైవమా! మీమ్ తెల్సీ తెల్వక
చేసే తప్లన్నింట్కీ నీవే! సత్తమింటే చూడాలి
కొండంత ఆపదైనా నీల్లల్లో తెప్పల్లా తేల్పొవాల
నీకు పన్గంత సత్వ గుఁరమంత లగ్వు ఉందంటా
ఓ తల్లీ!...తంఁడీ!...దైవమా!...చూడాల నీసత్తం.''[106]

నల్లమల అడవులలో నివసించే చెంచులకు ఏ కష్టం వచ్చిన, నష్టం వచ్చిన, సంతోషం కలిగిన తమ కుల దేవత దగ్గరకు వెళ్ళి ప్రార్థిస్తారు. అంతేకాకుండా చెంచులు అడవులకు వేటకు గాని, కుంకుడు, చింతపండు, తేనె,బంక మొదలైన వాటికి వెళ్ళినప్పుడు తమకు ఎటువంటి ప్రమాదం జరగకుండా ఉండాలని వారి కుల దేవతల్ని ముందు ె ప్రార్థన చేస్తారు. వీళ్ళు ఎక్కువగా అడవి సంపద మీద ఆధారపడి జీవిస్తుంటారు. కనుక ముందు తమ దేవుళ్ళను ప్రార్థించి పనులు చేస్తారు.

"చెట్టు లెక్కగలవా ఓ నరహరి
పుట్ట లెక్కగలవా
చెట్టులెక్కి ఆ చిటారు కొమ్మన
తేనె తీయగలవా
చెట్టు లెక్కగలనే ఓ చెంచిత
పుట్ట లెక్కగలనే
చెట్టులెక్కి ఆ చిటారు కొమ్మన
తేనె తీయగలనే ఓ చెంచిత...
వేటలాడగలవా ఓ నరహరి
ఏనుగెక్క గలవా
ఏనుగెక్కి ఒక ముష్టిదెబ్బతో
ధరను కూల్చగలవా
అడవి తిరగగలనే ఓ చెంచిత
పండు కోయగలనే
నదుల దాటగలనే ఓ చెంచిత
వేటలాడగలనే ఓ చెంచిత
చెంచు నాయకుని చేతుల మెక్కి
చెలిమి చేయగలనే ఓ చెంచిత
చెట్టు లెక్కగలవా ఓ నరహరి
పుట్ట లెక్కగలవా

చెట్టులెక్కి ఆ చిటారు కొమ్మన

తేనె తీయగలవా''[107]

ఈ పాటలో చెంచులక్ష్మీ తన తండ్రితో పాటు అడవికి వెళ్ళుతుంది. ఆమె చెట్లెక్కి పండ్లు తింటూవుంటుంది. అప్పుడే నరసింహ స్వామి ఆమె అందాన్ని చూసి ముగ్ధుడై ఆమెను వివాహం చేసుకోవాలని తాపత్రయపడతాడు. అప్పుడు ఆ చెంచులక్ష్మీ, నరసింహ స్వామిని ఇలా అడుగుతుంది. 'నీవు నన్ను వివాహం చేసుకోవాలంటే చెట్లు ఎక్కి తేనె తీయాలి, పండ్లు కోయాలి, అడవి గడ్డలు తినిపించాలి, కుందేలు, ఉడుములు మొదలగు వాటిని తినిపించాలి అని అంటుంది' అప్పుడు నరసింహ స్వామి, 'నీవు కోరుకున్నది అన్ని తినిపిస్తాను' అని అంటాడు. అప్పుడు చెంచులక్ష్మీ నరసింహ స్వామిని వివాహం చేసుకుంటుంది.

''మల్లయ్య గుడి చుట్టు - ఇయ్యాలో
మంచినే మల్లెలే - ఇయ్యాలో
కెయ్ రెయ్ చెల్లెమ్మ - ఇయ్యాలో
పూలనే కెయ్యమ్మ - ఇయ్యాలో
పూలనే కేసినాను - ఇయ్యాలో
నా పెద్ద అన్నయ్య - ఇయ్యాలో
పంపవే చెల్లెలా - ఇయ్యాలో
మల్లయ్య పూజకే - ఇయ్యాలో
మల్లయ్య పూజకే - ఇయ్యాలో
త్యానల కడవలే - ఇయ్యాలో
పంపవా చెల్లెలా - ఇయ్యాలో
నా చిన్ని చెల్లెలా - ఇయ్యాలో
మల్లయ్య పూజకే - ఇయ్యాలో
పాలనే కడవలే - ఇయ్యాలో
పంపవా చెల్లెలా - ఇయ్యాలో
నా చిన్ని చెల్లెలా - ఇయ్యాలో''[108]

గుడి చుట్టూ ఉన్న మల్లెపూలను కోసుకొని వచ్చిన యల్లయ్య చెల్లెలు, మల్లయ్య స్వామిని పూజ చేస్తున్న అన్నకు అందజేస్తుంది. తేనె, పాల కడవలు పంపమని చెల్లెల్ని అన్న కోరతాడు. వీటితో పాటు అభిషేకం చేసిన వారికి మళ్ళీ జన్మంటూ ఉండదని చెంచుల పెద్దలు కథలుగా చెప్పుకుంటారు.

" మన్మందరం కూడా పర్తాం పోదాం రండే
పాతల్గంగక్ తానాలక్ పేయ్ తానాల్జేసి
మల్కార్జున గిడ్కెక్కుదాం రండే
ఈ గిల్లేంక్ పేయ్ ఆ దేవున్కి పరాత్ముకి
శిర్స్ మీద ఒక్కొక్క పువ్వు హరహర అన్కుంటా
శివశివా యన్కుంటా దేవర్లకు చేద్దాం రండే
మన్మందరం కూడా ఏర్తాం పోదాం రండే
మన్మందరం కూడా ఏర్తాం పోదాం రండే" [109]

చెంచులకు ఇష్టమైన పండుగ మహాశివరాత్రి. ఆ పండుగరోజు చెంచులు ఆనందంగా జరుపుకుంటారు. వీరు శివరాత్రి పండుగను 'మల్లయ్య పండగ' అని అంటారు. వీరు మల్లిఖార్జునస్వామిని కులదేవునిగా భావించి పండుగ చేసుకుంటారు.

చెంచులు శివరాత్రి, ఉగాది, దసరా పండగల సమయంలో మల్లికార్జునస్వామిని దర్శించుకుంటారు. స్వామివారిని పిల్లా,పెద్దలూ అందరు దర్శించుకుంటారు. స్వామివారి దర్శనానికి ముందు చెంచులు అందరూ పాతాళగంగ స్నానం చేస్తారు. తరువాత దర్శనానికి వెళ్ళుతున్నప్పుడు పైన పెర్కొన్న పాటను పాడుకుంటూ వెళ్ళతారు.

"శివశివ అంటారు శివశివ అంటారు
శివుడెక్కడున్నాడు శివరాత్రి ఎప్పుడు అన్నయ్యా
శ్రీ గిరి పర్వతము శ్రీశైల అందున
మహాశివరాత్రి మాఘమాసము నందు
ప్రజలకు పండుగ ఓ చెల్లి
వేల్పులు ఎందరో ఎంచి చెప్పినారు

స్వామి పూజారులట స్వాగతులు జరుగునట
సాథు పరదేశులకు ఓ యన్నా
పండ స్థలమున్నదా ఓ యన్నా
బంగారు వెండితో భవనాలు ఉన్నాయి
గగనానికి గాలి గోపురంబులు ఉన్నాయు
కోట చుట్టూ పది కోనేరులు ఉన్నాయి
కోటి శివలింగములు ఓ చెల్లి
కొదవ లేకున్నాయి ఓ చెల్లి
అన్నన్నా నామాట చిన్నమాట విను
పిళ్ళోళ్ళు పెద్దోళ్ళు ప్రీతితో వద్దురు
పాపి మెట్లెక్కితే మోకాళ్ళు నెప్పులట
మూడు మైళ్ళు పొడుగు ముక్కోటి మెట్లెక్కి
విశ్వసంబుతో స్వామి నాశించి
అడిగిన సంత విచ్చుటకు ఓ యన్నా
భగవంతుడున్నాడా ఓ యన్నా
మూడు మైళ్ళు పొడుగు ముక్కోటి మెట్లెక్క
విశ్వసంబుతో స్వామి నాశించి
అడిగిన సంత ఇచ్చుటకు ఓ చెల్లి
భగవంతుడున్నాడు ఓ చెల్లి
బస్సులు పోవుటకు బాట వసతులున్నాయా
వారి మధ్య నీడ ద్వారంబులు ఉన్నాయా
కొండ శిలలున్నాయా ఓ యన్నా
చిరుత, గండు పులులున్నాయా ఓ యన్నా
గుంటూరు బెజవాడ గుడివాడ బందరు
మూతిలేని బస్సులు ఓ చెల్లి
రోడ్లు మోత పుడుతూ వచ్చా ఓ చెల్లి

మహానంది బసవదేవుని చూసుకొని
మార్కాపురం చెన్నకేశవుల్ని చూసుకొని
దోర్నాల కాడ దొరలు బుచ్చుకొని
సిగరెట్లు మాటుతూ ఓ చెల్లి
బస్సు చింతల చేరు ఓ చెల్లి'' [110]

ఈ పాటలో అన్న, చెల్లెలు ఇద్దరు శ్రీశైల క్షేత్రాన్ని గురించి సంభాషించుకుంటారు. హిందువులకు, గిరిజనులకు శివరాత్రి పండుగ చాలా ముఖ్యమైన పండుగ. శ్రీశైలం మల్లన్న చెంచుల కులదేవుడు. అందుకని చెంచులు శ్రీశైలమల్లన్న మహాశివరాత్రి పండులను బాగా జరుపుకుంటారు.

ఈ పాటలో చెల్లెలు అన్నతో శివశివ అంటుంది. ఆ శివుడెక్కడున్నాడు? శివరాత్రి ఎప్పుడు జరుపుతారని ప్రశ్నిస్తుంది. అందుకు బదులుగా అన్న శివుడు శ్రీశైలంలో కొలువై ఉన్నాడు, అంతేకాక మాఘమాసంలో శివరాత్రి జరుపుతారని చెపుతాడు. వెంటనే చెల్లెలికి శివరాత్రి నాటికి శ్రీశైలం వెళ్ళాలనే కోరిక కలుగుతుంది. ఆ కోరికతో పాటు ఆమెకు కొన్ని అనుమానాలు కలుగుతాయి. ఆ అనుమానాలను అన్న ముందు వుంచుతుంది. అప్పుడు అన్న చెల్లి అనుమానాలకు చక్కగా సమాధానం చెబుతాడు.

అమ్మ బయలు దేరినాదిరో
అంకమ్మ బయలు దేరినాదిరో....
అమ్మలారా...
అమ్మ బయలు దేరినాదిరో
అంకమ్మ బయలు దేరినాదిరో....
అమ్మలారా...
కాలి అందెలు గల్లు గల్లు మోగగా
కాలి అందెలు గల్లు గల్లు మోగగా
చుడు బిందెలు వారు ప్రోయగా
చూడు బిందెలు వారు ప్రోయగా

కనక తపట్ల గనగన మోగగా

కనక తపట్ల గనగన మోగగా

జోడు బిందెలు వారు ప్రోయగా

జోడు బిందెలు వారు ప్రోయగా

కనక తపట్ల గనగన మోగగా

కొలటాలు వేయ సాగగా

కొలటాలు వేయ సాగగా

ఆడపడుచులు నాట్యం వేయగా

చెంచురాజు ఉరకలు వేయగా

చెంచు యువకులు తందాలు వేయగా

అమ్మ బయలు దేరినాదిరో / అంకమ్మ బయలు దేరినాదిరో....

అమ్మలారా...[111]

చెంచులు వారి కులదేవత అయిన అంకమ్మ తల్లిని ఉద్దేశించి పాడిన పాట ఇది. చెంచులు అంకమ్మ తల్లికి సంవత్సరానికి ఒకసారి లేదా రెండు సార్లు పూజ చేస్తారు. గూడెంలోని చెంచుకుటుంబాలకు ఆరోగ్యం బాగా లేకపోతే అపుడు అంకమ్మ తల్లికి కోపం వచ్చిందని పూజ చేస్తారు. వీరు ఈ పూజ చేసేటప్పుడు అమ్మవారికి మేకను పొట్టేలును, కోళ్ళను కోస్తారు. అపుడు చెంచు ముత్తైదులు పైన పేర్కొన్న పాట పాడుతారు. 'ఓ అంకమ్మ తల్లీ! నీ కాల్లు అందేలు గల్లుగల్లు మోగేను, నీ చూడ బిందెలు మేం మోసుకొస్తున్నాం. నీ పూజకు కనక తపట్ల మోయగా, మా ఆడపడుచులు పాటలు పాడి, నృత్యాలు చేస్తున్నారు. మా చెంచులు సారా తాగి కొలాటాలు వేస్తున్నారు. మమ్ములను మా పిల్లలను, పెద్దలను, పశువులను కాపాడు తల్లీ' అని అంకమ్మ తల్లిని వేడుకుంటారు.

4.4.2 గద్దె పాట:-

సన్న సన్న పూలన్ని చందమామ

ఒక బ్యండ్ల వేసి చందమామ

ఒక బ్యండ్ల వేసి చందమామ
అ బ్యండి పేయింది చందమామ
దద్నాల్దాకా చందమామ
దద్నాల్దాకా చందమామ
దద్నాలన్మయ్య చందమామ
పూలెయ్యో పూలో చందమామ
పూలెయ్యో పూలో చందమామ
ఇంచక్కని పూలో చందమామ
ఒవ్వరు ప్యంపినారే చందమామ - //2//
దద్నాలన్మయ్య చందమామ
నీక్ ప్యంపినాడే చందమామ - //2//
ప్యద్ద ప్యద్ద పూలన్ని చందమామ
ఒక బ్యండ్ల వేసి చందమామ - //2//
ఆ బ్యండి పేయింది చందమామ
పాల్ట్ల దాకా చందమామ - //2//
పాల్ట్ల ఆంజనయ్య చందమామ
పూలెయ్యో పూలో చందమామ - //2//
ఇంచక్కన్ పూలో చందమామ
అవర్ ప్యంపినారే చందమామ - //2//
పాల్ట్ల ఆన్మయ్య చందమామ
నీక్ ప్యంపినాడే చందమామ - //2//
సన్న సన్న పూలన్ని చందమామ
ఒక బ్యండ్ల వేసి చందమామ - //2//
ఆ బ్యండి పేయింది చందమామ
మ్యారడ్గు దాకా చందమామ - //2//

మ్యారడ్గు ఆంజయ్య చందమామ
పూలెయ్యో పూలో చందమామ - //2//
ఇంచక్కన్ పూలో చందమామ
అవర్ ప్యంపినారే చందమామ - //2//
మావూరంజయ్య చందమామ
నీక్ ప్యంపినాడే చందమామ - //2//
ప్యద్ద ప్యద్ద పూలన్ని చందమామ
ఒక బ్యండ్ల వేసి చందమామ - //2//
ఆ బ్యండి పేయింది చందమామ
మన్నూర్ దాకా చందమామ - //2//
మన్నూర్ అంజనయ్య చందమామ
పూలెయ్యో పూలో చందమామ - //2//
ఇంచక్కన్ పూలో చందమామ
అవర్ ప్యంపినారే చందమామ - //2//
మావూరంజయ్య చందమామ
నీక్ ప్యంపినాడే చందమామ - //2//
ప్యద్ద ప్యద్ద పూల్న్ని చందమామ
ఒక బ్యండ్ల వేసి చందమామ - //2//
ఆ బ్యండి పేయింది చందమామ
వట్లపల్దాకా చందమామ - //2//
వట్లపలాంజనయ్య చందమామ
పూలెయ్యో పూలో చందమామ - //2//
ఇంచక్కన్ పూలో చందమామ
ఓర్ ప్యంప్ నారే చందమామ - //2//

మావూరి అంజనయ్య చందమామ
ఆ బ్యండి పేయింది చందమామ
నీక్ ప్యంప్‌నాడే చందమామ - //2//
సన్న సన్న పూలన్నీ చందమామ
ఒక బ్యండి వేసి చందమామ - //2//
ఆ బ్యండి పేయింది చందమామ
ఈగల్పంట దాకా చందమామ - //2//
ఈగల్పంట ఆంజనయ్య చందమామ
పూలెయ్యో పూలో చందమామ - //2//
ఇంచక్కని పూలో చందమామ
ఓర్ ప్యంపినారే చందమామ - //2//
మావూరంజయ్య చందమామ
నీక్ ప్యంపినాడే చందమామ - //2//
ప్యద్ద ప్యద్ద పూల్న్ని చందమామ
ఒక బ్యండ్ల వేసి చందమామ - //2//
ఆ బ్యండి పేయింది చందమామ
సిన్ని పెంటదాకా చందమామ - //2//
సిన్నిపెంట ఆంజనయ్య చందమామ
పూలెయ్యో పూలో చందమామ - //2//
ఇంచక్కని పూలే చందమామ
ఒవరు ప్యంపినారే చందమామ - //2//
మావూరంజయ్య చందమామ
నీక్ ప్యంపినారే చందమామ - //2//
ప్యద్ద ప్యద్ద పూల్న్ని చందమామ
ఒక బ్యండ్ల వేసి చందమామ - //2//

ఆ బ్యండి పేయింది చందమామ
పర్తాం దాకా చందమామ - //2//
పర్తాం ఆంజనయ్య చందమామ
పూలెయ్యో పూలో చందమామ - //2//
ఇంచక్కని పూలో చందమామ
ఒవరు ప్యంపినారే చందమామ - //2//
మావూరంజయ్య చందమామ
నీక్ ప్యంపినాడే చందమామ - //2//[112]

పూర్వం చెంచులకు నయంకాని వ్యాధులు సోకినప్పుడు వారు అడవి వైద్యం చేసేవారు. ఈ చెంచులు ఈ వైద్యాన్ని గద్దె రూపంలో చెప్పేవారు. గద్దె అనగా కుటుంబ సమస్యలైన తగాదాలు, వ్యాధులకు గల ఉపశమన మార్గమును చెప్పు ప్రక్రియ. వీళ్ళు గద్దె చెప్పేటప్పుడు ముందుగా గద్దె చెప్పేవాడికి ఇష్టమైన దైవంను పిలిచి ఆ తర్వాత మిగిలిన దేవతలను వరుసగా పిలిచేవారు. దీని ద్వారా గద్దె చూసేవారికి కూడా వైద్యం, పాటలు మరియు కథలు వచ్చేవి. అందువలన గద్దెకు అన్ని చెంచు గూడెంల చెంచులు వచ్చేవారు. గద్దె చెప్పేవారు ఆనాటి పెద్ద పెద్ద చెంచు గూడెంలైన పాలుట్ల, గుట్టలచేను, నెక్కంటి, దద్దనాల, పన్నాలబైలు, సుడిపెంట, మాన్ననూర్, శ్రీశైలం చెంచుగూడెం మొదలగు చోట్ల ఉండే దేవతలను ముఖ్య అతిధులను గద్దెలో పిలిచేవారు.

ఈ గద్దె ద్వారా కొందరికి వ్యాధులను ఏ విధంగా వస్తాయో చెప్పి వాటిని నయం చేసేవారు. అదే విధంగా మరికొందరికి తగాదాలు ఏ విధంగా వస్తాయో చెప్పి వాటికి ఉపశమన మార్గాలు చెప్పేవారు. గద్దె విన్నవాడు, గద్దెగాడు అనారోగ్యంతో ఉన్న వారి వ్యాధిని నయం చేసేటప్పుడు దేవతలలో ముందుగా భూమిని, తర్వాత ఆకాశాన్ని, ఆ తర్వాత సూర్యుడిని, అదే విధంగా చంద్రుడిని, దద్దనాల ఆంజనేయస్వామిని తలచేవారు. అన్ని దేవతలను పిలిచేటప్పుడు సన్న సన్నని పూలన్నీ ఒక బ్యండ్లో వేసి ఆ పూలమీద దేవతలందరూ నడచి రావాలని కోరేవారు. ఈ విధంగా పాలుట్ల,

మద్దిమడుగు, మారడుగు, మన్ననూరు, వట్వర్లపల్లి, శ్రీశైలం వరకున్న ఆంజనేయస్వామిని, దేవతలను గద్దెగాడు గద్దె ద్వారా పాట పాడుతాడు. గద్దెలోనే అన్ని దేవతలను అకట్టుకుని వ్యాధులను తగాదాలను తీరుస్తారని ఈ పాటలోని భావం.

4.4.3 పనిపాటలు:-

ఎదుగుతా మంగమ్మ ఉయ్యాలో
ఏరి కోరినారు ఉయ్యాలో
చదివించి చూదుదే ఉయ్యాలో
చదువుతాది మారి ఉయ్యాలో
సాగంత మనములు ఉయ్యాలో
సాగతో లినారు ఉయ్యాలో
వరిసేలు దాటినే ఉయ్యాలో
వరిపంట కోసినే ఉయ్యాలో
చెంపలే దాటినే ఉయ్యాలో
ఒడ్డునే ఉందరే ఉయ్యాలో
వడదారి పట్టినే ఉయ్యాలో
వాసుదేవ పట్నం ఉయ్యాలో
మంగమ్మ దాటిరే ఉయ్యాలో
తిరుపతి వేంకటేశ ఉయ్యాలో
నా ప్రేమ నాథుడే ఉయ్యాలో
పోర వేంకటేశ ఉయ్యాలో
ఎదుగుతా మంగమ్మ ఉయ్యాలో
ఏరి కోరినారు ఉయ్యాలో [113]

చెంచులు ఏదైన కూలి పనులకు వెళ్ళినప్పుడు తాము చేస్తున్న పనిలో శ్రమ తెలియకుండా ఉండడానికి పైన పేర్కొన్న పాటలు పాడుతారు. ఈ పాటలు స్త్రీలు

పురుషులు కలిసి పాడుతారు. వీరు ఎక్కువగా ఉదయం లేచిన దగ్గరి నుండి సాయంత్రం వరకు పొట్టకూటికోసం పనులు చేస్తూనే వుంటారు. వీరి ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే.

"దాదమ్మ దారి - దాదమ్మ దారి
రామన్న -భీమన్న అన్నదమ్ముల్లో(లు)
నాగల్లు దున్నేటి రామన్న పోయే
నాగల్లు దున్నేటి రామన్న పోయే
భూములను దున్నేటి భీమన్న వచ్చే
ఇంట్లో ఎవరమ్మా
ఇల్లాలు ఎవరే
దాదమ్మ దారి - దాదమ్మ దారి
పెద్ద కట్టెలలోన
ఆ మరిది ఎవరే
దాదమ్మ దారి - దాదమ్మ దారి
రామన్న -భీమన్న అన్నదమ్ముల్లో(లు)
నాగల్లు దున్నేటి రామన్న పోయే
భూములను దున్నేటి భీమన్న వచ్చే
దాదమ్మ దారి - దాదమ్మ దారి..."[114]

మైదాన ప్రాంతానికి దూరంగా నివసించే చెంచులకు మహాభారతం, రామాయణం మీద వీరికి ఎక్కువగా ఆసక్తి ఉంటుంది. ఎందుకంటే వీరు శ్రీరాముణ్ణి భక్తి శ్రద్ధలతో పూజిస్తారు, శ్రీరాముని పండుగలు, పబ్బాలు చేస్తారు. అంతేకాక వీరు రామాయణ, మహాభారత, భాగవతం వంటి ఆధ్యాత్మిక గాథలు, కథలు, నాటకాలు మొదలగు వాటిని తమ చెంచు గూడెలలో ప్రదర్శించుకుంటూ ఉంటారు. వీళ్ళు శ్రీరాముని పేరుని తమ పిల్లలకు పెట్టుకుంటారు.

“కత్తి సంకన వేసుకొని చందమామయ్య

గొడ్డల భుజాన వేసుకొని చందమామయ్యా

భార్యను తీసుకోని చందమామయ్యా

నీ అడవిలో పోతుంటే చందమామయ్య

ఎలుగు గొడ్డు ఎదురుపడి తరిమెను చందమామయ్య

ఆడపిల్లలన్ని ఎట్టా విడిసి వచ్చెను చందమామయ్యా

ఆడ పిల్ల ప్రాణం పోతుంటే చందమామయ్య

నా ప్రాణం పోతుంది చందమామయ్య

కత్తి సంకన వేసుకొని చందమామయ్య

గొడ్డల భుజాన వేసుకొని చందమామయ్యా

ఎలుగు గొడ్డు ఎదురుపడి తరిమెను చందమామయ్య

ఆడపిల్లలన్ని ఎట్లా విడిసి వచ్చెను చందమామయ్యా”[115]

నల్లమల అడవులలో నివసించే చెంచులకు అడవే జీవన ఆధారం. వీళ్ళు అడవికి వేటకు వెళ్ళినప్పుడు తప్పని సరిగ్గా కత్తి, గొడ్డలి తీసుకెళ్తారు. వీటితో పాటు దబ్బ, అంబులు మరియు పట్టుడు కర్రను తీసుకెళ్తారు. అంతేకాక చెంచులకు ఎప్పుడూ ‘భార్య’ తోడు ఉండాల్సిందే. భర్త మాంసం కొరకు వేట చేస్తే, భార్య చెట్ల ఆకులను, పండ్లను, దుంపలను మొదలగు వాటిని సేకరిస్తుంది. చెంచులలో భార్య, భర్తల మధ్య ఎక్కువగా ప్రేమాభిమానాలు ఉంటాయి. అంతేకాక ఎన్ని కష్టాలు వచ్చినా, ఎన్ని ఒడుదుడుకులు వచ్చినా ఒకరిని ఒకరు విడిచి జీవించలేరు. అంతేకాకుండా తమ పిల్లలను, తల్లి దండ్రులను కూడా ప్రేమిస్తారు.

నా చిన్న మరిదిని ఇయ్యాలో

ఎవ్వరేమనిరే ఇయ్యాలో

చెప్పరా చిన్న మరిది ఇయ్యాలో

నేను పోతాను వదిన గారు ఇయ్యాలో
దేశం వెళ్ళి పోతాను ఇయ్యాలో
సద్ది కట్టమ్మ ఇయ్యాలో
గాదెలో దిగింది ఇయ్యాలో
జొన్నల్ తీసింది ఇయ్యాలో
సద్ది సంకటి కట్టి ఇయ్యాలో
సాగనంపను ఇయ్యాలో
ఉదయాన్నే పోవాలి ఇయ్యాలో
వదినను పిలవరా ఇయ్యాలో
నా చిన్న మరిదిని ఇయ్యాలో
ఎవ్వరేమనిరే ఇయ్యాలో
ఉదయాన్నే వచ్చాను ఇయ్యాలో
తమ్ముణ్ణి పిలవండి ఇయ్యాలో
నేను రాను ఉదయాన్నే ఇయ్యాలో
దేశం వెళ్లి పోతాను ఇయ్యాలో
చిన్నన్నవైనా ఇయ్యాలో
నడిపన్నెన్నా ఇయ్యాలో
చెప్పరా మరిది ఇయ్యాలో
ఎవ్వరేమన లేదు ఇయ్యాలో
నేను వెళ్ళి పోతాను ఇయ్యాలో
నా చిన్న మరిదిని ఇయ్యాలో
ఎవ్వరేమనిరే ఇయ్యాలో
చెప్పరా చిన్న మరిది ఇయ్యాలో
నేను పోతాను వదిన గారు ఇయ్యాలో
దేశం వదిలి వెళ్ళి పోతాను ఇయ్యాలో''[116]

‘చెంచుల పిల్లలు తమ తల్లిదండ్రుల వద్ద గారాబంగా పెరిగిన సంగతి ఈ పాటలో చూస్తాం. అందువలన కుటుంబాలలో చిన్న చిన్న తగాదాలకు పిల్లలు వెంటనే అలుగుతారు. అలా అలిగిన పిల్లలు కొందరు భోజనం చేయరు, ఇల్లు విడిచి బంధువుల ఇంటికి వెళ్ళిపోతారు.

ఈ పాటలో అలిగి ఇల్లు విడిచి పోతాననే మరిదిని ఇంట్లో ఎవరేమనిరని వదిన అడుగగా, అతని అన్న వచ్చి పోతేపోగాని మళ్ళీ తిరిగిరాకురా అని అనగానే వెంటనే తమ్ముడు నేనెక్కడికీ పోను అని సమాధానం ఇస్తాడు.

“బజార్లో బయిలూ వలలో బంతులాడంగ వలలో
బంతులాడంగ వలలో
ఆ బంతి ఏమైంది వలలో
పిలదాని వళ్ళో వలలో
పిలదాని వళ్ళో వలలో బంతి పడింది వలలో
బంతి పడింది వలలో
ఆ బంతి తీసుకొని వలలో ఇంటికి పోయింది వలలో
ఇంటికి పోయింది వలలో
అప్పుడు బాలమ్మ వలలో నిలబడి చూసింది వలలో
నిలబడి చూసింది వలలో
నిలబడి చూసింది వలలో ఇంటి పైన వుంది వలలో
ఇంటి పైన వుంది వలలో
నా బంతి నాకియ్ వలలో నాది పిలదాన వలలో
నాది పిలదాన వలలో
చెరువులలో వేసినాను చూడవయ్యి వలలో
చూడవయ్యి వలలో
చెరువు అంతా చూసిన వలలో

చెరువులో లేదాయె వలలో

బంతి లేదాయె వలలో నేనేమి చేదును వలలో

నా బంతి నాకియ్ వలలో నాది పిలదాన వలలో

నాది పిలదాన వలలో

నీ బంతిని నేనేనయ్య వలలో

నన్ను పెండ్లాడవయ్య వలలో

నన్ను పెండ్లాడవయ్య వలలో''[117]

చెంచులు పని చేస్తున్నప్పుడు ఈ పాటను పాడుతారు. ఈ పాటలో పెళ్ళి కాని ఒక చెంచు అబ్బాయి ఆడే బంతి ఆటను గురించి చెప్పబడింది. ఆ బంతి తనకు వరసైన అమ్మాయి వలలో పడుతుంది. అప్పుడు ఆ అబ్బాయి బంతిని ఇమ్మని అమ్మాయిని అడుగుతాడు. అప్పుడు ఆ అమ్మాయి నువ్వు వేసిన బంతి బావిలో చెరువులో వేసాను వెళ్ళి తెచ్చుకో అని చమత్కరిస్తుంది. అప్పుడు ఆ అబ్బాయి బావిలో చెరువులో ఎంత వెతికిన బంతి దొరకదు. చివరికి ఆ అమ్మాయి ఇలా అంటుంది... నేను నీ బంతిని నన్ను పెండ్లి చేసుకోమని అడుగుతుంది. అప్పుడు ఆ అబ్బాయి ఆ అమ్మాయి పెళ్ళి చేసుకొని జీవిస్తుంటారు.

జాజి చెట్టు క్రింద గువ్వేసి గువ్వ

జాజిత్తు వేరుతుంటే గువ్వేసి గువ్వ

చెంచోడు పాడుగాను గువ్వేసి గువ్వ

యడంగ వచ్చెనమ్మా గువ్వేసి గువ్వ

కాలిరీగ్గ దెంగెనమ్మో గువ్వేసి గువ్వ

కుంకుడు చెట్టు క్రింద గువ్వేసి గువ్వ

కుంకుడు కాయలు వేరుతుంటే గువ్వేసి గువ్వ

చెంచోడు పాడుగాను గువ్వేసి గువ్వ

యడంగ వచ్చెనమ్మా గువ్వేసి గువ్వ

కాలిరీగ్గ దెంగెనమ్మో గువ్వేసి గువ్వ
చింత చెట్టు క్రింద గువ్వేసి గువ్వ
చింతకాయలు వేరుతుంటే
చెంచోడు పాడుగాను గువ్వేసి గువ్వ
యడంగ వచ్చెనమ్మో గువ్వేసి గువ్వ
కాలిరీగ్గ దెంగెనమ్మో గువ్వేసి గువ్వ
ఉసిరి చెట్టు కింద గువ్వేసి గువ్వ
ఉసిరి కాయ వేరుతుంటే గువ్వేసి గువ్వ
చెంచోడు పాడుగాను గువ్వేసి గువ్వ
యడంగ వచ్చెనమ్మో గువ్వేసి గువ్వ
కాలిరీగ్గ దెంగెనమ్మో గువ్వేసి గువ్వ
జామ చెట్టు క్రింద గువ్వేసి గువ్వ
జామ పండు వేరుతుంటే గువ్వేసి గువ్వ
చెంచోడు పాడుగాను గువ్వేసి గువ్వ
యడంగ వచ్చెనమ్మో గువ్వేసి గువ్వ
కాలిరీగ్గ దెంగెనమ్మో గువ్వేసి గువ్వ
కంది చెట్టు క్రింద గువ్వేసి గువ్వ
కంది కాయలు వేరుతుంటే గువ్వేసి గువ్వ
చెంచోడు పాడుగాను గువ్వేసి గువ్వ
యడంగ వచ్చెనమ్మో గువ్వేసి గువ్వ
కాలిరీగ్గ దెంగెనమ్మో గువ్వేసి గువ్వ
నిమ్మ చెట్టు క్రింద గువ్వేసి గువ్వ
నిమ్మ పండు వేరుతుంటే గువ్వేసి గువ్వ
చెంచోడు పాడుగాను గువ్వేసి గువ్వ
యడంగ వచ్చెనమ్మో గువ్వేసి గువ్వ
కాలిరీగ్గ దెంగెనమ్మో గువ్వేసి గువ్వ”[118]

అడవులలో నివసించే చెంచులకు అడవులలో లభించే ఫలాలే జీవనాధారం. వీరు అడవులలో దొరికే కుంకుడు, బంక, తేనె, చింతపండు, ఉసిరి మరియు అడవి గడ్డలు మొదలైన వాటి మీద ఆధారపడి జీవిస్తుంటారు.

పై పాటలో ఒక చెంచు స్త్రీ జాజికాయ, చింత పండు, కుంకుడు,ఉసిరి, జామ, కంది, నిమ్మ మొదలగునవి కాయలను తెంచుతుంటే, ఆమెను తన భర్త కాలు విరిగేటట్లు కొడతాడు. ఆమె ఆ బాధలను తట్టుకోలేక తన ఆవేదనను చెప్పుకుంటూ పై పాటను పాడుతుంది.

“మదనా సుందారా... మదనాసుందరా...
నీలాడ నీబిడ్డ నీలాడలేదా మదనా సుందారా
మదనా సుందారా... మదనాసుందరా...
నీలాడ నీబిడ్డ నీలాడలేదా మదనా సుందారా....
అదుగదుగో తల్లిదండ్రులు
అదుగో తల్లిదండ్రులు
మదనా సుందారా మదనా సుందారా
నీలాడ నీబిడ్డ నీలాడలేదా మదనా సుందారా....
అదిగదుగో యంత్రాలు
అదిగో కారులు
మదనా సుందారా మదనా సుందారా
నీలాడ నీబిడ్డ నీలాడలేదా మదనా సుందారా....
అదిగదిగో బావలు
అదిగో మరదళ్ళు
మదనా సుందారా మదనా సుందారా
నీలాడ నీబిడ్డ నీలాడలేదా మదనా సుందారా....
అదిగదిగో డాక్టర్లు
అదిగో నరుసులు

మదనా సుందారా మదనా సుందారా

నీలాడ నీబిడ్డ నీలాడలేదా మదనా సుందారా....''[119]

నల్లమల అడవులలో నివసించే చెంచులకు ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు మెరుగైన వైద్యం అందదు. అంతేకాక వీళ్ళు అటవీ సంపాదన మీద ఆధారపడి ఎక్కువుగా జీవిస్తారు, అప్పుడు వీళ్ళు అటవీ ఫలాలకు అడవులకు వెళ్ళినప్పుడు క్రూర జంతువులు వీళ్ళ మీద దాడి చేస్తాయి. అప్పుడు వీళ్ళు అడవుల నుండి వైద్యం చేయించుకోవడానికి నగర ప్రాంతానికి రావటానికి రవాణా సౌకర్యం ఉండక పోవడం వల్ల మరణించే అవకాశాలు ఎక్కువగా వుంటాయి.

చెంచోడా... చెంచోడా...

చెంచోడా... చెంచోడా...

నీవు కొట్టే తప్పెట దరువులతో

నీవు కొట్టే తప్పెట దరువులతో

నా మనసు నీపై కలిగింది

చెంచోడా.... చెంచోడా....

బుడ్డ గోసి పెట్టి

బుడ్డ గోసి పెట్టి

చెట్టు ఎక్కి... నా కోసం తేనె తీసితివి

చెట్టు ఎక్కి... నా కోసం తేనె తీసితివి

చెంచోడా.... చెంచోడా....

ఎర్రటి ఎండలో...

ఎర్రటి ఎండలో...

మన పిల్లల కోసం ఉడుములు పట్టితివి

చెంచోడా.... చెంచోడా....

కొండలు కోనలు తిరిగి తిరిగి వచ్చి

కొండలు కోనలు తిరిగి తిరిగి వచ్చి
గొడ్డలి చిప్పను భుజాన పెట్టి
నల్లమల అడవులలో నీవు పోయితివి
చెంచోడా.... చెంచోడా....
ఆకు అలమలను చూచి
ఆకు అలమలను చూచి
సుగంద గడ్డలు నీవు తొవ్వితివి
చెంచోడా.... చెంచోడా....
పచ్చ పచ్చని చెట్లు
పచ్చ పచ్చని చెట్లు
దేవదారి ఆకులు నీవు తిని
చెంచోడా.... చెంచోడా....
చెంచోడా.... చెంచోడా....''[120]

మైదాన ప్రాంతానికి దూరంగా నల్లమల అడవులలో నివసించే చెంచులు అటవీ సంపద అయిన బంక, కుంకుడు, చింతపండు, తేనె, ఉసిరి, సుగంద గడ్డలు మొదలైన వాటి మీద ఆధారపడి ఎక్కువగా జీవిస్తుంటారు. అయితే చెంచోళ్ళు అడవి గడ్డలకు గాని, సుగంద పాల గడ్డలకు గాని, కుంకుడు, చింతపండు అడవులకు వెళ్ళినప్పుడు వారు ఆ గడ్డలను గడ్డపారతో తొవ్వుతున్నప్పుడు వారికి అలసట రాకుండా ఉండడానికి పైన పేర్కొన్న పాట పాడుకుంటూ పని చేస్తుంటారు. ఇలాంటి పాటలు పాడుకుంటూ చెంచులు పనులు చేస్తుంటారు.

''చెట్లల వున్న చెంచులు.... నమ్ముకుంటే ప్రాణ మిద్దురు
చెట్లల వున్న చెంచులు...నమ్ముకుంటే దైవ మిద్దురు
కొండలో కోనలో కుహూ...కుహూ మని కోయిలమ్మా పాట పాడరే
చీ అని పాట పాడరే...

పచ్చ పచ్చని చెట్లు పువ్వు రాలినట్లు చెంచు తల్లి మనసు కరాగనే
తేనె నలికినట్లు అలకనే
శ్రీశైల మల్లయ్య శిఖరాన వెలసిన నమ్ముకుంటే
దైవమయేను ॥2॥
మన చెంచు లందరికి ఆనందము ॥2॥
మన అక్కలందరికి ఆనందము
మన తమ్ములందరికి ఆనందము
మన బిడ్డలందరికి ఆనందము
వస్తుంటే పోతుంటే శ్రీశైల మల్లయ్య శిఖరాన వెలసిన
నమ్ముకున్న దైవమాయెను
కొండలో కోనలో కుహు....కుహు మని కోయిలమ్మ పాట పాడరే...,చీ అని
పాట పాడరే
పచ్చ పచ్చని చెట్లు పువ్వురాలినట్లు చెంచు తల్లి మనసు కరగనే
తేనె నలికినట్లు అలకనే
అంబు దబ్బాల తోటి పోరాటమైన చేసిరే ॥2॥
చెట్లల వున్న చెంచులు...నమ్ముకుంటే ప్రాణ మిద్దురు
చెట్లల వున్న చెంచులు...నమ్ముకుంటే ప్రాణ మిద్దురు
కొండలో కోనలో కుహు....కుహు మని కోయిలమ్మ పాట పాడరే...,చీ అని
పాట పాడరే
పచ్చ పచ్చని చెట్లు పువ్వురాలినట్లు చెంచు తల్లి మనసు కరగనే
తేనె నలికినట్లు అలకనే...”[121]

నల్లమల అడవులలో నివసించే చెంచులు కోకిల లాగ పాటలు పాడుకుంటూ వుంటారు. అంతేకాక వీళ్ళు కొండలో కోనలో తిరుగునప్పుడు గాలి ధ్వనులను ప్రకృతిని అనుసరిస్తూ పాట పాడుతారు. చెంచులు ఎక్కువగా అడవుల్లో వుండడానికి

ఇష్టపడుతారు. మైదాన ప్రాంతానికి రావటానికి ఇష్టపడరు. ఎందుకంటే చెంచులు ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రకృతిలో మమేకమై వుంటారు. పైన పేర్కొన్న పాట ఎక్కడైనా పని చేస్తున్నప్పుడు పాడుతారు.

"ఒక్కొక్క తాపో రెండొక్క తాపో తిమ్మెదో
రెండొక్క తాపో మూడొక్క తపో తిమ్మెదో
మూడొక్క తపో నాలుగొక్క తాపో తిమ్మెదో
నాలుగొక్క తాపో అయిదొక్క తాపో తిమ్మెదో
అయిదొక్క తాపో ఆరొక్క తాపో తిమ్మెదో
ఆరొక్క తాపో ఏడొక్క తాపో తిమ్మెదో
ఏడొక్క తాపో ఎనిమిదొక్క తాపో తిమ్మెదో
ఎనిమిదొక్క తాపో తొమ్మిదొక్క తాపో తిమ్మెదో
తొమ్మిదొక్క తాపో పదొక్క తాపో తిమ్మెదో"[122]

పూర్వ కాలంలో ఈ నల్లమల అటవీ ప్రాంతంలోని చెంచులు అందరూ శ్రీశైలానికి అన్ని దిక్కుల్లో నివసిస్తూ ఉండేవారు. నేటికీ నివసిస్తున్నారు. ఈ శ్రీశైల దేవస్థానంలో ప్రధాన ఆలయానికి చుట్టూ ఉన్న చిన్న చిన్న దేవాలయాలను కాపాడుతూ, దేవతలకు పూజలు చేస్తూ నల్లమల అడవులలో దొరికే వివిధ రకాలైన చెంచు గడ్డలను తింటూ జీవిస్తున్నారు.

ఈ చెంచులు శ్రీశైలం యాత్రికులకు దారి తెలియని వాళ్ళకు దారి చూపుతూ, దారిలో నడవలేని వారికి శ్రీశైలం దగ్గరగా ఉందని తెలుపుతూ పైన పేర్కొన్న పాట పాడుతూ పూర్తిగా నడవలేని వారిని మోసుకొని పోయేటప్పుడు అలసట, బరువు మరిచిపోయే విధంగా పై పాటను పాడుకుంటూ తీసుకొని వెళతారు.

4.4.4 హాస్యపు పాటలు:

"మాయమ్మ మా అయ్యా ఇచ్‌నారయ్యో
చాటాది గింజల్లో గుక్కాటి పడితా

మా యన్న మా వదినా ఇచ్చిన కోకో

ఇది కోక కాదమ్మా మసి గుడ్డమ్మో

మాయమ్మ మా అయ్యా చాటో

ఇది చాట కాదయ్యా పాచ్చాటో

మా యన్నా మా వదినా ఇచ్చిన మ్యాకో

ఏందమ్మో ఈ మేక మేత మోయదో

ఏనాడు ఈ మేక మేత మేయదో

ఒక్కడే అన్న చిన్నక్కక్కిచ్చే

చింపిలి కోకమ్మా ఎట్టా కట్టనే

ఒక్కడే అన్నేన్నడూ రాడో

ఏం చేద్దూ చెల్లెమ్మా ఏరడ్డమాయే

ఏటికే ప్యడనో తీగడ్డమ్మా

ఏట్లేని చాపాలం ఈద్రావ్నా.''[123]

పెళ్ళి అయిన తర్వాత చెంచు యువతి తన పుట్టింటి నుండి తెచ్చిన కోక(చీర)ను తన భర్తకు చూపిస్తే అది 'మసిగుడ్డ' అని హేళన చేస్తాడు. కొత్త చాటను చూపిస్తే అది 'పాత చాట' అని అంటాడు. చెంచు యువతికి ఆమె అన్న, వదిన ఇచ్చిన మేకను చూపిస్తే ఆ మేక మేత మేయని మేక అని అవహేళన చేస్తాడు. ఆ చెంచు యువతికి ఒక్కగాను ఒక్క అన్న ఇంటికి ఎన్నడు వస్తాడో అని చెల్లెలు ఎదురు చూస్తూ ఉంటుంది. ఏరు అడ్డం ఉండటం వల్ల రాలేకపోయానని అన్న చెబుతాడు.

''మేక పిల్ల అమ్మినాడో

పట్టామంచం చేపించినాడో

పందిపిల్ల అమ్మినాడో

పట్టామంచం చేపించినాడో

వాడుకులకు, వీడు కులకు నా రాజా
పట్టె మంచం విరిగపోయే ఈ రోజు
కోడిపిల్ల అమ్మినాడో
కొత్త చీర తెచ్చినాడో
కోడిపిల్ల అమ్మినాడో
కొత్త చీర తెచ్చినాడో
ఒక్కరోజు కట్టగానే నా రాజా
మాసిపోయి మూలపడే ఈ రోజు
నల్లపొర వన్నెగాడు
కోర కోర మీసగాడు
నల్లపొర వన్నెగాడు
కోర కోర మీసగాడు
నీ కోర మీసం చూసి నా రాజా
ఉండదేరా నాది మనసు ఈ రోజు
బింది మీది బింది పెట్టి
బింది కింది బారినాటి
ఎలరాజా వస్తానాని నా రాజా
ఎలా చూసి ఉండనమ్మ ఈ రోజు
ఎఱ్రపోడు వన్నెగాడు
మోకాలు వరకు మొగ్గల పంచె కట్టినోడు
ఎఱ్రపోడు వన్నెగాడు
మోకాలు వరకు మొగ్గల పంచె కట్టినోడు
మొగ్గల పంచె చెంగు చూసి నా రాజా
ఉండదేరా నాది మనసు ఈ రోజు” [124]

పెళ్ళి అయిన చెంచు యువకుడు మేక పిల్లను అమ్మి వచ్చిన డబ్బుతో తన భార్య కోసం పట్టె మంచం చేయిస్తాడు. ఆ మంచం మీద వాడు, వీడు వచ్చి కూర్చుంటే వున్న మంచం కాస్తా విరిగిపోతుంది. అంతేకాక కోడిపిల్లను అమ్మి వచ్చిన డబ్బుతో భార్యకోసం కొత్త చీర తెస్తాడు. ఆ చీర ఒక్కరోజు కట్టగానే అది కాస్తా చినిగిపోతుంది. ఇలా రకరకాల వస్తువులను అమ్మి కొత్త వస్తువులను తీసుకొని వస్తుంటే, భార్య వ్యతిరేకిస్తుంది. మరల భార్య, భర్తకు కోపం వచ్చిందని తెలుసుకొని బుజ్జగిస్తుంది. అంతేకాక ఈమె వ్యంగ్యంగా ఎత్తిపొడుస్తుంది.

గురు గింజ గురు మల్లెలూ...
గురు గింజ గురు మల్లెలూ...
చింత చెట్లు క్రింద నా చిన్న లింగి ॥గురు గింజ॥
నా చిన్న లింగిని ఇంకెవరికి ఇస్తానో ॥గురు గింజ॥
మాలోని కిస్తను పోతావ బిడ్డ ॥గురు గింజ॥
మాలోని కూలి పనులు నేను చెయ్యలేను ॥గురు గింజ॥
హనుమయ్య కిస్తను పోతావ బిడ్డా ॥గురు గింజ॥
హనుమయ్య చాకిరి నేను చెయ్యలేను తల్లీ ॥గురు గింజ॥
మాదిగోని కిస్త పోతావ బిడ్డా ॥గురు గింజ॥
మాదిగోని తోలు నేనొల్లలేను తల్లీ ॥గురు గింజ॥
చాకలోని కిస్తను పోతావ బిడ్డా ॥గురు గింజ॥
చాకలోని చాకిరి నేను చెయ్యలేను తల్లీ ॥గురు గింజ॥
కుమ్మరోని కిస్తను పోతావ బిడ్డా ॥గురు గింజ॥
కుమ్మరోని కుండలు నేను కొట్టలేను తల్లీ ॥గురు గింజ॥
గొల్లోని కిస్తను పోతావ బిడ్డా ॥గురు గింజ॥
గొల్లోని గొర్రెలు నేను కాయలేను తల్లీ ॥గురు గింజ॥
ఉప్పరోని కిస్తను పోతావ బిడ్డా ॥గురు గింజ॥

ఉప్పరోని బావులు నే తొవ్వలేను తల్లీ ॥గురు గింజ॥

లంబాడోని కిస్తను పోతావ బిడ్డా ॥గురు గింజ॥

లంబాడోని ఆవులు నేమేపలేను తల్లీ ॥గురు గింజ॥

చెంచోని కిస్తను పోతావా బిడ్డా ॥గురు గింజ॥

చేచోనికైతే నేను పోతాను తల్లీ ॥గురు గింజ॥

చెంచోడు నీకేమి తెచ్చెను బిడ్డా ॥గురు గింజ॥

చెంచోడైతే కుందేలు,ఉడుములు,ఉడతలు,

తాబేలు,ఇరగలు తెస్తాడు తల్లీ ॥గురు గింజ॥

చెంచోడైతే 'కన్న గుల్ల తేనె'' తెచ్చి పెడతాడే తల్లి ॥గురు గింజ॥

సారాయి తాగితే కొడతేడే బిడ్డా ॥గురు గింజ॥

సారాయి తాగైనా నన్ను సాకుతాడు తల్లీ ॥గురు గింజ॥...''[125]

ఈ పాటలో ప్రధానంగా 'చెంచు తల్లి తన కూతురికి ఇతర కులాల వారితో పెళ్ళి చేసుకోమని వారి పేర్లను ప్రస్తావిస్తే ఆ చెంచు యువతి మనసులో వున్న మాట తన తల్లితో చెబుతుంది. తాను చెంచు యువకుణ్ణి పెళ్ళి చేసుకుంటాననీ, తనకు అన్ని విధాల సుఖ సంతోష, కష్ట కాలాల్లో అయినా చెంచు యువకుడే కాపాడుతాడనీ, తన తల్లికి చెప్పి పెళ్ళి చేసుకుంటుంది. ఈ విధంగా ఈ చెంచు యువతీ యువకుల ప్రేమ అంత మధురమైనదిగా మనం భావించవచ్చు.

4.4.5 తేనె పాట:

''గియ్ గియ్ గియ్ - పరి ఈగ నీవు ఎక్కడికి పోతావు పరి ఈగ

గియ్ గియ్ గియ్ - చెంచోడా నీ లోపల మీదికి పోతాను చెంచోడా

ఏప్‌ల తేనె తెచ్చి నా పిల్లలన్ని బతికించుకుంటాను చెంచోడా

గియ్ గియ్ గియ్ - తోందీగ ఈగ నీవు ఎక్కడికి పోతావు తోందీగ

గియ్ గియ్ గియ్ - చెంచోడా నేను కుంకుళ మీదకి పోతాను చెంచోడా

కుంకుళ్ళ తేనె తెచ్చి నా పిల్లలన్ని బతికించుకుంటాను చెంచోడా

గియ్ గియ్ గియ్ - జున్నీగ నీవు ఎక్కడికి పోతావు జున్నీగా

గియ్ గియ్ గియ్ - చెంచోడా నేను సెర్లకి పోతాను చెంచోడా

సెరి తేనె తెచ్చి నా పిల్లలన్ని బతికించుకుంటాను చెంచోడా

గియ్ గియ్ గియ్ - మొసరీగ నీవు ఎక్కడికి పోతావు మొసరీగ

గియ్ గియ్ గియ్ - చెంచోడా నేను గుమ్మడ్ల మీదకి పోతాను చెంచోడా

గుమ్మడి తేనె తెచ్చి నా పిల్లలన్ని బతికించుకుంటాను - చెంచోడా

గియ్ గియ్ గియ్ - కన్ను గుల్లీగ నీవు ఎక్కడికి పోతావు కన్నుగుల్లీగ

గియ్ గియ్ గియ్ - చెంచోడా నేను పాలుట్ల మీదకి పోతాను చెంచోడా

పాలుట్ల తేనె తెచ్చి నా పిల్లలని బతికించుకుంటాను చెంచోడా"[126]

నల్లమల అడవులలో నివసించే ప్రతి చెంచు గూడెం తేనె మీద ఆధారపడి జీవిసుటారు. ఈ తేనె చెంచులకు ముఖ్యమైన జీవన ఆధారం. ఈ చెంచులు తేనెను సేకరించే తేనెటీగలు ఐదు రకాలు ఉంటాయి. వీళ్ళు ఐదు రకాల తేనెటీగల నుండి తేనెను సేకరిస్తారు. తేనె టీగలు ప్రధానంగా ఒకటి పరి ఈగ, రెండు తొందీ ఈగ, మూడు జున్ను ఈగ, నాలుగు మొసరి ఈగ, ఐదు కన్ను గుల్ల ఈగ. ఈ ఐదు తేనెటీగల నుండి వీళ్ళు తేనెను సేకరిస్తారు.

పై పాటలో తేనె టీగ, చెంచోడు ఇద్దరు కలిసి పాట పాడుకుంటూ తమ భావాలను తెలియజేసుకుంటారు.

4.4.6 వ్యవసాయ సంబంధిత పాట:

కొ్రచేను కెయ్యాపేతే - జెజె రామ

చేతున్నీ బొబ్బలొచ్చా - జెజె రామ

కన్నతల్లీ కండ్లుపోనూ -జెజె రామ

ఈడ్కానింట్కిచ్చా -జెజె రామ

ఇప్పడన్న మాటేం మాటా -జెజె రామ

నిన్ కాద్ నీల్ప్ దోరో -జెజె రామ
నా వొల్లన్ నీనన్కుంటుండా -జెజె రామ
సద్ద చేసూ కెయ్యాపేతే -జెజె రామ
నడ్ముమలన్నీ నొఫ్లచ్చా -జెజె రామ
కన్నతండ్రికి నడుమిర్గ -జెజె రామ
ఈడ్కా నింట్కిచ్చా -జెజె రామ
జోడ్కానింట్కిచ్చా -జెజె రామ
ఇప్పడన్న మాటేం మాటా -జెజె రామ
నిన్ కాద్ నీల్ప్ దోరో -జెజె రామ
నా వొల్లన్ నీనన్కుంటుండా -జెజె రామ
జొన్నచేన్ కెయ్యాపేతే -జెజె రామ
కాళ్ళనీ మంటపిట్లా -జెజె రామ
కన్నోలకు కాల్లిర్గ -జెజె రామ
ఈడ్కానింట్కిచ్చా -జెజె రామ
జోడ్కానింట్కిచ్చా -జెజె రామ
ఇప్పడన్న మాటేం మాటా -జెజె రామ
నిన్ కాద్ నీల్ప్ దోరో -జెజె రామ
నా వొల్లన్ నీనన్కుంటుండా -జెజె రామ...''[127]

నల్లమల అడవులలో స్వేచ్ఛగా జీవించే ఒక చెంచు ఆడపడుచును, మైదాన ప్రాంతంలో వుండే వారి బంధువులకు అమ్మాయిని ఇచ్చి పెళ్ళి చేస్తారు. ఆ అమ్మాయికి అడవులలో చెట్లు ఎక్కడం, గడ్డలు త్రవ్వడం, తేనెలు తీయడం, పండ్లు కోయటం మొదలగు పనులు చేయడం అలవాటు తప్ప, వేరే వ్యవసాయ కూలీ పనులు ఏమీ చెయ్యడం రాదు. అప్పుడు ఆ చెంచు అమ్మాయి పెళ్ళి అయిన తర్వాత పొలం పనికి పోతుంది. అప్పుడు తన తల్లిదండ్రులను అడ్డం పెట్టుకొని పొలం రైతును తిడుతుంది.

పొలం రైతు ఆ అమ్మాయి వద్దకు వచ్చి 'ఇప్పుడన్న మాట ఏమిటి అని అంటాడు? దానికి ఆ అమ్మాయి 'నిన్ను కాదు దొరా! నా తల్లిదండ్రులను అన్నాను దొరా! అని మరల ఆ పొలం రైతునే తిడుతుంది. నన్ను ఈడుకాని ఇంటికి ఇచ్చినారు, తేనె తీసేవారికిచ్చి ఉంటే బాగుండేది' అని వాపోతుంది. ఇప్పుడు నేను ఎటువంటి పనులు చేయడం వలన నా చేతులు బొబ్బలు ఎక్కుతున్నాయి, నడుం నొప్పులు వస్తున్నాయి అని తన భర్తను కూడా తిట్టుకుంటూ ఆ పంట మొత్తం కోస్తుంది.

4.4.7 కుటుంబ సంబంధమైన పాట:

పొద్దునే పోవాలి పల్లెలకు
పరుగుతో పోవాలి పల్లెలకు
ఎగిరే ఓ చెంచితా
ఈ పార అడవిలో
నిలువవే ఓ చించితా
లక్క మేడలిస్తా మీ చెంచువారికి ॥2॥
గడ్డి గుడిసెలుండే మా చెంచువారికి ॥2॥
లక్కమేడలబ్బున స్వామి
గోడుగోడున చీకటి
ఎగిరే ఓ చెంచితా
సన్న బియ్యమిస్తా మీ చెంచువారికి ॥2॥
రాగి బియ్యం తినే మా చెంచువారికి ॥2॥
సన్నబియ్యం అబ్బునా స్వామి
గోడుగోడున చీకటి
ఎగిరే ఓ చెంచితా
ఈ పార అడవిలో
నిలువవే ఓ చెంచితా

సార పప్పు ఇస్తా మీ చెంచువారికి ॥2॥
బీరాకు తినేటి మా చెంచు వారికి ॥2॥
సారపప్పు అబ్బున స్వామి
గోడుగోడున చీకటి
ఎగిరే ఓ చెంచితా
ఈ పార అడవిలో
నిలువవే ఓ చెంచితా
మామిడి పండ్లు ఇస్తా మీ చెంచు వారికి ॥2॥
జాజిపండ్లు తినే మా చెంచు వారికి ॥2॥
మామిడి పండ్లు అబ్బునా స్వామి
గోడు గోడున చీకటి
ఎగిరే ఓ చెంచితా
ఈ పార అడవిలో
నిలువవే ఓ చెంచితా
రాకీ పండ్లు ఇస్తా మీ చెంచువారికి ॥2॥
నెక్కర కాయలు తినే మా చెంచు వారికి ॥2॥
రాకీ పండ్లు అబ్బునా స్వామి
గోడు గోడున చీకటి
ఎగిరే ఓ చెంచితా
ఈ పార అడవిలో
నిలువవే ఓ చెంచితా”[128]

నల్లమల అడవులలో నివసించే చెంచులు, అడవులలో దొరికే వెలక్కాయ, నాగజెముడు, జానకాయ, చెంచుగడ్డలు మొదలైన వాటిని అప్పుడప్పుడు ఆహారంగా తింటారు. అంతేకాక వీళ్ళు ఏదైనా పనులకు వెళ్ళినప్పుడు మైదాన ప్రాంతలలో దొరకే

ఆహారాలు తినరు. వీళ్ళు చెంచు గూడెంలో జొన్న అన్నం, రాగి అన్నం, తేనె, జొన్న రొట్టెలను తింటారు.

పై పాటలో 'చెంచులు పనులకు వెళ్ళినప్పుడు సోనామసూరి బియ్యంటాంటి అన్నం తినరు. వీళ్ళు తమ గూడెంటో అలవాటు అయిన తిండినే తింటారు.

4.4.8 ప్రేమ పాట:

"నీ నోర్ చీస్తే మన్స్‌పడ్డా పిల్లాద్యాన దానాలపైరున్నది
దాన దానాల పైరున్న పిల్లా నాకాడ చీట్లా మందుంది
నీ ముక్ చీస్తే మన్స్‌పడ్డా పిల్లాద్యాన దానాలపైరున్నది
దాన దానాల పైరున్న పిల్లా నాకాడ చీట్లా మందుంది
నీ కండ్ల్ చీస్తే మనసైంద్ పిల్లాద్యాన దానాలపైరున్నది
దాన దానాల పైరున్న పిల్లా నాకాడ చీట్లా మందుంది
నీ చేతుల్ చీస్తే మనసైంద్ పిల్లాద్యాన దానాలపైరున్నది
దాన దానాల పైరున్న పిల్లా నాకాడ చీట్లా మందుంది
నీ కాల్లు చీస్తే మన్సయ్యే పిల్లాద్యాన దానాలపైరున్నది
దాన దానాల పైరున్న పిల్లా నాకాడ చీట్లా మందుంది."[129]

నల్లమల అడవులలో నివసించే చెంచులకు ఎలాంటి ఆస్తీపాస్తులు ఉండవు. అందరూ సమానంగా ఉంటారు. తేనె పెట్టిన చెంచు యువతి యువకులకు ఎంతో ఇష్టం. ఈ తేనె ఒకరిని మరొకరు వశపరుచుకోవడానికి మందుగా వాడుతారు. ఈ కన్నగల్ల తేనె తనకు (చెంచు యువకుడు) ఇష్టమైన చెంచు యువతిని ఇచ్చిన వారు ఎంతో ప్రేమగా తిని అతనితో పాటు ఆమె వెంట వస్తుందని చెంచుట నమ్మకం. ఈ కన్న గల్ల తేనె దొరకటం చాలా కష్టం. ఈ కన్న గుల్ల తేనె కోసం చెంచు యువకులు అడవుల్లోకెళ్ళుతారు.

4.4.9 పెళ్ళి పాటలు:

మేకల్లా మేకలిస్తా ఆవుల్లా ఆవులిస్తా
వాకిలి తీయ్ చెల్లెలా త్రాసులుండయ్

మేకల్లా మేకలిస్తా ఆవుల్లా ఆవులిస్తా
వాకిలి తీయ్ చెల్లెలా త్రాసులుండయ్
గొర్రెల్లా గొర్రెలిస్తా బర్రెల్లా బర్రెలిస్తా
వాకిలి తీయ్ చెల్లెలా త్రాసులుండయ్
గొర్రెల్లా గొర్రెలిస్తా బర్రెల్లా బర్రెలిస్తా
వాకిలి తీయ్ చెల్లెలా త్రాసులుండయ్
కోకల్లా కోకలిస్తా రైకల్లా రైకలిస్తా
వాకిలి తీయ్ మరదలా త్రాసులుండయ్
వాకిలి తీయ్ వదినగారు త్రాసులుండయ్
కమ్మల్లా కమ్మలిస్తా పుల్లాల పుల్లాస్తా
వాకిలి తీయ్ మరదలా త్రాసులుండయ్
కమ్మల్లా కమ్మలొద్దు పుల్లాల పుల్లాలొద్దు
వాకిలి తీయ్ వదినగారు త్రాసులుండయ్
తోటల్లా తోటలిస్తా బావుల్లా బావులిస్తా
వాకిలి తీయ్ చెల్లెలా త్రాసులుండయ్
తోటల్లా తోటలిస్తే బావుల్లా బావులిస్తే
వాకిలి తీస్తా చిన్న అన్నగారు త్రాసులు ఉన్నావా
కోటల్లా కోటలిస్తా కోటలోన మంచమిస్తే
వాకిలి తీస్తా చిన్నన్నగారు త్రాసులు ఉన్నవా.''[130]

కొత్తగా పెండ్లి అయిన చెంచు నవ వధూవరులకు వారి సాంప్రదాయం ప్రకారం పెండ్లి కొడుకు, తన భార్యను ఇంటికి తీసుకొని వచ్చినప్పుడు, వారిరువురిని ఇంటి వాకిలి వద్ద, పెళ్ళి కొడుకు చెల్లెలు లేదా అక్క లోపలికి రానివ్వకుండా వాకిలి వద్దే ఆపేస్తారు. అప్పుడు పెళ్ళి కొడుకు తమ చెల్లెలు లేదా అక్కకు మేక, బర్రె, ఆవు, గొర్రె మొదలగున వస్తువులు కానుకగా ఇవ్వాలి. లేని పక్షంలో లోనికి రానివ్వరు. పెండ్లి

కొడుకు, పెళ్ళి కూతురు, పెండ్లి కుమారుని ఇంటి వాకిలి దగ్గర ఇలాంటి పాట ఇప్పటికీ పాడుతారు.

"పూసిన తంగేళ్ళు పుట్టింటికి నీవు పోతే
కుంకుమ పంపరా మామ గారు
పూసిన తంగేళ్ళు పుట్టింటికి నీవు పోతే
పసుపు పంపరా మామగారు
పూసిన తంగేళ్ళు పుట్టింటికి నీవు పోతే
కోకలు పంపరా మామగారు
పూసిన తంగేళ్ళు పుట్టింటికి నీవు పోతే
రైకలు పంపరా మామగారు
పూసిన తంగేళ్ళు పుట్టింటికి నీవు పోతే
కమ్మలు పంపరా మామగారు
పూసిన తంగేళ్ళు పుట్టింటికి నీవు పోతే
గాజులు పంపరా మామగారు
పూసిన తంగేళ్ళు పుట్టింటికి నీవు పోతే
కుండలు పంపరా మామగారు
పూసిన తంగేళ్ళు పుట్టింటికి నీవు పోతే
డబ్బులు పంపరా మామగారు
పూసిన తంగేళ్ళు పుట్టింటికి నీవు పోతే
పట్టా మంచం పంపరా మామగారు
పూసిన తంగేళ్ళు పుట్టింటికి నీవు పోతే
కాళ్ళ గజ్జెలు పంపరా మామగారు
పూసిన తంగేళ్ళు పుట్టింటికి నీవు పోతే
వంట కుండలు పంపరా మామగారు."[131]

తంగేడు పువ్వు పూసిందంటే చెంచులు బాగా ఆనందపడతారు. ఎందుకంటే అప్పుడే అన్ని పంటలు ఇంటికి వచ్చి వుంటాయి. కొత్తగా పెళ్ళి అయిన చెంచు యువతినిఅత్తవారింటికి పంపేటప్పుడు తల్లిదండ్రులు ఆమెకు 'కుంకుమ, పసుపు, చీరలు, రైకలు, గాజులు, డబ్బులు, మట్టి కుండలు, గజ్జెలు, మంచాలు మొదలగునవి ఇచ్చి పంపుతారు. ఈ సంప్రదాయం పూర్వకాలంలో ఉండేది. నేడు ఈ సాంప్రదాయంచెంచుల్లో లేదు. అయితే ఆ చెంచు యువతి తల్లిదండ్రులు ఇచ్చిన సామాగ్రిని తీసుకొని తాము ఉండే గూడేలకు వెళతారు.

"మల్లయ్య పెండ్లాకు ఏం కర్చంటా
ఏమన్నాట్లాడి గుబ్బియ్యలాడి
మల్లయ్య పెండ్లాకు పస్పు కుంక్మ
ఏమన్నాట్లాడి గుబ్బియ్యలాడి
మల్లయ్య పెండ్లాకు గుడ్డల కర్చంటా
ఏమన్నాట్లాడి గుబ్బియ్యలాడి
మల్లయ్య పెండ్లాకు బియ్యం కర్చంటా
ఏమన్నాట్లాడి గుబ్బియ్యలాడి
మల్లయ్య పెండ్లాకు సారా కర్చంటా
ఏమన్నాట్లాడి గుబ్బియ్యలాడి
మల్లయ్య పెండ్లాకు బెల్లం కర్చంటా
ఏమన్నాట్లాడి గుబ్బియ్యలాడి
మల్లయ్య పెండ్లాకు తాళి కర్చంటా
ఏమన్నాట్లాడి గుబ్బియ్యలాడి
మల్లయ్య పెండ్లాకు మామ కర్చంటా
ఏమన్నాట్లాడి గుబ్బియ్యలాడి..."[132]

నల్లమల అడవులలో నివసించే చెంచులు శ్రీశైలం మల్లికార్జున స్వామిని తమ అల్లుడుగా భావిస్తారు. భ్రమరాంబ దేవిని చెంచుల ఆడపడుచు అని చెంచులు

భావిస్తారు. శ్రీశైల మల్లికార్జున స్వామికి చెంచుల ఆడపడుచు అయిన భ్రమరాంబ దేవిని ఇచ్చి పెళ్ళి చేసేటప్పుడు పసుపు, కుంకుమ తప్పని సరిగా ఉండాలి. అంతేకాకుండా ఆ పెళ్ళికి వెదురు బియ్యం తేనె, బెల్లం, పాయసం, ఇప్పసారా, తాళి బొట్టు కూడా తప్పని సరిగా ఉండాలి. ఈ విధంగా చెంచుల సాంప్రదాయం ప్రకారం శ్రీశైల మల్లికార్జున పెళ్ళి చేస్తారు.

"పాడురా శివశంకు ఉయ్యాలో
పాట పాడురా శివశంకు ఉయ్యాలో
పాలు గిన్నెలోను ఉయ్యాలో
పాలారబోసెను ఉయ్యాలో
తాగురా శివశంకు ఉయ్యాలో ॥2॥
తూర్పున ఓ కొడుకు ఉయ్యాలో
తమ్ములాడుతున్న ఉయ్యాలో
పడమర నా కొడుకు ఉయ్యాలో
పరండ నా కొడుకు ఉయ్యాలో
ఉత్తరాన నా కొడుకు ఉయ్యాలో
ఊయలూగుతుండ ఉయ్యాలో
పక్కనే పందిరులు ఉయ్యాలో
ఎక్కనే గుర్రములు ఉయ్యాలో
పక్కనే ఉన్నారా ఉయ్యాలో
పాడురా శివశంకు ఉయ్యాలో
పాట పాడురా శివశంకు ఉయ్యాలో
పల్లెలో పండగలు ఉయ్యాలో
జరుగుతున్నాయి తమ్ముడా ఉయ్యాలో
ఏమి జరుగుతున్నాయక్కా ఉయ్యాలో

చూడవచ్చానక్క ఉయ్యాలో
వాకిళ్ళు ఊడిచేసి ఉయ్యాలో
నా బిడ్డ మైసమ్మ ఉయ్యాలో
తమ్ముడా శివశంకు ఉయ్యాలో
నిలువరా తమ్ముడా ఉయ్యాలో
నిలుచున్న అక్కయ్య ఉయ్యాలో
తూర్పున మంచాన ఉయ్యాలో
కూర్చోర తమ్ముడా ఉయ్యాలో
పడమర మంచాన ఉయ్యాలో
పండుకోర తమ్ముడా ఉయ్యాలో
తూర్పున మంచాన ఉయ్యాలో
నల్లులు తోడక్క ఉయ్యాలో
పడమర మంచాన ఉయ్యాలో
ఈగలు తౌడక్క ఉయ్యాలో
మీ బావ పరుపు మీద ఉయ్యాలో
పండుకోర తమ్ముడా ఉయ్యాలో
నా బిడ్డ ఈరమ్మ ఉయ్యాలో
నీకు మేనమామయ్య ఉయ్యాలో
మేనమామొచ్చాడు ఉయ్యాలో
పరుపులే వెయ్యమ్మ ఉయ్యాలో
పరుపులే వెయ్యమ్మ ఉయ్యాలో
నా బిడ్డ ఈరమ్మ ఉయ్యాలో
ఈరమ్మ పోయింది ఉయ్యాలో
పరుపులే వేస్తుంది ఉయ్యాలో

శివశంకు పొయ్యిండు ఉయ్యాలో
కొంగులే పట్టిండు ఉయ్యాలో
కొంగలే పుట్టిండు ఉయ్యాలో
పులులనే గుంజుండు ఉయ్యాలో
ఈరమ్మ అన్నాది ఉయ్యాలో
మళ్ళొస్తా మేనమామ ఉయ్యాలో
శవిశంకు విడుచుండు ఉయ్యాలో
కొంగులే విడుచుండు ఉయ్యాలో
ఇంటిలోకి వచ్చింది ఉయ్యాలో
ఏడుస్తూనే వుందిలే ఉయ్యాలో
ఎందుకే ఈరమ్మ ఉయ్యాలో
ఏడుస్తూ వున్నావు ఉయ్యాలో
మనమ్మ తమ్ముడంటే ఉయ్యాలో
మనకు మేనమామంట ఉయ్యాలో
కొంగునే పట్టిండు ఉయ్యాలో
పూలనే గుంజిండు ఉయ్యాలో
అమ్మనాన్నల తోడు ఉయ్యాలో
మళ్ళోస్తా మేనమామ ఉయ్యాలో
తల్లిదండ్రుల తోడు ఉయ్యాలో
మల్లొస్తా మేనమామ ఉయ్యాలో
అన్నంగా శివశంకు ఉయ్యాలో
కొంగులే విడుచుండు ఉయ్యాలో
శివశంకు చెప్పిండు ఉయ్యాలో
మల్లెస్తా చెల్లెమ్మ ఉయ్యాలో

మా ఊరు దారిపట్టు ఉయ్యాలో
మచ్చునా చెప్పెండు ఉయ్యాలో
పోయెపు రాములు ఉయ్యాలో
మేనమామ తోడి ఉయ్యాలో
అమ్మ రాములు తోడి ఉయ్యాలో
మల్లెచ్చాడు మేనమామ ఉయ్యాలో
అంతలో శివశంకు ఉయ్యాలో
తలుపులే తీసిండు ఉయ్యాలో...''[133]

పూర్వం కాలంలో చెంచులు పురాతన పద్దతులలో పెళ్ళిళ్ళు జరిగేవి. కాని నేడు చెంచుల పెళ్ళిళ్ళు హిందు సంప్రదాయ పద్ధతి ప్రకారం జరుగుతున్నాయి. వీరు కూడా తాళి బొట్టును కట్టుతున్నారు. వీరి సంప్రదాయంలో చాలా వరకు మార్పులు వచ్చాయి. దీనికి కారణం చెంచు యువతీ యువకులు చదువు కుంటున్నారు. అందువలన వీరి పెళ్ళిళ్ళలో మార్పులు కన్పిస్తున్నాయి.

''నీవు కొండ దానివైతే చెంచుత
మడమ తిరుడున చెంచుత
మడమ తిరుడున చెంచుత
నీవు కొండ దానివైతే చెంచుత
కోపు తిరుదన చెంచుత ॥నీవు కొండ॥
చెంచుత - ఓ చెంచుత
కొండ దానివైతే చెంచుత
కోపు తిరుదన చెంచుత
కొండదానివైతే చెంచుత
కోపు తిరుదన చెంచుత
నీవు ఏ ఊరు ఏ పల్లె మగవాడ

నీవు ఎచటుండి ఇటువచ్చె కుర్రవాడా
నీవు ఏ ఊరు ఏ పల్లె మగవాడ
నీవు ఎచటుండి ఇటువచ్చె కుర్రవాడా
నీవు ఎచటుండి ఇటువచ్చె కుర్రవాడా
నీవు ఎట్టా వచ్చిన రాజపోడేయ్
నీవు ఎట్టా వచ్చిన రాజపోడేయ్
నీవు పిల్లా! ఎట్లా లొచ్చిన రాజుపోడోయ్..."[134]

చెంచులు పండగల సమయంలో ఇద్దరూ వరసైన అబ్బాయి, అమ్మాయి కలిసి పాడుతారు. అయితే అబ్బాయి, అమ్మాయి మీద ఎగతాళి చేసుకుంటూ పాట పాడితే, అమ్మాయి కూడా నీవు ఎవరు, నీ ఊరు ఏది అని ఎగతాళిగా పాట పాడుతుంది.

4.4.10 పండుగ పాట:

"అచ్చిరచ్చిరి కుర్వన
నీ నెత్తిల్లో గుమ్మడి కాయల్లాచ్చిరి
కుర్వన నీ సేవక్
అయ్యో కుర్వయ్యా సాయకుర్వయ్యా
సామి నిన్నేమ్న లేదయ్యా
గుర్వల్ల నెత్తిలో గుమ్మడి కాయల్లొచ్చిరి
కుర్వాన పీ సేవక్
అయ్యో కుర్వయ్య సాయ కర్వయ్య
సామి నిన్నేమ్న లేదయ్యా
అచ్చిరచ్చిరి కుర్వన"[135]

మైదాన ప్రాంతంలో స్థిరపడిన చెంచులు, నాగరిక ప్రజలను చూసి పండుగలను జరుపుకుంటున్నారు. అయితే అడవి చెంచులకు పండుగల గురించి తెలియదు. గతంలో వీరు శివరాత్రి, ఉగాది, దసరా పండుగలకు గుమ్మడి కాయను తీసుకొచ్చి మల్లికార్జున స్వామికి సమర్పించేవారు. ఆ సంధ్భంలో పైన పేర్కొన్న పాటను పాడేవారు.

చెంచులు మల్లికార్జున స్వామికి గుమ్మడి కాయ తీసుకొని కొండదారిన వస్తున్నప్పుడు ఏదైనా పొరపాటు జరిగితే 'మల్లయ్య' క్షమించడని చెంచుల నమ్మకం. వీరు గుమ్మడి కాయతో పాటు ఆవు నెయ్యి కూడా మల్లికార్జున స్వామికి సమర్పించేవారు. 'మాకు గుమ్మడి కాయకు, నెయ్యికి ఎలాంటి ఆపద లేకుండా చూడు కురవదేవుడా? మాకు సాయము చేయి దేవా! అని ప్రార్థించేవారు'.

"చెంచిలమ్మకు జగతి లోపల శాశ్వితము ఒకటేది రా
కన్ను మూసి తెరచే లోపల కనుము లెములు మరు రా
చెంచిలమ్మకు జగతి లోపల శాశ్వితము ఒకటేది రా
బంకమట్టి ఇల్లు రా ఇది అగ్గి బుగ్గి అవునురా
బంకమట్టి ఇల్లు రా ఇది అగ్గి బుగ్గి అవునురా
నాది నీది అనకు నరుడ వదులాడు బోకు రా
చెంచిలమ్మకు జగతి లోపల శాశ్వితము ఒకటేది రా
మాయ సంసారము రా ఇది మనసు నిలకడ లేదు రా
మాయ సంసారము రా ఇది మనసు నిలకడ లేదు రా
ఆలు బిడ్డలు ఆస్తిపాస్తులు అన్ని ఏమరా
చెంచిలమ్మకు జగతి లోపల శాశ్వితము ఒకటేది రా
రాజు రైతు అన్న బేధము బతికి వుండెదరుకు రా
రాజు రైతు అన్న బేధము బతికి వుండెదరుకు రా
మట్టి మట్టి కలిసి పోతే ఎట్టి బోగము లేదు రా
చెంచిలమ్మకు జగతి లోపల శాశ్వితము ఒకటేది రా
తత్వ మర్మము ఎరుగలేక తప్పుదోవకు బోవుకురా
తత్వ మర్మము ఎరుగలేక తప్పుదోవకు బోవుకురా
ఈ ఆత్మకు ఎప్పుడు చావులేదని ఆశపడ బోవుకురా
చెంచిలమ్మకు జగతి లోపల శాశ్వితము ఒకటేది రా..."[136]

ఈ పాటను చెంచు స్త్రీలు పండుగ లేదా ఏదైన దైవ కార్యక్రమంలో ఈ పాటను పాడుతారు. ‘ఓ నరుడా ఈ లోకంలో ఎవరు శాశ్వితం కాదు. మనం సంపాదించిన డబ్బు, ఇల్లు ఈ లోకంలో శాశ్వితం కాదు. అవి ఎప్పటికైన నాశనం అవుతాయి. మన సంసారం మాయా సంసారం ఓ నరుడా! మన ఆలు బిడ్డలు ఏమైపోతారో ఎవరికి తెలుసు. మనం బతికిన రోజులు హాయిగా బ్రతుకుదాం. ఈ లోకంలో రాజు, రైతు బేధం లేకుండా జీవించాలి. లేకపోతే మనం ఎప్పుడు ఏమౌతామో ఎవరికి తెలుసు. ఈ జీవితం అశాశ్వితమైనది.

పాద సూచికలు

1. నదీం హస్నైన్, భారతీయ గిరిజనులు, పుట. 289.
2. సూర్యా ధనుంజయ్, నల్లగొండ జిల్లా బంజారా సాహిత్యం-జీవన చిత్రణ, పుట. 35,36.
3. కేతావత్ లచ్చు నాయక్, 65 సం॥, పాలుట్ల, యర్రగొండ పాలెం(మం॥), ప్రకాశం జిల్లా.
4. కేతావత్ లచ్చు నాయక్, 65 సం॥, పాలుట్ల, యర్రగొండ పాలెం(మం॥), ప్రకాశం జిల్లా.
5. కొడావత్ లాలి బాయి, 60 సం॥, పాలుట్ల, యర్రగొండ పాలెం(మం॥), ప్రకాశం జిల్లా.
6. నేనావత్ గోపా నాయక్, 70 సం॥, గండి గమ్ల తాండ, బొల్లపల్లి(మం॥), గుంటూరు జిల్లా.
7. రామవత్‌రాములు నాయక్, 60సం॥, గండిగమ్లతాండ, బొల్లపల్లి(మం॥), గుంటూరు జిల్లా.
8. కె. పద్మావతి బాయి, బాల్నేపల్లి తాండ బంజారా గేయాలు, పుట 37.
9. కె. పద్మావతి బాయి, బాల్నేపల్లి తాండ బంజారా గేయాలు, పుట 27.
10. సభావత్ సోమ్లా నాయక్, 60 సం॥, సట్టుతాండ, దోర్నాల(మం॥), ప్రకాశం జిల్లా.
11. ముడావత్ బస్సే నాయక్, 55 సం॥, సట్టుతాండ, దోర్నాల(మం॥), ప్రకాశం జిల్లా.
12. కొడావత్ కాసినే నాయక్, 65 సం॥, పాలుట్ల,యర్రగొండ పాలెం(మం॥), ప్రకాశం జిల్లా.
13. కేశావత్ లచ్చు నాయక్, 65 సం॥, పాలుట్ల,యర్రగొండ పాలెం(మం॥), ప్రకాశం జిల్లా.
14. కరంతోట్ బాలి బాయి, 50 సం॥, పాలుట్ల,యర్రగొండ పాలెం(మం॥), ప్రకాశం జిల్లా.
15. కరంతోట్ బాలి బాయి, 50 సం॥, పాలుట్ల,యర్రగొండ పాలెం(మం॥), ప్రకాశం జిల్లా.
16. ముడావత్ బాలి బాయి, 50 సం॥, కొత్త పుల్లారెడ్డి గూడెం,మాచెర్ల(మం॥),గుంటూరు జిల్లా.
17. సూర్యా ధనుంజయ్, నల్లగొండ జిల్లా బంజారా సాహిత్యం-జీవన చిత్రణ, పుట. 126.
18. కొడావత్ హనిమి బాయి, 50 సం॥, పాలుట్ల,యర్రగొండ పాలెం(మం॥), ప్రకాశం జిల్లా.
19. గోనా నాయక్, సుగాలి సంస్కృతి-భాషా సాహిత్యాలు, పుట 160.
20. కేతావత్ వస్త్రారాం నాయక్, 65 సం॥, బ్రిడ్జి తాండ, గొల్లపల్లి (మం॥), గుంటూరు జిల్లా.
21. కొడావత్ హనిమి బాయి, 50 సం॥, పాలుట్ల,యర్రగొండ పాలెం(మం॥), ప్రకాశం జిల్లా.
22. సూర్యా ధనుంజయ్, నల్లగొండ జిల్లా బంజారా సాహిత్యం-జీవన చిత్రణ,పుట.55,56.
23. రామావత్ గొగిలి బాయి,50 సం॥,హన్మ పురం తాండ, వెల్దుర్తి(మం॥), గుంటూరు జిల్లా.
24. నేనావత్ లక్ష్మి బాయి, 45 సం॥,హన్మ పురం తాండ, వెల్దుర్తి(మం॥), గుంటూరు జిల్లా.

25. దేశావత్ అంజలి బాయి, 40 సం॥, పలుకూరు తాండ, మాచెర్ల(మం॥), గుంటూరు జిల్లా.

26. వడిత్య బామిణి బాయి, 40 సం॥, పలుకూరు తాండ, మాచెర్ల(మం॥), గుంటూరు జిల్లా.

27. నేనావత్ సీతా బాయి, 50 సం॥, పుల్లల చెరువు (గ్రా॥), (మం॥), ప్రకాశం జిల్లా.

28. కొడావత్ హనిమి బాయి, 50 సం॥, పాలుట్ల,యర్రగొండ పాలెం(మం॥), ప్రకాశం జిల్లా.

39. భుక్యా లక్ష్మీ బాయి, 45 సం॥, బ్రిడ్జి తాండ, గొల్లపల్లి (మం॥), గుంటూరు జిల్లా.

30. నేనావత్ కళ్యాణిబాయి, 40 సం॥, బ్రిడ్జి తాండ, గొల్లపల్లి (మం॥), గుంటూరు జిల్లా.

31. దేశావత్ రమణిబాయి, 45 సం॥, కొత్తపుల్లరెడ్డిగూడెం, మాచర్ల (మం॥), గుంటూరు జిల్లా.

32. రామవత్ నాగిలిబాయి, 45 సం॥, సుద్దకురువతాండ, యర్రగొండపాలెం(మం॥), ప్రకాశం జిల్లా

33. డుమావత్ లావన్యబాయి, 45 సం॥, గండిగమ్లు, బొల్లపల్లి (మం॥), గుంటూరు జిల్లా.

34. కరంతోట్ కవితబాయి, 40 సం॥, గండిగమ్లు, బొల్లపల్లి (మం॥), గుంటూరు జిల్లా.

35. జండావత్ బాలిబాయి, 50 సం॥, పాలుట్ల, యర్రగొండపాలెం (మం॥), ప్రకాశం జిల్లా.

36. జనపాల శంకరయ్య, తెలుగు లంబాడీల గేయ సాహిత్యం, పుట. 113.

37. జండావత్ నాగమణి బాయి, 40 సం॥ పాలుట్ల, యర్రగొండ పాలెం(మం॥), ప్రకాశం జిల్లా.

38. జండావత్ మణి బాయి, 45సం॥ పాలుట్ల, యర్రగొండ పాలెం(మం॥), ప్రకాశం జిల్లా.

39. డుమావత్ లక్ష్మి బాయి, 45సం॥ పాలుట్ల, యర్రగొండ పాలెం(మం॥), ప్రకాశం జిల్లా.

40. రాపూరి నరసింహ, 60 సం॥, బాలిరెడ్డి నగర్, సింగరాయకొండ(మం॥), ప్రకాశం జిల్లా.

41. రాపూరి వరమ్మ, 45సం॥, బాలిరెడ్డి నగర్, సింగరాయకొండ(మం॥), ప్రకాశం జిల్లా.

42. మల్లవరపు జానకమ్మ, 40సం॥,బాలిరెడ్డి నగర్, సింగరాయకొండ(మం॥), ప్రకాశం జిల్లా.

43 రాపూరి లక్ష్మీనరసింహ, 65 సం॥, బాలిరెడ్డి నగర్, సింగరాయకొండ(మం॥), ప్రకాశం జిల్లా.

44. దాసరి అంజమ్మ, 40 సం॥, తెనాలి (గ్రా॥)(మం॥), గుంటూరు జిల్లా.

45. పాలపర్తి మహాలక్ష్మి, 45సం॥, మాచెర్ల 10వ వార్డు, మాచెర్ల (మం॥), గుంటూరు జిల్లా.

46. రాపూరి నరసింహ, 50 సం॥, వెంకటపాలెం, బాపట్ల (మం॥), గుంటూరు జిల్లా.

47. పొన్నం లక్ష్మి, 45 సం॥, శ్రీహరి కోట, సూళ్ళూరు పేట(మం॥), నెల్లూరు జిల్లా.

48. పొట్లూరి ఆదిలక్ష్మి, 40 సం॥, శ్రీహరి కోట, సూళ్ళూరు పేట(మం॥), నెల్లూరు జిల్లా.

49. ఏలూరి రాజమ్మ, 40 సం॥, శ్రీహరి కోట, సూళ్ళూరు పేట(మం॥), నెల్లూరు జిల్లా.

50. చెవురి జాలమ్మ, 45 సం॥, శ్రీహరి కోట, సూళ్ళూరు పేట (మం॥), నెల్లూరు జిల్లా.

51. యాకసిరి కోటమ్మ, 50 సం॥, శ్రీహరి కోట, సూళ్ళూరు పేట (మం॥), నెల్లూరు జిల్లా.

52. కందుకూరి సుజాత, 50 సం॥, శ్రీహరి కోట, సూళ్ళూరు పేట (మం॥), నెల్లూరు జిల్లా.

53. తలపల మునిమ్మ, 40 సం॥, అయ్యవారి పాలెం, (మం॥), నెల్లూరు జిల్లా.

54. ఏకుల పద్మావతి, 70 సం॥, కాకుటూరి పాలెం, టంగుటూరు(మం॥), ప్రకాశం జిల్లా.

55. చౌటూరి సరోజమ్మ, 50 సం॥, చాకిరేవు కాలని, కొత్తపట్నం(మం॥), ప్రకాశం జిల్లా.

56. పొన్నం కమలమ్మ, 45 సం॥, చాకిరేవు కాలని, కొత్తపట్నం(మం॥), ప్రకాశం జిల్లా.

57. కొమరగిరి సువార్త, 40 సం॥, కాశిరెడ్డి కాలని,కనిగిరి(మం॥), ప్రకాశం జిల్లా.

58. జయంపు పోలమ్మ, 70 సం॥, కాశిరెడ్డి కాలని,కనిగిరి(మం॥), ప్రకాశం జిల్లా.

59. ఇళ్ళ అమృతలు, 55 సం॥, డి.టి.కాలని, కొత్త పట్నం(మం॥), ప్రకాశం జిల్లా.

60. జయంపు మాణిక్యమ్మ, 40 సం॥, డి.టి. కాలని, కొత్త పట్నం(మం॥), ప్రకాశం జిల్లా.

61. సవరం గురువమ్మ, 45 సం॥, డి.టి.కాలని, కొత్త పట్నం(మం॥), ప్రకాశం జిల్లా.

62. ఏకుల వేంకటేశ్వర్లు, 50 సం॥, కాకుటూరివారి పాలెం,టంగుటూరు(మం॥), ప్రకాశంజిల్లా.

63. ఇళ్ళ అమృతలు, 55 సం॥, డి.టి. కాలని, కొత్త పట్నం(మం॥), ప్రకాశం జిల్లా.

64. నంబూరు రాములమ్మ, 45 సం॥, బాపట్ల(గ్రా॥)(మం॥), గుంటూరు జిల్లా.

65. తలపల లక్ష్మి, 45 సం॥, బాపట్ల(గ్రా॥)(మం॥), గుంటూరు జిల్లా.

66. కత్తి రాములమ్మ, 40 సం॥, పొన్నెకల్లు, అమరావతి(మం॥), గుంటూరు జిల్లా.

67. మున్నెం నాగలక్ష్మి, 40 సం॥, మాచెర్ల 1వ వార్డు, మాచెర్ల (మం॥), గుంటూరు జిల్లా.

68. చౌటూరి వెంకటమ్మ, 50 సం॥, మాచెర్ల 1వ వార్డు, మాచెర్ల (మం॥), గుంటూరు జిల్లా.

69. ఇళ్ళ రమణమ్మ, 45 సం॥, మాచెర్ల 1వ వార్డు, మాచెర్ల (మం॥), గుంటూరు జిల్లా.

70. యకటిరి ప్రభావతి, 40సం॥, కావలి (గ్రా॥) (మం॥), నెల్లూరు జిల్లా.

71. మల్లువరపు జయమ్మ, 70సం॥, కావలి (గ్రా॥) (మం॥), నెల్లూరు జిల్లా.

72. మల్లువరపు జయమ్మ, 70సం॥, కావలి (గ్రా॥) (మం॥), నెల్లూరు జిల్లా.

73. దాసరి అంజమ్మ, 40 సం॥, ఎరుకల కాలని, పామూరు(మం॥), ప్రకాశం జిల్లా

74. జగన్నాదం గంగమ్మ, 50 సం॥, ఎరుకల కాలని, పామూరు(మం॥), ప్రకాశం జిల్లా.

75. పొబ్బం ఇందిరమ్మ, 45 సం॥, ఎరుకల కాలని, పామూరు(మం॥), ప్రకాశం జిల్లా.

76. పాలపర్తి నాగేంద్రమ్మ, 50 సం॥, టి.పి. నగర్, సింగరాయకొండ(మం॥), ప్రకాశం జిల్లా.

77. కట్టా ఈశ్వరమ్మ, 80 సం॥, టి.పి. నగర్, సింగరాయకొండ(మం॥), ప్రకాశం జిల్లా.

78. కట్టా కృష్ణవేణి, 75 సం॥, టి.పి. నగర్, సింగరాయకొండ(మం॥), ప్రకాశం జిల్లా.

79. జగన్నాథం కోటేశ్వరి, 40సం॥, బాలిరెడ్డి నగర్, సింగరాయకొండ(మం॥), ప్రకాశం జిల్లా.

80. కుంభ లక్ష్మి, 45సం॥, మాచెర్ల 8వ వార్డు, మాచెర్ల(మం॥), గుంటూరు జిల్లా.

81. పాలపర్తి జయమ్మ, 40సం॥, మాచెర్ల 8వ వార్డు, మాచెర్ల(మం॥), గుంటూరు జిల్లా.

82. కట్టా తిరుపతమ్మ, 40సం॥, మాచెర్ల 8వ వార్డు, మాచెర్ల(మం॥), గుంటూరు జిల్లా.

83. దేవరకొండ వెంకమ్మ, 45సం॥, నల్లూరు, రేపల్లె(మం॥), గుంటూరు జిల్లా.

84. జగన్నాదం గాజులమ్మ, 40సం॥, నల్లూరు, రేపల్లె(మం॥), గుంటూరు జిల్లా.

85. పాలపర్తి ఏడుకొండలు, 50 సం॥, టి.పి. నగర్, సింగరాయకొండ(మం॥), ప్రకాశం జిల్లా.

86. కట్టా సుబాషిణి, 40 సం॥, టి.పి. నగర్, సింగరాయకొండ(మం॥), ప్రకాశం జిల్లా.

87. దాసరి అంజమ్మ, 45 సం॥, ఎరుకల కాలని, గిద్దలూరు (మం॥), ప్రకాశం జిల్లా.

88. సీరాం ముత్యాలు, 45 సం॥, ఎరుకల కాలని, గిద్దలూరు (మం॥), ప్రకాశం జిల్లా.

89. దాసరి నాగయ్య, 80 సం॥, పామూరు (గ్రా॥)(మం॥), ప్రకాశం జిల్లా.

90. పాలపర్తి నాగేంద్రమ్మ, 60 సం॥, టి.పి. నగర్, సింగరాయకొండ(మం॥), ప్రకాశం జిల్లా.

91. గరికపాటి సుభద్ర, 70 సం॥, నిజాం పట్నం (గ్రా॥),(మం॥), గుంటూరు జిల్లా.

92. దాసరి అంకమ్మ, 50 సం॥, బాపట్ల(గ్రా॥)(మం॥), గుంటూరు జిల్లా.

93. దాసరి సుజాత, 40 సం॥, బాపట్ల(గ్రా॥)(మం॥), గుంటూరు జిల్లా.

94. పోల రమణమ్మ, 45 సం॥, నిజాంపట్నం(గ్రా॥)(మం॥), గుంటూరు జిల్లా.

95. జగన్నాదం స్వప్న, 40 సం॥, ఎరుకల కాలని, బాపట్ల(మం॥), గుంటూరు జిల్లా.

96. మేడ పద్మ, 45 సం॥, ఎరుకల కాలని, బాపట్ల(మం॥), గుంటూరు జిల్లా.

97. పాలపర్తి కృష్ణ వేణి, 45 సం॥, తెనాలి(గ్రా,మం॥), గుంటూరు జిల్లా.

98. దాసరి నాగమ్మ, 40 సం॥, తెనాలి(గ్రా,మం॥), గుంటూరు జిల్లా.

99. దాసరి తిరుపతమ్మ, 45 సం॥, తెనాలి(గ్రా,మం॥), గుంటూరు జిల్లా.

100. పాలపర్తి శేషమ్మ, 40 సం॥, టి.పి. నగర్, సింగరాయకొండ(మం॥), ప్రకాశం జిల్లా.

101. కట్టా నారాయణమ్మ, 45 సం॥, టి.పి. నగర్, సింగరాయకొండ(మం॥), ప్రకాశం జిల్లా.

102. జగన్నాదం పద్మ, 45 సం॥, టి.పి. నగర్, సింగరాయకొండ(మం॥), ప్రకాశం జిల్లా.

103. దేవరకొండ ధనలక్ష్మి, 40 సం॥, ఎరుకల కాలని, C.S. పురం(మం॥), ప్రకాశం జిల్లా.

104. తోకల గురవయ్య, భూమని రవీంద్ర, గిరిగింజ గిరి మల్లెలు, పుట. 204.

105. తోకల గురవయ్య, భూమని రవీంద్ర, గిరిగింజ గిరి మల్లెలు, పుట. 60.

106. తోకల గురవయ్య, భూమని రవీంద్ర, గిరిగింజ గిరి మల్లెలు, పుట. VII.

107. చెవుల ఈదమ్మ, 60 సం॥ పాలుట్ల, యర్రగొండ పాలెం(మం॥), ప్రకాశం జిల్లా.

108. తోకల హనుమమ్మ, 60 సం॥ పాలుట్ల, యర్రగొండ పాలెం(మం॥), ప్రకాశం జిల్లా.

109. కె. శ్యామల, చెంచు, పుట. 64.

110. దంసాని భయమ్మ, 40 సం॥, చింతల, దోర్నాల(మం॥), ప్రకాశం జిల్లా.

111. కుడుముల అంజమ్మ, 60 సం॥ పాలుట్ల, యర్రగొండ పాలెం(మం॥), ప్రకాశం జిల్లా.

112 కుడుములకొండపోతయ్య, 65 సం॥ పాలుట్ల, యర్రగొండ పాలెం(మం॥), ప్రకాశం జిల్లా.

113. నిమ్మల పోలమ్మ, 55 సం॥ పాలుట్ల, యర్రగొండ పాలెం(మం॥), ప్రకాశం జిల్లా.

114. మండ్లి పోతమ్మ, 40 సం॥, చెంచురామపురం, మాచెర్ల (మం॥), గుంటూరు జిల్లా.

115. నిమ్మల పోతమ్మ, 60 సం॥ పాలుట్ల, యర్రగొండ పాలెం(మం॥), ప్రకాశం జిల్లా.

116. దంసాని ముసలమ్మ, 40 సం॥, చెంచురామపురం, మాచెర్ల (మం॥), గుంటూరు జిల్లా.

117. జిల్లా పోతమ్మ, 40 సం॥, చెంచురామపురం, మాచెర్ల (మం॥), గుంటూరు జిల్లా.

118. చెవుల ముసలయ్య, 50 సం॥, పాలుట్ల, యర్రగొండ పాలెం(మం॥), ప్రకాశం జిల్లా.

119. దంసాని హనుమమ్మ, 60 సంll, పాలుట్ల, యర్రగొండ పాలెం(మంll), ప్రకాశం జిల్లా.

120. చెవుల నాగమ్మ, 40 సంll, మండాది గూడెం, వెల్దుర్తి(మంll), గుంటూరు జిల్లా.

121. చిగుర్ల లక్ష్మమ్మ, 45 సంll, మండాది గూడెం, వెల్దుర్తి(మంll), గుంటూరు జిల్లా.

122 తోకల గురవయ్య, 45 సంll, మండాది గూడెం, వెల్దుర్తి(మంll), గుంటూరు జిల్లా.

123. కె.శ్యామల, చెంచు, పుట. 101.

124. కుడుముల చిన్న హనుమమ్మ,60సంll, తుమ్మలబైలు, దోర్నాల(మంll), ప్రకాశం జిల్లా.

125. కుడుముల ఈదమ్మ, 40సంll, తుమ్మలబైలు, దోర్నాల(మంll), ప్రకాశం జిల్లా.

126. తోకల లింగమ్మ, చింతల, దోర్నాల(మంll), ప్రకాశం జిల్లా.

127. చెవుల ఈదమ్మ, 40 సంll, పాలుట్ల, యర్రగొండ పాలెం(మంll), ప్రకాశం జిల్లా.

128. చెవుల పోతమ్మ, 45 సంll, పాలుట్ల, యర్రగొండ పాలెం(మంll), ప్రకాశం జిల్లా.

129. కుడుముల పోతమ్మ, 40 సంll, పాలుట్ల, యర్రగొండ పాలెం(మంll), ప్రకాశం జిల్లా.

130. భూమని అంజమ్మ, 45సంll,కొత్త పుల్లారెడ్డి గూడెం,మాచెర్ల(మంll), గుంటూరు జిల్లా.

131. సిల్లం గంగమ్మ, 40సంll,కొత్త పుల్లారెడ్డి గూడెం,మాచెర్ల(మంll), గుంటూరు జిల్లా.

132. నిమ్మల పోతమ్మ, 45 సంll, మంతనాల, దోర్నాల(మంll), ప్రకాశం జిల్లా.

133. దంసాని ఈదమ్మ, 50 సంll, పాలుట్ల, యర్రగొండ పాలెం(మంll), ప్రకాశం జిల్లా.

134. కె.శ్యామల, చెంచు, పుట. 98,99.

135. మండ్లి అంజమ్మ, 40 సంll, గుట్టల చేను, యర్రగొండ పాలెం(మంll), ప్రకాశం జిల్లా.

136. పులిచెర్ల చిన్న తల్లి,45సంll, గుట్టల చేను, యర్రగొండ పాలెం(మంll), ప్రకాశం జిల్లా.

ఐదవ అధ్యాయం

5. గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల గిరిజనుల పొడుపు కథలు

జానపద విజ్ఞానంలో 'పొడుపు కథ' ఒకటి. ఈ పొడుపు కథను ఆంగ్లంలో 'Riddle' అని అంటారు. దీనికి సమానమైన పదం 'సలహా ఇవ్వడం' అని అర్థం. ఈ పొడుపు కథలు మనిషికి విజ్ఞానాన్ని, వినోదాన్ని, ఉల్లాసాన్ని అందిస్తాయి. ఇవి మెదడుకు మేతగా నిలుస్తాయి. ఈ పొడుపు కథలు నిత్య జీవితంలో అంతర్గ భాగమైపోయాయి. ఇవి మానవునికి బుద్ధి వికాసాన్ని, అభివ్యక్తి శక్తిని ఇస్తాయి. ఇవి మనిషికి ఆలోచన కలిగించే విధంగా వుంటాయి.

పొడుపు కథలను గురించి ఆర్.వి.యస్. సుందరం ''పొడుపు కథలకు జీవితమే మూలధనం. జీవితంలో వున్న సమస్యలను విడగొట్టడానికి మనిషి చేసే ప్రయత్నమే వీటికి ప్రేరణ. ఎదుటివాని బుద్ధి కుశలతకు ఒక పరీక్షగా ఉద్భవిస్తాయి. సామాన్య మానవునిలోని బుద్ధి చాతుర్యం, హాస్య ప్రయత్నం, సమస్యలను పరిష్కరించుకోవాలనే మనస్తత్వం పొడుపు కథలు తీర్చిదిద్దుతాయి.''[1] అని అభిప్రాయపడ్డారు.

'గిరిజన విజ్ఞానం ఒక పరిశీలన' అనే గ్రంథంలో ''పొడుపు కథ ఒక జటిలమైన ప్రశ్న. ఉద్దేశ్యపూర్వకంగా కల్పింపబడుతుంది. 'ఎదుటి వానిని తికమక పెట్టే గుణం కలిగి ఉంటుంది'. నిజాన్ని దాచిపెట్టే వక్రోక్తి తప్పని సరిగా ఉంటుంది. వినే వాడిని తప్పుదారి పట్టిస్తుంది. లయాత్మక, సంక్షిప్తత, శబ్ద చమత్కారం, అలంకారిక ధర్మం, అతిశయోక్తి, కల్పనలు తప్పని సరిగా పొడుపు కథలలో కనిపిస్తుందని''[2] అంటారు జర్రా అప్పారావు.

టేలర్ అభిప్రాయం ప్రకారం పొడుపు కథలలో రెండు వివరణాత్మక గుణాలున్నాయని సూచించాడు. అవి ఒకట రూఢం, రెండవది వ్యతిరేకం. టేలర్ తన నిర్వచనం ప్రకారం-

''A Riddle consists of two desceptions an obslet are figurative and are literaland contuses the hearers who endevour to idertitee and object deserited in

conflicting way.- పొడుపు కథలో ఒక వస్తువుకు సంబంధించిన అలంకారిక వివరణ, సాహిత్య వివరణ ఉంటాయి. అవి వినే వారికి తికమక పెట్టే విధంగా వుంటాయి.'' [3]

''ప్రకృతితో సంబంధం ఉండటం 'పొడుపు కథల' మరొక లక్షణం. ప్రకృతి సంబంధమైన అనేక వస్తువులు వీటిలో స్థానం సంపాదించు కున్నాయి. ప్రాచీన కాలం నాటి మానవుడు తన జీవితంలో ప్రకృతి ఇచ్చిన ప్రాముఖ్యాన్ని ఈ గుణం తెలుపుతుంది. ప్రకృతిలోని వస్తువుల్ని ఉపమానంగా కొన్నిట్లో జానపదులు ఉపయోగించుకుంటారు. ఇలాంటి పొడుపు కథలు గిరిజనుల్లో కూడా కనిపిస్తాయి.''[4]

పొడుపు కథ అంటే 'ప్రశ్నార్థకమైన, రూపక అతిశయోక్తి ప్రక్రియ. దీనికి బుద్ధి బలం, ప్రయత్నం అవసరం. పొడుపు కథలో ఉపమాన ఉపమేయాలు రెండూ కలిసి వుంటాయి. ఇందులో ఉపమానం 'వాచ్యం', ఉపమేయం 'సూచ్యం.' వాచ్యమైన ఉపమానంచే సూచ్యమైన ఉపమేయాన్ని గుర్తించడం పొడుపు కథ లక్షణం.

మన రాష్ట్రంలో నివసిస్తున్న ప్రజలు 'పొడుపు కథలను అనేక పేర్లతోటి పిలుస్తున్నారు. కోస్తా ప్రాంతంలో 'పొడుపు కథలను' పొడుపు కథ, పొడుపు, విడుపు, విప్పు కథ అని మొదలగు పేర్లతో పిలుస్తారు. రాయలసీమ ప్రాంతంలో పొడుపు కథలను 'మారు కథ, ఒడ్డు కథ' అని పిలుస్తారు. తెలంగాణా ప్రాంతంలో 'తట్టు, మారు తట్టు, శాస్త్రం అని పిలుస్తారు.

గిరిజనుల ఆచార సంప్రదాయాలు, సాంస్కృతిక విషయాలు, విశ్వాసాలు, మనస్తత్వాలు అనే అంశాలు గిరిజనుల పొడుపు కథలలో కనిపిస్తాయి. గిరిజనులు చెప్పే పొడుపు కథలు వాళ్ళ అనుభవాలలోంచి పుట్టుకొచ్చినవి. గిరిజనుల పొడుపు కథలు చాలా వరకు ప్రకృతికి అనుగుణంగా వుంటాయి.' ఎందుకంటే గిరిజనులు అడవి మీద ఆధారపడి జీవిస్తుంటారు. అడవులలో కనిపించే ప్రకృతి సంబంధమైన గాలి, నీరు, చెట్లు, చేమ, పుట్ట, కొండలు, జంతువులు, వేట మొదలగు వాటికి సంబంధించిన పొడుపు కథలు చెప్పుతారు. అంతేకాక వీరు వ్యవసాయ, గృహ, పశు పక్ష్యాదులకు సంబంధించిన పొడుపు కథల్ని కూడా చెప్పుతారు.

గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల గిరిజనుల పొడుపు కథలను ఈ క్రింది విధంగా వర్గీకరించవచ్చు. అవి.

1. కుటుంబ సంబంధమైన పొడుపు కథలు
2. ఆహార సంబంధమైన పొడుపు కథలు
3. వ్యవసాయ సంబంధమైన పొడుపు కథలు
4. శరీర అవయవాది సంబంధమైన పొడుపు కథలు
5. పశు పక్ష్యాదుల సంబంధమైన పొడుపు కథలు
6. ప్రకృతి సంబంధమైన పొడుపు కథలు
7. లోక సంబంధమైన పొడుపు కథలు

5.1 కుటుంబ సంబంధమైన పొడుపు కథలు:

గిరిజనులు కుటుంబ సంబంధమైన కుటుంబ వస్తువులు విసుర్రాయి, రోలు, అగ్గిపెట్టె,చీపురు, దీపం, చెంబు, మంచం, కుండ, పొయ్యి మొదలైన వాటిపై ఎక్కువగా పొడుపు కథలు చెబుతారు. గుంటూరు, ప్రకాశం,నెల్లూరు జిల్లాల గిరిజనులు చెప్పిన కుటుంబ సంబంధిత పొడుపు కథలు ఈ క్రింది విధంగా వున్నాయి.

ఉదా:- బంజారా పొడుపు కథలు:

''చాల్తీ గావడిర్ దూద్ రడ[5] (ఘట్టి)

అర్థం:- నడిచే ఆవుకు పాలు కారుతున్నాయి (విసుర్రాయి)

''ఊరతో బంఛియా, న రతో బంచ కోని[6] (పాణి)

అర్థం:- అది ఉంటేనే బతుకుతాం, అది లేకుంటే బతకలేం - (నీళ్ళు)

''బాప్ బ్యాటో, బేటా పరో [7] (బిందా, లోటా)

అర్థం:- తండ్రి కూచుంటే, కొడుకు తిరుగుతున్నాడు (బిందె, చెంబు)

''ఏక్ భిమా, తీస్ చోర్[8] (అంగారేర్ డబ్బి)

అర్థం:- ఒక డబ్బాలో ముప్పై మంది దొంగలు (అగ్గిపెట్టె)

''హమార్ ఘరే మా ది బళద్, ఏక్ ఫరా ఏక్ ఫరేని[9] (ఘట్టి)

అర్థం:- మా ఇంటిలో రెండు ఎద్దులు, ఆ ఎద్దులో ఒకటి తిరుగుతుంది, ఒకటి తిరుగదు (విసు్రాయి)

"ది వెన్ జావా, తిన్ వెన్ ఆవా"[10] (గాళ, బకటి, పాణి)

అర్థం:- వెళ్ళేటప్పుడు ఇద్దరు, వచ్చేటప్పుడు ముగ్గురు (చేంతాడు, బకిటు, నీళ్ళు)

"తీన్ ఘోడేపర్ ఏక్ రాజ్ బ్యాటో[11] (తవ్వ)

అర్థం:- మూడు గు్రాల మీద ఒక రాజు కూర్చున్నాడు (రొట్టె పెంకు)

"అవడకో మాటి, కొళ్ల ఘల్లేన్ బ్యాటో[12] (బింద్య)

అర్థం:- పొట్టి మనిషి కడెం తొడుక్కొని కూచున్నాడు (బిందె)

"సాప్ సర్క, తిత్తర్ లట్క"[13] (బొక్కెన)

అర్థం:- పాము జారుతూ వుంది, కంజు పిట్ట వేలాడుతూ వుంది (చేంతాడు, బక్కెన)

"సారి ఘర్ ఫరియావ మూలాన్ జాన్ బ్యాస్ జావ" [14] (బాణ్డి)

అర్థం:- ఇల్లంతా తిరుగ వచ్చి, మూలకు పోయి కూర్చుంటాది (చీపురు)

"పకడతో ముట్టి భరి చోడతో పరస్ భరి[15] (సా్రది)

అర్థం:- పట్టుకుంటే పిడికెడు, వదిలితే బారెడు (చాప)

"బరి నందిమా బుంగళ్ వాజా[16] (జేడ్డి)

అర్థం:- నిండి వున్న నదిలో తెడ్డు తిరిగే (కవ్వం)

చెంచు పొడుపు కథలు:

మొబ్బు గుడిసెలో ముగ్గురు దొంగలు[17] (పొయ్యి రాళ్ళు)

ముక్కుకు ముత్యం, తోక తోనే 'నీళ్ళు' తాగుతుంది[18] (దీపం)

"గుట్ట చుట్టు పీట పీ[19] (విసు్రాయి)

"మొబ్బు గుడిసెలో జాడల దయ్యం[20] (ఉట్టి)

"ఇంటింటా పొట్టోడు ఇంటికి గట్టోడు[21] (తాళం)

యానాది పొడుపు కథలు:

"నాలుగు మూరెల బావి ఎక్కరాదు, దిగరాదు"[22] (అగ్గి పెట్టె)

"ఊరంతా లేసి పోయే డబ్బెర గిన్నె ఉండి పోయె"[23] (బావి)

"ఊరంతా లేసి పోయే బర్రె ఉండి పోయె"[24] (రోలు బండ)

"ఒక్కొక్క అడుగు పోయే కొద్ది, తోక కొంచం తగ్గుతుంది"[25] (సూది, దారం)

"కాళ్ళు లేవు అయినా తిరుగుతుంది, నోరు లేదు అయిన మాట్లాడుతుంది? అది ఏమిటి"[26] (రికార్డు ప్లేయర్)

ఎరుకల పొడుపు కథలు:

"ఎర్ర ఎర్రని పండు, వెచ్చ వెచ్చగా ఉండు ఎవరు తిందామన్నా సాధ్యం కాదు"[27] (నిప్పు)

"ఊరు అందరిది ఒకటి అంటే ఒకటే మంచం, ఎంత మంది ఎక్కిన విరగని మంచం"[28] (అరుగు)

" చక్కని చెట్టుకు చెక్కలు లేవు"[29] (సూది)

"నేలను నాకి మూలన కూర్చున్నది"[30] (చీపిరి)

"ఇంటికి కాపలా కాస్తుంది కాని కుక్క కాదు"[31] (తాళం)

"మిద్దె మీద మిరప చెట్టు నీళ్ళు లేక ఎండి పోయె"[32] (దీపం)

5. 2 ఆహార సంబంధమైన పొడుపు కథలు:

గిరిజనులకు శారీరక శ్రమ ఎక్కువగా ఉంటుంది. కాబట్టి వీరు పుష్టికరమైన ఆహారం తీసుకుంటారు. వీరు ఎక్కువగా మాంస పదార్థాల్ని, అడవి ఆకు కూరల్ని తీసుకుంటారు. అంతేకాక గిరిజనులకు రొట్టెలు అంటే బాగా ఇష్టం. వీరు అడవులకు వెళ్ళినప్పుడు రొట్టె ఉల్లి గడ్డ కారం తీసుకొని వెళతారు. అంతేకాక అడవులలో దొరికే కంద గడ్డలు, విప్ప పూలు, పుట్ట గొడుగు, చింత ఆకు, అడవి ఆకులు ఖర్జూరకాయలు మొదలైన వాటిని బాగా తింటారు. వీరు ఆహార పదార్థాలకు సంబంధించిన పొడుపు కథల్ని గ్రామాలలో అరుగు మీద కూర్చొన్న సమయంలో చెప్పుకుంటారు. ఇలాంటి

పొడుపు కథలు గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో ఉండే గిరిజనులు వ్యవహారంలో ఉన్నాయి. ఈ మూడు జిల్లాల గిరిజనుల వ్యవహారంలో ఉండే కథలు ఈ క్రింది విధంగా వున్నాయి.

ఉదా: బంజారా పొడుపు కథలు:

"పాణిమా హుయి - పాల్ పర్ ఆన్ బంచి,

పాణిమా పడాతో మర్జావచ"[33] (లూణ్)

అర్థం: నీళ్ళలో పుట్టింది, గట్టుపై కొచ్చి బతికింది, నీళ్ళలో పడితే చనిపోతుంది - (ఉప్పు)

"ఏక్ పోలీస్ చడ, ఏక్ పోలీస్ ఉత్తర"[34] (బాటి)

అర్థం:- ఒక్క పోలీసు ఎక్కితే, మరొక పోలీస్ దిగుతాడు (రొట్టె)

"హెట రాతడో, వచ్చ కాళో ఉంపర ధ్వాళో"[35] (అంగార్, తవ్వ, బాటి)

అర్థం:- కింది ఎర్రది, నడుమ నల్లది, మీద తెల్లది (నిప్పు, పెనం, రొట్టె)

"అత్త ఛేని, వత్త ఛేని, రామేరి జాడేమా ఛేని, పిసాదత్తో పళ్ మళెని"[36] (గాజ్)

అర్థం:- ఇక్కడ లేదు, అక్కడ లేదు, ఆకాశంలో లేదు, డబ్బులు ఇచ్చినా దొరకదు? (పుట్ట గొడుగు)

"లోయేర్ డాబ్బి సోనేర్ టోక్ని"[37] (తిందు)

అర్థం:- ఇనుప మూత బంగారు బిందె"? (తునిక పండు)

"సప్ సప్ ఆన్ జాగ్ల కాడన్, దబ్కు కరన్ ఢాబేమా కూద్గో"[38] (వేళ ఖవజాన)

అర్థం:- త్వర త్వరగా వచ్చాడు, చోక్కా విప్పాడు, దబ్బుకున్న బావిలో దూకాడు" (అరటి పండు తిన్నప్పుడు)

"ఝుడ్ జంమియా, పేటెమా గడ్డ, దూద్ బార[39] (సీద్ది)

"అన్నీ వేసి చూడు, నన్ను వేసి చూడు"[40] (ఉప్పు)

చెంచు పొడుపు కథలు:

"ఒక రాజు ఎక్కితే, ఒక రాజు దిగె"[41] (నిప్పు, పెనం, రొట్టె)

"పీకు పీకురా దాని బొచ్చు పీకురా, కొరుకు కొరుకు రా దాని గొల్లి కొరుకు రా, తాగు తాగు రా దాని సాడు తాగు రా"[42] (టెంకాయ)

"అంబులో చెంబు, చెంబులో చెంబెడు మాణిక్యాలు"[43] (దానిమ్మ పండు)

"అద్దెడు చెట్టు కింద గిద్దెడు రూకలు"[44] (వేరుశెనగ కాయలు)

"చుట్టు బొచ్చు, ఆ బొచ్చు లో పెంకు, పెంకులో శంకు, శంకులో తీర్ధం"[45] (టెంకాయ)

"పచ్చని చెట్టు కింద ఎర్రటి చిలుకలు"[46] (మిరప పండు)

"బంగారు భరిణిలో రత్నాలు, పగులగొడితే గాని రావు"[47] (దానిమ్మపండు)

5. 3 వ్యవసాయ సంబంధమైన పొడుపు కథలు:

గిరిజనులు వ్యవసాయ, కూలీ పనుల మీద ఎక్కువగా ఆధారపడి జీవిస్తుంటారు. అయితే చాలామంది బంజారాలు వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తుంటారు. మిగతా గిరిజన తెగలు కూడా వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తుంటారు. ఈ వ్యవసాయం మెట్ట భూములలో జొన్నలు, కొర్రలు, మిరప, కందులు, పొద్దు తిరుగుడు పూలు మొదలైన పంటలను పండించుకొని జీవిస్తుంటారు. గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలో నివసించే యానాదులు వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు. అంతేకాక వీళ్ళలో కొందరు కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. ఎరుకలు, చెంచులు కూడా అక్కడక్కడా కొన్ని గ్రామాలలో మెట్ట భూములలో వర్షాధారమైన పంటలను I.T.D.A. (గిరిజన సమీకృత అభివృద్ధి సంస్థ) ద్వారా పంటలను పండించుకొని జీవిస్తున్నారు. ఈ జిల్లాలలో నివసించే గిరిజనులు వ్యవసాయ సంబంధమైన పొడుపు కథలు ఈ విధంగా వివరించారు.

ఉదా: బంజారా పొడుపు కథలు:

"ఏక్ జాడేన ఝులతో కాంట్, ఫళ్ తోడతోయి కాంట్ [48] (వ్యాంగణ్)

అర్థం: ఒక చెట్టును పట్టుకున్న ముళ్ళే, పండు తెంపిన ముళ్ళే - (వంకాయ)

"కాణి మరో గిల్లో, దోత్తి మారో 'కల్లో'[49] (జోమొరి, మొక్కర్ సర్ర)

అర్థం: జాకెట్టులో మెత్తగా వుండు, పంచలో 'గట్టి' గా వుండు (బత్తాయి, మొక్కజొన్న)

"ఏక్ డబ్బిమా ది పోలీస్"[50] (బుడ్డలేర్ బిజ్జ)

అర్థం: ఒక డబ్బాలో ఇద్దరు పోలీసులు (శనగగింజ)

"అవడకో మాట్టి కడ్ భాందలేన్ బ్యాటో" [51] (సాలేర్ బారో)

అర్థం: చిన్న మనిషి నడుం కట్టుకొని కూర్చుండెను (వరికట్ట)

"సాత్ సాడ బాంద్ మేలి, బగల్ గుస్స కాడమేలి"[52] (మొక్కార్ సర్ర)

అర్థం: ఏడు చీరలు కట్టుకుంది. ఆతులు బయటకు కన్పిసున్నాయి - (మొక్కజొన్న కంకె)

"చడతో చడే జాయేని, ఉతరతో ఉతరే జాయేని[53] (జారేర్ చోప్ప)

అర్థం: ఎక్కితే ఎక్కరాదు, దిగితే దిగరాదు (జొన్న చొప్ప కర్ర)

"భూంగ్లో జావ, లతో కడా ప్యార్లేన్ హాటో ఆవా[54] (బుడ్డలేర్ బిజ్జ)

అర్థం: నగ్నంగా లోపలికి పోతుంది, బట్టలు వేసుకొని బయటకి తిరిగి వస్తుంది (వేరుశెనగకాయ)

"జీవ్ సారి గోరు, నాక్ కాళో" [55] (చరమటేడి)

అర్థం: శరీరం తెలుపు, ముక్కు నలుపు (గురు గింజ)

"ఎకరం చేలో నిక్కరమైన ఆడది[56] (బంతిపూలు)

"అటక్ మటక్ లాలో చాటక్ వతాలయజాన మాయి జాయేని"[57] (నక్కర)

అర్థం: ఒక ఎర్రటి పండును నోటిలో పెట్టుకొని అటు ఇటు తిప్పితే గాని పోదు- (నక్కరపండు.)

"అవడిక్ ఛ్వారి సోనేతి బారీ[58] (మొక్కర్ సర్ర)

అర్థం: చిన్నమ్మాయి బంగారంతో నిండి వుండేను (మొక్కజొన్న)

చెంచు పొడుపు కథలు:

"ఆకులేని పచ్చికర్ర"[59] (చకనార్)

"దాని ఆకు దమరాకు, దాని పువ్వు మల్లె పువ్వు, దాని కాయ కజ్జి కాయ"[60] - (జిల్లేడు చెట్టు)

యానాది పొడుపు కథలు:

"అత్త గారి ఇంటికి పోతే, విత్తులేని కూర పెట్టె"[61] (పుట్ట గొడుగు)

"కొంటాం, తింటాం, ముందర పెట్టుకొని ఏడుస్తాం"[62] (ఉల్లిగడ్డ)

"చక్కని చెంబు చారల చెంబు,

ఎంత ముంచినా మునగని చెంబు"[63] (పుచ్చకాయ)

"అన్ని చెట్లు పూత పూస్తాయి, కాని ఆ చెట్టు పూత పూయదు"[64] (మేడి చెట్టు)

"ఏడు ఆకుల మాను ఎక్కలేరు దిగలేరు"[65] (జొన్నచెట్టు)

"గుప్పెడు చెట్టుకు గంపెడు దయ్యాలు"[66] (మిరప పండ్లు)

"ఒక అరలో ముగ్గురు దొంగలు"[67] (ఆముదపు గింజలు)

"పొట్టి వాడికి పుట్టెడు అంగీలు"[68] (ఉల్లిగడ్డ)

ఎరుకల పొడుపు కథలు:

"భూమిలో బుడ్డ చెంబు"[69] (ఉల్లిగడ్డ)

"ఏడు కాయల మర్రి ఎక్కరాదు, దిగరాదు"[70] (జొన్నకర్ర)

"చిప్పడు నీళ్ళలో సీతమ్మ నేలడే"[71] (వరికర్ర)

5.4 శరీర అవయవాది సంబంధమైన పొడుపు కథలు:

శరీరంలో ఉండే ప్రతి అవయవం చేసే పనులకు సంబంధించిన పొడుపు కథలు వున్నాయి. గిరిజనులు శరీర దారుఢ్యం కలిగిన వాళ్ళు, వీళ్ళ జీవితం శ్రమతోనే ముడిపడి ఉంటుంది. వీళ్ళు పని చేసే వేళలో శ్రమను మరిచిపోవడానికి పొడుపు కథలు చెప్పుకుంటారు.

ఉదా: (1) బంజారా పొడుపు కథలు:

"దీటే జకో ది, తోడే జకో పాంచ్,

ఖాదే జకో తిసాన్ ది, (ఆంకీ, హాత్, దాంత్)"[72]

అర్థం: చూసింది ఇద్దరు కోసింది అయిదుగురు

తిన్నది ముప్పై రెండు (కళ్ళు, చేతులు, దంతాలు).

"టాంఁడిన ఆయేని, మాటిన ఆవచ"[73] (ముచె)

అర్థం: అడదానికి రానిది, మగవాడికి వచ్చేది (మీసాలు)

"దోయి భ్యానే రోవచ పరణ్ , ఎక్కిర్ ఢాయి ఏక్ జాయేని"[74] (ఆంకి)

అర్థం:ఇద్దరు అక్కా చెల్లెళ్ళు ఏడుస్తారు

కాని ఒకరి దగ్గరకు ఒకరు పోలేరు (కళ్ళు)

"ఖోదేని జకో ఖాడ్, పడేని జకో పాణి"[75] (మూడేమార్ పాణి)

అర్థం: తవ్వని గుంట, కురవని నీళ్లు (నోరు లాలాజలం)

యానాది పొడుపు కథలు:

"పైన పలక కింద పలక, పలక కింద మెలికల పాము"[76] (నాలుక)

"నరం లేని జంతువు ఏది"[77] - (జలగ)

"తినలేని పండు తీపి మెండు"[78] (మనిషి)

"రెండు దూలాలకు ఒకటే బాట"[79] (ముక్కు)

"విత్తనం లేకుండానే మొక్క మొలుస్తుంది"[80] (తల వెంట్రుకలు)

చెంచు పొడుపు కథ:

"ఒకే కొమ్మకు ఐదు కత్తులు"[81] (చేతివేళ్ళు)

"జమ్ములో పుట్టింది జమ్ములో పెరిగింది,

అరచేతికి వచ్చి ఆరగించింది"[82] (తలలోని పేను)

"గూడేనికి అంతా ఒక్కటే దుప్పటి"[83] (చంద్రుడు)

5.5 పశు పక్ష్యాదుల సంబంధమైన పొడుపు కథలు:

గిరిజనులకు పశు పక్ష్యాదులతో అవినాభావ సంబంధం ఉంటుంది. ఎందుకంటే గిరిజనులు పశువులపై ఎక్కువగా ఆధారపడి జీవిస్తుంటారు. ప్రధానంగా బంజారాలు ఎక్కువగా పశువులపై ఆధారపడి జీవిస్తుంటారు. ఈ గిరిజనులు అడవులకు వెళ్ళినప్పుడు క్రూర జంతువుల నుండి, క్రిమి కీటకాదుల నుండి ఎలా తప్పించుకోవాలో వారికి బాగా తెలుసు. అంతేకాక అడవులలో ఏ క్రూర జంతువు ఎక్కడ వుంటుందో అది కూడా బాగా తెలుసు. ఇలాంటి విషయాలు మీద పొడుపు కథలు చెప్పుకుంటారు. ఈ విధంగా గుంటూరు, ప్రకాశం నెల్లూరు జిల్లాలలో నివసించే గిరిజనులు పశు, పక్షాదులపై చెప్పిన పొడుపు కథలు వివరించారు.

ఉదా: బంజారా పొడుపు కథ:

"ఘర్ ముణాంగ రఛ, ఆవజేతి జావ జేతి, లడాయి ఘాల్ల చ"[84] (కొత్ర)

అర్థం: ఇంటి ముందర ఉంటుంది. వచ్చే పోయే వారితో పోట్లాటకు దిగుతుంది (కుక్క)

"పుటే పర్ గిత రఛ పణ్ సాప్ కొని
రామేన్ సాయం కిది పరాన్! వాంద్రి కొని"[85] (గల్లేరి)

అర్థం: వీపు పై చారలు ఉన్నాయి కాని! కోతి కాదు (ఉడత)

"కాళ్ గావడిర్ కోళోజు మిటో"[86] (మంగాళ)

అర్థం: నల్లని ఆవు తియ్యని కార్జం (తేనె)

"సార్ సాక్కి భూక్య డాక్కి"[87] (టాటియ)

అర్థం: ఏడు శాస్త్రాలు భూక్య మంత్రిగాడు (కందిరీగ)

"వేత్ భరో గోర్ల, హత్ భరో ఖాల్టో"[88] (కొడియ)

అర్థం: జానెడు గొఱ్ఱెపోతుకు, మూరెడు తోలు" (సాలీడు పురుగు)

"సాత్ హతేరో సాడో, సారి జీవ్ వగాడో,
తోన్ నమాలం వతో, తార్ బాపేన జాన్ పూంచ్"[89] (కొడియ)

అర్థం: అరవై మూరల చీర, ఒళ్ళంత నగ్నం

నీకు తెలియకుంటే నీ అయ్యకు అడుగు (సాలీడు పురుగు)

"కేతెన చోడన్, వాడేన ఖాజా"[90] (అదోయి)

అర్థం: చేను వదిలి, కంచెను తింటుంది (చెదలు)

"నాణిక్యాసో మాటి, చరక్ చరక్ చాల, గాండ్ కడ్ హలవా"[91] (మకోడ)

అర్థం: చిన్నోడు చక చక నడుస్తాడు,

గదం నడుం కదులుతాయి (గండుచీమ)

యానాది పొడుపు కథ:

"వచ్చి పోయే బొప్పకు చెప్పులు లేవు"[92] (కుక్క)

"అడ్డ గోడ మీద బుడ్డ చెంబు"[93] (ఎద్దు మూపరం)

"పచ్చని చెట్టు కింద పిచ్చోడు మెల్లాడే"[94] (రక్త పింజర పాము)

చెంచు పొడుపు కథలు:

"ఇసుకను మప్పిన వాడు ఎవడు"[95] (చెద పురుగు)

"మంచును కుంచిన పట్టినవాడు"[96] (తేనెటీగ)

"చిటారు కొబ్మన మిఠాయి పొట్లాం"[97] (తేనె పట్టు)

"జీలకర్రంత జీవుడుకి ఏనుగు అంత పుట్ట"[98] (చెదలు)

"అడ్డ గోడ మీద ముద్ద పప్పు, అటు తోసినా ఇటు తోసినా పడదు"[99]

(ఎద్దుమూపరం)

"వడ్డెర వాడు తొవ్విన నీరు తాగనన్నది"[100] (కుందేలు)

"కొండకు కోలగాడు ఎవరు"[101] (కొండు గుర్రె)

"దారికి దడ్డడు"[102] (పెద్దపులి)

"చేనుకు చేటుగాడు ఎవడు"[103] (చెవుల పిల్లి)

"మంచును కుంచాన పట్టినవాడు ఎవడు"[104] (తేనెటీగ)

"మెట్టకు మేలగాడు ఎవరు"[105] (మేక)

"అడవికి ఆటగాడు"[106] (నెమలి)

5.6 ప్రకృతి సబంధమైన పొడుపు కథలు:

ఈ సృష్టిలో అన్ని జీవుల కంటే మానవుడే అధికుడు అన్నమాట నగ్న సత్యం. అందుకే మానవుడు ఆదిలో ఆదిమ మానవుడిగా జంతువులను వేటాడి ఆకలి తీర్చుకున్న దశ నుంచి నేడు ఆధునిక వైజ్ఞానిక దశకు ఎదిగాడు. ఆధునిక మానవుడు విను విధులలో విహరించినా! ఒకసారి గతాన్ని స్మరిస్తూ మనస్సులో తృప్తి పొందుతాడు. నిరంతరం 'ప్రకృతిని అణవణువున ఆస్వాదిస్తాడు. ఇలాంటి కోవకు చెందిన వాడు గిరిజనుడు. గిరిజనులు అడవులకు వెళ్ళినప్పుడు వారికి తారసపడే రాయి, రప్ప, గుట్టలు, గాలి, నీరు, అగ్గి మొదలైనవి వారి మనస్సును ఆకర్షిస్తాయి. అంతేకాక వీళ్ళు ప్రకృతి అందాలను చూసి ఆస్వాదిస్తారు. ఆకాశం, చుక్కలు, సూర్య చంద్రుల తేజస్సు వీళ్ళను ఎక్కువగా అకట్టుకుంటాయి. అంతేకాకుండా వీళ్ళను మేఘాల నుండి కురిసే వర్షం, వడగండ్లు, శీతాకాలపు తుంపరులుగా పడే మంచు చినుకులు, బాగా ఆకర్షిస్తాయి. ఇలాంటి ప్రకృతి సంబంధమైన పొడుపు కథలు గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలోని గిరిజనులు చెప్పుకుంటారు. వారు చెప్పే ప్రకృతిపరమైన పొడుపు కథలు ఈ విధంగా ఉన్నాయి.

ఉదా: బంజారా పొడుపు కథలు:

"ఖండిభరి జారేమా ఏక్‌జ్ కాంక్ర"[107] (తారా, చాంద్)

అర్థం: పుట్టెడు జొన్నల్లో ఒక్కటే బోడి రాయి (చుక్కలు, చంద్రుడు)

"సో హండి జారేమా ఏక్‌జ్ కాంక్ర"[108] (తార్, చాంద్)

అర్థం: నూరు కుండల జొన్నల్లో ఒక్కటే రాయి (చుక్కలు, చంద్రుడు)

"పూల్ పూల్ అస్మాన్ పూల్
ఓ పూలేమా దీజ్ ఫళ్"[109] (రామ్, తార, దాడో, చాంద్)

అర్ధం: పూలు,పూలు అంతులేని పూలు, ఆ పూల్లో రెండే పండ్లు" - (ఆకాశం,చుక్కలు, సూర్యుడు, చంద్రుడు)

"పాణిమా బిజేని, తావడేమా తపేని, అంగారేమా బళేని"[110] (వాల్)

అర్ధం: నీళ్ళలో తడవదు, ఎండకు ఎండదు, అగ్గిలో కాలదు" (గాలి)

"రామే పర్ ఏక్ ఘర్, ఒ ఘరేమా సో గది
గది గదిమా ఏకేక్ పోలీస్, సేర్ ఘయి బందుకేజ్"[111] (మాంగలేర్ మాకీ)

అర్ధం: ఆకాశంలో ఒక ఇల్లు, ఆ ఇంటిలో వంద గదులు, గది గదిలో ఒక్కొక్క పోలీస్, అందరి దగ్గర తుపాకులే - తేనెటీగలు

"చార్ మూలార్ ఢాబ్, చడే జాయేని, ఉతరేర్ జాయేని"[112] (రామ్)

అర్ధం: నాలుగు మూలల భావి ఎక్కరాదు దిగరాదు (ఆకాశం)

"పరా బాతి ఆవాచ, సాంజ్ ఆవాచ, కతరాయి పూచతో,
ఓర్ ఘరేర్ జాడాకేని"[113] (దాడో)

అర్ధం: ఉదయం వస్తాడు, సాయంత్రం పోతాడు, ఎంత అడిగినా అతని ఇంటి జాడ చెప్పడు (సూర్యుడు)

"టాంగే చేని పరాణ్ చాలఛ, ఆంకీ చేని పరాణ్ రోవఛ"[114] (వాజళ్)

అర్ధం: కాళ్ళు లేవు కాని నడుస్తుంది. కళ్ళు లేవు కాని ఏడుస్తుంది" (మేఘం)

"అవుడిక్ సుంత్లి గుంటూరు ఉత్రి"[115] - (వాట్)

అర్ధం: చిన్న పురికొశ గుంటూరు వెళ్ళి ఆగింది (దారి)

"బగర్ బలావణి, బగర్ చలావణి, ఊ లెనెన అవతో హ్యా బాందేని"[116] (రాత్)

అర్ధం: పిలవకుండా పేరంటానికి వస్తుంది, అది రాకుంటే పెళ్ళి జరగదు. (రాత్రి)

"ఆకతో ఆయెని, జోకతో జాయేని, కజకో కరేని,
అపన్ చోడాన్ జావేని"[117] (చాండి)

అర్ధం: రమ్మంటే రాదు, పొమ్మంటే పోదు, మనల్ని వదిలి వెళ్ళదు (నీడ)

"దేకతో దికాయేని, మారతో మారేని"[118] (వాళ్)

అర్థం: చూస్తే కనబడదు, కొడితే చావదు (గాలి)

"హెట జడ్ చేని, ఊంపరా డ్వాళ ఛేని,

డ్వాళ పరా ఫళ్ చేని, ఫళేమాయి బిజ్జ చేని"[119] (బాట)

అర్థం: కింద వేరు లేదు, మీద కొమ్మలు లేవు, కొమ్మలకు పళ్ళు లేవు, పళ్ళలో గింజ లేదు"

- (రాయి)

"కాటతో కట్టేని, మారతో మారేని"[120] (చాండి)

అర్థం: కోస్తే తెగదు, కొట్టిన చావదు (నీడ)

5.7 లోక సంబంధమైన పొడుపు కథలు:

గిరిజనులు అడవులకు వెళ్ళినప్పుడు గాని లేదా వేటకు వెళ్ళినప్పుడు లోక సంబంధమైన పొడుపు కథలు చెప్పుకుంటారు. వీళ్ళు ఎక్కడికైనా పనికి వెళ్ళినప్పుడు ఆ పని జరగకపోతే ఇలాంటి పొడుపు కథలు చెప్పుకుంటూ నవ్వుకుంటారు. గుంటూరు, ప్రకాశం,నెల్లూరు జిల్లాలో నివసించే బంజారాలు, యానాదులు, ఎరుకలు, చెంచుల జీవితాల్లోని పొడుపు కథల్ని ఈ కింద చూద్దాం.

ఉదా: బంజారా పొడుపు కథలు:

"సాడో సె బళగో 'కోర్' రేగు"[121] (వాట్)

అర్థం: చీరంత కాలి పోయే చీర అంచు ఉండిపోయే (దారి)

"మారతో మారిని, కటతో కట్టేనే, జో కత్తతోయ్ణు జాయేని, ఆకతో ఆయేని ఓర్ హాయితి ఆవ"[122] (చాండి)

అర్థం: కొట్టినా చావదు, కోసినా తెగదు, వెళ్ళు అని చెప్పినా వెళ్ళదు, రమ్మంటే రాదు, దాని అంతట అదే వస్తుంది. (నీడ)

"చార్ మాటి, చక్కర్ బ్యాటే,

ఎక్కెర్ గాండేమా దిదీ బ్యాటే"[123] (మంచం)

అర్థం: నలుగురు మనుషులు అటు ఇటు కూర్చొని వున్నారు,

వీళ్ళు ఒకరి చోట్లో ఒకరు రెండుసార్లు కూర్చొని వున్నారు (మంచం)

"బగర్ మా బాపేరో బేట, న చాటి, న చుంబి, చ పడిపర్, న

తెల్, న లగడి, ఊ మలుకున కరారో మేల్"[124] (రపియ)

అర్థం: తల్లిదండ్రులు లేని కొడుకు, తనను తన తల్లి ముద్దు పెట్టుకోలేదు, వంటికి నూనె రాయలేదు, తాను అందరికి చాలా అవసరం, తాను లేకపోతే చాలా కష్టం (రూపాయ).

"చో టాగే, దీ పేట్, పుటే పర్ పూచ్డి"[125] (తకాడియ)

అర్థం: ఆరు కాళ్ళు, రెండు కడుపు, వీపు వెనుక తోక (తక్కెడ)

"కాల్ గావడిర్ కోలోజో మిటో "[126] (మంగళో)

అర్థం: నల్ల ఆవు తేనె తియ్యగా వుండెను (తేనె)

"చాత్త హండీర్ దూద్ రడ"[127] (గట్టి)

అర్థం: వెళ్ళుతున్న లేడికి పాలు వస్తున్నాయి (విసురాయి)

"తువి అవి బాయి, మావి అవి బాయి

హెటర్ బాయి నామ్ కాయి"[128] - (సాదరీ)

అర్థం: నువ్వు వచ్చావు అక్క, నేను వచ్చాను అక్క, కింద వున్న అక్క పేరు ఏమిటి? - (చాప)

"బాప్ బ్యాటో, బేటా పరో?"[129] (లోట)

అర్థం: నాన్న కూర్చున్నాడు, కొడుకు తిరుగుతున్నాడు (చెంబు)

"పడతోయి పుటేని, ఊ వేజావ చార్ టోకడ[130] (బారకష్ట)

అర్థం: విసిరి కొట్టిన పగలదు, అవుతుంది నాలుగు ముక్కలు - (బారకష్ట)

చెంచు పొడుపు కథలు:

"పైన వెండి లోన బంగారం"[131] (కోడిగుడ్డు)

"బొచ్చు గుందలో బంగారు కళ్ళం"[132] (ముక్కు పుడక)

“ఆరు కాళ్ళది, బోడి గుద్దది కూచొని మీసాలు తిప్పుతాది”[133] (ఈగ)

“వాడి పేరు జాగీస్ గాడు, వాడి ముడ్డికి మూరెడు తాడు, వాడు లేకపోతే ఊరంతా పాడు”[134] (చీపురు కట్ట)

“ఒక సీసాలో రెండు వైనాలు”[135] (కోడిగుడ్డు)

“బంగారు కొన మీద దేని ముక్కరా”[136] - (టెంకాయ)

యానాది పొడుపు కథలు:

“తోకలేని పిట్ట తొంబై ఆమడాలు దాటేను”[137] (ఉత్తరం)

“తెల్ల గుడికి వాకిలి లేదు”[138] (కోడిగుడ్డు)

“పైన వెండి లోన బంగారం”[139] (కోడిగుడ్డు)

“పోయేటప్పుడు ఒకరు, వచ్చేటప్పుడు ఇద్దరు”[140] (మొకం పుల్ల)

“గుడి చట్టూ పిట్ట పెంట”[141] (విసుర్రాయి పిండి)

“పొడుగాటి మనిషికి నీడే లేదు”[142] - (దారి)

గొంతుదాకా తాగుతుంది, తాగుబోతు కాదు. అది అందరికి కావాలి”[143](పెన్ను)

ఎరుకల పొడుపు కథలు:

“ఇచ్చేవాడు అతడే పుచ్చుకొనే వాడు అతడే”[144] (చేయి)

“అందరికి కనిపిస్తుంది కాని నాకు కనిపించదు”[145] (వీపు)

“ఇంటిలో మొగ్గ, బయట పువ్వు”[146] (గొడుగు)

“ఇల్లుంది కాని తలుపు లేదు, మనిషి ఉన్నాడు కాని మాట లేదు”[147] (గోరి)

“కన్నీరు కారుస్తాను కాని మనిషి కాను, వెలుగు ఇస్తాను కాని సూర్యుణ్ణి కాను, ప్రాణం పోతుంది కాని జీవం లేదు”[148] (కొవ్వొత్తి)

“ఇసకను మప్పినవాడు ఎవరు”[149] (చెదపురుగు)

చెంచు పొడుపు కథలు:

“ఈ కొండకు ఆ కొండకు ఇనుప గొలుసులు ఎవరు?”[150] (చీమలు)

“ఎర్రటి బుడ్డీకి ఏడు గొంతుకలు”[151] (పాము పుట్ట)

“మీ అమ్మ పండ బెట్టి మా అమ్మ దాటి పోయే”[152] (ఇంటి గడప)

“తెలియని వారికి కత్తుల బాట, తెలిసిన వారికి పూలబాట”[153] (అడవి మార్గం)

యానాది పొడుపు కథలు:

“నాలుగు కాళ్ళతో నిలుస్తాడు, కానీ నడవడు, పడుకుంటాడు”[154] (మంచం)

“మెత్తటి బండ మీద నువ్వులు అరబెట్టితే నాలికలేని పిట్ట నాకి పోయే”[155] (బ్లేడ్)

“పాము కాదు కాని బారెడు తోక వుంటుంది. పక్షి కాదు కాని ఎగురుతుంది”[156] (గాలిపటం)

“అంతవరకు పరిగెడుతుంది, నీళ్లను చూస్తే నిలిచిపోతుంది”[157] (చెప్పులు)

“ఉత్తరాల చెరువు, వాన పడకుండానే నిండింది”[158] (కొబ్బరి కాయ)

“రూపం ఉండి కూడా హృదయం లేనిది”[159] (రాయి)

“గాలి కంటే వేగం కలది”[160] (మనస్సు)

పాద సూచికలు

1. ఆర్వీయస్. సుందరం, ఆంధ్రుల జానపద విజ్ఞానం, 2004, పుట. 196.
2. జర్రా అప్పారావు, విశాఖపట్టణం జిల్లా - గిరిజన విజ్ఞానం ఒక పరిశీలన 2003, (పిహెచ్.డి. అముద్రిత గ్రంథం), పుట 246.
3. జర్రా అప్పారావు, విశాఖపట్టణం జిల్లా - గిరిజన విజ్ఞానం ఒక పరిశీలన 2003, (పిహెచ్.డి. అముద్రిత గ్రంథం), పుట 246.
4. ఆర్వీయస్. సుందరం, ఆంధ్రుల జానపద విజ్ఞానం, 2004, పుట. 199-200.
5. కొడావత్ కాసినే నాయక్, 70 సం॥ పాలుట్ల, యర్రగొండ పాలెం (మం॥), ప్రకాశం జిల్లా.
6. జండావత్ రాములు నాయక్, 70 సం॥ పాలుట్ల, యర్రగొండ పాలెం (మం॥), ప్రకాశం జిల్లా.
7. డుమావత్ బాలు నాయక్, 65 సం॥, సట్టుతాండ, దోర్నాల (మం॥), ప్రకాశం జిల్లా.
8. కేతావత్ సేవా నాయక్, 60 సం॥ పాలుట్ల, యర్రగొండ పాలెం (మం॥), ప్రకాశం జిల్లా.
9. రామావత్ మంత్రు నాయక్, 55 సం॥, సట్టుతాండ, దోర్నాల (మం॥), ప్రకాశం జిల్లా.
10. కొడావత్ బీకే నాయక్, 50 సం॥ పాలుట్ల, యర్రగొండ పాలెం (మం॥), ప్రకాశం జిల్లా.
11. ముడావత్ థావుర్యా నాయక్, 60 సం॥, కొత్త పుల్లారెడ్డి గూడెం, మాచర్ల (మం॥), గుంటూరు జిల్లా.
12. జటావత్ శంకర్ నాయక్, 50 సం॥, కొత్తపల్లి, మాచెర్ల (మం॥), గుంటూరు జిల్లా.
13. మేరావత్ హనుమ నాయక్, 50 సం॥, సీతాపురం తాండా, దుర్గి (మం॥), గుంటూరు జిల్లా.
14. నేనావత్ శివానాయక్, 60 సం॥, హన్మపురం తాండ, బొల్లపల్లి (మం॥), గుంటూరు జిల్లా.
15. వడిత్యా బాలు నాయక్, 60 సం॥, చక్రయపల్లి తాండ, బొల్లపల్లి (మం॥), గుంటూరు జిల్లా.
16. కరంతోట్ పూరే నాయక్, 70 సం॥, నరజామల, వెల్దుర్తి (మం॥), గుంటూరు జిల్లా.
17. కుడుముల అంకయ్య, 50 సం॥, పాలుట్ల చెంచు గూడెం, యర్రగొండ పాలెం(మం॥), ప్రకాశం జిల్లా.
18. కుడుముల అంకయ్య, 50 సం॥, పాలుట్ల చెంచు గూడెం, యర్రగొండ పాలెం(మం॥), ప్రకాశం జిల్లా.

19. దంసాని ఈదయ్య, 40 సం॥, నెక్కంటి, యర్రగొండ పాలెం (మం॥), ప్రకాశం జిల్లా.

20. కుడుముల భయన్న, 40 సం॥, చింతల, దోర్నాల (మం॥), ప్రకాశం జిల్లా.

21. భూమని వెంకటేశం, 45 సం॥, తుమ్మల బైలు, దోర్నాల (మం॥), ప్రకాశం జిల్లా.

22. మాణిక్యాల వెంకటేశ్వర రావు, 70 సం॥, డి.డి. కాలనీ, కొత్తపట్నం (మం॥), ప్రకాశం జిల్లా.

23. మాణిక్యాల వెంకటేశ్వర రావు, 70 సం॥, డి.డి. కాలనీ, కొత్తపట్నం (మం॥), ప్రకాశం జిల్లా.

24. బాపట్ల వెంకటేశ్వర్లు, 80 సం॥, డి.టి. కాలనీ, కొత్తపట్నం (మం॥), ప్రకాశం జిల్లా.

25. పోట్లూరి రాఘవులు, 50 సం॥, కాకుటూరి వారి పాలెం, టంగుటూరు (మం॥), ప్రకాశం జిల్లా.

26. యాటకిరి రామయ్య, 55 సం॥, బాపట్ల, బాపట్ల (మం॥), గుంటూరు జిల్లా

27. కత్తి సుబ్బయ్య, 50 సం॥, తెనాలి గ్రామం (మం॥), గుంటూరు జిల్లా.

28. ఆవుల అనంతయ్య, 60 సం॥, పామూరు (గ్రా,మం॥), ప్రకాశం జిల్లా.

29. దాసరి శినయ్య, 50 సం॥, పామూరు(గ్రా,మం॥), ప్రకాశం జిల్లా.

30. దారి కోటయ్య, 70 సం॥, బాలిరెడ్డి నగర్, ఎరుకల కాలనీ, సింగరాయకొండ (మం॥), ప్రకాశం జిల్లా.

31. జగన్నాథం నాగయ్య, 60 సం॥, బాపట్ల(గ్రా,మం॥)), గుంటూరు జిల్లా

32. దాసరి సుబ్బారావు, 50 సం॥, కూచిపూడి, అమార్తలూరు (మం॥), గుంటూరు జిల్లా.

33. కొడావత్ గుండు నాయక్, 50 సం॥ పాలుట్ల, యర్రగొండ పాలెం (మం॥), ప్రకాశం జిల్లా.

34. రామావత్ మంత్రు నాయక్, 50 సం॥, సట్టు తాండ, దోర్నాల (మం॥), ప్రకాశం జిల్లా.

35. కొడావత్ కాసినే నాయక్, 70 సం॥ పాలుట్ల, యర్రగొండ పాలెం (మం॥), ప్రకాశం జిల్లా.

36. జండావత్ మంత్రు నాయక్, 50 సం॥, సట్టు తాండ, దోర్నాల (మం॥), ప్రకాశం జిల్లా.

37. నునావత్ బాలు నాయక్, 40 సం॥, P.R.C. తాండ, యర్రగొండ పాలెం (మం॥), ప్రకాశం జిల్లా.

38. బిక్య సోమ్లు నాయక్, 60 సం॥, బ్రిడ్జి తాండ, బొల్లపల్లి (మం॥), గుంటూరు జిల్లా.

39. ముడావత్ గోవిందు నాయక్, 52 సం॥, గండ్లి గమ్లు తాండ, మాచెర్ల (మం॥),
గుంటూరు జిల్లా.

40. వడిత రామకృష్ణ నాయక్, 50 సం॥, బ్రిడ్జి తాండ, బొల్లపల్లి మం॥, గుంటూరు జిల్లా.

41. మండ్లి భయన్న, 38 సం॥ పాలుట్ల, చెంచు గూడెం, యర్రగొండ పాలెం (మం॥),
ప్రకాశం జిల్లా.

42. మండ్లి భయన్న, 38 సం॥ పాలుట్ల చెంచు గూడెం, యర్రగొండ పాలెం (మం॥),
ప్రకాశం జిల్లా.

43. దంసాని గురవయ్య, 30 సం॥, చింతల, దొర్నాల (మం॥), ప్రకాశం జిల్లా.

44. కుడుముల భయన్న, 30 సం॥, గుట్టల చేను, యర్రగొండ పాలెం (మం॥), ప్రకాశం జిల్లా.

45. చిగుర్ల ఈదమ్మ, 38 సం॥, పన్నాల బైలు, యర్రగొండ పాలెం (మం॥), ప్రకాశం జిల్లా.

46. నిమ్మల గురవయ్య, 40 సం॥, జెండా పెంట, వెల్దుర్తి (మం॥), గుంటూరు జిల్లా.

47. నిమ్మల గురవయ్య, 40 సం॥, జెండా పెంట, వెల్దుర్తి (మం॥), గుంటూరు జిల్లా.

48. కొడావత్ కాసినే నాయక్, 70 సం॥ పాలుట్ల, యర్రగొండ పాలెం (మం॥), ప్రకాశం జిల్లా.

49. డుమావత్ నానికె నాయక్, 50 సం॥, పాలుట్ల తాండ, యర్రగొండ పాలెం (మం॥),
ప్రకాశం జిల్లా.

50. దేశావత్ హనిమే నాయక్, 40 సం॥, P.R.C. తాండ, యర్రగొండ పాలెం (మం॥),
ప్రకాశం జిల్లా.

51. జండావత్ మల్లు నాయక్, 30 సం॥, సట్టు తాండ, దోర్నాల (మం॥), ప్రకాశం జిల్లా.

52. నేనావత్ మీటే నాయక్, 50 సం॥, మాగుటూరు తాండ, కంభం (మం॥), ప్రకాశం జిల్లా.

53. రామావత్ తులసి నాయక్, 40 సం॥, గంటవాని పల్లె, దోర్నాల (మం॥), ప్రకాశం జిల్లా.

54. మేరాజోత్ వస్రారాం నాయక్, 65 సం॥, నెహ్రూ నగర్ తాండ, వినుకొండ మం॥,
గుంటూరు జిల్లా.

55. మేరాజోత్ లక్ష్మ నాయక్, 60 సం॥, నెహ్రూ నగర్ తాండ, వినుకొండ మం॥,
గుంటూరు జిల్లా.

56. బాణావత్ సోమ్లా నాయక్, 70 సం॥, నెహ్రూ నగర్ తాండ, వినుకొండ మం॥,
గుంటూరు జిల్లా.

57. వడిత బీకరి నాయక్, 50 సం॥, బ్రిడ్జి తాండ, బొల్లపల్లి (మం॥), గుంటూరు జిల్లా.

58. కొడావత్ కాసినే నాయక్, 50 సం॥ పాలుట్ల, యర్రగొండ పాలెం (మం॥), ప్రకాశం జిల్లా.

59. కుడుముల వీరయ్య, 30 సం॥, చింతల, దోర్నాల (మం॥), ప్రకాశం జిల్లా.

60. నిమ్మల భయన్న, 40 సం॥ పాలుట్ల, యర్రగొండ పాలెం (మం॥), ప్రకాశం జిల్లా.

61. మల్లవరపు రమణయ్య, 50 సం॥, శ్రీహరికోట, సూళ్ళూరు పేట (మం॥), నెల్లూరు జిల్లా.

62. మల్లవరపు రమణయ్య, 50 సం॥, శ్రీహరికోట, సూళ్ళూరు పేట (మం॥), నెల్లూరు జిల్లా.

63. పాలపర్తి వెంకట రమణ, 60 సం॥, శ్రీహరికోట, సూళ్ళూరు పేట (మం॥), నెల్లూరు జిల్లా.

64. కట్టా శీను, 40 సం॥, కొత్తపల్లి, కావలి (మం॥), నెల్లూరు జిల్లా.

65. దాసరి వెంకటేశం, 30 సం॥, మర్రిపాలెం, దోర్నాల (మం॥), ప్రకాశం జిల్లా.

66. పొట్లూరి సుబ్బరామయ్య, 50 సం॥, సూళ్ళూరు పేట, సూళ్ళూరు పేట (మం॥),
నెల్లూరు జిల్లా.

67. బాపట్ల లక్ష్మీ నారాయణ, 60 సం॥, దామర మడుగు, బుచ్చి రెడ్డి వారి పాలెం,
నెల్లూరు జిల్లా.

68. చెలంచర్ల శంకరమ్మ, 40 సం॥, గంగవరం, కోవూరు (మం॥), నెల్లూరు జిల్లా.

69. గరికపాటి పెద్ద చెంచయ్య, 40 సం॥, మాచవరం, పొన్నూరు (మం॥), గుంటూరు జిల్లా.

70. బాపట్ల కృష్ణ, 40 సం॥, మారుతి నగరం, పిడుగు రాళ్ళ (మం॥), గుంటూరు జిల్లా.

71. గరికపాటి పెద్ద చెంచయ్య, 40 సం॥, మాచవరం, పొన్నూరు (మం॥), గుంటూరు జిల్లా.

72. కొడావత్ కాసినే నాయక్, 70 సం॥ పాలుట్ల, యర్రగొండ పాలెం (మం॥), ప్రకాశం జిల్లా.

73. దేవశోత్ రామా సింగ్ నాయక్, 50 సం॥ పాలుట్ల, యర్రగొండ పాలెం (మం॥),
ప్రకాశం జిల్లా.

74. కేతావత్ సేవా నాయక్, 50 సం॥, మాగుటూరు తాండ, మార్కాపురం తాలూకా,
ప్రకాశం జిల్లా.

75. వకోడోత్ రాములు నాయక్, 60 సం॥, గండి గమ్ల తాండ, కారం పొడి (మం॥), గుంటూరు జిల్లా.

76. జగన్నాధం రమేష్, 45 సం॥, పోతుల చెంచయ్య కాలని, సింగరాయకొండ (మం॥), ప్రకాశం జిల్లా.

77. పాలపర్తి ఏడు కొండలు, 48 సం॥, మర్రిపూడి, బాపట్ల (మం॥), గుంటూరు జిల్లా.

78. కట్టా సాంబయ్య, 58 సం॥, మర్రిపూడి, బాపట్ల (మం॥), గుంటూరు జిల్లా.

79. కుంబా అంజయ్య, 60 సం॥, దొప్పల పూడి, పొన్నూరు (మం॥), గుంటూరు జిల్లా.

80. కొమర గిరి జనార్ధన్ రావు, 40 సం॥, ముత్తు పాలెం, నిజాం పట్నం (మం॥), గుంటూరు జిల్లా.

81. పులిచెర్ల నాగయ్య, 40 సం॥, చెంచు రామాపురం, మాచెర్ల మం॥, గుంటూరు జిల్లా.

82. దంసాని గురవయ్య, 40 సం॥, తుమ్మల బైలు, దోర్నాల (మం॥), ప్రకాశం జిల్లా.

83. దంసాని గురవయ్య, 40 సం॥, తుమ్మల బైలు, దోర్నాల (మం॥), ప్రకాశం జిల్లా.

84. పాత్లావత్ రాములు నాయక్, 50 సం॥, గంటవాని పల్లె, దోర్నాల (మం॥), ప్రకాశం జిల్లా.

85. కొడావత్ కాసినే నాయక్, 70 సం॥ పాలుట్ల, యర్రగొండ పాలెం (మం॥), ప్రకాశం జిల్లా.

86. సభావట్ తులసి రాం నాయక్, 60 సం॥, పాలుట్ల తాండ, యర్రగొండపాలెం(మం॥), ప్రకాశం జిల్లా.

87. పాత్లావత్ రాములు నాయక్, 50 సం॥, గంటవాని పల్లె, దోర్నాల (మం॥), ప్రకాశం జిల్లా.

88. కరంతోట్ హన్మ నాయక్, 40 సం॥, పాలుట్ల, యర్రగొండ పాలెం (మం॥), ప్రకాశం జిల్లా.

89. జండావత్ మంత్రు నాయక్, 40 సం॥, P.R.C. తాండ, యర్రగొండ పాలెం(మం॥), ప్రకాశం జిల్లా.

90. నేనావత్ బేకు నాయక్, 50 సం॥, సోమ్ల వాగు తాండ, బొల్లపల్లి (మం॥), గుంటూరు జిల్లా.

91. నేనావత్ బాలోజి నాయక్, 50 సం॥, పలుకు తాండ, బొల్లపల్లి (మం॥), గుంటూరు జిల్లా.

92. మేడం రమణయ్య, 50 సం॥, కోట మం॥, నెల్లూరు జిల్లా.

93. శ్రీరాం శ్రీను 50 సం॥, కోట మం॥, నెల్లూరు జిల్లా.

94. శ్రీరాం నాగ ప్రసాద్, 55 సం॥, కోట మం॥, నెల్లూరు జిల్లా.

95. కుడుముల పోతయ్య, 50 సం॥, పాలుట్ల యర్రగొండ పాలెం (మం॥), ప్రకాశం జిల్లా.

96. కుడుముల పోతన, 40 సం॥, మంతనాల, దోర్నాల (మం॥), ప్రకాశం జిల్లా.

97. పులిచెర్ల వెంకటేశం, 45 సం॥, చింతల, దోర్నాల (మం॥), ప్రకాశం జిల్లా.

98. ఆర్తి భయన్న, 40 సం॥, తుమ్మల బైలు, దోర్నాల (మం॥), ప్రకాశం జిల్లా.

99. దాసరి నాగన్న, 40 సం॥, చింతల, దోర్నాల (మం॥), ప్రకాశం జిల్లా.

100. పులిపర్తి వెంకటేశ్, 45 సం॥, మర్రిపాలెం, దోర్నాల (మం॥), ప్రకాశం జిల్లా.

101. జల్లా వెంకటేశం, 40 సం॥, చింతల, దోర్నాల (మం॥), ప్రకాశం జిల్లా.

102. చిగుర్ల హనుమయ్య, 45 సం॥, మండాది చెంచు గూడెం, వెల్దుర్తి (మం॥), గుంటూరు జిల్లా.

103. మండ్లి గురవయ్య, 45 సం॥, మండాది చెంచు గూడెం, వెల్దుర్తి (మం॥), గుంటూరు జిల్లా.

104. మండ్లి లింగయ్య, 40 సం॥, చెంచు రామాపురం, మాచెర్ల (మం॥), గుంటూరు జిల్లా.

105. దాసరి అంకన్న, 42 సం॥, చెంచు రామాపురం, మాచెర్ల (మం॥), గుంటూరు జిల్లా.

106. కుడుముల భయన్న, జెండాపెంట, వెల్దుర్తి (మం॥), గుంటూరు జిల్లా.

107. వడిత్య కిమ్య నాయక్, 50 సం॥, సోమ్లి వాగు తాండ, మాచెర్ల (మం॥), గుంటూరు జిల్లా.

108. కొడావత్ కాసినే నాయక్, 70 సం॥, పాలుట్ల, యర్రగొండ పాలెం (మం॥), ప్రకాశం జిల్లా.

109. మేగావత్ రెడ్డె నాయక్, 40 సం॥, అక్క చెరువు తాండ, కంభం (మం॥), ప్రకాశం జిల్లా.

110 దేశావత్ రాములు నాయక్, 55 సం॥, అక్క చెరువు తాండ, కంభం (మం॥), ప్రకాశం జిల్లా.

111. రామావత్ బాలు నాయక్, 60 సం॥, పుల్లల చెరువు (గ్రా) (మం॥), ప్రకాశం జిల్లా.

112. రామావత్ సోమ్లి నాయక్, 70 సం॥, పుల్లల చెరువు (గ్రా) (మం॥), ప్రకాశం జిల్లా.

113. పాత్లావత్ రాములు నాయక్, 50 సం॥, గంటావాని పల్లె, దోర్నాల (మం॥), ప్రకాశం జిల్లా.

114. దేశావత్ గొగ్లి బాయి, 40 సం॥, పాలుట్ల, యర్రగొండ పాలెం (మం॥), ప్రకాశం జిల్లా.

115. కొడావత్ గుండు నాయక్, 40 సం॥, పాలుట్ల, యర్రగొండ పాలెం (మం॥), ప్రకాశం జిల్లా.

116. జండావత్ సోనే నాయక్, 70 సం॥, నరజామల తాండ, వెల్దుర్తి(మం॥), గుంటూరు జిల్లా.

117. ముడావత్ ధావుర్య నాయక్, 60 సం॥, కొత్తపుల్లారెడ్డి గూడెం తాండ, మాచెర్ల (మం॥), గుంటూరు జిల్లా.

118. సభావత్ బీక్యా నాయక్, 40 సం॥, నెహ్రూ నగరం తాండ, దుర్గి (మం॥), గుంటూరు జిల్లా.

119. డుమావత్ బస్సె నాయక్, 60 సం॥, సట్టుకుంట, మాచెర్ల (మం॥), గుంటూరు జిల్లా.

120. వడిత్య కిమ్య నాయక్, 40 సం॥, మూడు తూముల తాండ, బొల్లపల్లి (మం॥), గుంటూరు జిల్లా.

121. కొడావత్ కాసినే నాయక్, 70 సం॥ పాలుట్ల, యర్రగొండ పాలెం (మం॥), ప్రకాశం జిల్లా.

122. కొడావత్ కాసినే నాయక్, 70 సం॥ పాలుట్ల, యర్రగొండ పాలెం (మం॥), ప్రకాశం జిల్లా.

123. నేనావత్ తులసి నాయక్, 65 సం॥ పాలుట్ల, యర్రగొండ పాలెం (మం॥), ప్రకాశం జిల్లా.

124. కొడావత్ గుండునాయక్, 70 సం॥ పాలుట్ల, యర్రగొండ పాలెం (మం॥), ప్రకాశం జిల్లా.

125. కేతావత్ నరేస్ నాయక్, 40 సం॥, పుల్లల చెరువు (మం॥), ప్రకాశం జిల్లా.

126. కేతావత్ సోమ్లా నాయక్, 50 సం॥, పుల్లల చెరువు (మం॥), ప్రకాశం జిల్లా.

127. ముడావత్ స్క్రు నాయక్,55 సం॥, గండి గమ్ల తాండ,బొల్లపల్లి (మం॥), గుంటూరు జిల్లా.

128. రామావత్ గోపాల్ నాయక్, 55 సం॥, గండి గమ్ల తాండ, బొల్లపల్లి (మం॥), గుంటూరు జిల్లా.

129. వడిత్య కిమ్య నాయక్, 50 సం॥, సోమ్ల వాగు తాండ, మాచెర్ల (మం॥), గుంటూరు జిల్లా.

130. నేనావత్ భర్మ నాయక్, 65 సం॥, హన్మ పురం తాండ, దుర్గి (మం॥), గుంటూరు జిల్లా.

131. ధంసాని వీరయ్య 40 సం॥, చెంచు రామాపురం, మాచెర్ల (మం॥), గుంటూరు జిల్లా.

132. కుడుముల వెంకటేశం, 40 సం॥, చింతల, దోర్నాల (మం॥), ప్రకాశం జిల్లా.

133. మండ్లి వెంకన్న, 40 సం॥, చింతల, దోర్నాల (మం॥), ప్రకాశం జిల్లా.

134. దాసరి గురవయ్య, 45 సం॥, పెద్దారుట్ల, యర్రగొండ పాలెం (మం॥), ప్రకాశం జిల్లా.

135. కుడుముల భయ్యన్న, 50 సం॥, పాలుట్ల, యర్రగొండ పాలెం (మం॥), ప్రకాశం జిల్లా.

136. చిగుళ్ళ వెంకటేశం, 40 సం॥, తుమ్మల బైలు, డోర్నాల (మం॥), ప్రకాశం జిల్లా.

137. మల్లవరం అంకయ్య, 55 సం॥, కోట(గ్రా॥, మం॥), నెల్లూరు జిల్లా.

138. సముద్రాల రామయ్య, 55 సం॥, కోట(గ్రా॥, మం॥), నెల్లూరు జిల్లా.

139. ఇళ్ళ నారాయణ, 50 సం॥, కోట(గ్రా॥, మం॥), నెల్లూరు జిల్లా.

140. ఇళ్ళ రామనాథం, 52 సం॥, కోట(గ్రా॥, మం॥), నెల్లూరు జిల్లా.

161. యాకసిరి కోటి లింగం, 60 సం॥, కంద్ర గూడూరు (మం॥), నెల్లూరు జిల్లా.

142. ఇళ్ళ నారాయణ, 50 సం॥, కోట(గ్రా॥, మం॥), నెల్లూరు జిల్లా.

143. మల్లవరం అంకయ్య, 55 సం॥, కోట(గ్రా॥, మం॥), నెల్లూరు జిల్లా.

144. జగన్నాధం నాగయ్య, 80 సం॥, బాలిరెడ్డి ఎరుకల కాలని, పాత సింగరాయ కొండ, ప్రకాశం జిల్లా.

145. జగన్నాధం నాగయ్య, 80 సం॥, బాలిరెడ్డి ఎరుకల కాలని, పాత సింగరాయ కొండ, ప్రకాశం జిల్లా.

146. గరికపాటి తిరుపతయ్య, తెనాలి టౌన్, తెనాలి (మం॥), గుంటూరు జిల్లా.

147. కూతాటి నాగేంద్ర, 40 సం॥, పామూరు (మం॥), ప్రకాశం జిల్లా.

148. కూతాటి బాలయ్య, 55 సం॥, పామూరు (మం॥), ప్రకాశం జిల్లా.

149. దాసరి హరిబాబు, 50 సం॥, మాచవరం, కందుకూరు (మం॥), ప్రకాశం జిల్లా.

150. కుడుముల పోతయ్య, 30 సం॥, జెండా పెంట, వెల్దుర్తి (మం॥), గుంటూరు జిల్లా.

151. భూమాని అంకన్న, మర్రిపాలెం, దోర్నాల (మం॥), ప్రకాశం జిల్లా.

152. జిల్లా వెంకటేశం, 38 సం॥, తుమ్మల బైలు, దోర్నాల (మం॥), ప్రకాశం జిల్లా.

153. దంసాని ఈదయ్య, 40 సం॥, పాలుట్ల, యర్రగొండ పాలెం (మం॥), ప్రకాశం జిల్లా.

154. కట్టా రమేష్, 55 సం॥, రేపల్లె (గ్రా॥, మం॥), గుంటూరు జిల్లా.

155. పొట్లూరి నరసింహ, 45 సం॥, నరసింహ S.T.యానాది సంఘం, సింగరాయ కొండ (మం॥), ప్రకాశం జిల్లా.

156. ఏకుల వెంకటేశ్వర్లు, 40 సం॥, కాటువారి పాలెం, టంగుటూరు (మం॥), ప్రకాశం జిల్లా.

157. దేవర కొండ ప్రసాద్, 50 సం॥, అడవి, బాపట్ల (మం॥), గుంటూరు జిల్లా.

158. దేవర కొండ ఏడుకొండలు, 65 సం॥, జిల్లెళ్ళమూడి, బాపట్ల, గుంటూరు జిల్లా.

159. పాలపర్తి శ్రీనివాసులు, 40 సం॥, వినుకొండ (మం॥), గుంటూరు జిల్లా.

160. మొగలి బాస్కర్, జిల్లెళ్ళ మూడి, బాపట్ల (మం॥), గుంటూరు జిల్లా.

------X------

ఆరవ అధ్యాయం

6. గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల గిరిజనుల సామెతలు

6.1 పరిచయం:

జానపద విజ్ఞానంలో సామెతలకు ప్రత్యేకమైన స్థానం ఉంది. సామెతలలో నీతి దాగి ఉంటుంది. అంతేకాక సామెతలు మనిషి యొక్క వివేకాన్ని, బుద్ధి వికాసాన్ని పెంపొందిస్తాయి. "ఒక్కొక్క సామెతలో వెనుక ఒక పరిపూర్ణమైన జీవిత సత్యమే దాగి ఉండవచ్చు" అని ఆర్వీయస్ సుందరం గారి అభిప్రాయం. అంతేకాక ఈ సామెతలు కొత్త తరానికి మార్గ నిర్ధేశకాలుగా నిలిచి ముందు చూపును ఇస్తాయి. అందుకే మానవ జీవితంలో 'సామెతలకు' అత్యంత ప్రాధాన్యత ఉంది.

మానవుడు ఈ భూమి మీద జీవించినంతకాలం సామెతలు కూడా జీవించి వుంటాయని అనడంలో ఎటువంటి సందేహం లేదు. సామెతలను పట్టణాలలో నివసించే వారి కంటే పల్లెల్లో నివసించే వారే ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. ప్రస్తుతకాలంలో సామెతలు చాలా వరకు కనుమరుగవుతున్నాయి. దీనికి కారణం 'ప్రస్తుతం సమాజంలో వస్తున్న మార్పులు'.

"ఆంగ్లంలో సామెతను Proverb అంటారు. A General or Common saying అని అర్థం. హిందీ భాషలో 'కహావత్' అని, కన్నడ, తుళు భాషల్లో 'గాదె' అని అంటారు. తమిళులు 'పళమొళి' అనీ, మలయాళీలు 'పళించొళ్' అనీ సామెతను వ్యవహరిస్తారు.

తెలుగులో 'సామ్యము' అనే పదం నుంచి 'సామెత' ఆవిర్భవించి వుండవచ్చు. 'సామ్య' శబ్దానికి 'సామ్యత' అనే అసాధరణ రూపమేర్పడి 'సామెత'గా మారి ప్రచారంలో వుందని డా. చిలుకూరి నారాయణరావు గారు అభిప్రాయపడ్డారు."[1]

6.2 సామెత - నిర్వచనం:

సామెతలు జనజీవితంలోంచి పుట్టుకొస్తాయి. పెద్దవాళ్ళు సామెతల్ని జీవితంలోని ప్రతి విషయానికి ఉదాహరణలుగా చెబుతారు. సామెతలను పలువురు పండితులు పలు విధాలైన నిర్వచనాలు ఈ విధంగా చెప్పారు. అవి.

1, 'సామెత జీవితానుభవం యొక్క సూత్రప్రాయమైన నగ్న స్వరూపం"[2] అని బి. రామరాజు పేర్కొన్నాడు.

2. 'సంక్షిప్తంగా, వివేకయుతంగా, తీక్షణమైన, సాంప్రదాయకమైన ప్రాచుర్యం కలిగిన అనుభవం పునాదిగా ఉండే అభివ్యక్తి సామెత"[3] అని ఆర్వీయస్ సుందరం పేర్కొన్నాడు.

3. 'సామెతలు అనుభవములనుండి పుట్టాయని అనుకొన్నప్పుడు, ఆ అనుభవం కేవలం ఒక్కరిదే కాదు. జనసామాన్యములందరిది కూడా"[4] అని జి.ఎస్. మోహన్ పేర్కొన్నాడు.

4. 'కొన్ని సామెతలు పురాణాలు, ఐతిహ్యాలు, కథలు వీటిని ఆధారంగా చేసుకొని ఉద్భవిస్తాయి. పురాణేతిహాసాలు చాలా సామెతలకు ప్రేరణనిచ్చాయి."[5] అని ఆర్వీయస్ సుందరం పేర్కొన్నాడు.

5. 'నానుడి', 'లోకోక్తి', 'శాస్త్రం', 'జనశ్రుతి' అని సామెతకు పర్యాయపదాలు. శాస్త్రం అనే పదం రాయలసీమ ప్రాంతంలోను, ఉత్తర కర్నాటక ప్రాంతంలోను వ్యవహారంలో ఉంది. రాయలసీమ ప్రజలు ముఖ్యంగా అనంతపుర మండల వాసులు 'అదేమో శాస్త్రం చెప్పినట్లు' అని ప్రయోగిస్తారు. కన్నడిగులు 'అదేనో శాస్త్రాహేళ్తారల్లా హంగే' అని ప్రయోగిస్తారు. 'అదేమో కథ చెప్పినట్లుగా ఉందే నీ వ్యవహారం' అని కూడా అనంతపుర మండలంలో ప్రయోగిస్తారు. సాటువ, సాటవ, చాటువ అని నెల్లూరు సీమవాసుల వ్యవహారంలో ఉంది. సాటి అయినదే 'సాటువ' అని దివాకర్ల వేంకటావధాని గారి అభిప్రాయం."[6]

6.3 సామెతల లక్షణాలు:-

సామెతలు ఏ భాషకు సంబంధించినవైనా వాటిని పరిశీలిస్తే అవి కొన్ని లక్షణాలను కలిగి ఉంటాయి. అయితే సామెతల సంక్షిప్తత లోనూ, ప్రాచుర్యంలోనూ కొంత మార్పు ఉంటుంది. సామ్యం, ప్రాచుర్యత తరతరాల అనుభవ మూలం, సాంప్రదాయికత సారవత్త సంక్షిప్తత, శ్రావ్యత అనేవి సామెతల అక్షణాలు. సామెతల అక్షణాలను ఈ క్రింది విధంగా వివరించవచ్చు.

సామ్యం:- 'పోలిక' అనేది సామెతకుండే ఒక విశిష్టమైన అక్షణం. పోలిక లేనిది సామెతకు ప్రయోగార్హత లేదు. ఒక సామెతను సమాన పోలికలు కలిగిన సందర్భంలో మాత్రమే వాడడం జరుగుతుంది. అప్పుడే ఆ సందర్భంలో సాగుతున్న చర్చకు సంపూర్ణమైన న్యాయాన్ని చేకూర్చినట్లవుతుంది.

ప్రాచుర్యం: ప్రజల నాలుకల మీద పరం పరానుగతంగా ప్రాచుర్యాన్ని కలిగి ఉండడం.

అనుభవ మూలం: తరతరాల అనుభవసారాలుగా ఉండి, నేటి కాలమాన పరిస్థితులకు సరిపోయినట్లుండడం.

సాంప్రదాయికత: సామెతలు అలనాటి సంస్కృతుల సాక్ష్యాలు. నాటి సంప్రదాయాలు నేటికీ మరిచిపోకుండా గుర్తు చేసే లక్షణం ఉండడం.

సారవత్త - సంక్షిప్తత: తక్కువ పద సమూహాలతో, నిగూఢమైన అర్థాన్ని కలిగి ఉండి సంక్షిప్తంలో వైశాల్యాన్ని దాచుకునే లక్షణం.

శ్రావ్యత: వినడానికి సొంపుగా ఉండి, అనడానికి సరళంగా ఉండేవి."[7]

గిరిజనులు మైదాన ప్రాంతానికి దూరంగా నివసిస్తూ వ్యవసాయం, కూలీ పనుల మీద ఆధారపడి జీవిస్తుంటారు. వీరు నివసిస్తున్న గ్రామాలలో రాత్రి సమయంలో భోజనం చేశాక కొందరు పెద్దవాళ్ళు, ఒక గుడి దగ్గర లేక చెట్టు అరుగు మీద కూర్చొని సామెతల్ని చెప్పుకుంటూవుంటారు. ఎవరు అయితే సామెతల్ని, చెబుతూ ఉంటారో వారినే మళ్ళీ సామెతలు చెప్పమని మిగిలినవారు అడుగుతుంటారు. అపుడు ఆయన సామెతలు చెబుతాడు. ఇలా గిరిజనులు ఉదయం నుంచి సాయంత్రం వరకు పని చేసి ఇంటి కొచ్చి, వారు చేసిన పనిలో అలసట మరిచిపోవటానికి సామెతలు చెప్పుకుంటూ వుంటారు.

ఈ గిరిజనులు ఎక్కువుగా శ్రమనే నమ్ముకొని జీవిస్తుంటారు. వీళ్ళు ఏదైనా పని చేసినపుడు పెద్దవారు ఆ పని బాగుందో లేదో చెప్పడానికి సామెతల్ని వాడతారు. సామెతల రూపంలో వ్యక్త పరుస్తారు. ఈ విధంగా గిరిజనులు తమ దైనందిన జీవితంలో

జరిగేటువంటి సంఘటనలను సామెతలుగా చెప్పుకుంటారు. సామెతలు మౌఖికం కాబట్టి ఇవి ఒకరినుంచి మరొకరికి వ్యాపిస్తూ ఉంటాయి. గిరిజన వృద్ధులు తమ కాలంలో ఉన్నటువంటి సామెతలను తమ తరువాత తరం వారికి నేర్పడం జరుగుతుంది. మళ్ళీ ఈ తరం వారు తమ భవిష్యత్ తరాల వారికి నేర్పడం జరుగుతుంది. ఈ విధంగా తరతరాల సామెతల జ్ఞానాన్ని, అనుభవాన్ని మరోతరం వారికి అందించడం జరుగుతుంది.

ప్రకాశం, గుంటూరు, నెల్లూరు జిల్లాల్లో ప్రాంతాలను సందర్శించడంవల్ల నేను సేకరించిన సామెతలను పరిశీలించి, వారి జీవన విధానాన్ని వివరించే ప్రయత్నం చేశాను. గిరిజనులు తాము చెప్పుకొనే సామెతలను కొన్ని మాత్రమే చెప్పి, మిగతా తెలుగు సామెతలనే చెప్పారు.

6.4 గిరిజన సామెతలు:

గిరిజన సామెతలను ఈ కింది విధంగా వర్గీకరించవచ్చు.

1. కుటుంబ జీవన సంబంధమైన సామెతలు
2. లోక సంబంధమైన సామెతలు
3. హాస్యపూరితమైన సామెతలు

6.5 కుటుంబ జీవన సంబంధమైన సామెతలు

గిరిజన కుటుంబాలు చాలా వరకు ఉమ్మడి కుటుంబాలు. వీళ్ళ కుటుంబాలలో పది లేక పదిహేను మంది ఉంటారు. వీళ్ళు ఎట్టి పరిస్థితులలో వేరు పడరు. ఎందుకంటే వీళ్ళు అందరూ కలిసి మెలసి ఉండటానికి ఇష్టపడతారు. వీళ్ళు తాము చేసిన శ్రమను మరిచి పోవటానికి గ్రామంలో ఒక చోట కూర్చొని కొన్ని సామెతలు చెప్పుకుంటారు. ఈ సామెతలలో నీతిని, జ్ఞానాన్ని గ్రహిస్తారు. ఈ సామెతలు వారికి మార్గ నిర్దేశకాలుగా నిలిచి, ముందు చూపునిస్తాయి. ఇలాంటి నేపథ్యం గల సామెతలు గిరిజనులు చెప్పుకుంటారు. వీరు చెప్పుకునే కుటుంబ జీవన సామెతలు ఈ కింది విధంగా ఉన్నాయి.

బంజారా సామెతలు

"ఘర్ భాందన్ దేక్, హ్యా కరన్ దేక్"[8]

అర్థం: ఇల్లు కట్టి చూడు, పెళ్ళి చేసి చూడు

"హరో భరో రతో, ఘర్ బరన్ పామాణ్"[9]

అర్థం: ఇల్లు బాగు ఉంటే, ఇంటి నిండా చుట్టాలే

"ఖాయేన దాలియా చేనితోయి బడాయిన కమ్ ఛేని"[10]

అర్థం: తినిడానికి తిండి లేకపోయినా బడాయికి తక్కువ లేదు.

"బంతిమా అంగా రేవును, లడాయిన లార రేవుణు కచ."[11]

అర్థం: బంతికి ముందు, తగువులకు వెనుక ఉండాలట.

"సో లాబ్బారీ కరన్ ఏక్ హ్యా కరవును కచ."[12]

అర్థం: వెయి అబద్దాలు ఆడి అయిన ఒక పెళ్ళి చెయ్యమన్నారు.

"కేర్ ఘరేర్ ముణాగ బారేర్ రతో వత్తాజ్ బారను"[13]

అర్థం: ఏ ఇంటి ముందు ఊడ్వాలి అని రాసి పెట్టి వుంటే ఆ ఇంటి ముందే ఊడవాలి.

"సాసుర్ పోడ్ పడే వాసు, పడన్, ధణిర్ పోడ్ పడేర్ వంగా యేని"[14]

అర్థం: అత్త పోరు పడవచ్చును కాని, మొగుడు పోరు పడలేము.

"ఖయేనా దాలియా రేని తోయి, పేరేన లతకోడ కేవుణు కచ."[15]

అర్థం: తినటానికి తిండి లేకపోయినా, కట్టుకోవడానికి బట్టలు ఉండాలట.

"ఘరేన దేకన్ ఘరేర్ వాళ్ కసకో కేవాసు కచ."[16]

అర్థం: ఇల్లును చూచి ఇల్లాలు ఎటువంటిదో చెప్పవచ్చు.

"ఖాయేని నా రతోయి, రేన ఘర్ రేవుణు కచ."[17]

అర్థం: తినటానికి తిండి లేకపోయినా, ఉండటానికి 'ఇల్లు' కావాలట.

"దుస్సేర్ పోడ్ పడేవాసు పరాన్, ఘరే వాలేర్ పోడ్ పడేర్ వంగాయని"[18]

అర్థం: పరాయి వాళ్ళ పోరు పడవచ్చు కాని ఇంటి వాళ్ళ పోరు పడలేము.

"యాడి పేటేన దేక, టాండ్రి పూటేన దేక."[19]

అర్థం: తల్లి పొట్ట చూస్తుంది, పెళ్ళాం వీపు చూస్తుంది.

"దూడేన జావతోయి ఘరేర్ ఆదామి రేవుణు కచ."[20]

అర్థం: మట్టికి పోయినా ఇంటి మనిషి ఉండాలట.

"అత్రా ఆచ్చో బంచన్, ఘరేర్ పాచ ఆన్ మర్గో కచ."[21]

అర్థం: ఇంత బ్రతుకు బ్రతికి చివరకు ఇంటి వెనుక వచ్చి చనిపోయాడట.

"దీయే రజ్నాజ్ ఘర్ సదార్ లేవుణు కచ."[22]

అర్థం: దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్క బెట్టుకోవాలి.

"సంద్రేన పేరే వాసు లపణ్ సంసారమేన్ పేరేర్ వంగాయేని."[23]

అర్థం: సముద్రాన్ని ఈదవచ్చు కాని సంసారాన్ని ఈదలేము.

చెంచు సామెతలు

"ఆలికి అరవై ఓలికి ముప్పై [24]

"కన్నె నెలలో కడకాళ్ళ నుండి కాలి వెండి పట్టీలు అమ్ముకు తింటారు.[25]

"కుండెడు కూటికి దాటగలడు గాని కులానికి దాటలేడు.[26]

"గాళ్ళ వారికి అన్నం మీద ఆశ ఎక్కువ.[27]

"దుకాణం మీద బియ్యం - దుక్క మీద ముక్క.[28]

"నిప్పులోన పప్పులెత్తి కావించిన నిమ్మదనాలు.[29]

"పండుగ రోజుల్లో తిన్నది పదెత్తులు - ఎల్లకాలం తిన్నది ఏడెత్తులు.[30]

"మగోని గుణం మాంసం కాడ - ఆడదాని గుణం కుండ కాడ.[31]

"మరదలి ఇల్లు మాల ఇల్లు - మన్నన ఇల్లు.[32]

"రాగి సంకటి - కుందేటి కూరు.[33]

"విరిగిన కత్తి కమ్మరింటికి - మనువు చెడితే పుట్టినింటికి.[34]

ఎరుకల సామెతలు

"పేదోడి పెళ్ళికి గంజే పాయసం అన్నట్లు.[35]

"ఇల్లుని చూసి ఇల్లాలిని గుర్తించవచ్చు.[36]

“పెళ్ళాం బెల్లం, తల్లి అల్లం.[37]

“మజ్జిగకు గతి లేదు కాని పెరుక్కి చీటి రాసినాడట.[38]

“ఇంటిలో ఈగల మోత బయట పల్లకీల మోత అంటా.[39]

“దీపం ఉండగానే ఇల్లు చక్కపెట్టుకోవాలి.[40]

“ఇల్లు కట్టి చూడు పెండ్లి చేసి చూడు.[41]

“పెద్ద కాపురమైనా, చాడీలతో (అబద్దాలతో) చెడిపోతుంది.[42]

“రెక్కాడితే గాని డొక్కాడదు.[43]

“భార్యా భర్తల కోపం భోజనం చేసేదాకే.[44]

యానాది సామెతలు

“నెల తక్కువైనా మగ పిల్లవాడు పుడితేనే మంచిది.[45]

“ఇంటిని చూసి ఇల్లాలిని చూడమన్నారు.[46]

“కూర్చొని తింటుంటే కొండలైన కరుగుతాయి.[47]

“నోరు మంచిదైతే ఊరు మంచిదైతది.[48]

“మంది ఎక్కువైతే మజ్జిగ పలచన.[49]

“మన బంగారం మంచిదైతే కంసాలిని నిందించి ఏం ప్రయోజనం.[50]

“ఆకలి మెత్తుతుంది అత్త అంటే రోకలి మింగవే కోడలా అందట.[51]

“అలివి గాని భార్యను కట్టుకొని మురనిగి చచ్చెరా ముండాకొడకా.[52]

“అన్న కాలి సందడి, తమ్ముడికి పప్పుకూడు సందడి.[53]

“యానాది అంకమ్మ ఏకోప్పైన కట్టుకొంటది.[54]

“ఆలు మగలు తగువు గుమ్మడి కాయ ఆరిక్కూడు ఉడికినంత.[55]

“ఔనంటే చెవుడు ఆలంటే మొగుడు.[56]

“రాసుకోవడానికి ఆముదం లేకపోతే, మీసాలకు సంపెంగ నూనె అంట.[57]

“కాపురం చేసే కళ కాలు తొక్కేప్పుడే కనబడుతుంది.[58]

“కాళ్ళు కడగ ముంత లేదు, కల్లుకు కళాయి గిన్నె కావాలంట.[59]

“కొన్నది వంకాయ, కొసరేది గుమ్మడి కాయ.[60]

"కొడకా కొర్ర పండిందంటే, అదనులేక అదరపడింది అన్నాడట.[61]

"తాగటానికి గంజి లేదు, తాగుబోతోడికి ఇద్దరు పెళ్ళాలు.[62]

"నాంచారమ్మ వంట నక్షత్ర దుర్మరణం.[63]

వివరణ: ఈ సామెతలు గిరిజనుల కుటుంబ జీవన విధానానికి సంబంధించినవి. పిల్లలు, పెద్దల పట్ల ఎలా ప్రవర్తించాలో తెల్పడానికి ఈ సామెతల్ని ఉపయోగిస్తారు. ఈ సామెతలను పెద్దవారు ఏదైనా సందర్భం వచ్చినపుడు, లేదా పంచాయితీ సమయంలో, ఏదైనా కుటుంబ పరమైన తగాదాలు వచ్చినపుడు గ్రామ నాయకుడు కుటుంబ పరమైన సామెతలు చెప్పి వారు కలుసుకునేటట్లు చేస్తాడు.

6.6 లోక సంబంధమైన సామెతలు:

ఈ సామెతులను గిరిజనులు ఏదైనా సందర్భం వచ్చినపుడు వాడుతారు. ఈ సామెతలు మనిషి యొక్క బుద్ధి, వికాసాన్ని తెలియజేస్తాయి. ఎందుకంటే ఈ సమాజంలో ఒక మనిషి ఎలా ఉండాలి, ఎలా బతకాలి మొదలగు విషయాలను సామెతల ద్వారా నేర్చుకోవచ్చు. ఈ సామెతలను ఎక్కువగా పెద్దవారు ఇతరులకు జ్ఞానోదయం కలగటానికి చెబుతారు. పెద్దలు తమకాలంలో ఉన్న సామెతలను చెప్పి పిల్లలను కార్యోన్ముఖులను చేస్తారు.

ఉదా:

బంజారా సామెతలు:

"ఆదమీన ఏక్ వాత్, గావడిన ఏక్ చోట్"[64]

అర్థం: మనిషికో మాట గొడ్డుకో దెబ్బ

"కత్ర ఆచ్ఛో బుద్ధి రతోయి నీసే డాయి మాలమ్ వేజవ కచ."[65]

అర్థం: ఎంత మంచి బుద్ధి అయిన మాంసం దగ్గర తెలిసిపోతుంది.

"కత్ర కామ్ కదతో అత్రా లాభమ్ రచ్చా"[66]

అర్థం: ఎంత పని చేస్తే అంత లాభం.

"ఏక్ ఆంగాళితి సమ్నకేవాలేన దికాళతో చార్ ఆంగాళి తోన దికాచ."[67]

అర్థం: ఒక వేలు ఎదుటి వాళ్ళను చూపితే నాలుగు వేళ్ళు నిన్నే చూపుతాయి.

"చ జకోయి డగర్‌గీ, ర జకోయి డగర్ గీ కచ."[68]

అర్థం: ఉన్నది పాయె, ఉంచుకున్నది పాయె.

"ఉంపణో జకో దూద్ చూలేర్ పాల్."[69]

అర్థం: పొంగే పాలు పొయ్యి పాలె.

"సాయి రాత్ రామాయణం సామళన్ రామేన సీతాకాయిలాగ కరన్ కోచ."[70]

అర్థం: రామాయణం అంతా విని రాముడికి సీతేం కావాలి అని అడిగాడట.

"హతేతి కర్లేన్ టాంగేతి 'వలాయే' కచ.[71]

అర్థం: చేత్తో చేసుకొని కాళ్ళతో ఆర్పాడట.

"సాసు పరేర్ రీస్ గుడియాపర్ దికాళి కచ."[72]

అర్థం: అత్త మీద కోపం దుత్త మీద చూపించిందట

"నామోన మొటో కామేన చోట్ట"[73]

అర్థం: పేరుకు పెద్ద పనికి దొంగ

"ది జిబేవాళేన నమ్మోర్ ఛేని"[74]

అర్థం: రెండు నాలుకలు ఉన్నవాణ్ణి నమ్మకూడదు.

"బాయి ఆపణేర్ రత్తో, భోనోయి ఆపణేర్ వేజాక"[75]

అర్థం: అక్క మనదయితే, బావ మనవాడవుతాడ

"హాసజకో టాండారిన, రోవజకో మాటిన నమ్మోర్ చేని"[76]

అర్థం: నవ్వే ఆడదాన్ని, ఏడ్చే మగాణ్ణి నమ్మకూడదు.

"చెడన్ బ్యానేర్ ఘర్ జామేర్ ఛేని, రిసాన్ సాసు ససరేర్ ఘర్ జాయేర ఛేని"[77]

అర్థం: చెడి చెల్లెలింటికీ అలిగి అత్తారింటికీ వెళ్ళకూడదు.

"పాణి అవజకో కళేని, దమ్ జావజకో కళేని"[78]

అర్థం: వాన వచ్చేది తెలియదు, ప్రాణం పోయేది తెలియదు.

"కాంటేన కాంటోతి కాడను"[79]

అర్థం: ముల్లును ముల్లు తోనే తీయాలి.

"కాళియా వళో రతో, పాణి వాళో క"[80]

అర్థం: వాగు వంక అయితే నీళ్ళు వంకనా

"దాసన్ దూద్ పియేజేతి, బ్యాసన్ పాణి పెయెతోజ్ ఆచ్ఛో"[81]

అర్థం: పరిగెత్తి పాలు త్రాగడం కంటే, కూర్చొని నీళ్ళు త్రాగడం మంచిది.

"అంగార్ రజత్త ధూ ఆవచ."[82]

అర్థం: నిప్పుంటేనే పొగ వస్తుంది.

"శివుని ఆజ్ఞ లేనిది చీమయినా కుట్టదు." [83]

ఎరుకల సామెతలు:

"తల్లి రంకు నేరిస్తే, కూతురు బొంకు నేర్చుకుందట." [84]

"రాజుల సొమ్ము రాళ్ళ పాలు." [85]

"పాముతోటి, దున్న పోతు తోటి స్నేహం చేయకూడదు." [86]

"చేతులు కాలాక ఆకులు పట్టుకున్ననట్లు." [87]

"కలిసి రాని కాలానికి తాడే పామై కరిచిందట." [88]

"కొండంత తెలివి కన్నా గోరంత అదృష్టమే మేలు." [89]

"పని చేసేది తక్కువ ఆశించేది ఎక్కువ." [90]

"ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేస్తుందా." [91]

"అత్త లేని కోడలు ఉత్తమురాలు." [92]

"తినటానికి తిండిలేకపోయిన కులానికి తక్కువ కాదు." [93]

"ఎరుకల ఆవిడ ప్రసవిస్తే భర్త పత్యం చేశాడట." [94]

"కోటప్ప కొండకు వాసాలు లేవు, మా ఇంటి మగవారికి మీసాల్లేవు." [95]

చెంచుల సామెతలు:

"ఆటకు ఓటేం లేదు, పాటకు పట్టు లేదు." [96]

"ఆరుళ్ళ వారికి రెండు ఆకళ్ళు." [97]

“ఉట్టితే చెట్టు లేకపోతే కొట్టు.” [98]

“ఉన్నవారి సొమ్ములు తినండి-ఊరివారి పనులు చేయండి.” [99]

“కోదు బెదురు కణుజు బెదురు.” [100]

“గుట్టుల చేను కురవ - గుండెలో గస.” [101]

“గుడిసెకు రెండు గుమ్మాలుండ కూడదు.” [102]

“దేవుడు లేని గుడి కలుపు తియ్యని మడి.” [103]

“ నూలుపోగు నూరు వరహాలు.” [104]

“పులులు దూరని - పుల్లటడవులు.” [105]

“వలపల దిరిగి వందనము - దాపల దిరిగి దండము.” [106]

యానాదుల సామెతలు:

“కడుపు లోని కపటం దాచినా దాగదు.” [107]

“పుట్టుకతో వచ్చినది పుడకలతోనే పోతుంది.” [108]

“కులానికి కులం తెగలు, నీళ్ళకు పాచి తెగలు.” [109]

“రంగు, బొంకు దాస్తే దాగవు.” [110]

“ఓడలు బండ్లగును, బండ్లు ఓడలగును.” [111]

“కాలు జారితే తీసుకోవచ్చు కాని మాట జారితే తీసుకోవడం కష్టం.” [112]

“ఏ పుట్టలో ఏ పామున్నదో ఎవరికెరుక.” [113]

“చింత చచ్చిన పులుపు చావదు.” [114]

“అన్ని వున్న ఆకు అణిగి మణిగి ఉంటుంది, ఏమిలేని ఆకు ఎగిరెగిరి పడుతుంది.” [115]

“చేతి వేళ్ళు అన్ని ఒకేలా ఉండవు.” [116]

“పాముకు కోరట్లో విషం, మనిషకి నిలువెల్ల విషమే.” [117]

“ఆడదై పుట్టడం కంటే అడవిలో మానై పుట్టడం మంచిది.” [118]

“ఉల్లి చేసిన మేలు తల్లి కూడా చేయదు.” [119]

"కలిసొచ్చే కాలానికి నడిసొచ్చే బిడ్డ." [120]

"ఆదివారం అష్టమంటూ వారాల వైదేవి కోడలా వరి వెంట పాలైతివే." 121

"కలలో పాలు తాగడానికి కంచు దైతేనేమి కనకపుదైతేనేమి." [122]

"చీకటిని నిందిస్తూ కూర్చునే కంటే, చిరు దీపం వెలిగించాలి." [123]

"తానొకటి తలచితే దైవ మొకటి తలచింది." [124]

వివరణ: ఈ సామెతలను గిరిజనులు సమాజంలో ఎలా బతకాలో తెల్పడానికి వాడతారు. ఒక మనిషి ఏదైనా తప్పు పని చేసినపుడు అది తప్పు అనీ, ఆ పనిని ఇలా చేయాలి అని చెప్పటానికి సామెతనొక సాధనంగా వాడతారు. అలాగే ఈ సమాజంలో మంచి ఎలా ఉంది, చెడు ఎలా ఉంది అనే విషయాల్ని కూడా సామెతల ద్వారా వ్యక్తపరుస్తారు. గిరిజన పెద్దలు తమ పిల్లలకు తమ కాలంలో ఉండే సామెతలను చెప్పి వారికి జ్ఞానోదయం కలిగేటట్లు చేస్తారు. వారు తమ కాలంలో ఉన్న సామెతలతో పాటు తెలుగులో ప్రాముఖ్యమైన సామెతలను కూడా చెబుతారు.

6.7 హాస్యపూరితమైన సామెతలు:-

గిరిజనులు ఈ హాస్యపు సామెతలను ఏదైన పనులు చేస్తున్నప్పుడు ఆ పని యొక్క ఒత్తిడిని తగ్గించుకోవడానికి చెప్పుకుంటారు. ఈ హాస్యపు సామెతల వల్ల, నవ్వు వస్తుంది గనక అది ఆ పని యొక్క ఒత్తిడిని తగ్గిస్తుంది. అందువలన ఈ హాస్యపు సామెతలకు అంత ప్రాముఖ్యత ఉందని చెప్పవచ్చు. అందువలన గిరిజనులు ఈ సామెతలను చెప్పుకుంటూ పనులు చేసుకుంటారు. అంతేకాక ఏదైన పండుగ, వివాహం, జాతర మొదలైన సమయాలలో కూడా ఈ సామెతలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు.

ఉదా: **బంజారా సామెతలు:**

"కీదో జకో పాపేన కోచో టిమా ఘలేన్ కాశీమా జాన్ హరహర కేన్ కోకచ." [125]

అర్థం: చేసిన పాపం గోచిలో పెట్టుకొని కాశీకి పోయి హరహర అని అన్నాడట.

"గాయ్యాళి జాన్ బజార్ చడితన్ సంసారి సందుమ గీ కచ."[126]

అర్థం: గయ్యాళి రచ్చ కెక్కితే సంసారి సందులో దాక్కున్నదట.

"దేవాళో రతో, మరే వాళో వూటన్ ఆయే కచ."[127]

అర్థం: ఇచ్చేవాడు వుంటే సచ్చేవాడు లేచి వచ్చినాడట.

"బొట్టులగాడన్ హ్యాన బలయేతన్, కచళో పాడన్ మాగేనగీ కచ."[128]

అర్థం: బొట్టు పెట్టి పెళ్ళికి పిలిస్తే, బొచ్చె పట్టుకొని అడుక్కుతిందట.

"కష్టకీదో జకో ఏక్ రతో, నామ్ కమాయే జకో అజ్జేక్"[129]

అర్థం: కష్ట పడింది ఒకడైతే కీర్తి సంపాదించింది మరొకడు.

"కన్నాయి ఘర్ బాందోకోని జకో మేస్త్రి ఘర్ బాందోతన్ కొతరార్ పూంచడి లాగన్ ఘర్ పడ్గో కచ."[130]

అర్థం: ఎప్పుడు ఇల్లు కట్టని మేస్త్రి ఇల్లు కడితే, కుక్క తోక తగిలి కూలి పోయిందట.

"చోర్ పడేజేర్ ఛో మీనాన కోత్ర బస్సె కచ."[131]

అర్థం: దొంగలు పడ్డ ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్లు

"కుణి దిక్కు ఛేనితో బాయి ఘరేవాళోజ్ దిక్కు."[132]

అర్థం: ఏ దిక్కు లేకపోతే అక్క మొగుడే దిక్కు

"సాసుర్ మాల్ జమాయి పంచో కచ."[133]

అర్థం: అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్లు

"ఆద్మి ఆంగ్లి అవడ - వాతే హతే సరికి"[134]

అర్థం: మనిషి వేలంత మాటలు చేతులంత

"కాణేన కోచ్లో మళొత పాణి పేపిన్ పేట్ పొడల్దో కచ."[135]

అర్థం: గుడ్డి వాడికి కంచం దొరికితే నీళ్ళు తాగి తాగి పొట్ట పగల కొట్టు కున్నాడట.

"సాలిన్ చోడదేన్ సాసుతి మసకరి కీదో కచ."[136]

అర్థం: మరదలను వదిలి పెట్టి, అత్తతో సరసమాడినట

"ఏక్ బెటర్ యాడి చార్ మెటర్ యాడిన సీక్ దిని కచ." [137]

అర్థం: ఒక బిడ్డ తల్లి, నలుగురు బిడ్డల తల్లికి నీతులు నేర్పించిందట.

"ఈ మామ మామామ ఓ మామ. "[138]

"ఉత్తమ సంకు రాత్రి - ఊళ్ళ మీద పోయిందయ్యా."[139]

చెంచు సామెతలు:

"ఉత్తరానికి వెళ్ళినవాడు - విత్తుల మొదలు మారుడు."[140]

"కొత్తన్నం గువ్వకూర."[141]

"కత్తఫలం తిని కొవ్వి, పాతన్నం తిని బలిసిందట."[142]

"క్రొత్త కొత్త కొడుకు పెండ్లి, అస్రకూడు - దసరా భోజనం - ఒక్కసారే కుదురుతాయా."[143]

"గద్దలు దూరని గద్దువనాలు, గిద్దలు చేరని గద్దె వేనాలు."[144]

"గాందులు పట్టుడు గంపంవేయుడు చెండుడి వండడి తెడ్డెడు ముక్కలు."[145]

"తెలిసిన వారికి కోట్లు, తెలియని వారికి కత్తుల బాట."[146]

"దండుకు మంచాలు - పెండ్లికి మంచాలు."[147]

"దేవరకైనా దెబ్బే గురువు."[148]

"దొరికితే పులాహారం, దొరక్కపోతే పామాహారం."[149]

"పండుగకు వెళితే పప్పుకూడు గాని, పెళ్ళికి వెడితే పేడతట్టు."[150]

"పదం లేకుంటే పబ్బం తీరదు."[151]

"పుడితే పురుముళ్ళు, పెరిగితే పెళ్ళి చస్తే చావు."[152]

"పెళ్ళి ఒక పక్క జరుగుతుంటే, పెళ్ళాం పెడపక్కన పారిపోయిందట."[153]

"రాగం రంభ, పదం బానిప."[154]

"రెడ్డి వారి పగ, చింతాకు మూట."[155]

"వర్షా కాలంలో వావిలేదు, శీతాకాలంలో సిగ్గులేదు."[156]

"దేవుడు లేని ఊళ్ళో పోతరాజే దేవుడు."[157]

"ఆకులేని వాడి దగ్గర మూతలు నాకేవాడుపోతే ముక్కు పగల కొట్టినాడ."[158]

“గుడిని మింగేవాడు పోతే లింగాన్ని మింగేవాడు వచ్చాడట.”[159]

“తల తోక తెలియనోడు గుడి వెనుక వెళ్ళి దండం పెట్టుకున్నాడట.”[160]

“బడాయి పలుకుర బుడ్డోడా అంటే టంగుటూరి మిరియాలు తాటికాయ లంతేసి అన్నాడట.”[161]

ఎరుకల సామెతలు:

“బావ అని మొహమాటం పడితే కళ్ళు తెరిచి చూసే సరికి కడుపు వచ్చిందట.”[162]

“ఎప్పుడు వేసుకోనమ్మ మెట్టలు వేసుకొని ఇల్లిల్లు తిరిగి చూపించిందట.”[163]

“మొహమాటానికి వెళ్ళి కడుపు తెచ్చుకుందట.”[164]

“ఇంటిలో ఎలుకలు ఉన్నాయని ఇల్లునే తగలబెట్టుకున్నాడట.”[165]

‘మొగుడు విడిచిన ముండ, మబ్బు విడిచిన ఎండ వక్కటే.”[166]

“పనికి పోతరాజు తిండికి తిమ్మరాజు.”[167]

“యానాది వాడి పెళ్ళికి ఎవడైతేనేమి.”[168]

“ఆడదాని చేతిలో డబ్బు, మగాడి చేతి కింద పిల్ల పనికిరాదు.”[169]

“మింగ మెతుకు లేదు, మీసాలకు సంపెంగ నూనెట.”[170]

“మొగుడు సచ్చి ఏడుస్తుంటే, రంకు మొగుడొచ్చి రాళ్ళు విసిరాడట.”[171]

“ఏమి ఎరుగని పిల్ల మామని మరిగిందట.”[172]

“బావ అని చూడబోతే రావా అని లగాడట.”[173]

యానాదుల సామెతలు:

“మగాడు తిరగక చెడ్డాడు, ఆడది తిరిగి చెడింది.”[174]

“పిల్లను ఇచ్చినాడు పిలి, పుచ్చుకున్నవాడు పులి.”[175]

“కుండ కూడు కుండలోన ఉండాలి, అబ్బాయి బండగా ఉండాలి.”[176]

“కూడు దొరకగానే కులం మరిచి పోయాడట.”[177]

“ఇంట్లోకి శుభమని వెళుతూ గుడ్లగూబను వెంట బెట్టుకొని వెళ్ళాడట.”[178]

“కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడిందట.”[179]

''మంచివాడని మంచం ఇస్తే, మంచం అంతా చెడ పారేశాడట.''[180]

''ఒక అబద్ధాన్ని దాచడానికి వేయి అబద్ధాలు చెప్పాల్సి వస్తుంది.''[181]

''చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకుంటే ఏమి ప్రయోజనం.''[182]

''గుమ్మడి కాయల దొంగ ఎవరంటే భుజాలు తడుముకున్నాడట.''[183]

''నవ్వుతున్న ఆడదాన్ని, ఏడుస్తున్న మొగవాడ్ని నమ్మకూడదట.''[184]

''ఏ రాయి అయితేనేమి పళ్ళుడగొట్టుకోవడానికి.''[185]

''ఏరు దాటే వరకూ ఓడ మల్లయ్య, ఏరు దాటినాక బోడి మల్లయ్య.''[186]

''అక్క మొగుడని గిల్లితే చెల్లి మొగుడొచ్చి చేయి చాపాడట.''[187]

''అక్క నీ మొగుడు అవిటోడే అంటే చెల్లి నీ మొగుడు చెవిటోడే అన్నదట.''[188]

''ఒక కొడుకని నెలకు మూడు సార్లు గొరికితే, మెదడు పాడైదంట.''[189]

''కలవారి పెళ్ళి అని కాళ్ళెగరేసి నడిస్తే, ఓడోటిదని మొగుడొదిలేసినాడు.''[190]

''వయ్యారం ఏలబడితే, రోకళ్ళు మూలబడ్డాయి.''[191]

''ఉల్లిపాయ, మిరపకాయ ఊసులాడుకుంటుంటే కరేపాకు వచ్చి తంపులెట్టిందంట.''[192]

''డ్రస్సేసుకొని బస్సెక్కితే పైసలు లేక పై నుండి పోయాడు.''[193]

''ముత్యాలమ్మకు కాసులు దొరికితే, ఎక్కడ పెట్టాలే కాంతమ్మ అందట.''[194]

''అడుక్కు తినేవాడి కడుపున బుడబొక్కలోడు పుట్టాడట.''[195]

''చిరాకు మొగుడు పరాకు పడితే, పరాకు మొగుడిని పాము పట్టుకెళ్ళి పోయిందట.''[196]

''పనోడు పందిరేస్తే తొండెళ్ళి తోసేసింది.''[197]

''మహారాణికి పుండుపుడితే మాన్పటానికి మంత్రి దొరకలేదు.''[198]

''బాధలు పడినోడు బాధలు పడితే భాగ్యమంతుడు నూతిలో పడ్డాడట.''[199]

''సూదికోసం సోది కెళ్ళితే, వెనకటి రంకులన్ని బయటపడ్డాయి.''[200]

"అన్ని తెలిసినమ్మ అమావాస్యనాడు చస్తే ఏమి తెలియని అమ్మ ఏకాదశినాడు చచ్చిందట."[201]

"ఆటాపాటా మాయింట మాపటి భోజనం మీ ఇంట."[202]

"అవలక్షణం గలవానికి అక్షింతలు ఇస్తే అవతలికి పోయి నోట్లో వేసుకున్నాడట."[203]

"ఎకరా చేలో నికరమైన ఆడది, కుఱ్ఱ కుఱ్రోళ్ళని చూచి కుళ్ళి కుళ్ళి ఏడ్చిందట."[204]

"ఎచ్చులకని ఉచ్చ తాగితే, నోరంత ఉచ్చ కంపు కొట్టిందంట."[205]

"కూసుంటే లేయలేవు, కూరసట్టి దించలేవు, తాతా నీకెందుకోయి పెళ్ళాం అన్నారట."[206]

"నాంచారమ్మ కూడబెడితే, మంచాలమ్మ మాయ చేసిందంట."[207]

"చదువుకోక మునుపే పెసలు అన్నాడు చదువుకున్నావ పిసలు అన్నాడు."[208]

"తాళి ఎక్కడ పెట్టావే కోడలా అంటే కాపురం చల్లగా వుంటుందని ఫ్రిజ్‌లో పెట్టానే అత్త అన్నదట."[209]

"పాపమని పక్కటెముక ఇస్తే, ఉడకలేదని ఊరంత చాటిందట."[210]

వివరణ: గిరిజనులు హాస్యపు సామెతలను ఏదైనా సమయం, సందర్భం వచ్చినపుడు చెప్పుకొని నవ్వుకుంటారు. అంతేకాక ఈ సామెతలు ఎక్కువా పెళ్ళి,పండుగ, జాతర సమయంలో నలుగురు/ఐదుగురు పెద్దవాళ్ళు కూర్చొని వేరే వారిని ఎగతాళి చేయటానికి ఈ సామెతలను వాడతారు. ఈ సామెతలను సాయంకాలం వేళలో ఎక్కువగా చెప్పుకుంటారు.

పాద సూచికలు

1. జి.ఎస్. మోహన్, జానపద విజ్ఞానాధ్యాయం, పుట. 102.
2. బి. రామరాజు, జానపద గేయ సాహిత్య, పుట.126
3. ఆర్వీయస్ సుందరం, ఆంధ్రుల జానపద విజ్ఞానం, పుట.172
4. జి.ఎస్. మోహన్, జానపద విజ్ఞానాధ్యాయం, పుట. 13.
5. ఆర్వీయస్ సుందరం, ఆంధ్రుల జానపద విజ్ఞానం, పుట.175
6. జి.ఎస్. మోహన్, జానపద విజ్ఞానాధ్యాయం, పుట. 102,103.
7. సూర్యా ధనంజయ్, నల్లగొండ జిల్లా బంజారా సాహిత్యం జీవనం, పుట. 191,192
8. కొడావత్ కాసినే నాయక్, 70 సం॥, పాలుట్ల తాండా, యర్రగొండ పాలెం (మం॥), ప్రకాశం జిల్లా.
9. కొడావత్ కాసినే నాయక్, 65 సం॥, పాలుట్ల తాండా, యర్రగొండ పాలెం (మం॥), ప్రకాశం జిల్లా.
10. జండావత్ బాలు నాయక్, 60 సం॥, పాలుట్ల తాండా, యర్రగొండ పాలెం (మం॥), ప్రకాశం జిల్లా.
11. డుమావత్ బస్సె నాయక్, 45 సం॥ సట్టు తాండా, దోర్నాల (మం॥), ప్రకాశం జిల్లా.
12. దేశావత్ రాములు నాయక్, 45 సం॥ సట్టు తాండా, దోర్నాల (మం॥), ప్రకాశం జిల్లా.
13. నేనావత్ శివ నాయక్, 50 సం॥, పాలుట్ల తాండా, యర్రగొండ పాలెం (మం॥), ప్రకాశం జిల్లా.
14. రామావత్ రాయుడు నాయక్, 50 సం॥, మాగుటూరు తాండ, కంభం (మం॥),ప్రకాశం జిల్లా.
15. జండావత్ థావుర్యా నాయక్, 50 సం॥, మాగుటూరు తాండ, కంభం (మం॥), ప్రకాశం జిల్లా.
16. కేతావత్ బాలు నాయక్, 60 సం॥, పుల్లల చెరువు (గ్రా॥),(మం॥), ప్రకాశం జిల్లా.
17. కేతావత్ రాము నాయక్, 60 సం॥, పుల్లల చెరువు (గ్రా॥),(మం॥), ప్రకాశం జిల్లా.
18. బాణావత్ పుల్యా నాయక్, 52 సం॥, సుద్దకురువ తాండా, యర్రగొండ పాలెం(మం॥), ప్రకాశం జిల్లా.
20. కరంతోట్ సేవా నాయక్, 50 సం॥, సుద్దకురువ తాండా, యర్రగొండ పాలెం(మం॥), ప్రకాశం జిల్లా.

21. కొడావత్ నానికే నాయక్, 40 సం॥, పాలుట్ల, యర్రగొండ పాలెం (మం॥), ప్రకాశం జిల్లా.

22. కొడావత్ భీక్యా నాయక్, 40 సం॥, పాలుట్ల, యర్రగొండ పాలెం (మం॥), ప్రకాశం జిల్లా.

23. కొడావత్ గుండు నాయక్, 50 సం॥, పాలుట్ల, యర్రగొండ పాలెం (మం॥), ప్రకాశం జిల్లా.

24. చెవుల పోతయ్య, 50 సం॥, నక్కంటి చెంచు గూడెం, యర్రగొండ పాలెం (మం॥), ప్రకాశం జిల్లా.

25. కుడుముల కొండ పోతయ్య, 60 సం॥, పాలుట్ల చెంచు గూడెం, యర్రగొండ పాలెం (మం॥), ప్రకాశం జిల్లా.

26. కుంటి హనుమయ్య, 40 సం॥, చింతల, దోర్నాల (మం॥), ప్రకాశం జిల్లా.

27. ఉడతల మల్లయ్య, 40 సం॥, తుమ్మల బైలు, దోర్నాల (మం॥), ప్రకాశం జిల్లా.

28. దంసాని బసవయ్య, 45 సం॥, మర్రిపాలెం, దోర్నాల (మం॥), ప్రకాశం జిల్లా.

29. మండ్లి అంకన్న, 60 సం॥, పాలుట్ల చెంచు గూడెం, యర్రగొండ పాలెం(మం॥), ప్రకాశం జిల్లా.

30. మండ్లి మల్లయ్య, 40 సం॥, మండాది గూడెం, వెల్దుర్తి (మం॥), గుంటూరు జిల్లా.

31. దంసాని గురవయ్య, 45 సం॥, చెంచు రామ పురం, మాచెర్ల(మం॥), గుంటూరు జిల్లా.

32. చిగుర్ల అంజయ్య, 50 సం॥, సిరిగిరి పాడు గూడెం, వెలుర్తి(మం॥), గుంటూరు జిల్లా.

33. భూమని అంకన్న, 40 సం॥, కొత్త పుల్లారెడ్డి గూడెం, వెలుర్తి(మం॥), గుంటూరు జిల్లా.

34. కుడుముల నాగయ్య, 45 సం॥, మండాది గూడెం, వెలుర్తి(మం॥), గుంటూరు జిల్లా.

35. ఆవుల అనంతయ్య, 50 సం॥, పామూరు (గ్రా), (మం॥), ప్రకాశం జిల్లా.

36. దాసరి శివయ్య, 55 సం॥, పామూరు (గ్రా), (మం॥), ప్రకాశం జిల్లా.

37. జగన్నాదం నాగయ్య, 50 సం॥, సంజీవయ్య ఎరుకల కాలనీ, గిద్దలూరు (మం॥), ప్రకాశం జిల్లా.

38. మెడం వెంకటేశ్వర్లు, 55 సం॥, సంజీవయ్య, ఎరుకల కాలనీ, గిద్దలూరు (మం॥), ప్రకాశం జిల్లా.

39. శ్రీరాం శ్రీను, 45 సం॥, బాలిరెడ్డి నగరం ఎరుకల కాలనీ, సింగరాయకొండ (మం॥), ప్రకాశం జిల్లా.

40. దాసరి కోటమ్మ, 50 సం॥, బాలిరెడ్డి నగరం ఎరుకల కాలనీ, సింగరాయకొండ(మం॥), ప్రకాశం జిల్లా.

41. దాసరి కోటమ్మ, 50 సం॥, బాలిరెడ్డి నగరం ఎరుకల కాలనీ, సింగరాయకొండ(మం॥), ప్రకాశం జిల్లా.

42. పూజారి వెంకటయ్య, 45 సం॥, ఎరుకల కాలని, కందుకూరు (మం॥), ప్రకాశం జిల్లా.

43. పాలవర్తి ఏడుకొండలు,40 సం॥, ఎరుకల కాలని, కందుకూరు(మం॥), ప్రకాశం జిల్లా.

44. కట్టా వెంకటయ్య, 45 సం॥, ఎరుకల కాలని, కందుకూరు (మం॥), ప్రకాశం జిల్లా.

45. తిరుపతి రమణయ్య,50 సం॥, కూచిపూడి(గ్రామం), తెనాలి(మం॥), గుంటూరు జిల్లా.

46. దేవసాని శివ కోటయ్య,55 సం॥,కూచిపూడి(గ్రామం), తెనాలి(మం॥), గుంటూరు జిల్లా.

47. మేడ ఆంజనేయులు, 40 సం॥, మర్రిపూడి (గామం),బాపట్ల(మం॥), గుంటూరు జిల్లా.

48. రాగిరి శ్రీనివాసులు, 50 సం॥, మర్రిపూడి (గ్రామం),బాపట్ల(మం॥), గుంటూరు జిల్లా.

49. ఓబిరాయి వెంకటరావు, 45 సం॥, నిజాం పట్నం(గ్రా)(మం॥), ప్రకాశం జిల్లా.

50. యాకసిరి వెంకటరావు, 55 సం॥, పాత సింగరాయకొండ(గ్రా)(మం॥), ప్రకాశం జిల్లా.

51. పొట్లూరి రమణయ్య, 50 సం॥, టి.పి. యానాది సంఘం, కందుకూరు (మం॥), ప్రకాశం జిల్లా.

52. కత్తి కోటయ్య, 45 సం॥, టి.పి. యానాది సంఘం, కందుకూరు (మం॥), ప్రకాశం జిల్లా.

53. రావురి చెంచు రామయ్య, అప్పాపురం, సింగరాయ కొండ (మం॥), ప్రకాశం జిల్లా.

53. మల్లవరపు సుబ్బారావు, 60 సం॥, టి.డి. నగరం, కొత్త పట్నం (మం॥), ప్రకాశం జిల్లా.

54. యటగిరి పాపయ్య, 50 సం॥,మారుతినగరం, పిడుగురాళు(మం॥), గుంటూరు జిల్లా.

55. బాపట్ల నరసింహం, 40 సం॥, బాపట్ల (గ్రా॥), (మం॥), గుంటూరు జిల్లా.

56. ఇళ్ళ రామణయ్య, 55 సం॥, చెట్టెడు (గ్రామం), కోట(మం॥), నెల్లూరు జిల్లా.

57. పొన్నం వెంకటేశ్వర్లు, 50 సం॥, చెట్టెడు (గ్రామం), కోట(మం॥), నెల్లూరు జిల్లా.

58. మన్యం అమృతాలు, 55 సం॥, పాటూరు (గ్రా), కొవ్వూరు(మం॥), నెల్లూరు జిల్లా.

59. కత్తి రాజారావు, 60 సం॥, చెట్టెడు (గ్రా), కోట(మం॥), నెల్లూరు జిల్లా.

60. ఉమ్మడి సత్యనారాయణ, 40 సం॥, చెట్టెడు (గ్రా), కోట(మం॥), నెల్లూరు జిల్లా.

61. శేవూరి శ్రీను, 55 సం॥, వట్రపాలెం, శ్రీహరికోట, సూళ్ళూరు (మం॥), నెల్లూరు జిల్లా.

62. ఏకుల బిక్షపతి, 55 సం॥, వట్రపాలెం, శ్రీహరికోట, సూళ్ళూరు (మం॥), నెల్లూరు జిల్లా.

63. ఈగ రాములమ్మ, 60 సం॥, శ్రీహరికోట, సూళ్ళూరు (మం॥), నెల్లూరు జిల్లా.

64. కొడావత్ కాసినే నాయక్, 70 సం॥, పాలుట్ల, యర్రగొండ పాలెం (మం॥), ప్రకాశం జిల్లా.

65. కొడావత్ కాసినే నాయక్, 70 సం॥, పాలుట్ల, యర్రగొండ పాలెం (మం॥), ప్రకాశం జిల్లా.

66. కొడావత్ కాసినే నాయక్, 70 సం॥, పాలుట్ల, యర్రగొండ పాలెం (మం॥), ప్రకాశం జిల్లా.

67. జండావత్ రాములు నాయక్, 60 సం॥, పాలుట్ల, యర్రగొండ పాలెం (మం॥), ప్రకాశం జిల్లా.

68. డుమావత్ వస్త్రారాం నాయక్, 60 సం॥, సుద్దకురువు, యర్రగొండ పాలెం (మం॥), ప్రకాశం జిల్లా.

69. నేనావత్ థావుర్యా నాయక్, 60 సం॥, సుద్దకురువు, యర్రగొండ పాలెం (మం॥), ప్రకాశం జిల్లా.

70. దేశావత్ మంత్రు నాయక్, 55 సం॥, సట్టు తాండ, దోర్నాల(మం॥), ప్రకాశం జిల్లా.

71. మెరాజోత్ బుజ్జి నాయక్, 50 సం॥, నెహ్రూనగర్ తాండా, మాచెర్ల (మం॥), గుంటూరు జిల్లా.

72. మెరాజోత్ వస్త్రారాం నాయక్, 70 సం॥, నెహ్రూనగర్ తాండా, మాచెర్ల (మం॥), గుంటూరు జిల్లా.

73. భుక్యా సోమ్లా నాయక్, 40 సం॥, బ్రిడ్జి తాండా, బొల్లపల్లి (మం॥), గుంటూరు జిల్లా.

74. ముడావత్ బాలు నాయక్, 55 సం॥, బ్రిడ్జి తాండా,బొల్లపల్లి (మం॥), గుంటూరు జిల్లా.

75. ముడావత్ స్వామి నాయక్, 50 సం॥, బ్రిడ్జి తాండా,బొల్లపల్లి (మం॥), గుంటూరు జిల్లా.

76. ముడావత్ థావుర్య నాయక్, 65 సం॥, కొత్త పుల్లారెడ్డి గూడెం, మాచెర్ల(మం॥), గుంటూరు జిల్లా.

77. కరంతోట్ శివపార్వతి బాయి, 70 సంII, కొత్త పుల్లారెడ్డి గూడెం, మాచెర్ల(మంII), గుంటూరు జిల్లా.

78. జండావత్ చిన్న నాయక్, 60 సంII, అచ్చం కుంట తాండా, మాచెర్ల(మంII),గుంటూరు జిల్లా.

79. జండావత్ రాములు నాయక్, 55 సంII, చింతల తాండా, మాచెర్ల(మంII), గుంటూరు జిల్లా.

80. వడిత రామారావు నాయక్, 50 సంII, గండి గమ్ల తాండా, వినుకొండ (మంII), గుంటూరు జిల్లా.

81. బాణావత్ లక్ష్మ నాయక్, 55 సంII, గండి గమ్ల తాండా, వినుకొండ (మంII),గుంటూరు జిల్లా.

82. బాణావత్ సోమ్లా నాయక్, 50 సంII, గండి గమ్ల తాండా, వినుకొండ (మంII), గుంటూరు జిల్లా.

83. పాలపర్తి ఏడుకొండలు, 40 సంII, టి.పి. నగరం, సింగరాయకొండ(మంII), ప్రకాశం జిల్లా.

84. పాలపర్తి వెంకటరమణ, 40 సంII, టి.పి. నగరం, సింగరాయకొండ(మంII), ప్రకాశం జిల్లా.

85. కట్ట నారాయణమ్మ, 60 సంII, సంజీవనగర్ ఎరుకల కాలనీ, గిద్దలూరు(మంII), ప్రకాశం జిల్లా.

86. మేడం సుధాకర్, 50 సంII, సంజీవనగర్ ఎరుకల కాలనీ, గిద్దలూరు(మంII), ప్రకాశం జిల్లా.

87. జగన్నాదం నాగయ్య, 60 సంII, రేపల్లె (గ్రా), (మంII), గుంటూరు జిల్లా.

88. జగన్నాదం రామయ్య, 65 సంII, రేపల్లె (గ్రా), (మంII), గుంటూరు జిల్లా.

89. దాసరి రాయుడు, 55 సంII, రేపల్లె (గ్రా), (మంII), గుంటూరు జిల్లా.

90. ఆవుల అనంతయ్య, 40 సంII, అమర్తలూరు, తెనాలి, గుంటూరు జిల్లా.

91. గరికపాటి అంజయ్య, 50 సంII, అమర్తలూరు, తెనాలి, గుంటూరు జిల్లా.

92. గరికపాటి హనుమయ్య,45 సంII, అమర్తలూరు, తెనాలి, గుంటూరు జిల్లా.

93. పొల వెంకట రమణ,45 సంII,అగ్రహారం, నిజాంపట్నం(గ్రా)(మంII), గుంటూరు జిల్లా.

94. పొల రామయ్య, 55 సంII, అగ్రహారం, నిజాం పట్నం (గ్రా)(మంII), గుంటూరు జిల్లా.

95. ఓబుల ఆవులమ్మ, 50 సంII, అగ్రహారం, నిజాంపట్నం(గ్రా)(మంII), గుంటూరు జిల్లా.

96. కుడుముల కొండ పోతయ్య,60 సం॥, పాలుట్ల గూడెం, యర్రగొండ పాలెం(మం॥), ప్రకాశం జిల్లా.

97. కుడుముల కొండ పోతయ్య,60 సం॥, పాలుట్ల గూడెం, యర్రగొండ పాలెం(మం॥), ప్రకాశం జిల్లా.

98. చెవుల మల్లయ్య, 40 సం॥, పాలుట్ల గూడెం, యర్రగొండ పాలెం (మం॥), ప్రకాశం జిల్లా.

99. కుడుముల భయన్న, 45 సం॥, చింతల, దోర్నాల (మం॥), ప్రకాశం జిల్లా.

100. పులిచెర్ల నాగన్న, 40 సం॥, చింతల, దోర్నాల (మం॥), ప్రకాశం జిల్లా.

101. జిల్లా వెంకటేశం, 45 సం॥, శ్రీరామపురం గూడెం, వెల్దుర్తి (మం॥), గుంటూరు జిల్లా.

102. ఆర్తి వెంకటేశం, 42 సం॥, చెంచు రామాపురం, మాచెర్ల (మం॥), గుంటూరు జిల్లా.

103. దాసరి వెంకటేశం, 40 సం॥, చెంచు రామాపురం, మాచెర్ల (మం॥), గుంటూరు జిల్లా.

104. జిల్లా గురవమ్మ, 38 సం॥, చెంచు రామాపురం, మాచెర్ల (మం॥), గుంటూరు జిల్లా.

105. కుడుముల పెద్దన్న, 45 సం॥, వెల్దుర్తి గూడెం (మం॥), గుంటూరు జిల్లా.

106. పులిచెర్ల వెంకటమ్మ, 40సం॥, వెల్దుర్తి గూడెం (మం॥), గుంటూరు జిల్లా.

107. యకసిరి వెంకటేశ్వర్లు, 40 సం॥,బిట్రగుంట, సింగరాయకొండ(మం॥), ప్రకాశం జిల్లా.

108. యకసిరి వెంకటేశ్వర్లు, 40 సం॥,బిట్రగుంట, సింగరాయకొండ(మం॥), ప్రకాశం జిల్లా.

109. పొట్లూరి జానకమ్మ, 40 సం॥,బిట్రగుంట, సింగరాయకొండ(మం॥), ప్రకాశం జిల్లా.

110. ఏకూల తిరుపతయ్య, 50 సం॥, కాకుటూరివారి పాలెం, టంగుటూరు(మం॥), ప్రకాశం జిల్లా.

111. చేవురి లక్ష్మయ్య, 50 సం॥, T.D కాలనీ, కొత్త పట్నం (మం॥), ప్రకాశం జిల్లా.

112. కత్తి కోటేశ్వరరావు, 40 సం॥, మూల పాలెం, బాపట్ల(మం॥), గుంటూరు జిల్లా.

113 ఇళ్ళ రమణయ్య, 45 సం॥, మూల పాలెం, బాపట్ల(మం॥), గుంటూరు జిల్లా.

114. పొన్నం వెంకటేశ్వర్లు, 50 సం॥, వెల్లాలూరు, పొన్నూరు(మం॥), గుంటూరు జిల్లా.

115. మల్లవరపు శ్రీనివాసులు, 42 సం॥, దండమూడి, పొన్నూరు(మం॥), గుంటూరు జిల్లా.

116. మకాని శంకరయ్య, 45 సం॥, దండమూడి, పొన్నూరు(మం॥), గుంటూరు జిల్లా.

117. యాటగిరి నారాయణ, 45 సం॥, శ్రీహరికోట, సూళ్ళూరు పేట(మం॥), నెల్లూరు జిల్లా.

118. యాటగిరి శ్రీనివాసు, 40 సం॥, శ్రీహరికోట, సూళ్ళూరు పేట(మం॥), నెల్లూరు జిల్లా.

119. కమరగిరి వెంకటేశ్వర్లు, 45 సం॥, కావలి(గ్రా,మం॥), నెల్లూరు జిల్లా.

120. జయంపు సాయిబాబ, 50 సం॥, కావలి(గ్రా,మం॥), నెల్లూరు జిల్లా.

121. యండ్ల రత్తయ్య, 55 సం॥, చెట్టెడు, కోట(మం॥), నెల్లూరు జిల్లా.

122. బాపట్ల రమణయ్య, 43 సం॥, చెట్టెడు, కోట(మం॥), నెల్లూరు జిల్లా.

123. చెల్లంచర్ల సుబ్బారాయుడు, 40 సం॥, గొల్లపాలెం, గూడూరు(మం॥), నెల్లూరు జిల్లా.

124. కొమరగిరి వెంకటేశ్వర్లు, 55 సం॥, గొల్లపాలెం, గూడూరు(మం॥), నెల్లూరు జిల్లా.

125. దేశావత్ రాములు నాయక్, 45 సం॥, సోమ్లవాగు తాండా, మాచెర్ల(మం॥), గుంటూరు జిల్లా.

126. కొడావత్ కాసినే నాయక్, 70 సం॥, పాలుట్ల, యర్రగొండ పాలెం(మం॥), ప్రకాశం జిల్లా.

127. కొడావత్ గుండు నాయక్, 50 సం॥,పాలుట్ల,యర్రగొండ పాలెం(మం॥), ప్రకాశం జిల్లా.

128. జండావత్ మంత్రు నాయక్,45 సం॥,పాలుట్ల,యర్రగొండపాలెం(మం॥),ప్రకాశం జిల్లా.

129. రామావత్ బాలు నాయక్, 60 సం॥, పుల్లల చెరువు (గ్రా॥,మం॥), ప్రకాశం జిల్లా.

130. కేతావత్ రాములు నాయక్, 45 సం॥, పుల్లల చెరువు (గ్రా॥,మం॥), ప్రకాశం జిల్లా.

131. డుమావత్ బస్సే నాయక్, 50 సం॥, సట్టుతాండా, దోర్నాల (మం॥), ప్రకాశం జిల్లా.

132. దేశావత్ బీకే నాయక్ 55 సం॥, సుద్ద కురువ తాండా, యర్రగొండపాలెం(మం॥), ప్రకాశం జిల్లా.

133. ముడావత్ థావుర్య నాయక్, 65 సం॥, కొత్త పుల్లారెడ్డి గూడెం, మాచెర్ల(మం॥), గుంటూరు జిల్లా.

134. ముడావత్ కసును నాయక్, 40 సం॥, కొత్త పుల్లారెడ్డి గూడెం, మాచెర్ల(మం॥), గుంటూరు జిల్లా.

135. వడిత్య బాబు నాయక్, 50 సం॥, నెహ్రూ నగరం తాండా, వినుకొండ(మం॥), గుంటూరు జిల్లా.

136. మేరాజోత్ వస్త్రారాం నాయక్, 60 సం॥, నెహ్రూ నగరం తాండా, వినుకొండ(మం॥), గుంటూరు జిల్లా.

137. వడిత్య కిమ్య నాయక్, 45 సం॥, బ్రిడ్జి తాండా, బొల్లపల్లి (మం॥), గుంటూరు జిల్లా.

138. వడిత్య సోమ్ల నాయక్, 45 సం॥, బ్రిడ్జి తాండా, బొల్లపల్లి (మం॥), గుంటూరు జిల్లా.

139. నేనావత్ గోపాల్ నాయక్, 40 సం॥, బ్రిడ్జి తాండా, బొల్లపల్లి (మం॥), గుంటూరు జిల్లా.

140. చెవుల ఆనకళ్ళ పోతయ్య, 60 సం॥,పాలుట్ల చెంచుగూడెం, యర్రగొండపాలెం(మం॥), ప్రకాశం జిల్లా.

141. చెవుల ఆనకళ్ళ పోతయ్య, 60 సం॥,పాలుట్ల చెంచుగూడెం, యర్రగొండపాలెం(మం॥), ప్రకాశం జిల్లా.

142. దంసాని వీరయ్య, 40 సం॥,పాలుట్ల చెంచుగూడెం,యర్రగొండపాలెం(మం॥), ప్రకాశం జిల్లా.

143. చెవులమల్లయ్య,42 సం॥, నక్కంటి, యర్రగొండపాలెం(మం॥), ప్రకాశం జిల్లా.

144. కుడుముల వెంకటయ్య,40 సం॥,నక్కంటి, యర్రగొండపాలెం(మం॥), ప్రకాశం జిల్లా.

145. దంసాని మల్లయ్య, 42 సం॥, గుట్టల చేను, యర్రగొండపాలెం(మం॥), ప్రకాశం జిల్లా.

146. మండ్లి ఈదయ్య, 48 సం॥, గుట్టల చేను, యర్రగొండపాలెం (మం॥), ప్రకాశం జిల్లా.

147. చిగుర్ల బసవయ్య, 40 సం॥, గుట్టల చేను, యర్రగొండపాలెం(మం॥), ప్రకాశం జిల్లా.

148. దంసాని నాగయ్య, 40 సం॥, పాలుట్ల, యర్రగొండపాలెం(మం॥), ప్రకాశం జిల్లా.

149. కుడుముల భయన్న, 40 సం॥, చింతల, దోర్నాల(మం॥), ప్రకాశం జిల్లా.

150. పులిచెర్ల బైరాయుడు, 40 సం॥, మర్రిపాలెం, దోర్నాల(మం॥), ప్రకాశం జిల్లా.

151. జల్ల అంకన్న, 45 సం॥, తుమ్మల బైలు, దోర్నాల(మం॥), ప్రకాశం జిల్లా.

152. భూమని మల్లయ్య, 40 సం॥, చిన్నారుట్ల, దోర్నాల(మం॥), ప్రకాశం జిల్లా.

153. ఉడతల గురవయ్య, 40 సం॥, చిన్నారుట్ల, దోర్నాల(మం॥), ప్రకాశం జిల్లా.

154. దాసరి అంకన్న, 48 సం॥, మండాది గూడెం, వెల్దుర్తి(మం॥), గుంటూరు జిల్లా.

155. తోకల గురవయ్య, 40 సం॥, మండాది గూడెం, వెల్దుర్తి(మం॥), గుంటూరు జిల్లా.

156. ఆర్తి హనుమయ్య, 50 సం॥, మండాది గూడెం, వెల్దుర్తి(మం॥), గుంటూరు జిల్లా.

157. దంసాని పోతయ్య, 40 సం॥, చెంచురామ పురం, మాచెర్ల(మం॥), గుంటూరు జిల్లా.

158. పులిచెర్ల వెంకటేశం, 40 సం॥, చెంచురామ పురం, మాచెర్ల(మం॥), గుంటూరు జిల్లా.

159. కుడముల నాగన్న, 38 సం॥, చెంచురామ పురం, మాచెర్ల(మం॥), గుంటూరు జిల్లా.

160. చెవుల పోతరాజు, 40 సం॥, జెండ పెంట, వెల్దుర్తి(మం॥), గుంటూరు జిల్లా.

161. ఆర్తి వెంకటేశం, 40 సం॥, జెండ పెంట, వెల్దుర్తి(మం॥), గుంటూరు జిల్లా.

162. దాసరి అనంతయ్య, 50 సం॥, పామూరు ఎరుకల కాలనీ, పామూరు (మం॥), ప్రకాశం జిల్లా.

163. దాసరి అనంతయ్య, 50 సం॥, పామూరు ఎరుకల కాలనీ, పామూరు (మం॥), ప్రకాశం జిల్లా.

164. దాసరి అంజమ్మ, 50 సం॥, పామూరు ఎరుకల కాలనీ, పామూరు (మం॥), ప్రకాశం జిల్లా.

165. జగన్నాదం నాగయ్య, 50 సం॥, బి.యన్ ఎరుకల కాలనీ, పాతసింగరాయ కొండ (మం॥), ప్రకాశం జిల్లా.

166. పూజారి వెంకటయ్య, 45 సం॥, బి.ఎన్. ఎరుకల కాలనీ, పాతసింగరాయ కొండ (మం॥), ప్రకాశం జిల్లా.

167. మేడ కృష్ణ, 45 సం॥, బి.ఎన్. ఎరుకల కాలనీ, పాతసింగరాయ కొండ (మం॥), ప్రకాశం జిల్లా.

168. మేడ వెంకటేశ్వర్లు, 40 సం॥, సంజీవ నగర్ ఎరుకల కాలని, గిద్దలూరు(మం॥), ప్రకాశం జిల్లా.

169. రాగిరి సుదాకర్, 50 సం॥, కారుమూరు, రేపల్లె (మం॥), గుంటూరు జిల్లా.

170. రాగిరి శీను, 40 సం॥, కారుమూరు, రేపల్లె (మం॥), గుంటూరు జిల్లా.

171. శ్రీరాం పిచ్చయ్య, 45 సం॥, రేపల్లె (గ్రా, మం॥), గుంటూరు జిల్లా.

172. పోల వెంకటయ్య, 45 సం॥, నిజాం పట్నం (గ్రా, మం॥), గుంటూరు జిల్లా.

173. గరికపాటి శీను, 50 సం॥, నిజాం పట్నం (గ్రా, మం॥), గుంటూరు జిల్లా.

174. కోమరగిరి వెంకటరావు, 45 సం॥,పోతల చెంచయ్య సంఘం, పాతసింగరాయ కొండ (మం॥), ప్రకాశం జిల్లా.

175. కోమరగిరి వెంకటరావు, 45 సం॥,పోతల చెంచయ్య సంఘం, పాతసింగరాయ కొండ (మం॥), ప్రకాశం జిల్లా.

176. కందుకూరి రాజు, 50 సం॥, పోతల చెంచయ్య సంఘం, పాతసింగరాయ కొండ (మం॥), ప్రకాశం జిల్లా.

177. చలంచర్ల తిరుపతయ్య,50 సం॥,పోతల చెంచయ్య సంఘం, పాతసింగరాయ కొండ (మం॥), ప్రకాశం జిల్లా.

178. మాణికల రమణ, 52 సం॥, పోతల చెంచయ్య సంఘం, పాతసింగరాయ కొండ (మం॥), ప్రకాశం జిల్లా.

179. ఇళ్ళ కోటేశ్వర రావు, 40 సం॥, D.D. కాలనీ, కొత్త పట్నం (మం॥), ప్రకాశం జిల్లా.

180. పిట్ల శంకరయ్య, 55 సం॥, D.D. కాలనీ, కొత్త పట్నం (మం॥), ప్రకాశం జిల్లా.

181. మకాని సుబ్రహ్మణ్యం, 60 సం॥, డి.డి. కాలనీ, కొత్త పట్నం (మం॥), ప్రకాశం జిల్లా.

182. ఇళ్ళ రామనాథం, 45 సం॥, డి.డి. కాలనీ, కొత్త పట్నం (మం॥), ప్రకాశం జిల్లా.

183. బుసి సాంబశివరావు, 40 సం॥, డి.డి. కాలనీ, కొత్త పట్నం (మం॥), ప్రకాశం జిల్లా.

184. నంబూరు కామయ్య, 45 సం॥, అల్లూరు గ్రామం, టంగుటూరు (మం॥), ప్రకాశం జిల్లా.

185. మలవరపు పెంచటయ్య, 40 సం॥,అల్లూరు గ్రామం, టంగుటూరు (మం॥), ప్రకాశం జిల్లా.

186. బాపట్ల శ్రీనివాసమూర్తి, 50 సం॥, చాకిరేవు కాలనీ, కొత్త పట్నం (మం॥), ప్రకాశం జిల్లా.

187. ఇళ్ళ అమృతాలు, 40 సం॥, చాకిరేవు కాలనీ, కొత్త పట్నం (మం॥), ప్రకాశం జిల్లా.

188. రాపూరి వెంకటేశ్వర్లు, 70 సం॥, కాశిరెడ్డి కాలనీ, కనిగిరి (మం॥), ప్రకాశం జిల్లా.

189. జయంపు పోలయ్య, 50 సం॥, మర్రిపూడి, బాపట్ల(మం॥), గుంటూరు జిల్లా.

190. కందుకూరి భావని శంకర్, 45 సం॥, మర్రిపూడి, బాపట్ల(మం॥), గుంటూరు జిల్లా.

191. రాపూరి చెంచులక్ష్మి, 40 సం॥, బాపట్ల(గ్రా)(మం॥), గుంటూరు జిల్లా.

192. తిరువీదుల రాములు, 55 సం॥, కూచిపూడి, ఆమార్తలూరు(మం॥), గుంటూరు జిల్లా.

193. చౌపురి బలరామయ్య, 55 సం॥, కూచిపూడి, అమార్తలూరు(మం॥), గుంటూరు జిల్లా.

194. బాపట్ల వెంకటేశ్వర్లు, 60 సం॥, తెనాలి, తెనాలి(మం॥), గుంటూరు జిల్లా.

195. ఏకుల చిన్న వెంకటేశ్వర్లు, 65 సం॥, తెనాలి, తెనాలి(మం॥), గుంటూరు జిల్లా.

196. ఇళ్ళ అంకయ్య, 40 సం॥, శ్రీహరి కోట, సూళ్ళూరు పేట (మం॥), నెల్లూరు జిల్లా.

197. పిట్ల శ్రీను, 45 సం॥, శ్రీహరి కోట, సూళ్ళూరు పేట (మం॥), నెల్లూరు జిల్లా.

198. తడపల సుబ్రహ్మణ్యం, 40 సం॥, శ్రీహరి కోట, సూళ్ళూరు పేట (మం॥), నెల్లూరు జిల్లా.

199. తడపల బాలయ్య, 55 సం॥, చెట్టేడు, కోట(మం॥), నెల్లూరు జిల్లా.

200. బుసి సాంబశివరావు, 45 సం॥, చెట్టేడు, కోట(మం॥), నెల్లూరు జిల్లా.

201. పొన్నం ఏడుకొండలు, 40 సం॥, చెట్టేడు, కోట(మం॥), నెల్లూరు జిల్లా.

202. కావలి శ్రీనివాసులు, 45 సం॥, అయ్యవారి పాలెం, గూడూరు(మం॥), నెల్లూరు జిల్లా.

203. ఉమ్మడి సత్యనారాయణ, 45 సం॥, గూడూరు(గ్రా)(మం॥), నెల్లూరు జిల్లా.

204. కత్తి సుబ్బయ్య, 40 సం॥, గూడూరు(గ్రా)(మం॥), నెల్లూరు జిల్లా.

205. నంబూరి రామయ్య, 45 సం॥, గూడూరు(గ్రా)(మం॥), నెల్లూరు జిల్లా.

206. శవటూరు అంజయ్య, 50 సం॥, గూడూరు(గ్రా)(మం॥), నెల్లూరు జిల్లా.

207. కత్తి పెద్దయ్య, 55 సం॥, గూడూరు(గ్రా)(మం॥), నెల్లూరు జిల్లా.

208. కత్తి పెద్దయ్య, 55 సం॥, గూడూరు(గ్రా)(మం॥), నెల్లూరు జిల్లా.

209. కత్తి పెద్దయ్య, 55 సం॥, గూడూరు(గ్రా)(మం॥), నెల్లూరు జిల్లా.

210. కత్తి పెద్దయ్య, 55 సం॥, గూడూరు(గ్రా)(మం॥), నెల్లూరు జిల్లా.

పరిశోధనా ఫలితాలు

1. గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల భౌగోళిక పరిస్థితులలో చిన్న చిన్న వ్యత్యాసలు ఉన్న ఈ మూడు జిల్లాలో ప్రధానంగా గిరిజన తెగలలో బంజారా, యానాది,ఎరుకల, చెంచు తెగల వాళ్ళు నివసిస్తూ ఉన్నారు. అయితే గుంటూరు జిల్లాలో బంజారా తెగ, ప్రకాశం జిల్లాలో యానాది తెగ, నెల్లూరు జిల్లాలో యానాది తెగకు సంబంధించిన గిరిజనులు అధికంగా ఉన్నట్లు నా పరిశోధన వల్ల తెలుస్తుంది.

2. మౌఖిక కథల ఆధారంగా గిరిజనులలోని బంజారాలు రాజపుత్ర వంశం నుంచి విడివడిన ఒకానొక తెగకు చెందిన వారని చెబుతున్నారు. ఈ అంశాన్ని మరింత ఆధారాలతో నిరూపించవలసిన అవసరం ఉంది.

3. మైదాన ప్రాంతంలో నివసించే గిరిజన సంస్కృతికి, అడవి ప్రాంతంలో నివసించే గిరిజనుల మధ్య తేడా కన్పిస్తుంది. మైదాన ప్రాంతంలోని గిరిజనులు ఆధునిక సమాజం అందించిన చిన్న చిన్న సౌకర్యాలను అందిపుచ్చుకున్నారు. అడవి ప్రాంతంలో నివసించే గిరిజనులు ఇంకా అవిద్యతో, మూఢ నమ్మకాలతోనే జీవిస్తున్నారు.

4. గిరిజన తెగలలో ప్రధాన తెగగా ఉన్న బంజారాలు వేషధారణలో వాళ్ళ ప్రత్యేకతను నిలుపుకుంటూనే వస్తున్నారు. ముఖ్యంగా బంజారా స్త్రీలే. బంజారా పురుషులు మారినంతగా స్త్రీలు మారలేకపోతున్నారు.

5. ఆహార అలవాట్లలో కూడా గిరిజనులు వాళ్ళ ప్రత్యేకతను నిలుపుకుంటున్నారు. మాంసం తినడం, మద్యం సేవించడం, జొన్న, సజ్జ, కొర్ర, రాగులు... వంటి మెట్ట ప్రాంతాలలో పండే తృణ ధాన్యాలను ఎక్కువగా ఆహారంగా తీసుకుంటారు.

6. గిరిజనుల సంస్కృతి, గిరిజనుల వివాహ శుభకార్యాలలో ప్రత్యేకంగా వ్యక్తమౌతు ఉంటుంది.

7. బంజారా పురుషుల వేషధారణ రాజస్థానీ పురుషుల వేషధారణను పోలి ఉంటుంది. బంజారా స్త్రీల వేషధారణ కూడా రాజస్థానీ స్త్రీలను పోలి ఉంటుంది.

8. బంజారా స్త్రీలు ధరించే దుస్తులు రకరకాల రంగులతో, అద్దాలతో, దారాలతో కూడి ఉంటాయి. అవి చాలా ఖరీదుగా ఉంటాయి. ఈ బంజారా స్త్రీలు తల మీద కప్పే పైట కొంగు కూడా రకరకాల అద్దాలతో, రంగులతో కూడి ఉంటుంది. ముఖ్యంగా బంజారా స్త్రీలు చేతి నిండా దంతపు గాజులు ధరించడం, కాళ్ళకు కడియాలు ధరించడం, చెవులకు లావుపాటి దుందులు ధరించడం, ముక్కుకు ముక్కెర ధరించడం వాళ్ళ వేషధారణ ప్రత్యేక అంశంగా కనిపిస్తుంది.

9. బంజారాల స్త్రీలలో ఏడుపు ఒక సంప్రదాయంగా పాటిస్తారు. పెళ్ళి సందర్భాలలో, పెళ్ళి కూతురు ఎలా ఏడవాలో నేర్పుతారు. రకరకాల వరుసల వాళ్ళతో రకరకాల సందర్భాలలో ఎలా ఏడవాలో నేర్పుతారు.

10. గుంటూరు, ప్రకాశం జిల్లాలలోని గిరిజన తెగకు చెందిన బంజారాలు ఎక్కువగా మూఢ నమ్మకాలు కలిగి ఉన్నారు.

11. బంజారాలు లయానుకూలంగా నృత్య ప్రదర్శనలో పాల్గొంటారు. లయానుకూలంగా డప్పులకు అనుకూలంగా పాదాలు కలుపుతారు. వీరి నృత్యానికి సంఖ్యతో సంబంధంలేదు.

12. గిరిజనులు అతిథి మర్యాదలు చేయడంలో శ్రద్ధ చూపుతారు.

13. గిరిజరులు ప్రకృతి వైద్యాన్ని ఇష్టపడుతారు.

14. ప్రధానంగా గిరిజన తెగలన్నింటిలో ఉన్నట్లుగానే యానాదులలో కూడా కులకట్టుబాట్లు ఉన్నాయి. ఆ కట్టుబాట్లకు వాళ్ళ ప్రాధాన్యత ఇస్తారు.

15. యానాదులు కలిగున్న పేర్లు, పండుగలు, ఆచార వ్యవహారాలను బట్టి వీళ్ళు హిందూ సంస్కృతినే అనుసరిస్తున్నారని చెప్పవచ్చు.

16. యానాదుల వివాహాలకు ఒక ప్రత్యేకత ఉంది. పండుగ, ఉత్సవాలలో వరుసైన ఒక అమ్మాయి, అబ్బాయి ఉత్సాహంగా ఆటపాటను పాడితే వారిని ఎంపిక చేసి 'వివాహం' చేస్తారు. వీళ్ళ వివాహాలకు కుల పెద్దే పురోహితుడు.

17. యానాదుల వలె ఎరుకల తెగ కూడా సంచార జాతే. ప్రస్తుతం వీరు గిరిజనేతరులతో కలిసి జీవిస్తున్నారు. స్థిర నివాసాలు ఏర్పరచుకున్నారు.

18. 'ఎరుకలసాని వేషం' వీళ్ళ సాంస్కృతిక జీవనంలో భాగం. పూర్వం తమ పూర్వీకుల, కులపెద్దల పండుగలు మాత్రమే జరుపుకునే ఎరుకలు, ఇప్పుడు హిందూ సంప్రదాయ పండుగలను జరుపుకుంటున్నారు. ఉప్పులమ్మ, ఎల్లమ్మ, పోలేరమ్మలను కులదేవతలుగా కొలుస్తున్నారు.

19. ఎరుకల వాళ్ళు ఈత, వెదురు దబ్బలతో బుట్టలు, తట్టలు, గంపలు అల్లటం ప్రధాన వృత్తి ఉంది.

20. ఎరుకల వాళ్ళు చెప్పే 'సోది' వీళ్ళకి, గిరిజన తెగలన్నింటిలోనూ వీరిని ప్రత్యేకంగా నిలుపుతుంది. ఎరుక చెప్పటం అనేది ఎరుకల తెగ స్త్రీల సాంస్కృతిక జీవనంలో ఒక ముఖ్యమైన భాగం అని చెప్పవచ్చు.

21. ఎరుకల వాళ్ళు పందుల పెంపకం వాళ్ళ స్థిర వృత్తిగా స్థిరపడిపోయింది.

22. చెంచులలో ఉమ్మడి కుటుంబాలు కనిపించవు. ఎందుకంటే వివాహం అయిన వెంటనే వేరే కాపురం పెట్టుకుంటారు.

23. చెంచులు తేనె సేకరించడం వీరి ముఖ్యవృత్తి. చెట్ల నుంచి బంకను సేకరిస్తారు. బంక చెట్లను వీళ్ళు కుటుంబ ఆస్తిగా భావిస్తారు.

24. చెంచులు కులకట్టుబాట్లకు, ఆచార సంప్రదాయాలకు ఆధిక ప్రాధాన్యత ఇస్తారు.

25. చెంచుల వస్త్రధారణలో పురుషులు పూర్వం గోచి బట్ట మాత్రమే ధరించేవారు. ఇపుడు పురుషుల వేషధారణ కొంత మార్పు కన్పిస్తుంది. చెంచు స్త్రీల వేషధారణలో ఆధునిక ప్రభావం వల్ల వారు వేసుకొనే వస్త్ర ధారణలో కొంత మార్పు కన్పిస్తుంది.

26. చెంచులు మాంసాన్ని ఇష్టంగా తింటారు. వీళ్ళ ముఖ్యమైన పండుగ మహాశివరాత్రి. వీళ్ళకి అభూత శక్తులపై నమ్మకం ఎక్కువ. రవాణా సౌకర్యాలు లేని సమయంలో శ్రీశైలక్షేత్రంలో శివరాత్రి, ఉగాది ఉత్సవాలలో చెంచులే దూప, దీప నైవేద్యాలు పెట్టేవారు. వీళ్ళ మాతృభాష తెలుగు.

27. ప్రతి గిరిజన తెగ తమదైన ప్రత్యేక సంస్కృతి, ఆచార వ్యవహారాలు కలిగి ఉంది.

28. బంజారా, యానాది, ఎరుకల, చెంచు ఈ తెగల వృత్తిలో, పెళ్ళి, ఆట పాటలలో, ఆచార వ్యవహారాలలో ప్రత్యేకతలు ఉన్నాయి.
ఉదా: బంజారాల పెళ్ళిళ్ళలో పెళ్ళి కూతురు 'ఏడుపు' పాట అనేది ఒక ప్రత్యేకమైన సాంస్కృతిక అంశం.

29. ఎరుకల వాళ్ళు చెప్పే సోదిని మైదాన ప్రాంతాలలో నివసించే అన్ని సామాజిక వర్గాల వారు చెప్పించుకోవటమనేది కనిపిస్తుంది. ఇది ఎరుకల వారి జీవన విధానంలో, సంస్కృతిలో ఒక విశిష్ట అంశంగా కనిపిస్తుంది.

30. యానాదుల్లో కూడా మిగతా వారి కంటే కొన్ని ప్రత్యేకతలు ఉన్నట్లు కనిపిస్తున్నాయి. ఉదా: కుల పంచాయితీలలో, వివాహాలలో, డప్పు వాయించడంలో, ప్రకృతి వైద్యంలో, అలంకరణలో, ఇళ్ళ నిర్మాణంలో, భాషలో, కళారూపాలు మొదలైన వాటిలో యానాదులు విశిష్టమైన సంస్కృతి కలిగి ఉన్నట్లు కనిపిస్తుంది.

31. ప్రతి గిరిజన తెగలన్నింటిలోనూ కులపెద్దలు ఉన్నారు. ఆ కుల పెద్దలే పంచాయితీ నిర్వహించి, శిక్షలు వేస్తారు.

32. గిరిజనులు పెళ్ళిళ్ళలో, పండుగల్లో, పని సమయాల్లో, కుటుంబ సంబంధ కార్యక్రమాల్లో జాతర్లలో, నృత్య సంబంధ అంశాలలో పాడే పాటలలో వైవిధ్యం కనిపిస్తుంది.

33. తెలుగు సాహిత్యంలో ప్రత్యేకంగా కనిపించే పొడుపు కథలు, సామెతలు, జాతీయాలు, నుడికారాలు వంటివి గిరిజనుల మౌఖిక వ్యక్తీకరణలోను కనిపిస్తాయి.

ఉపయుక్త గ్రంథ సూచి

1. అప్పారావు, జర్రా — *విశాఖపట్నం జిల్లా-గిరిజన విజ్ఞానం.* (అముద్రిత పిహెచ్.డి సిద్ధాంత సిద్ధాంత గ్రంథం), హైదరాబాదు విశ్వవిద్యాలయం, హైదరాబాదు -2003.

2. ఓబిరెడ్డి, కె — *బంజారా సంస్కృతి - సాహిత్యం.* కె. వరలక్ష్మి, నీరుగంటి వీధి, అనంతపురం -1991.

3. కుసుమ కుమారి రామావత్ — *బంజారాల చరిత్ర (ఆంధ్రలో వికాస ప్రస్థానం).* విశాలాంధ్ర బుక్ హౌస్, హైదరాబాదు 2006

4. కృష్ణారావు, వై.వి. (సంపాదకులు) — *ఆంధ్రప్రదేశ్ దర్శిని.* విశాలాంధ్ర బుక్ హౌస్, విజ్ఞాన్ భవన్, అబిడ్స్, హైదరాబాదు÷1996.

5. గోనా నాయక్, ఎం — *సుగాలి సంస్కృతి - భాషా సాహిత్యాలు.* విశాలాంధ్ర బుక్ హౌస్, హైదరాబాదు- 2002

6. గోనా నాయక్, ఎం — *భారతదేశంలో బంజారాలు.* తెలుగు అకాడమీ, హిమాయత్ నగర్, హైదరాబాదు- 2005

7. గోపాల్, వన్నె — *తెలుగు భాషాధ్యయంలో లంబాడీ విద్యార్థుల సమస్యలు పరిష్కారాలు.* ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం - 2010.

8. చీనియా నాయక్, బి — *బంజారా చరిత్ర (సంస్కృతి - ప్రగతి).* శ్రీహాథిరాం భావోజీ పబ్లికేషన్స్, అరవింద నగర్, అనంతపురం - 1998

9. చిన్న వెంకటేశ్వర్లు, భూక్యా — *స్వతంత్ర భారతంలో ఆదివాసి తెగలు.* పూజ పబ్లికేషన్, వల్లూరివారి తోట, గుంటూరు - 2004.

10. చంద్రమౌళి, జ్యోతి — *ప్రకాశం జిల్లా జానపద కళలు.* జానపద కళా పీఠం, అద్దంకి, ప్రకాశం జిల్లా -2004

11. చంద్రమౌళి, జ్యోతి — *ప్రకాశం జిల్లా దర్శనీయ స్థలములు.* జానపద కళాపీఠం, అద్దంకి, ప్రకాశం జిల్లా - *2008.*

12. జీవలా నాయక్, నూన్సవత్ — *బంజారా (లంబాడి) వంశావళి.* పిడుగురాళ్ళ, సుగాలి పబ్లికేషన్స్, గుంటూరు - *1990.*

13. తిరుమలరావు, జయధీర్ జీవన్ — ఇప్పపూలు *(గిరిజన సంచార తెగల కథలు).* విశాలాంధ్రబుక్ హౌస్, హైదరాబాదు - 2009.

14. తిరుపతి, భూక్యా — *లంబాడీ భాషా సాహిత్యాలపై తెలుగు భాష ప్రభావం.* (ఎం. ఫిల్ అముద్రిత సిద్ధాంత వ్యాసం), హైదరాబాదు విశ్వవిద్యాలయం, హైదరాబాదు-2005.

15. తిరుపతయ్య, తిరువీధుల — యానాది గిరిజనులగోత్రమాలిక. బాపట్ల,గుంటూరు జిల్లా

16. నారాయణ రెడ్డి, సి. — *ఆధునికాంధ్ర కవిత్వం - సంప్రదాయములు, ప్రయోగములు.* విశాలాంధ్ర పబ్లికేషన్స్, హైదరాబాదు - 1990.

17. నరసింహారావు, గరికపాటి — *మౌఖిక సాహిత్యం.* నవయుగ బుక్ హౌస్, సుల్తాన్ బజార్, హైదరాబాదు - 2012.

18. ప్రభాకర్, వగిలి — కుర్రు ఏకలవ్యుని చరిత్ర. ఉషా కిరణ్ అపార్ట్‌మెంట్, ఓ.యు.రోడ్, హైదరాబాదు - 2010.

19. పద్మావతి, కె — బాల్నేపల్లి తాండా బంజారా గేయాలు, వడ్త్య దివ్య, 15-15-222, సుదర్శన నగర్ కాలని, శేరిలింగంపల్లి, హైదరాబాదు - 2010.

20. బాస్కర్ రెడ్డి, కె; విజయ, అల్లం; రామ్ రెడ్డి, కత్తుల — *ఆంధ్రప్రదేశ్ గిరిజన వైద్యామృతం.* గిరిజన సాంస్కృతిక పరిశోధన మరియు శిక్షణ సంస్థ,మాసాబ్ టాంక్, హైదరాబాదు - 2011.

21. భూపాల్ రెడ్డి, ఎస్ — *తెలుగు మాండలికాలు - ప్రకాశం జిల్లా.* తెలుగు అకాడమి, హైదరాబాదు - 2004.

22. భూపాల్ రెడ్డి, ఎస్. తెలుగు మాండలికాలు - నెల్లూరు జిల్లా. తెలుగు అకాడమి, హైదరాబాదు - 2004.

23. మోహన్, జి.ఎస్. జానపద విజ్ఞానాధ్యాయనం. ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం - 2010.

24. మోహన్‌రాజ్, ఎస్. తాండా. నవయుగ బుక్ హౌస్, సుల్తాన్ బజార్, హైదరాబాదు - 2004.

25. రాధాకృష్ణ, బూదరాజు తెలుగు మాండలికాలు - గుంటూరు జిల్లా. తెలుగు అకాడమి, హైదరాబాదు - 2004.

26. రామరాజు, బిరుదురాజు తెలుగు జానపద గేయ సాహిత్యం. నవోదయ పబ్లికేషన్స్, హైదరాబాదు - 1983.

27. రామరాజు, బిరుదురాజు ఆంధ్రప్రదేశ్ జానపద సాహిత్యము, సంస్కృతి. నేషనల్ బుక్ ట్రస్ట్, ఇండియా - 2001.

28. రామకృష్ణ, తుమ్మల బారిష్టర్ పార్వతీశం ఒక పరిశీలన. చంద్రకళ పబ్లికేషన్, కర్నూలు - 1992

29. రామకృష్ణ, తుమ్మల బహుముఖం. (ఆధునిక సాహిత్య వ్యాసాలు), చంద్రకళ పబ్లికేషన్, కర్నూలు -1992.

30. రమేష్, భట్టు (సంపాదకుడు) కొండారెడ్డి గిరిజనుల జీవన విధానం. జానపద గిరిజన విజ్ఞాన పీఠం, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, వరంగల్లు - 2007.

31. రామాచార్యులు, బి తెలుగు కావ్యాల్లో గిరిజన సంస్కృతి. విశాలాంధ్ర బుక్ హౌస్, హైదరాబాదు -2001

32. రవీంద్ర, భూమాని గురవయ్య, తోకల గిరిగింజ గిరిమల్లెలు, నల్లమలై ఫౌండేషన్, సైఫాబాదు, హైదరాబాదు -2005

33. రంగారెడ్డి, కెచ్చెల అభివృద్ధికి దూరంగా ఆంధ్రప్రదేశ్ గిరిజనులు. నవోదయ బుక్ హౌస్, హైదరాబాదు -2004

34. రాఘవయ్య, వెన్నెలకంటి, యానాది. ఆంధ్రరాష్ట్ర ఆదిమజాతి సేవా సంఘం, విజయవాడ -2004

35. రవి, పి *గిరిజనుల జీవిత రేఖా చిత్రాలు - అనుభవ గాథలు.* (అముద్రిత ఎం.ఫిల్. సిద్ధాంత వ్యాసం) హైదరాబాదు విశ్వవిద్యాలయం, హైదరాబాదు -2002

36. వెంకటరావు, పొన్నాడ *ఆంధ్రప్రదేశ్‌లో గిరిజన సమస్యలు - సంక్షేమం.* తెలుగు అకాడమి, హైదరాబాదు -2008

37. వెంకటేశ్వర్లు, ఏకుల ఎన్నెల నవ్వు *(యానాది నవల)*, కడియం నాగమణి, R.T.C స్టాఫ్ కాలనీ, ఒంగోలు -2011

38. వెంకట్ *శ్రీకాకుళ గిరిజన రైతాంగ ఉధ్యమం*, మైత్రీ బుక్ హౌస్, మసీదు వీధి, కారల్‌మార్క్స్ రోడ్, విజయవాడ -2011

39. వివేక్ నాయక్, కె *గిరి చరిత్ర. గిరిజన సంస్కృతి, పరిశోధన, శిక్షణ సంస్థ,* మాసాబ్ టాంక్, హైదరాబాదు -2011

40. వీరయ్య, పాలపర్తి *ఎఱుకల. ఆంధ్రరాష్ట్ర ఆదిమ జాతి సేవా సంఘం,* విజయవాడ -2001.

41. శంకరయ్య, జనపాల *తెలుగు లంబాడీల గేయ సాహిత్యం*, నవోదయ బుక్ హౌస్, హైదరాబాదు -2001

42. శంకరయ్య, జనపాల *కరీంనగర్ జిల్లా లంబాడీల ఆచార వ్యవహారాలు*, నవోదయ బుక్ హౌస్, హైదరాబాదు -1995.

43. శాస్త్రి, వి.ఎన్.వి.కె *ఆంధ్రప్రదేశ్ గిరిజన సంస్కృతి*, పరివర్తన. గిరిజన సంస్కృతి పరిశోధన, శిక్షణ సంస్థ, మాసాబ్‌టాంకు, హైదరాబాదు -2005

44. శ్యామల, కె చెంచు, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం -2011

45. శైలమ్మ, జి *తెలుగు కథా సాహిత్యం - గిరిజన జీవితం*, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం -2011

46. సోమ్లానాయక్, కేతావత్ — భారత్ బంజారా గీత్ మాలా. సహచర బుక్ మార్క్, బాగ్ లింగంపల్లి, హైదరాబాదు -2008

47. సోమ్లానాయక్, కేతావత్ — *భారత్ బంజారా బాపోతి*, సహచర బుక్ మార్క్, బాగ్ లింగంపల్లి, హైదరాబాదు -2008

48. శేషగిరి రావు, గురుగు బెల్లి — *అభివృద్ధి పథంలోకి అడుగిడుతున్న నల్లమలై అడవులలోని చెంచుల సామాజిక-ఆర్థిక జీవనం మరియు విద్య.* (అముద్రిత పిహెచ్.డి సిద్ధాంత వ్యాసం), చరిత్ర, సంస్కృతి మరియు పురావస్తు శాస్త్ర పీఠం, శ్రీశైలం - 1998.

49. సుందరం, ఆర్వీయస్ — *ఆంధ్రుల జానపద విజ్ఞానం.* పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాదు

50. సూర్యనారాయణ, ఎమ్ — *భారతదేశము గిరిజన సముదాయాలు*, తెలుగు అకాడమీ, హైదరాబాదు-2005

51. సూర్యాధనంజయ్, ఎమ్. — *నల్లగొండ జిల్లా బంజారా సాహిత్యం జీవన చిత్రణ.* విశాలాంధ్ర బుక్ హౌస్, హైదరాబాదు-2009

52. హైమన్ డాఫ్ — *మనుగడ కోసం పోరాటం.* హైదరాబాద్ బుక్ ట్రస్ట్, గుడి మల్కాపురం, హైదరాబాదు-2000

53. హస్నైన్, నదీం — *భారతీయ గిరిజనులు.* తెలుగు అకాడమీ, హిమాయత్ నగర్, హైదరాబాదు-2000

54. హేమాద్రి, కొప్పుల — *శాస్త్రవేత్తలను ఆకర్షిస్తున్న గిరిజన వైద్యం.* గిరిజన సాంస్కృతిక పరిశోధన మరియు శిక్షణ సంస్థ, మాసాబ్ ట్యాంక్, హైదరాబాదు -2000

55. హరిదాస్ రాథోడ్, భూక్యా — బంజారా (బంజారాల జీవన చరిత్ర) బంజారా వెల్ఫేర్ అండ్ కల్చరల్ అసోసియేషన్, ఖమ్మం -1998

సాహిత్య మాస పత్రికలు

1. గిరిజన సంస్కృతి, మాస పత్రిక, 2007. సంచికలు:1,2,3,4,5,6,7,8
ప్రచురణ: గిరిజన సంక్షేమ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, దామోదరం సంజీవయ్య సంక్షేమ భవనం, మాసాబ్ ట్యాంక్, హైదరాబాదు.
2. గిరిజన సంస్కృతి, మాస పత్రిక; 2008; సంచికలు: 1,2,3,4,5,6,7,8,9,10,11,12
ప్రచురణ: గిరిజన సంక్షేమ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, దామోదరం సంజీవయ్య సంక్షేమ భవనం, మాసాబ్ ట్యాంక్, హైదరాబాదు.
3. గిరిజన సంస్కృతి, మాస పత్రిక, 2009. సంచికలు:1,2,3,4,5,6,7,8,9,10,11
ప్రచురణ: గిరిజన సంక్షేమ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, దామోదరం సంజీవయ్య సంక్షేమ భవనం, మాసాబ్ ట్యాంక్, హైదరాబాదు.
4. గిరిజన సంస్కృతి, మాస పత్రిక, 2010. సంచికలు:1,2,3,4,5
ప్రచురణ: గిరిజన సంక్షేమ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, దామోదరం సంజీవయ్య సంక్షేమ భవనం, మాసాబ్ ట్యాంక్, హైదరాబాదు.
5. గిరిజన సంస్కృతి, మాస పత్రిక, 2011. సంచికలు:1,2, ప్రచురణ: గిరిజన సంక్షేమ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, దామోదరం సంజీవయ్య సంక్షేమ భవనం, మాసాబ్ ట్యాంక్, హైదరాబాదు.
6. గిరిజ్యోతి పక్షపత్రిక, 2009, సంచికలు: 1,2,3,4,5 ప్రచురణ: గిరిజ్యోతి, ఇ.నెం. 18-8-224/5/133, రాజనరసింహ కాలనీ, సైదాబాద్, హైదరాబాదు.
7. వీక్షణం, మాసపత్రిక, 2007 అక్టోబర్, 2008 జనవరి, ఫిబ్రవరి, ప్రచురణ; వీక్షణం, రాజకీయార్థిక, సామాజిక మాసపత్రిక, మైత్రి రెసిడెన్సీ, 3-6-394, స్ట్రీట్ నెం:3, హిమాయత్ నగర్, హైదరాబాదు.
8. వార్త (ఆదివారం మ్యాగజైన్) 2009, మార్చి, నవంబర్
9. ఆంధ్రజ్యోతి(ఆదివారం మ్యాగజైన్), 2008, మార్చి.

ఆంగ్ల గ్రంథాలు

1. Basic Statistics on Scheduled Tribes of Andhra Pradesh, Traibal Welfare Department, Govt., of Andhra Pradesh, Hyderabad.
2. A.P State Scenario -2006-07, Govt of Andhra Pradesh, Hyderabad.
3. M. Sreenathan. Dravidian Tribes & Languages, 2008, Dravidian University, Kuppam.
4. Bhukya Bhangya. Cultural History of Lambada Tribes in modern Andhra, 1998 (unpublished), University of Hyderabad.
5. Ramesh. Bhattu. Society and Culture of Banjaras in Andhra Pradesh (a Case Study of Warangal District), 1998, (unpublished), Telugu University, Srisailam.
6. Musalaiah, M. Tribal History in Colonial India. A case study of Yanadis in Andhra, 2004. (unpublished), University of Hyderabad.
7. E. Thurston. the Tribes and castes of Southern India, 1903.
8. Rathod, Mothiraj. History of Gor culture Through Monument.